# మొఘలులు మరియు మరాఠాల కాలం నాటి భారతదేశ చరిత్ర (1526 - 1761)

## యమ్.ఏ. - చరిత్ర :: రెండవ సంవత్సరం - సెమిస్టర్ III, పేపర్ -I


**రచయితలు**

**డా॥ కొండా శ్రీనివాసులు**
అధ్యాపకులు (రిటైర్డ్)
చరిత్ర శాఖ,
సి.యస్.ఆర్ శర్మ కాలేజీ, ఒంగోలు

**డా॥ వి.కే మోహన్**
అధ్యాపకులు (రిటైర్డ్)
చరిత్ర శాఖ,
నగరం

**డా॥ డి. వేంకటేశ్వర రెడ్డి**
అసోసియేట్ ప్రొఫెసర్,
చరిత్ర శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
ఒంగోలు ప్రాంగణం, ఒంగోలు
ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**డా॥ వాణి బాలినేని**
అధ్యాపకులు,
చరిత్ర శాఖ,
శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీ,
పొదిలి,
ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**సంపాదకులు**
**డా॥ డి. వేంకటేశ్వర రెడ్డి** యం.ఏ., పి.హెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్, చరిత్ర శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
ఒంగోలు ప్రాంగణం, ఒంగోలు
ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**డైరెక్టర్**
**డా॥ నాగరాజు బట్టు**
యంహెచ్ఆర్ఎమ్., ఎంబిఏ., ఎల్ఎల్ఎమ్., ఎం.ఎ (సై)., ఎం.ఎ (సో)., ఎం.ఇడి., ఎం.ఫిల్., పి.హెచ్.డి



**దూర విద్యా కేంద్రము**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.
ఫోన్ నెం: 0863 - 2346208, 0863 - 2346222, 0863 - 2346259 (స్టడీ మెటీరియల్)
వెబ్సైట్ : www.anucde.info ఇమెయిల్ : anucdedirector@gmail.com

**M.A. History : HISTORY OF INDIA UNDER MUGHAULS AND MARATHAS (A.D.1526 TO 1761)**

Edition:

No. of Copies:

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Distance Education, Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

*Printed at:*

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయణిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని, దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు, ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూరవిద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి, మున్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**
ఉప కులపతి
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం.

ACHARYA NGARJUNA UNIVERSITY
M.A. HISTORY
SEMESTER – III, Paper - I
301HI21 - HISTORY OF INDIA UNDER MUGHAULS AND MARATHAS – (A.D.1526 TO 1761)

UNIT - I. Political conditions of India at the time of Babur's Invasion – Babur and Humayun – Sharshah and his administration – Akbar's conquests – Akbar's Religion Policy.

UNIT –II. Jahangir – Shah Jahan – Aurangazeb – Rise of Maraths under Shivaji

UNIT – III. The Maratha Power under the Peshwas – Balaji Viswanath – Baji Rao – Balaji Baji Rao – Third Battle of Panipat.

UNIT - IV. Mughal Administration – Rajput Policy of Aurangazeb – Decline of Mughal Kingdom.

UNIT - V: Religion and Culture of the Mughal State – Bhakti Schools – Mughal contributions.

**Suggested Readings:**


1. Alam, Muzffar and Subrahmanyam, Sanjay(Eds) : The Mughal State (Delhi, OUP, Oxford Paper backs, 2000)
2. Ali, M. Athar : The Mughal Nobility under Aurangazeeb (Mumbai, Asia, 1970)
3. Chaudhuri,K.N : Trade and Civilization in the Indian Ocean: An Economic History from the Rise of Islam to 1750 (Delhi, MunshiramManoharlal, 1985)
4. Gordon, Stewart : The Marathas, 1600 – 1818 (New Cambridge History of India) Delhi Foundation Books, 1994)
5. Habib, Irfan : Agrarian System of Mughal India, 1526 –1707 (Mumbai, Asia 1963)
6. Kulke, Hermann : The State in India (AD. 1000-1700) (Delhi OUP)
7. Majumdhar, R.C.,et al (Eds) : History and Culture of Indian People, Vols, VII and VIII
8 Moosvi, Shireen : Economy of the Mughal Empire: A Statistical Study (Aligarh, AMU, 1987)
9. Moreland, W.H. : From Akbar to Aurangazeeb: A study if Indian Economic History, (Delhi, low price publication, 1990)
10. Mukhia, Harbans : Historians and historiography During the Reign of Akbar Delhi, Vikas, 1976)
11. Naqvi, H.K. : Urbanization and Urban Centres Under the Great Mughals, 1556-1707 (Shimla, IIAs., 1971)
12. Sardesai, G.S. : New History of Maratha People, 3 Vols. (Mumbai, Popular Prakashan)
13. Satish Chandra : Historiography, Religion and State in Medieval India (Delhi, Har Anand, 1996).

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | బాబరు దండయాత్రా కాలంనాటి భారతదేశ పరిస్థితులు | 1.1 - 1.9 |
| పాఠం | 2. | బాబర్ - మొగల్ రాజ్యస్థాపన (క్రీ.శ 1526 - 1530) | 2.1 - 2.10 |
| పాఠం | 3. | హుమాయూన్ (1540-45 మరియు 1555-56) | 3.1 - 3.9 |
| పాఠం | 4. | షేర్షా - సూర్ వంశ స్థాపన - షేర్షా పరిపాలన | 4..1 - 4.9 |
| పాఠం | 5. | అక్బర్ - మొగల్ సామ్రాజ్య పునర్నిర్మాణము | 5.1 - 5.9 |
| పాఠం | 6. | అక్బర్ మత విధానము - రాజపుత్ర విధానము | 6.1 - 6.10 |
| పాఠం | 7. | జహంగీర్ - నూర్జహాన్ | 7.1 - 7.22 |
| పాఠం | 8. | షాజహాన్ - మొగల్ స్వర్ణయుగం | 8.1 - 8.16 |
| పాఠం | 9. | ఔరంగజేబ్ - దక్కన్ విధానము - రాజపుత్రవిధానము | 9..1 - 9.20 |
| పాఠం | 10. | మరాఠా రాజ్యస్థాపన - జాతీయ చైతన్యం | 10.1 - 10.10 |
| పాఠం | 11. | శివాజీ - రాజ్యస్థాపన, పరిపాలన | 11.1 - 11.18 |
| పాఠం | 12. | శివాజీ - వారసత్వం, రాజకీయ పరిణామం | 12.1 - 12.18 |
| పాఠం | 13. | పీష్వాల యుగం (1714 - 1772) | 13.1 - 13.8 |
| పాఠం | 14. | బాజీరావు (1720 - 1740), బాలాజీరావు (1740 - 1761) | 14.1 - 14.10 |
| పాఠం | 15. | మహారాష్ట్ర రాజ్య పతనం - మూడవ పానిపట్టు యుద్ధం<br>మహారాష్ట్రుల పరిపాలనా పద్ధతి | 15.1 - 15.10 |
| పాఠం | 16. | మొగల్ పరిపాలనా వ్యవస్థ | 16.1 - 16.27 |
| పాఠం | 17. | మొగలు సామ్రాజ్య పతనం | 17.1 - 17.9 |
| పాఠం | 18. | మొగల్ యుగ సాంఘిక, ఆర్థిక పరిస్థితులు | 18.1 - 18.11 |
| పాఠం | 19. | మొగలుల సాంస్కృతిక సేవ | 19.1 - 19.13 |
| పాఠం | 20. | భక్తి - సూఫీ ఉద్యమం | 20.1 - 20.11 |


-----

**పాఠం 1**

# బాబరు దండయాత్రాకాలంనాటి భారతదేశ పరిస్థితులు

**1.0 విషయక్రమం**


1.1. లక్ష్యం

1.2. ఉపోద్ఘాతం

1.3.బాబరు దండయాత్రాకాలంనాటి భారతదేశ పరిస్థితులు

1.3.1. రాజకీయ పరిస్థితులు

1.3.2.మొదట రాజకీయ మండలం

1.3.3. సింధ్ - సుల్తాన్

1.3.4. పంజాబ్

1.3.5. ఢిల్లీ

1.4. రెండో రాజకీయ మండలం

1.4.1. గుజరాత్

1.4.2. మాళ్వా

1.4.3. ఖండేష్

1.4.4. బహమనీ రాజ్యం

1.5. మూడో రాజకీయ మండలం

1.6. నాలుగో రాజకీయ మండలం

1.6.1. విజయనగర సామ్రాజ్యం

1.6.2. ఒరిస్సా

1.7. ఆర్థిక పరిస్థితులు

1.8. సాంఘిక - సాంస్కృతిక పరిస్థితులు

1.9. మతం

1.10. సైనిక స్థితి

1.11. సారాంశము

1.12. ప్రశ్నలు

1.13. ఉపయుక్త గ్రంథాలు.


**1. 1. లక్ష్యం**

భారతదేశంలో మొగల్ సామ్రాజ్యం స్థాపనాకాలం నాటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక- సాంస్కృతిక , మత, సైనిక పరిస్థితులను అధ్యయనం చేయడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం

**1.2. ఉపోద్ఘాతం**

పదహారవ శతాబ్ది తొలి దశకాలంలో భారతదేశ పరిస్థితి అన్ని రంగాలలో అస్తవ్యస్తంగా ఉంది రాజకీయ అనైక్యతతో పాటు సైనికంగా కూడా దేశం బలహీనంగా ఉంది. పరస్పర వైరుధ్యాలు, అసమర్ధపాలన విదేశీయుల దండయాత్ర చేయడానికి అనుకూల వాతావరణాన్ని ఏర్పరచాయి. రాజకీయంగా భారతదేశం మొత్తం మీద సార్వభౌమాధికారాన్ని వహించే రాచరిక వ్యవస్థ లేదు. ఢిల్లీ సుల్తానుల పరిపాలన చివరిదశలో కేంద్ర ప్రభుత్వం బలహీనపడి అనేక స్వతంత్ర రాజ్యాలు ఏర్పాడ్డాయిఈ అవకాశాన్ని వినియోగించుకొని బాబర్ భారతదేశంపై దండెత్తి 1526లో మొగల్ రాజ్యస్థాపన చేయడం జరిగింది.

**1.3. బాబరు దండయాత్రాకాలంనాటి భారతదేశ పరిస్థితులు**

మొగల్ సామ్రాజ్యస్థాపనకు ఆనాటి భారతదేశ పరిస్థితులు అనేక విధాలుగా అనుకూలించాయి ఆనాడు భారతదేశాన్నంతటిని ఏకంచేసి పాటించగల బలమైన చక్రవర్తిగానీ, రాచరిక వ్యవస్థగానీ లేదు. దేశంయావత్తు స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయింది. అందుకే ప్రముఖ చరిత్రకారుడు ఈశ్వరీప్రసాద్ “16వ శతాబ్దం ప్రారంభంలో భారతదేశం చిన్నచిన్న రాజ్యాల సముదాయంగా ఉండటం వల్ల పరాక్రమం, పట్టుదలగల విదేశీయులు దండెత్తిరావడానికి అవకాశం ఏర్పడింది" అని వ్యాఖ్యానించాడు. క్రీ.శ. 1526, ఇబ్రహీం లోడి కాలంలో భారతదేశంలో నెలకొని ఉన్న రాజకీయ అనైక్యత, పరస్పర వైరుధ్యాలు, అసమర్ధ పాలన పరాయిదేశస్తులు దండయాత్ర చేయాడానికి అనువైన వాతావరణాన్ని కలుగచేసాయి. అంతేకాకుండా ఢిల్లీ సుల్తానులు తమ అధికారాన్ని, ఆధిపత్యాన్ని కోల్పోవడం వల్ల అనేక రాష్ట్రాల గవర్నర్లు తిరుగుబాట్లు చేసి తమ స్వతంత్రతను ప్రకటించుకొన్నారు అందువల్లనే బాబర్ దండయాత్ర చేసే నాటికి భారతదేశంలో అనేక చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలు ఏర్పడ్డాయి

**1.3.1. రాజకీయ పరిస్థితులు**

ఆనాడు దేశం రాజకీయంగా నాలుగు మండలాలుగా విభజింపబడి ఉంది. వాటిలో మొదటిది సింధూనది ముఖద్వారం నుండి బంగాళాఖాతం వరకు విస్తరించి ఉంది. గుజరాత్, మాళ్వా మరియు బహమనీ సుల్తానుల క్రింద ఉన్న దక్కన్ రెండో రాజకీయ మండలం. పై రెండు మండలాల మధ్య ఉన్న రాజపుత్రస్థానం మూడో రాజకీయమండలం. దక్షిణ భారతదేశంలో హైందవమతాన్ని, సంస్కృతిని పరిరక్షించడానికి ఏర్పడ్డ విజయనగర సామ్రాజ్యం నాలుగో రాజకీయ మండలం. వీటిలో మొదటి రెండు రాజకీయ మండలాలు ముస్లిం మండలాలు కాగా చివరి రెండు హిందూ మండలాలు.

క్రీ.శ. 1526, ఇబ్రహీం లోడి కాలంలో భారతదేశంలో నెలకొని ఉన్న రాజకీయ అనైక్యత, పరస్పర వైరుధ్యాలు, అసమర్ధ పాలన పరాయిదేశస్తులు దండయాత్ర చేయాడానికి అనువైన వాతావరణాన్ని కలుగచేసాయి అంతేకాకుండా ఢిల్లీ సుల్తానులు తమ అధికారాన్ని, ఆధిపత్యాన్ని కోల్పోవడం వల్ల అనేక రాష్ట్రాల గవర్నర్లు తిరుగుబాట్లు చేసి తమ స్వతంత్రతను ప్రకటించుకొన్నారు అందువల్లనే బాబర్ దండయాత్ర చేసే నాటికి భారతదేశంలో అనేక చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలు ఏర్పడ్డాయి

**1.3.2. మొదటి రాజకీయ మండలం**

పశ్చిమాన సింధూనది ముఖద్వారం నుండి, తూర్పున బంగాళాఖాతం వరకు విస్తరించి ఉన్న మొదటి రాజకీయ మండలంలో సింధ్-ముల్తాన్ పంజాబ్, ఢిల్లీ రాజ్యాలు ప్రధానమైనవి. ఇవన్నీ ముస్లిం రాజ్యాలు

**1.3.3. సింధ్-ముల్తాన్**

మహమ్మద్ బిన్ తుగ్లక్ మరణం తర్వాత సింధ్ సుమ్రా వంశస్థు ల నాయకత్వంలో స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. అయితే సింధ్ లో ఏర్పడ్డ అశాంతి అలజడులను అవకాశంగా తీసుకొని కాందహార్ పాలకుడైన షాబేగ్ అర్ఘున్ సుమ్రాలనోడించి 1520లో సింధు వశపరచుకోవడం జరిగింది. 1526 నాటికి షాబేగ్ కుమారుడైన షాహుస్సేన్ ముల్తా నును కూడా ఆక్రమించి పాలించడం ప్రారంభించాడు.

**1.3.4. పంజాబ్**

పంజాబ్, ఢిల్లీలో అంతర్భాగం. దౌలత్ ఖాన్ లోడీ పంజాబ్ గవర్నర్. ఢిల్లీ సుల్తా న్ ఇబ్రహీంలోడి పాలనపట్ల వ్యతిరేకతతో అనేక మంది గవర్నర్లు తిరుగుబాటు చేయడం జరిగింది. ఆవిధంగా తిరుగుబాటుచేసిన గవర్నర్లలో ముఖ్యుడు పంజాబ్ గవర్నర్ అయిన దౌలత్ ఖాన్ లోడి. ఇబ్రహీంలోడి మేనమామ మరియు దీపాల్ పూర్ ఫౌజ్దార్ ఆలంఖాన్ లోడి సైతం ఢిల్లీ సింహాసనంపై ఆశలు పెట్టుకున్నాడు. అందువల్ల వీళ్ళిద్దరూ భారతదేశంపై దండెత్తిరమ్మని బాబరును ఆహ్వానించడం జరిగింది. ఇబ్రహీం లోడికి పంజాబు రాష్ట్రం పక్కలో బల్లెంలా తయారైంది

**1.3.5. ఢిల్లీ**

మహ్మద్ బిన్ తుగ్లక్ కాలం నుంచి ఢిల్లీ సుల్తా నుల పతనం ఆరంభమైంది అల్లా ఉద్దీన్ ఖిల్జీ కాలంలో ఉచ్చస్థితికి చేరుకున్న ఢిల్లీ సుల్తా నత్ సయ్యద్ లోడి వంశస్థు ల పాలనాకాలంలో పతనావస్థకు చేరుకుంది లోడిలలో చివరివాడు ఇబ్రాంలోడి 1517లో సింహాసనానికి వచ్చిన ఇబ్రహీంలోడి అసమర్ధుడు. రాజ్యాన్ని పాలించే అర్హత అతడికేమాత్రం లేదు. ఢిల్లీ, ఆగ్రా, జాన్ పూరులకు. బీహార్, బయానా, చందేరీలలో కొంతభాగానికి మాత్రమే అతడి అధికారం పరిమితమైంది. ఎటువంటి సామర్థ్యం లేకపోయినా తాను దైవాంశ సంభూతుడునని ప్రకటించుకున్నాడు. ఇతడు శక్తివంతులైన ఆస్థా న ప్రభువులను అమిత అప్రతిష్టకు, అవమానానికి గురిచేశాడు. తన పూర్వ అధికారాన్ని పునఃప్రతిష్టించుకోవడానికి ఆఫ్ఘన్ ప్రభువులు ప్రయత్నించినప్పుడు వారిని తీవ్రమైన దండనలకు గురిచేశాడు. తత్ఫలితంగా లోడీ,లోహని, ఫార్మూలి, నియాజి, ఆఫ్ఘన్ ప్రభువులు తిరుగుబాట్లు లేవదీశారు. వారిని అణచడానికి ఇబ్రహీం బలప్రయోగానికి దిగాడు. ఈ పరిస్థితి విపత్కర పరిణామాలకు దారితీసింది. పంజాబ్ రాష్ట్ర పాలకుడు దౌలతాఖాన్ లోడి, ఢిల్లీ సుల్తా న్ అధికారాన్ని సవాలుచేసి స్వతంత్రపాలకుడుగా వ్యవహరించసాగాడు. ఇదే పరిస్థితి జాన్ పూర్ బెంగాల్లో కూడా నెలకొంది

క్రీ.శ. 1359-60 లో ఫిరోజ్ తుగ్లక్ తన సోదరుడు జవునాఖాన్ జ్ఞాపకార్థంజోన్ పూర్ పట్టణాన్ని నిర్మించడం జరిగింది. క్రీ.శ. 1494లో సుల్తా న్ మహమ్మద్ తుగ్లక్ మాలిక్ సర్వర్ ఖ్వాజాకు జోన్ పూర్ పాలించే బాధ్యత అప్పగించాడు. అతని మరణానంతరం ఇతని కుమారుడు సుల్తా న్ ముబారక్ షా అనే బిరుదు ధరించి జోన్ పూర్ లో షార్కి వంశాన్ని స్థాపించాడు. ఇతని తర్వాత ఇబ్రాహీంషా (క్రీ.శ.1402-36) సింహాసనాన్ని అధిష్టించి మంచి పేరు ప్రఖ్యాతలు గడించాడు. జోన్ పూర్ ఇస్లాం మతానికి సంస్కృతికి ప్రముఖస్థానంగా విలసిల్లింది. అందువల్లనే ఇబ్రహీంషాకు "భారతదేశ షిరాజ్" అనే బిరుదునిచ్చారు. హుస్సేన్ షా (క్రీ.శ.1458-1500) కాలంలో బహులుల్ లోడి జాన్ పూర్ ను ఆక్రమించుకొన్నాడు. ఆ తర్వాత ఢిల్లీ ఆధిపత్యంలో జోన్ పూర్ తన ప్రత్యేకతను కాపాడుకుంది. అలాగే బెంగాల్ నస్రత్ షా పాలనలో ఉంది. నస్రత్ షా బాబర్ సమకాలకుడు. ఇతడి నాయకత్వంలో ఒరిస్సా, కూచ్, బీహార్, అస్సాం వరకు బెంగాల్ రాజ్యం విస్తరించింది.

ఢిల్లీ సుల్తా నుల రాజ్యంలో బెంగాల్ అంతర్భాగమైనప్పటికీ ఆ రాష్ట్ర గవర్నర్లు తరచుగా స్వతంత్రులుగా వ్యవహరించేవారు. మొదట్లో ఈ రాష్ట్ర గవర్నర్లు మహమ్మద్ బిన్ తుగ్లక్ కాలంలో అనేక తిరుగుబాట్లు చేశారు

తుగ్లక్ వాటిని కఠినంగా అణచి వేశాడు. ఆ తర్వాత ఫిరోషా తుగ్లక్ కాలంలో (క్రీ.శ 1357 - 93) లో సికిందర్ షా స్వతంత్ర బెంగాల్ రాజ్యాన్ని స్థాపించాడు. అతని తర్వాత వచ్చిన ముస్లిం రాజుల కాలాలలో బెంగాలులో ఇస్లాం మతంలోకి స్వచ్ఛందంగానైనా, బలవంతంగానైనా మార్చడం జరిగింది. బెంగాలును పాలించిన ముస్లిం రాజులందరిలోకి అల్లా ఉద్దీన్ హుస్సేన్(క్రీ.శ. 1493 - 1518) ముఖ్యుడు. బెంగాల్లో శాంతి భద్రతలను నెలకొల్పి సమర్ధవంతమైన పాలన కొనసాగించారు. ఇతని కాలంలో ఢిల్లీ రాజైన సికిందర్ లోడి బెంగాలును ఆక్రమించడానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు. అల్లా ఉద్దీన్ హుస్సేన్ షా కాలంలో బెంగాలు ఆధిపత్యం ఒరిస్సా, కూచ్ బీహార్ ప్రాంతాల వరకు వ్యాపించింది. అల్లా ఉద్దీన్ హుస్సేన్ షా కుమారుడు నసరత్ షా(క్రీ.శ. 1518-33) బాబరుకు సమకాలికుడు. ఇతని కాలంలో అస్సాం, బెంగాలు పరిపాలన కిందికి వచ్చింది.

**1.4. రెండోరాజకీయ మండలం**

ఈ మండలంలోని గుజరాత్, మాళ్వా, ఖండేష్, బహమనీ రాజ్యాలు రెండవ మహమ్మదీయ రాజ్యకూటమి.

**1.4.1. గుజరాత్**

అల్లా ఉద్దీన్ ఖిల్జీ1297లో గుజరాతును ఆక్రమించి ఢిల్లీ సుల్తానుల రాజ్యంలో విలీనం చేశాడు అయితే ముజాఫర్ షా పాలనలో తిరిగి స్వతంత్ర రాజ్యంగా గుజరాత్ అవతరించింది. బాబర్ దండయాత్రాకాలం నాటికి గుజరాతును రెండో ముజఫర్ షా పాలిస్తుండేవాడు 1526లో రెండో ముజఫర్ షా మరణించడంతో బహదూర్ షా గుజరాత్ సింహాసనానికి వచ్చాడు.

**1.4.2. మాళ్వా**

ఢిల్లీ సుల్తానుల కాలానికి ముందు మధ్య భారతంలో మాళ్వా ఒక ప్రముఖ నగరంగా ఉండేది మాళ్వాను 1305 లో అల్లా ఉద్దీన్ ఖిల్జీ జయించడం జరిగింది. బాబర్ కాలం నాటికి రెండో మహమ్మద్ మాళ్వాను పరిపాలిస్తుండేవాడు అతడు బలహీనుడు కావడంతో అతడి ప్రధాని మేదినీరాయ్ అనే రాజపుత్రుడు సర్వాధికారాలు చెలాయిస్తుండేవాడు అది నచ్చని ముస్లిం కులీనులు చేసిన కుట్రలను రాణాసంగా అండదండలతో మేదినీరాయ్ భగ్నం చేశాడు.

**1.4.3. ఖండేష్**

తపతీనదీలోయ ప్రాంతంలోని ముస్లిం రాజ్యం ఖాండేష్ బాబర్ కాలం నాటికి మొదటి మహ్మద్ ఖండేష్ పాలకుడుగా ఉన్నాడు.

**1.4.4. బహమనీ రాజ్యం**

1347 లో అల్లా ఉద్దీన్ హసన్ గంగు బహమన్ చే స్థాపించబడ్డ బహమనీ రాజ్యం1481 లో ప్రధాని మహ్మద్ గవాన్ మరణంతో విచ్ఛిన్నమైంది. బీదర్, అహ్మద్ నగర్, బీజాపూర్, బీరార్, గోల్కొండ అనే ఐదు స్వతంత్ర ముస్లిం రాజ్యాలుగా ఏర్పడింది ఈ రాజ్యాలన్నీ తమలో తాము కలహించుకుంటూ ఉమ్మడి శత్రువైన విజయనగర సామ్రాజ్యంతో నిత్యం పోరాడుతుండేవి.

**1.5. మూడో రాజకీయ మండలం**

రాజపుత్ర స్థానమైన మూడో రాజకీయ మండలం అనేక చిన్న రాజ్యాలుగా విభజింపబడి ఉంది. రాజపుత్ర రాజ్యాలైన మార్వార్, మేవాడులు మూడవ రాజకీయమండలంలో ప్రధాన రాజ్యాలు. ఇవి హిందూ రాజ్యాలు. వీటిలో ఐక్యత లోపించింది. మేవాడ్ రాజ్యప్రతిష్టను పేరు ప్రఖ్యాతులను వ్యాప్తి చేసినవారిలో రాణాకుంభా (1433 68)

ముఖ్యుడు. రాజపుత్రవీరులందరిలో అగ్రగణ్యుడు రాణాసంగ్రామ సింగ్ (1509-1528). ఇతడు మహాపరాక్రమవంతుడు. మరియు రాజనీతిజ్ఞుడు. ఇబ్రహీంలోడీ సైన్యాన్ని ఓడించి, రాజపుత్రస్థానాన్ని ఢిల్లీ సుల్తానులనుండి కాపాడాడు ఢిల్లీలో హిందూ రాజ్యాన్ని స్థాపించడమే రాజాసంగ్రామ సింగ్ ఆశయం.

**1.6. నాలుగోరాజకీయ మండలం**

నాలుగో రాజకీయ మండలంలో దక్షిణ భారతదేశంలోని విజయనగర సామ్రాజ్యం మరియు ఒరిస్సా అనే హిందూ రాజ్యాలున్నాయి.

**1.6.1. విజయనగర సామ్రాజ్యం**

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రాజ్యాలలో విజయనగర సామ్రాజ్యం ఒకటి. తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు (1509 -1529) పాలనలో విజయనగరం వైభవోపేతంగా పాలించబడుతుంది. శ్రీకృష్ణదేవరాయలు బాబర్ సమకాలికుడు. బాబర్ ఆత్మకథ తుఘక్-ఇ-బాబరీలో పేరు పేర్కొనకుండా బిర్జానగర రాజు వైశాల్యంలోను, సైనిక శక్తిలోను గొప్పశక్తివంతుడని వ్రాసుకున్నాడు. ఈ రాజ్యం మహమ్మదీయ రాజ్యం విస్తరణకు అడ్డగానిలిచి ప్రాచీనమత సంస్కృతులను పరిరక్షించింది.

**1.6.2. ఒరిస్సా**

హిందూ పాలకుల రక్షణలో ఉన్న ఒరిస్సా, ఉత్తరభారతదేశ రాజకీయాలకు దూరంగానే కొనసాగింది. 1526 నాటికి ఒరిస్సాను ప్రతాపరుద్ర గజపతి పాలిస్తు ండేవాడు

**1.7. ఆర్థిక పరిస్థితులు**

సమకాలిన చరిత్రకారుల రచనలను పరిశీలించినట్లయితే రాజకీయ అస్తవ్యస్తం ఏర్పడినప్పటికీ, భారతదేశం ఆర్థికంగా సౌష్టవంగా ఉన్నట్లు తెలుస్తు ంది ఇది విదేశీయులకు కన్ను కుట్టే పరిస్థితి గ్రామాల స్వయం సమృద్ధి ఆనాటి ప్రత్యేకలక్షణం. వ్యవసాయం నాటి ప్రజల ముఖ్యవృత్తి. వరి, గోధుమ, బార్లీ, పప్పుధాన్యాలు, నూనెగింజలు, చెరకు నాటి ప్రధాన పంటలు. రవాణా సౌకర్యాలు, మార్కెట్ సౌకర్యాల లేమి, రాజకీయ అస్థిరత విదేశీదండయాత్రలు కారణంగా వాణిజ్యీకరణ జరగలేదు. అయితే ఆర్థికస్థితి మొత్తం మీద మెరుగ్గా ఉన్నట్లు తెలుస్తు ంది అయితే మెరిసేదంతా బంగారం కాదన్నట్లు ప్రజలందరూ భోగభాగ్యాలు అనుభవించలేదు ధనికవర్గం విలాస జీవితం గడపగా, సామాన్యులు బీదరికంలో ఉన్నట్లు చెప్పక తప్పదు

16వ శతాబ్దం మొదటి భాగంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధితో ఉంది వ్యవసాయరంగంలో "గ్రామాల స్వయం సమృద్ధి" ఆనాటి ప్రత్యేక లక్షణం. ఆనాటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాల మధ్య పరస్పర సహకారం సమన్వయం ఉండేది. గ్రామంలో రైతులు వ్యవసాయం చేసి పంటలు పండించి గ్రామ ప్రజల అవసరాలకు సరిపడే ధాన్యం సమకూరిస్తే కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మొదలైన వృత్తు ల వాళ్ళు వ్యవసాయానికి కావల్సిన పనిముట్లు తయారు చేసేవారు. కాబట్టి వ్యవసాయానికి చేతి వృత్తు లకు మధ్య సహకారం సమన్వయం ఉండేది. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ప్రజల ముఖ్యవృత్తి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధి చెందడానికి అనువైన, వ్యవసాయ యోగ్యమైన భూములు విస్తారంగా ఉండటం వల్ల ప్రజలు గ్రామాల్లోనే ఎక్కువగా నివసించేవారు. పురాతనమైన వ్యవసాయ పనిముట్లతోనే మధ్యయుగాలనాడు భారతదేశ రైతుల భూసారాన్ని పెంచి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేశారు పంటలు పండించటానికి సరైన సేద్యపు నీటివనరులు, పంటకాలువలు లేకపోవటం వల్ల వ్యవసాయం వర్షాలపైనే ఆధారపడింది. కరువు కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు మినహాయిస్తే

మిగతా సందర్భాల్లో వ్యవసాయం నిరాటంకంగా సాగేది ఆనాటి వ్యవసాయ రంగంలో వరి, గోధుమ, బార్లీ, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, చెరకు, పత్తి ముఖ్యమైన పంటలు. గంగా, సింధు మైదాన ప్రాంతంలో, అలహాబాద్, హిస్సార్, ఫిరోజాబాద్ సేద్యపు నీటివనరులు అందుబాటులో ఉండటంవల్ల రైతులు గోధుమ, చెరకు పంటలని పండించేవారు. అదే విధంగా ఉత్తర భారతదేశంలో సారవంతమైన భూములు ఉండటం వల్ల వరి, గోధుమలను విరివిగా పండించేవారు. ఈ ప్రాంతంలో పండిన మిగులు ధాన్యాన్ని ఢిల్లీ మొదలైన పట్టణాలకు ఎగుమతి చేసేవారు. మొత్తం మీద గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ప్రభుత్వానికి శిస్తు చెల్లించడానికి తమ అవసరాలకు సరిపడిన మేరకే పంటలు పండించేవారు. రవాణా సౌకర్యాలు అభివృద్ధి కాకపోవటం వల్ల మార్కెట్ విస్తృతం కాకపోవడం వల్ల రాజకీయ అస్థిరత తరచు విదేశీ దండయాత్రలకారణంగా వ్యవసాయ రంగంలో వాణిజ్యకరణ అంతగా పెరగలేదు.

దీనితోపాటుగా 16వ శతాబ్దంలో వ్యవసాయంతో పాటు చేతివృత్తు లు కుటీర పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయి. కుటీర, చిన్నతరహా పరిశ్రమలే కాకుండా భారతదేశంలో 16వ శతాబ్ధంలో ఒకరకమైన పెద్దతరహా పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయి ఆనాటి పరిశ్రమల్లో వస్త్ర పరిశ్రమ లోహపరిశ్రమ, చక్కెర పరిశ్రమ మొదలైనవి చెప్పుకోదగ్గవి. రాజులు వారి బంధువులు, ప్రభువులు, సంపన్న వర్గాలు ఉన్నత వర్గాల అవసరాలను తీర్చడానికి ముఖ్యంగా వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెందింది ధనిక వర్గాల వారు ధరించే సిల్కు, మస్లిన్ జరీవస్త్రాలకు మంచి గిరాకీ ఉండేది. ఢిల్లీ సుల్తా నులు తమ అవసరాల నిమిత్తం పెద్ద పెద్ద కార్ఖానాలు స్థాపించారు. ఈ కార్ఖానాల్లో ఉన్నత వర్గాల వారికి కావలసిన వస్త్రాలు బంగారు, వెండి ఆభరణాలు తయారుచేసేవారు.

భారతదేశంలో 16వ శతాబ్దంలోని మొదటి భాగంలో పరిశ్రమరంగంతో పాటు వర్తక, వాణిజ్యాలు కూడా అభివృద్ధి యెంతో అభివృద్ది చెందడం జరిగింది వ్యవసాయ రంగంలోని మిగులు ధాన్యాన్ని పట్టణ ప్రాంతాలకు ఎగుమతి చేయడం ద్వారా దేశంలోని వ్యాపారం పెంపొందింది. ఉత్తర భారతదేశంలోని, ఢిల్లీ, ముల్తాన్ లాహోర్, మొదలైన పెద్ద పెద్ద పట్టణాలు వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి దేశంలోని ముఖ్యమైన ప్రాంతాలను కలుపుతూ రోడ్లు సైతం ఏర్పడ్డా యి

భారతదేశంలోని రేవు పట్టణాల ద్వారా ప్రపంచం లోని ఇతరదేశాలకు సరుకులు ఎగుమతి అయ్యేవి. ప్రధానంగా బెంగాల్, గుజరాత్ తీర ప్రాంతంలోని రేవుల ద్వారా యూరోప్, అరబ్ దూర ప్రాచ్య, తూర్పు ఆఫ్రికా దేశాలతో ఎగుమతి, దిగుమతి వ్యాపారం జరుగుతుండేది. భారతదేశం నుండి విలువైన వస్త్రాలు సుగంధద్రవ్యాలు, బియ్యం, గోధుమలు, నూనెగింజలు, పప్పు ధాన్యాలు, నీలిమందు మొదలైన సరకులను ఎగుమతి చేసేవారు. అదేవిధంగా అరబ్, టర్కీ, దేశాల నుండి అశ్వాలను, విలాస వస్తు వులను దిగుమతి చేసేవారు సముద్రం ద్వారానే కాకుండా, భూమార్గం మీదుగా కూడా భారతదేశం నుంచి విదేశీ వ్యాపారం కొనసాగింది. హిమలయ పర్వతాల కనుమల ద్వారా, ఆఫ్ఘనిస్తాన్ మీదుగా మధ్య ఆసియా, టర్కీ, పర్షియా, మధ్య ప్రాచ్యదేశాలతో వ్యాపార సంబంధాలు పెరిగాయి. 15,16వ శతాబ్దా ల్లో భారతదేశాన్ని సందర్శించిన అనేకమంది విదేశీ యాత్రికులు ఆనాటి విదేశ వర్తక వ్యాపారాన్ని గురించి యెంతగానో పొగిడారు.

పై విషయాలను బట్టి మధ్య యుగాలనాటి ఆర్ధిక పరిస్థితులు మొత్తం మీద మెరుగ్గా ఉన్నట్లేనని తెలుసుకొనవచ్చును. భారతదేశంలో సంపద, ఐశ్వర్యం గరించి, ఆనాటి విదేశీ యాత్రికులు అమితంగా ప్రశంసించారు. "హిందూ దేశం సువిశాలమైంది. బంగారు, వెండి నిల్వలు ఇక్కడ విస్తారంగా ఉన్నాయి" అని బాబరు పేర్కొన్నాడు. ఏది ఏమైనప్పటికి సమాజంలో తారతమ్య భేదాలు లేవని చెప్పకూడదు. ఐశ్వర్యవంతులు,

ధనిక వర్గం సకల భోగభాగ్యాలు అనుభవిస్తూ వుంటే చిన్న సన్నకారు పేద రైతులు, చేతివృత్తు ల వారు కార్మికులు, కూలీలు బీదరికాన్ని అనుభవించారని చెప్పక తప్పదు.

**1.8. సాంఘిక - సాంస్కృతిక పరిస్థితులు**

నాటి సమాజాన్ని పరిశీలిస్తే కుల వ్యవస్థ బలపడి కట్టుబాట్లు పెరిగినట్లు తెలుస్తుంది అంటరానితనం, బానిసత్వం వ్యాపించాయి. బాల్యవివాహాలు ఎక్కువయ్యాయి. వితంతువుల పరిస్థితి దయనీయమయ్యింది ఉన్నత వర్గాల ప్రజలలో బహు భార్యత్వం అమలులో ఉంది. సతీసహగమన దురాచారం రాజపుత్ర స్త్రీలలో ప్రబలంగా ఉంది శత్రువుల బారి నుండి తమ ప్రాణాల రక్షణకొరకు రాజపుత్ర స్త్రీలు మూకుమ్మడిగా అగ్నికి ఆహుతయ్యే ఆచారం ఉంది. దీనిసే జౌహర్ అనే వారు. సామాన్య ప్రజలు ఏకపత్నీవ్రతులు. సూఫీ భక్తి ఉద్యమాల వల్ల ప్రజల మధ్య సామాజికంగా ఎలాంటి అసమానతలు, ఘర్షణలు తలెత్తలేదు. ప్రజలందరూ సుహృద్భావంతో కలిసిమెలిసి జీవించారు.

15.16 శతాబ్దాలలో భారతదేశంలో సమాజం రెండు ప్రధాన వర్గాలుగా ఉండేది హిందువులు, ముస్లింలు ముస్లిం పాలకులు సహజంగా తమ మతం వారికి ప్రాధాన్యమిచ్చేవారు. భారతదేశంలోని ముస్లిం రాజులు ఇస్లాం మతాన్ని రాజ్యమతంగా ప్రకటించారు. ఢిల్లీ సుల్తానుల కాలంలో కొంతమంది రాజులు హిందువుల పట్ల పక్షపాత వైఖరితో, వారిపై జిజియా పన్నును విధించారు. కొన్ని సందర్భాలలో రాజుల ఆజ్ఞ మేరకు బలవంతంగా మతమార్పిడులు జరిగాయి. పరిపాలనా వ్యవహారాల్లో, ఉద్యోగ విషయాల్లో హిందువుల పట్ల వివక్షత చూపేవారు టర్కీ, ఆఫ్ఘన్ రాజులు ఇస్లాం మత సూత్రాల ప్రాతిపదికపై రాజ్యపాలన చేసేవారు ఉన్నతోద్యోగాల్లో కీలకమైన స్థానాల్లో ముస్లింలనే నియమించారుకాని కాలక్రమేణా తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోడానికి సమర్ధవంతంగా పరిపాలన చేయుటకు హిందువుల సహాయ, సహకారాలు అనివార్యమయ్యాయి. కాబట్టి హిందూ సమాజంలో అగ్రకులాలకు చెందిన వారికీ పాలనాయంత్రాంగంలో స్థానం కల్పించారు. భూమిశిస్తు, శాంతి భద్రతల యంత్రాంగంలో ముఖ్యంగా క్రింది స్థాయి ఉద్యోగాలలోహిందువులను నియమించారు. అందువల్ల ముస్లిం పాలకులు తమ ఆధిక్యాన్ని కాపాడుకోవడానికి, రాజ్యాలను సమర్ధవంతంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడింది. మధ్య యుగాల్లో భారతదేశంలో నివసిస్తున్న ముస్లింలంతా ఒకే శాఖకు చెందినవారు కారుఢిల్లీ సుల్తానుల కాలంలో భారతదేశంలో ముస్లిం అధికారాన్ని స్థాపించిన వారిలో టర్కీ ఆఫ్ఘన్, పర్షియన్ అరబ్ దేశస్తులు ముఖ్యులు ఆ తర్వాత సమాజంలో నుండి ఇస్లాంలోకి మారిన వారిని "హిందుస్థానీ ముస్లింలు" గా పిలిచేవారు. అధికార నిర్వహణ విషయంలోగాని, ఉన్నతోద్యోగాల నియామకం విషయంలోగాని బయట నుంచి వచ్చిన ముస్లింలకే ప్రాధాన్యమివ్వడం జరిగింది. అందువల్లనే ఢిల్లీసుల్తానుల కాలంలో వారికే పెద్ద పెద్ద జమీందారీలు హోదాలు, బిరుదులు లభించాయి. హిందూస్థానీ ముస్లింల పట్ల వివక్షత చూపడం జరిగింది అందువల్ల ఢిల్లీసుల్తానుల అధికారం క్షీణిస్తున్న దశలో ఈ ముస్లింలు ఆధిక్యతను పెంచుకొని మాళ్వా గుజరాత్, దక్కను రాష్ట్రాలలో రాజ్యాధికారాన్ని చేపట్టారు.

సుమారు 11వ శతాబ్దం నుంచి ఇస్లాం మతం భారతదేశంలో వ్యాప్తి చెందం వల్ల ఆ మతం హిందూ సమాజాన్ని ప్రభావితం చేసింది. అదే విధంగా హిందూ మత ప్రభావం ముస్లింల మీద ఉండింది హిందూమతం, ఇస్లాం మధ్య సఖ్యత పెరగడం వల్ల భారతదేశంలో ఒక విధమైన మిశ్రమ సంస్కృతి అభివృద్ధి చెందింది 16వ శతాబ్దంలో సూఫీ భక్తి ఉద్యమకారులు కబీర్, నానక్, రామానంద మొదలైన వారు ప్రజలలో ఐక్యమత్యాన్ని మత

సామరస్యాన్ని బోధించారు. ఈ యుగంలో వెలసిన అనేక ప్రాంతీయ రాజ్యాలు రాజులు, దక్కనులోని ముస్లీం రాజులు ఈ నూతన సంస్కరణ ఉద్యమం వల్ల ప్రభావితులయ్యారు. అందువల్లనే ఈ రాజ్యాల్లో మత సుహృద్భావం హిందూ ముస్లీం ఐక్యత సాధ్యమైంది కాశ్మీరును జయించిన మహమ్మదీయ రాజులు బ్రాహ్మణ పండితులను ఆదరించారు. అంతేకాదు, మత సహనాన్ని పాటించి సంస్కృత, హిందీ భాషలను ప్రోత్సహించారు. బెంగాల్ నవాబులు బెంగాలీ భాష సారసత్వాభివృద్ధికి కృషిచేశారు. జోన్ పూర్, మాళ్వారాజులు కూడా తమ ప్రజల పట్ల మతపరమైన వివక్షత చూపలేదు. ఆనాటి మత సామరస్యానికి మరో నిదర్శనం సారస్వతం. భక్తి ఉద్యమ ప్రభావం వల్ల ప్రాంతీయ భాషలు ముఖ్యంగా బెంగాలీ, హిందీ, మరాఠీ, మైథిలి, దక్కని, ఉర్దు అభివృద్ధి చెందాయి 16వ శతాబ్దంలో సమాజంలో మత ఘర్షణలు గాని, కొట్లాటలుగాని అంత ఎక్కువగా ఉన్నట్లు కన్పించవు ఈ కాలంలో భక్తి ఉద్యమం బోధించిన సామరస్యం, హిందూ ముస్లిం ఐక్యత అన్యోన్యత అందుకు ముఖ్యకారణం.

**1.9. మతం**

16వ శతాబ్దం నాటికి భారతీయ సమాజం హిందూ ముస్లిం అనే రెండు ప్రధాన వర్గాలుగా విభజింపబడి ఉండేది. ఢిల్లీ సుల్తానులు పాలనా కాలంలో కొంతమంది ప్రముఖులు హిందువుల పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శించడం జరిగింది. కొన్ని సందర్భాలలో బలవంతపు మత మార్పిడులు జరిగాయి. పాలనా వ్యవహారాలలో ఉద్యోగ నియామకాలలో హిందువుల పట్ల వివక్షత ప్రదర్శించబడింది. అయితే కాలక్రమేణా తమ అధికారాన్ని సుస్థిర పరచడానికి సమర్ధ పాలనకు హిందూ సమాజంలోని అగ్రవర్ణాల వారికి పాలనా యంత్రాంగంలో స్థానం కల్పించడం జరిగింది. ఇస్లాం మతంలోకి మారినవారు హిందూస్థానీ ముస్లింలుగా పిలువబడ్డారు

అనేక దశాబ్దాలుగా కలిసి జీవించడం వల్ల ఒకరిపై మరొకరి ప్రభావంతో ఒక విధమైన మిశ్రమ సంస్కృతి ఏర్పడింది. సూఫీ, భక్తి ఉద్యమం వల్ల మత సామరస్యం ఏర్పడి, హిందూ ముస్లింఐక్యత ఏర్పడింది 16వ శతాబ్దంలో పై రెండు వర్గాల మధ్య మత ఘర్షణలు గాని, మత వైషమ్యాలు గాని ఉన్నట్లు కనిపించదు

**1.10. సైనిక స్థితి**

బాబర్ భారత దేశ దండయాత్ర కాలం నాటికి దేశంలోని సైనిక బలహీనత కొట్టొచ్చినట్లు కనపడింది దేశ రక్షణ కోసం ఉత్తర భారతదేశంలో ఎటువంటి ప్రయత్నం ఏ పాలకుడు చేసి ఉండలేదు. సైనిక పరిస్థితి యుద్ధతంత్రం ఆయుధ సామాగ్రి చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి చిన్న రాజ్యాలైన ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ లు సైతం పాశ్చాత్య దేశాల శతఘ్నులను పోలిన ఆయుధాలను సమకూర్చుకొన్నాయి. అటువంటి చొరవ అటు ముస్లిం పాలకులు గాని హిందూ రాజులు ప్రదర్శించి ఉండలేదు. లోడీలు పాలనా కాలంలో ఢిల్లీ సుల్తానుల సైన్యం జాతీయ స్వరూపాన్ని కోల్పోయింది. సైనికులు తమపై అధికారుల ఆజ్ఞకు లోబడి ఉన్నారే గాని ఢిల్లీ సుల్తానులు అధికారం వారిపై చాలావరకు నశించింది.

రాజపుత్రస్థానంలోని మార్వార్, మేవాడులలో కూడా సైన్యం స్థితి ఇదేవిధంగా ఉంది భారతదేశ సరిహద్దుల ఆవల వివిధ దేశాలల్లో వస్తున్న సైనిక మార్పులు భారతదేశంలో ప్రవేశించలేదు పాతబడ్డ యుద్ధ వ్యూహాలనే పాలకులు పరిమితమై ఉన్నారు. కొద్దిలో చెప్పాలంటే మొగల్ సామ్రాజ్య స్థాపనాకాలానికి భారతదేశం అధోగతిలో ఉంది. అన్నిటికి మించి వాయువ్య సరిహద్దులను సైనికంగా నిర్లక్ష్యంచేయడం భారతదేశపాలకుల పెద్ద తప్పిదం వాయవ్య సరిహద్దులోని సైనిక కోటలు, బురుజులు, రక్షణ స్థావరాలు చెప్పలేనంత నిర్లక్ష్యానికి గురయ్యాయి.

**1.1. సారాంశము**

దేశంలోని రాజకీయ అస్తవ్యస్థత, సాంఘిక గందరగోళం, అనైక్యత, సైనిక బలహీనతల వల్ల భారతదేశంలో విదేశీయులు దండయాత్రలకు రంగం సిద్ధమయ్యింది. భారతదేశంపైకి దాడి చేయడానికి ఎదురు చూస్తు న్న బాబర్ ఈ పరిస్థితులను చక్కగా వినియోగించుకొని 1526 లో మొగల్ సామ్రాజ్య స్థాపన చేయడం జరిగింది.

**1.12. ప్రశ్నలు**

1. 1526 నాటి భారతదేశ రాజకీయ పరిస్థితులను అంచనావేయండి

2. బాబర్ భారతదేశంపై దండయాత్ర కాలంనాటి సాంఘిక, మత పరిస్థితులను తెలియచేయండి

**1.13. ఉపయుక్త గ్రంథాలు**


1. V. D. Mahajan:History of Medieval India(2007).
2. Mehta, Jaswant Lal: *Advanced Study in the History of Medieval India*. Vol. II (1981).
3. *Prasad, Ishwari, ed.*:As Mughal Prince*. The Life and Times of Humayun. (1955)*.
4. Chaurasia, RadheyShyam: History of Medieval India: from 1000 A.D to 1707 A.D
5. Chandra, Satish: Medieval India: From Sultanat to the Mughals (2005)
6. Prasad Ishwari: The Mughal Empire (1974)
7. Mujumdar. R.C: The History and Culture of the Indian People, Vol. 7


**డా.బి.వాణి**




**1525 నాటి భారతదేశం**

**పాఠం 2**

# బాబరు-మొగలు రాజ్యస్థాపన (క్రీ.శ. 1526-1530)

**2.0. విషయక్రమం**

2.1. లక్ష్యం

2.2. ఉపోద్ఘాతము

2.3. బాబర్ తొలి జీవితం

2.3.1. ఫర్గానా ప్రభువు

2.3.2. సామర్ఖండ్ ఆక్రమణ

2.3.3. కాబుల్ ఆక్రమణ

2.3.4. దౌలతా ఖాన్ ఆహ్వానం

2.3.5. సమర్ ఖండ్ కై బాబరు చివరి ప్రయత్నం

2.4. భారతదేశంపై బాబరు తొలి దండయాత్రలు క్రీ.శ. 1519 -24

2.4.1. మొదటి దండయాత్ర (క్రీ.శ. 1519)

2.4.2. రెండవ దండయాత్ర - (క్రీ.శ. సెప్టెంబరు 1519)

2.4.3. మూడవ దండయాత్ర (క్రీ.శ. 1520)

2.4.4. నాలుగో దండయాత్ర (క్రీ.శ. 1524)

2.5. మొదటి పానిపట్ యుద్ధం (1526, ఏప్రిల్ 21)

2.5.1. ఫలితాలు

2.5.2. బాబర్ విజయానికి కారణాలు

2.6. కాణ్వాయుద్ధం (1527, మార్చి 17)

2.6.1. ఫలితాలు

2.7. చందేరి ఆక్రమణ (1528)

2.8. గోగ్రా యుద్ధం (1529, మే 16)

2.9. రాజ్యవిస్తీర్ణం

2.10. చరిత్రలో బాబరు స్థానం

2.11. ఘనత

2.12. సారాంశము

2.13. ఉపయుక్త గ్రంథాలు

**2.1 లక్ష్యం**

బాబర్ 1526లో భారతదేశంలో మొగల్ రాజ్యస్థాపనను, రాజ్యవిస్తరణను వివరించడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

**2.2. ఉపోద్ఘాతము**

భారతదేశంలో నెలకొన్న పరిస్థితిని ఆసరాగా తీసుకొని ఢిల్లీ సుల్తానత్ ను అంతం చేసి మొగల్ సామ్రాజ్య స్థాపన చేసినవాడు బాబర్. ఇతడి అసలు పేరు జహీరుద్దీన్ మహమ్మద్ బాబర్ భారతదేశ చరిత్రలోనే గాక ఆసియాఖండ చరిత్రలోనే బాబర్ కు ప్రత్యేక స్థానం ఉంది. 1483 ఫిబ్రవరిలో జన్మించాడు. తల్లివైపు చెంఘీజ్ ఖాన్ వంశానికి, తండ్రి వైపు తైమూర్ వంశానికి చెందిన వాడు. అందువల్ల ఆసియా ఖండాన్ని గడగడలాడించిన ఈ ఇద్దరు మహా ఉపద్రవకారుల, మహావిజేతల రక్తం బాబర్ నాళాల్లో ప్రవహించింది మంగోలుల కర్కశత్వం, టర్కీ ల శక్తి సామర్థ్యాలు బాబర్ లో ఇనుమడించాయి అని చరిత్రకారులు అంటారు. బాబరు కేవలం ఐదు సంవత్సరాల కాలంలో భారతదేశం నలుమూలలా తన అధికారాన్ని విస్తరింపచేశాడు. భారతదేశంలో బాబరు మొగలు వంశస్థాపనకు బలమైన పునాది వేశాడు.

### 2.3. బాబర్ తొలి జీవితం (1526-1530)

1483 ఫిబ్రవరిలో జన్మించాడు. తల్లివైపు చెంఘీజ్ ఖాన్ వంశానికి, తండ్రి వైపు తైమూర్ వంశానికి చెందిన వాడు. అందువల్ల ఆసియా ఖండాన్ని గడగడలాడించిన ఈ ఇద్దరు మహా ఉపద్రవకారుల, మహావిజేతల రక్తం బాబర్ నాళాల్లో ప్రవహించింది మంగోలుల కర్కశత్వం, టర్కీ ల శక్తి సామర్థ్యాలు బాబర్ లో ఇనుమడించాయి అని చరిత్రకారులు అంటారు. ఫర్గానా పాలకుడు ఉమర్ షేక్ మీర్జా, బాబర్ తండ్రి. బాబరు చిన్నతనంలో మంచి తెలివితేటలతో టర్కీ పర్షియన్ భాషలను అభ్యసించాడు. బాల్యం నుంచే బాబరు యుద్ధ తంత్రంలో పరిపాలన నిర్వహణలో, దౌత్య విషయాల్లో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాడు బాబరు చిన్నతనం నుండి తన నాయనమ్మ అయిన అయిసాన్ దౌలత్ బేగంతో చనువుగా వుండేవాడు. ఆమె అతనికి మార్గదర్శకురాలు.

### 2.3.1 ఫర్గానా ప్రభువు

తండ్రి మరణానంతరం క్రీ.శ.1494లో అంటే తన 11వ, ఏట బాబరు ఫర్గనా సింహాసనాన్ని అధిష్టించాడు. కేవలం పన్నెండేళ్ళ లేబ్రాయంలోనే తండ్రి మరణించడంవల్ల బాబర్ ఫర్గానా సింహాసనాన్ని 1494లో అధిష్టించాడు. కానీ, బాబర్ దాయాదుల, బంధువులు ఈర్ష్యా ద్వేషాలకు గురయ్యాడు. పిన్న వయస్కుడైన బాబరును సింహాసనం నుంచి తొలగించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. సామర్ఖండ్ పాలకుడైన అహమ్మద్ మీర్జా 1494లోనే బాబర్ పై దాడి చేశాడు. కాని, అహమ్మద్ మీర్జా ప్రయత్నం ఫలించలేదు. మరు సంవత్సరమే అతడు మరణించాడు.

### 2.3.2 సామర్ఖండ్ ఆక్రమణ

సామర్ఖండ్ మీద బాబర్ మనసు పెట్టుకొన్నాడు. 1497లో సామర్ఖండ్ బాబర్ వశమైంది. కాని అది కేవలం వంద రోజులు మాత్రమే అతని ఆధీనంలో ఉంది. బాబర్ దురదృష్టవశాత్తు అనారోగ్యానికి గురికాగా, అతని మంత్రులు జహంగీర్ అనే బాబర్ సోదరుణ్ణి ఫర్గానాకు రాజుగా ప్రకటించారు జబ్బునుంచి కోలుకున్న బాబర్, సమయం వృధా చేయకుండా ఫర్గానాకు బయలుదేరాడు. ఫర్గానా తిరిగి సంపాదించుకోలేక పోవడమే కాకుండా అతడు సామర్ఖండ్ ను సహితం చేజార్చుకున్నాడు. దీని ఫలితంగా 1498 నాటికి బాబర్ రాజ్యభ్రష్టుడై ఒక సంవత్సర కాలం పాటు అగమ్యగోచర జీవితం గడిపాడు. స్వభావ సిద్ధంగా ఆశావాది గనుక ఏదో ఒక అవకాశం వస్తుందని దాన్ని సద్వినియోగ పరచు కొని తిరిగి రాజు నౌతానని బాబర్ గట్టిగా విశ్వసించాడు. తనకు పట్టిన దురదృష్టం పట్ల బాబర్ నవ్వుకున్నాడే గానీ, దుఃఖించలేదు. తిరిగి తనకు అదృష్టం పడుతుందని, యుద్ధభూమిలో శక్తి సామర్థ్యాలను ప్రదర్శించుకుంటాననే ఆశ అతడిని ఎన్నడూ విడనాడలేదని చరిత్రకారుడు కెనడి అభిప్రాయం వెలిబుచ్చాడు.

1499లో ఫర్గానాను, 1500లో సామర్కండ్ ను బాబర్ తిరిగి ఆక్రమించ గలిగాడు. కాని ఉజ్ బేగ్ ల వైషమ్యం వల్ల సామర్కండ్ తిరిగి అతడి చేజారిపోయింది. అదే సంవత్సరం ఫర్గానా రాజ్యాన్ని కూడా అతడు పోగొట్టుకున్నాడు. 1502 నాటికి తిరిగి అతడు రాజ్యభ్రష్టుడయ్యాడు. స్వదేశం మీద అతడు ఆశలు వదులుకొని, ఇతర రాజ్యాలపైన తన దృష్టిని కేంద్రీకరించడం మొదలుపెట్టాడు

**2.3.3.కాబూల్ ఆక్రమణ (1504)**

1501 నాటికి కాబూల్ తీవ్ర రాజకీయ సంక్షోభంలో చిక్కుకొని ఉంది. దాన్ని అదనుగా తీసుకొని 1504లో కాబూల్ ను బాబర్ ఆక్రమించాడు. అప్పటినుంచి అతడు తన దృష్టిని భారతదేశం పై సారించాడు. 1519 నాటికి అతడు చీనాబ్ వరకు చొచ్చుకొని రాగలిగాడు. 1520లో బదక్షాన్ ను ఆక్రమించి, దాన్ని హుమాయూన్ కు అప్పగించాడు. 1522లో కాందహార్ ను స్వాధీనపరచుకొని, దాన్ని కమ్రాన్ కు అప్పగించాడు.

**2.3.4. దౌలత్ ఖాన్ ఆహ్వానం**

ఇటువంటి సమయంలో భారతదేశానికి రమ్మని లాహోర్ రాష్ట్రపాలకుడు దౌలత్ ఖాన్, బాబర్ కు ఆహ్వానం పంపించాడు. ఇది బాబర్ కు సదవకాశమైంది. స్థానిక సహకారంవల్ల, బాబర్ తన సైన్యాన్ని సర్ హింద్ మీదకు నడిపించగలిగాడు. కానీ అంతకన్నా ముందుకు అతడు పురోగమించలేకపోయాడు. దౌలత్ ఖాన్ తన సహకారాన్ని ఉపసంహరించుకొన్నందువల్లనే ఇటువంటి పరిస్థితి ఏర్పడింది

**2.3.5. సమర్ ఖండ్ కై బాబరు చివరి ప్రయత్నం:**

బాబరు ఆఫ్ఘనిస్తాన్ చక్రవర్తి అయిన తర్వాత కూడా సమరఖండ్ పై ఆశలు వదులుకోలేదు. క్రీ.శ. 1511లో సమర్ఖండ్ రాజైన షాయిబాన్ ఖాన్ మరణించాడు. ఈ అవకాశాన్ని తీసుకొని బాబరు, పర్షియారాజు సహకారంతో సమరఖండ్ పై దాడి చేసి విజయం సాధించాడు. కాని స్వల్పకాలమే నిలిచింది. ఉబైయదుల్లా ఖాన్ అనే ఉజ్ బేగ్ నాయకుడు క్రీ.శ. 1512 లో, కుల్-ఇ-మాలక్ అనే ప్రదేశం వద్ద బాబరును ఓడించాడు. నిరాశ, నిస్పృహలతో బాబరు కాబూల్ తిరిగి వచ్చి అటుపిమ్మట బాబరు మళ్ళీ ఎప్పుడూ సమర్ ఖండ్ పై దండయాత్ర చేయలేదు. బాబరు తన ఆఫ్ఘనిస్తాన్ రాజ్యంతో, తృప్తిపడలేదు ఆఫ్ఘనిస్తాన్లో సుస్థిరమైన పరిపాలన స్థాపించిన తర్వాత భారతదేశం వైపు తన దృష్టి మళ్ళించడం జరిగింది

చిన్నతనం నుంచి అనేక యుద్ధాలు చేసి అనేక రకాలైన సైన్యాలకు నాయకత్వం వహించి యుద్ధతంత్రంలో మంచి అనుభవాన్ని గడించాడు. ఉజ్ బేగ్ లు, మంగోలులు, పర్షియన్లు, ఆఫ్ఘనులు మొదలైన వారితో యుద్ధాలు చేయడం వల్ల, బాబరుకు, వాని యుద్ధతంత్రాలు సైనిక విధానాలు అనుసరించం చాలా సులువైంది. ఉజ్ బేగ్ల నుండి తులుగ్మా విధానాన్ని, మంగోలు, ఆఫ్ఘనుల నుండి అంబుష్కడ్, తురుష్కుల నుండి చలన అశ్విక దళాన్ని, పర్షియన్ల నుండి ఫిరంగులు ఉపయోగాన్ని నేర్చుకొన్నాడు. వీటి ఆధారంగా తన సొంత యుద్ధ తంత్రాన్ని, సైనిక విధానాన్ని రూపొందించుకొన్నాడు. క్రీ.శ. 1514-19 మధ్య కాలంలో బాబరు ఉస్తాద్ అలీ ముస్తాఫా అనే టర్కిష్ వారిని తన సైన్యంలో ఫిరగి దళానికి అధిపతులుగా నియమించుకొన్నాడు. సైన్యం ఉపయోగార్థం బాబరు ఫిరంగులను, మందు గుండ్లను తయారు చేయించి, శక్తివంతమైన అశ్విక దళాన్ని కూర్చుకొని భారతదేశంపై దండెత్తటానికి పూనుకున్నాడు.

**2.4. భారతదేశంపై బాబరు తొలి దండయాత్రలు క్రీ.శ. 1519 -24:**

బాబరు కాబూల్ రాజుగా వున్నపుడు భారతదేశంపై నాలుగుసార్లు దండెత్తటానికి ప్రయత్నించాడు. ఈ ప్రయత్నాలను ముందుగా భారతదేశం యొక్క స్థితిగతులను భౌగోళిక పరిస్థితులను తెలుసుకోవటం కోసమే

**2.4.1. మొదటి దండయాత్ర (క్రీ.శ. 1519):**

బాబరు మొదటిసారిగా భారతదేశంపై క్రీ.శ. 1519లో దండెత్తాడు ఆఫ్ఘన్ - భారత్ సరిహద్దు ప్రాంతంలో నివసించే యుసఫ్ జహ అనే కొండజాతి వారు అనేక సార్లు తిరుగుబాట్లు చేసి బాబరుకు కప్పం చెల్లించకుండా నిరాకరించారు. యుసఫహ తిరుగుబాటును అణచిన తర్వాత బాబరు కైబరు కనుమలను దాటి భారత భూభాగంలో ఉన్న జవూర్ పట్టణాన్ని ఆధీనం చేసుకొన్నాడు. ఆ తర్వాత జీలం నదిని దాటి ఒడ్డున ఉన్న భేరాను కూడా ఆక్రమించాడు.

**2.4.2. రెండవ దండయాత్ర - (క్రీ.శ. సెప్టెంబరు 1519):**

క్రీ.శ. 1519 సెప్టెంబర్ నెలలో బాబరు తన రెండవ భారతదేశ దండయాత్రలో కైబరు కనుమగుండా ప్రవేశించి యుసఫ్ జహజాతి వారిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. ఈ దండయాత్రలోనే పెషావరు కట్టుబడిచేసి అక్కడ మొగల్ సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసాడు. బాదాక్షాన్ లో తిరుగుబాటు మొదలైందని. బాబరు కాబూలుకు తిరిగి వెళ్ళిపోయాడు.

**2.4.3. మూడవ దండయాత్ర (క్రీ.శ. 1520):**

మూడవ దండయాత్రలో బాబరు తన ప్రత్యర్థులను ఓడించి, పంజాబ్ లోని బడోర్ భేరాసియాలో కోట ప్రాంతాన్ని వశపర్చుకున్నాడు. కానీ సయ్యద్ పూర్ లోని ప్రజలు బాబరును ప్రతిఘటించడంతో బాబరుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బాబరు సయ్యద్ పూర్ ను తన సైనికబలంతో జయించిన కాలంలోనే కాందహార్లో షాబేగ్ నాయకత్వంలో తిరుగుబాటు మొదలైంది. దీనిని అణచివేయటానికి బాబరు వెంటనే మరలి వెళ్ళిపోయి క్రీ.శ. 1522-24 మధ్య కాలంలో ఆఫ్ఘనిస్తాన్లో చెలరేగిన అనేక తిరుగుబాట్లను అణచివేసి సుస్థిరమైన రాజ్యాన్నిస్థాపించాడు.

**2.4.4. నాలుగో దండయాత్ర (క్రీ.శ. 1524):**

ఈ దండయాత్ర క్రీ.శ. 1524 లో జరిగింది. ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రాహీంలోడికి అతని పంజాబు గవర్నరైన దౌలతాఖాన్ లోడికి మధ్య శతృత్వం ఏర్పడింది. అందువల్ల తనను పంజాబు అధిపతిని చేస్తే బాబరు సార్వభౌమాధిపత్యాన్ని అంగీకరిస్తానని దౌలత్ ఖాన్ లోడి బాబరుకు ప్రతిపాదించగా, దౌలతాఖాన్ ఆహ్వానాన్ని అంగీకరించి బాబరు నాలుగోసారి క్రీ.శ. 1524లో భారతదేశంపై దండయాత్ర చేశాడు. ఇంతలోనే ఇబ్రాహీంలోడి సైన్యాలు లాహోరుపై దండయాత్ర చేసి దాన్ని ఆక్రమించగా, దౌలతాఖాన్ పంజాబ్ నుండి పారిపోయెను. బాబరు సైన్యాలు లాహోరు పట్టణానికి చేరుకొని లోడిసైన్యాలపై, తీవ్రమైన యుద్ధం జరిపి ఇబ్రహీం సైన్యాలను ఓడించి లాహోరును స్వాధీనపరచుకొన్నాయి. పిమ్మట బాబరు దీపాల్ పూర్, జలంధర్, సుల్తాన్ పూర్ ను కూడా స్వాధీనపరుచుకొని దీపాల్ పూర్ ను ఆలంఖాన్ లోడికి, సుల్తాన్ పూర్ ను దిలావర్ ఖాన్ కు (దౌలతాఖాన్ కుమారుడు), జలంధర్ ను దౌలత్ ఖాన్ లోడీకి పరిపాలనా సౌలభ్యం కోసం అప్పగించాడు. కాని దౌలత్ ఖాన్ లోడి, ఒప్పందాన్ని అతిక్రమించి దీపాల్ పూర్, సుల్తాన్ పూర్ లనుఆక్రమించడంతో ఆలంఖాన్ ను తరిమివేసి పంజాబును ఆక్రమించడంతో ఆలంఖాన్ కాబుల్లోని బాబరుకుజరిగిన సంఘటనలను వివరించడం జరిగింది. అంతేకాక బాబరు ఢిల్లీకి రాజును చేస్తే పంజాబును బాబరు రాజ్యమైన కాబూలునందు కలపడానికి అంగీకరించటం. అందువలన

ఆలంఖాన్ కు సహాయం చేయాల్సిందిగా బాబరు తన పంజాబు సైన్యానికి ఆజ్ఞాపించాడు. కాని ఆలంఖాన్ పంజాబు తిరిగిరాగానే ఢిల్లీపై దండయాత్ర చేయకుండా, దౌలత్ ఖాన్ తో చేయి కలుపుతాడు. తర్వాత వీరిద్దరూ కలిసి ఢిల్లీపై దండయాత్ర చేస్తారు కాని ఫలితం దక్కదు. విఫలులవుతారు. విషయంను తెలుసుకొన్న బాబరు మండిపడి తిరిగి భారతదేశంపై దండయాత్రకు ప్రయత్నాలు ప్రారంభిస్తాడు

**2.5. మొదటి పానిపట్ యుద్ధం (1526 ఏప్రిల్ 21)**

భారతదేశ ఆక్రమణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు బాబర్ చేసుకొన్నాడు 1525 నవంబర్ లో కాబూల్ నుంచి సైన్యాన్ని నడిపిస్తూ త్వరలోనే పంజాబ్ ను స్వాధీనపరచుకొన్నాడు భయకంపితుడైన దౌలత్ ఖాన్ మిలావత్ దుర్గంలో తలదాచుకున్నాడు. వెంటనే బాబర్ ఆకోటను చుట్టుముట్టాడు లొంగిపోవడం తప్ప దౌలత్ ఖాన్ కు ప్రత్యామ్నాయం లేకపోయింది. బాబర్ అతడిని వదిలివేసి, భేరాకు పంపించాడు. మార్గమధ్యలో దౌలత్ ఖాన్ మరణించాడు. ఈ విధంగా పంజాబ్ సునాయాసంగా అతడి వశమైంది.

సర్ హింద్ మీదగా బాబర్ ఢిల్లీ పైకి సైన్యాన్ని నడిపించాడు. దారిలో అతడికి ఢిల్లీ ప్రభువుల అండదండలు లభించాయి. ఇదే సమయంలో చిత్తోడ్ పాలకుడు రాణా సంగా కూడా బాబర్ తోపాటు ఇబ్రహీం లోడి పైకి దండెత్తడానికి తన సంసిద్ధతను ప్రకటించాడు. ఇబ్రహీంలోకి పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని పంజాబ్ వైపు ప్రయాణం కట్టాడు దీనికి ముందే అతడు రెండు సైన్యాలను హిస్సార్ వైపు నడిపించాడు. ఒక సైన్యం హుమాయూన్ చేతుల్లో పూర్తిగా ఓడిపోయింది. రెండోది కూడా ఓడి వెనకకు మళ్ళవలసి వచ్చింది. బాబర్ పానిపట్ చేరుకొని, సైనిక శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇబ్రహీంలోడి ఒక లక్ష సైన్యంతో బాబర్ పైకి నడిచాడు. బాబర్ కు కేవలం 12 వేల సైన్యం మాత్రమే ఉంది. ఇరు సైన్యాలు చారిత్రాత్మకమైన పానిపట్ మైదానంలో మోహరించాయి. శతఘ్నిదళం ఉండటం మూలాన బాబర్ సైనిక పరిస్థితి మెరుగ్గా ఉంది 1526 ఏప్రిల్ 21న ఇరుపక్షాలకు భీకరపోరాటం జరిగింది. బాబర్ శతఘ్నిదళం లోడి సైన్యం పైన కాల్పులు ప్రారంభించింది. ముందువైపు కాల్పులు, ఇరువైపులా, వెనుక భాగం నుంచి బాణాలు లోడి సైన్యాన్ని తునాతునీయలు చేశాయి. ఈ యుద్ధం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు సాగింది. ధైర్యంగా పోరాడుతూ ఇబ్రహీంలోడి యుద్ధభూమిలో చివరి శ్వాస వదిలాడు. 1500 మంది లోడీ సైనికులు అతడితో పాటు మరణించారు. మరణించిన వారిలో గ్వాలియర్ పాలకుడు రాజా విక్రమజిత్ కూడా ఉన్నాడు. ఇబ్రహీం మరణంతో ఢిల్లీ సైన్యం నామరూపాలు లేకుండా పోయింది. మొగల్ సైన్యం లోడి సైన్యాన్ని వెన్నాడుతూ, ఢిల్లీలో ప్రవేశించింది. దారిలోను, ఢిల్లీలోను వేలమంది మొగల్ కత్తులకు బలయ్యారు. ఈ యుద్ధ ఘటనను బాబరు తన స్వీయ చరిత్రలో ఈ విధంగా వ్రాసుకున్నాడు."The Sun had mounted spear-high when the onset began and the battle lasted till midday, when the enemy were completely broken and routed, and my people Victorious and triumphant. By Grace of Almighty God this difficult affair was made easy to me, and that mighty army, in the course of half a day, was laid in the dust".

**2.5.1. ఫలితాలు**

మొదటి పానిపట్ యుద్ధం చారిత్రాత్మకమైంది. లోడీ సైనిక పాటవం సర్వనాశనమైంది. దీనివల్ల హిందూస్థాన్ సార్వభౌమత్వం ఆఫ్ఘన్ ల నుంచి మొగలుల చేతుల్లో కి పోయింది ఒక 15 సంవత్సరాలు మినహాయిస్తే భారతదేశంలో మొగలుల పాలన రెండు వందల సంవత్సరాల పాటు సాగింది. మొగల్ వంశానికి చెందిన చక్రవర్తులు చాలా రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించుకొన్నారు. మొగల్ పరిపాలనవల్ల భారతదేశంలో హిందూ, ముస్లిం

సంస్కృతులు సంగమం చెంది మిశ్రమ సంస్కృతి విరాజిల్లింది. మొదటి పానిపట్ యుద్ధంలో బాబర్ విజయం సాధించినా అతడికి ఇంకా బలమైన శత్రువులే ఉన్నారు. కాని ఉత్తర భారతదేశంపై సార్వభౌమత్వాన్ని స్థాపించుకోడంలో పానిపట్ విజయం పెద్ద మెట్టుగా పరిణమించింది

**2.5.2. బాబర్ విజయానికి కారణాలు**

బాబర్ విజయానికి అనేక పరిస్థితులు దోహదం చేశాయి. వాటిలో ఇబ్రహీంలోడీ అనుసరించిన అనుచిత రాజకీయ విధానం ప్రధానమైంది. అతడు ఆఫ్ఘన్ ప్రభువులను అమితంగా అవమానించాడు. దీనివల్ల అతడి శక్తి కుంటుపడింది. అతడికి ప్రజాభిమానం కూడా లోపించింది. బాబర్ విజయానికి అతడి యుద్ధ వ్యూహం, శతఘ్నిదళం ప్రధాన భూమిక నిర్వహించాయి. ఆ కాలం నాటి యుద్ధ వ్యూహ రచయితలలో బాబర్ అగ్రగణ్యుడిగా ఖ్యాతి నార్జించాడు. ఇబ్రహీంలోడి అతడికి భిన్నంగా ఎటువంటి సైనిక శిక్షణగాని, యుద్ధతంత్ర నిపుణతగాని లేనటువంటివాడు. అనుభవంగాని, నైపుణ్యంగాని లేనివాడు ఇబ్రహీంలోడి, అని బాబర్ తన ఆత్మకథలో రాసుకొన్నాడు. భారతీయ సైనికులకు మరణించడం మాత్రమే తెలుసుగాని, పోరాటం చేయడం అసలు తెలియదని కూడా బాబర్ రాసుకొన్నాడు. బాబర్ సైన్యం ప్రదర్శించిన క్రమశిక్షణ, ఉత్సాహం ఇబ్రహీంలోడి సైన్యంలో ఏమాత్రం కనపడలేదు. రాణా సంగా సహాయంగాని, ఇతర రాజపుత్రుల సహాయంగాని తీసుకొని ఉండి ఉంటే ఇబ్రహీంలో విజయం సాధించి ఉండే వాడే! కానీ అది సాధ్యపడనందువల్ల బాబర్ కు మొదటి పానిపట్ యుద్ధంలో సంపూర్ణ విజయం ప్రాప్తించి ఢిల్లీ ఆగ్రాలు వశమయ్యాయి.

**2.6. కాణ్వా యుద్ధం (1527 మార్చి, 17)**

మొదటి పానిపట్టు యుద్ధము తరువాత బీహార్ రాజ్యాలను ఎంతో సునాయాసంగా జయించినా భారతదేశంలో స్థిరుడవలెనని సంకల్పించిన బాబరుకు రాజపుత్రులొక వైపున, బీహార్, బెంగాల్ ఆఫ్ఘనులు మరొక వైపు పక్కలో బల్లెలుగా తయారైనారు అందులో రాజపుత్రులు ప్రథములు.

ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించిన తర్వాత బాబర్, తన దృష్టిని ఇబ్రహీంలోడిని మించిన శత్రువు మేవార్పాలకుడైన రాణా సంగ్రామసింహుని పైకి మరల్చాడు. ఇతడిని రాణా సంగా అని కూడా అంటారు. ఢిల్లీ సింహాసనం అదిష్టించే ఆలోచన కూడా సంగాకు ఉంది రాజస్థానుకు చెందిన పాలకులను సంఘటిత పరచడమే కాకుండా ఇతడు ఇబ్రహీంలోడి సోదరుడు మహమ్మద్ లోడిని కూడా తనవైపుకు తిప్పుకొన్నాడు. కాని, ఆఫ్ఘన్ ప్రభువులందరు ఈ కీలకమైన సమయంలో రాణా సంగాతో చేతులు కలపలేదు. అదే జరిగి ఉన్నట్లయితే భారతదేశ చరిత్ర మరో విధంగా ఉండేదని, కొందరు చరిత్రకారులు అభిప్రాయపడ్డారు ఎనిమిది లక్షల ఆశ్విక దళంతో, 500 గజబలంతో, 120 మంది సైనిక నాయకులతో రాణా సంగ్రామసింహుడు బాబర్ తో తలపడడానికి సిద్ధపడ్డాడు మార్వార్, అంబర్, గ్వాలియర్, అజ్మీర్, చందేరి పాలకులు, మహమ్మద్ లోడీ అతడితో చేతులుకలిపారు. మేవార్ రాజు రాణాసంగుడు రాజపుత్రులకు నాయకత్వం వహించినాడు. మహాయోధుడు, రాజపుత్రులలో శ్రేష్ఠుడు భారతదేశంలో స్థిరపడవలెనని నిశ్చయించిన బాబరును ఎట్లాగైనా తరిమివేసి రాజపుత్ర ప్రాబల్యాన్ని ఢిల్లీలో పాదుకొల్పవలెననే కాంక్షతో తనవారిలో నూతన చైతన్యాన్ని రగుల్కొల్పినాడు. తైమూర్, చెంగీజ్ ఖాన్ వలె బాబరు తిరిగి వెళ్ళకపోవడం ఇతనికి ఆశాభంగం కలిగింది. భూత భవిష్యత్తులలో ఎన్నడూ జరగనటు వంటి గొప్ప ఘనకార్యాన్ని రాణా సాధించాడు. రాజపుత్రులనందరినీ కలిపి ఒక పెద్ద బందికట్టు ఏర్పాటు చేసాడు. దీనిలో మొత్తం 7 గురు రాజులు, 9 మంది పెద్ద నాయకులు, 104 గురు చిన్న నాయకులు చేరినారు. బాబరు వ్యతిరేకంగా

ఇబ్రాహీం సోదరుడైన మహమ్మద్ లోడిని రాజుగా గుర్తించి, రైసిన్, మేవాటి సుల్తానులకు సంబంధించిన సైన్యాన్ని కూడా కలుపుకొన్నాడు.

రాజపుత్ర శౌర్యాన్ని తెలుసుకొన్న బాబర్, యుద్ధ వ్యూహాన్ని పటిష్టంగా రూపొందించాడు. ఆగ్రా సమీపంలో ఉన్న కాణ్వా వద్ద 1527 మార్చి, 17న రాజపుత్రులకు, మొగలులకు పోరాటం జరిగింది. రాజపుత్రుల ధైర్యసాహసాలు, వారి పరాక్రమాన్ని తెలుసుకొన్న బాబర్ సైన్యంలో ధైర్యం సన్నగిల్లింది. దాంతో వారు తాత్కాలికంగా నిర్వీర్యులయ్యారు. తన సైనికులను ఉత్తేజపరచడానికి బాబర్ హిందువులపై పవిత్ర మత యుద్ధాన్ని ప్రకటించాడు ఇకపై మద్యం ముట్టనని, అపఖ్యాతితో బతకడం కన్నా గౌరవంతో మరణించడంమేలని ప్రకటించి, తన సైనికులను పోరాటానికి ప్రోత్సహించాడు. తన సైనికులను తన వాగ్దాటితో ముగ్ధులను చేశాడు. ఇనుమడించిన ఉత్సాహంతో, మొగల్ సైన్యం తన ఫిరంగిదళంతో రాజపుత్రులమీద విరుచుకుపడింది.

రాజపుత్ర సైన్యం వివరాల గురించి చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి బాబరు లెక్క ప్రకారము రాణాసంగా సైన్యం సంఖ్య 2 లక్షలు కాగా డా॥ ఈశ్వరీ ప్రసాద్ అంచనా ప్రకారం రాజపుత్రుల సైన్యం సంఖ్య 1 లక్ష 20 వేలు. ఎ.యల్ శ్రీవాత్సవ అనే చరిత్రకారుడు రాణా సంగా సైన్యం 80 వేలుంటుందని పేర్కొన్నాడు. మొత్తం మీద బాబరు సైన్యం కంటే రాణా సైన్యం పెద్దది. సైన్యాలు 1:2 నిష్పత్తిలో ఉన్నాయి. రాణా ఎన్ని ప్రయత్నాలు చేసినాడో బాబరు కూడా అంతే పెద్దఎత్తున సన్నాహాలు చేసినాడు దాదాపు 40,000 సైన్యాన్ని సమకూర్చుకొని బాబరు సిక్రీవద్ద సైన్య శిబిరం నిలిపాడు. ఈలోగా సరిహద్దులలో ఉన్న బయానాసుల్తాన్ బాబరుకు లొంగిపోవటం వల్ల దానిని స్వాధీనపరచుకోవడానికి కొందరిని పంపినాడు. బాబరు మెల్లగా తనసైన్యాలు కాణ్వాకు మళ్ళించాడు. రాజపుత్రులు అంతకు ముందే అక్కడికి చేరి దగ్గరనున్న కొండను ఆక్రమించినందువల్ల తాను గ్రామానికి దిగువ భాగాన సైన్యాన్ని నిలిపినాడు. సైన్యరక్షణకు పూర్వం కన్నా ఎక్కువ శ్రద్ధ తీసుకొన్నాడు.

1. యథా ప్రకారంగా బండ్ల జోడీలను నిలిపి ఈ సారి జంతు చర్మాలకు బదులుగా ఇనుపగొలుసులతో కట్టించినాడు

2. పిట్టగోడలకు బదులుగా పెద్ద పెద్ద చక్రాలున్న ముక్కాళ్ళ పీటలను నిలబెట్టి వాటికి డాళ్ళు దుస్తులు వేళ్ళాడదీసినాడు.

3. ఆ వెనుక బాంబరు ఫిరంగులు (Mortar) ఒకవైపు, మరోవైపు చక్రాలున్న ఇతర మరఫిరంగులు, తుపాకి సైనికులు (Musketeers) తిరుగుడు ఫిరంగులు (Swivel guns) నిలిపాడు.

4. వాటి వెనుక సైన్య మధ్య భాగము.

5. మధ్య భాగానికి కుడి, ఎడమ చివరి భాగాల 'తులుగ్మా' సైనికులు, మధ్యభాగంలో బాబరు, హుమాయూన్ కుడి, మహదిఖాజా (బాబరు బావ) ఎడమవైపున, యుద్ధాన్ని నడుపుటానికి ఆసీనులైనారు

**2.6.1. యుద్ధఫలితాలు:**

1. కాణ్వా యుద్ధంలో ఓడిపోవడం వల్ల రాజపుత్రులు భారతదేశంపై సార్వభౌమాధికారాన్ని పొందే అవకాశాన్ని శాశ్వతంగా కోల్పోయారు.

2. కాణ్వా యుద్ధం రాజపుత్రుల ఓటమికీ, బాబరు అధికార వ్యాప్తికి బాగా దోహదపడింది

3. ఈ యుద్ధం తర్వాత బాబరు ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు.

4. కాణ్వా యుద్ధం నుండి పారిపోయి, చందేరి రాజైన మేదినీ రాయ్, తన దుర్గంతో తలదాచుకోవడం జరిగింది.

5. రాజపుత్రులు వీరోచితంగా పోరాడి మరణించారు.

6. యుద్ధభూమిలో రాణా సంగా తీవ్రంగా గాయపడి యుద్ధరంగం నుంచి నిష్క్రమించాడు.

7. అవమానభారంతో కృంగిపోయి రెండు సంవత్సరాల తరువాత అతడు మరణించాడు.

**2.7. చందేరి ఆక్రమణ (1528)**

కాణ్వా యుద్ధ ఫలితంగా, రాజపుత్ర శక్తి కుంటుపడిందేగాని పూర్తిగా నేలమట్టం కాలేదు రాజపుత్ర కూటమికి చందేరి బలమైన కేంద్రంగా ఉంది. మేదినీ రాయ్ దీనికి నాయకుడు. 1528 జనవరి 20న బాబర్ చందేరి పై దండయాత్ర చేశాడు. రాజపుత్రులు వీరోచితంగా పోరాడారు. కానీ, ఫలితం లేకపోయింది. బాబర్ చందేరి దుర్గాన్ని వశపరచుకున్నాడు. రాజపుత్ర సైన్యానికి అపార నష్టం సంభవించింది. రాజపుత్ర స్త్రీలు అధిక సంఖ్యలో అగ్ని గుండంలోకి దూకి ఆత్మాహుతి చేసుకొన్నారు. దీనినే 'జౌహార్' అంటారు. ఈ విజయానంతరం బాబర్ ను ఎదిరించగల రాజపుత్ర నాయకుడు లేకుండా పోయాడు. చందేరీ ముట్టడితో, మధ్య భారతంలోని ప్రాంతాలన్నీ బాబరు ఆక్రమణలోకి వచ్చాయి. ఇది జరిగిన కొద్ది కాలానికి రాజపుత్ర వీరులకు మరో కేంద్రమయిన రణతంబోర్ కూడా బాబర్ వశమైంది.

**2.8. గోగ్రా యుద్ధం (1529 మే, 6)**

బాబరు శత్రువులలో ఇంకా ఆఫ్ఘనులు మిగిలారు. వీరిలో ఇబ్రహీంలోడి తమ్ముడైన మహమ్మద్ లోడి ముఖ్యుడు. రాజపుత్రులను అణచి వేసిన తరవాత బాబర్ ఆఫ్ఘన్లను ఎదుర్కొన్నాడు. బెంగాల్, బీహార్ లోని ఆఫ్ఘన్లు, ఇబ్రహీంలోడి సోదరుడు మహమ్మద్ లోడీ నాయకత్వంలోనూ, బెంగాల్ సుల్తాన్ నస్రత్ షా నాయకత్వంలోనూ బాబరును భారతదేశం నుంచి తరిమివేసి, ఆఫ్ఘన్ రాజ్య పునరుద్ధరణకు సిద్ధమయ్యారు. అందువల్ల బాబరు ఆఫ్ఘనులను శాశ్వతంగా తుదముట్టించాలని నిశ్చయించాడు బాబర్ ఆఫ్ఘన్ లపై యుద్ధాన్ని ప్రకటించి, గోగ్రా వద్ద 1529 మే 6న వారిని ఓడించాడు. ఈ యుద్ధంలో బాబరుసైన్యాలు విజయాన్ని సాధించాయి. మహమ్మద్ లోడీ బర్మాకు పారిపోయాడు. బాబరు బీహారును ఆక్రమించాడు. ఆ తరవాత బాబర్ బెంగాల్ నవాబు నస్రత్ షా తో సంధి చేసుకొన్నాడు. ఒకరి సార్వభౌమాధికారాన్ని మరొకరు గుర్తించాలి, ఒకరి శత్రువులకు మరొకరు ఆశ్రమ మివ్వకూడదనినిర్ణయించుకున్నారు.

**2.9. రాజ్యవిస్తీర్ణం**

ఈ విజయాల వల్ల బాబర్ సామ్రాజ్యం పంజాబ్ నుంచి బెంగాల్ వరకు, హిమాలయాల నుంచి గ్వాలియర్ వరకు విస్తరించింది. తరచు యుద్ధాలు చేయడంవల్ల బాబర్ ఆరోగ్యం క్షీణించి 1530 డిసెంబర్ 26న తన 48వ ఏట మరణించాడు.

**2.10. చరిత్రలో బాబరు స్థానం**

బాబరు చిన్నతనంలోనే తుర్కీ, పారశీక భాషల్లో పాండిత్యాన్ని సాధించాడు అతని మేధాశక్తికి తను రచించిన స్వీయ చరిత్ర చక్కని ఉదాహరణ. తుర్కీ భాషలో చక్కని గద్యశైలిని ఉపయోగించాడు. దీనినే 'దివాన్' అంటారు. ఆనాటి సమకాలీన కవులందరిచేత మన్నలను పొందిన ఈ 'దివాన్' శైలి మధ్య యుగ ముస్లిం ప్రపంచంలో ఒక మచ్చుతునక. తుర్కీలో ఇంకా పాటలు, పద్యాలు వ్రాశాడు. అదే విధంగా పారశీక భాషలో కూడా పద్యాలు రచించాడు. ఈ పారశీక పద్య శైలిని 'ముబాయన్' అని అంటారు. బాబరు భాషా శైలికి, పాండిత్యానికి అతని రచనలు మచ్చుతునకలు. స్వీయచరిత్రయైన తుజుక్-ఇ-బాబరి బాబరు రచనాశైలిని తెలియజేస్తుంది ఈ రచన

విశిష్ట స్థానం పొందింది గనకనేబాబరును "స్వీయ చరిత్రల రాకుమారుడు" అని చరిత్రకారులు వర్ణించారు. సారస్వతంతో పాటు ప్రకృతి రమణీయకతను కూడా బాబరు తన రచనల్లో పొందుపర్చారు.

బాబరు సేనాపతిగా అనేక మంది ప్రశంసలనందుకొన్నాడు. కఠినమైన పరిస్థితుల్లో కూడా పట్టుదల విడవకుండా తన అనుచరుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచి నిరంతరం యుద్ధానికి సన్నాహాలు చేశాడుసైనికుల పట్ల సానుభూతితో, ప్రేమతో వ్యవహరించేవాడు. యుద్ధవ్యూహ రచనలో బాబరు చాలా క్రియాత్మకంగా వ్యవహరించేవాడు. మేధావి, సైనికుడే కాకుండా బాబరు గొప్ప రాజ్య స్థాపకుడు. బాబరు చనిపోయే నాటికి తన రాజ్యం ఆఫ్ఘనిస్తాన్ నుంచి బెంగాలు వరకు సింధునది నుంచి గంగానది వరకు వ్యాపించింది. భారతదేశంలో మొగలుల అధికారం ఉత్తరాన హిమాలయ పర్వతాల నుండి దక్షిణాన గ్వాలియర్ వరకు, వాయువ్యంలో కైబర్ నుంచి ఉత్తరాన బెంగాల్ వరకు వ్యాపించింది. బాబరు కేవలం ఐదు సంవత్సరాల కాలంలో భారతదేశం నలుమూలలా తన అధికారాన్ని విస్తరింపచేశాడు. భారతదేశంలో బాబరు మొగలు వంశస్థాపనకు బలమైన పునాది వేశాడు. బాబరు కేవలం అదృష్టవంతుడైన సైనికుడు మాత్రమే కాని రాజ్యాన్ని నిర్మించిన శిల్పికాదు. అయినప్పటికీ తన మనుమడు అక్బరు నిర్మించే అత్యంత ప్రకాశవంతమైన కట్టడానికి మొదటి పునాది వేశాడు", అని లేన్ పూల్ బాబరు ఘనతను పేర్కొన్నాడు.

**2. 11. ఘనత**

భారతదేశ చరిత్రలోనే గాక ఆసియాఖండ చరిత్రలోనే బాబర్ కు ప్రత్యేక స్థానం ఉంది. పట్టుదల, కార్యదీక్ష, మనోనిబ్బరం కల్గిన అసాధారణ వ్యక్తి. భర్తగా, తండ్రిగా, సైనికుడిగా, పాలకుడుగా బాబరు గొప్పవ్యక్తి. కులీన కుటుంబంలో జన్మించిన మంచి సంస్కారవంతుడు. అమితమైన దైవభక్తి కలవాడు. పూర్వాచార పరాయణుడు, అయినా ముస్లిము కాని ఇతర మతాల వారిని హింసించే క్రూరుడు కాదు. ఇతడు గొప్ప విజేత, యుద్ధ వ్యూహ రచనా చతురుడు. అనేక ఒడుదుడుకులకు లోనై కూడా తన శక్తియుక్తులతో బాబర్ గొప్ప సామ్రాజ్యాన్ని భారతదేశంలో స్థాపించాడు. ఎప్పుడూ యుద్ధాలలో నిమగ్నమై ఉన్నందువల్ల కాలరాహిత్యంవల్ల పరిపాలన యంత్రాంగాన్ని నిర్మించలేకపోయాడు.

బాబర్ సారస్వతాభిమాని. తుర్కీ, పారశీక భాషలలో మంచి పాండిత్యం సంపాదించుకొన్నాడు. బాబర్ తన ఆత్మకథ తుజుక్-ఇ-బాబరి ని తుర్కీ భాషలో రాసుకొన్నాడు. ఇది సమకాలీన పరిస్థితులకు దర్పణం పడుతుంది అందువల్ల మధ్య యుగాలనాటి ఆత్మకథల్లో దీనికి గణనీయమైన ప్రాశస్త్యం ఉంది బాబర్ ఇస్లాం మతాభిమాని. సున్నీ తెగకు చెందినవాడు. అయినా సమకాలీన పరిస్థితుల దృష్ట్యా పరిశీలిస్తే ఇతడు మత సహనాన్ని ప్రదర్శించాడనే చెప్పవచ్చు.

**2.12. ప్రశ్నలు**

1. బాబర్ భారతదేశంలో మొగల్ సామ్రాజ్యాన్ని ఏవిధంగా స్థాపించాడో తెలియజేయండి?
2. బాబర్ విజయానికి కారణాలను వివరించండి.
3. మొదటి పానిపట్టు యుద్ధంలో బాబర్ విజయానికి కారణాలను తెలియచేయండి

## 2.13. ఉపయుక్త గ్రంథాలు


1. V. D. Mahajan: History of Medieval India(2007).
2. Mehta, Jaswant Lal: Advanced Study in the History of Medieval India. Vol. II (1981).
3. Prasad, Ishwari, ed.: *As Mughal Prince*. The Life and Times of Humayun. (1955).
4. Chaurasia, Radhey Shyam: History of Medieval India: from 1000 A.D to 1707 A.D
5. Chandra, Satish: Medieval India: From Sultanate to the Mughals (2005)
6. Prasad Ishwari: The Mughal Empire (1974)
7. Mujumdar. R.C: The History and Culture of the Indian People, Vol. 7


**డా.బి.వాణి**

**పాఠం 3**

# హుమాయూన్ (1540-45 మరియు 1555-56)

**3.0. విషయక్రమం**

3.1. లక్ష్యం

3.2. హుమాయూన్ (1540-45 మరియు 1555-56)

3.2.1. బాల్యము

3.2.2. హుమాయూన్ సింహాసనమధిష్టించుట (క్రీ.శ. 1530, డిసెంబరు 30)

3.3. హుమాయూన్ సింహాసనముకు వచ్చునాటి పరిస్థితులు లేక అతని సమస్యలు

3.4. రాజ్య పంపకం

3.4.1. ఖాళీ ఖజానా

3.5. భౌగోళిక విభిన్నత్వము

3.6. సైనిక వ్యవస్థ

3.6.1. కలంజర్ దండయాత్ర (1530)

3.6.2. దౌరాయుద్ధం

3.6.3. చునార్ యుద్ధం

3.6.4. గుజరాత్ పై యుద్ధం

3.6.5. షేర్ ఖాన్ తో పోరాటం

3.6.6. చౌసా యుద్ధం (1539)

3.6.7. కనౌజ్ యుద్ధం (1540)

3.7.మొగల్ రాజ్యపునః స్థాపన

3.8. మరణం

3.9. వైఫల్యానికి కారణాలు

3.10. చరిత్రలో హుమాయూన్ స్థానము

3.11. హుమాయూన్ - సమీక్ష

3.12. సారాంశము

3.13. ప్రశ్నలు

3.14. ఉపయుక్త గ్రంథాలు

**3.1 లక్ష్యం**

హుమాయూన్ జీవితము అతను సింహాసనముకు వచ్చు నాటి పరిస్థితులు అతను చేసిన యుద్ధాలు చరిత్రలో హుమాయూన్ స్థానమును తెలియజేయేటమే ఈ పాఠం లక్ష్యం

హుమాయున్ జీవితాన్ని, రాజ్యవిభజనను, రాజ్య భ్రష్టత తిరిగి పునః ప్రతిష్టించుకొన్న విధానాన్ని తెలియజేయడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

**3.2 హుమాయూన్ (1540-45, 1555-56)**

హుమాయూన్ పూర్తి పేరు నాసిరుద్దీన్ హుమాయూన్ హుమాయూన్ అనగా అదృష్టవంతుడని అర్థం. కాని దీనికి భిన్నంగా అతడి జీవితం గడిచింది.

**3.2.1 బాల్యము:**

హుమాయూన్, బాబర్ జ్యేష్ఠ కుమారుడు. 1508 మార్చి 6న జన్మించాడు. హుమాయూన్ అంటే బాబర్ కు అమితమైన మక్కువ. బాబర్ మరణానంతరం 1530లో హుమాయూన్ మొగల్ సింహాసనాన్ని అధిష్టించాడు హుమాయున్ క్రీ.శ. 1508, మార్చి 6న, బాబరు, తల్లి బహీమ్ బేగంకు జన్మించాడు. ఇతని పూర్తి పేరు నసీరుద్దీన్ మొహమ్మద్ హుమాయూన్. కాబూల్ రాజ్యం జయించిన తరువాత కొద్ది కాలానికే జన్మించడం చేత బాబరు ఇతనికి "హుమాయున్" లేక అదృష్టవంతుడు అనే శ్రేష్ఠ నామము పెట్టినాడు

పాండిత్యప్రకర్షలకు ప్రాణమిచ్చే బాబరు తన కుమారుని విద్యాభ్యాసానికి సకల సౌకర్యాలు కల్పించాడు. తన కార్యదర్శులుగా ఉన్న ఖాజా కలాన్, షేక్ జైనుద్దీన్లను హుమాయూనుకు ఉపాధ్యాయులుగా నియమించాడు వారి శిక్షణలో హుమాయూన్ తుర్కీ, అరబ్బీ, పారశీక భాషలలో చదవడం, వ్రాయడం నేర్చుకుని చరిత్ర, భూగోళము, గణితాలలో పరిజ్ఞానము సంపాదించుటయే గాక జ్యోతిష్యశాస్త్రం, నక్షత్రశాస్త్రం, తత్వశాస్త్రంపై ఆశక్తి కనబర్చాడు. మరియు స్వారీ చేయటం, తుపాకీ పేల్చడం, బాణం సంధించడం, కత్తియుద్ధం మొదలైన అనేక యుద్ధ విద్యలలోనూ, వేటాడడంలోను, కొండచరియలలో, అడవులలో మార్గాలను వెదకి పట్టుకోవడంలోనూహుమాయూన్ ప్రశంసనీయమైన శక్తిసామర్థ్యాలను సంపాదించాడు.

హుమాయూన్ తన యవ్వన కాలంలో క్రీ.శ. 1520 నుంచి 1529 వరకు బదాక్షన్ ప్రాంతానికి అధిపతిగా నియమితమయ్యాడు.ఉద్రేక, ఆవేశపరులైన ఉజ్ బేగ్ లను చాకచక్యంతో, నేర్పుతో, ఓర్పుతో అణచివేశాడు. బాబరు హిందూదేశ దండయాత్రలలో సహాయపడడానికి 10,000 మంది బదాక్షన్ సైనికులతో తండ్రిని అనుకరించాడు. పానిపట్టు, కాణ్వా యుద్ధాలలోనే కాకుండా ఆగ్రాను దానిని ఆనుకొనియున్న జోన్ పూర్, జోధ్ పూర్, ఘాజీపూర్, కల్పి ప్రాంతాలను ఆక్రమించడంలో కూడా చెప్పుకోదగ్గ పాత్ర నిర్వహించాడు. ఆగ్రాలో పానిపట్టులో ఇబ్రహీంలోడికి సహాయకుడిగా యుద్ధం చేసిన విక్రమ్ జిత్ కుటుంబం వారిని అవమానించక మన్నించి విడిచిపెట్టాడు దానికి కృతజ్ఞతా పూర్వకంగా వారి నుంచి 70 లక్షల దామ్ (బంగరు నాణేలు) పొందినాడు. కాణ్వా యుద్ధం తర్వాత కాబూల్ కు వెళ్ళిన హుమాయూన్ క్రీ.శ. 1529లో తిరిగి భారతదేశానికి వచ్చి శంభాల్ గవర్నర్ గా పనిచేశాడు. ఈ కాలంలోనే ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలలో తనకున్న పాండిత్యాన్ని, నమ్మకాన్ని పురస్కరించుకుని హుమాయూన్ అనేక రకాల పరిశోధనాత్మక ప్రయోగాలు చేశాడు.

**3.2.2 హుమాయూన్ సింహాసనమధిష్టించుట (క్రీ.శ. 1530, డిసెంబరు 30):**

తనకున్న సంతానంలో బాబరు ఎక్కువగా ప్రేమించినది, ఆదరించినది తన పెద్ద కుమారుడైన హుమాయూన్నే. కొత్తగా స్థాపితమైన రాజ్యం కావడం చేత హుమాయూన్ రాజవ్వటం ఇష్టం లేనివారు కొంతమంది కుట్రపన్నారు. హుమాయూనుకు మారుగా బాబరు రెండో కుమారుడైన కమ్రాన్నుగాని బాబరు అల్లుడైన మహమ్మద్ జమాన్ మీర్జానిగాని, బాబరు బావగారైన మహుది ఖ్వాజా అనే సేనాధిపతినిగాని సింహాసనంపై కూర్చోపెట్టాలని బాబరు ప్రధానమంత్రియైన అమీర్ నిజాముద్దీన్ అలీఖాలీఫా కుట్రపన్నాడు కాని మొదట్లోనే దాన్ని అణచివేయడం జరిగింది. ఎవరు ఏమన్నా జేష్ఠుడైన హుమాయూన్ జన్మహక్కును బాబరు మన్నించి తన చివరి

రోజులలో హుమాయూను రప్పించి మంత్రుల సమక్షంలో అతనిని తన వారసుడిగా నియమించి కన్నుమూసాడు. తండ్రి పోయిన నాలుగోరోజున అంటే క్రీ.శ. 1530, డిసెంబరు 30వ తేదీన, హుమయూన్ తన 23వ ఏట పట్టాభిషేకము చేసుకుని రాజ్యాధిపత్యము స్వీకరించాడు

హుమయూన్ క్రీ.శ. 1530లో రాజ్యానికి వచ్చినప్పటి నుండి క్రీ.శ.1556లో మరణించేవరకు చాలా ఇక్కట్లు అనుభవించాడు. ఇతని కాలంలో జరిగిన సంఘటనలను బట్టి హుమాయూన్ జీవితంలోని ప్రతి విషయాన్ని గురించి చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. మొదటిది హుమాయూన్ కు నిజంగా రాజ్యాధికారం ఉందా? రెండోది తమ్ములతో ఇతనికున్న సంబంధ స్వరూపం ఎటువంటిది, మూడోది 'కమ్రాన్' తిరుగుబాటుకు కారణాలేవి? నాలుగోది రాజుగా హుమాయూన్ శక్తి సామర్థ్యాలు ఏమిటి? అనే వాటిని గురించి చరిత్రకారులు అనేక సిద్ధాంతాలను లేవదీసినారు. ఇవన్నీ సందర్భోచితంగా తెలుసుకోవలసి ఉన్నది.

**3.3 హుమాయూస్ సింహాసనముకు వచ్చునాటి పరిస్థితులు లేక అతని సమస్యలు**:

హుమాయూన్ అంటే అదృష్టవంతుడు అని అర్థము. కాని అతడు నిజానికి చాలా దురదృష్టవంతుడు. బాబరు ఏర్పరిచిన రాజ్యానికి పునాదులు బలహీనంగా ఉన్నాయి. బాబరు అనేక యుద్ధాలు చేసి రాజపుత్రులను ఆఫ్ఘన్లను ఓడించినప్పటికీ మొగలు రాజ్యాధికారము పూర్తిగా వేళ్లూను కోలేదు భారతదేశంలోని అనేకమంది రాజుల దృష్టిలో మొగలులు పరాయి దేశస్తులు అందువల్ల వారిపట్ల ఈర్ష్య, ద్వేషాలున్నాయి. బాబరుకు చాలినంత సమయం లేనందున మొగలు రాజ్యాధికారాన్ని సుస్థిరం చేయలేకపోయాడు రాజ్యంతో బాటు తండ్రినుంచి హుమాయూన్ అనేక సమస్యలను స్వీకరించవలసివచ్చింది.

**3.4 రాజ్య పంపకం**

తన తండ్రి కోరిక మేరకు హుమాయూన్ మొగల్ రాజ్యాన్ని సోదరుల మధ్య పంపకం చేశాడు. సంభాల్ ను అస్కరికి, ఆల్వార్ను హిందాల్ కు, కాబూల్, కాందహారులను కమ్రాన్ కు ఇవ్వడం జరిగింది. ఈ పంపకమే హుమాయూన్ కష్టాలకు మూలమయింది. కమ్రాన్ కాబూల్, కాందహార్లతో తృప్తి పడక పంజాబ్ ను ఆక్రమించుకున్నాడు. సామ్రాజ్యాన్ని తన సోదరుల మధ్య పంపకం చేసినందువల్ల ఆర్థికంగా, సైనికంగా హుమాయూన్ బలహీనపడ్డాడు

పానిపట్, గోగ్రా యుద్ధాలలో బాబర్ చేతిలో ఓటమి పాలయిన ఆఫ్ఘన్ లు తమ సార్వభౌమత్వాన్ని పునః ప్రతిష్టించుకోడానికి తీవ్రమయిన ప్రయత్నాలు మొదలు పెట్టారు జాన్ పూర్ లో మహమ్మద్ లోడీ, బెంగాల్ లో నస్రత్ షా, బీహార్ లో షేర్ ఖాన్ బలం పుంజుకొని, భారతదేశం నుంచి మొగలులను పారదోలడానికి చర్యలు ప్రారంభించారు. వీటికి తోడు, హుమాయూన్ కు ఉన్న కొన్ని వ్యక్తిగత బలహీనతలు కూడా అతని పతనానికి కారణమయ్యాయి. హుమాయూన్ కు రాజకీయ చతురత, కార్యదీక్ష, సమయస్ఫూర్తి లేవు. మితిమీరిన భోగలాలసత్వానికి లోనయ్యాడు. బాబరు పరిపాలనా పద్ధతిని సక్రమంగా అమలు చేయకముందే మరణించాడు. అందువలన బాబరు పరిపాలనా పద్దతిని కొంతవరకు నిర్మించినా, అతను నియమించిన జాగీర్దారులు, ఇతర అధికారులు ఎవరికి తోచినట్లు వారుపరిపాలించసాగారు.

**3.4.1 ఖాళీ ఖజానా:**

హుమాయూన్ రాజ్యానికి వచేటప్పటికే రాజ బొక్కాసమంతా నిండుకొన్నది. 'కలందర్' అనే బిరుదు నందుకున్న బాబరు తాను జయించుకున్న రాజ్యాల ఖజానాలన్నింటినీ నిలువునా దోచాడు. కాని అతడు చేసిన

యుద్ధాలు కట్టిన భవనాల వ్యయము ఆదాయానికి మించగా హుమాయూన్ కూడా రాజ్యం చేపట్టిన పిదప ఆర్థికవ్యవస్థ మెరుగుపరచుటకు తగిన చర్యలు తీసుకొనకపోగా విపరీతమైన ఖర్చు చేశాడు. దిన్ ఫణా నగర నిర్మాణానికి, హిందాల్ వివాహానికి, తన విజయోత్సవాలకు ధనాన్ని తృణప్రాయంగా ఖర్చుపెట్టాడు

**3.5 భౌగోళిక విభిన్నత్వము:**

బాబరు నిర్మించిన సామ్రాజ్యము భౌగోళికముగా సమైక్యంగా లేదు.. అంటే అది వివిధ దేశాల సమ్మేళనము. మధ్య ఆసియాలోని బాల్క్, బదాక్షన్లు, ఆఫ్ఘనిస్తానులోని కాబూల్ష్ కాందహార్, ఘుజనీ, హీరట్లు, హిందూదేశంలోని పంజాబ్, సింధూ, ముల్తాన్ రాష్ట్రాలు మొగల్ సామ్రాజ్యంలోని భాగాలు

**3.6 సైనిక వ్యవస్థ:**

బాబరు నుండి హుమాయూనుకు సంక్రమించిన మొగల్ సైన్యంలో క్రమశిక్షణ కరువైంది. ఎందుకనగా సైన్యములో తుర్కీ, ఆఫ్ఘనిస్థాన్ష్ పర్షియా, బదక్షాన్, మంగోలియా దేశాలకు చెందిన అనేక తెగలున్నాయి. స్వాభావికంగా కలహప్రియులైన వారు బాబరు మరణానంతరం మరింత రెచ్చిపోయారు. భారతదేశంలో సమీకరించిన మొగలాయి సైన్యం పూర్వపు సైనిక పటిష్టతను కోల్పోయి సామాన్యంగా తయారైంది. మొగలులు తమ పూర్వపు యుద్ధ పద్ధతులను క్రమంగా విడిచిపెడుతూ వచ్చినా భారతీయ ఆఫ్ఘన్లు వాటిని అనుసరిస్తూ వచ్చాయి.

పైన వివరించిన సమస్యలతో హుమాయూన్ తన రాజ్యపాలన ప్రారంభించాడు. కానీ ఎంతవరకు సఫలీకృతుడైనాడో అతను చేసిన యుద్ధాల ద్వారా తెలుసుకుందాము

**3.6.1 కలంజర్ దండయాత్ర (1530)**

కలంజర్ పాలకుడు తన శత్రువులైన ఆఫ్ఘన్లకు సహాయం చేశాడనే కారణంతో, హుమాయూన్ 1530లో కలంజర్ పై దండెత్తి, విజయం సాధించాడు. కాని, దాన్ని స్వాధీన పరచుకొనక, నష్టపరిహారం మాత్రమే వసూలు చేసుకొన్నాడు. ఇది రాజనీతిజ్ఞత లేని చేష్ట.

**3.6.2 దౌరా యుద్ధం**

కలంజర్ పై హుమాయూన్ దండెత్తినప్పుడు బీహార్ లోని ఆఫ్ఘన్లు మహమ్మద్ లోడీ నాయకత్వం క్రింది మొగల్ రాష్ట్రమైన జాన్ పూర్ పై దాడిచేసి, ఆక్రమించారు. కాని, కొద్దికాలంలోనే హుమాయూన్ ఆఫ్ఘన్లను దౌరా యుద్ధంలో ఓడించి, దాన్ని తిరిగి స్వాధీనపరచుకొన్నాడు. మహమ్మద్ లోడి బీహార్ కు పలాయనం చిత్తగించాడు.

**3.6.3 చునార్ యుద్ధం**

బీహార్ లో షేర్ ఖాన్, చూనార్ కోటను స్థావరంగా చేసికొని తన సైనిక చర్యలను ముమ్మరం చేశాడు. షేర్ ఖాన్ ను అణచాలనే ఉద్దేశంతో హుమాయూన్ చునార్ కోటను ముట్టడించాడు. కానీ, చూనారును ఆక్రమించుకొనే సమయంలో షేర్ ఖాన్ రాజకీయ చతురత ప్రదర్శించి హుమాయూన్ తో సంధి కుదుర్చుకున్నాడు. అనంతరం హుమాయూన్ ఆగ్రా వెళ్ళి దాదాపు ఒక సంవత్సరం పైగా విందులు, వినోదాలతో కాలం వృథా చేసుకొన్నాడు. దీంతో బీహార్ లో షేర్ ఖాన్, గుజరాత్ లో బహదూర్ షా శక్తిని పుంజుకొని, హుమాయూన్ పై దాడికి సిద్ధమయ్యారు.

### 3.6.4 గుజరాత్ పై యుద్ధం

బహదూర్ షా వల్ల తన సామ్రాజ్యానికి ముప్పు ఏర్పడుతుందనే భయంతో హుమాయూన్ 1535లో గుజరాత్ పైకి దండెత్తాడు బహదూర్ షా డయ్యూకు పారిపోయాడు. హుమాయూన్ మాళ్వా, గుజరాత్ లను ఆక్రమించి, అక్కడ తన సోదరుడైన అస్కరీని గవర్నర్ గా నియమించాడు. అస్కరి అసమర్థుడైనందువల్ల బహదూర్ షా తిరిగి గుజరాత్ ను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు.

### 3.6.5 షేర్ ఖాన్ తో పోరాటం

గుజరాత్ పై హుమాయూన్ దాడి చేస్తు న్న తరుణంలో, షేర్ ఖాన్ బీహార్ లో తన బలాన్ని పెంచుకొని 1537 నాటికి బెంగాలను ఆక్రమించి, హుమాయూన్ కు కప్పం కట్టడం మానేశాడు. షేర్ ఖాన్ విజృంభణ తన సామ్రాజ్య మనుగడకు ప్రమాదకరమని భావించిన హుమాయూన్, షేర్ ఖాన్ పై యుద్ధా నికి సిద్ధపడ్డా డు షేర్ ఖాన్ బెంగాల్ లో ఉన్నందువల్ల హుమాయూన్ సులభంగా బీహార్ను ఆక్రమించుకోగలిగేవాడు. అలాగాక, చునార్ దుర్గ ముట్టడిలో హుమాయూన్ చాలాకాలం వృధా చేసుకొన్నాడు. అనంతరం బెంగాల్ రాజధాని గౌర్ పైకి నడిచి, దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకొన్నాడు. గౌర్ ఆక్రమణానంతరం హుమాయూన్ ఎనిమిది నెలలు విలాసాలలో మునిగి తేలాడు. ఈ లోపు షేర్ ఖాన్ హుమాయూన్ కు నిత్యావసర వస్తు వులేవీ చేరకుండా ఢిల్లీ బెంగాల్ మధ్యరాకపోకలకు అడ్డంకులు కలిగించాడు. ఈ అరాచక పరిస్థి తుల్లో హిందాళ్ తనను తాను మొగల్ చక్రవర్తిగా ప్రకటించుకొన్నాడు. ఈ పరిస్థి తుల్లో హుమాయూన్ రాజధానికి తిరుగు ప్రయాణం కట్టా డు

### 3.6.6 చౌసాయుద్ధం (1539)

రాజధాని చేరడానికి ప్రయాణంలో ఉన్న మొగల్ సైన్యం పైన షేర్ ఖాన్, గంగానది ఒడ్డు న ఉన్న చౌసా వద్ద 1539లో మెరుపుదాడి చేసి, విజయం సాధించాడు. ఎట్లా గో తప్పించుకొని హుమాయూన్ రాజధానికి చేరుకున్నాడు. ఆ తరవాత షేర్ ఖాన్ బీహార్, బెంగాల్ లను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకొని, వాటి స్వతంత్ర పాలకుడుగా ప్రకటించుకొన్నాడు. ఈ విజయాలతో ఉత్తేజితుడయిన షేర్ ఖాన్ తన దృష్టిని ఢిల్లీ ఆగ్రాల పై సారించాడు. ఇదే సమయంలో తన పేరును షేర్ షాగా మార్చుకున్నాడు.

### 3.6.7 కనౌజ్ యుద్ధం (1540)

ఆగ్రావైపు వస్తు న్న షేర్ ఖాన్ ను ఎదుర్కోవడానికి హుమాయూన్ రెండులక్షల సైన్యంతో కనౌజ్ చేరుకొన్నాడు. 1540లో జరిగిన యుద్ధంలో హుమాయూన్ కు పరాజయం సంభవించింది. షేర్ షా ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించాడు. ఇది భారతదేశ చరిత్రలో కనౌజ్ యుద్ధంగా ప్రసిద్ధి కెక్కింది పారిపోతున్న మొగల్ సైన్యాన్ని షేర్ షా, లాహోర్ వరకు తరిమాడు. ఇటువంటి దైన్యావస్థలో కూడా అతడి సోదరులు హుమాయూన్ కు ఏ విధమైన సహాయం అందించలేదు.

ఈ విధంగా రాజ్యభ్రష్టు డై హుమాయూన్ కాబూల్ కు పలాయనం చిత్తగించాడు. ఈ నికృష్ట పరిస్థి తుల్లో హుమాయూన్ కు పుత్రోదయమయ్యింది. కుమారుడికి అతడు జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్ అని నామకరణం చేశాడు. అక్బర్ తరవాత కాలంలో భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పాత్ర పోషించాడు.

### 3.7 మొగల్ రాజ్య పునఃస్థా పన

హుమాయూన్ 1544లో కాబూల్ నుంచి పర్షియా చేరుకొన్నాడు. పర్షియా చక్రవర్తి షాతమస్ప్ హుమాయూన్ కు షరతులతో కూడిన ఆశ్రయం ఇచ్చాడు. షాతమస్ప్ సహాయంతో హుమాయూన్ కాబూల్,

కాందహార్లను వశపరచుకొన్నాడు. ఆ తరువాత పెషావర్, లాహోరులను సహితం ఆక్రమించాడు. అనంతరం సూర్ వారసుల మధ్య జరుగుతున్న వారసత్వ తగాదాలను ఆసరాగా తీసుకొని, 1555లో ఢిల్లీ పాలకుడు సికిందర్ షాను ఓడించి, ఢిల్లీ, ఆగ్రాలను హుమాయూన్ తిరిగి ఆక్రమించాడు. ఈ విధంగా మొగల్ అధికారాన్ని భారతదేశంలో హుమాయూన్ పునః ప్రతిష్టించినట్లయిది.

**3.8 మరణం**

తాను సంపాదించిన అధికారాన్ని హుమాయూన్ ఎంతోకాలం అనుభవించలేదు. 1556లో హుమాయూన్ తన గ్రంథాలయం మెట్ల మీదనుంచి దిగే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి ప్రాణం కోల్పోయాడు

**3.9. హుమాయూన్ వైఫల్యానికి కారణాలు:**

హుమాయూన్ వైఫల్యానికి అనేకమైన కారణాలు కలవు. అందులో ముఖ్యమైనవి:

(1) బాబరు సంపాదించిపెట్టిన రాజ్యాన్ని తన తమ్ములకు పంచిపెట్టుట ముఖ్యంగా కాబూల్, కాందహార్, పంజాబ్ తన తమ్ముడైన కమ్రానుకు ఇచ్చుటవలన, హుమాయూనుకు సైన్యమును ఎన్నుకొను ప్రదేశాలు లేకపోవుట. ఎందుకంటే అప్పుడే స్థాపించిన మొగల్ రాజ్యానికి సైన్యమే అధికమైన ప్రాధాన్యత.

(2) హుమాయూన్ తన రాజ్యానికి మంచి పరిపాలన అందించి ప్రజల యొక్క అభిమానాన్ని చూరగొనవలసింది పోయి, రాజ్యవిస్తరణకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు. దీనికి ఒక ఉదాహరణ- కలింజర్ యుద్ధం- అతను ఎదుర్కొంటున్న పరిస్థితులకు వ్యతిరేకంగా ఈ దండయాత్రను పూనుకొంటాడు, సరే, దీనినైనా సంతృప్తిగా నిర్వహించాడా. మధ్యలోనే సంధికి ఒప్పుకొని కొంత యుద్ధ నష్టపరిహారంతో సరిపుచ్చుకుని వెళ్ళిపోతాడు.

(3) హుమాయూన్ వైఫల్యానికి ఇంకొక కారణం షేర్షాను తక్కువగా అంచనా వేయడం. క్రీ.శ.1532 చూనార్ పై దండయాత్ర చేసినప్పుడు, చూనార్ దండయాత్రను అర్ధాంతరంగా వదలివేయుట. షేర్షాతో సంధికి ఒప్పుకొని చూనార్ కోటను స్వాధీనం చేసుకోకుండా వెళ్ళిపోవుట.

(4) ఇరువైపులనుండి పొంచివున్న ప్రమాదాన్ని హుమాయూన్ సరిగా అర్థం చేసుకోలేకపోవుట. ఒకవైపు గుజరాత్ లో బహదూర్ షా, మరోప్రక్క బీహార్ లో షేర్షా ఎత్తు కు పైఎత్తు వేసివీరిద్దరు చేతులు కలిపి హుమాయూన్ దృష్టి ఎకవైపే వుండేటట్లు చేయుట గుజరాత్ లో హుమాయూన్ పోరాడేటప్పుడు షేర్షా తన రాజ్యాన్ని స్థిరపరచుట షేర్షాతో హుమాయూన్ పోరాడేటప్పుడు గుజరాత్ లో బహదూర్ షా తన రాజ్యాన్ని స్థిరపర్చుట జరిగింది ఈ రెండు రాజ్యాలతో ఒకేసారి యుద్ధం చేయగల్గిన స్థితి హుమాయూనుకు లేకపోవుట.

(5) రాజపుత్రుల సహాయ సహకారాలను అందుకోలేకపోవుట. గుజరాత్ బహదూర్ షా చిత్తూ రును ముట్టడించు సమయంలో, చిత్తూ రు రాజమాతారాణి కర్ణావతి పంపిన'రాఖీ'కి విలువనిచ్చి, బహదూర్ షాను ఎదుర్కొని వుంటే పరిస్థితులు వేరేవిధంగా వుండేవి కాని హుమాయూన్, బహదూర్ షా చిత్తూ రు ముట్టడి అయ్యేవరకు బహదూర్ షా తో ఎటువంటి యుద్ధం తలపెట్టలేదు. ఎందుకంటేబహదూర్ షా ఒక హిందూరాజ్యంపై పోరాడుతున్నాడని, చిత్తూ రు ముట్టడి అయిన తర్వాత బహదూర్ షాను యుద్ధంలో ఓడిస్తా డు దీనితో హుమాయూన్ రాజపుత్రుల సహాయ సహకారాలను ముందుముందు పొందలేకపోయాడు.

(6) యుద్ధసమయాల్లో హుమాయూన్ సమయానికివ్వవలసిన ప్రాధాన్యతను ఎక్కువగా ఇవ్వకపోవుట గుజరాత్ దండయాత్రలప్పుడు సుమారు ఆరునెలలు విలాసవంతమైన జీవితం గడుపుతాడు. ఈలోపు బహదూర్ షా తనకు దొరికిన సమయాన్ని సద్వినియోగం చేసుకుని, తను పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి సంపాదిస్తా డు ఇదేవిధంగా

షేర్షాతో యుద్ధం అప్పుడు కూడా ఆరునెలలపాటు కాలయాపన చేసి తన బెంగాల్ దండయాత్రకు గౌర్ వైపు పయనిస్తాడు. ఈలోపు 'షేర్ఖాన్ తన పరిస్థితులు చక్కపరచుకునిహుమాయూనుకు ఎదురుతిరిగుతాడు

(7) క్రీ.శ. 1539లో చౌసా యుద్ధంలో ఓడిపోయిన తర్వాత తను పోగొట్టుకున్న భూభాగాన్ని తిరిగి పొందే ప్రయత్నం చేయడు. కనూజ్ నుండి బెనారస్ వరకు షేర్షా ఆధీనమైపోతుంది.

(8) కనూజ్ యుద్ధంలో హుమాయూన్ దిగువ ప్రదేశాలను ఎన్నుకొనుట, మంచి అనుభవమున్న యోధులను యుద్ధంలోదించుట, తన ఆయుద్ధశక్తిని ఉపయోగించు కోలేకపోవుట కూడా హుమాయూన్ వైఫల్యానికి కారణములు.

(9) తరచుగా తన యుద్ధంలో వున్న సైన్యాధిపతులు హుమాయూన్ క్లిష్టపరిస్థితులో వున్నపుడు ఎదురు తిరుగుట, హుమాయూన్ ఇచ్చిన సూచనలను ఖాతరు చేయకపోవుట కూడా యుద్ధవైఫల్యాలకు దారిసింది.

(10) తన తమ్ముళ్ళు చేసిన ద్రోహాలకు కఠినమైన శిక్షలు యివ్వకుండా క్షమించుట వలన వారు మరలమరలా హుమాయూనన్ను కష్టాల పాలుచేసి దేశ, రాజ్య భ్రష్టుడిని చేస్తారు

(11) హుమాయూన్ కాలయాపన, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడుతాడు. యుద్ధంలో కొద్దిపాటి విజయానికి ఎంతో ఆనందపడి విలాసాలవైపు మొగ్గుచూపుతాడు. దీనిమూలంగా తన ప్రత్యర్థులు పరిస్థితులను తనవైపు మరల్చుకొనే అవకాశం ఏర్పడేది.

(12) హుమాయూన్ తనకు తానే విరోధి. ఉత్తములకు కావల్సిన శీలాన్ని పోగొట్టుకున్నాడు. పోరాడవలసిన సమయంలో కూడా విలాస జీవితాన్ని గడుపుతూ అంతఃపురము విడచిరాలేదు. అందువలననే అతను చక్రవర్తిగా, సైన్యాధిపతిగా రాణించలేకపోయాడు.

**3.10 చరిత్రలో హుమాయూన్ స్థానము:**

హుమాయూన్ కరుణామూర్తి. తండ్రి బాబరు మరణించేటప్పుడు సోదరులను కరుణతో చూడమని కోరినందువల్ల హుమాయూన్ తమ్ములను క్షమిస్తూ వుండేవాడు హుమాయూన్ అన్ని సమాయాల్లో ఓర్పుతో కష్టాలను ఎదుర్కొన్నాడు. అందువల్లనే హుమాయూన్ అసాధారణ వ్యక్తి. అయన సద్గుణసంపన్నుడు హుమాయూన్ వ్యక్తిత్వం, నడవడి, ప్రవర్తన మచ్చలేనివి. విధేయత గల కుమారునిగా తన తండ్రి సలహాను ఆజ్ఞలను తుచ తప్పకుండా పాటించాడు. అదే విధంగా తనపై కక్షగట్టి శత్రుత్వం పెంచుకొన్న బంధువులపై కూడా అత్యంత ప్రేమ, ఆదరాభిమానాలు చూపించాడు. తన సోదరులు, బంధువులు ఎన్ని సార్లు తనపై కుట్రలు, కుతంత్రాలు చేసి ఎదురు తిరిగినప్పటికీ, వాళ్లను క్షమించాడు. హుమాయూన్ సున్నీ మతస్తుడైననూ ఇతర మతాలవారిని ద్వేషించలేదు. భారతదేశంలో అనేక సార్లు హిందూరాజులతో యుద్ధాలు చేసినప్పటికీ మతద్వేషం పెంచుకోకుండా మత సహనాన్ని పాటించాడు. హుమాయూన్ మంచితనాన్ని, అతని దానగుణాన్ని ఫెరిస్టా విశేషంగా కొనియాడాడు.

హుమాయూన్ వ్యక్తిగా గొప్పవాడైనప్పటికీ, చక్రవర్తిగా, పరిపాలకుడిగా హుమాయూన్ రాణించలేకపోయాడు. ఇదే అతని తండ్రి అతనికి ఉన్న ముఖ్యమైన భేదం. తన పరిపాలనా కాలంలో హుమాయూన్ అనేక పొరపాట్లు చేశాడు సైనికుడిగా మంచి శిక్షణ, అనుభవం ఉన్నప్పటికీ చేసిన అన్ని యుద్ధాల్లో ఇంచుమించు పరాభవం పొందాడు. యుద్ధవ్యూహాన్ని రచించడంలో, సైనికులను నడిపించడంలో ఇతడు షేర్షాకు సమానుడు కాడు. శత్రువులను ఓడించి సమయానుకూల ఎత్తుగడలను వేసి సార్వభౌమాధికారాన్ని

ఏర్పరచుకోడంలో అనేకసార్లు విఫలుడయ్యాడు. అంతేకాకుండా సమాయానుకూల నిర్ణయాలు తీసుకోడంలో ఘోరంగా విఫలమయ్యాడు. దాంతో ప్రత్యర్థులు అతని బలహీనతను గ్రహించి మ అధికారాన్ని బలపర్చుకున్నారు. షేర్షాపై చేసిన అనేక యుద్ధా లు ఇందుకునిదర్శనం

క్రీ.శ. 1530 నుండి 1540 వరకు హుమాయూన్ నిరంతరం యుద్ధా లతోనే గడిపాడు యుద్ధా ల మధ్య విరామకాలంలో విలాసాలకు లోనయ్యాడు. చిన్నతనం నుంచి నల్లమందు తినడంవల్ల బలహీనుడైనాడు. అందువల్ల హుమాయూన్ ఒక సమర్ధవంతమైన పాలనా యంత్రాంగాన్ని నిర్మించలేకపోయాడు. ప్రజల బాగోగుల విషయంలో, రాజ్యంలో శాంతి భద్రతలను కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యాడు. భాద్యతాయుతమైన పాలకుడిగా హుమాయూన్ పేరు తెచ్చుకోలేదు. కాకపోతే అనేక కష్టాల నెరుర్కొని తిరిగి భారతదేశంలో మొగల్ వంశపాల ను ఏర్పరచి, అక్బరుకు మార్గం చూపించాడు. హుమాయూన్ మొగల్ రాజ్యాన్ని తిరిగి నెలకొల్పక పోయినట్లైతే భారతదేశం చరిత్ర ఇంకోవిధంగా ఉండేది. భారతదేశ చరిత్రలో హుమాయూనక్కు స్థా నం ఉండేది కాదు.

**3.11 హుమాయూన్ - సమీక్ష:**

జీవితంలో పెద్ద పరాజయం పొందినవాడు హుమాయూన్. అతని వారసత్వంలోని లోపాలతోపాటు స్వయం కృతాపరాధాలే అందుకు కారణాలైనవి. పాండిత్యంతోపాటు అతనిలో ఎన్నో సుగుణాలన్నాయి. కాని రాజనీతికి ప్రధాన లక్షణమైన దూరదృష్టి లోపించింది స్వమతంలో అతనికి దురభిమానంలేదు, ఐనప్పటికీ రాజపుత్రుల సహాయముపొంది సామ్రాజ్యాన్ని పటిష్ఠం చేయాలనే యోచన లేకపోయింది. మాలిసన్ అనే చరిత్రకారుడు చెప్పినట్లు, సామ్రాజ్యాన్ని స్థా పించడానికి గాని స్థా పించిన సామ్రాజ్యాన్ని సుస్థిరం చేయడానికి గాని అవసరమైన శక్తి సామర్థ్యాలు హుమాయూన్ లో లేవు. అతని కష్టాలన్నింటికీ అదేకారణము. 'హుమాయూన్' అన్న మాటకు 'అదృష్టవంతుడు" అని అర్థము; కాని మొగలాయి చక్రవర్తులలో ఇంతటి దురదృష్టవండుడు లేడు!

హుమాయూన్ పండితుడు. పరమత సహనం కలవాడు. కాని పరిపాలనాదక్షుడుగా, సైనికుడుగా అతడు రాణించలేకపోయాడు. రాజనీతిజ్ఞత కొరవడి, అతడు ఎన్నో పొరపాట్లు చేశాడు నల్లమందు అలవాటు, విందులు, వినోదాల జీవితం అతడి సామర్థ్యాల మీద దెబ్బతీశాయి. అతడి జీవితం యావత్తు ఆపజయాల సంకలనం పాలకుడుగా, సైనికుడిగా హుమాయూన్ ఎదగలేకపోయాడు.As Lane Poole observes 'If there was a possibility of falling, Humayun was not a man to miss it'.

కానీ పోగొట్టుకున్న సామ్రాజ్యాన్ని తిరిగి సంపాదించుకొని కొంతవరకు తన ప్రతిష్టను పునః ప్రతిష్టించుకొన్నాడు

**3.12. సారాంశము**

భారతదేశంలో నెలకొన్న అస్థిర రాజకీయ పరిస్థి తులను ఆసరాగా తీసికొని 1526లో భారతదేశం పై దాడిచేసి మొదటి పానిపట్ యుద్ధంలో ఢిల్లీ సుల్తానత్ చివరి పాలకుడు ఇబ్రహీం లోఢీని ఓడించి మొగల్ సామ్రాజ్య స్థాపనచేసినవాడు బాబర్ అనంతరం అనేక యుద్ధా ల ద్వారా రాజ్యాన్ని విస్తరింపజేయడం జరిగింది బాబర్ అనంతరం అతడి కుమారుడు హుమయూన్ పదవిని అధిష్టించి పరిపాలించాడు హమయూన్ వ్యక్తిగత లోపాలు, షేర్షా ఖాన్ విజృంభణవల్ల అతడు రాజ్యాన్ని కోల్పోయి, అనంతరం కోల్పోయిన రాజ్యాన్ని తిరిగి పొందడంజరిగింది.

### 3.13 ప్రశ్నలు

1. బాబర్ భారతదేశంలో మొగల్ సామ్రాజ్యాన్ని ఏవిధంగా స్థాపించాడో తెలియజేయండి.

2. హుమయూన్ జీవితాన్ని, అతడి వ్యక్తిగత లోపాలను వివరించండి.

3. షేర్ ఖాన్-హమయూన్ పోరాటాలను చర్చించండి.

### 3.14 ఉపయుక్త గ్రంథాలు


1. V. D. Mahajan: *History of Medieval India*(2007).
2. Mehta, Jaswant Lal:*Advanced Study in the History of Medieval India*. Vol. II (1981).
3. *Prasad, Ishwari, ed.:As Mughal Prince. The Life and Times of Humayun. (1955).*
4. Rama Shankar Avasthy:*The Mughal Emperor Humayun*


**డా.బి.వాణి**

**పాఠము 4**

# షేర్షా - సూర్ వంశ స్థాపన- షేర్షా పరిపాలన

**4.0 విషయక్రమం**


4.1 లక్ష్యం

4.2 ఉపోద్ఘాతం

4.3 షేర్ షా తొలి జీవితము

4.4 ససరామ్ జాగీర్ నిర్వహణ

4.5 బహీరాఖాన్ కొలువులో చేరిక

4.6 దక్షిణ బీహార్ పాలకుడు

4.7 చునార్ దుర్గం హస్తగతం

4.8 హుమయూన్ తో యుద్ధాలు

4. 9 సూర్ వంశపాలన

4.10 సైనిక చర్యలు

4.11 షేర్ షా పరిపాలనా సంస్కరణలు

4.12 మంత్రిమండలి

4.13 పరిపాలనా వికేంద్రీకరణ

4.14 అధికారుల బదిలీ

4.15 భూమి శిస్తు విధానం

4.16 రైతు సంక్షేమ చర్యలు

4.17 సైనిక సంస్కరణలు

4.18 న్యాయ సంస్కరణలు

4.19 పోలీస్ సంస్కరణలు

4.20 గూఢచారి సంస్కరణలు

4.21 వర్తక వాణిజ్యాలు - రహదార్లు

4.22 సరాయిలు

4.23 ఇతర ప్రజాహిత కార్యక్రమాలు

4.24 భవన నిర్మాణం

4.25 మత విధానం

4.26 ముగింపు

4.27 సారాంశము

4.28 ప్రశ్నలు

4.29 ఉపయుక్త గ్రంథాలు

**4.1 లక్ష్యం**

షేర్ షా తొలి జీవితాన్ని, సూర్ వంశస్థాపనను అతడి పరిపాలనా విధానాన్ని తెలియజేయడమే ఈ పాఠం ముఖ్య లక్ష్యం.

**4.2 ఉపోద్ఘాతం**

సామాన్య కుటుంబంలో జన్మించి, కేవలం స్వయం శక్తి వల్ల, సహజమైన మేధస్సు వల్ల పైకి వచ్చి, ఉత్తర భారతదేశంలో ఎదురులేని సార్వభౌమత్వం సంపాదించుకొన్నవాడు షేర్ షా. మొగల్ చక్రవర్తులలో రెండోవాడైన హుమాయూన్ పరిపాలనా కాలం మధ్యలో 15 సంవత్సరాల పాటు (1540-1555) సూర్ వంశస్తులు ఢిల్లీని పాలించారు. ఈ వంశ రాజ్య స్థాపకుడు షేర్ షా సూర్. భారతదేశంలో కొంతకాలం మొగలుల పరిపాలనను అంతంచేసిన ఘనత షేర్ షా కు దక్కుతుంది. అంతేగాక ఇతడు ఐదు సంవత్సరాల పాటు హిందూస్థాన్లో శాంతి భద్రతలను కాపాడి సుస్థిరమైన పాలన నిర్వహించాడు

**4.3. షేర్ షా తొలి జీవితము**

షేర్ షా అసలు పేరు ఫరీద్. ఇతడి తండ్రి హసన్, తాత ఇబ్రహీం ఖాన్ సూర్. ఉపాధి కోసం ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఇబ్రహీం ఖాన్ సూర్ భారతదేశానికి వచ్చి పంజాబ్ లో స్థిరపడ్డాడు షేర్ షా పూర్వీకులైన సూర్ వంశస్థులు ఆఫ్ఘనిస్థాన్లోని 'రోహి' అనే ప్రాంతానికి చెందినవారు. భారతదేశంలో ఈ వంశానికి మూలపురుషుడు షేర్ షా తాతగారైన ఇబ్రహీంఖాన్ సూర్. గుర్రాల వ్యాపారం చేస్తూ లాభసాటిగా జరగనందువల్ల భారతదేశం వచ్చి హిస్సార్ ఫిరోజా రాష్ట్రంలో జమాలాఖాన్ అనే జాగీర్దారు వద్ద సైనికుడుగా చేరినాడు. ఇతని మరణానంతరం ఇతని కుమారుడైన హసనాఖాన్ తండ్రి పదవిని పొందాడు. ఢిల్లీ సుల్తాన్ సికిందర్ ఖాన్ లోడీ పాలనలో జమాలఖాన్ తో బాటు హసనాఖాన్ కూడా తూర్పు దండయాత్రలకు జాన్ పూర్ ప్రాంతానికి వచ్చాడు. జమాలాఖాన్ జాన్ పూర్ రాష్ట్ర గవర్నర్ కాగానే హసనాఖాన్ శోణనదీ తీరాన ఉన్న ససరామ్ అనే, జాగీరుకు అధిపతి అయినాడు. ఫరీద్ 1472లో పంజాబ్ లో జన్మించాడు. తాత, తండ్రి పంజాబ్ లో కొంతకాలం స్థిరపడ్డారు తరవాత వారు జాన్ పూర్ కు తరలి వెళ్ళారు. సికిందర్ లోడీ, హసన్ కు బీహార్ లోని ససరామ్, కవాస్ పూర్, తండా జాగీర్ను ప్రదానం చేశాడు.

హసన్ కు నలుగురు భార్యలు, ఎనిమిదమంది కుమారులు. మొదటి భార్య కుమారుడే ఫరీద్. హసన్ కు నాల్గో భార్య మీద విపరీతమైన ప్రేమానురాగాలు ఉండేవి దీని ఫలితంగా, ఫరీద్ తండ్రి నిర్లక్ష్యానికి గురయ్యాడు. ససరామ్ లో ఫరీద్ కు జీవితం దుర్భరమై జాన్ పూర్ వెళ్ళాడు. అక్కడ కష్టించి విద్య నభ్యసించాడు. అరబ్బీ, పారశీక గ్రంథాలను అధ్యయనం చేసి, వాటి మీద మంచిపట్టు సంపాదించాడు. ఈ సందర్భంలో గులిస్థాన్, బోస్టన్, సికిందర్ నామాలను ప్రస్తావించుకోవాలి.

**4.4 ససరామ్ జాగీర్ నిర్వహణ**

ప్రతిభావంతుడైన ఫరీద్, జాన్ పూర్ రాష్ట్ర పాలకుడు జమాల్ ఖాన్ దృష్టిని ఆకర్షించాడు. జమాల్ ఖాన్ జోక్యంతో తిరిగి ససరామ్ వెళ్ళి, అక్కడి జాగీర్ నిర్వహణ బాధ్యతలను 21 సంవత్సరాల పాటు సమర్ధవంతంగా నిర్వహించాడు. రెవెన్యూ వ్యవహారాలను చక్కబరచి, హేతుబద్ధమైన భూమిశిస్తు విధానాన్ని పక్షపాత రహిత న్యాయపాలనను ప్రవేశపెట్టి, శాంతి భద్రతలను అమలు జరిపి, జాగీరులోని అన్ని వర్గాల వారి ప్రశంసలను ఫరీద్ సంపాదించుకొన్నాడు. ససరామ్ లో లభించిన అనుభవం తరువాత కాలంలో అతనికి చాలా ఉపకరించింది.

**4.5 బహార్ ఖాన్ కొలువులో చేరిక**

ఫరీద్ కు లభించిన కీర్తి ప్రతిష్టలు అతడి సవతి తల్లీలో ఈర్ష్యాద్వేషాలు రగిలించాయి. తిరిగి అతడి జీవితం దుర్భరమైంది. అందువల్ల, ఫరీద్ మరో మారు ససరామ్ జాగీరును వదలి వెళ్ళిపోవలసి వచ్చింది. దక్షిణ బీహార్ పాలకుడయిన బహార్ ఖాన్ లోహాని కొలువులో చేరి, తన సహజ తెలివితేటలు, చొరవ, ససరామ్ లోసంపాదించుకొన్న అనుభవంతో ఫరీద్, లోహానీ మెప్పు పొందాడు. బహార్ ఖాన్ లోహాని ఒకసారి వేటకై అడవిలో తిరుగుతున్నపుడు పులివాత పడ్డాడు ఎలాంటి ఆయుధం లేకుండానే ఫరీద్ ఆ పులిని హతమార్చి బహార్ ఖాన్ ప్రశంసకు పాత్రుడయ్యాడు. బహార్ ఖాన్, ఫరీద్ కు 'షేర్ ఖాన్' అని బిరుదునిచ్చి దక్షిణ బీహార్ ఉపరాష్ట్రపాలకునిగా నియమించాడు.

**4.6 దక్షిణ బీహార్ పాలకుడు**

1527-28 మధ్య కాలంలో బహార్ ఖాన్ విశ్వాసం కోల్పోయి, షేర్ ఖాన్ మొగల్ కొలువును ఆశ్రయించాడు. ఒక సంవత్సరం తరవాత తిరిగి బహార్ ఖాన్ చెంతకు చేరి, అతడి కుమారుడు జలాల్ ఖాన్ కు సంరక్షకుడవడమేగాకుండా, దక్షిణ బీహారు కు ఉపరాష్ట్ర పాలకుడయ్యాడు. ఈ కాలంలో మొత్తం బీహార్ లోనే తన అధికారాన్ని చెలాయించాడు. తనకు అనుకూలమైన వారిని ఉన్నత పదవులలో నియమించాడు. దీంతో అతడి అధికారం ఇనుమడించింది. 1529లో బెంగాల్ పాలకుడు నస్రత్ షా, దక్షిణ బీహార్ పై దాడి చేశాడు. కాని షేర్ ఖాన్ ఆ దాడిని విజయవంతంగా తిప్పికొట్టాడు దీంతో షేర్ ఖాన్ పలుకుబడి, అధికారం ఇంకా పెరిగింది. షేర్ ఖాన్ ను అధికారం నుంచి తొలగించడానికి అమీర్లు కుట్రపన్నారు. వారి ప్రయత్నాలు ఫలించకపోవడం వల్ల, షేర్ ఖాన్ చేతిలో తమకు ముప్పు తప్పదని భయకంపితులై, జలాల్ ఖాన్ తో సహా వారందరూ బెంగాల్ కు పారిపోయారు. ఈ పరిణామం వల్ల 1530 నుంచి షేర్ ఖాన్ దక్షిణ బీహార్ కు పాలకుడయ్యాడు.

**4.7 చునార్ దుర్గం హస్తగతం**

చునార్ పాలకుడు తాజ్ ఖాన్ 1531 లో మరణించగా, షేర్ ఖాన్, అతడి భార్య లాడ్ మాలికను వివాహమాడి, దుర్భేద్యమైన చునార్ దుర్గాన్ని, అక్కడ ఉన్న అపార ధనరాశులను హస్తగతం చేసుకున్నాడు. అనంతరం సైన్యాన్ని కట్టుదిట్టంచేసుకొని, 1537లో బెంగాల్ను ఆక్రమించుకొన్నాడు.

**4.8 హుమయూనుతో యుద్ధాలు**

షేర్ ఖాన్ విజృంభణ మొగల్ సామ్రాట్టు హుమాయూన్ లో కలవరం పుట్టించింది హుమాయూన్ బెంగాల్ పై దండెత్తి చునార్ దుర్గాన్ని ముట్టడించాడు. కానీ, ఈలోపే షేర్ ఖాన్ అక్కడి ధనరాశులను రోహటాస్దుర్గానికి తరలించాడు. షేర్ ఖాన్, హుమాయూన్ ను చౌసా (1539), కనౌజ్ (1540) యుద్ధాల్లో ఓడించి ఢిల్లీ ఆగ్రాలను ఆక్రమించాడు.

**4.9 సూర్ వంశపాలన**

ఈ విజయాలతో ఉత్తేజం పొంది షేర్ ఖాన్ షేర్ షా బిరుదు స్వీకరించి, హిందూస్థాన్ కు పాలకుడయ్యాడు. దీంతో, మొగల్ పాలన తాత్కాలికంగా అంతమై, సూర్ వంశ పాలన ప్రారంభమైంది. మొగలుల పరిపాలనను అంతంచేసి, షేర్ షా స్థాపించిన సామ్రాజ్యాన్ని ఏ పేరుతో పిలవవలెనన్న విషయంలో పండితుల మధ్య ఏకాభిప్రాయం లేదు. రెండో ఆఫ్ఘన్ సామ్రాజ్యమని' కొందరు, 'ఆఫ్ఘన్ల అధికార పునఃస్థాపన' అని మరికొందరు పేర్కొన్నారు. షేర్ షా ఆఫ్ఘన్ జాతీయుడు కాబట్టి, ఆఫ్ఘన్ల తరపున వారి ఆధిక్యతను నెలకొల్పడానికి మొఘులులతో

యుద్ధాలు చేసినాడు కాబట్టి రెండో ఆఫ్ఘన్ సామ్రాజ్యము అనే పేరు వచ్చిందని చెప్పటానికి సరిఅయిన ఆధారాలు లేవు. షేర్ షామొదటినుండి తన స్వప్రయోజనానికి మాత్రమే కృషి చేసినాడని చెప్పడానికి ఆధారాలు గలవు. షేర్షాకు ఆఫ్ఘన్లంటే ప్రత్యేకమయిన అభిమానం లేదు. షేర్షాకు మొగలులంటే జాతిపరంగా ఎటువంటి ద్వేషమూ లేదు. అనేకసార్లు తన అవసరానికి వారి అండచేరినాడు. ఒకవైపు హుమాయూన్ బలహీనతను మరొకవైపు ఆఫ్ఘన్ల అనైక్యాన్ని అదనుగా తీసుకొని తన భవిష్యత్తు కు పునాదులు వేసుకోడానికి ప్రయత్నించాడు. మొదటి పానిపట్టు యుద్ధం తరువాత ఆఫ్ఘన్లంతా షేర్షాను నాయకునిగా గుర్తించినా షేర్ షా వీరిని గుర్తించలేదు. ముఖ్యంగా చునార్ యుద్ధంలో షేర్ షా తటస్థంగా ఉన్నాడు. కాబట్టి షేర్షా సామ్రాజ్యాన్ని ' రెండో ఆఫ్ఘన్ సామ్రాజ్యము' లేదా 'ఆఫ్ఘన్ అధికార పునః స్థాపన' అని అనటం కంటే సూర్ వంశస్థాపన, సూర్ సామ్రాజ్యావతరణ అని పేర్కొనటం సమంజసము.

**4.10 సైనిక చర్యలు**

షేర్ షా తన సైనిక చర్యలను ఆపక, మరికొన్ని యుద్ధాలు చేసి సామ్రాజ్య సరిహద్దులను పెంచాడు 1542లో మాళ్వా పై దాడి జరిపి, గ్వాలియర్ ను ఆక్రమించాడు. 1543లో రైహాన్ రాజ్యం పై దాడి చేసి, దాన్ని స్వాధీనపరచుకొన్నాడు. అనంతరం పంజాబ్ ను ఆక్రమించాడు. 1545 లో షేర్ షా తన చివరి దండయాత్రను జరిపాడు. అదే బుందేల్ ఖండ్ లోని కలంజర్ దుర్గం ముట్టడి. ఇది ఒక సంవత్సరంపాటు జరిగింది. అయినా అది షేర్ షా వశం కాలేదు. చివరకు దుర్గాన్ని పేల్చివేసే ప్రయత్నంలో, షేర్ షా క్షతగాత్రుడై 1545లో మరణించాడు.

**4.11 షేర్ షా పరిపాలన సంస్కరణలు**

మధ్యయుగాల నాటి భారతదేశ పరిపాలనా దక్షులలో అగ్రశ్రేణికి చెందినవాడు షేర్ షా. గొప్ప యుద్ధ వీరుడుగానేగాక, సమర్ధవంతమైన పాలకుడిగా కూడా ఇతడు చరిత్రపుటల్లో కెక్కాడు షేర్ షా రాజ్యం చేసింది కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే. అయినా, ఈ కొద్దికాలంలోనే పరిపాలనలో మంచి సంప్రదాయాలను ప్రవేశపెట్టి, రానున్న 'అక్బర్ చక్రవర్తికి మార్గదర్శకుడయ్యాడు. పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి ఇతడేనని కచ్చితంగా చెప్పవచ్చు

**4.12 మంత్రిమండలి**

షేర్ షా తనకు సహకరించడానికి గాను నలుగురు మంత్రులను నియమించుకొన్నాడు. అయితే, వీరు సర్వస్వతంత్రులు కాదు, రాజాజ్ఞలను అమలు జరిపే వారు మాత్రమే. అందువల్ల ఈ మంత్రుల వ్యవస్థను మంత్రిమండలి అనడం కన్నా రాజు సలహా మండలి అనడం ఉచితమవుతుంది. వారు:

**1. దివాన్-ఇ-వజీర్**: ఇతడు రాజ్య ఆదాయ, వ్యయాలను నియంత్రించాడు. తతిమ్మా ప్రభుత్వ శాఖలపై కూడా అజమాయిషీ చేసే అధికారం ఇతడికి ఉంది.

**2. దివాన్-ఇ-అరీజ్**: ఇతడు సైనికుల నియామకం వారి శిక్షణ, జీత భత్యాలు పర్యవేక్షించే అధికారి. ఇతడు నేటి రక్షణ మంత్రిని పోలినవాడు.

**3.దివాన్-ఇ-రసాలత్**: ఇతడు విదేశీ వ్యవహారాల పర్యవేక్షకుడు. విదేశాలతో సంబంధాలు నెలకొల్పడం, రాయబారులతో, దౌత్యవర్గాలతో సంబంధాలు జరపడం, ఇతర రాజ్యాలతో ఉత్తర ప్రత్యుత్తరాలుజరపడం ఇతడి విధులు.

**4.దివాన్-ఇ-ఇన్షా**: ఆంతరంగిక వ్యవహారాల శాఖ అధినేత ఈ ఉద్యోగి. రాజ శాసనాలను, ఆజ్ఞలను, అధికార ప్రకటనలు జారీ చేయడం, రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం ఇతడి ముఖ్య విధులు. ఈ నలుగురు మంత్రులే కాకుండా న్యాయ విషయాలను పర్యవేక్షించేందుకు దివాన్-ఇ-ఖాజా, గూఢచార వ్యవహారాలను నడిపేందుకు దివాన్-ఇ-బరీద్ అనే ఉద్యోగులను కూడా నియమించడంజరిగింది.

కేంద్ర ప్రభుత్వ శాఖలన్ని షేర్ షా పర్యవేక్షణ కింద ఉన్నాయి. తనకు అత్యంత విశ్వాస పాత్రులను మాత్రమే ముఖ్యశాఖల్లో అతడు నియమించాడు ఏదైనా విషయం పై పాలకుడికి, శాఖాధిపతికి భేదాభిప్రాయం వస్తే, తుది నిర్ణయం షేర్ షాదే.

**4.13 పరిపాలన వికేంద్రీకరణ**

పరిపాలన సౌలభ్యం కోసం షేర్ షా రాజ్యాన్ని 47 భాగాలుగా విభజించాడు. వీటికి సర్కార్ లని పేరు. సర్కార్ వ్యవహారాలను చూసేందుకు షిక్ దార్-ఇ-షిక్ దారాన్, మున్సిఫ్-ఇ-మున్సిఫాన్ అనే ఉన్న తోద్యోగులను షేర్ షా నియమించాడు, సర్కార్ లో శాంతి భద్రతల పర్యవేక్షణాధికారి షేక్ డార్-ఇ-షిక్ దారాన్. మున్సిఫ్-ఇ మున్సిఫాన్ ప్రధానంగా న్యాయనిర్ణేత. ఇతడు సివిల్ వ్యవహారాలను విచారించేవాడు. అందువల్ల షిక్ దార్-ఇ- షిక్ దారాన్ సర్కార్ లో సైనికాధికారి అయితే, మున్సిఫ్-ఇ-మున్సిఫాన్ పౌర అధికారని చెప్పవచ్చు.

ప్రతి సర్కార్, పరగణాలుగా విభజించడం జరిగింది. కొన్ని వందల గ్రామాల సముదాయమే పరగణా. పరగణాలో శాంతి భద్రతలు పర్యవేక్షించేందుకు షిక్ దార్ రెవెన్యూ, సివిల్ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు అమీన్, ఆర్థిక వ్యవహారాలను నియంత్రించేందుకు పొజ్ దార్ అనే అధికారులు ఉండేవారు. వీరుగాక శిస్తు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఇద్దరు గుమాస్తాలను నియమించేవారు. వారిలో సామాన్యంగా ఒక గుమస్తా హిందువైతే, మరొకరు ముస్లిం

షేర్ షా పరిపాలన వ్యవస్థలో కింది మెట్టు గ్రామం గ్రామపాలనను నిర్వహించడానికి గ్రామ పెద్దలతో కూడిన గ్రామ పంచాయితీ ఉంది. గ్రామాధికారులలో పట్వారీ, చౌకీదార్ ముఖ్యులు.

**4.14 అధికారుల బదిలి**

షేర్ షా అధికారుల నియామకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు. రెండు, మూడు సంవత్సరాలకొకసారి ప్రభుత్వ అధికారులను బదిలీ చేసే పద్ధతిని షేర్ షా మొదటిసారిగా ప్రవేశ పెట్టాడు ఉద్యోగులు ఒకచోట ఉండిపోతే, వారు స్థానికంగా బలపడి లంచగొండులు కావడమో, రాజ్యాధికారాన్ని ధిక్కరించేంత శక్తివంతులు కావడమో జరుగుతుందని షేర్ షా భావన. అందువల్ల, దూరదృష్టితో ప్రభుత్వోద్యోగులను బదిలీ చేసే పద్ధతిని అతడు ప్రవేశపెట్టాడు

**4.15 భూమిశిస్తు విధానం**

షేర్ షా ప్రవేశ పెట్టిన సంస్కరణలన్నింటిలో అతడికి శాశ్వత కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టింది భూమిశిస్తు విధానం. ప్రభుత్వ ఆదాయ వనరులలో ప్రధానమైంది భూమిశిస్తు. షేర్ షా రాజ్యంలోని సాగు కింద ఉన్న భూమినంతటిని సర్వేచేయించి, సారాన్ని బట్టి భూమిని ఉత్తమ, మధ్యమ, అధమ అనే మూడు తరగతులుగా విభజించాడు. పండిన పంటలో 1/3 వ వంతు శిస్తుగా నిర్ణయించడం జరిగింది శిస్తును ధనరూపంలోగాని వస్తు రూపంలోగాని చెల్లించవచ్చు. ఇది రైతులకు మేలు కలిగించింది. భూమి శిస్తును నిర్ణయించేటప్పుడు ఉదారంగా ఉండాలని, శిస్తు వసూలు చేసేటప్పుడు కచ్చితంగా ఉండాలని షేర్ షా అధికారులను ఆజ్ఞాపించాడు భూమిశిస్తు

వసూళ్ళలో మధ్యవర్తులకు స్థానం లేదు రైతులు శిస్తు ను ప్రభుత్వాధికారులకే నేరుగా చెల్లించాలి. దీనివల్ల అటు రైతులకు, ఇటు ప్రభుత్వానికి దళారీలపీడ వదిలిపోయింది. జమీందారీ వ్యవస్థకు దీనివల్ల మంగళం పాడినట్లయింది. దీనినే 'రైత్వారీ పద్ధతి' అంటారు. తొలి బ్రిటీష్ పాలకులు కూడా షేర్ షా రెవెన్యూ విధానాన్ని చాలావరకు అమలు పరిచారంటే దాని ఘనత అర్థమవుతుంది.

షేర్ షా రైతులకు 'పట్టా' లిచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టాడు ఇది రైతులకు తమ భూమి విస్తీర్ణం భూమి పై తమ హక్కును తెలియపరుస్తుంది రైతుల నుంచి పాలకుడు 'కబూలియత్' పత్రాలను స్వీకరించాడు. తాము సక్రమంగా, పన్ను చెల్లిస్తామని అధికారులకు రైతులు ఇచ్చిన వాగ్దాన పత్రాలే'కబూలియత్'లు.

**4.16 రైతు సంక్షేమ చర్యలు**

రాజ్య సంపద రైతు సంక్షేమం మీదే ఆధారపడి ఉంటుందనే సత్యాన్ని గుర్తించిన మొదటి భారత ముస్లిం పాలకుడు షేర్ షా, రైతుల సంక్షేమానికి అతడు ఎన్నో చర్యలు తీసుకొన్నాడు. యుద్ధ సమయాల్లో పంటలు ధ్వంసం చేయవద్దని సైనికులకు షేర్ షా స్పష్టమయిన ఆదేశాలిచ్చాడు. కరవు కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భూమిశిస్తు మాఫీ చేసి రైతుకు అతడు వెన్నుదన్నుగా నిలిచాడు అవసరకాలాల్లో రైతులకు రుణాలను మంజూరు చేశాడు. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి అనేక పంటకాలువలను తవ్వించాడు. రైతులను పీడించే అధికారులను షేర్ షా కఠినంగా శిక్షించాడు. సంక్షేమ పథకాల వల్ల షేర్ షా రైతు బాంధవుడయ్యాడంటే అతిశయోక్తి కాదు.

**4.17 సైనిక సంస్కరణలు**

సామ్రాజ్య పటిష్టతకు షేర్ షా సైనిక విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపించాడు సైనిక పాలనలో ఇతడు అల్లా ఉద్దీన్ ఖిల్జీ పద్ధతులను కొన్నింటిని అవలంభించాడు సామంతుల సైన్యాలపై పూర్తిగా ఆధారపడక, సిద్ధ సైన్యాన్ని నిర్మించాడు. షేర్ షా సైన్యంలో 1,50,000 ఆశ్వికదళం, 25,000, కాల్బలం, 500 గజబలంతో బాటు ఫిరంగిదళం కూడా ఉంది.

సైనికుల నియామకాలలో, వారి శిక్షణలో, జీతభత్యాల విషయాలలో షేర్ షా శ్రద్ధ వహించాడు. సైనిక విధానంలో జాగీర్దారీ పద్ధతి రద్దయి, సైనికులకు జీతాలిచ్చే విధానం వచ్చింది. యుద్ధ అశ్వాల అక్రమమార్పిడి నిరోధానికి, వాటిపై ముద్రలు వేసే అల్లా ఉద్దీన్ ఖిల్జీ పద్ధతిని అతడు పునః ప్రవేశపెట్టాడుప్రతి సైనికుని ఆనవాళ్ళను రికార్డు చేయించాడు. సైన్యంలో ముస్లింలతోపాటు హిందువులకు కూడా మంచి అవకాశాలు దొరికాయి. హిందువులు సైన్యాధికారులుగా కూడా ఎదిగారు.

**4.18 న్యాయ సంస్కరణలు**

న్యాయపాలనలో చక్రవర్తిది తుదితీర్పు. కొన్ని సందర్భాలలో తొలితీర్పు, మరి కొన్నింటిలో తుదితీర్పు. షేర్ షా, న్యాయపాలనలో విచక్షణకు తావులేదు. షేర్ షా తరవాత దివాన్-ఇ-ఖాజీ ఉన్నత న్యాయాధికారి. న్యాయ నిర్వహణలో ఇతడికి అనేకమంది అధికారులు సహకరించారు. షేర్ షా కాలంలో శిక్షలు కఠినంగా ఉండేవి. అంగవిచ్ఛేదన, కొరడాదెబ్బలు సాధారణంగా విధించినటువంటి శిక్షలు. ఉరిశిక్ష కూడా అమలులో ఉంది. షేర్ షా కాలంలో న్యాయపాలనకు ఇస్లాం మతసూత్రాలు ప్రాతిపదిక కానీ, హిందువుల్లో సంభవించిన వివాదాల పరిష్కారానికి వారి ఆచార, సంప్రదాయాలను గణనలోకి తీసుకొనే పద్ధతిని షేర్ షా అనుసరించాడు.

**4.19 పోలీస్ సంస్కరణలు**

షేర్ షా కాలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేకసంస్థ అంటూ ఏదీలేదు. సైనికులే దేశంలో శాంతిభద్రతలను కాపాడే వారు. సర్కార్ లో షిక్ దార్-ఇ-షిక్ దారన్ పరగణాలో షిక్దార్ శాంతి భద్రతలను కాపాడారు. ఈ అధికారులు వారి ప్రాంతాలలో జరిగిన నేరాలకు బాధ్యత వహించవలసి ఉండేది. నేరస్తులను పట్టుకొనే బాధ్యత వారిదే నేరస్తుని పట్టుకోవడంలో విఫలమైతే అధికారులకు శిక్షలు పడేవి. షేర్ షా కాలంలో దేశంలో శాంతి భద్రతలు నెలకొన్నాయి. ఎడారిలో ప్రయాణం చేస్తు న్న వారికి సహితం చోరభయం లేదని ముదుసలి కూడా బంగారు ఆభరణాలతో నిండిన గంపనెత్తిన పెట్టుకొని ఎంత దూరమైనా షేర్ షా కాలంలో వెళ్ళగలిగేదని అబ్బాస్ షేర్వాని రాశాడు.

**4.20 గూఢచారి వ్యవస్థ**

షేర్ షా కాలంలో, అల్లా ఉద్దీన్ ఖిల్జీ కాలంలో మాదిరి గూఢదారి వ్యవస్థ ఉంది. ఈ గూఢచారి శాఖద్వారా పాలకునికి దేశం నలుమూలల నుంచి అక్కడి పరిస్థితిని గురించిన సమాచారం సకాలంలో అందేది

**4.21 వర్తక వాణిజ్యాలు, రహదార్లు**

షేర్ షా వర్తకుల పై ఉన్న అనేక సుంకాలను రద్దు చేసి వాణిజ్యానికి మంచి ప్రోత్సాహం కలిగించాడు వస్తు వుల ఖరీదులో 2% పన్నుగా వసూలు చేశాడు. నాణేల్లో షేర్ షా కొన్ని మార్పులు చేశాడు పాత నాణేలను రద్దు చేసి బంగారు వెండి, రాగి నాణేలను చెలామణిలోకి తెచ్చాడు. షేర్ షా ప్రవేశపెట్టిన నాణేలన్నింటిలో 'దామ్' ప్రత్యేకత సంతరించుకొంది. షేర్ షా ప్రవేశపెట్టిన నాణేల పద్ధతి మొగల్, ఇంగ్లీష్ తూర్పు ఇండియా వర్తక సంఘం వారి కాలంలో కూడా కొనసాగిందంటే దాని విలువ ఎంతో అర్థమవుతుంది.

వర్తక వ్యాపారాల అభివృద్ధికి రహదార్లు ఎంతో అవసరమని గ్రహించిన షేర్ షాఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నాడు. పాత రహదార్లను మరమ్మతులు చేయించి అనేక కొత్త రహదార్లను నిర్మింపజేశాడు. షేర్ షా కాలంనాటి నాల్గు ప్రధాన రహదార్లు గురించి ప్రస్తా వించుకోవాలి

1. తూర్పు బెంగాల్ లోని సోనార్గామ్ నుంచి ఆగ్రా, ఢిల్లీ, లాహోర్ మీదుగా సింధు వరకు గల 1500 కి.మీ. రహదారి. ఇది షేర్ షా కాలంలో అతి పెద్ద రహదారి.
2. ఆగ్రాను బుర్హాన్ పూర్ తో కలిపిన రహదారి
3. ఆగ్రా నుంచి జోధ్ పూర్ మీదుగా చిత్తోడ్ వరకూ పడిన రహదారి
4. లాహోర్-ముల్తాన్ రహదారి

**4.22 సరాయిలు**

షేర్ షా ఈ రహదారుల వెంట ప్రయాణీకుల సౌకర్యార్థం 1700 సత్రాలను నిర్మింపజేశాడు. వీటికి 'సరాయి' అనే పేరు వచ్చింది. వీటిలో హిందువులకు, ముస్లింలకు వేరువేరు సదుపాయాలను కల్పించడంజరిగింది ఈ సత్రాలు షేర్ షా ప్రవేశ పెట్టిన 'అంచె తపాలా పద్ధతి' లో డాక్ చౌకీలు (Post Offices)గా ఉ పకరించాయి. షేర్ షా వేసిన రహదారులు రాజ్యానికి రక్తనాళాలుగా ఉపయోగపడ్డా యి

**4.23 ఇతర ప్రజాహిత కార్యక్రమాలు**

షేర్ షా అనేక ప్రజాహిత కార్య క్రమాలను చేపట్టా డు విద్యాభివృద్ధి కి మదరసాలను నిర్మించి విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయించాడు. మతాచార్యులకు, విద్యార్థులకు షేర్ షా ఉదారంగా సహాయం

అందించాడు. ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్యశాలలను నిర్మింపజేశాడు. కళాకారులు, సాహితీవేత్తలను షేర్ షా ఆదరించి, గౌరవించాడు.

**4.24 భవన నిర్మాణం**

షేర్ షా భవన నిర్మాతగా కూడా ఘనత వహించాడు. ఇతడి కాలంలో ఇండో సార్సనిక్ వాస్తు శాస్త్రం ఉచ్చస్థితికి చేరుకొంది ఢిల్లీ లోని పురానా ఖిల్లా, జీలం నది ఒడ్డు న నిర్మింపబడిన రోహటస్ దుర్గం ససరామ్ లో తన జీవిత కాలం లోనే నిర్మించుకొన్న గుంబది షేర్ షా భవన నిర్మాణ వైదుష్యానికి దర్పణం పడతాయి.

**4.25 మతవిధానం**

షేర్ షా సున్నీ ఇస్లాం లో విశ్వాసం ఉన్నవాడు కానీ, పరమతాల పట్ల సహనం ప్రదర్శించాడు. ఇస్లాం మత విధులను అతడు తు.చ. తప్పకుండా పాటించాడు. రోజుకు ఐదు సార్లు నమాజ్ చేసేవాడు. కానీ మతాన్ని రాజకీయాలతో ముడిపేయకుండా అతడు విజ్ఞత, దూరదృష్టి ప్రదర్శించాడు. హిందువుల పట్ల స్నేహం ప్రదర్శించడమేగాక, వారికి ఉన్నత పదవులనిచ్చి మత విషయాల్లో అక్బర్ చక్రవర్తికి మార్గదర్శకుడయ్యాడు.

**4.26 ముగింపు**

షేర్ షా తన ప్రత్యేక విశిష్టతను అన్ని రంగాల్లో ప్రదర్శించాడు ఇతడు బాబర్, అక్బర్ మధ్య వారధిలాంటివాడు అని చరిత్రకారులంటారు. ప్రజల శ్రేయస్సే పాలకుని శ్రేయస్సని గ్రహించిన తొలి ముస్లిం పాలకుడు షేర్ షా ఢిల్లీ సల్తానత్ కాలంలో బాల్బన్ అల్లా ఉద్దీన్ ఖిల్జీలు కూడా పాలనా దక్షతను ప్రదర్శించారు కానీ, వారిది పౌర పరిపాలన అని అనలేం. ప్రజల శ్రేయస్సుకు కృషి చేసి షేర్ షా వారి మన్ననలకు పాత్రుడయ్యాడు. అక్బర్ అంతటి మహాపాలకుడికి కూడా షేర్ షా ఆదర్శప్రాయుడయ్యాడంటే అతడి ఘనత ప్రకటితమవుతుంది. ప్రజల శ్రేయస్సనే పునాదిపై ప్రభుత్వ నిర్మాణం జరగాలనేది షేర్ షా అభిమతం. శ్రేయోరాజ్యాన్ని నిర్మించడానికి అతడు అన్ని విధాల కృషి చేశాడు. అందువల్లనే, భారతదేశాన్ని పాలించిన వారిలో షేర్ షా కు ప్రత్యేక స్థానం ఉంది.

**4.27 సారాంశము**

భారతదేశంలో మొగల్ సామ్రాజ్య పాలనను తాత్కాలికంగా అంతం చేసిన పాలకుడు షేర్ షా. మొగల్ రాజ్య పాలకుడు హుమాయూన్ ను చౌసా, కనౌజ్ యుద్ధాలలో ఓడించి సూర్ వంశపాలన భారతదేశంలో ప్రారంభించడం జరిగింది. గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించడమే కాకుండా అందులో చక్కని పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత షేర్ఖాన్ కే దక్కుతుంది. నిజానికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అక్బర్ అంతటి చక్రవర్తికి మార్గదర్శకుడయ్యాడు షేర్ షా. మధ్యయుగంలో భారతదేశాన్ని పరిపాలించిన గొప్ప రాజులలో షేర్ షా ఒకడు మరియు భారతదేశాన్ని పరిపాలించిన ఆఫ్ఘన్ రాజులందరికంటే షేర్ షా గొప్పవాడు. భారతదేశములో చివరిసారిగా ఆఫ్ఘన్ రాజ్యస్థాపన చేసి, సూర్ వంశ పాలన ప్రారంభించి, మొగల్ సామ్రాజ్య తాత్కాలిక అదృశ్యానికి షేర్షా కారకుడయ్యాడు. ఇతడు గొప్ప సైనిక నాయకుడు, రాజ్యనిర్మాత, పరిపాలకుడు. ఇతడు ఇంకా కొంత కాలం జీవించి ఉండినచో భారతదేశంలో మొగల్ సామ్రాజ్య పునః స్థాపన జరిగి ఉండేది కాదు.షేర్ షా అకాలమరణం పొందకపోయిన యెడల చరిత్ర రంగంలో మొగలులు కనిపించెడివారు కాదు అని వి.ఎ.స్మిత్ అభిప్రాయపడినాడు.

**4.28 ప్రశ్నలు**

1. షేర్ షా భారతదేశంలో రాజ్యాన్ని ఏ విధంగా స్థాపించాడు?

2. షేర్ షా పరిపాలనపై వ్యాసం రాయండి?

**4.29 ఉపయుక్త గ్రంథాలు:**


1. Edwards &Garert: Mughal Rule in India
2. Majumdar, H.C. Roy Chaudhari & Datta: Advanced History of India
3. Sarma L.P.: The Mughals
4. Srivastava, A.L.: Mughal Empire.
5. Sarkar, Jadhunath: History of Aurangzeb
6. ఝాన్సీ లక్ష్మి, పాటిబండవైదేహి, అల్లా డి: భారతదేశ చరిత్ర, సంస్కృతి, ద్వితీయ భాగం
7. Chaurasia, Radhey Shyam: History of Medieval India: from 1000 A.D to 1707 A.D (2002)
8. Abbas Khan Sarwani: The Tarikh-i-Sher Shahi (1580 CE)
9. Chandra, Satish: Medieval India - From Sultanate to the Mughals (2005)
10. Prasad Ishwari: The Mughal Empire (1974)
11. Mujumdar. R.C: The History and Culture of the Indian People


**డా.బి.వాణి**

**పాఠము 5**

# అక్బర్ దండయాత్రలు - మొగల్ సామ్రాజ్య పునర్నిర్మాణము

**5.0 విషయ క్రమం**

5.1 లక్ష్యం

5.2 ఉపోద్ఘాతం

5.3. ఆధారాలు

5.4. అక్బర్ బాల్యం – విద్యాభ్యాసం

5.5. పట్టాభిషేకము

5.6. రాజకీయపరిస్థితులు

5.6.1.ఆదిల్ షా

5.6.2.హేము

5.7. రెండోపానిపట్ యుద్ధం

5.8. బైరాంఖాన్ సంరక్షకత్వం

5.9. అక్బర్ దండయాత్రలు

5.9.1. మాళ్వాదండయాత్ర

5.9.2. గోండ్వానా

5.9.3. రాజపుత్ర రాజ్యాలు

5.9.4. గుజరాత్

5.9.5. బీహార్, బెంగాల్, ఒరిస్సా

5.9.6. దక్షిణదేశ ఆక్రమణలు

5.10. సామ్రాజ్య విస్తీర్ణం

5.11. సామ్రాజ్య నిర్మాతగా అక్బర్

5.12. సారాంశము

5.13. ప్రశ్నలు

5.14.ఉపయుక్త గ్రంథాలు

**5.1. లక్ష్యం**

అక్బర్ మొగల్ సామ్రాజ్య విస్తరణను అతడు అనుసరించిన రాజపుత్ర విధానాన్ని మరియు అక్బర్ మత విధానాన్ని తెలియజేయడం ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

**5.2. ఉపోద్ఘాతం**

మొగల్ సామ్రాజ్య నిజమైన స్థాపకుడు, భారతదేశాన్ని పాలించిన ముస్లిం పాలకులలో గొప్పవాడు ప్రపంచ చరిత్రలోనే గొప్ప చక్రవర్తులలో ఒకడు.భారతదేశాన్ని పాలించిన మొగల్ చక్రవర్తులందరిలో జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్ కు ప్రత్యేక స్థానము ఉంది.

**5.3ఆధారాలు**

అక్బర్ గూర్చి తెలిసి కొనుటకు తోడ్పడు రచనల్లో ముఖ్యమైనవి (1) హాజీ మహమ్మద్ అరిఫ్ కందాహారీ వ్రాసిన 'తారీఖ్-ఇ-అక్బర్ షాహి (2) అబుల్ ఫజల్ వ్రాసిన 'అక్బరానామా' మరియు (3) 'అయినీ-ఇ-అక్బరీ' (4) మీర్ బక్షీ ఖాజీ నిజాముద్దీన్ వ్రాసిన'తబ్ కాత్-ఇ-అక్బరీ' (5) అబ్దుల్ కాదిల్ బదౌనీ వ్రాసిన'తారీఖ్-ఇ-బదౌనీ' (6) అక్బర్ వ్రాసిన లేఖలు మొదలగునవి.

**అక్బర్ బాల్యము - విద్యాభ్యాసము**

హుమాయూన్, హమీదాబాను బేగంలకు అక్బర్ 1542లో అమర్ కోటలో జన్మించాడు. అక్బర్ జనన సమయంలో హుమాయూన్ రాజ్యాధికారాన్ని కోల్పోయి అనేక కష్టాలు ఎదుర్కొంటున్నాడు.నిండు పున్నమినాడు జన్మించుట చేత తన దగ్గర ఉన్న కస్తూరిని హుమాయూన్ పంచి పెట్టి బద్రుద్దీన్ మహమ్మద్ అక్బర్ అని పేరు పెట్టాడు అనగా గొప్పవాడు అయిన మహమ్మద్ మతానికి 'జాబిల్లి' అని అర్థం. 1545 లో హుమాయూన్ కాబూలును తిరిగి ఆక్రమించిన తరువాత తన కుమారుని పుట్టిన దినం జరిపి జలాల్ ఉద్దీన్ మహమ్మద్ అక్బర్ అని నామకరణము చేసాడు. అనగా గొప్పవాడైన మహమ్మద్ మతానికి 'తేజస్సు' అని అర్థం. అక్బర్ బాల్యము విచిత్రమైన సన్నివేశాలతో నిండినది. తండ్రి సున్నీ శాఖకు, తల్లి షియా శాఖకు చెందినవారు. తండ్రి సిరి సంపదలు పోగొట్టుకున్నవాడు తల్లి సామాన్యురాలు. విదేశాల పాలైన తల్లి, దండ్రులకు దూరమై పెంపుడు తల్లుల సంరక్షణలో అస్కరీ, కమ్రాన్ ల ఆదరణలో మూడేళ్ళవరకు పెరిగినాడు. హుమాయూన్ పునరాగమనం తరువాత 1547 లో అక్బర్ అక్షరాభ్యాసాన్ని అతి వైభవంగా జరిపినాడు.

అక్బర్ ను విద్యావంతుని చేయడానికి ముల్లా జాదా అసముద్దీన్ అబ్రహీమ్ మౌలానా బయాజిద్, మౌలానా అబ్దుల్ నాదర్ అను గొప్ప పండితులు నియమితులయినారు స్వారీ చేయడం, కుక్కలకు శిక్షణ ఇవ్వడం, ఆట, వేట మొదలయిన వాటిల్లో అక్బర్ శ్రద్ధ చూపినాడు గాని చదువు సంధ్యల దగ్గరకు రాలేదు. అతి చిన్న వయసులోనే అక్బర్ రాజ్యపాలనలో శిక్షణ పొందినాడు. 1550 లో భరాక్ గ్రామాధికారాన్ని, 1551 లో గజనీ రాజ్యానికి గవర్నర్ పదవిని పొందినాడు. అట్కాఖాన్ అనే అతని పర్యవేక్షణలో యుద్ధ విద్యలలో శిక్షణ పొందినాడు. 1552 లో తండ్రితో పాటు ఆఫ్ఘన్ల మీదకి, 1554 లో భారతదేశం మీదకి దండెత్తినాడు. యుద్ధభూమిలో సామాన్య సైనికుడు వలె రాత్రి పూట గస్తీ చేసినాడు పంజాబు స్వాధీనమయిన తరువాత హిస్సార్ ఫిరోజా జిల్లాలకు జాగీర్దార్ గాను, తరువాత పంజాబు గవర్నరుగా నియమితుడై బైరాంఖాన్ సంరక్షణలో పనిచేసినాడు.

తండ్రి హుమాయూన్ కు అనేక యుద్ధాలలో ఇతడు సహకరించాడు 1555లో ఢిల్లీని తిరిగి ఆక్రమించిన తరువాత, అక్బర్ ను హుమాయూన్ తన వారసునిగా ప్రకటించి పంజాబ్ పాలకుడిగా నియమించాడు. 1556లో హుమాయూన్ మరణించే నాటికి అక్బర్ పంజాబ్ లో సికిందర్ సూర్ తో తలపడుతున్నాడు.

**5.5. అక్బర్ (1556–1605), పట్టాభిషేకం(ఫిబ్రవరి 14, 1556)**

హుమాయూన్ మరణించేనాటికి అక్బర్ వయస్సు కేవలం 14 సంవత్సరాలు మాత్రమే. గురుదాస్ పూర్ జిల్లాలోని 'కలనౌర్' వద్ద అక్బరుకు తన తండ్రి మరణవార్త తెలిసింది. వెంటనే అతడి సంరక్షకుడైన బైరంఖాన్ 1556, ఫిబ్రవరి 14న కలనౌర్ వద్ద ఇటుకలతో తాత్కాలికంగా నిర్మించిన వేదికపై అక్బరుకు పట్టాభిషేకం చేసి పాదుషాగా ప్రకటించాడు. బైరంఖాన్ ను అక్బర్ ప్రధానమంత్రిగా నియమించుకున్నాడు.

**5.6. రాజకీయ పరిస్థితులు**

క్రీ.శ 1556 లో సింహాసనానికి వచ్చిన అక్బరుకు తండ్రి నుంచి సంక్రమించినది ముళ్ల పందిరి గాని, మల్లె పందిరి కాదు భారతదేశ రాజకీయ పరిస్థితి చాలా వరకు 1526 నాటి పరిస్థితులను పోలి ఉంది అంతర్యుద్ధం, అరాచకత్వాల వల్ల రాజ్యాధికారం, పాలనాధికారం విచ్ఛిన్నమయినాయి. తిరుగుబాట్లు, స్వాతంత్ర రాజ్యాలు శాంతికి భంగం కలిగించాయి. ఇస్లాంషా తరువాత సూర్ వంశ రాజకుమారులంతా ఒకరితో ఒకరు పోట్లాడు కొనసాగిరి జాన్ పూర్, బీహార్, గుజరాత్, మాళ్వా, సింధు, ముల్తాన్ ప్రాంతాలలోని గవర్నర్లు కాశ్మీరు, హిమాలయ ప్రాంతాల రాజపుత్రరాజులు స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు. ఎటు చూసినా కల్లోల పరిస్థితులుండెనుమీర్జా సోదరులు, ఉజ్ బేగ్ లు, ఆఫ్ఘన్లు, అక్బర్ సోదరుడు హకీం తిరుగుబాట్లు లేవదీసాడు రాజకీయ పరిస్థితులతో పాటు ఆర్థిక పరిస్థితులు గూడా బాగా క్షీణించాయి. షేర్ షా వారసుల కాలంలో సంభవించిన అంతర్ యుద్ధాల వల్ల ఉత్తరభారతదేశ ఆర్థికవ్యవస్థ బాగా దెబ్బతిన్నది. దీనికి తోడు ఢిల్లీ, ఆగ్రాలలో కరువు కాటకాలు సంభవించాయి.

పంజాబ్ లో పట్టాభిషేకం చేసుకొని ఢిల్లీకి రాకమునుపే అక్బరుకు అనేక సమస్యలు ఎదురయినాయి ఒక్క ఢిల్లీ, ఆగ్రా లు తప్ప అక్బరుకు సంక్రమించిన చిన్న రాజ్యం తునాతునకలయి పోయింది. సికిందరా సూర్ పంజాబును, ఇబ్రహింషా ఢిల్లీ, ఆగ్రా ప్రాంతాలను, మహమ్మద్ ఖాన్ సూర్ బెంగాలును, ఆదిల్షా సూర్ బీహార్ ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నారు. సికిందర్ సూర్ మొగలులను పంజాబులోనే ఎదుర్కొనటానికి ప్రయత్నిస్తుంటే ఇబ్రహీం, ఆదిల్షా లు రాజ్యంకోసం తగువులాడుకొన్నారు. చివరకు ఆదిల్షా మంత్రి హేము ఢిల్లీ ఆగ్రాలను ఆక్రమించుకొన్నాడు.

**5.6.1. ఆదిల్షా**

సూర్ వంశ రాజులలో ఇతడు చివరివాడు. హుమాయూన్ మరణం తరువాత ఆదిల్షా తన శతృవులనందరిని అణచివేసితూర్పుభాగంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకున్నాడు ఆ తరువాత ఢిల్లీ సింహాసనం కోసం మొగలులతో యుద్ధానికి తలబడ్డాడు ఆ ఇతడు త్రాగుబోతు, వ్యభిచారి, ఎందుకూ పనికిరానివాడు. అయినా గొప్ప సంగీత విద్వాంసుడు, గాయకుడు. సాటి ఆఫ్ఘనులు ఇతనిని అంధిలి, అధాలి అని పిలిచేవాడు. పాలనా భారమంతా తన మంత్రి హేము చేతిలో పెట్టి విలాసాలలో మునిగిపోయినాడు

**5.6.2. హేము**

అక్బరును ఎదురించిన తిరుగుబాటు దారులందరిలో అగ్రగణ్యుడు హేము. పుట్టుకచేత రెవారి ప్రాంతం వాడు. భార్గవ అను పేరు ఉన్న గౌర్ ప్రాంతపు బ్రాహ్మణ జాతీయుడు. జీవనోపాధి కోసం వ్యాపారవృత్తిని స్వీకరించి వీధులలో ఉప్పునమ్మాడు. ఇస్లాంషా రోజులలో ఎలాగో రాజాశ్రయం పొంది మార్కెట్ లో తులాపురుషుడుగా చేరినాడు. తరువాత అంతఃపుర పాఠశాల అధికారిగా, సైనికోద్యోగిగా పనిచేసి, ఆదిల్షా రాజు కావడంతోనే ప్రధానమంత్రి అయినాడు. మంచితెలివితేటలు, ధైర్యసాహసాలు, యుక్తి, గొప్ప సహనం ఉన్నవాడు. 16వ శతాబ్దములో ఉద్భవించిన యోధులలో ఒకడుగా పేరు పొందినాడు. ఆదిల్షా అసమర్ధతను చూసి దాయాదులంతా అనేక చోట్ల తిరుగుబాటు చేయగా వారినందరిని హేము ఓడించినాడు. 4 సంవత్సరాలలో 24 యుద్ధాలు చేసి 22 సార్లు విజయం సాధించినాడు. హుమాయూన్ ఢిల్లీని ఆక్రమించిన తరువాత ఆదిల్షా తూర్పుకు తరలి చునార్ ను రాజధానిగా చేసుకున్నాడు. హుమాయూన్ చనిపోగానే మంచి సమయమని తలచి హేమును ఢిల్లీపైకి పంపినాడు. చునార్ నుంచి ఢిల్లీ వరకు హేమును అడ్డగించినవారు లేరు. తుగ్లకాబాద్ ను చేరగానే మొగలులను

ఎదుర్కొనవలసి వచ్చెను. ఢిల్లీ పట్టణానికి రక్షకుడుగా ఉన్న టార్డీబేగ్ ను, ఆగ్రా గవర్నర్ ఇస్కందర్ ఖాన్ ఉజ్ బేగ్ ను పారద్రోలి 1556 అక్టోబరు లో హేము మొదట ఆగ్రాను, తరువాత ఢిల్లీని ఆక్రమించుకున్నాడు. ఆ తదుపరి గ్వాలియర్ నుంచి సట్లెజ్ నది వరకు గల ప్రాంతాన్ని హేము స్వాధీనం చేసుకొన్నాడు. ఈ విజయాల తరువాత హేము తన ప్రభువైన ఆదిల్షా ను ధిక్కరించి స్వతంత్రించాడు తనను తాను చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు. "విక్రమాదిత్య" అను బిరుదు ధరించి ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించాడు. మొగలుల ధనరాశులను కొల్లగొట్టి తన సేనాధిపతులకు,సైనికులకు పంచినాడు. ఢిల్లీని ఆక్రమించగానే మొగలులందరినీ భారతదేశం నుంచి తరిమివేయాలని బుద్ధిపుట్టి పెద్ద సైన్యాన్ని సమకూర్చినాడు మధ్యయుగ భారతదేశ చరిత్రలో అతి తక్కువ కాలంలో ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించిన తొలి, చివరి హిందూరాజు ఇతడే.

**5.7. రెండో పానిపట్ యుద్ధం (నవంబర్ 5, 1556)**

అక్బర్ పట్టాభిషేకానంతరం అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది హుమాయూన్ మరణవార్త విన్నంతనే మహమ్మద్ ఆదిల్ షా మంత్రి హేము ఆగ్రా పై దాడి చేశాడు. మొగల్ గవర్నర్ ఉజ్బేగ్ ఎటువంటి పోటీ ఇవ్వకుండానే ఢిల్లీకి పారిపోయాడు. దానితో హేము ఆగ్రాను వశపరచుకున్నాడు. ఆ తరువాత ఢిల్లీ పైకి సైన్యాలను నడిపించాడు. మొగల్ గవర్నర్ తార్డిబేగ్ ఆఫ్ఘన్ సైన్యాలను ఎదుర్కోవడానికి ప్రయత్నం చేశాడు. కానీ, పరాజయం పాలయ్యాడు. ఈ విజయం అనంతరం హేము తన ప్రభువైన ఆదిల్ షాను ఎదిరించి, 'విక్రమాదిత్య' అనే బిరుదుతో ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించాడు

ఇటువంటి గడ్డు పరిస్థితులలో అక్బర్ కు అండగా నిలిచింది బైరంఖాన్ హేముతో పోరాటానికి సిద్ధమై అక్బర్, బైరంఖాన్లు ఢిల్లీ పైకి కొద్ది సైన్యంతో తరలి వెళ్ళారు ఈలోగా హేము తన అధికారాన్ని సుస్థిరపరచుకొన్నాడు మొగలులను ఎదుర్కోడానికి లక్షమంది సైన్యంతో సిద్ధపడ్డాడు ఇరుపక్షాలు చారిత్రాత్మక పానిపట్ మైదానంలో మోహరించాయి. మొదట హేము సైనిక పరిస్థితి మెరుగ్గా ఉంది కానీ, అతడు యుద్ధభూమిలో క్షతగాత్రుడై స్పృహ తప్పి పడిపోయాడు. హేము మరణించాడని భావించిన అతడి సైన్యం ధైర్యం కోల్పోయి యుద్ధభూమి నుంచి పలాయనం చిత్తగించింది. తరువాత కొద్దిసేపటికే హేము మరణించాడు విజయం అక్బరును వరించింది.

భారతదేశ చరిత్రలో రెండో పానిపట్ యుద్ధానికి ప్రాముఖ్యం ఉంది ఈ యుద్ధంతో ఆఫ్ఘన్లకు, మొగలులకుచిరకాలంగా దేశ ఆధిపత్యానికి జరుగుతూ వస్తున్న పోరాటం అంతమైంది అంతేగాక, మొగల్ సామ్రాజ్యానికి సుస్థిర పునాది పడిందని చెప్పవచ్చు

**5.8. బైరంఖాన్ సంరక్షకత్వం**

బైరంఖాన్ పర్షియా దేశస్థుడు హుమాయూన్ కు నమ్మినబంటు. మొగల్ చక్రవర్తులు కష్టాలపాలైఉన్న సమయంలో వారికతడు అండగా నిలిచాడు. హుమాయూన్ పాలనా కాలంలో సర్వ సైన్యాధ్యక్షుడు, ప్రధాన మంత్రి విధులు నిర్వహించాడు. ఇతడి సంరక్షణలోనే అక్బర్ పెరిగి పెద్దవాడయ్యాడు. బైరంఖాన్ నాయకత్వంలోనే అక్బర్ రెండో పానిపట్ యుద్ధంలో విజయం సాధించాడు. ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించాడు. పంజాబ్, గ్వాలియర్, అజ్మీర్, జాన్ పూర్ లను కూడా ఇతని అండదండలతోనే ఆక్రమించి మొగల్ రాజ్య విస్తరణ చేశాడు. బైరంఖాన్ పట్ల అక్బర్ ఎనలేని గౌరవం ప్రదర్శించి ప్రధానమంత్రిగా నియమించుకొన్నాడు. అక్బర్, బైరంఖాన్ ను 'ఖాన్ బాబా' అని ప్రేమతో పిలిచేవాడు.

దీంతో బైరంఖాన్ పట్ల ప్రభువర్గంలో ఈర్ష్య, ద్వేషాలు రగిలాయి. అంతేగాక బైరంఖాన్ కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. తన బంధువులను, అనుచరులను ఉన్నత పదవులలో నియమించాడు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ప్రదర్శించాడు. ఈ పరిస్థితుల్లో అక్బర్ తానే స్వయంగా రాజ్యపాలన చేయడానికి నిశ్చయించుకున్నాడు. అందువల్ల అక్బర్ 1560లో బైరంఖాన్ ను పదవి నుంచి తొలగించి, సర్వాధికారాలను కైవసం చేసుకున్నాడు. దీనితో ఆగ్రహించిన బైరంఖాన్ పంజాబ్ వెళ్ళి తిరుగుబాటు చేయటానికి విఫల ప్రయత్నం చేశాడు. అక్బర్, బైరంఖాన్ ను బంధించాడు. అక్బర్ అతడిని క్షమించి మక్కా యాత్రకు పంపించాడు. కానీ మార్గమధ్యంలో ముబారక్ అనే ఆఫ్ఘన్ చేతుల్లో బైరంఖాన్ 1560లో హత్యకు గురయ్యాడు. దీనితో అక్బర్ కు బైరంఖాన్ సంరక్షకత్వం అంతమైంది.

**5.9. అక్బర్ దండయాత్రలు**

అక్బర్ గొప్ప విజేత. భారతదేశాన్నంతా తన పాలనలోనికి తేవాలనే ఆశయం కలవాడు. అందువల్ల తన జీవితాంతం యుద్ధాలు చేస్తూ సామ్రాజ్య విస్తరణలో నిమగ్నమయ్యాడు దేశం ముక్కలై ఉంటే పురోగతి కుంటుపడుతుందని, అందుకని దేశాన్ని సమైక్యం చేయాలనే భావంతో అక్బర్ మొగల్ సామ్రాజ్య విస్తరణకు పూనుకొన్నాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

**5.9.1. మాళ్వా దండయాత్ర**

బైరంఖాన్ సంరక్షకత్వం ముగిసిన తరవాత అక్బర్ సైనిక విజయ పరంపర మాళ్వా ఆక్రమణతో ప్రారంభమైంది. ఆఫ్ఘన్ జాతీయుడైన బాజ్ బహదూర్ మాళ్వా పాలకుడు. అక్బర్ మాళ్వా పై సైన్యాన్ని నడిపించాడు. బాజ్ బహదూర్ మాళ్వాను వదిలి పారిపోయాడు. మాళ్వాను మొగల్ సామ్రాజ్యంలో అక్బర్ విలీనం చేసి అక్కడ ఆదమ్ ఖాన్ ను గవర్నర్ నియమించాడు.

**5.9.2. గోండ్వానా**

గోండ్వానా మధ్యప్రదేశ్ లోని ఉత్తరభాగం. తన కుమారుడు వీరనారాయణ తరపున రాణి దుర్గావతి గోండ్వానాను పరిపాలిస్తు న్నది ఆమె గొప్ప ధైర్యశాలి, సమర్ధురాలు గోండ్వానాను ఆక్రమించదలచిన అక్బర్ 1564 లో అసఫ్ ఖాన్ నాయకత్వంలో సైన్యాన్ని అక్కడకు తరలించాడు. దుర్గావతి మొగలుల సైన్యాన్ని వీరోచితంగా ప్రతిఘటించింది. విజయావకాశాలు లేవని తెలుసుకొన్న దుర్గావతి ఆత్మాహుతి చేసుకుంది వీరనారాయణ కూడా యుద్ధంలో మరణించాడు. గోండ్వానా మొగలుల వశమైంది.

**5.9.3. రాజపుత్ర రాజ్యాలు**

భారతదేశానికంతటికి సార్వభౌముడు కావాలని ఆశించిన అక్బరుకు రాజపుత్రులతో పోరు తప్పలేదు. కానీ తనతో చెలిమి కలిపినవారిని తన సామంతులుగా చేసుకున్నాడు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోదలచిన రాజపుత్రులతోనే అక్బర్ యుద్ధా నికి సిద్ధపడ్డా డు

అక్బర్ సార్వభౌమత్వాన్ని అంగీకరించక పోరాటానికి సిద్ధపడ్డవారిలో మేవాడ్ పాలిస్తు న్న శిశోదియా వంశస్థు లు ముఖ్యులు అందువల్ల, మేవాడ్ అక్బరుకు పోరాడటం తప్ప ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. 1567 లో అక్బర్ మేవాడ్ రాజధాని చిత్తో డ్ పై దండెత్తా డు మేవాడ్ పాలకుడు రాణా ఉదయసింహ చిత్తో డ్ రక్షణను రాజపుత్ర సేనాధిపతులైన జైమాల్, పట్టా లకు అప్పగించి ఆరావళి కొండల్లో తలదాచుకున్నా డు జైమల్, పట్టా లు ధైర్యంతో మొగలులతో పోరాడి నాలుగు నెలలు దుర్గా న్ని మొగల్ సైన్యం నుంచి రక్షించగలిగారు. కానీ, చివరకు

వారికి మొగలుల చేతుల్లో పరాజయం తప్పలేదు అక్బర్ చిత్తోడ్ కోటలో ప్రవేశించి పెద్ద సంఖ్యలో రాజపుత్రులను హతమార్చాడు.

అక్బర్ చిత్తోడ్ ను ఆక్రమించినప్పటికీ మేవాడ్ రాజ్యంలోని చాలా ప్రాంతాలు రాజపుత్రుల ఆధీనంలోనే ఉన్నాయి. ఉదయసింహ మరణానంతరం అతని కుమారుడు రాణా ప్రతాపసింహ 1572లో రాజయ్యాడు. రాజపుత్రుల స్వాతంత్ర్యాన్ని కాపాడతానని శపదం చేసి, 25 సంవత్సరాలు అక్బరుతో పోరు సల్పాడు. 1576 లో అక్బర్ హల్దీ ఘాట్ యుద్ధంలో రాణా ప్రతాప్ ను ఓడించాడు. అయినా, అక్బర్ కు లొంగక, అతడు స్వాతంత్ర్య యుద్ధం కొనసాగించాడు. ఇతడి తరువాత అతడి కుమారుడు అమరసింహ మొగలులతో పోరాటంకొనసాగించాడు.

చిత్తోడ్ పతీనానంతరం రణతంబోర్ రీవా, జోధ్ పూర్, బికనీర్ రాజులు అక్బరుకు లొంగిపోయి, మొగల్ సామ్రాజ్యంలో సామంతులయ్యారు.

**5.9.4. గుజరాత్**

అక్బర్ కాలంలో గుజరాత్ ఆర్థికంగా సుసంపన్నమైన రాజ్యం, దేశ విదేశ వాణిజ్యానికది ముఖ్యకేంద్రం. అరేబియా సముద్రతీరం లోని బ్రోచ్, కాంబె, సూరత్ లు విదేశీ వ్యాపారానికి ప్రధాన రేవు పట్టణాలు. మక్కా యాత్రకు కూడా గుజరాత్ నుంచే వెళ్ళాలి. గుజరాత్ పాలకుడు ముజఫర్ షా బలహీనుడు, అసమర్థుడు. పేరుకు మాత్రమే అతడు పాలకుడు. అందువల్ల రాజ్యంలో అంతర్యుద్ధ పరిస్థితి ఏర్పడింది దీన్ని అదనుగాతీసుకొని అక్బర్ గుజరాత్ పైకి 1572లో సైన్యాన్ని పంపాడు. ముజఫర్ షా ఎటువంటి సైనిక చర్యతో నిమిత్తం లేకుండానే అక్బర్ కు లొంగిపోయాడు. గుజరాత్ మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగం అయింది. గుజరాత్ లో ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి రాజా తోడరమల్ ను అక్కడకు పంపించడం జరిగింది. గుజరాత్ ఆక్రమణ అక్బర్ కు ఎంతో ఆర్థిక లాభాన్ని కూడా సమకూర్చి పెట్టింది

**5.9.5. బీహార్, బెంగాల్, ఒరిస్సా**

బీహార్ పాలకుడు సులేమాన్ మొగల్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించాడు. కానీ, అతడి కుమారుడు దావూద్ ఖాన్ అక్బర్ ఆధిపత్యాన్ని ధిక్కరించి బెంగాల్, ఒరిస్సాలను ఆక్రమించి స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నాడు. దీనితో, 1574లో మొగల్ సైన్యం బెంగాల్ పైకి నడిచింది. దావూద్ ఖాన్ పరాజయం చెంది 1575లో ఒరిస్సాకు పారిపోయాడు. దావూదును మొగల్ సైన్యం వెంటాడింది. రాజమహల్ వద్ద జరిగిన పోరాటంలో దావూద్ ఖాన్ మరణించాడు. బీహార్, బెంగాల్, ఒరిస్సాలు మొగల్ సామ్రాజ్యంలో కలిసిపోయాయి.

1585 లో కాబూల్, కాశ్మీర్, 1591లో సింధ్ తరవాత బెలూచిస్థాన్ కాందహార్లు మొగల్ సామ్రాజ్యంలో విలీనమయ్యాయి. వీటితో ఉత్తర భారతంలో అక్బర్ దిగ్విజయ యాత్ర ముగిసింది.

**5.9.6. దక్షిణదేశ ఆక్రమణలు**

ఉత్తర భారతదేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకొన్న అక్బర్ తన దృష్టిని దక్షిణ దేశం వైపు మరల్చాడు. పశ్చిమ కోస్తాలో సైనిక వ్యాపార స్థావరాలు ఏర్పాటు చేసుకొని దేశ రాజకీయాలలో జోక్యం చేసుకొంటున్న పోర్చుగీస్ వారి ఆటకట్టియడం, దేశం యావత్తు మొగల్ సామ్రాజ్యం కిందకు తీసుకొని రావడం అక్బర్ ధ్యేయం. దక్కన్ ఖాందేష్, అహ్మద్ నగర్, గోల్కొండ, బీజపూర్, బీదర్ అనే ఐదు ముస్లిం రాజ్యాలుగా ఏర్పడి, పరస్పర కలహాలతో మునిగి ఉన్నాయి. మొగల్ ఆధిపత్యాన్ని అంగీకరించవలసిందిగా అక్బర్ ఈ

రాజ్యాలకు రాయబారాలు పంపాడు. ఒక ఖాందేష్ తప్ప మిగతా నాలుగు రాజ్యాలు అక్బర్ ప్రతిపాదనను తోసి పుచ్చాయి. దీంతో అక్బర్ ఈ రాజ్యాలతో యుద్ధం చేయవలసి వచ్చింది.

1593లో మురాద్ నాయకత్వంలో మొగల్ సైన్యాలు ఆహమ్మద్ నగర్ పై దాడి చేశాయి. అహమ్మద్ నగర్ సుల్తా న్ పసివాడైనందువల్ల అతడి మేనత్త చాంద్ బీబీ రాజ్యపాలన నిర్వహిస్తూ వచ్చింది ఆమె నాయకత్వంలో అహ్మద్ నగర్ సైన్యాలు వీరోచితంగా మొగలులతో పోరాడాయి. కానీ ఫలితం లేకపోయింది. చివరకు మొగలులతో సంధికి అంగీకరించవలసి వచ్చింది. దాని ప్రకారం చాంద్ బీబీ బీరారును మొగలులకు స్వాధీనం చేయవలసి వచ్చింది. కానీ, ఈ ఒప్పందానికి అంగీకరించని సర్దారులు చాంద్ బీబీని హత్యచేసి మొగలులతో యుద్ధా న్ని కొనసాగించారు. అందువల్ల అక్బర్ స్వయంగా 1600లో ఆహమ్మద్ నగర్ పైకి తరలి వెళ్ళవలసి వచ్చింది. అక్బర్ అహమ్మద్ నగర్ పై విజయం సాధించి, కొంత భాగాన్ని మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేశాడు.

ఖాందేష్ పాలకుడు ముబారక్ షా మొదట అక్బర్ తో సంధిచేసుకొని అతని సార్వభౌమత్వాన్ని అంగీకరించాడు. కానీ అతడి వారసులు అక్బర్ ను ధిక్కరించారు. దీనితో అక్బర్ 1599లో ఖాందేష్ పాలకుణ్ణి ఓడించి బుర్హాన్పూరు, అశీర్ ఘడ్ కోటను ఆక్రమించాడు. ఇదే అక్బర్ చివరి ఆక్రమణ. ఈ విజయ పరంపరకు చిహ్నంగా అక్బర్ తన రెండో రాజధానిగా ఎదిగిన ఫతేపూర్ సిక్రీలో బులంద్ దర్వాజాను నిర్మించాడు.

**5.10. సామ్రాజ్య విస్తీర్ణం**

ఈ విజయాల వల్ల అక్బర్ సామ్రాజ్యం వాయవ్యాన ఆఫ్ఘనిస్థాన్ నుంచి తూర్పున అస్సాం వరకు, ఉత్తరానకాశ్మీర్ నుంచి దక్షిణాన బీరార్ వరకు వ్యాపించింది. ఇంతటి విశాల సామ్రాజ్యం ఆనాటి ప్రపంచంలో మరెక్కడా నెలకొని ఉండలేదని చరిత్రకారుల అభిప్రాయం. అందుకనే అతడు 'ఘనత వహించిన అక్బర్' (Akbar the Great) అని చరిత్ర ప్రసిద్ధి చెందాడు

**5.11. సామ్రాజ్యనిర్మాతగా అక్బర్:**

భారతదేశంలో మొగల్ సామ్రాజ్య నిర్మాత ఎవరనే విషయం అప్పుడప్పుడూ ప్రశ్నించడం జరుగుతుంది. క్రీ.శ.1526లో పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీంలోడీని ఓడించి బాబర్ భారతదేశంలో మొగల్ సామ్రాజ్యానికి పునాదులు వేసాడని చెప్పకతప్పదు. క్రీ.శ. 1527లో కాణ్వాయుద్ధంలో బాబర్ రాణాసంగా నాయకత్వాన గల రాజపుత్రకూటమిని చిత్తు చేసి మొగల్ రాజ్యాన్ని పటిష్టం తరువాత మేదినీరాయ్ ని మహ్మద్ లోడీని ఓడించాడు. బాబర్ ఇంకా కొంత కాలం జీవించి ఉంటే మొగల్ రాజ్యాన్ని పటిష్టం చేసేవాడు. బాబర్ తరువాత హుమాయూన్ అధికారానికి వచ్చాడు గాని క్రీ.శ.1540 కనోజ్ యుద్ధంలో పరాజయం పొంది ఢిల్లీ, ఆగ్రాలను కోల్పోయాడు. ఆ విధంగా బాబరు స్థాపించిన మొగల్ రాజ్యం అంతమయినది. అయితే హుమాయూన్ మరణించే నాటికి తిరిగి ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించి మొగల్ అధికారాన్ని పునఃస్థాపితం చేసాడు (1556). ఈమారు కూడా హుమాయూన్ ఆకస్మిక మరణంవలన బీహార్ మంత్రి హేము ఢిల్లీ, ఆగ్రాలను కబళించి హిందూరాజ్య స్థాపన చేసాడు. హుమాయూన్ మరణానంతరం అక్బర్ మొగల్ సింహాసనం అధిష్టించాడు కాని వాస్తవానికి ఇతనికి అధిష్టించడానికి సింహాసనం గాని, ధరించడానికి కిరీటంగాని, పాలించడానికి రాజ్యం గాని లేదు. ఈ విధంగా వారసత్వంగా బాబర్ నుండి అక్బర్ పొందినదేమీలేదు.

అక్బర్ స్వతహాగా 1556లో జరిగిన రెండవ పానిపట్టు యుద్ధంలో హేముపై విజయం సాధించి ఢిల్లీ ఆగ్రాలను ఆక్రమించాడు. దీనితో మొగల్ సామ్రాజ్య పునఃప్రతిష్టకు మార్గమేర్పడినది. అక్బర్ 1576నాటికి గంగా,

సింధూ పరీవాహ ప్రదేశాలతో కూడిన భారతదేశానికంతా అధిపతి అయినాడు. దౌత్యవిజ్ఞత, సైనిక పాటవం, మతసహనం ఈ విజయానికి ప్రధానకారణాలు. 1576నాటికి అక్బర్ సామ్రాజ్యం అరేబియా సముద్రం నుండి బంగాళాఖాతం వరకు, హిమాలయాలనుండి, నర్మదానది వరకు విస్తరించినది. విస్తారమైన జనసంఖ్య సారవంతమైన భూములు, అనేకమైన పరిశ్రమలు విస్తృతమైన వ్యాపారంతో అతని పాలనలోని ప్రదేశాలు అతని సామ్రాజ్యాన్ని బహుశా ప్రపంచంలో మిక్కిలి సంపన్నమైదానిదిగా చేసాయి. సామ్రాజ్యములో తరువాత చేర్చబడిన ఒరిస్సా, కాశ్మీర్, కాందహార్, దక్కనులో కొంతభాగం కలిగియున్న సామ్రాజ్యాన్ని పరిపూర్ణం చేసాయి. ఈ సామ్రాజ్యవిస్తరణలో రెండు అంశాలు ఇమిడి ఉన్నాయి. అందులో మొదటిది హిందూరాజుల ఆమోదయోగ్యమయిన సహకారాలతో అది సాధించబడినది. ఇక రెండవది విస్తరణతో బాటు సక్రమమయిన పరిపాలన కూడా ప్రవేశపెట్టబడినది. హిందూ ముస్లింల మధ్యనున్న తారతమ్యాలను తొలగించడం ద్వారా ఒక సంఘటిత రాజ్యాన్ని నిర్మించడమే అక్బర్ విధాన ముఖ్యఉద్దేశ్యం అక్బర్ స్థాపించిన ఈ మొగల్ రాజ్యం నిరాటంకముగా క్రీ.శ.1857 వరకు కొనసాగింది. కావున మొగలు సామ్రాజ్యనిర్మాత అక్బర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. "తాను 1556లో సింహాసనమధిష్టించినపుడు భారతదేశం చిన్నచిన్న హిందూముస్లిం రాజ్యాలుగా విడివిడి పరస్పర కలహాలతో నిమగ్నమైయుండగా 1605లో తాను మరణించునాటికి వాటిని ఒక సమైక్యరాజ్యంగా రూపొందించాడు." అని అక్బర్ గురించి హంటర్ పేర్కొన్నాడు. 'మొగల్ సామ్రాజ్య నిజమైన స్థాపకుడు అక్బర్' అని టాడ్ పేర్కొనడం జరిగింది.

**5.12. సారాంశం**

1526లో బాబర్ స్థాపించిన మొగల్ రాజ్యాన్ని విస్తరింపజేసి, భారతదేశంలో మొగలుల సార్వభౌమాధికారాన్ని సుస్థిరం చేసిన ఘనత అక్బరుకే దక్కుతుంది దాదాపు యాభై సంవత్సరాలపాటు భారతదేశానికి తిరుగులేని సార్వభౌముడుగా మొగల్ సామ్రాజ్యాన్ని పాలించాడు. రాజపుత్ర విధానం ద్వారా దేశంలో ధైర్యసాహసాలకు ప్రసిద్ధిగాంచిన రాజపుత్రులను లోబరచుకున్నాడు. అక్బర్ స్వాభావికంగా ఉదారుడు. ప్రేమ, అనురాగం, ఉదారత అక్బరు గుణాలు. మత సహనం, సర్వమత సమానత్వం అక్బర్ ఆశయాలు. అక్బర్ చరిత్రలో శాశ్వతమైన స్థానాన్ని స్థాపించుకోగలిగాడు మత సహన విధానాన్ని పాటించి హిందువుల ఆదరాభిమానాలకు పాత్రుడయ్యాడు. వీటితోపాటుగా సమర్థవంతమైన పరిపాలనా యంత్రాంగాన్ని నిర్మించి, క్రియాత్మకమైన సంస్కరణలు చేపట్టి ఘనత వహించిన అక్బర్ (Akbar the Great) అని పేరు గాంచాడు.

**5.13. ప్రశ్నలు**

1. అక్బర్ మొగల్ సామ్రాజ్య విస్తరణను పేర్కొనండి.
2. నిజమైన మొగల్ సామ్రాజ్య నిర్మాత అక్బర్. చర్చించండి.
3. బైరాం ఖాన్ సంరక్షకత్వంలో అక్బర్ సాధించిన విజయాలను పేర్కొనండి.

**5.14. ఉపయుక్త గ్రంధాలు:**

1. Alam, Muzffarand Subrahmanyam, Sanjay (Ed): The Mughal State
2. Ali, M. Athar: The Mughal Nobility under Aurangzeb
3. Chaudhuri,K.N: Trade & Civilization in the Indian Ocean: An EconomicHistory from the Rise of Islam to 1750
4. Gordon, Stewart: The Marathas, 1600 – 1818
5. Habib, Irfan:Agrarian System of Mughal India, 1526 –1707
6. Kulke, Hermann: The State in India (AD. 1000-1700)
7. Majumdar, R.C.,et al (Ed): History and Culture of Indian People
8. Moosvi, Shireen: Economy of the Mughal Empire: A Statistical Study
9. Moreland, W.H.: From Akbar to Aurangzeb: A study if Indian Economic History
10. Mukhia, Harbans: Historians and historiography During the Reign of Akbar Delhi
11. Naqvi, H.K.: Urbanization and Urban Centers Under the Great Mughals
12. Sardesai, G.S.: New History of Maratha People
13. Satish Chandra: Historiography, Religion and State in Medieval India

**డా.బి.వాణి**

**పాఠం 6**

# అక్బర్ మత విధానము - రాజపుత్ర విధానము

**6.0. లక్ష్యం**

6.1 పరిచయం

**6.2 అక్బర్ మతవిధానం**

6.2.1 మత విధానాన్ని ప్రభావితం చేసిన పరిస్థితులు

6.2.1.1 ముస్లి మేతరులతో సంబంధాలు

6.2.1.2 హిందువులు

6.2.1.3. జైన మతస్థులు

6.2.1.4. జొరాస్ట్రియన్ మతస్థులు

6.2.1.5. సూఫీ శాఖవారు

6.2.1.6 శిక్కు మతస్తులు

6.2.1.7. క్రైస్తవ మతస్థులు

6.2.3 ఇబాదత్ ఖానా

6.2.4 పరమత సంప్రదాయాల అనుసరణ

6.2.5 అమోఘుత్వ ప్రకటన

6.2.6. దీన్-ఇ-ఇల్లాహి

6.2.6.1. మత సూత్రాలు

6.2.7 సమీక్ష

**6.2 అక్బర్ రాజపుత్ర విధానము**

6.2.2. రాజపుత్ర విధానాన్ని ప్రభావితం చేసిన పరిస్థితులు

6.2.3. రాజపుత్ర విధాన స్వభావం

6.2.3.1. వివాహ సంబంధాలు

6.2.3.2. ఉన్నత పదవులు

6.2.4. మత సహనం

6.2.5. సాంఘిక సంస్కరణలు

6.2.6. యుద్ధాలు

6.2.7. ఫలితాలు

6.2.8. సారాంశం

6.2.9. నమూనా ప్రశ్నలు

6.2.10. ఉపయుక్త గ్రంథాలు

**6.0. లక్ష్యం**

భారతదేశాన్ని పాలించిన మొగల్ చక్రవర్తి అక్బర్ అనుసరించిన మత విధానం మరియు అతడు అనుసరించిన రాజపుత్ర విధానం గురించి తెలియచేయడమే ఈ పాఠ్యాంశం ముఖ్య లక్ష్యం.

**6.1. పరిచయం**

భారతదేశాన్ని పాలించిన మొగల్ చక్రవర్తులలో అగ్రగణ్యుడైన అక్బరుకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది అతని మత విధానమే. అన్ని మతాల విధానం మానవ శ్రేయస్సేనని గ్రహించిన అక్బర్ ఆయా మతాలలోని గొప్ప సూత్రాలను ప్రోగు చేసుకొని దీన్-ఇ-ఇల్లాహి అనే నూతన మతాన్ని రూపొందించాడు ఈ విధానం దేశ ప్రజలలో సమైక్యతాభావం పెంపొందించుటకు దోహదమొనర్చెను. భారతదేశంపై తన అధికారం పటిష్టం కావాలంటే రాజపుత్రుల సహకారం అవసరమని భావించిన అక్బర్ వారిపట్ల సానుభూతి వైఖరిని ప్రదర్శించాడు. ఫలితంగా మొగల్ సార్వభౌమాధికారాన్ని విస్తరింపజేయడంలోనూ, దాన్ని పటిష్టం చేయడంలోనూ రాజపుత్రులు ఎన్నో విధాలుగా తోడ్పడ్డారు

**6.2. అక్బర్ మత విధానము**

అక్బర్ అనుసరించిన మత విధానం అతడికి శాశ్వత ఖ్యాతిని తెచ్చిపెట్టింది సంక్షేమ రాజ్యస్థాపనకు ప్రజల మధ్య ఐక్యత, మత సామరస్యం అత్యంత ఆవశ్యకమని అక్బర్ గట్టిగా విశ్వసించాడు. భారతదేశంలో మత సహనాన్ని పాటించి, దేశంలో వివిధ మతాలను అవలంభించేవారిని సమన్వయ పరచి భారత జాతి ఐక్యతకు కృషి చేయడం జరిగింది. ఆ కారణంగానే భారత దేశ ప్రధమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ 'భారత జాతీయతా పితామహుడు అక్బర్' అని అభివర్ణించాడు.

**6.2.1. అక్బర్ మతవిధానాన్ని ప్రభావితం చేసిన పరిస్తితులు**

చిన్నతనం నుండి అక్బరుకు మతం పట్ల ఉదారభావాలు అలవడ్డాయి అక్బర్ తల్లి హామిదాభాను బేగం షియా. తండ్రి హుమయూన్ సున్నీ. అతడికి విద్యాబుద్ధులు నేర్పిన గురువు అబ్దుల్ లతీఫ్ సూఫీ అక్బర్ సంరక్షకుడైన బైరాంఖాన్ తిరిగి సున్నీ మతస్థుడు వారంతా ఇస్లాం మతంలోని వివిధ శాఖలకు చెందిన వారు కావడంతో మత సహనం. ఉదారవాదం జన్మత: అక్బరుకు అబ్బాయి. ఇస్లాం మతంలోని వివిధశాఖల ప్రధాన సిద్ధాంతాలను ఆకళింపు చేసుకున్న అక్బర్ మత విషయాలలో ఉదారవాదిగా ఎదిగాడు

అబ్దుల్ లతీఫ్ బోధించిన విశ్వశాంతి (Sul-i-Kulh) సిద్ధాంతం అక్బర్ ని యెంతోఆకట్టుకుంది అక్బర్ అనుసరించిన ఉదారవాదం తన పరిపాలనా తొలినాళ్ళలో ప్రతిబింబించింది. 1562లో యుద్ధ ఖైదీలను బానిసలుగామార్చే విధానానికి పూర్తిగా స్వస్తి పలికాడు 1563లో హిందూ యాత్రీకులపై విధించిన తీర్ధయాత్రల పన్నును తొలగించాడు. అలాగే 1564లో హిందువులు అసహ్యించుకొనే జిజియాపన్నును రద్దు పరచాడు. హిందూదేవాలయాల నిర్మాణంలో, వాటి పోషణ విషయంలో జోక్యాన్ని తొలగించాడు. అంతేగాక హిందూ సాంఘిక ఆచారాలపట్ల శ్రద్ధ కనబరచి వారిపట్ల ఔదార్యాన్ని ప్రదర్శించాడు. వీటితోపాటుగా రాజ్యం చేపట్టే నియామకాలలో ఎలాంటి వివక్ష ప్రదర్శించలేదు. హిందువులు సైతం ఉన్నత ఉద్యోగాలలో నియమించబడ్డారు ఈ చర్యలవల్ల హిందువులు అక్బర్ పట్ల కృతజ్ఞతాభావాన్ని కలిగి ఉన్నారు.

**6.2.1.1 ముస్లిమేతరులతో సంబంధాలు**

తాత్విక చింతన ఉన్న అక్బర్ ఇబాదత్ ఖానా అనే ప్రార్ధనా మందిరాన్ని నిర్మించి మొదట్లో ఇస్లాం మతస్థులకు ఆ తరువాత అన్ని మతాల వారికి ఇందులో ప్రవేశించడానికి అనుమతిచ్చినాడు.

**6.2.1.2 హిందువులు**

స్వభావసిద్ధంగా హిందువుల పట్ల సుముఖంగా ఉన్న అక్బర్ రాజపుత్ర స్త్రీలను వివాహమాడిన తరవాత హిందూ మతానికి మరింత దగ్గరయ్యాడు. సూర్య, చంద్ర, నక్షత్రాలు, త్రిమూర్తులు, విగ్రహారాధన మొదలగు వాటిని గురించి అక్బరుకు దేవీపురుషోత్తముడు వివరించాడు. హిందూ మతమంటే అక్బరుకు అభిమానం పుట్టించినవారిలో బీర్బల్ ప్రధానుడు. ఇతడు సూర్య దేవతారాధన, పంచభూతారాధన, గోపూజ, వర్ణాశ్రమ పద్ధతి మొదలగు వాటిని గురించి అక్బరుకు విపులంగా వివరించాడు.

**6.2.1.3. జైన మతస్థులు**

అక్బరుకు జైనులతో సంబంధం ఉన్నది. పద్మసుందరుడనే జైనపండితుడు 'అక్బర్ షాహి శృంగార దర్పణము' అనే గ్రంధాన్ని రచించినాడు. అక్బర్ ను ప్రభావితున్ని చేసిన జైనులలో ముఖ్యుడు హీరావిజయసూరి. ఇతడు అక్బర్ ఆహ్వానాన్ని శిరసావహించి కాలినడకన ఫతేపూర్ చేరినాడు. భిన్న శాఖలకు చెందిన జైనులకు వాదోపవాదాలు జరిపి పోటీలో నెగ్గిన సాధుకీర్తికి వాదేంద్ర అను బిరుదునిచ్చాడు భానుచంద్రుడనే అతనికి ఉపాధ్యాయ అని, విజయసేనునకి సవాయ్ హీర విజయసూరి అని, జిన చంద్రసూరికి యుగ ప్రధాన్ అని బిరుదులను ఇచ్చినాడు.

**6.2.1.4. జొరాస్ట్రియస్ మతస్థులు**

జొరాస్ట్రియన్ మతగురువు దస్తూరి మహియార్ జీ ద్వారా పారశీక మత సూత్రాలను తెలుసుకొన్నాడు. తత్వపరంగానే కాక తర్కపరంగా కూడా దస్తూర్ జీ అక్బరును ఆకర్షించాడు

**6.2.1.5. సూఫీ శాఖవారు**

ఇస్లాం మతస్థులలో సూఫీలు ఉదారవాదులు వీరి సిద్ధాంతంలో ఏకేశ్వరుని బాహ్యాడంబరాలతో కాక మానసిక ఉపాసనతో ఆరాధించడం ముఖ్యము. నిత్యము, సత్యము, శాశ్వతము అయిన సర్వేశ్వరుని ప్రేమించి అతని ప్రేమను పొందటమే' వీరి ఆరాధన లక్ష్యము. మతోన్మాదాన్ని విడిచి భగవన్నామాన్ని సంకీర్తించడం వీరి ఆశయం. రూపారాధనను విడిచినందువల్ల ఈ సిద్ధాంతము అక్బరును బాగా ఆకర్షించింది అక్బర్ను ప్రభావితం చేసిన సూఫీలలో షేక్ ముబారక్, అబుల్ ఫజల్, అబుల్ ఫైజీలు ముఖ్యులు.

**6.2.1.6 శిక్కు మతస్తులు**

శిక్కు గురుపైన అమర్ దాసుకు అక్బర్ అమృతసర్ వద్ద కొంతభూమిని ఇచ్చినాడు. గురు అర్జున్ కు అక్బరుకు మధ్య బాంధవ్యం పెరిగింది. గురు అర్జున్ వ్రాసిన గ్రంథ సాహెబ్ గౌరవించదగినదని అక్బర్ ప్రకటించాడు.

**6.2.1.7. క్రైస్తవ మతస్థులు**

అక్బర్ తొలిసారిగా సూరత్ వద్ద క్రైస్తవ మతాచార్యులను కలుసుకొన్నాడు. పన్ను చెల్లించ నిరాకరించిన బెంగాల్ క్రైస్తవ వర్తకులను మందలించిన క్రైస్తవ మతాచార్యుని ప్రవర్తన అక్బరుకు సంతోషాన్ని కలిగించింది. ఫాదర్ పెరీరా 'ఇబాదత్ ఖానా' లో జరిగే చర్చల్లో పాల్గొన్నాడు ఇతని సలహా మీదనే అక్బర్ గోవాలో ఉన్న పోర్చుగీసు వారికి సమర్థులైన క్రైస్తవ మతాచార్యులను పంపవలసినదిగాఆహ్వానాన్ని పంపినాడు. దీనికి సమాధానంగా వారు

రుడోల్ఫ్, ఆక్వాలివా,మాన్సరల్, ఫ్రాన్సిస్, హెన్రిక్ అనేవారిని పంపినారు.క్రిష్టఫర్ డివోగా, ఎడ్వర్డ్ లియోటన్, జరోమ్ జేవియర్, ఇమాన్యువల్ పిన్ హీరో, బెన్ డిక్ట్ డిగోస్ అనేవారు అక్బర్ దర్బారులో పనిచేసినారు.

**6.3. పరమత సంప్రదాయాలు అనుసరణ**

అక్బర్ ఇబాదత్ ఖానాలో భిన్నమతాచార్యులతో తాత్విక చర్చలు జరిపాడు. ఫలితంగా భిన్న మతాల ఆచారాలను, సాంప్రదాయాలను అనుసరించసాగాడు. (1) హిందూ మతాచార్యులతో జరిపిన చర్చల ఫలితంగా హిందు మతంలోని కర్మసిద్ధాంతాన్ని, పునర్జన్మ, వేదాంత తత్వశాస్త్రాన్ని అక్బర్ మనస్ఫూర్తిగా అంగీకరించాడు (2) జైన మతన గురువు మీరా విజయసూరి బోధనల వల్లనే అక్బర్ మాంస భక్షణ, వేట, జీవహింస విడిచి పెట్టినాడు (3) జొరాస్ట్రియన్ మతగురువు దస్తూర్ మహియార్జి రాణా ప్రభావం వల్ల అక్బర్ నిత్యాగ్ని పూజ ప్రారంభించాడు సంధ్యాదీపం పెట్టగానే దర్బార్లోని వారంతా నిలబడి అంజలి ఘటించవలెనని శాసించాడు. విగ్రహారాధనను స్వీకరించిన అక్బర్ దైవారాధన ఏదో ఒక రూపంలో జరగవలెనని సూర్యారాధనను స్వీకరించాడు. (4) జీసస్, మతప్రవక్తల విగ్రహాలకు అక్బర్ భక్త్యంజలి ఘటించాడు. క్రైస్తవ పండుగలలో పాల్గొన్నాడు తన కుమారులను వారి దగ్గర విధ్యాభ్యాసం కోసం ఉంచినాడు. "అన్ని మతాల కంటే క్రైస్తవ మతాన్ని అక్బర్ ఉన్నత మైనదిగా ఎంచినాడని, రాజకీయ కారణాల వల్ల దాని అవలంభించలేక వదలి వేసినాడు" అని స్మిత్ పండితుడంటాడు.

**6. 4. ఇబాదత్ ఖానా - 1575**

అక్బర్ బాల్యం నుండి మతం పట్ల, ఆధ్యాత్మిక విషయములపట్ల అమిత ఆసక్తిని ప్రదర్శించేవాడు. ఎలాంటి విద్యాభ్యాసం లేకపోయినా శృత పాండిత్యం ద్వారా జ్ఞానాన్ని సముపార్జన చేశాడు. సూఫీమత గురువు అబ్దుల్ లతీఫ్, అతడి కుమారులు అబుల్ ఫజల్, అబుల్ ఫైజీలు అక్బరుకు సన్నిహితులయ్యారు. వీరి స్నేహం అక్బర్ మత పరమైన ఆలోచనా విధానాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. దేవుడొక్కడే, సర్వమతాల సారం ఒక్కటే, మత సహనం మానవకళ్యాణానికి నాందివంటి సూఫీమత సిద్ధాంతాలు అక్బరును ఎంతో ఆకర్షించాయి ఆసిద్ధాంతాలను విశ్వసించిన అక్బర్ ఆచరణలో పెట్టాడు. అంతేగాక అన్ని మతాల సారాన్ని కూలంకషంగా తెలుకొనేందుకు అబుల్ ఫజల్ సలహాపై తన రెండో రాజధానిగా ఎదిగిన ఫతేపూర్ సిక్రిలో 1575లో ఇబాదతానా అనే పూజా మందిరాన్ని (House of Worship) నిర్మించాడు. ప్రతిగురువారం ఇబాదతాఖానాలో మతపరమైన చర్చలు జరిగేవి. మొదట్లో కేవలం ఇస్లాం మతానికి చెందిన మతగురువులు మాత్రమే ఆ చర్చలలో పాల్గొన్నారు భిన్న తత్వాలకు చెందిన ఆ మత గురువుల మధ్య ఏకాభిప్రాయం కుదరక, ఆధ్యాత్మిక విషయముపై భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తంచెయ్యడం జరిగింది. అంతేగాక అక్బర్ లేవనెత్తిన ఆధ్యాత్మిక ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం లభించకపోవడంతో విసుగుచెంది అక్బర్, ఇతర మతాలకు చెందిన వారిని కూడా చర్చలకు ఆహ్వానించాడు. అందువల్ల హిందూ, జైన, బౌద్ధ, సిక్కు, క్రైస్తవ, జొరాస్ట్రియన్ మతాలకు చెందిన మతగురువులు పండితులు కూడా ఇబాదత్ ఖానాలో జరిగే మత తాత్విక చర్చల్లో పాల్గొన్నారు

**6.5. అమోఘత్వ ప్రకటన - 1579**

ఇబాదత్ ఖానాలో జరిగిన తాత్విక చర్చలు అక్బర్లో అనేక మార్పులు తెచ్చాయి. ఇస్లాం మతంతోపాటు ఇతర మతాలకు చెందిన మతాచార్యులతో జరిపిన చర్యలవల్ల అక్బర్ ఆయా మతాలమూల సూత్రాలను, తత్వాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడానికి వీలుకలిగింది. తద్వారా సర్వమానవ సమానత్వమే మానవ శ్రేయస్సుకు మూలమని గ్రహించాడు. అన్ని మతాలలోను సత్యమున్నదని, అది ఇస్లాం మత గుత్త కాదని

గ్రహించాడు. అబుల్ ఫజల్ సలహాపై 1579 జూన్లో ఫతేపూర్ సిక్రిలోని జామ మసీద్ ఇమామును తొలగించి తానే కుత్బాను (Khutba) చదివాడు. అనంతరం సెప్టెంబర్ 2, 1579లో ఒక ప్రకటనను జారీచేశాడు. అదే అమోఘత్వ ప్రకటన (Infallibility).ఈ ప్రకటనకు 1215నాటి ఇంగ్లండ్ మాగ్నాకార్టా (Magna carta) కు ఎంతటి ప్రధాన్యం ఉందో అంతటి ప్రముఖ్యం కలదని పండితుల అభిప్రాయం. ఈ ప్రకటనద్వారా అక్బర్ రాజ్యాధికారేగాక మతాధికారిగా కూడా సర్వాధికారాలను పొందినట్లయ్యింది.

అమోఘత్వ ప్రకటన ద్వారా రాజ్యవ్యవహారాలలో ముస్లిం మతాధికారుల జోక్యాన్ని తొలగించాడు అప్పటివరకు ఉలేమాలు అనుభవిస్తున్న అధికారాలన్నీ రద్దయ్యాయి దీంతో ముస్లిం మతాధికారులను చావుదెబ్బకొట్టినట్లయ్యింది దాంతో అక్బర్ ఇస్లాం మతాన్ని త్యజించాడని వారు విమర్శించి వ్యతిరేకతను ప్రదర్శించడం జరిగింది.

అన్నిమతాల సారాన్ని తెలుసుకున్న అక్బర్, ఆయా మతాల విశ్వాసాలను, సాంప్రదాయాలను పాటించడం ప్రారంభించాడు. హిందుమతంలోని కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలపట్ల నమ్మకాన్ని వ్యక్తపరచాడు అలాగే హిందూ పండుగలైన హోలీ, దీపావళి, రక్షాబంధన్లను రాజప్రసాదంలో జరిపించాడు. జైనమత సిద్ధాంతల పట్ల ఆకర్షితుడై మాంసాహారాన్ని మాని వేటను, జంతుబలులను నిషేధించాడు. పార్శిమత ప్రభావంతో అగ్ని, కాంతి, సూర్యుడుని ఆరాధించడం, ప్రారంభించాడు ఆగ్రా, లాహోర్లలో చర్చిల నిర్మాణానికి క్రైస్తవులకు అనుమతినిచ్చాడు.

### 6.6. దిన్ -ఇ-ఇల్లా హి(Din-I-Illahi)

ప్రతిమతం అంతిమ లక్ష్యం మానవాళి సంక్షేమమని ప్రకటించిన అక్బర్ సర్వమతాల సారంతో 1582లో దిన్-ఇ-ఇల్లా హి అనే నూతన మతాన్ని ప్రతిపాదించాడు దీనినే దివ్య ఏక ఆరాధన అంటారు. విశ్వమానవశాంతి (Sul-i-Kulh) అనే సూత్రం ఈ మత ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నాడు. కొంతమంది చరిత్రకారుల దిన్-ఇ-ఇల్లా హిని ఒక మతంగాగాక జీవన విధానంగా పేర్కొన్నారు. ఈ నూతనమతానికి అబుల్ ఫజల్ ప్రధానమతాధికారి.

### 6.6.1. మత సూత్రాలు

1. భగవంతుడొక్కడే
2. ప్రతివ్యక్తి ఋజువర్తనం కలిగి ఉండాలి
3. మాంసాహారాన్ని విసర్జించాలి.
4. చక్రవర్తి రక్షణకై సర్వం త్యాగం చేయడానికి సంసిద్ధులై ఉండాలి
5. సూర్యుడు, అగ్నిని ఆరాధించాలి.
6. ఒకరికొకరు అల్లా హ్ అక్బర్ అని సంబోధించుకోవాలి
7. ఈ మతాన్ని స్వీకరించిన వారి జన్మదిన వేడుకలకు ఆహ్వానించి, వారికి విందు ఏర్పాటుచెయ్యాలి

అక్బర్ అనుసరించిన ఉదారవాదం, మతసహనం దిన్-ఇ-ఇల్లా హిలో ప్రతిబింబించాయి అక్బర్ స్థాపించిన ఈ నూతన మతంలో అతి కొద్దిమంది మాత్రమే చేరారు తన నూతన మతాన్ని స్వీకరించమని అక్బర్ ఎవ్వరినీ బలవంతం చెయ్యలేదు. అశోకుడి బౌద్ధమతంలా ప్రచారం చెయ్యలేదు. రాజు తలచుకొంటే అది రాజ్యమతమయ్యేది. కానీ మతాన్ని రాజకీయంతో ముడి వేయని లౌకికవాది అక్బర్. అందులోనే అతని గొప్పతనం ఇమిడి ఉంది. అక్బర్తో సహా మొత్తం 18 మంది మాత్రమే దిన్-ఇ-ఇల్లా హి మతాన్ని స్వీకరించారు వారిలో అబుల్ ఫజల్, బీర్బల్, రాజా తోడరుల్ ముఖ్యులు. అక్బర్ మరణంతో అతడు ప్రతిపాదించిన నూతన మతం కూడా అంతరించింది.

అక్బర్ స్థాపించిన దిన్-ఇ-ఇల్లా హి మతంపై చరిత్రకారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చెయ్యడం జరిగింది కొంతమంది ఇది చక్రవర్తి మేధా సంపత్తికి నిదర్శనమని ప్రశంసించగా, మరికొంతమంది అక్బర్ మూర్ఖత్వానికి తార్కాణమని విమర్శించడం జరిగింది. ఇంకొందరు ఇది 'అక్బర్ రాజకీయావసరాలను పూర్తిగా నెరవేర్చిందని' ఆరోపించారు. స్మిత్ "దిన్-ఇల్లా హి అక్బర్ అజ్ఞానానికి పరాకాష్టయేగాక అది అతని విజ్ఞతను తెలిపేదికాదు" అని విమర్శించాడు.

నిజానికి దిన్-ఇ-ఇల్లా హి మత స్థాపనతో అక్బర్లోని రాజకీయ విజ్ఞత మానవత్వం పరాకాష్టకు చేరాయని చెప్పవచ్చు. ప్రపంచంలోని అనేక రాజ్యాలలో పాలకులు నిరంతరం కలహించుకుంటూ ఘర్షణకు పాల్పడుతూ, హింసకు ఒడిగడుతున్న తరుణంలో అక్బర్ మతసహనం, మతసామరస్యం, మతసమన్వయం, మత స్వాతంత్ర్యం వంటి విభిన్న అంశాలద్వారా మొగల్ యుగంలో మానవాళి మధ్య సఖ్యతను పెంపొందించేందుకు కృషి చెయ్యడం ప్రశంసనీయం.

**6. 6.2. సమీక్ష:**

అక్బర్ మతాన్ని గురించి వ్రాస్తూ కొందరు దీన్ని చక్రవర్తి మేధాసంపత్తికి చిహ్నామని వర్ణిస్తే మరికొందరు అతని మూర్ఖతకు నిదర్శనమని ఖండించారు. రాజకీయ వ్యవస్థగా దీన్-ఇ-ఇల్లా హి అక్బర్ ఆశయాలను సంపూర్ణంగా నెరవేర్చింది అని కొందరు, అది హాస్యాస్పదమైన అహంకార ఫలితం, అదుపులేని నిరంకుశాధికార వికృతోత్పత్తి అని మరికొందరు విమర్శించారు. దీన్-ఇ-ఇల్లా హి విషయంలో మంచి చెడులు ఎట్లా ఉన్నా అక్బర్ కనబరిచిన మతసహనం మాత్రం అద్వితీయమైనది, శాశ్వతమైనది. అతని మతసహన సిద్ధాంతాలవల్ల అతని రాజకీయ విజ్ఞత, మానవత పరాకాష్టనందుకొన్నాయి. ప్రపంచంలో అనేక దేశాలలో సమకాలిక చక్రవర్తులంతా మతద్వేషాలతో ఒకరినొకరు హింసించుకొనే యుగంలో అక్బర్ భారతదేశంలో మతసహనం, మత రాహిత్యం మతసమన్వయం, మతస్వేచ్ఛ అనే సూత్రాలను పాటించి శాశ్వత కీర్తి గడించినాడు. ఒక జాతీయ మతాన్ని రూపొందించి తద్వారా అక్బర్ జాతీయ రాజ్యాన్ని, భారత జాతీయ ఐక్యతను పెంపొందించదలచాడు.

**6.2. అక్బర్ రాజపుత్ర విధానము**

అక్బర్ కేవలం యుద్ధ వీరుడే గాక రాజకీయ దురంధరుడు కూడా. భారతదేశంలో తన అధికారం పటిష్టం కావాలంటే అన్ని వర్గాలు, ముఖ్యంగా రాజపుత్రుల సహకారం అవసరమని అక్బర్ గ్రహించాడు. ఆ కారణంగానే రాజపుత్రుల పట్ల అతడు ఉదారభావాన్ని ప్రదర్శించాడు.

**6.2.1. అక్బర్ రాజపుత్ర విధానాన్ని ప్రభావితం చేసిన పరిస్థితులు**

అక్బర్ రాజపుత్రుల పట్ల ఉదారభావాన్ని ప్రదర్శించి వారి మైత్రిని స్నేహ సహకారాలను పొందేందుకు అనేక మార్గాలను అనుసరించడం జరిగింది అతడు రాజపుత్ర విధానాన్ని అనుసరించడానికి అనేక కారణాలు ప్రభావితం చేశాయి.

1. మొగల్ ఆ స్థానంలో ప్రముఖ పాత్ర వహించిన టర్కిష్ ఆఫ్ఘన్, పర్షియా, ఉజ్బెగ్ సైనికాధికారులు, రాష్ట్ర గవర్నర్లు ఉన్నత పదవులను అధిష్టిచిన అనేక మంది ముస్లింలు అక్బర్ పట్ల శతృత్వం వహించి ఉన్నారు

2. అక్బర్ సింహాసనాన్ని ఆక్రమించినప్పటినుండి ముస్లిం ప్రభు వర్గంలోని కొందరు అనేక కుట్రలు కుతంత్రాలు పన్ని అతడిని అనేక ఇక్కట్లకు గురిచేయడం జరిగింది.

3. అక్బర్ సొంత సోదరులు సైతం అతడిపై కక్ష కట్టి అధికారంనుండి తొలగించేందుకు మొగల్ ఆస్థానంలోని అనేక మంది అధికారులతో చేతులు కలిపారు. అందువల్ల తన బంధువర్గంపై అక్బర్కు విశ్వాసం సన్నగిల్లింది.

4. భారతదేశ చరిత్రలో ప్రసిద్ధి చెందిన రాజపుత్రులు మధ్యయుగాల్లో ఢిల్లీ సుల్తానులతో పోరాడి తమ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకున్నారు.

5. రాజపుత్ర సంస్థానాలను ఆక్రమించకుండా భారతదేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం అసాధ్యమనికూడా అక్బర్ గ్రహించాడు.

6. అంతేకాకుండా రాజపుత్రుల ధైర్యసాహసాలు, శౌర్యం వారి పరాక్రమం, దేశభక్తి అక్బర్నెంతో ఆకట్టుకున్నాయి

7. రాజపుత్రులు ఎంతటివీరులో అంతటి విశ్వాస పాత్రులు. అవసరమైతే తమ ప్రాణాలనైనా అర్పించి, తమ చక్రవర్తిని కాపాడగలిగిన సమర్థులు

8. తన ధ్యేయమైన అఖిలభారత మొగల్ సామ్రాజ్య నిర్మాణంలో రాజపుత్రులు సహకారం ఎంతైనా అవసరమని అక్బర్ గుర్తించడం జరిగింది.

**6.2.2. రాజపుత్ర విధాన స్వభావం**

అక్బర్ రాజపుత్రుల విషయంలో రెండు భిన్న మార్గాలను అవలంభించినాడు. అవసరాన్ని బట్టి వారితో యుద్ధానికి దిగినా చాలావరకు వీరిని మంచిమన్ననలతో, స్నేహ సౌహార్దాలతో, వివాహ సంబంధాలతో, మత సహనంతో తనకు లోంగి ఉండేటట్లు చేసినాడు మేవార్, జోధ్ పూర్ రాజ్యాలపై అక్బర్ యుద్ధం ప్రకటించాడు. రాణా ఉదయసింగ్, రాణా ప్రతాప్ సింగ్ తన జీవితాంత యుద్ధం చేశాడు. చితోడ్, రణతంబోర్, కలంజర్ వంటి కోటలను ఆక్రమించుకొని తనసేనలను నిలిపాడు. తనను ఎదిరించి ఓడిపోయిన జోధపూర్ రాజులను స్వతంత్రంగా ఉండనిచ్చినాడు. ఏ రాజపుత్ర రాజ్యాన్ని కూడా ఆక్రమించడానికి ప్రయత్నించలేదు. తనతో స్నేహానికి ఇచ్చగించిన వారితో మైత్రి నెరపినాడు. అంబర్ రాజు, బిహారిమల్ కుమార్తెను వివాహమాడినాడు. జైసల్మీర్, మార్వార్, బికనీర్ మోటా అధిపతులు కూడా అక్బరుకు, అతని సంతతి వారికి తమ కుమార్తెల నిచ్చినారు.

**6.2.3. అక్బర్ రాజపుత్రులతో అనుసరించిన పద్ధతులు**

అక్బర్ తన రాజపుత్ర విధానాన్ని అనుసరించడంలో రాజనీతిని ప్రదర్శించి సామ, దాన, భేద, దండోపాయాలను ఉపయోగించి రాజపుత్రులమైత్రిని సంపాదించాడు. వివాహ సంబంధాలు, ఉన్నత పదవులు, యుద్ధాలు వంటి పద్ధతులను అనుసరించి రాజపుత్రులను లోబరచుకున్నాడు

**6.2.3.1. వివాహ సంబంధాలు**

అక్బర్ తనకు సహకరించిన రాజపుత్రులతో వైవాహిక సంబంధాలను ఏర్పరచుకున్నాడు. మొదట అంబర్ ప్రభువు రాజు బీహారీమల్ పెద్దకుమార్తె జోధాబాయిని 1562లో వివాహం చేసుకున్నాడు. ఈమె అనంతరం మొగల్ చరిత్రలో మర్యం-ఇ-జమానీగా ప్రాచుర్యం పొందింది. ఆచార్య బేనీ ప్రసాద్ అభిప్రాయపడినట్లు ఈ వివాహం భారతదేశ రాజకీయాలలో ఒక నూతన శకానికి ప్రత్యేకంగా నిలిచింది. ఆ తర్వాత బికనీర్, జైసల్మీర్ రాకుమార్తెలను వివాహం చేసుకున్నాడు. అక్బర్ కుమారుడు సలీంకు భగవాన్ దాస్ కుమార్తెనిచ్చి వివాహం జరిపించాడు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించుకోవాలి. ఈ వివాహాలన్నీ ఏకపక్షమైనవే. అక్బర్ రాజపుత్ర కన్యలను వివాహాల ద్వారా తన అంతఃపురానికి తెచ్చుకున్నాడేగాని, రాజపుత్రవీరులకు రాజప్రసాదంలోని స్త్రీలను ఇచ్చి వివాహం జరిపించలేదు.

### 6.2.3.2. ఉన్నత పదవులు

అక్బర్ రాజపుత్ర స్త్రీలను వివాహమాడడమేగాకుండా వారి పట్ల మైత్రిని ప్రేమానుభావాలను కనపరచడం జరిగింది. అంతేగాక రాజపుత్రులను తమ కుటుంబ సభ్యులుగా ఆదరించి, వారిని తన ఆస్థానంలో ఉన్నత పదవులనిచ్చి గౌరవించాడు. వారిలో రాజా భగవాన్ దాస్, రాజా మాన్ సింగ్, రాజా తోడరమల్, రాజాబీర్బల్ ముఖ్యులు. వీరిని పౌర, సైనిక, పరిపాలనా పదువులలో నియమించి, గౌరవించాడు.

### 6.2.4. మతసహనం

అక్బర్ హిందువులకు పరిపూర్ణ మతస్వాతంత్ర్యం ఇచ్చాడు. అతని పాలనా కాలంలో ఏ హిందూ దేవాలయంకాని అపవిత్రం కావించబడలేదు. నాశనం చేయబడలేదు. హిందువుల అభిమానాన్ని పొందడానికై అక్బర్ కొన్ని రోజులలో జంతువధ నిషేదించాడు. హిందూ శాస్త్రాభ్యాసం ప్రోత్సహించబడింది హిందువులు తిరునాళ్ళు, ఉత్సవాలు నిరాటంకంగా జరిగాయి. వీనిలో అక్బర్ స్వయంగా పాల్గొనేవాడు అక్బర్ హిందూ తీర్థయాత్రికుల మీద పన్ను రద్దు చేశాడు జిజియా పన్ను రద్దు చేశాడు తమ దేశంలోనే తాము పరాయివారు కారనే భావం హిందువులలో ఏర్పడింది.

### 6.2.5. సాంఘిక సంస్కరణలు

హిందూ సమజంలో ప్రబలిన సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి అక్బర్ తీవ్ర కృషిచేశాడు. హిందూమతంలోని విగ్రహారాధన, వర్ణాశ్రమ పద్ధతులను నిరసించాడు. బహుభార్యాత్వాన్ని నిషేదించాడు. బాలురకు 16వ సంవత్సరం, బాలికలుకు 14వ సంవత్సరం వివాహ వయస్సుగా నిర్ణయించాడు. బాల్యవితంతువులలో సతీసహగమనాన్ని నిషేధించాడు. వివాహాలను రిజిష్టర్ చేయడానికి ఒక కార్యలయాన్ని స్థాపించాడు. రాజానుమతి పత్రం లేనిదే ఎవ్వరూ మద్యం తయారు చేయరాదని, అమ్మరాదని శాసించాడు. అవినీతిపరులైన స్త్రీలను వేశ్యలను సంఘం నుంచి దూరంగా ఉంచవలెనని ఆజ్ఞాపించాడు.

### 6.2.6. యుద్ధాలు

వైవాహిక సంబంధాల ద్వారా, ఉన్నత పదవుల ద్వారా లొంగని రాజ పుత్రులతో అక్బర్ యుద్ధం చేసి లొంగ దీసుకొనే ప్రయత్నం జరిగింది. అలాంటి వాటిలో మేవాడ్ ముఖ్యమైది. 1567లో అక్బర్ మేవాడ్ పాలకుడు రాజా ఉదయసింగ్ ను ఓడించి, చిత్తోడ్ ను ఆక్రమించాడు ఉదయసింగ్ మరణానంతరం అతడి కుమారుడు రాణాప్రతాప్ సింగ్ అక్బరుకు లొంగక 25 సంవత్సరాలు వీరోచితంగా పోరాటం చేయడం జరిగింది. రాణా ప్రతాపసింగ్ 1576లో జరిగిన హల్దీఘాట్ యుద్ధంలో ఓడినప్పటికీ మేవాడ్ అక్బరుకు లొంగలేదు. రాణా ప్రతాప్ కుమారుడు రాణా అమర్ సింగ్ సైతం మొగలులు అధికారాన్ని ధిక్కరించి, వారితో పోరాటాన్ని కొనసాగించాడు.

### 6.2.7. రాజపుత్ర విధానం ఫలితాలు

అక్బర్ రాజపుత్ర విధానం వల్ల అటు అక్బర్, ఇటు రాజపుత్రులు ఇరువురుకు అనేక ప్రయోజనాలుకలిగాయి.దాదాపు మూడున్నర శతాబ్దాలపాటు ముస్లిం పాలకులతో నిరంతరం పోరాడిన రాజపుత్రులు అక్బర్రాజపుత్ర విధానం ఫలితంగా మొగల్ సిహాసనాన్ని కాపాడటమేగాకుండా అక్బర్ సార్వభౌమాధికారాన్ని విస్తరింపజేయడంలో అనేక విధాలుగా తోడ్పడ్డారు మొగల్ సామ్రాజ్యవిస్తరణలోనే గాకుండా పరిపాలనా నిర్వహణలో సైతం రాజపుత్రులు ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. భారతదేశం నుండి మొగలులను తరిమివెయ్యాలని భావించిన రాజపుత్రులు, చివరికి మొగల్ సామ్రాజ్యపల్లకీలను మోసే బోయీలుగా మారడం

జరిగింది. కనుకనే టాడ్ అనే చరిత్రకారుడు 'రాజపుత్రుల స్వాతంత్ర్యాన్ని అపహరించిన తొలి విజేత అక్బర్' అని పేర్కొన్నాడు.

రాజాభగవాన్ దాస్, రాజామాన్ సింగ్, రాజాతోడర్ మల్ వంటి సమర్థులైన రాజపుత్రుల సేవలకారణంగా మొగల్ సామ్రాజ్యం విస్తృతపరచబడి, సుభిక్షమైన పాలనకు ప్రవేశపెట్టేందుకు వీలుకలిగింది రాజపుత్రుల సహకారం వల్లనే మొగల్ సామ్రాజ్యం ముందెన్నడూలేని ఆర్థిక అభ్యుదయాన్నికోధ్యమాన్ని చవిచూసింది. అలాగే రాజపుత్ర వీరులను బలవంతమైన రాజపుత్రులపైకి పంపించి, వారిని అణచివేయడం జరిగింది.

రాజపుత్రులు సైతం అటు సైనిక రంగంలోను, ఇటు పాలనాపరంగా ఉన్నత పదవులను పొంది, తమ శక్తి సామర్థ్యాలను, ధైర్య శౌర్యాలను ప్రదర్శించడానికి అక్బర్ రాజపుత్ర విధానం తోడ్పడింది. అలాకానట్లయితే రాజపుత్రులు తమ పరాక్రమాలను ప్రదర్శించేందుకు వీలు లేకుండా పోయేది. ప్రముఖ చరిత్రకారుడు ఆచార్య బేనీప్రసాద్ భావించినట్లు 'మధ్యయుగమున జన్మించిన గొప్ప సేనానుల, రాజనీతజ్ఞుల సేవలను నాలుగు తరాలపాటు మొగల్ సామ్రాట్టులకు ప్రసాదించినది అక్బర్ రాజపుత్ర విధానం' అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**6.2.8. సారాంశం**

నిజానికి దిన్-ఇ-ఇల్లా హి మత స్థాపనతో అక్బర్లోని రాజకీయ విజ్ఞత మానవత్వం పరాకాష్టకు చేరాయని చెప్పవచ్చు. ప్రపంచంలోని అనేక రాజ్యాలలో పాలకులు నిరంతరం కలహించుకుంటూ ఘర్షణకు పాల్పడుతూ, హింసకు ఒడిగడుతున్న తరుణంలో అక్బర్ మతసహనం, మతసామరస్యం, మతసమన్వయం, మత స్వాతంత్ర్యం వంటి విభిన్న అంశాలద్వారా మొగల్ యుగంలో మానవాళి మధ్య సఖ్యతను పెంపొందించేందుకు కృషి చెయ్యడం ప్రశంసనీయం.

అక్బర్ రాజపుత్ర విధానం ఫలితంగా భారతదేశంలో మొగల్ సామ్రాజ్యం విస్తరించి, సుస్థిర పడింది సామ్రాజ్య సుస్థిరత దేశ ఆర్థికాభ్యుదయానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదపడింది. భారతదేశ ఐక్యతకు, పటిష్టతకు దోహదపడటానికి రాజపుత్రులకు ఆవకాశం ఏర్పడింది. హిందూ, ముస్లిం ల ఐక్యత సాధించబడింది 'అక్బర్ రాజపుత్ర విధానం, నాలుగు తరాల మొగల్ చక్రవర్తులకు మధ్యయుగ భారతదేశంలోని గొప్ప సైనిక వీరుల రాజనీతిజ్ఞుల సేవలను సంపాదించి పెట్టింది అని బేనిప్రసాద్ పండితుడు పేర్కొన్నాడు.

**6.2.9. నమూనా ప్రశ్నలు:**

1) దిన్-ఇ-ఇల్లా హి అక్బరు మతసామరస్యానికి ఒక ఉదాహరణ వివరింపుము.

2) అక్బరు మతవిధానమును సమీక్షించుము.

3) అక్బరు వివాహ సంబంధాలు మత సామరస్యానికి, రాజ్యసుస్థిరతకు ఏవిధంగా దోహదపడినాయో తెలియచేయండి.

**6.2.10. ఉపయుక్త గ్రంథాలు:**


1. Banarjee A.C.:A New History of Medieval India
2. Duff James Grant:History of the Marathas
3. Ranade M.G.:Rise of the MarathaPower
4. Saradesai GS.:New History of the Marathas
5. Sarkar J.N:Sivaji and His times
6. Sherwani HK (Ed):History of the Medieval Deccan
7. Sriastsava A.L.: History of India.
8. Alam, Muzffar andSubrahmanyam, Sanjay(Ed): The Mughal State
9. Ali, M. Athar: The Mughal Nobility under Aurangzeb
10. Chaudhuri,K.N: Trade and Civilization in the Indian Ocean: An EconomicHistory from the Rise of Islam to 1750
11. Gordon, Stewart: The Marathas, 1600 – 1818
12. Habib, Irfan: Agrarian System of Mughal India, 1526 –1707
13. Kulke, Hermann: The State in India (AD. 1000-1700)
14. Majumdar, R.C.,et al (Ed): History and Culture of Indian People
15. Moreland, W.H.: From Akbar to Aurangzeb: A study if Indian Economic History
16. Mukhia, Harbans: Historians and historiography During the Reign of Akbar
17. Naqvi, H.K.: Urbanization and Urban Centres Under the Great Mughals
18. Sardesai, G.S.: New History of Maratha People
19. Satish Chandra: Historiography, Religion and State in Medieval India


**డా.డి. వెంకటేశ్వర రెడ్డి**

పాఠం - 7

# జహంగీర్ - నూర్జహాన్

**7.1. లక్ష్యం:**

జహంగీర్ శీలము, అతని పాలనా విశేషాలు, మొగల్ చరిత్రలో నూర్జహాన్ వహించిన పాత్ర గురించి వివరించడమే ఈ పాఠంముఖ్యలక్ష్యం.

**విషయక్రమం:**

**1. జహంగీర్**

7.1.1 ఆధారాలు

7.1.2 పరిచయం

7.1.3 తొలిజీవితం

7.1.4 పరిపాలనా శిక్షణ

7.1.5 సలీం తిరుగుబాటు

7.1.6 పట్టాభిషేకం

7.1.7 పన్నెండు రాజశాసనాలు

7.1.8 ఖుస్రూ తిరుగుబాటు

7.1.8.1 తిరుగుబాటుకు కారణాలు

7.1.8.2 తిరుగుబాటు వివరాలు

7.1.8.3 తిరుగుబాటు ఫలితాలు

7.1.9 శిక్కులతో వైరం

7.1.10 నూర్జహానుతో వివాహం

7.1.11 దండయాత్రలు

7.1.11.1 బెంగాల్

7.1.11.2 మేవాడ్

7.1.11.3 కాంగ్రా

7.1.11.4 కిస్త్ వార్

7.1.11.5 కాందహారును కోల్పోవడం

7.1.11.6 దక్కన్

7.1.11.6.1 అహమ్మద్ నగర్

7.1.11.6.2 బిజాపూర్, గోల్కొండ

7.1.11.6.3 దక్కన్ దండయాత్రల ఫలితాలు

7.1.11.7 రాజ్యవిస్తీర్ణము

7.1.12 షాజహాన్, మహాబత్ ఖాన్ ల తిరుగుబాట్లు

7.1.12.1 షాజహాన్ తిరుగుబాటు

7.1.12.2 మహాబత్ ఖాన్ తిరుగుబాటు

7.1.12.2.1 శతదిన పాలన

7.1.13 బొబ్బల ప్లేగు

7.1.14 ఆంగ్లేయుల రాక

7.1.14.1 విలియం హాకిన్స్

7.1.14.2 సర్ థామస్ రో

7.1.15 జహంగీర్ మరణం

7.1.16 ప్రశంస

**2. నూర్జహాన్**

7.2.1 పరిచయం

7.2.2 తొలి జీవితం

7.2.3 జహంగీర్ తో వివాహం

7.2.4 నూర్జహాన్ గుణగణాలు

7.2.5 నూర్జహాన్ పాలన

7.2.6 నూర్జహాన్ ముఠా

7.2.6.1 ఘియాజ్ బేగ్

7.2.6.2 ఆసఫ్ఖాన్

7.2.6.3 అస్మత్ బేగం

7.2.6.4 ఖుర్రం

7.2.7 ముఠాలో విభేదాలు

7.2.7.1 కాందహారును కోల్పోవుట

7.2.7.2 ఖుర్రం తిరుగుబాటు

7.2.7.3 మహాబత్ ఖాన్ తిరుగుబాటు

7.2.7.4 వారసత్వ సమస్య

7.2.8 చరిత్రలో నూర్జహాన్ స్థానం

7.3 నమూనా ప్రశ్నలు

7.4 చదువదగిన గ్రంథాలు.

## 1. జహంగీర్: (1569-1627)

### 7.1.1ఆధారాలు:

మహమ్మద్ కాశిం ఫెరిస్టా వ్రాసిన 'తారీఖ్-ఇ- ఫెరిస్టా, జహంగీర్ స్వీయచరిత్ర, ముతమిద్ ఖాన్ రచించిన 'ఇక్బాల్ నామా', మహమ్మద్ హాదీ వ్రాసిన 'వాకీఅత్ జహంగీర్', ఖ్వాజా నియామతుల్లా వ్రాసిన'తారీఖ్-ఇ-ఖాన్-

జహానీ',మైరతాఖాన్ రచించిన 'మనిర్-ఇ-జహంగీర్, విలియం హాకిన్స్, సరథామస్ రో అనే ఆంగ్లేయుల రచనలు శాసనాలు, నాణేలు, నిర్మాణాలు జహంగీర్ చరిత్ర పునర్నిర్మాణానికి దోహదపడుతున్నాయి.

**7.1.2పరిచయం:**

అక్బర్ మరణానంతరం అతని జ్యేష్ఠ కుమారుడు సలీం, 'నూరుద్దీన్ మహమ్మద్ జహంగీర్ పాదుషా ఘాజీ అనే బిరుదుతో మొగల్ సింహాసన మధిష్టించాడు. ఇతడు గొప్ప విద్వాంసుడు, న్యాయశీలి, దయార్ధ హృదయుడు. సేనానిగా, యోధునిగా సమర్థుడైనప్పటికీ విషయలోలుడైనందువల్ల తండ్రికి తగిన తనయుడుగా రాణించలేకపోయినాడు. సత్యనాథయ్యర్ మాటల్లో, "ఇతడు వివేచనా శక్తినిగాని, ఆధ్యాత్మిక చింతనగాని, తన తండ్రి లక్షణమైన గొప్ప సంస్కరణలను ప్రవేశపెట్టాలనే అభిలాషగాని లేవు".విషయలోలుడైనందువల్ల నూర్జహాన్ చేతిలో జహంగీర్ కీలుబొమ్మై మొగల్ చరిత్రలో అనేక దుష్ఫలితాలకు కారకుడయ్యాడు. "మొగల్ చరిత్రలో జహంగీర్ పాలనాకాలం అపఖ్యాతి పాలవడానికి దానికి ముఖ్యకారకురాలు నూర్జహాన్ అనుటలో ఎట్టి సందేహము లేదు'. అని ఈశ్వరీప్రసాద్ అంటాడు.

**7.1.3. తొలి జీవితము:**

జహంగీర్ అసలు పేరు సలీమ్. ఇతని తల్లి కచ్వాహ్ వంశానికి చెందిన జయపూర్ రాజు బిహారిమల్ కుమార్తె. అక్బర్ తో వివాహమయిన తరవాత ఈమెకు మర్యం-ఉజ్-జమానీ అనే పేరు వచ్చింది. ఈమె అక్బరు ముఖ్యరాణి. పుత్రసంతానం లేని అక్బర్ అజ్మీర్లో ఉన్న షేక్ సలీమ్ చిష్టి అనే ముస్లిం సన్యాసిని ఆరాధించి వరం పొందాడు. తనకు కుమారుడు జన్మిస్తే షేక్ సలీమ్ చిష్టి గృహానికి పాదయాత్ర చేస్తానని అక్బర్ మొక్కుకున్నాడు. మర్యంబేగం గర్భవతి కాగానే షేక్ ఆశీర్వచనానికి అజ్మీరుకు తీసుకుని వెళ్ళినాడు. ఇచటనే క్రీ.శ. 1560 లో షేక్ స్వగృహంలో సలీమ్ జన్మించాడు. వరప్రసాదం వల్ల లభించిన ఈ పూజాఫలాన్ని అక్బర్ దంపతులు అల్లారు ముద్దుగా పెంచారు. షేక్ సలీమ్ చిష్టి పేరులోని సలీమ్ అనే పదాన్ని కుమారుని పేరుకు కలిపినాడు. గారాబంగా అక్బర్ కుమారుని 'షేక్ బాబా' అని పిలిచేవాడు.

సలీంకు విద్యాబుద్ధులు గరిపించడంలో అక్బర్ అమిత శ్రద్ధ ప్రదర్శించాడు క్రీ.శ.1573 లో సలీంకు అక్షరాభ్యాసం జరిగింది. అబ్దుల్ రహీం ఖానీ ఖానన్ వంటి ప్రసిద్ధ పండితుల వద్ద సలీం విద్యాభ్యాసం చేసినాడు. తుర్కీ, అరబ్బీ, పారశీక, హిందీ భాషలను, గణితం, చరిత్ర, భూగోళం మొదలగు సాంఘిక శాస్త్రాలను జంతు, వృక్ష శాస్త్రాలను సమగ్రంగా నేర్చుకొన్నాడు పారశీక భాషలో . కవిత్వం చెప్పేవాడు. తుజుక్-ఇ-జహంగీర్ అనే స్వీయ చరిత్ర వ్రాసుకొన్నాడు. సంగీతమన్నా, చిత్రలేఖనమన్నా సలీం ప్రాణమిచ్చేవాడు. చిత్రలేఖనాల గుణగణాలను వర్ణించడంలో సమకాలికులలో ఇతనికి ఇతడే సాటి. చిత్రాన్ని చూసి చిత్రకారుని పేరు చెప్పేవాడు. ఒక బొమ్మని పదిమంది గీస్తే ఏయే భాగాలు ఎవరు గీసారో కూడా ఖండితంగా చెప్పేవాడట వీటితో బాటు స్వారీ, కత్తిసాము, ఫిరంగులు పేల్చడం మొదలగు రాజవిద్యలలో కూడా మంచి శిక్షణ పొందాడు.

**7. 1.4 పరిపాలనా శిక్షణ:**

మొగల్ రాజ్యనికి సలీమ్ వారసుడు కాబట్టి సార్వభౌమాధికారానికి అన్ని విధాల తగినవాడుగా ఉండవలెనని పరిపాలనలో కూడా అక్బర్ తన కుమారునికి మంచి శిక్షణ ఇప్పించాడు. క్రీ.శ. 1577లో అక్బర్ సలీమ్ ను10 వేల గుర్రాల మన్సబ్ దారుగా నియమించాడు. దానిని క్రీ.శ. 1585లో 12 వేల గుర్రాల శ్రేణికి పెంచాడు. యుద్ధతంత్రంలో అనుభవం గడించడానికి అనేక దండయాత్రలకు పంపాడు. క్రీ.శ. 1581లో సలీం

స్వయంగా కాబూల్ దండయాత్రను నడిపాడు. క్రీ.శ. 1599లో అజ్మీర్ లో, తరవాత అలహాబాద్ లో గవర్నర్ గా పనిచేశాడు.

**7.1.5 సలీమ్ తిరుగుబాటు:**

సలీమ్ విషయంలో అక్బర్ ఎన్ని గట్టిచర్యలు తీసుకున్నా అతడు మాత్రం మరొక రకంగా తయారయినాడు. మొదటి నుంచి సలీమ్ కఠిన పరిపాలనా విషయాలకంటే విలాస జీవితంపై మక్కువ ప్రదర్శించాడు. చెప్పుడు మాటలు విని తండ్రితో తగవులాటకు దిగాడు. మొత్తం మూడు సార్లు సలీం తండ్రిపై తిరుగుబాటు చేశాడు.

సలీమ్ తిరుగుబాటుకు ముఖ్యకారణము తండ్రితో ఏర్పడిన వైరము. తండ్రికి తనపై అంసతృప్తి ఏర్పడిందనీ తానంటే పూర్వపు ప్రేమ లేదనీ సలీమ్ అభిప్రాయపడినాడు. అంతేగాక తండ్రి తనకు సింహాసనం రాకుండా చేస్తాడేమోననే అనుమానం కూడా ఉంది.

(1) క్రీ.శ. 1599లో మొదటిసారిగా సలీమ్ తండ్రిపై తిరుగుబాటు చేశాడు. మేవాడ్ పై దండయాత్ర నడపవలసిందిగా తండ్రి ఆజ్ఞఇస్తే సలీమ్ అజ్మీరులోనే ఆగిపోయాడు ఈ ప్రాంతానికి చెందిన షాబజాన్ కాంభా అనే వ్యక్తి చనిపోతే అతని ఆస్తినంతా స్వాధీనం చేసుకొన్నాడు. ఈ డబ్బుతో సైన్యసమీకరణ చేసి ఆగ్రా మీదికి దండెత్తినాడు. కాని ప్రయోజనం లేకపోయింది. వెంటనే అలహాబాద్ చేరి బెంగాల్ నుంచి ఆగ్రాకు తీసుకువస్తు న్న ఖజానా సొమ్మును కొల్లగొట్టి 30 లక్షలు చేజిక్కించుకొన్నాడు. సలీం తిరుగుబాటు చేసినపుడు అక్బర్ అసీర్ ఘర్ ముట్టడిలో ఉన్నాడు. కుమారుని చర్యలను కనిపెట్టడానికి ముట్టడి ఆపివేసి రాజధాని చేరి కుమారుని శిక్షించడానికి బయలుదేరాడు. తండ్రి ఆగమనం విన్న సలీం కూడా 20 వేల మంది సైనికులను పోగుచేసినాడు. కాని తండ్రినిచూడగానే క్షమాభిక్ష వేడుకొన్నాడు. అదృష్టవశాత్తు తండ్రి కుమారుల మధ్య వైరం అప్పటికి సమసిపోయింది. తండ్రి కుమారుని బెంగాల్ గవర్నర్ గా నియమించాడు.

(2) క్రీ.శ. 1601 లో సలీం రెండోసారి తండ్రిపై తిరుగుబాటు చేశాడు. బెంగాల్ చేరుకోగానే సలీమ్ యధాప్రకారం తయారయినాడు. గోవాలో ఉన్న పోర్చుగీస్ వారితో మంతనాలు జరిపి తండ్రిపై వ్యతిరేకత ప్రకటించాడు. తనపేరుతో దర్బార్ చేసి జాగీర్లను పంచి ఇచ్చినాడు. తండ్రి కుమారుల మధ్య స్నేహసంబంధాలను పునఃప్రతిష్ఠ చేయాలనే సంకల్పంతో, చక్రవర్తి కోర్కెపై 1602 లో అబుల్ ఫజల్ దక్కన్ నుంచి అలహాబాదుకు బయలుదేరినాడు. తండ్రితో ఏర్పడిన అసంతృప్తి కి అబుల్ ఫజల్ కారణమనిఅనుమానించి దారిలోనే బుందేల్ ఖండ్ లో బీర్ సింగ్ దేవ్ అనే అతనిచే అబుల్ ఫజల్ ను సలీమ్ చంపించాడు. అక్బర్ క్రోధానికి సలీమ్ గురికాకుండా చేసే బాధ్యత ఈసారి అంతఃపుర స్త్రీలపై పడింది అక్బర్ పెద్దభార్య సలీమాబేగం అలహాబాద్ వెళ్ళి సలీంను రాజధానికి తీసుకొని వచ్చింది. చక్రవర్తి దగ్గరకు తీసుకువెళ్ళే ధైర్యం ఎవరికీ లేకపోయింది. చివరకు ఈ భాధ్యత అక్బరు నాయనమ్మ అయిన మర్యం మకానీపై పడింది. ఈమె తండ్రీ కొడుకుల మధ్య సామరస్యాన్ని ఏర్పరచింది. సలీమ్ తండ్రికి 770 ఏనుగులను, వెయ్యి బంగారు నాణేలను బహుకరించాడు. సలీమ్ ను అక్బర్ యువరాజుగా ప్రకటించాడు.

(3) క్రీ.శ. 1603లో సలీమ్ ఆఖరి సారిగా తండ్రిని వ్యతిరేకించాడు. అలహాబాద్ బయలుదేరిన చక్రవర్తి వరదలవల్ల గంగా నదికి అవతల నిలిచిపోయాడు. అదే సమయంలో తల్లి ప్రమాదస్థితి విని తిరిగి వెళ్ళిపోయినాడు

క్రీ.శ. 1604 లో దన్యాల్ రాకుమారుడు చనిపోయిన తర్వాత అక్బర్ తన మనమడు, సలీం పెద్దకుమారుడు ఖుస్రూకు పట్టా భిషేకం లో చేయాలనుకొన్నాడు 1605 లో చక్రవర్తి తీవ్రంగా రోగగ్రస్తు డయ్యాడు వారసత్వం విషయంలో దర్బారులో రెండు వర్గాలు ఏర్పడ్డాయి ఒక వర్గం ఖుస్రూను సమర్ధించగా, మరోవర్గం సలీం వారసత్వాన్ని సమర్ధించారు. సలీంను సమర్ధించేవారు అధిక సంఖ్యాకులు కావడం వల్ల మరణశయ్యపై ఉన్న అక్బర్ సలీంను వారసునిగా ప్రకటించాడు. దీంతో వారసత్వ సంఘర్షణ తప్పిపోయింది.

**7.1.6 పట్టా భిషేకము**

అక్బర్ చనిపోయిన ఎనిమిదో రోజున క్రీ.శ. 1605 నవంబర్ 3న సలీమ్ 'నూరుద్దీన్ మహమ్మద్ జహంగీర్ పాదుషా ఘాజీ' అనే బిరుదుతో పట్టాభిషేకం చేసుకొని సింహాసన మధిష్టించాడు. నూరుద్దీ న్ అంటే 'ఇస్లాం మతానికి వెలుగు' అని, జహాంగీర్ అంటే 'ప్రపంచాన్ని భరించే వాడని', ఘాజీ అంటే 'ఇస్లాం వ్యతిరేకులను వధించేవాడని అర్థం. పట్టా భిషేకం సూర్యోదయ సమయంలో జరిగింది గాన 'నూరుద్దీన్' అను బిరుదును, రాజు ముఖ్యవిధి ప్రజాశ్రేయస్సు కాబట్టి 'జహాంగీర్' అను బిరుదును తాను ధరించినట్లు జహంగీర్ తన స్వీయచరిత్రలో పేర్కొన్నాడు

**7.1.7 పన్నెండు రాజశాసనాలు:**

పట్టా భిషిక్తుడైన తరువాత జహంగీర్ ప్రజాదరణ పొందడానికి న్యాయ రక్షణలో తన ఆసక్తిని వ్యక్తం చేయడానికి పన్నెండు రాజశాసనాలు జారీ చేశాడు. అవి:

(1) జఖత్, టంఘా, మీర్ బహ్రీల వంటి పన్నులు రద్దు చేశాడు

(2) రహదారుల్లో దోపిడి దొంగతనాలను అరికట్టడానికి రహదారులకు రెండువైపులా మసీదులను, సత్రాలను నిర్మించి, బావులను తవ్వించాలని ఆజ్ఞాపించాడు.

(3) వర్తకులకు ముందుగా తెలియజేయకుండా, వారి అనుమతి లేకుండా సరుకు కొట్లను బద్దలు కొట్టడం నిషేధించాడు.

(4) జాగీరుదార్లు చనిపోయిన తరువాత వారి ఆస్థిని ప్రభుత్వం వశం చేసుకోరాదని వారసులకు వారసత్వ హక్కు ఉండాలని నిర్ణయించాడు.

(5) మధువును, ఇతర మత్తు పదార్ధాలను నిషేధించాడు

(6) చిత్రహింసలు, ఖైదీల ఆస్థిని స్వాధీనం చేసుకోవడం నిషేధించాడు.

(7) వ్యవసాయదార్ల నుంచి పట్టాలను సామగ్రిని స్వాధీన పరచుకోరాదని ప్రకటించాడు

(8) రాజాజ్ఞలేనిదే జాగీరుదార్లు ఒకరితో ఒకరు వివాహ సంబంధాలను ఏర్పరచుకోరాదన్నాడు.

(9) ప్రతిపట్టణంలో పేదలకు వైద్యశాలలు ఏర్పాటు చేసినాడు.

(10) వారంలో గురువారం, ఆదివారం మాంసభక్షణ నిషేధించాడు.

(11) తండ్రి కాలంలోని జాగీర్దార్లందరికి తిరిగి జాగీర్లనిచ్చాడు.

(12) జైళ్లలో ఉన్న ఖైదీలందరికి శిక్షలు తగ్గించాడు.

పైన పేర్కొన్న పన్నెండు రాజశాసనాలతో బాటు జహంగీర్ ధర్మగంటను ఆగ్రా కోటలో నిలిపినాడు. దీనిని పొడుగాటి బంగారు గొలుసుతో కోట బయట యమునానది గట్టుపైన ఒక స్తంభానికి కట్టినాడు దీనివల్ల ప్రతి సామాన్యునికి రాజదర్శనం దగ్గరయింది.

**7.1.8 ఖుస్రూ తిరుగుబాటు (క్రీ.శ. 1606):**

జహంగీర్ పట్టాభిషేకం తరువాత ఒక వైపు ఉత్సవాలు, ఊరేగింపులు జరుగుతుండుగా మరొకవైపు ఉన్నట్లుండి అతని పెద్ద కుమారుడు ఖుస్రూ పెద్ద తిరుగుబాటును లేవదీసాడు. జహంగీర్ మొదటి భార్య అయిన మన్ బాయి కుమారుడు ఖుస్రూ.మన్ బాయి రాజా భగవాన్ దాస్ కుమార్తె.రాజా మాన్ సింగ్ సోదరి, అబుల్ ఫజల్, అబుల్ ఖైర్ దగ్గర, శివదత్తుడనే హిందూ సిద్ధాంతి వద్ద ఖుస్రూ సాహిత్యశాస్త్రాలను అభ్యసించాడు. కలాన్నీ, కత్తినీ సమానంగా పట్టినాడు. వివేకము, సంస్కారము, సహృదయత, విశాల భావాలు, మచ్చలేని శీలం, అవయవ సౌష్టవం, ఏకపత్నీవ్రతం మొదలగు సుగుణాలుండీ ఒకవైపు అక్బర్, మరోవైపు ప్రజల మన్ననలకు, ప్రీతికి పాత్రుడయినాడు. కుతంత్రాలంటే తెలియనివాడు.

**7.1.5.1 తిరుగుబాటుకు కారణాలు:**

ఖుస్రూ తిరుగుబాటుకు అనేక కారణాలు గలవు అవి:

(1) జహంగీర్ వ్యసనాలను చూసి అక్బర్ తన ఆఖరి సంవత్సరాలలో దన్యాల్ రాకుమారుని గురించేగాక, రాజపుత్రుల దౌహిత్రుడు కావటం వల్ల, ఖుస్రూను గురించి కూడా ఆలోచన చేసినాడు.

(2) ఫలితంగా అంతఃపురంలో రెండు పక్షాలు ఏర్పడి అక్బర్ ఆఖరి రోజుల్లో తీవ్రంగా తగవులు పెంపొందించుకొన్నారు.

(3) అధికారం తనకు హస్తగతం చేయలేదని జహంగీరు తండ్రిపైన ఎంత కోపముందో సింహాసనాన్ని ఆశించినందువల్ల ఖుస్రూ పైన కూడా అంతే కోపముంది.

(4) రాజా మాన్ సింగ్ వంటి వారి మద్దతు ఉన్న ఖుస్రూ పసివాడైనా తనకు ఎదురు తిరుగుతాడనే అనుమానం చక్రవర్తికి ఉంది. అందుకే తాను చక్రవర్తి కాగానే ఖుస్రూపై అనేక కట్టడులు పెట్టినాడు

(5) ఒక్క ఆగ్రా తప్ప ఇంక ఎక్కడికి పోరాదని ఖుస్రూపైఆంక్షలు విధించాడు.

(6) ఖుస్రూపై అనేక మంది గూఢచారులను కూడా నియమించాడు. తండ్రిపెట్టిన నిషేధాజ్ఞలు ఖుస్రూకు ఏమాత్రము నచ్చలేదు.

**7.1.8.2 తిరుగుబాటు వివరాలు:**

అసంతృప్తితో ఉన్న ఖుస్రూ, అక్బర్ సమాధిని దర్శించే నెపంతో ఆగ్రాను విడిచి 350 మంది విశ్వాస పాత్రులైన అశ్వికులతో పారిపోయినాడు. బీహార్ ప్రాంతంలో ఖజానాను కొల్లగొట్టి 12 వేల మంది ఉండే సైన్యాన్ని తయారు చేసి అక్కడి నుంచి అతివేగంతో ఆగ్రామీదగా పంజాబ్ చేరినాడు. తరణ్ తరణ్ అనేచోట శిక్కుల గురువైన అర్జున్ వద్ద ఆశీర్వచనం పొంది లాహోర్ ను ముట్టడించాడు. భైరోవల్ అనే చోట చక్రవర్తి సేనలు ఖుస్రూని ఓడించాయి. కాబూల్ పారిపోదామని తలచాడు కాని రాజసైన్యాలు పట్టుకొని బందీచేసినాయి ఖుస్రూ అనుచరులు హుసేన్ బేగ్, అబ్దుల్ రహీం వంటి వారికి మరణశిక్ష విధించబడింది. ఖుస్రూను లాహోర్ కోటలో బంధీగా వుంచారు. 1607లో జహంగీరును హత్య చేయాలని ఖుస్రూ అనుమాయులు కుట్రపన్నారు. ఈ సంగతి తెలుసుకొన్న జహంగీర్ కుట్రదారులను అతిక్రూరంగా శిక్షంచి, ఖుస్రూ కనుగుడ్లు పీకించి గుడ్డివానిగా చేశాడు తరువాత తన అన్న ఖుస్రూ సింహాసనానికై పోటీ ఉంటాడనే అనుమానం తో ఖుర్రం తన ఆధీనంలో ఉంచుకొని విషప్రయోగం చేసి చంపించాడు.

**7.8.3 తిరుగుబాటు ఫలితాలు:**

(1) ఖుస్రూ తిరుగుబాటు కారణంగా బికనీర్ రాజపుత్రరాజులు, బీహార్, బెంగాల్ జమీందార్లు, సరిహద్దుల్లో కాందహార్లో తిరుగుబాట్లు చేశారు

(2) శిక్కులు మొగలాయిలకు శాశ్వతంగా శత్రువులయినారు.

**7.1.9 శిక్కులతో వైరము:**

ఖుస్రూ తిరుగుబాటు ఫలితాలలో శాశ్వతమైనది, దేశానికి అరిష్టం తెచ్చినది శిక్కులతోడి వైరము. అవిధేయుడైన తన కుమారునికి సహాయం చేసినాడనే నేరంపై జహంగీర్ గురు అర్జున్ పై మండిపడినాడు. రెండు లక్షల రూపాయలను కట్టవలసిందిగా వెంటనే గురు అర్జున్ కు కబురు పెట్టినాడు దీనికి సమాధానంగా గురుఅర్జున్ తాను ఖుస్రూ రాకుమారునికి ఎటువంటి ధన సహాయం చేయలేదని ఆర్తితో తనను ఆశ్రయించినందువల్ల కేవలం ఆశీర్వదించినానని, తన వద్ద ఉన్న డబ్బు తనది కాదని అది ప్రజలదని, అందుచేత తాను ఆ డబ్బు ఇవ్వడానికి అర్హుడుకాదని సమాధానమిచ్చాడు. దీంతో ఆగ్రహించిన చక్రవర్తి జహంగీర్ వెంటనే అర్జున్ ను చంపించాడు. ఫలితంగా ప్రశాంత జీవితం గడుపుతున్న శిక్కులు స్వమత రక్షణకు సైనిక జాతిగా రూపొంది మొగలులతో తలపడినారు.

**7.1.10 నూర్జహాన్ తో వివాహము (క్రీ.శ. 1611):**

క్రీ.శ. 1611లో జహాంగీర్ మెహరున్నిసా పేరుగల వైధవ్యము పొందిన స్త్రీని వివాహమాడి ఆమెకు నూర్ మహల్ అని బిరుదు నిచ్చారు. ఆమె తదుపరికాలంలో నూర్జహాను అనే పేరుతో పిలువబడింది. ఈవివాహం జహంగీర్ జీవితంలోనే గాక మొగల్ చరిత్రలో ఒక ముఖ్యఘట్టము. వివాహానంతరం జహంగీర్ సర్వాధికారాలను నూర్జహానుకు అప్పగించి, రాజకీయాలను విలాసాలతోజీవితం గడిపాడు. నాటినుండి నూర్జహాన్ నిజమైన పాలకురాలై మొగల్ చరిత్రకు కీలక పాత్ర నిర్వహించింది. నూర్జహాన్ చేతిలో కీలుబొమ్మయైన జహాంగీర్ తన చివరి రోజుల్లో 'కొద్దిపాటి మధువు కొరకు వంటకము కొరకు తన రాజ్యాన్ని తన ప్రియమైన రాణికి అమ్ముకొంటిని' అని వాపోయాడు. నూర్జహాన్ అనుసరించిన విధానాల వల్ల మొగల్ దర్బారులో మార్పులేర్పడి, పరస్పరం కలహించుకోవడం వల్ల రాజ్యంలో శాంతి భద్రతలకు విఘాతమేర్పడెను.

**7.1.11 దండయాత్రలు:**

దండయాత్రల విషయంలో జహాంగీర్ సంపూర్ణంగా తండ్రి విధానాలనే అనుసరించాడు. వంశ ప్రతిష్టకోసం, రాజ్య విస్తీర్ణం కోసఁ శాంతి భద్రతల రక్షణ కోసం జహాంగీర్ అనేక యుద్ధాలు చేసాడు

**7.1.11.1బెంగాల్:**

జహాంగీర్ మొదట బెంగాల్ పై యుద్ధం చేశాడు. ఈ ప్రాంతము మొదటినుంచి ఆఫ్ఘన్ తిరుగుబాటుదార్లకు ఆలవాలమై ఉన్నందునవారే ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉన్నారు. ఖుస్రుతిరుగుబాటును ఆధారంగా తీసుకొని వీరు చక్రవర్తికి వ్యతిరేకత ప్రకటించారువీరికి నాయకుడు ముసాఖాన్. ఇతనికి 12 మంది అనుచరులున్నారు. వీరితో బాటు అనేకమంది చిన్నచిన్న ముస్లిం,హిందూరాజులు ఈ తిరుగుబాటులో పాల్గొన్నారు బొకాయ్ నగర్ కు చెందిన ఉస్మానాఖాన్నోహనీ, సిల్ హెట్ కు చెందిన బయాజిద్ కరానీ, బనియా చంగ్ కు చెందిన అన్వర్ ఖాన్, జస్సోర్ రాజు ప్రతాపాదిత్యుడు, అస్సాం రాజు ప్రతాప్ సింగ్, కచార్ రాజు శత్రుదమన్, తిప్పెరరాజు యశోమాణిక్య, అరకాన్ కు చెందిన సలీంషా తిరుగుబాటుదారుల్లో ముఖ్యులు బెంగాల్లోని పోర్చుగీస్ వారు కూడా వారికి సహాయంచేసారు.

బెంగాల్ తిరుగుబాటుదార్లను అణచి, శాంతి నెలకొల్పడానికి చక్రవర్తి రాజామాన్ సింగ్, కుతుబుద్దీన్ అజాజ్ కోకా, జహంఘీర్ ఖులావంటి ప్రముఖ మొగల్ సేనానులను పంపాడు. కాని ప్రయోజనం లేకపోయింది. చివరకు షేక్

సలీం చిష్టి కుమారుడైన ఇస్లాం ఖా ను బెంగాల్ పైకి పంపాడు. ఇస్లాంఖాన్ అసలు పేరు షేక్ అల్లా ఉద్దీన్ ఇంతవరకు బెంగాల్ వచ్చిన సేనానులందరిలో చిన్నవాడు. ఇతడు బెంగాల్ యుద్ధంలో భిన్న పద్ధతులను అనుసరించాడు. ఒకే చోట సేననంతా సమీకరణ చేయకుండా చిన్నచిన్న భాగాలు చేసి అనేక చోట్ల కాపు ఉంచినాడు. శత్రువుపై యుద్ధం ప్రకటించి యుద్ధభూమిలో ఎదుర్కొనటానికి బదులుగా హఠాత్తుగా వారిపై దాడులు సాగించాడు. బెంగాల్ కు మధ్యగా ఉండటానికి ఢాకాకు పాలనా కేంద్రాన్ని మళ్ళించినాడు. శత్రువులనందరినీ ఒకరి తరువాత ఒకరిని ఓడించి, బంధించి, చంపి వారి రాజ్యాలను తన రాష్ట్రంలో కలుపుకొన్నాడు. ఉస్మానాఖాన్ మరణం ఆఫ్ఘన్లకు వెన్నెముక లేకుండా చేసింది. ఇస్లాంఖాన్ తరువాత వచ్చిన ఖాసింఖాన్ ఇబ్రహీంఖానులు గొప్పశక్తి సామర్థ్యాలతో, చాకచక్యములో మొగల్అధికారాన్ని నిలబెట్టినారు

**7.1.11.2 మేవాడ్ (రాజపుత్రులు):**

జహాంగీర్ సైనిక చర్యలలో చెప్పుకోదగ్గది మేవాడ్ ఆక్రమణ. దీనిని సాధించిన వాడు ఖుర్రం. జహాంగీరుకు రాజపుత్రులతో రెండు రకాల రక్తసంబంధముంది. ఇతడు వారికి ఒక రకంగా దౌహిత్రుడు. మరోరకంగా అల్లుడు అందుచే వీరంటే చక్రవర్తికి ప్రేమాభిమానాలు ఎక్కువగా ఉన్నాయి. తన తండ్రికాలంలో తామిద్దరూ సాధించలేకపోయిన మేవాడును ఇపుడైనా సాధించవలెనని సంకల్పించాడు. తన సేనలను ఉత్సాహపూరితులను చేయడానికి రాజపుత్రులపై జీహాద్ ప్రకటించాడు. క్రీ.శ. 1605 నుంచి 1615 వరకు మూడుసార్లు రాజపుత్రలపై దండెత్తినాడు.

(1) మేవాడ్ పై మొదటి దాడి క్రీ.శ. 1605లో పార్విజ్ రాజకుమారుని సేనాధిపత్యంలో జరిగింది. 20 వేల అశ్వికులతో పార్విజ్ మేవాడ్ రాజయిన రాణా అమర్ సింగ్ ను దేవార్ కనుమ దగ్గర ఎదుర్కొన్నాడు. కాని అంతలోనే ఖుస్రూ తిరుగుబాటు వల్ల ఈ యుద్ధాన్ని ఆపవలసి వచ్చింది

(2) క్రీ.శ. 1608 లో రెండోసారి మహాబత్ ఖాన్ నాయకత్వంలో మేవాడ్ పై దాడి జరిగింది. మహాబత్ ఖాన్ 12వేల అశ్వికులతో, రెండువేల తుపాకులతో, 60 ఏనుగులతో, 80 మరఫిరంగులతో మేవాడ్ రాజ్యంలోకి ప్రవేశించాడు. కాని రంగాపూర్ అనేచోట ఇతడు రాజపుత్రల చేతిలో పరాజయం చెంది వెనుదిరిగాడు.

(3) క్రీ.శ. 1613 లో ఖుర్రం అధిపత్యంలో మూడో సారి మేవాడ్ పై దాడి జరిగింది. రాకుమారుని మద్దతును వాంఛించి ప్రత్యేక సన్నాహాలతో అంతులేని ధనసహాయంతో ప్రత్యేకించి నూర్జహాన్ ఖుర్రంను పంపింది. ఎట్లాగైనా మేవాడ్ ను జయించి తన పేరు ప్రతిష్టలను పెంపొందించుకోవలెనని నిశ్చయించుకొన్న ఖుర్రం నిర్దాక్షిణ్యంగా ఈ దండయాత్రను నిర్వహించాడు. పల్లెలను పట్టణాలను పాడిపంటలను కొల్లగొట్టినాడు దేవాలయాలను నేలమట్టం చేశాడు. అన్ని వైపుల నుంచి రహదార్లను బంధించి చివరకు శత్రువును లొంగదీసుకొన్నాడు. ప్రజాక్షేమాన్ని కోరి అమర్ సింగ్ మొగలాయిలకు తలబగ్గి తన కుమారులిద్దరిని సంధికోసం అజ్మీర్ లో ఉన్న జహాంగీర్ దగ్గరకు పంపాడు.

క్రీ.శ. 1615 లో మేవాడ్ పాలకుడు అమర్ సింగ్ కు, జహాంగీర్ చక్రవర్తికి కుదిరిన ఒడంబడిక ప్రకారం

(1) రాణా అమర్ సింగ్ మొగల్ సార్వభౌమత్వాన్ని అంగీకరించాడు.

(2) మొగలులు ఆక్రమించిన మేవాడ్ ప్రాంతాన్నంతా తిరిగిచ్చి రాణా అమర్ సింగ్ ను పరిపాలకునిగా జహాంగీర్ గుర్తించాడు.

(3) కొత్తగా దుర్గాలు నిర్మించకుండా ఉండటానికి రాణా అమర్ సింగ్ అంగీకరించాడు.

(4) అందరి సామంతులవలె రాణా దర్బారుకు హాజరు కావలసిన అవసరం లేకుండా చక్రవర్తి అనుమతి ఇచ్చాడు.
(5) మొగలాయిలతో ఎట్లాంటి వివాహ సంబంధాలకు రాణా వారిని బలవంతం చేయమని చక్రవర్తి హామి ఇచ్చాడు

మేవాడ్ రాజపుత్రులతో మొగలుల సంధి ఇరుపక్షాల వారికి గర్వకారణమైంది. అర్ధ శతాబ్దంగా సాగిన మేవాడ్ రాజపుత్రుల ప్రతిఘటన అంతమైంది. శిశోధియా వంశస్థులు మొగలుల సార్వభౌమాధికారాన్ని అంగీకరించారు. చక్రవర్తి కూడా అత్యంత ఉదారభావంతో రాణాకు ప్రత్యేక గుర్తింపును కలుగజేసాడు. చక్రవర్తికి సార్వభౌమాధికారం లభించగా, రాజపుత్రులకు తమ ఆత్మాభిమానానికి గౌరవం లభించింది. ఈ విజయాన్ని జహంగీర్ ఎంతో గొప్పగా జరిపించాడు. రాణా అమర్ సింగ్, అతని కుమారుడు కరణ్ సింగ్ ల పాలరాతి విగ్రహాలను ఆగ్రా కోటలో ప్రతిష్ఠింప జేశాడు ఈ సంధి రాజపుత్రుల స్వాభిమానానికి విఘాతం కల్గించిందని కొందరు భావించినప్పటికీ, ప్రజా సంక్షేమానికి దారితీసిన చర్య అని తిపాఠి వంటి చరిత్రకారులు అభిప్రాయపడ్డారు రాజపుత్రుల పట్ల అత్యంత ఔదార్య భావంతో ప్రవర్తంచిన జహంగీర్ రాజనీతి ప్రశంసనీయమైనదని చరిత్రకారుల అభిప్రాయం.

**7.1.11.3 కాంగ్రా:**

జహంగీర్ సాధించిన విజయాలలో ఒకటి కాంగ్రా ఆక్రమణ. ఉత్తర పంజాబ్లోని పర్వత కనుమలలో పటిష్టమైన కోటలలో ఒకటి కాంగ్రా. ఇంతవరకు ముస్లిం మతాధికారులుగానీ ముస్లిం రాజులుగానీ కాంగ్రా భూమిపై అడుగుపెట్టలేదు. క్రీ.శ. 1615లో పంజాబ్ గవర్నర్ ముర్తజా, సూరజ్ మల్ లు కాంగ్రాను ముట్టడించారు కాని ప్రయోజనం లేకపోయింది. 1620 లో చక్రవర్తి సుందరదాసును కాంగ్రాపై పంపాడు. ఇతనే బఘేలారాజు రాజావిక్రమ్ జిత్. ఇతడు కాంగ్రాను నాల్గు మూలల నుండి ముట్టడించి బయటకు రాకపోకలు లేకుండా బంధించినాడు 14 నెలల ముట్టడి తరువాత కాంగ్రా కోటలోని వారు సుందరదాసుకు లొంగిపోయారు. మొగలులు కోటగోడను పడగొట్టి అందవిహీనం చేశారు. కాంగ్రా మొగల్ రాజ్యంలో విలీనమయింది.

**7.1.11.4 కిస్త్ వార్:**

కిస్త్ వార్ ఉత్తర కాశ్మీర్ ప్రాంతానికి చెందిన ఒక చిన్నరాజ్యం. 1620లో మొగల్ సైన్యాలు దీన్ని ఆక్రమించే ప్రయత్నం చేశాయి. కాశ్మీర్ గవర్నర్ లావర్ ఖాన్ ఈ ప్రాంతాన్ని ఆక్రమించి క్రూరమైన పాలన సాగించాడు. అందువల్ల ప్రజలు తిరుగుబాటు చేశారు. 1622 లో మొగల్ సైన్యం ఈ తిరుగుబాటును అణచివేసి శాంతి భద్రతలను పునరుద్ధరించింది.

**7.1.11.5 కాందహారును కోల్పవడం:**

జహంగీర్ సైనికంగా పరాజయాలను కూడా చవిచూశాడు. ఇతని కాలంలో మొగలులు కాందహారును శాశ్వతంగా కోల్పోయారు. ఖుస్రూ తిరుగుబాటు వల్ల ఏర్పడిన అలజడుల నాధారంగా తీసుకొని పర్షియా రాజు షాఅబ్బాస్ కాందహారును స్వాధీనం చేసుకోవడానికి సైన్యాలను పంపాడు. కాని ఇతని సేనలు మొగల్ గవర్నయిన షాబేగ్ ఖాన్, షారుక్ ఖాన్ చేతిలో పరాభవం పొంది తిరిగివెళ్ళాడు. గత్యంతరం లేక పర్షియా రాజు జహంగీరుకు క్షమాపణ పత్రాన్ని వ్రాస్తూ కాందహార్ దండయాత్ర తన అనుమతితో తన సేనలు చేయలేదని అనామకులైన కొందరు ఖోరాసాన్ అవిధేయ దళాలు దండయాత్ర చేసినాయని తెలియచెప్పినాడు. దాని తరువాత ఢిల్లీకి ఎంతోమంది రాయబారులను పంపినాడు. కాందహారును తనకు స్వాధీనం చేయమని వారందరి ద్వారా జహంగీరు పదేపదే విన్నపాలు పంపాడు. సమయం కోసం వేచియున్న పర్షియా రాజుకు క్రీ.శ. 1621-22లో నూర్జహాన్

జుంటాలో ఏర్పడిన తగాదాలు చక్కని అవకాశాన్ని కలిగించాయి. పర్షియా రాజు షాఅబ్బాస్ వెంటనే దండెత్తి వచ్చి కోటను ముట్టడించి స్వాధీనం చేసుకొన్నాడు.

కాందహారును తిరిగి స్వాధీనం చేసుకోవాలని జహంగీర్ అనేక ప్రయత్నాలు చేశాడు. ముల్తాన్ గవర్నర్ ఖాన్ జమాన్ ను పర్షియా వారి చర్యలు గమనించవలసిందిగా ఆజ్ఞాపించాడు సమర్కండ్ రాజు ఇమాం ఖులీఖాన్ తో సంభాషణలు జరిపి అతడు ఖోరాసాన్ వైపులనుంచి షా అబ్బాసును ముట్టడించేటట్లు ఏర్పాటు చేశాడు పెద్దమొత్తంలో డబ్బు ఖర్చు చేసి పెద్దసైన్యాన్ని సమకూర్చే ఏర్పాట్లను చేసినాడు. షాజహాన్ కు సైన్యాధిపత్యం వహించవలసిందిగా ఉత్తర్వు పంపాడు. కానీ జహంగీర్ ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. అనేక కారణాల చేత షాజహాన్ సైన్యాధిపత్యాన్ని నిరాకరించాడు. ఫలితంగా కాందహార్ మొగలుల చేతి నుంచి శాశ్వతంగా జారిపోయింది.

**7.1.11.6 దక్కన్:**

యావత్భారత దేశాన్ని జయించి, రాజకీయ ఐక్యత సాధించి తన సార్వభౌమాధికారాన్ని విస్తరిపచేయాలనే ఉద్దేశ్యంతో ప్రథమంగా మొగల్ చక్రవర్తి అక్బర్ దక్షిణ భారతదేశంపై అనేక దండయాత్రలు చేశాడు తాను ఆక్రమించిన ప్రాంతాలను అక్బర్ అహమద్ నగర్, బీరార్, ఖాండేష్ అనే మూడు సుబాలుగా విభజించి దన్యాల్ రాకుమారుని తన ప్రతినిధిగా నియమించాడు. అక్బర్ తరువాత రాజ్యానికి వచ్చిన జహంగీర్ తండ్రి సిద్ధాంతాలనే తూ.చా. తప్పక అనుసరించాడు.

**7.1.11.6.1 అహమ్మద్ నగర్:**

అహమ్మద్ నగర్ పై అక్బర్ ముట్టడి చేసిన సందర్భంలో దాని పాలకురాలు చాంద్ బీబీ మరణించింది. ఆమె తరువాత మాలిక్ అంబర్ అనే అబిసీనియా జాతీయుని నాయకత్వంలో నిజాంషాహి వంశము మరొకసారి సుస్థిరస్థాయిని అందుకొన్నది మాలిక్ అంబర్ గొప్ప యోధుడు. సంస్కర్త, పరిపాలకుడు. అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి రాజ్యాన్ని బలపరిచాడు భూమిశిస్తు విధానంలో తోడరమల్ విధానాన్ని అవలంభించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాడు. మహారాష్ట్రులను సైన్యంలో చేర్చుకొని వారికి గెరిల్లా యుద్ధపద్ధతిలో శిక్షణ ఇప్పించి శక్తివంతమైన సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. సామంతులను, సర్దారులను అదుపులో పెట్టాడు ప్రభుత్వ విధానాలను చక్కగా అమలుపరచి, పటిష్టమైన పరిపాలనను ఏర్పాటు చేశాడు. ఖుస్రూ తిరుగుబాటువల్ల ఏర్పడిన అరాచక పరిస్థితులను ఆధారంగా చేసుకొని దక్కన్ లో గల మొగల్ సేనాధిపతి అబ్దుల్ రహీంఖాన్ ను ఓడించి 1610 లో అహమ్మద్ నగర్ ను ఆక్రమించాడు. 1611 నుంచి 1621 వరకు ఐదుసార్లు జరిగిన మొగల్ దాడులను తిప్పికొట్టాడు. వీటిలో 1616-1617లో జరిగిన దాడి ముఖ్యమైనది.

క్రీ.శ. 1616 నాటికి జహంగీర్ పాలన అంతరించి నూర్జహాన్ జుంటా అధికారం చెలాస్తున్నది జుంటా నాయకురాలైన నూర్జహాన్ ఖుర్రం సహాయంతో రాజకీయంగా, సైనికంగా విజయం సాధించాలని తలచి అతనికి బాగా మద్దతు ఇచ్చిన కాలం కూడా ఇదే. మేవాడ్ రాణాను ఓడించి సంధికోసం లొంగదీసిన ఖుర్రం తగినవాడని తలచి నూర్జహాన్ అతనిని దక్షిణ దండయాత్రలకు సేనానిగా నియమించింది. సుమారు కోటి రూపాయలను సైన్యానికి ఖర్చుచేసింది. 20 లక్షల రూపాయలను పైఖర్చులకోసం ఖుర్రం కిచ్చింది. పెద్ద సైన్యాన్ని సిద్ధంచేసింది.

మొగల్ దండయాత్ర వార్త అందగానే మాలింక్ అంబర్ రక్షణకు గట్టిచర్యలు ప్రవేశపెట్టాడు నిజాంషాహి వారి చర్యలను గమనించి ఖుర్రం బుర్హాన్పూర్ చేరగానే తన సేనలను మూడు భాగాలుగా విభజించి నిజాంషా వారి కొత్త రాజధాని ఖిడ్కిని మూడు వైపులనుంచి ముట్టడించాడు. ఖిడ్కిని సర్వనాశనం చేసిన మొగల్ సేనలు రెండు

భాగాలుగా ఏర్పడి ఒకవైపు దౌలతాబాద్ ను మరొక వైపు అహమ్మద్ నగర్ ను ముట్టడించాయి. గెలుపును శంకించి ఓటమి నంగీకరించిన మాలిక్ అంబర్ వెంటనే సంధికి ఒప్పుకొన్నాడు. క్రీ.శ. 1616 లో జరిగిన అహమ్మద్ నగర్ సంధి ప్రకారం (1) మాలిక్ అంబర్ తాను ఆక్రమించుకొన్న మొగల్ భూభాగాలన్నింటిని తిరిగి మొగలుల కిచ్చివేశాడు. (2) సాలుకు 8 లక్షల రూపాయాలు కప్పం కట్టడానికి అంబర్ సమ్మతించాడు. (3) 3 వేల రూపాయలు యుద్ధ నష్టపరిహారంగా అంబర్ ఇచ్చాడు.

ఈ యుద్ధంలో ఖుర్రం విజయానికి జహంగీర్, నూర్జహాన్లు ఎంతో సంతోషించారు ఎన్నో ఉత్సవాలను చేయించారు. ఖుర్రం మన్సబ్ దారీ హోదాను పెంచి అతనిని దక్కనుకు గవర్నరుగా నియమించారు. ఈ విజయోత్సవాల సందర్భంలోనే ఖుర్రంకు 'షాజహాన్' అను బిరుదునిచ్చారు.

షాజహాన్ సాధించిన ఈ విజయాన్ని చరిత్రకారులు తీవ్రంగా విమర్శించారు. రాకుమారుని విజయం కేవలం క్షణికమే కాని చిరకాలమైనది కాదని, వ్యర్థమైనదే తప్ప ప్రయోజనాత్మకమైనది కాదని వారి వాదన. అందుకు కారణమేమంటే రెండు పక్షాల వారు సంధిని పాటించలేదు. యుద్ధా నికి వినియోగించిన డబ్బుకు తగినట్లు గా రాజ్య విస్తీర్ణ జరగలేదు. షాజహాన్ దక్కనులో క్రీ.శ. 1605 నుంచి ఉన్న సరిహద్దు లు కాక ఒక అంగుళం భూమినైనా సంపాదించలేకపోయినాడు.

**7.1.11.6.2 బిజాపూర్, గోల్కొండ:**

మాలిక్ అంబర్ సంధిని అతిక్రమించి సాటి సుల్తా నులయిన బిజాపూర్ గోల్కొండ నవాబుల నుంచి సహాయం కోరినాడు. 1620-21 లో తిరిగి మొగల్ రాజ్యంపై దాడులు ఆరంభించాడు. ఖుర్రం పెద్ద సేనతో దండెత్తి వచ్చిడు కాని పోరాటంతో నిమిత్తం లేకుండా సంధి చేసుకొన్నాడు. అహమ్మద్ నగర్ సుల్తా న్ నుంచి 12 లక్షలు, బీజాపూర్ సుల్తా న్ నుండి 18 లక్షలు, గొల్కొండ సుల్తా న్ నుండి 20 లక్షలు, కప్పం తీసుకొని షాజహాన్ తిరిగిపోయాడు.

**7.1.11.6.3 దక్కన్ దండయాత్రల ఫలితాలు:**

జహంగీర్ కాలంలో జరిగిన దక్షిణ దండయాత్ర ఫలితంగా మొగలాయిలకు లాభం కంటే నష్టమే వచ్చినట్లు రుజువు అవుతున్నది. 1626-27లో దక్షిణాదికి గవర్నరుగా వచ్చిన మహబత్ ఖాన్ నిజాం షాహీ వారి నుంచి డబ్బుతీసుకొని బాలాఘాట్ ప్రాంతాన్ని వారికి వశం చేసినాడు. 1620-21 లో షాజహాన్ చేసుకొన్న సత్వరసంధికి నూర్జహాన్ జుంటాలో ఏర్పడిన తగాదాలే కారణమని దక్కన్ సుల్తా నులు గ్రహించారు ఏది ఎట్లా గున్నా ప్రథమంగా బీజాపూర్, గోల్కొండ సుల్తా నుల నుంచి కప్పం తీసుకొన్న గౌరవం మాత్రం జహంగీరుకు లభించింది.

**7.1.11.7 రాజ్యవిస్తీర్ణము**

జహంగీర్ దండయాత్రల గురించి వాటి ఫలితాలను గురించి ఖచ్చితంగా చెప్పలేము. సరిహద్దు లో కాందహారును పోగొట్టు కొన్నందువల్ల రాజ్య విస్తీర్ణం తగ్గిందివిస్తీర్ణతను బట్టి ఇది చిన్నదే అయినా దాని ఫలితంగా ఏర్పడిన నష్టాలు మాత్రం శాశ్వతంగా నిలిచిపోయినాయి. కాందహార్ తిరిగి మొగలాయిల ఆధీనంలోని ఎన్నడూరాలేదు. కాని ఈ లోటు విస్తీర్ణదృష్టితో చూస్తే దక్కనులో భర్తీ అయిది. అక్బర్ కాలంలో స్వాధీనం చేసుకొన్న అహమ్మద్ నగర్ రాజ్యప్రాంతాలను, తన కాలంలో స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలనుకలిపి కొత్తగా జహంగీర్ దక్షిణ సుబాను సృష్టించాడు కాంగ్రా యుద్ధ ఫలితంగా ఉత్తరాన కాశ్మీర్ వరకు రాజ్యం విస్తరించింది. బెంగాల్ గవర్నర్ ఇస్లామ్ ఖాన్ అరకాన్ సుల్తానును ఓడించి బెంగాల్ సముద్రంలో అతని నౌకాదళం

సముద్రచోరులుగా వ్యవహరిస్తూ వర్తకులను కొల్లగొడుతున్నపుడు దానిని నిశ్శేషం చేసినాడు దీనితో తూర్పున త్రిపుర, నాగభూముల వరకు బెంగాల్ సుబా వ్యాపించింది. అందుకనే తండ్రి ఇచ్చిన రాజ్యాన్ని జహంగీర్ నిలబెట్టుకొన్నాడని, తండ్రి ఇచ్చిన రాజ్యాన్ని నిలబెట్టుకోలేకపోయినాడని చరిత్రకారులు రెండు రకాలుగా వ్రాసినారు.

**7.1.12 షాజహాన్, మహాబత్ ఖాన్ ల తిరుగుబాట్లు:**

జహంగీర్ పాలన చివరికాలంలో నూర్జహాన్ అధికార ప్రాబల్యం కారణంగా చెలరేగిన అసమ్మతి ప్రదర్శనలలో షాజహాన్, మహాబత్ ఖాన్ లతిరుగుబాట్లు ముఖ్యమైనవి.

**7.1.12.1 షాజహాన్ తిరుగుబాటు:**

షాజహాన్ ప్రాబల్యాన్ని అదుపులో పెట్టడానికై నూర్జహాన్ వేసిన ఎత్తుగడలు అనేక సందేహాలు కలిగించాయి. నూర్జహాన్ షేర్ ఆఫ్ఘన్ వల్ల కల్గిన లాడ్లీ బేగం అనే తన కుమార్తెను జహంగీర్ మూడో కుమారుడు షహ్రియార్ కిచ్చి వివాహం చేసింది. ప్రియార్ మన్సబ్ ను12 వేల సవారీ, 8 వేల జితాల్ కు పెంచడం జరిగింది. షహ్రియార్ ప్రాముఖ్యతను పెంచడం వల్ల షాజహాన్ అనుమానం బలపడింది. జహంగీర్ తరువాత తనకు సింహాసనం రాకుండా నూర్జహాన్ ప్రయత్నిస్తున్నదని గ్రహించాడు అందుచేత కాందహార్ పునరాక్రమణకై సమాయత్తపరిచిన సైన్యానికి ఆధిపత్యం వహించడానికి నిరాకరించాడు. షాజహాన్ సైన్యాధిపత్యాన్ని నిరాకరించలేదని, సైన్యంపై సర్వాధికారాన్ని కల్పించాలని కోరాడని త్రిపాఠి పండితుడంటాడు. ఇదిగాక శక్తివంతమైన సైన్యంపై సర్వాధికారం కలిగిఉంటే వారసత్వనిర్ణయ విషయంలో లాభకారిగా ఉంటుందని షాజహాన్ భావించాడని త్రిపాఠి పేర్కొన్నాడు.

ఈ విధంగా అసంతృప్తి చెందిన షాజహాన్ 1622-23లో తన మామ ఆసఫ్ ఖాన్ సహాయంతో తిరుగుబాటు లేవదీసి ఆగ్రాపై దండెత్తాడు ఆ సమయంలో జహంగీర్ కాశ్మీర్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు తిరుగుబాటు వార్త ముందుగానే తెలియటం వల్ల జహంగీర్ సైన్యసమేతంగా అజ్మీరు చేరుకొని ఫతేపూర్ సిక్రీవద్ద షాజహాన్ ను ఓడించాడు. షాజహాన్ దక్కనుకు పారిపోయాడు. అహమ్మద్ నగర్ నుంచి గోల్కొండ, అక్కడ నుంచి ఒరిస్సా, బెంగాల్, బీహార్లు దాటి కాశీవరకు వెళ్ళి ప్రయోజనం లేక మళ్ళీ అదే దారి గుండా దక్కన్ చేరినాడు. చివరకు తండ్రిని లొంగిపోయి తన భార్యను బిడ్డలను నూర్జహాన్ వద్ద తన ప్రవర్తనకు హామీగా ఉంచి బాలాఘాటుకు గవర్నరుగా పనిచేయటానికి అంగీకరించాడు.

జహంగీర్ షాజహన్ల మధ్య మూడు సంవత్సరాలు జరిగిన ఈ పోరాటం కేవలం నిష్ఫలము, నిరర్ధకము అయింది. అశాంతి, అలజడి, మనఃక్లేశము, ధనవ్యయము మాత్రమే జరిగినాయి. మేవాడ్, దక్కన్ యుద్ధాలలో ఘనవిజయం సాధించిన షాజహాన్ వంటివాడే జహంగీర్ వంటి చపల చక్రవర్తికి తలవంచినాడు. ప్రభుత్వముతో వైరము ప్రాణంతో చెలగాటమని ఇది నిరూపించింది. ఎన్ని అలజడులు జరిగినా పాలనా యంత్రాంగం యధావిధిగా నడిచింది. ఇది అక్బర్ కావించిన పాలనా, సైనిక సంస్కరణల ఆధిక్యాన్ని రుజువు చేసింది.

**7.1.12.2 మహాబతాఖాన్ తిరుగుబాటు:**

జహంగీర్ కాలంలోని గొప్ప వ్యక్తులలో మహాబత్ ఖాన్ ఒకడు. ఇతని పుట్టు పూర్వోత్తరాలను గురించి వివరాలు ఎక్కడా లేవు. పుట్టుక చేత ఆఫ్ఘన్ జాతీయుడని, మొదట్లో 500జాత్, సవార్ ల మన్సబ్ దారుగా పనిచేసినాడని మాత్రం తెలుసు. ఇతడు గొప్ప బలశాలి, వీరుడు, ముక్కుకు సూటిగా పోయేవాడు. ఇతడు చాలా

మొరటుతనం కలవాడు. కార్యసాధనలో శూరత్వం, భావగంభీరత, రాజాజ్ఞ నిర్వహణలో వేగిరపాటు ఇతనిలోని ముఖ్యగుణాలు. వీటికి తోడుగా సమయస్ఫూర్తి, పట్టుదల గలవాడు. జహంగీర్ కాలంలో త్వరత్వరగా ఉన్నత పదవుల నందుకొన్నాడు. మేవాడ్, దక్కన్ దండయాత్రల్లో సైన్యాధిపత్యం వహించాడు బెంగాల్, దక్కన్, కాబూల్ లో గవర్నరుగా పనిచేసినాడు. ఒక్క చక్రవర్తికి తప్ప మరెవ్వరికీ తలవంచలేదు. నూర్జహాన్ అంటే చాలా ద్వేషము. పార్విజ్ రాజకుమారుని మొదటి నుంచి వారసునిగా సమర్ధించాడు. షాజహాన్ తిరుగుబాటును అణచడానికి చక్రవర్తికి అండగా నిలిచాడు.

షాజహానుకు వ్యతిరేకంగా పనిచేసినందువల్ల నూర్జహానుకు మహబత్ ప్రీతిపాత్రుడయ్యాడు. ఆమెను ద్వేషించినా ఆమె ఇచ్చిన ఉన్నతపదవులను మాత్రం గ్రహించినాడు. షాజహాన్ తో తనకు ఏర్పడిన వైరం వల్ల అతనితో పోరాడటానికి ఇతడే సమర్థుడని తలచి తన స్వలాభానికి ఉపయోగించుకోవలెనని చూసింది. కాని మహాబలపరాక్రమాలు ఉన్న మహాబత్ ఆమె యుక్తులకు లొంగలేదు. మహాబత్ వహించిన ఉన్నత పదవులు క్రమేణా అతనికి మత్తు నిచ్చినాయి. చక్రవర్తిని, రాజాజ్ఞను తిరస్కరించటం మొదలు పెట్టినాడు. దానిని పసిగట్టిన ఆసఫఖాన్ తన చెల్లెలిని మహాబత్ పై ఉసిగొల్పినాడు. దానితో క్రీ.శ. 1625లో అలహాబాద్ దగ్గర షాజహానును ఓడించినపుడు దొరికిన డబ్బును ఖజానాకు అందివ్వలేదని, రాజానుమతి లేకుండా తన కుమార్తెను మరొక మన్సబ్ దారుకిచ్చి వివాహం చేసినాడనే ఆరోపణలపై నూర్జహాన్ మహాబత్ ను సంజాయిషీ అడిగింది. వెంటనే తనను చూడమని ఆజ్ఞలను పంపింది. రాణి తనను కేవలం అవమానించడానికే ఎత్తువేసిందని పసిగట్టినాడు చక్రవర్తి అపుడు లాహోర్లో ఉన్నాడు చక్రవర్తిని చూడటానికి వస్తున్నాననిని5 వేల మంది ప్రసిద్ధ రాజపుత్ర సైనికులతో మహాబత్ పంజాబ్ చేరినాడు. చక్రవర్తి కాబూల్ దర్శించవలెనని కుతూహలపడి జీలంనదీ తీరం చేరినాడు. సరిగ్గా జహంగీర్ నదిని దాటబోతున్న సమయంలో మహాబత్ సేనలు అతనిని చుట్టు ముట్టినాయి చక్రవర్తి మహాబత్ కు బందీ అయినాడు. చక్రవర్తి కంటే ముందుగా నదిని దాటిన నూర్జహాన్ కోపితురాలై అన్న ఆసఫఖాన్ ను ఎదిరించి, చక్రవర్తిని విడిపించటంలో తన యత్నం విఫలమయినందువల్ల చివరకు లొంగిపోయి అతని అనుమతిపై చక్రవర్తి దగ్గరకు చేరింది.

**7.1.12.2.1 శతదిన పాలన:**

మహాబత్ ఖాన్ అధికారాన్ని కైవసం చేసుకొని మూడు నెలలపాటు పరిపాలన సాగించాడు. ఈ కాలంలో జహంగీర్, నూర్జహానులు మహాబత్ ఆధీనంలో గడిపారు. దర్బారుకు తానే అధిపతి అయినాడు. రాజాజ్ఞలను తానే జారీ చేసినాడు. మహాబత్ లో ఎన్ని విశేషాలున్నా పాలనాచతురత లేదు. అందుకే త్వరగా అనుచరులతో తగాదాలు పడి అల్లరిపాలయినాడు. మహాబత్ అధికారాన్ని గుర్తించినట్లు నటిస్తూ పర్యవేక్షణ చేయవలెననే నెపంతో మొత్తం సేనలన్నింటిని జహంగీర్ లాహోరుకు రప్పించాడు. ఈసైన్య సమీకరణ చూసి మహాబత్ భయపడి చక్రవర్తికి లొంగి క్షమార్పణ వేడుకొన్నాడు.

**7.1.13 బొబ్బల ప్లేగు**

జహంగీర్ పాలనా కాలంలో క్రీ.శ. 1616 లో పంజాబులో భయంకరమైన అంటువ్యాధి ఆరంభమైంది. ఈ వ్యాధి తరువాత దేశమంతా వ్యాపించింది. మొదట్లో ఈ వ్యాధి ఎలుకలకు సోకేది. ఆ తర్వాత మనుషులు ఈ వ్యాధిచే పీడితులయ్యేవారు. బొబ్బల రూపంలో ఆరంభమైన ఈ వ్యాధి 24 గంటల కాలంలో ప్రాణాలు తీసే అతి భయంకరమైన అంటువ్యాధిగా పరిణమించింది. ఇది మనుషులనే గాక జంతువులను కూడా నాశనం చేసింది.

వేలాదిమంది ప్రజలు ఈ వ్యాధికి గురై మరణించారు. లాహోర్, కాశ్మీర్, ఆగ్రా మొదలైన ప్రాంతాల్లో ఈ వ్యాధి ప్రబలంగా వ్యాపించి వేలాది మందిని బలిగొన్నది. దీనివల్ల కల్గిన భీభత్సం వర్ణనాతీతం. ధనవంతులు బీదలు అనే తారతమ్యం లేకుండా వందలాది మందిని కబళించి ఎంతో భీభత్సాన్ని సృష్టించింది ఈ సమయంలో ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**7.1.14 ఆంగ్లేయుల రాక:**

ఆంగ్లేయులు తొలిసారిగా జహంగీర్ కాలంలో మొగల్ దర్బారులో కాలు పెట్టారు ఇంగ్లాండు రాజు మొదటి జేమ్స్ వ్యాపార రాయితీలు కోరుతూ 1608 లో విలియం హాకిన్స్ ను జహంగీర్ వద్దకు రాయబారం పంపించాడు. కాని పోర్చుగీస్ కుతంత్రాల వల్ల వ్యాపార రాయితీలు సంపాదించలేక పోయారు. 1617 లో తిరిగి జేమ్స్ థామస్ రోను జహంగీర్ దర్బారుకు పంపాడు. తన వాక్చాతుర్యంతో జహంగీరును మెప్పించి సూరత్ లో ఇంగ్లీషు ఫాక్టరీ నిర్మాణానికి థామస్ అనుమతి సంపాదించాడు. ఈ విధంగా తరువాత కాలంలో చరిత్రగతినే మార్చివేసిన ఇంగ్లీషు వారి ప్రవేశానికి జహంగీర్ కాలంలో మార్గం ఏర్పడింది.

**7.1.14.1 విలియం హాకిన్స్:**

విలియం హాకిన్స్ సాహసికుడైన ఇంగ్లీష్ నావికుడు ఇతడు క్రీ.శ. 1608 లో ఇంగ్లండ్ రాజు మొదటి జేమ్స్ నుంచి చక్రవర్తికి ఒక లిఖిత సందేశాన్ని తెచ్చాడు. పోర్చుగీస్ వారు కల్గించిన ఆటంకాలను ఎదుర్కొని, జహంగీర్ చక్రవర్తికి తన రాజసందేశాన్ని అందించి మొగలుల దర్బారులో అనేక మన్ననలు పొందగలిగాడు. చక్రవర్తి ఆదేశాలపై ఇతడు ఒక అమెరికన్ క్రైస్తవ స్త్రీని వివాహం చేసుకొన్నాడు ఇతడు 1608 నుంచి 1611 వరకు దర్బార్లో ఉన్నప్పటికీ పోర్చుగీస్ వారి కుట్రల వల్ల ఎలాంటి వ్యాపార సౌకర్యాలు పొందలేక పోయాడు.

విలియం హాకిన్స్ రచనలు ఆనాటి చరిత్రకు ఎంతో తోడ్పడతాయి. చక్రవర్తి అలవాట్లు, ఆనాటి ప్రభుత్వ విధానాలు, పరిపాలనా పద్ధతి, ప్రజాజీవనం గురించి ఇతడు విపులంగా వివరించాడు. దర్బార్లో జరిగే నౌరోజ్ ఉత్సవాలను, చక్రవర్తి మధ్యపానపు అలవాట్లను, జాగిర్దార్ల మన్సబ్దార్ల మరణానంతరం వారి ఆస్తులనుజప్తు చేసే పద్ధతిని వివరంగా హాకిన్స్ తెలియజేసాడు. అంతేగాక జహంగీర్ వ్యక్తిగత లక్షణాలు అతని కోపాన్ని, అతనిలో గల దయాగుణాలు, అతని సంపద తదితర వివరాలు హాకిన్స్ తన రచనల్లో ప్రస్తావించాడు

**7.1.14.2 సర్ థామస్ రో:**

క్రీ.శ. 1615 లో ఇంగ్లాండ్ రాజు మొదటి జేమ్స్ రాయబారిగా సర్ థామస్ రో జహంగీర్ దర్బారుకు వచ్చాడు. ఇతడు గొప్ప చతురత గలవాడు. 1615 నుంచి 1618 వరకు మొగల్ దర్బారులో ఉన్నాడు. 1615 లో సూరత్ నుంచి బయలుదేరి అజ్మీర్ చేరుకుని అచటనే జహంగీరును సందర్శించాడు. ఆసఫ్ ఖాన్ ప్రాపకాన్ని సంపాదించి సూరత్ వద్ద ఆంగ్లవర్తకానికై స్థానాన్ని సంపాదించాడు. రో రచనలు 'ఎడ్వర్డు పెర్రీ అను మతగురువు వ్రాసిన 'దినచర్య గ్రంథము' జహంగీర్ కాలం నాటి విషయాలను విపులంగా వర్ణిస్తున్నాయి

రో రచనల్లో ఆనాటి మొగల్ దర్బార్ వైభవం రైతుల దయనీయ స్థితి రహదారులలో జరిగే దొంగతనాలు వివరించబడింది. పరిపాలనా విధానాన్ని గూర్చి తెలియజేస్తూ రాజాజ్ఞలే ఆనాటి శాసనాలని దూరంగా ఉండే రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వాధికారం నామమాత్రంగా ఉండేదని స్థానిక అధికారులే ప్రాబల్యం కలిగి ఉండేవారని, మన్సబ్ దార్లు, ఉన్నతోద్యోగుల మరణానతరం వారి ఆస్తి ప్రభుత్వాధీన మయ్యేదని వర్తకులు రేవు ప్రాంతాల్లో అనేక ఇబ్బందులకు గురి అయ్యేవారని రాశాడు.

**7.1.15 జహంగీర్ మరణం:**

మద్యపానం, విలాసమయమైన జీవితం వల్ల జహంగీర్ ఆరోగ్యం క్షీణించింది. మహాబత్ తిరుగుబాటు అదుపులోకి వచ్చేసరికి వేసవి గతించింది. అస్వస్థతగా ఉన్న చక్రవర్తికి ఉబ్బసం విజృంభించింది. విశ్రాంతి, ఆరోగ్య రక్షణకై కాబూల్ నుంచి కాశ్మీరుకు బయలుదేరాడు. కాని అక్కడ అధికమైన చలి ఉన్న కారణంగా లాహోర్ వెళ్ళాలని నిర్ణయించాడు. కాని లాహోర్ చేరకమునుపే లాహోర్ కాశ్మీర్ల మధ్య ఉన్న జారీరా అనే చోట 1627లో మరణించాడు. జహంగీర్ మృతదేహం లాహోర్ సమీపంలో షహదారా వద్దసమాధి చేశారు.

**7.1.16 ప్రశంస:**

జహంగీర్ గొప్ప పరిపాలకుడని, నూర్జహన్ ప్రభావానికి లొంగకుండా ఉన్నట్లయితే ఇతని పరిపాలన చక్కగా ఉండేదని, దురదృష్టవశాత్తు అక్బర్ షాజహాన్ వంటి గొప్ప చక్రవర్తుల మధ్య ఇతని పరిపాలన ఉండటం వల్లనే అది ప్రకాశించలేక పోయిందని జాఫర్ అనే రచయిత పేర్కొన్నాడు. జహంగీర్ క్రూరత్వం, దయాగుణం, స్థైర్యం చిత్త చాపల్యం అను పరస్పర విరుద్ధ గుణాలు ఉండేవని స్మిత్ అభిప్రాయపడినాడు

జహంగీర్ ఆజానుబాహుడు, స్ఫురద్రూపి, విద్యావంతుడు, ధైర్యసాహసాలు గలవాడు, న్యాయరక్షకుడు. ఇతనిలోని బలహీనతలు మద్యపానం, స్త్రీలోలత్వం చపల చిత్తం. వ్యక్తిగత లోపాలు ఎన్ని ఉన్నా రాజ్యాధికారాన్ని అమలుపరిచి, శాంతి భద్రతలు కాపాడి, శాసనాన్ని, పాలనను సక్రమంగా నిర్వహించాడు.

'తుజుక్-ఇ-జహంగీరి' అనే అతని స్వీయ చరిత్రను పరిశీలిస్తే జహంగీర్ వ్యక్తిత్వాన్ని విజ్ఞానాన్ని, అతని మేధాసంపత్తిని, గూర్చి విశదంగా తెలుస్తుంది న్యాయపాలన పైగల అతని గాఢాభిమానం న్యాయగంట ద్వారా రుజువు అవుతుంది. సామాన్య ప్రజలకు తాను స్వయంగా దర్శనమిచ్చి స్వయంగా విచారణ జరిపి న్యాయాన్ని ప్రసాదించడం ఒక గొప్ప విశేషంగా భావించవచ్చు. అధికరంగా మధ్యపానం వల్ల ఇతనిలో శక్తిసామర్థ్యాలు లోపించాయి.

అక్బర్ స్థాపించిన మత సామరస్యాన్ని కొనసాగించడమే గాక మేవాడ్ రాజపుత్రులతో చేసుకున్న ఉదారభావాలు గల సంధి, ఇతని మత ఔదార్యాన్ని రుజువుచేస్తుంది ఈ సంధివల్ల జహంగీర్ రాజపుత్రుల మైత్రిని స్థిరపర్చుకొన్నాడు కాని శిక్కుల ఎడల ఇతడు వ్యవహరించిన తీరు ఇందుకు అనుకూలంగా లేదు. గురు అర్జున్ ను శిక్షించడం వల్ల గాయపడ్డ శిక్కులపట్ల ఇతడు ఉదారంగా ప్రవర్తించలేదు.

ఖుస్రూ, షాజహాన్, మహాబతాఖాన్ తిరుగుబాట్లను అణచడం జహంగీర్ పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనాలు. కాందహార్ చేయి జారిపోవడం జహంగీర్ బలహీనత వల్లకాదని, షాజహాన్ తో బాటు ఇతర సైనికాధికారుల అశ్రద్ధవల్లనే కాందహార్ పునరాక్రమణ సాధ్య పడలేదని చెప్పవచ్చు. కాందహార్ కోల్పోవడం వల్ల తానెంతో వ్యధకు గరయ్యానని జహంగీర్ తన స్వీయ చరిత్రలో రాసుకొన్నాడు. జహంగీర్ కొన్ని సందర్భాలలో క్రూరత్వాన్ని ప్రదర్శించినా, సహజంగా దయాళుడు, శాంతస్వభావుడు, క్షమాగుణం గలవాడు. తిరుగు బాటు చేసిన ఖుస్రూను క్షమించలేక పోయినా అతని దురదృష్టాన్ని గురించి విచారించాడు.

జహంగీర్ గొప్పపండితుడు, బహుభాషాకోవిదుడు. తన స్వీయచరిత్ర 'తుజుక్-ఇ-జహంగీరి' అతని పాండిత్య పటిమకు ఒక మచ్చుతునక. ఇతనికి చిత్రలేఖనమంటే అత్యంత అభిమానం. సికింద్రాలో అక్బరుసమాధి, ఆగ్రాలో ఘియాస్ బేగ్ సమాధి నిర్మించాడు. ఇతనికి వృక్ష, జంతు, వైద్య శాస్త్రాలన్న అత్యంత శ్రద్ధ. 'ఇతడు ప్రకృతి విజ్ఞాన శాస్త్ర పదర్శన శాఖాధిపతిగా ఉంటే బాగుండేది అని రోజర్స్ పండితుడంటాడు.

జహంగీర్ కాలం నుంచే హిందువుల పట్ల అసహనం ఆరంభమైనట్లుగా తెలుస్తుంది శిక్కుల గురువు అర్జున్ ను వధించడం, జైన మతస్థులను శిక్షించడం, సూఫీ మతాభిమానులను శిక్షంచడం ఇతని పరమత ద్వేషానికి నిదర్శనాలుగా చెప్పవచ్చు. కాంగ్రా ఆక్రమణ సందర్భంలో సనాతన ముస్లింలతరలించుటకై ఒక ఎద్దును చంపించడం, అజ్మీర్ వద్దగల పుష్కర క్షేత్రాన్ని ధ్వంసం చేయడం వంటి చర్యలు మత విషయంలో జహంగీర్ అసహనాన్ని తెలియజేస్తున్నాయి అయినప్పటికీ అక్బర్ ఆరంభించిన రాజపుత్రుల పట్ల మైత్రివిధానం, ఇతర సందర్భాల్లో పదర్శించిన మత సహనం జహంగీర్లో గల ఉదారభావాలకు సాక్ష్యాలు ఈ విధంగా జహంగీర్ తండ్రి స్థాపించిన సామ్రాజ్యాన్ని, పరిపాలనా విధానాన్ని కొనసాగిస్తూ మత సహానాన్ని పాటిస్తూ గొప్ప చక్రవర్తిగా పేరుపొందాడు. ఏర్పడ్డాయి ఇతనిలో వుండే వ్యసనాలు, నూర్జహాన్ ప్రభావం జహంగీర్ వ్యక్తిగత ప్రాబల్యానికి ఆటంకాలుగా ఏర్పడ్డాయి

## 2. నూర్జహాన్:

### 7.2.1పరిచయం:

క్రీ.శ. 1611 లో జహంగీర్ నూర్జహాన్ ను వివాహమాడినాడు. ఈ వివాహం జహంగీర్ జీవితంలోనే గాక మొగల్ చరిత్రలో కూడా చాలా ప్రాముఖ్యమున్న ఘట్టము. నూర్జహాన్ తో వివాహమైన తరువాత జహంగీర్ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకొని ప్రభుత్వ కళ్ళాలను ఆమెకు అప్పగించాడు. నూర్జహాన్ తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి అనేక చర్యలు తీసుకుంది. ఫలితంగా రాజ్య సుస్థిరతకు విఘాతం ఏర్పడింది.

### 7.2.2తొలిజీవితం:

నూర్జహాన్ అసలుపేరు మెహరున్నీసా. ఈమె తండ్రి ఘియాజ్ బేగ్, తల్లి అస్మత్ బేగం. ఘియాజ్ బేగ్ పర్షియా దేశానికి చెందిన ఖొరసాన్ వాస్తవ్యుడు. జీవనోపాధి కోసం పర్షియా నుంచి భారతదేశానికి వస్తున్నపుడు క్రీ.శ. 1576-77లో కాందహార్లో మెహరున్నీసా జన్మించింది. ఆకలితో అల్లాడిపోతున్న ఘియాజ్ బేగ్ బిడ్డను పుట్టినచోటనే వదలి ముందుకుసాగాడని కొంత దూరము పోయాక భార్య గొడవచేయడం వల్ల పసిపాప కోసం వెనకకు తిరిగివచ్చాడని, అతడు వచ్చేటప్పటికి ఒక నాగుపాము పడగవిప్పి పసిపాపపై ఎండపడకుండా నిలిచి ఉన్నదని, ఇది చూసి తనబిడ్డ అదృష్టవంతురాలని ఘియాజ్ సంతోషించాడని నూర్జహాన్ జననం గురించి విడ్డూరమైన కథ ప్రచారంలో వుంది. ఈ కథ సంగతి ఎట్లా ఉన్నా ఆమె మాత్రం ప్రయాణం మధ్యలో కాందహార్లో పుట్టింది ఈమె పెరిగి పెద్దయ్యేనాటికి తండ్రి ఘియాజ్ అక్బర్ కొలువులో ఒక ఉన్నత పదవినందుకొన్నాడు. అంతఃపుర ప్రవేశానికి కూడా అనుమతి పొందాడు. చక్రవర్తి కుటుంబంతో ఇతని కుటుంబానికి సన్నిహిత సంబంధం కూడా ఉంది.

మెహరున్నీసాకు యుక్తవయస్సు రాగానే తండ్రి ఘియాజ్, షేర్ ఆఫ్ఘన్ అనే ఒక పర్షియన్ జాతీయునికిచ్చి వివాహం చేశాడు. ఇతని అసలు పేరు ఆలీఖులీఖాన్. అక్బర్ కాలంలో దర్బారులోనే ఉద్యోగిగా ఉన్నాడు. జహంగీర్ చక్రవర్తి అయిన తరువాత ఇతనిని బెంగాల్లోని బర్ద్వాన్ జిల్లాపై ఫౌజుదారుగా నియమించినాడుఆలీఖులీ సరిగా పన్ను చెల్లించడం లేదనివిని జహంగీర్ బెంగాల్ గవర్నరయిన కుతుబుద్దీన్ ను స్వయంగా బర్ద్వాన్ వెళ్లిరావలసిందిగా ఆజ్ఞాపించినాడు కుతుబుద్దీన్ - షేర్ ఆఫ్ఘన్ల మధ్య మాటమాట రెచ్చిపోయి, చేయి చేయి కలుసుకొన్నాయి. దురదృష్టవశాత్తు షేర్ ఖాన్ చనిపోయాడు (1607). వితంతువయిన మెహరున్నీసాను, ఆమె

కుమార్తె లాడ్ బేగంను జహంగీర్ ఆగ్రాకు రప్పించి వారికి అంతఃపురంలోనే ఆశ్రయం కల్పించాడు రాజమాత సలీమా బేగంకుసహాయకురాలిగా నియమించాడు.

**7.2.3 జహంగీరుతో వివాహం (1611):**

క్రీ.శ. 1611 లో నౌరోజు పండగ సందర్భంలో చక్రవర్తి జహంగీర్ అంతఃపురంలో మెహరున్నీసాను చూసి భ్రమించి ఆమెను వివాహమాడినాడు. మొదట ఆమెకు 'నూర్ మహల్' (ఇంటి వెలుగు) అను బిరుదును, తరువాత 'నూర్ జహాన్' (ప్రపంచానికి వెలుగు) అను బిరుదును ఇచ్చినాడు. ఆ తరువాత ఆమెను ప్రధాన రాజ్ఞిగా చేసుకొన్నాడు.

జహంగీర్-నూర్జహాన్ విషయంలో చరిత్రకారులలో ఏకాభిప్రాయం లేదు.

(1) జహంగీరుకు నూర్జహాన్ తో మొదటినే పరిచయముండేదనీ, వారి వివాహానికి అక్బర్ సమ్మతించక ఆమె వివాహం 'షేర్ ' ఆఫ్ఘన్ ' జరిపించి వారిని బెంగాల్లోని బర్ద్వానుకు పంపిచాడనీ, జహంగీర్ చక్రవర్తికాగానే కప్పం చెల్లించలేదనే సాకుతో షేర్ ఆఫ్ఘన్ ను చంపించి, మెహరున్నీసాను రాజాంతఃపురంలో చేర్పించాడనీ, అంతఃపుర స్త్రీలు రాజమాత సలీమా బేగం ఓదార్పు ప్రోత్సాహాలతో నాల్గు సంవత్సరాల తరవాత1611లో జహంగీర్ నూర్జహాన్ ను వివాహం చేసుకొన్నాడని జహంగీర్ స్వభావాన్ని ఆధారంగా చేసుకొని స్మిత్, లేన్ పూల్ వంటి చరిత్రకారులు ప్రేమగాథను సమర్థించారు.

(2) పై అభిప్రాయాన్ని బేనిప్రసాద్ ఖండిస్తూ జహంగీర్ స్వీయచరిత్ర ఆధారంగా, ప్రతి చిన్న సంఘటనను గురించి వ్రాసే జహంగీర్ ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడం వల్ల ప్రేమగాథ కల్పితమని అభిప్రాయపడినాడు. జహంగీర్, మెహరున్నీసాలకు పూర్వ పరిచయాలేవి లేవని తొలిసారిగా 1611 లో నౌరోజ్ పండుగ సందర్భంలో జహంగీర్ ఆమెను చూపినాడని, ఆమె సౌందర్యానికి భ్రమించి వివాహం చేసుకొన్నాడని, షేర్ ఆఫ్ఘన్ మరణం యాదృచ్చిక సంఘటన అని బేనీ ప్రసాద్ పేర్కొన్నాడు.

(3) డిలిట్ అనుడచ్చి వ్యాపారస్థుడి రచనాలనూ ఉదాహరిస్తూ పారశీక రచనలను పేర్కొంటూ జహంగీర్ మోహరున్నీ సా ప్రేమగాథ కల్పితం కాదని ఈశ్వరీ ప్రసాద్ పేర్కొన్నాడు. జహంగీర్ మెహరున్నీసాలు మొదటి నుంచి పరస్పరం ప్రేమించుకొన్నవారిని, అక్బర్ వీరి వివాహానికి అంగకరించక, షేర్ ఆఫ్ఘన్తో ఆమె వివాహం జరిపించి బెంగాల్ పంపిచాడని, జహంగీర్ చక్రవర్తి అయిన తరువాత షేర్ ఆఘ్గన్ ను చంపించి మెహరున్నీసాను వివాహం చేసుకొన్నాడని రాశాడు. ఇందుకు తార్కాణంగా భర్త మరణించిన తరువాత మెమరున్నీసాను బ్రతికి ఉన్న తల్లిదండ్రులవద్దకు చేర్చక రాజాంతఃపురంలో చేర్చటంలో గల ఆంతర్యాన్ని ప్రశ్నించాడు. షేర్ ఆఫ్ఘన్ మరణం విషయంలో జహంగీర్ ప్రమేయాన్ని వివాదాంశంగా పరిగణించినా, మెహరున్నీసాతో జహంగీరుకు పూర్వపరిచయం ఉన్నదనడం మాత్రం నిర్వివాదాంశం.

**7.2.4 నూర్జహాన్ గుణగణాలు:**

నూర్జహాన్ అపురూప సౌందర్యవతి. జహంగీర్ ఈమెను వివాహమాడే నాటికి 36 సంవత్సరాల వయస్సుకలది. ఆమె సహజసౌందర్యాన్ని, అలంకారాలు, ఆభరణాలు మరింత అందంగా చేసినాయి. అందచందాలను తీర్చిదిద్దటంలో ఆమె మంచి నేర్పరి. నగలు చేయటంలో, బట్టలు కుట్టటంలో ఈమె తన తెలివితేటలతో ఎప్పటికప్పుడు సరికొత్త పద్దతులను కనిపెట్టేది గులాబీల నుంచి అత్తర్ తీయటం కనిపెట్టింది. దయార్థ్ర హృదయురాలు. అనాధలంటే అంతులేని జాలికలది. ఎంతో మంది పేద పిల్లలకు వివాహాలు చేయించిన

దయామయి. ఈమెకు లలితకళలలో అభిరుచి ఉంది. పారశీకభాషలో చక్కని ప్రవేశముంది. అప్పుడప్పుడు పద్యాలు కూడా వ్రాసేది. వీటితోడు ఈమెలో చెప్పదగ్గ ధైర్యము, సాహసము, సమర్ధత ఉన్నాయి. ఈమెలోని లోపాలు అత్యాశ, అధికార కాంక్ష. అందుచేతనే భర్తకు బదులుగా సమర్ధతతో పరిపాలన చేసినా తగిన పేరు ప్రఖ్యాతలను గడించలేక పోయింది. జహంగీరును గాఢంగాప్రేమించడం ఈమెలోని విశేషము. అతని కోసము సర్వస్వము అర్పించింది.

**7.2.5 నూర్జహాన్ పాలన:**

చక్రవర్తి జహంగీర్ తో వివాహమైన కొద్దికాలానికే నూర్జహాన్ పరిపాలనా విషయాలలో తలదూర్చింది గవర్నర్లను నియమించడం, యుద్ధ సమయాలలో సైన్యాధిపతులను నిర్ణయించడం, బదిలీలు చేయడం మొదలయిన అనేక విషయాలలోజోక్యం చేసుకోసాగింది. పాదుషాబేగంఅనే బిరుదుతో అంతఃపురస్త్రీలందరిమీద పర్యవేక్షణాధికారాన్ని పొందింది. రాజధానిలోని స్త్రీ సమాజానికి పెద్దతనం వహించింది క్రమంగా చక్రవర్తి నుంచి రాజ్యాధికారాన్ని కూడా పొందింది. చక్రవర్తికి బదులు తాను దర్బారు నడిపింది. ఝరోకా- ఇ-దర్శన్ వద్ద కూడా భర్తకు బదులు తానే రాసాగింది. నాణేలపై తన పేరు వేయించింది.

**7.2.6 నూర్జహన్ ముఠా:**

తన అధికారాన్ని, ప్రాభవాన్ని సుస్థిరం చేసుకోవడానికి నూర్జహాన్ మొదటినుంచి అనేక కుయుక్తులు పన్నింది. తనకు మద్దతుగా ఉండేవారి నందరినీ ఉన్నత పదవుల్లో నియమించింది తన తండ్రి ఘియాజ్ ను దివాన్ పదవి నుంచి వజీర్ పదవికి నియమించింది. అన్న ఆసఫ్ ఖాన్ ను ఆర్ధిక మంత్రిగా నియమించింది. తల్లి అస్మత్ ను తన ప్రధాన సలహాదారుగా నియమించింది. ఖుర్రం రాకుమారుని తన ప్రధాన సేనానిగా చేసింది. ఇతరుల ప్రమేయం లేకుండా వ్యవహారాలన్నీ తమలో తామే రహస్య సమాలోచనల ద్వారా పరిష్కారం చేయటం చేత వారికి నూర్జహాన్ ముఠా (జుంటా) అని పేరు వచ్చింది.

**7.2.6.1 ఘియాజ్ బేగ్:**

నూర్జహాన్ ముఠాలో మొదటివాడు, ముఖ్యుడు ఘియాజ్. ఇతను నూర్జహన్ తండ్రి. మొదట చిన్న ఉద్యోగిగా చేరి ఘియాజ్ తరువత 300 గుర్రాల మన్సబ్ దార్ అయ్యాడు. కాబూల్ దివాన్ గా, రాజగృహాధిపతిగా పనిచేశాడు. 1605 లో జహంగీర్ ఇతనికి 'ఇత్మద్-ఉద్-దౌలా' అనే బిరుదునిచ్చి రెండో దివాన్ గా నియమించాడు.

నూర్జహన్ అన్న అయిన ఆసఫ్ ఖాన్ చురుకైనవాడు, మేధావి, యోధుడు. అర్ధశాస్త్రంలో అనుభవం గడించి రాజాతోడరమల్ తో సరితూగినాడు. షాజహాన్ కాలంలో ఇతడు వకీల్ పదవినలకరించాడు. తనకుమార్తె ముంతాజ్ ను ఖుర్రం రాజకుమారునికిచ్చి వివాహం చేసిన ఫలితంగా ప్రధాన మన్సబ్ దార్లలో ఒకడయినాడు.

**7.2.6.3 అస్మత్ బేగం:**

నూర్జహాన్ ముఠాలో ప్రధాన సలహాదారు అస్మత్ బేగం. ఈమె నూర్జహాన్ తల్లి. రాజకీయ చతురత, పరిపాలనా జ్ఞానం ఉన్న మహిళ తెలివితేటలు గలది. చాలా గడసిరి. కుమార్తెవలెనే అత్యాశ కలది. ఈమె చాతుర్యం, సామరస్యధోరణి వల్ల నూర్జహాన్ అధికారదాహాన్ని కొంతవరకు అరికట్టి తీవ్ర స్థాయికి చేరకుండా చేయగలిగింది.

**7.2.6.4 ఖుర్రం:**

నూర్జహాన్ ముఠాలో మరో ముఖ్యవక్తి రాకుమారడు ఖుర్రం. ఇతడు, జహంగీర్ కుమారుడు మంచి వీరుడు. యుక్తి చాతుర్య యుద్ధతంత్ర నిర్వహణలో సాటిలేనివాడు అనిపించుకొన్నాడు. యుద్ధతంత్ర నిర్వహణలో సమర్ధుడైన ఖుర్రం చితోడ్, దక్కన్ యుద్ధాలలో తన శక్తిసామర్ధ్యాలను ప్రదర్శించాడు ఖుర్రం సహాయంలో శక్తివంతులైన సామంతులను జాగీర్దార్లను అదుపులో పెట్టాలనినూర్జహాన్ ఆశించింది

మెదటిరోజులలో నూర్జహాన్ ముఠాలోని సభ్యులు కలిసికట్టుగా ప్రవర్తించారు అందుచే జుంటా కార్యక్రమాలు సాఫీగా నడిచాయి. ఈ కాలంలోనే ఖుర్రం మేవాడ్ రాజపుత్రులను లొంగదీసుకొన్నాడు. ఇది మొగల్ చరిత్రలో ఒక మైలురాయి. ఈ కాలంలోనే ఖుర్రం దక్షిణాన అహమ్మద్ నగర్ పాలకుని సామంతునిగా చేసుకొన్నాడు.

**7.2.7 ముఠాలో విభేదాలు:**

కొంతకాలం తరువాత నూర్జహాన్ ముఠాలో విభేధాలు ప్రారంభమయ్యాయి. నూర్జహాన్ నిరంకుశ ధోరణి, సభ్యులస్వార్ధం ఈ భేదాలను తీవ్రస్థాయికి చేర్చింది. ముఠా సభ్యుల సలహాలను అడిగినట్లే అడిగి నూర్జహాన్ చివరకు తన ఇష్టమొచ్చినట్లు చేసేది ఆసఫ్ ఖాన్, ఖుర్రంలు ఆమెకు సలహా ఇచ్చినట్లు కనబడినా తమ స్వలాభం లేనిదే దేనిని గూర్చి మాట్లాడేవారు కారు ఆసఫఖాన్ తన కుమార్తెను ఖుర్రం రాకుమారునికి ఇచ్చి వివాహం చేసిన తరువాత తరచుగా వారికి భేదాభిప్రాయలు వచ్చేవి. ఘియాజ్, అస్మత్ లు జీవించి ఉన్నంత కాలం జుంటాలో నూర్జహాన్ అధికారం సాగింది. వారు మరణించిన తరువాత ఆమె ఒంటరిదయింది. తిరిగి కొంత అండను సంపాదించుకోవడానికి, తన అధికారాన్ని కొనసాగించడానికి, ఖుర్రంను అప్రతిష్టపాలు చేయడానికి సంకల్పించింది. జహంగీర్ కుమారుడైన షహ్రియారుకు, షేర్ ఆఫ్ఘన్ వల్ల తనకు జన్మించిన కుమార్తె లాడిలీ బేగంను ఇచ్చి వివాహం చేసింది. జహంగీర్ అనంతరం షహ్రియారును సింహాసనం అధిష్టింపచేయడమే ఈ చర్యలోని ఆమె ఆంతర్యం. దీంతో జుంటా పతనం లో మొదటి దశ ప్రారంభమయింది. 1621 నుంచి జుంటాలో నూర్జహాన్, షహ్రియార్లు ఒక్కైపు, ఆసఫ్ ఖాన్, ఖుర్రంలు కలసి మరొక వైపు రెండు వర్గాలుగా ఏర్పడినారు.

**7.2.7.1 కాందహారును కోల్పోవుట:**

జహంగీర్ అధికారానికి రాగానే ఖుస్రూ తిరుగుబాటు చేశాడు. ఇది అవకాశంగా తీసుకుని పర్షియా రాజు షాఅబ్బాస్ కాందహారును వశపరుచుకోవడానికి ప్రయత్నించి విఫలుడైనాడు. నాటినుంచి కాందహార్ ఆక్రమణ కోసం అవకాశం కోసం ఎదురుచూడసాగాడు. సమయం కోసం వేచివున్న షాకు 1621-11లో నూర్జహాన్ జుంటాలో ఏర్పడిన తగాదాలు చక్కని అవకాశాన్ని కలిగించాయి. వెంటనే షా అబ్బాస్ స్వయంగా వచ్చి కోటను ముట్టడించి స్వాధీనం చేసుకున్నాడు. కాందహారును తిరిగి సంపాదించవలెనని ప్రయత్నాలు చేస్తూ జహంగీర్ ఖుర్రంకు కాందహార్ పైకి దండెత్తవలసినదిగా ఉత్తర్వులు పంపాడు. ఖుర్రం చక్రవర్తి ఉత్తర్వును నిరాకరించాడు. అందుకు కారణం తాను కాందహారును విముక్తి చేయ ప్రయత్నించు లోపల నూర్జహాన్ షహ్రియారుకు మొఘల్ సిహాసనం కట్టబెట్టునని భీతి ఫలితంగా మొగలులు కాందహారును శాశ్వతంగా కోల్పోయారు.

**7.2.7.2 ఖుర్రం తిరుగుబాటు**

నూర్జహాన్ జుంటా పతనంలో రెండోదశ 1622 లో ఖుర్రం తిరుగుబాటుతో ఆరంభమయినది. నూర్జహాన్ తన భవిష్యత్తుపై దెబ్బకొట్టవలెనని సంకల్పించినట్లు షాజహాన్ గట్టిగా విశ్వసించినాడు కాందహార్ దండయాత్రపై సైన్యాధిపత్యాన్ని అంగీకరించక పోవడానికి ఇది ఒక కారణం. 1622-23లో జహంగీర్ అస్వస్థుడై కాశ్మీర్లో విశ్రాంతి

గడుపుతున్న సమయంలో ఖుర్రం తిరుగుబాటు చేశాడు. కాని చివరకు తండ్రికి లొంగి పోయి బాలాఘాట్ గవర్నరుగా పనిచేయడానికి అంగీకరించాడు. ఖుర్రం తిరుగుబాటును మహబత్ ఖాన్ సాయంతో అణచివేయడం జరిగింది.

**7.2.7.3 మహబత్ ఖాన్ తిరుగుబాటు:**

ఖుర్రంపై సాధించిన విజయం వల్ల మహబతాఖాన్ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించాయి. ఇది నూర్జహాన్‌కు గిట్టలేదు. అదీగాక మహబత్ ఖాన్ జహంగీర్ రెండో కుమారుడు పార్వేజును సింహాసనం ఎక్కించాలనే లక్ష్యంతో ఉన్నాడు. దీంతో మహబతాఖాన్ మీద నూర్జహాన్ కక్ష సాధింపు చర్యలు ప్రారంభించింది. మహబత్ ఖాన్ ను దక్కన్ నుంచి బెంగాలుకు బదిలీ చేయించింది. తన ప్రాబల్యాన్ని అణచడానికి నూర్జహాన్ నిర్ధారించుకొన్నదని గ్రహించిన మహబతాఖాన్ 1626 లో తిరుగుబాటు చేసి జహంగీర్, నూర్జహాన్లను బందీలుగా పట్టుకొన్నాడు మహబత్ ఖాన్ రాజ్యాధికారాన్ని కైవసం చేసుకొని మూడు నెలలకుపైగా పరిపాలన చేశాడు దీనినే శతదినపాలనఅంటారు. దీంతో నూర్జహాన్ ముతా నామరూపాలు లేకుండా పోయింది. నూర్జహాన్ మాయోపాయంతో ఖైదునుంచి జహంగీర్ తో బాటు బైటపడింది. దీంతో ధైర్యం చెదిరిన మహబత్ ఖాన్ దక్కనుకు పారిపోయి ఖుర్రంతో చేతులు కలిపాడు.

**7.2.7.4 వారసత్వ సమస్య:**

అనారోగ్యంతో బాధపడుతున్న జహంగీర్ 1627లో లాహోరులో మరణించాడు. దీంతో సింహాసనం కోసం వారసత్వయుద్ధం ప్రారంభమైంది. నాటికే ఖుస్రూ, పర్వీజులు మరణించగా, మిగిలిన కుమారులైన ఖుర్రం, షహ్రియార్ల మధ్య ఈ వారసత్వ యుద్ధం ప్రారంభమైంది. తన అధికారాన్ని జీవితాంతం కొనసాగించాలనే తలంపుతో నూర్జహాన్ తన అల్లుడైన షహ్రియరును బలపరచగా, ఆసఫఖాన్ మహబత్ ఖాన్లు ఖుర్రంను బలపరిచారు. షహ్రియార్ లాహోరులో చక్రవర్తిగా ప్రకటించుకోగా, ఖుర్రం దక్కన్లో ఉండడం వల్ల ఆసఫఖాన్ ఖుస్రూ కుమారుడైన దావర బక్షును తాత్కాలిక చక్రవర్తిగా ప్రకటించాడు. ఆసఫఖాన్ ఢిల్లీని స్వాధీనం చేసుకొని షహ్రియారుపై దండెత్తి అతనిని ఓడించి, అంధుని చేశాడు. అదే సమయంలో ఢిల్లీ చేరిన ఖుర్రం శత్రువులందరినీ హతమార్చి 1628 లో సింహాసనం ఆక్రమించుకొన్నాడు. నూర్జహాన్ తన ఆశలన్నీ అడియాశలయ్యాయని గ్రహించి రాజకీయాలనుంచి పూర్తిగా నిష్క్రమించింది. చివరి రోజులలో దైవచింతనతో గడిపి 1645 లో లాహోర్లో మరణించింది

జహంగీర్ మరణం తరువాత సింహాసనం ఆరునెలలు ఖాళీగా ఉంది. దానిని బట్టి నూర్జహాన్ తన అధికారాన్ని నిలబెట్టుకొనటానికి చేసిన ప్రయత్నము చక్రవర్తి మరణించిన తరువాత కూడా ఆమె అనుభవించిన పరపతి రుజువు అవుతాయి.

**7.2.8 చరిత్రలో నూర్జహాన్ స్థానం:**

భారతదేశాన్ని పరిపాలించిన పాలకులలో అత్యంత ఆకర్షణీయమైన, విశిష్టమైన వ్యక్తిత్వం గల స్త్రీ నూర్జహాన్. ఈమె అందగత్తెగాక ధైర్యసాహసాలు శక్తియుక్తులు గల వీరవనిత ఈమె పాలనా దక్షతలో, రాజనీతిజ్ఞతలో అందేవేసిన చేయి. ఈమె విద్యావతి, దయార్ద్ర హృదయురాలు. ఈమెలోని ప్రధానలోపం అధికార కాంక్ష. అందువల్లనే జహంగీర్ వివాహానంతరం అధికారాలన్నీ స్వాధీనం చేసుకొని సుమారు 16 సంవత్సరాలపాటు మొగల్ చరిత్రలో కీలక పాత్ర వహించింది. నూర్జహాన్ వలె ధైర్యస్థైర్యాలు, కుశాగ్రబుద్ధి, రాజనీతిజ్ఞత కల్గిన రాణులు ప్రపంచ చరిత్రలో బహుతక్కువని ఈశ్వరీ ప్రసాద్ అంటాడు.

జహంగీరును వివాహం చేసుకొన్న తర్వాత ఈమె భర్తకు సంపూర్ణ విధేయతతో సేవచేసింది. సామంతులను, సర్దారులను అదుపులో ఉంచి శాంతి భద్రతలు రక్షించి దేశసంపదను వృద్ధి చేసింది ఈమె శక్తిసామర్థ్యాలు తెలుసుకొన్న జహంగీర్ సర్వాధికారాలను నూర్జహాకు అప్పగించి తాను నిశ్చింతగా విలాస జీవితాన్ని గడిపాడు. మొదట్లో తన తల్లిదండ్రులు సోదరుడు, ఖుర్రంలతో కలిసి అధికారం చెలాయించింది. ఈ కాలంలోనే మేవాడును లొంగదీసుకోవడం జరిగింది. తరువాత తన అల్లు ని వారసునిగా చేయడానికి ఖుర్రంను తప్పించడానికి మహబత్ ఖాన్ సహకారం తీసుకొంది.

యుద్ధ తంత్రం, పరిపాలనా నిర్వహణేగాక కళల్లో, అలంకరణల్లో నూర్జహాన్ మేటి అనిపించుకొంది అత్తరు, సుగంధ ద్రవ్యాల తయారీలో ఈమె అగ్రగామిగా నిల్చింది. బీదలకు సహాయం చేసింది. బీద ముస్లిం కన్యల వివాహాలు జరిపించింది. జహంగీర్ లోని క్రౌర్యము తగ్గించగల్గింది పరిపాలనలో ఖర్చు తగ్గించింది మొగల్ ఆస్థాన వైభవాన్ని ఇనుమడింపచేయుటానికి అనేక చర్యలు తీసుకొంది. స్త్రీల దుస్తులలోను అలంకరణలలోను, అందచందాలలోను అనేక మార్పులు ప్రవేశపెట్టింది

అయితే నూర్జహాన్ నందలి అధికారదాహం మొగల్ సామ్రాజ్యనికి అనేక అనర్థాలు తెచ్చిపెట్టింది ఈమె కుతంత్రాల వల్ల మొగల్ దర్బారులో ముఠాలేర్పడి పరస్పరం కలహించుకోసాగారు. ఈమె అనుసరించిన విధానం వల్లనే మొగలులు కాందహారును శాశ్వతంగా కోల్పోయారు. ఖుర్రం, మహబత్ ఖాన్ తిరుగుబాటు చేశారు. ఫలితంగా రాజ్యంలో శాంతి భద్రతలకు త్రీవ విఘాత మేర్పడింది. ఈమె కాలంలో ఏర్పడిన ముఠాతత్వమే కాలక్రమంలో వృద్ధి చెంది మొగల్ రాజ్యపతనానికి దోహదం చేసెను "మొగల్ చరిత్రలో జహంగీర్ పాలనాకాలము అపఖ్యాతిపాలైన దానికి నూర్జహాన్ ఎక్కువ భాధ్యత వహించవలసి ఉంటుంది." అని ఈశ్వరీ ప్రసాద్ అంటాడు. ఏది ఏమైనా మొగల్ చరిత్రపై నూర్జహాన్ ప్రభావం, నూర్జహాన్ మేధాశక్తి, చాతుర్యం, రాజ్యకాంక్ష ప్రశంసనీయమైనది.

**7.3 నమూనా ప్రశ్నలు:**

1) జహంగీరు తొలిజీవితంపై ఒక వ్యాసం వ్రాయుము

2) జహంగీరు జరిపిన దండయాత్రలు వివరింపుము.

3) మొఘులుల చరిత్రలో నూర్జహాను పాత్రను వివరింపుము.

**7.4 చదువదగిన గ్రంథాలు:**


1. Sir Richard Burn(ed): The Cambridge History of India Vol.4, The Mughal period.
2. S.M. Edwards and H.Z.O. Garett: Mughal Rule in India.
3. Irfan Habib: Atlas of the Mughal Empire.
4. Sir Wolselay Haig: The Cambridge History of India. Vol 3.
5. William Irvine: The Army of the Indian Mughals
6. R.C. Majumdar: The Mughal Empire.
7. Majumdar, Ray Choudhary and Datta: An Advanced History of India.
8. W.H. Moreland: India at the Death of Akbar; From Akbar to Aurangzeb
9. I.H. Qureshi: Administration of the Mughal Empire.
10. Percy Brown: Indian architecture (Islamic period)
11. M. Roy Choudhary: The Din-i-ilahi
12. P. Saran: The Provincial Government of Mughal.
13. J.N. Sankar: Mughal Administration; Studies in Mughal India.
14. S.R.Sarma: Religious Policy of the Mughal Emperors.

15. N.A. Siddiqi: Lad Revenue Administration under the Mughals.
16. V.A. Smith: Akbar; the Great Mughal
17. A.L.Srivastava: The Mughal Empire
18. A.L.Srivastava: Akbar, the Great Mughal
19. R.P.Tripathi: Some aspects of Muslim Administration; Rise and fall of the Mughal Empire.
20. G. Watt: Indian Art at Delhi.


**డా. వి.కె.మోహన్**

పాఠం 8

# షాజహాన్ - మొగల్ స్వర్ణయుగం

**8.0. లక్ష్యం:**

షాజహాన్ పాలనా కాలంలో మొగల్ సామ్రాజ్యం మహోన్నత దశకు చేరుకున్నదా? లేదా?, షాజహాన్ దక్కన్ విధానం, కళలు, కట్టడాలకు షాజహాన్ చేసిన సేవ, షాజహాన్ మధ్యఆసియా విధానం మొదలగు విషయాలను గురించి వివరించడమే ఈ పాఠంముఖ్య లక్ష్యం.

**విషయక్రయం:**

**1. షాజహాన్**

8.1.1. ఆధారాలు

8.1.2. పరిచయం

8.1.3. తొలిజీవితం

8.1.4. పరిపాలనానుభవం

8.1.5 వారసత్వయుద్ధం

8.1.6. పట్టాభిషేకం

8.1.7. తిరుగుబాట్లు అణచివేయడం

8.1.7.1. ఖాన్జహాన్ తిరుగుబాటు

8.1.7.2. బుందేల్ ఖండ్ తిరుగుబాటు

8.1.8. దండయాత్రలు

8.1.8.1. దక్కన్

8.1.8.1.1. అహమ్మద్ నగర రాజ్యము

8.1.8.1.2. బీజాపూర్ రాజ్యము

8.1.8.1.3. గోల్కొండ రాజ్యము

8.1.8.1.4. దక్కన్ విధాన ఫలితాలు

8.1.8.2. వాయవ్య సరిహద్దు ప్రాంతం-కాందహార్

8.1.8.3. మధ్య ఆసియా-బాల్క్, బదక్షాన్

8.1.8.4. ఈశాన్య సరిహద్దు-చిన్న టిబెట్

8.1.8.5. శిక్కులు

8.1.8.6. పోర్చుగీసువారు

8.1.8.7. రాజ్యవిస్తీర్ణము

8.1.9. అంతిమదశ

**2. షాజహాన్ కాలం విశిష్టత (మొగల్ స్వర్ణయుగం).**

8.2.1. పరిచయం

8.2.2. పరిపాలన

8.2.3. ఆర్ధికపరిస్థితి

8.2.4. మతవిధానము

8.2.5. సాహిత్య, సంగీత, చిత్రలేఖనాలు

8.2.6. వాస్తు శిల్పకళ

8.2.7. ప్రశంస

8.2.8. షాజహాన్ గుణశీలం విమర్శనాత్మక పరిశీలన

8.2.9. నమూనా ప్రశ్నలు

8.2.10. చదువదగిన గ్రంథాలు

**1. షాజహాన్:**

**8.1.1. ఆధారాలు**:

షాజహాన్ చరిత్ర పునర్నిర్మాణానికి ఉపకరించే ఆధారాలలో పేర్కొనదగినవి - అమీనాయీ కజ్వీనీ రచన 'పాద్షా-నామా', అబ్దుల్ హమీద్ లాహౌరీ రాసిన 'పాద్షా-నామా', 'షాజహాన్-నామా' పేరుతో వేర్వేరుగా ఇనాయతా ఖాన్, మహమ్మద్ సాదికాఖాన్లు రచించిన గ్రంథాలు మహమ్మద్ సాలి రచన 'అమల్-ఇ-సాలీ', జగన్నాధ పండితుని రచనలు, ఢిల్లీ, ఆగ్రా మొదలగుచోట్ల గల నిర్మాణాలు, శాసనాలు, నాణేలు.

**8.1.2. పరిచయం**:

జహంగీరు తరువాత రాజ్యానికివచ్చిన షాజహాన్ మొగల్ వంశ చక్రవర్తులలో గొప్పవాడు. ఇతడు గొప్ప యోధుడు, పాలనాదక్షుడు, సారస్వత కళాభిమాని. ఇతని కాలంలో మొగల్ సామ్రాజ్యం సర్వతోముఖాభివృద్ధిని సాధించింది. మొగల్ అధికారం దక్షిణాపథం వరకు విస్తరించింది. ఆర్థిక, సాంస్కృతిక, కళారంగాలలో అభివృద్ధి సాధించడం జరిగింది. ఇస్లాం వాస్తు వు షాజహాన్ కాలంలో పరాకాష్ట చెందింది రాజ్యంలోని ప్రతి పాలనాంశాన్ని ఒక పద్ధతి ప్రకారం రూపొందించడంలో షాజహానుకు సాటియగువారుభారతదేశంలో మరొకరు లేరని ఖాన్ అంటాడు.

**8.1.3. తొలిజీవితం**:

క్రీ.శ. 1592లో షాజహాన్ లాహోర్ లో జన్మించాడు. ఇతని తల్లిపేరు జకత్ గోసైన్. ఈమె రాజస్థానులో మోటా దేశాధిపతి ఉదయసింగ్ కుమార్తె. అందువల్ల షాజహానులో తురుష్క, రాజపుత్రుల రక్తం సమానంగా ప్రవహించింది. షాజహాన్ పుట్టినపుడు ఎంతో ఆరాటపడి చూసినవారిలో అక్బర్ ఒకడు. ఎందుకంటే అక్బర్ భార్యలలో ఒక్కరయిన రుఖయా సునాన్ బేగం సంతానం లేనందువల్ల ఈ పసివాణ్ణి పెంచుకోవాలని మనసుపడింది. అందుచేతనే మనుమడు పుట్టగానే ఆమె అక్బరుతో కలిసి వెళ్ళి పసివానిని ఆశీర్వదించి స్వీకరించింది. తనకు, తన భార్యకు సంతోషాన్ని కలిగించిన కారణంగా అక్బర్ మనుమనికి 'ఖుర్రం' అనే పేరు పెట్టాడు. (ఖుర్రంఅంటే సంతోషము).

షాజహాన్ విద్యాభ్యాసం పట్ల అక్బర్ ఎంతో శ్రద్ధ వహించాడు. భూగోళ శాస్త్రజ్ఞుడైన మునా ఖశింబేగ్ తాబ్రేజి, వైద్య శాస్త్రవేత్త అయిన హకీం అలీగిలానీ, గుజరాత్ కవి మియాన్-వజి-ఉద్దీన్ అబుల్ ఫజల్ సోదరుడైన షేక్-అబుల్-ఖ్యార్ అనే ప్రసిద్ధ విద్వాంసులు వద్ద చరిత్ర, భూగోళం, రాజనీతి, వైద్యశాస్త్రం, నీతి,మత శాస్త్రాలను

అభ్యసించాడు. తుర్కీ, పారశీక, హిందీ భాషల్లో శిక్షణ పొందాడు మురాద్ జువానీ, రాజా శాలివాహన అనే వారి పర్యవేక్షణలో సైనిక శిక్షణ పొందాడు.

**8.1.4. పరిపాలనానుభవం:**

విద్యాభ్యాసం చేసే రోజులలోనే సామ్రాజ్య వ్యవహారాలలో కూడా తర్ఫీదు పొందటానికి షాజహాన్ అనేక రకాల పాలనా విషయాల్లో కూడా పాల్గొన్నాడు మొదటిసారిగా ఖుర్రం నిర్వహించిన ఉన్నత పదవి రాజప్రాతినిధ్య సభలో సభ్యత్వము, ఖుస్రూ తిరుగుబాటును అణిచివేయటంలో నిమగ్నుడైన జహంగీర్ తన పరోక్షంలో రాజ్యపాలనకు ఏర్పాటు చేసిన 9 మంది సభ్యులు గల సభలో ఖుర్రం ఒకడు. క్రీ.శ. 1607లో తొలిసారిగా ఖుర్రం 8వేల జాత్, 5వేల సవార్ గల మన్సబ్ దారీని పొందాడు. క్రీ.శ. 1608లో యువరాజుకు కేటాయించిన హిస్సార్ ఫిరోజా రాష్ట్రానికి అధికారి అయ్యాడు. మొహర్ అవుజ్ అనే పదవిని పొంది ఫర్మానాలు, రాజాజ్ఞలు వేసే రాచముద్రకు అధిపతి అయ్యాడు. క్రీ.శ. 1611లో 10వేల జాత్, 5వేల సవార్లకు మన్సబ్ అయ్యాడు. దక్కన్దండయాత్రలకు పోటోయే సందర్భంలో తండ్రి నుంచి 'షా' అనే బిరుదును పొందినాడు. చక్రవర్తి సమక్షంలో జరిగిన ఉత్తమ అశ్వికుల పోటీలో తన ఆధిక్యాన్ని ప్రదర్శించి మేటి వీరుడనిపించుకున్నాడు. క్రీ.శ. 1608లో, 1611లో రెండుసార్లు జరిగిన తన జన్మదిన సందర్భంలో తులాపురుషదానం చేసినాడు. చిత్తోడ్ దక్కన్ ప్రాంతాల్లో అనేక యుద్ధాలు చేసి మేటి వీరుడనిపించుకున్నాడు. మేవాడ్ రాజును ఓడించి అతి ఉదారమైన షరతులతో కూడిన సంధికి తండ్రిని ప్రోత్సహించాడు. ఈవిధంగా తండ్రికాలంలో యుద్ధనిర్వహణ, రాజనీతి చతురలో ప్రసిద్ధుడయ్యాడు

**8.1.5. వారసత్వయుద్ధం**:

జహంగీర్ పాలనాకాలంలోనే తమతమ అల్లుళ్ళను రాజులుగా చేయాలని నూర్జహాన్ ఒకవైపు ఆసఫఖాన్ మరొకవైపు ప్రయత్నాలు ప్రారంభించారు. లాహోరులో చక్రవర్తి జహంగీర్ 1628లో మరణించగానే ఈ యత్నాలు వారసత్వయుద్ధానికి దారితీసాయి. జహంగీర్ మరణసమయంలో ఒకవైపు నూర్జహాన్, మరొకవైపు అసఫ్ ఖాన్ ఇద్దరూ ఉన్నారు. చక్రవర్తి మరణించగానే ఇద్దరూ తమ తమ అల్లుళ్ళకు వార్తలను అందించారు కాశ్మీర్లో ఉన్న షహ్రియార్ వెంటనే లాహోర్ చేరి అక్కడే తనను రాజుగా ప్రకటించుకునినాణేలను కూడా ముద్రించాడు. షాజహాన్ ఎక్కడో దక్కనులో దూరంగా ఉన్నందువల్ల ఆసఫఖాన్ చిక్కులో పడినాడు. కాని యుక్తిపరుడైన ఆసఫ్ ఖాన్ షహ్రియారుపై తన సేనలను కాపు ఉంచి సరాసరి ఢిల్లీ చేరినాడు. షాజహాన్ రాజధాని చేరడానికి చాలావ్యవధి ఉన్నందువల్ల ఖుస్రూ కుమారుడైన దావార్ భక్ష్ ను షహ్రియారుపై పోటిరాజుగా ప్రకటించాడు. దక్కన్ నుంచి షాజహాన్ అంచెలంచెలలో ఢిల్లీ చేరేలోగా రాజధానిని స్వాధీనం చేసుకున్న ఆసఫ్ ఖాను షహ్రియారుపై దండెత్తి అతనిని ఓడించి, అంధుని చేసినాడు. అదే సమయంలో ఢిల్లీ చేరిన షాజహాన్ దవార్ భక్ష్ ని, అతని కుమారులను, జహంగీర్ తమ్ముడు దానియల్ కుమారులను హతమార్చి సింహాసనం ఆక్రమించుకొన్నాడు.

అప్పటివరకు జ్యేష్ఠ కుమారుని వారసత్వపు ఆచారాన్ని పాటించిన మొగల్ వారసత్వ నిర్ణయ సంప్రదాయంలో గొప్ప మార్పు వచ్చింది. బాబర్, హుమాయూన్, అక్బర్ చక్రవర్తుల వారసత్వం వారి జ్యేష్ఠ కుమారులకే లభించింది. కాని జహంగీర్ మరణం తర్వాత ఈ సిద్ధాంతాన్ని పాటించలేదు. అంతేకాక షాజహాన్ సింహాసనం కోసం చేసిన యుద్ధాలు, రక్తపాతం అనవసరమైందిగా చాలామంది రచయితలు భావించారు. జహంగీర్ పెద్దకుమారుడు ఖుస్రూ అంధుడై దుర్మరణం పాలయ్యాడు. రెండో కుమారుడు పర్వేజ్ దుర్వ్యసనపరుడై మరణించాడు. నాల్గో కుమారుడు షహ్రియార్ అసమర్థుడు, పిరికిపంద. అందువల్ల అన్నిరకాల సమర్థుడు,

యుద్ధవీరుడు, పరిపాలనానుభవంగల మూడో కుమారుడు షాజహాన్ రాజ్యానికి అర్హుడు. అతనికి ఇంతటి రక్తపాతం చేయాల్సినఅవసరమే ఉండేది కాదు.

కాని జహంగీర్ మరణించిన ఆరునెలలదాకా సింహాసనం ఖాళీగా వుండడాన్ని చూస్తే నూర్జహాన్ తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఆమె పరపతి, ఇతర వారసులు కల్పించిన ఆటంకాలు కారణాలని ఊహించవచ్చు. చివరకు షాజహాన్ నూర్జహాన్ అధికారాన్ని అంతమొందించి, ఇతర వారసులందరినీ వధించి 1628లో పట్టా భిషిక్తుడయ్యాడు

**8.1.6. పట్టా భిషేకం**

శత్రువులందరినీ హతమార్చి తన మార్గా న్ని నిష్కంటకం చేసుకున్న ఖుర్రం రాకుమారుడు క్రీ.శ. 1628లో 'అబ్దు ల్ ముజఫర్ షిహాబుద్దీన్ మహమ్మద్ సాహిబి ఖరాన్ సాని షాజహాన్ పాదుషా ఘాజీ అనే బిరుదుతో పట్టా భిషేకం చేసుకుని రాజ్యాధికారాన్ని స్వీకరించాడు తన పట్టా భిషేకోత్సవాలకు కోటి అరపై లక్షల రూపాయలను ఖర్చు చేసినాడు. తన స్థా నాన్ని పటిష్ట పరచుకోవడానికి షాజహాన్ అనేక చర్యలు చేపట్టా డు తన మామ ఆసఫ్ ఖానును వజీరుగా నియమించాడు. ఇతని మనసబ్ ను8వేల జాత్, 800 సవార్లకి పెంచాడు. మహాబత్ ఖాన్ ను7వేల జాత్, 7వేల సవారులుకల మన్సబ్ దారుగా చేసాడు. తనకు వ్యతిరేకించిన వారిని తొలగించి వారికి బదులుగా బీహారులో ఖాన్ ఆలమ్ ను, కాబూలులో లష్కర్ ఖాన్ ను, బెంగాల్లో ఖాసింఖాన్ ను, గుజరాతులో షేర్ ఖాన్ ను, మాళ్వాలో ఖాన్ జహాన్ ను అలహాబాదులో సిఫారఖాన్ ను, ఢిల్లీలో ఖులీఖాన్ ను అధిపతులుగా నియమించినాడు. షేక్ సలీమ్ చిష్తి సమాధికి నడిచి వెళ్ళినాడు నాణేలపై ఒకవైపు ఇస్లాంమతంలోని మొదటి నల్గు రి ఖలీఫాల పేర్లను ముద్రించాడు

షాజహాన్ శత్రువుల విషయంలో ఎంతో కాఠిన్యం వహించినా ఇద్దరి విషయంలో మాత్రం ప్రశంసా పాత్రమైన ఔదార్యాన్నిచూపించినాడు. వారిలో ఒకరు నూర్జహాన్. సాలుకు లక్షరూపాయల మనోవర్తినిచ్చి ఆమె మరణించేవరకు పోషించాడు. రెండోవాడు ఉదయ్ పూర్ రాజు రాజాకరన్. షాజహాన్ ఇతనికి గౌరవదుస్తు లను రత్న ఖచిత ఖడ్గా న్ని బాకును, 30 వేల రూపాయల ఖరీదు చేసే రూబీని, వెండి అంబారీ గల ఏనుగును, బంగారు జీను గల గుర్రాన్ని బహుకరించాడు. ఈ రెండింటివల్ల ఒకవైపు నూర్జహాన్ అనుయాయులనుంచీ, మరొకవైపు రాజపుత్రులనుంచి సానుభూతి సంపాదించుకున్నాడు.

**8.1.7. తిరుగుబాట్లను అణచివేయడం**:

షాజహాన్ సింహాసన మధిష్టించిన తొలిరోజుల్లో సామంతరాజులు కొందరు స్వాతంత్ర్యం ప్రకటించుకోవలెనని ప్రయత్నించారు. వారిలో దక్కన్ గవర్నర్ గా పని చేస్తు న్న ఖాన్ జహాన్ బుందేల్ ఖండ్ రాజైన జుజర్ సింగ్ లు ముఖ్యులు. షాజహాన్ ఈ తిరుగుబాట్లను అణచి శాంతిని స్థాపించాడు.

**8.1.7.1. ఖాన్ జహాన్ తిరుగుబాటు (1628-31):**

ఖాన్ జహాన్ ఆఫ్ఘన్ జాతీయుడు. వారసత్వయుద్ధంలో ఇతడు నూర్జహాన్ పక్షం వహించినప్పటికీ షాజహాన్ చక్రవర్తి కాగానే మన్నించి దక్కన్ గవర్నర్ గానే ఉంచి మొగలులు కోల్పోయిన ప్రాంతాలను తిరిగి సంపాదించవలసిందిగా ఆజ్ఞాపించాడు కానీ రాజాజ్ఞను సరిగా నిర్వర్తించని కారణంగా భయపడి అహమ్మద్ నగర్ సుల్తానుతో లాలూచీపడి షాజహానును ధిక్కరించాడు. దీంతో ఇతనిని అణచడానికి షాజహాన్ స్వయంగా దక్కనుపై దండెత్తి ఖాన్ జహానును యుద్ధంలో ఓడించి వధించి దక్కన్ మొగల్ సేనలను లోనిలిపినాడు.

**8.1.7.2. బుందేల్ ఖండ్ తిరుగుబాటు (1629-36):**

బుందేల్ ఖండ్ రాజైన జుజర్ సింగ్, అతని కుమారుడైన చక్రమ్ సింగ్ లు రెండు పర్యాయాలు తిరుగుబాట్లు చేయగా షాజహాన్ సేనలను పంపి వారి వంశం వారిని నామరూపాలు లేకుండా చేసినాడు కాని స్వాతంత్రాభిలాషులైన బుందేల్ ఖండ్ ప్రజలు చంపతీరాయ్ అనే అతని నాయకత్వంలో చక్రవర్తి అధికారాన్ని ధిక్కరించి నిరంతరం పోరుసల్పారు.

**8.1.8. దండయాత్రలు**:

మొగల్ సార్వభౌమాధికార ప్రాబల్యాన్ని, సామ్రాజ్య సరిహద్దులను విస్తరింపజేయడానికి షాజహాన్ స్వదేశంలోనే కాక కాందహార్, బాల్క్, బదక్షాన్, చిన్న టిబెట్ మొదలైన అనేక పరదేశ ప్రాంతాలలో కూడా యుద్ధాలు చేసాడు. స్వదేశీయులతోనే కాక విదేశీయులైన పోర్చుగీసు వారితో పోరాడినాడు. రాజకీయ కారణాల వల్ల కాక కేవలం మతపరంగా పరమతస్థులతో అనేక యుద్ధాలు చేసినాడు

**8.1.8.1. దక్కన్:**

షాజహాన్ కాలంలో జరిగిన యుద్ధాలన్నింటిలో దక్కన్ దండయాత్రలు చాలా ప్రాముఖ్యం గలవి మొగల్ సార్వభౌమాధికారాన్ని దక్షిణ భారతదేశంలో కూడా స్థాపితం చేయవలెనని వంశపారంపర్యంగా అక్బర్ కాలం నుంచి అనుసరిస్తు న్న సిద్ధా ంతాన్ని తుూచా. తప్పకుండా షాజహాన్ అనుసరించాడు.

ఉత్తర భారతదేశంతో మొగల్ సామ్రాజ్య స్థాపన జరిగి స్థిరపడేనాటికి అప్పటివరకు దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధికెక్కిన బహమనీ విజయనగర రాజ్యాలు క్రమంగా క్షీణించినాయి. వీటికి బదులు దక్షిణంలో ఖాండేష్, బీరార్, అహమ్మద్ నగర్, బీజాపూర్, బీదర్, గోల్కొండ రాజ్యాలు, దూర దక్షిణంలో విజయనగర పాళెగార్ల రాజ్యాలు ప్రసిద్ధిలోకి వచ్చాయి. 17వ శతాబ్దంలో మొగల్ దక్షిణ దండయాత్రల ఫలితంగా ఏర్పడ్డ అసంతృప్తి ఫలితంగా మహారాష్ట్రులు నూతన రాజకీయశక్తిగా ఆవిర్భవించి విజృంభించారు మొగలుల దక్కన్ విధానాన్ని అక్బర్ రాజకీయ, ఆర్థిక కారణాల కారణంగా ప్రవేశపెట్టినాడు చక్రవర్తి అన్నవాడు యుద్ధంలేకుండా ఉండరాదని, ఢిల్లీ సల్తనత్ లో భాగంగా వున్న దక్షిణం తనకు సంక్రమించాలని, దక్కన్ పాలకులు తన శత్రువులకు ఆశ్రమిస్తు న్నారని పోర్చుగీసు వారిని అదుపులో వుంచాలని, దక్కన్ సిరిసంపదలు స్వంతం చేసుకోవాలని భావించిన అక్బర్ దక్కనుపై దండయాత్రలు జరిపి, ఆక్రమిత ప్రాంతాల పాలకునిగా దన్యాలును నియమించాడు. జహంగీర్ తన తండ్రి మార్గా న్ని అనుసరించి అహమ్మద్ నగర్ గోల్కొండ, బీజాపూర్ రాజ్యాలనుంచి కప్పం మాత్రమే స్వీకరించాడు.

అక్బర్ కాలంలో రాజకీయ కారణాలవల్ల అవతరించిన మొగల్ దక్కని విధానం మత కారణాలవల్ల షాజహాన్ కాలంలోవిస్తరించింది.

తన తండ్రి జహంగీర్ కాలంలో తానే దక్షిణ దండయాత్రలను నడిపినందువల్ల, ఇక్కడి రాజకీయ పరిస్థితులు ముఖ్యంగా అహమ్మద్ నగర్ నిజాంషాహి, బీజాపూర్ ఆదిల్షా వంశాల మధ్య రగిలే వైరం ఫలితంగా ప్రబలిన అనైక్యము షాజహానుకు బాగా తెలుసు. అంతేకాక ప్రతి రాజధానిలోను జరుగుచున్న కుతంత్రాలు, పార్టీలు, వైషమ్యాలు కూడా చక్రవర్తికి పరిచయమైనవే. జహంగీర్ కాలంలో చెప్పుకోదగ్గ విజయం సాధించలేకపోయినా అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకోవటంలో ముఖ్యంగా భౌగోళిక స్వరూపాన్ని అర్థం చేసుకోవడంలో ఆ కాలంలో జరిగిన దండయాత్రలు షాజహాన్ కు బాగా ఉపకరించింది.

సిరిసంపదలతో తలతూగుత్న దక్షిణరాజ్యాలను నేలమట్టం చేసి, వాటి ధనరశులతో తన కోశాగారాలను నింపి వారి రాజ్యాలను ఆక్రమించి తన సరిహద్దులను విస్తరింపచేయవలెనని దృఢ సంకల్పుడయినాడు

షాజహాన్ మతోన్మాది కాడు. మత సహనం కలవాడు కూడా కాడు. విద్వేష స్వభావం లేకపోయినా షియా శాఖను ద్వేషించినాడు. సున్నీ శాఖాజనితుడయి ఆ శాఖ వ్యాప్తి కోసం ఒకవిధమైన జుగుప్సతో షియాశాఖకు చెందిన దక్కన్ రాజ్యాలతో యుద్ధానికి ఉపక్రమించాడు.

ఈ కారణాలిట్లా ఉండగా ఖాన్ జహాన్ తిరుగుబాటు, అతడు దక్కనుకు పారిపోయిరావడం, నిజాంషాహి వారు అతనికి రక్షణ కల్పించడం, షాజహాన్ రాజ్యానికి రాగానే దక్షిణ దండయాత్రలు ప్రకటించడానికి తక్షణ కారణాలయ్యాయి. రాజవిరోధికి రక్షణ కల్పించిన కారణంగా దక్షిణ రాజ్యాలు చక్రవర్తి కోపోద్రేకాలను మరింతగా రెచ్చగొట్టాయి. దీని ఫలితమే షాజహాన్ దక్కనులో అనుసరించిన ఉగ్రమైన విధానం.

దక్కన్ రాజ్యాలను నామరూపాలు లేకుండా చేయాలని సంకల్పించి షాజహాన్ అనేక ఎత్తులు వేసాడు ముఖ్యంగా నిజాంషాహి వారిని పరాభవించడానికి షాజహాన్ దక్షిణాదిలో స్థానికులైన మహారాష్ట్రుల సహకారం, ఉత్తరాదిలో రాజపుత్రులవలె, అవసరమని తలచి వారిని తన సైన్యంలోకి తీసుకున్నాడు. మొదటిసారిగా మొగల్ చరిత్రలో మహారాష్ట్రులు సైనికులుగా, రాజకీయవేత్తలుగా ప్రకటితమయినారు. అయితే మొగల్ రాజపుత్రులు ఏర్పరచుకొన్న సన్నిహిత సంబంధము, మొగలులు మహారాష్ట్రులు ఏర్పరచుకోలేకపోయారు.

**8.1.8.1.1. అహమ్మద్ నగర్ రాజ్యం:**

నైసర్గిక స్వరూపాన్ని బట్టి అహమ్మద్ నగర్ రాజ్యం మొగల్ సరిహద్దులకు దగ్గరగా ఉండడంచేతచక్రవర్తిపై తిరుగుబాటు చేసిన ఖాన్ జహానుకు సహాయం చేయటంచేత షాజహాన్ దక్షిణ దండయాత్రలకు ఈ రాజ్యం మొదట గురి అయింది. మొగలులు మూడుసార్లు అహమ్మద్ నగర్ పై దండయాత్ర చేశారు.

**ఎ) ధారూర్ పతనం (1631):**

ధారూర్ కోట బాలాఘాట్ అనే పేరుతో సువిశాలంగా విస్తరించివున్న పర్వత ప్రాంతంలో చాలా ముఖ్యమైనది. బాలాఘాట్ ప్రాంతం అహమ్మద్ నగర్ రాజ్యానికి దక్షిణ భాగంలో ఉంది. ఒకవైపు బీజాపూర్ రాజ్యానికి, మరొకవైపు గోల్కొండ రాజ్యానికి సరిహద్దులో ఉన్నందువల్ల యుద్ధ తంత్ర దృష్టిలో బాలాఘాట్ ప్రాంతం చాలా ముఖ్యమైనది. అందువల్ల షాజహాన్ దీనిని ఎట్లా గయినా తిరిగి సంపాదించవలెనని ఖాన్ జహాన్ కు ఆజ్ఞలు పంపినాడు. కాని ఖాన్ జహాన్ చక్రవర్తి ఆజ్ఞలను పాటించక తిరుగుబాటుదారులతో చేరిపోయాడు. అందువల్ల ఖాన్ జహాన్ ను అణచడం కోసం ఖాన్ జమాన్ ను దక్కను గవర్నరుగా నియమించాడు. ఖాన్ జహాన్ కు నిజాంషాహివారు మొదట ఆశ్రయమిచ్చినా తరువాత తరిమేశారు. ఖాన్ జహానును ఒకవైపు తరుముతూ మరోవైపు అహమ్మద్ నగర్ పై దండయాత్రను సాగించాడు. దక్షిణ దండయాత్రల పర్యవేక్షణకోసం చక్రవర్తి కుటుంబంతో సహా తరలివచ్చి బుర్హాన్ పూర్ వద్ద విడిది చేసినాడు. 1631లో మొగలులు ఖాన్ జమాన్ నాయకత్వంలో ధారూర్ కోటను ముట్టడించారు. పెద్దపెద్ద నిచ్చెనలద్వారా కోటగోడలపై ఎగబ్రాకి లోపలికి ప్రవేశించి శత్రువులను హతమార్చి ధారూర్ కోటను స్వాధీనం చేసుకున్నారు.

**బి) ఫరేండా పతనము (1631):**

ధారూర్ కోట మొగలుల స్వాధీనమగుటతో నిజాంషాహి వారికి భయం అధికమయింది. అహమ్మద్ నగర్ రాజ్య ముఖ్యమంత్రి ముఖరాబ్ ఖాన్ బీజాపూర్ వారి సహాయం అర్థించాడు. బీజాపూర్ సేనలు రణదుల్లా ఖాన్

నాయకత్వంలో ఫరేండా ప్రాంతం వైపు పురోగమించాయి. కాని ఈలోగానే మొగల్ సేనాధిపతి ఆజంఖాన్ తన సేనలను నాలుగు భాగాలుగా విభజించి ఫరేండాను నాలుగువైపులా ముట్టడించాడు. నిజాంషాహి వారు కల్పించిన కష్టాలన్నింటిని ఎదుర్కొని ఆజంఖాన్ 1631లో ఫరేండా కోటను పట్టుకొన్నాడు. ఆజంఖాన్ నిజాంషాహి, కుతుబ్ షాహి, ఆదిల్షాహి వారి సైన్యకూటమిని నాశనం చేసి విజయం సాధించాడు. కాని ఈ దక్షిణ దండయాత్ర క్రీ.శ. 1631 లో మహారాణి ముంతాజ్ బేగం ఆకస్మిక మరణంవల్ల, దక్షిణాదిలో క్షామం సంభవించడంవల్ల మధ్యలోనే ఆగిపోయింది.

**సి) దౌలతాబాద్ ముట్టడి (1633-36):**

క్రీ.శ. 1633లో షాజహాన్ దక్కన్ పరిస్థితులను గ్రహించి ఆజంఖాన్ స్థానంలో మహాబత్ ఖానును దక్కన్ గవర్నరుగా నియమించాడు. నిజాంషాహి ప్రభుత్వం అనైక్యంతో నిండివుంది. ముఖ్యనాయకులలో ఒకడైన షాజిఖాన్ మహారాష్ట్రుల మద్దతుతో అహమ్మద్ నగర్ స్వాతంత్ర్యం నిలబెట్టాలని అందుకు బీజాపూర్ సహాయం ముఖ్యమని భావించాడు. అయితే ఫతేఖాన్ తన పదవిని నిలబెట్టుకోవడానికి మహబత్ ఖాన్ సహాయాన్ని కోరినాడు. కాని ఆడిన మాటను నిలబెట్టుకొనక ఫతేఖాన్ చక్రవర్తిని ఎదిరించిన కారణంగా 1633లో దౌలతాబాదును ముట్టడించాడు. ఆఖరికి ఫతేఖాన్ కోటను మొగలులకు అప్పగించి వారి సేనలో చేరినాడు. నిజాంషాహి రాజయిన హుస్సేన్ నిజాంషాను మొగలులు బంధించి గ్వాలియర్ కోటలో ఖైదు చేసినారు.

మొగలులకు నిజాంషాహి వారికి జరిగిన యుద్ధములలో దౌలతాబాద్ యుద్ధం చాలా ముఖ్యమైనది. దీనిలో మహాబత్ ఖాన్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఏ మొగల్ చక్రవర్తిగాని, సేనానిగాని ఏ యుద్ధంలోను కనబర్చలేదని బనారస్ ప్రసాద్ అనే చరిత్రకారుడంటాడు. దీనికి బహుమతిగా చక్రవర్తి మహబత్ ఖానుకు గౌరవదుస్తులను రత్న ఖచిత ఖడ్గాన్ని బంగారు, వెండి జీనులతో రెండు గుర్రాలను, ఖాని దురాని అనే బిరుదును ప్రసాదించాడు. ఎంత గొప్ప యుద్ధమైనా ఫలితాలు మాత్రం అంత చెప్పుకోదగ్గవి కావు. పశ్చిమాన జున్నార్, చాకన్ అనే ప్రాంతాలలోను, దక్షిణాన ఉద్గీర్ అనే ప్రాంతంలోను నిజాంషాహి నాయకులు స్వతంత్ర రాజ్యాలు స్థాపించారు ఫరేండా ప్రాంతం బీజాపూర్ వారికి స్వాధీనమయింది.

**డి) మహులీ యుద్ధము-అహమ్మద్ నగర్ రాజ్యపతనం(1635-36):**

దౌలతాబాద్ పతనం తరువాత నిజాంషాహివారి నాయకులలో ముఖ్యుడైన షాజీఖాన్ పర్వతమయమైన పశ్చిమప్రాంతానికి తరలిపోయి ముర్తజాఖాన్ అనే వానిని రాజుగా నెలకొల్పి నిజాంషాహి వంశాన్ని పునఃస్థాపితం చేశాడు. వీరిని అదుపులోకి తేవడానికి షాజహాన్ క్రీ.శ. 1635లో స్వయంగా వచ్చినాడు. శక్తివంతమైన మరల ఫిరంగి దళాలతో కంధార్, నాందేడ్, కొంకణ, జున్నార్ ప్రాంతాలను ఒకేసారి ముట్టడించి ఆక్రమించుకున్నాడు. మహులీ అనేచోట జరిగిన ఘోరమైన పోరాటంలో షాజీ ఓడి చక్రవర్తికి లొంగిపోయాడు. ముర్తజాఖానును చక్రవర్తికి అప్పగించి తాము కూడా వారి సేవలో చేరినారు. సుమారు 40 సంవత్సరాలపాటు జరిగిన పోరాటంలో చివరకు నిజాంషాహివారు మొగలులకు బానిసలయినారు. దక్కన్లో ఇంతవరకు అనిశ్చితంగా ఉన్న మొగల్ సరిహద్దులు నిశ్చిత రూపాన్ని పొందాయి. నిజాంషాహి వంశమంతరించింది. అహమ్మద్ నగర్ రాజ్యం మొగలులు దక్కన్ రాష్ట్రంలో భాగమయింది.

**8.1.8.1.2. బీజాపూర్ రాజ్యము**:

షాజహాన్ అధికారానికి వచ్చేనాటికి బీజాపూరుతో మొగలులకు ఎటువంటి వైరం లేదు. కాని చక్రవర్తి దక్షిణంలో అనుసరిస్తు న్న ఉగ్రవిధానాన్ని అర్థం చేసుకున్న బీజాపూర్ తమ రాజ్యం నిలబడాలంటే అహమ్మద్ నగర్ రాజ్యం స్థిరపడటం అవసరమని గ్రహించారు. అయితే బీజాపూర్ రక్షణ గురించి వారి నాయకులలో అభిప్రాయభేదాలు ఏర్పడినాయి. రణదుల్లా ఖాన్ నాయకత్వంలో కొందరు మొగలులను వ్యతిరేకించారు అహమ్మద్ నగర్ రాజ్యరక్షణ అవశ్యకమని అంటే మరికొందరు ముస్తాఫాఖాన్ నాయకత్వంలో, మొగలులకు లొంగి వారి సామంతాన్ని అంగీకరించటమే క్షేమమని వాదించారు. ఈ తగాదాలు బీజాపూర్ అదిల్షా వారి బలాన్ని తగ్గించటమే కాక వారిలో ఉన్న చీలికలను మరింత అధికం చేయడానికి మొగలులకు మంచి అవకాశాన్ని కల్పించాయి. 'ఇవి ఇట్లా ఉండగా మొదటి పక్షం వారు బలంగా మొగలులను వ్యతిరేకించడంలోను అహమ్మద్ నగర్ కు చేసిన సహాయం షాజహానును మరింత రెచ్చగొట్టింది

లొంగి పోదామన్న వర్గం కప్పం పంపితే రణదుల్లా ఆధ్వర్యంలోని వారు దాన్ని దారిలోనే కొల్లగొట్టినారు కొంతకాలం అహమ్మద్ నగర్ కుమరికొంతకాలం మొగలులకు రణదుల్లా సైన్యం సహాయం చేశాయి బాలాఘాటును స్వాధీనం చేసుకోవడంలో మొగలులకు సహాయం చేస్తానని చెప్పి రణదుల్లా షోలాపూరును బేరం పెట్టినాడు. మరోకవైపున వీరిని మంజీరానది వద్ద ఓడించినాడు. గోడమీద పిల్లి వలె ప్రవర్తించిన బీజాపూర్ నాయకుల ఆటలు అహమ్మద్ నగర్ రాజ్యం కూలిపోవడంతో కుంటుపడినాయి. షాజహాన్ రెండుసార్లు బీజపూరుపై దాడిచేసి లొంగదీసుకున్నాడు.

**ఎ) మొదటి బీజాపూరు ముట్టడి(1632-33):**

బీజాపూరును స్వాధీనం చేసుకోవడానికి షాజహాన్ ఆసఫఖాన్ ఆధ్వర్యంలో పెద్ద మొగల్ సేనను పంపినాడు. బాల్కి అనేచోట మొగల్ సేన బీజాపూర్ సేనలను ఓడించి గుల్బర్గాను కొల్లగొట్టి బీజాపూర్ చేరింది షాజహాన్ బలాలను చూసి బీజాపూర్ సుల్తాన్ మహమ్మద్ అదిల్షా సంధికి అంగీకరించాడుబీజాపూర్ వారు సంధికి వచ్చారు కదా అని మొగల్ సేనలు నిరాయుధులై సరుకుల నిమిత్తం పట్టణం ప్రవేశించారు. ఇదే అదనుగా స్థానిక సేనలు వీరిని హతమార్చారు. మొగల్ శిబిరాన్ని కొల్లగొట్టినారు. మొగల్ సేనలకు, జంతువులకు తిండి లేకుండా చేశారు.

**బి) రెండో బీజాపూర్ ముట్టడి (1636):**

బీజాపూర్ సైన్యాలు చేసిన అత్యాచారానికి ప్రతీకారం తీర్చుకోవడానికి రెండోసారి షాజహాన్ స్వయంగా దండెత్తినాడు. ఈలోపు బీజాపూర్ ఆస్థానంలో మొగల్ పక్షపాతి అయిన ముస్తాఫాఖాన్ అధికారంలోకి వచ్చాడు. ఇతడు 1636లో యుద్ధం చేయకుండానే మొగలులతో సంధి చేసుకున్నాడు. ఇతడు మొగల్ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ యుద్ధ వ్యయం క్రింద 20 లక్షల రూపాయలను ఇచ్చినాడు. దీనికి ప్రతిఫలంగా చక్రవర్తి అహమ్మద్ నగర్ భూభాగంలో కొంత బీజాపూర్ ఆదిల్షాకు ఇచ్చాడు. తరువాత చక్రవర్తి ఇతనికి 'షా' అనే బిరుదును కూడా ఇచ్చినాడు.

మహమ్మద్ ఆదిల్షా మరణానంతరం 1656లో అలీఆదిల్షా బీజాపూర్ సుల్తాన్ అయ్యాడు. ఇతడు రాజ్యానికి అనర్హుడని, అందుకే బీజాపూరును ఆక్రమించుకోవాలని రాకుమారుడు ఔరంగజేబ్ భావించాడు. షాజహాన్ కూడా మీర్ జుమ్లా నాయకత్వాన పెద్ద సేనను పంపాడు కాని యుద్ధం లేకుండానే అలీ ఆదిల్షా సంధి చేసుకొని యుద్ధ

వ్యయం క్రింద ఒకకోటి యాభై లక్షల రూపాయలను ఇచ్చి కొంకణం, ఫరేండా ప్రాంతాలను వారికి అప్పగించాడు. చక్రవర్తి పేరుతో ఆలీ ఖుత్బాను చదివినాడు. దీనితో బీజాపూర్ పూర్తిగా మొగలుల స్వాధీనమయింది.

**8.1.8.1.3. గోల్కొండ రాజ్యము**:

గోల్కొండ పాలకుడు అబ్దుల్లా కుతుబ్ షా. ఇతడు చిన్నవాడు కావడం చేత చాలాకాలం ప్రభుత్వం స్వార్థపరులైన రాజప్రతినిధుల ఆధీనంలో ఉంది. మొగలులతో వీరికి తగాదాలు లేవు. ముఖ్యంగా షాజహాన్ తిరుగుబాటు సమయంలో వీరు అతనికి సహాయం చేసినందువల్ల వారిపై చక్రవర్తి దండెత్తలేదు. అంతేకాక చక్రవర్తి కోరినపుడల్లా వీరు కప్పం చెల్లించేవారు 1636 లో గోల్కొండవారు చక్రవర్తితో సంధిచేసుకుని రెండులక్షల హన్లను ఇచ్చినారు. షియా పద్ధతి ప్రకారం పర్షియా రాజుపేరుతో ఖుత్బాను చదవటం మాని చక్రవర్తి పేరుతో ఖుత్బాను చదవడానికి అంగీకరించారు. ఇంకా వేలకొలది బంగారునాణేలను, రత్నాలను, 100 ఏనుగులను, బంగారు జీనులతో 50 గుర్రాలను సమర్పించారు. 1656లో మాత్రం ఔరంగజేబ్ హైదరాబాదును ముట్టడించి 15 లక్షల రూపాయలను కప్పంగా తీసుకున్నాడు.

**8.1.8.1.4. దక్కన్ విధాన ఫలితాలు**:

షాజహాన్ అనుసరించిన ఉగ్రవాద దక్కన్ విధానం వలన అహమ్మద్ నగర్ రాజ్యం అంతరించింది. ఈ రాజ్యం మొగల్ సామ్రాజ్యంలో విలీనమైంది. బీజాపూర్, గోల్కొండ రాజ్యాలు బలహీనమయ్యాయి. ఈ రెండు రాజ్యాలు మొగల్ సార్వభౌమత్వాన్ని అంగీకరించి కప్పం చెల్లించసాగాయి. ఔరంగజేబును దక్కనులో రాజప్రతినిధిగా నియమించడం జరిగింది. ఇతడు దక్కన్ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠపరచి బీజాపూర్, గోల్కొండ రాజ్యాలను ఆక్రమించడానికి నిశ్చయించాడు. కాని అందుకు షాజహాన్ అంగీకరించలేదు. మత ద్వేష కారణాలతో షాజహాన్ కాలంలో విస్తరించిన మొగల్ దక్కన్ విధానం ఔరంగజేబు, మతాంధత్వ సిద్ధాంతాలతో వెర్రి తలలువేసి చివరకు కుప్పకూలిపోయింది.

**8.1.8.2. వాయవ్య సరిహద్దు ప్రాంతం కాందహార్**:

జహంగీర్ కాలంలో కోల్పోయిన కాందహారును ఎట్లా గయినా తిరిగి పొందాలని సంకల్పించిన షాజహాన్ ఒకవైపు పర్షియా వారితో రాయబారాలు నడుపుతూ, మరోకవైపు సైన్యం సమీకరించడం ప్రారంభించాడు. ఇదే సమయంలో పర్షియాలో షా అబ్బాస్ మరణించి షాషఫీ చక్రవర్తి అయినాడు. కాందహారుకు గవర్నరుగా ఉన్న ఆలీ మర్దనా ఖాన్ కు షాషఫీతో ఉన్న సంబంధం కుదరనందుపల్ల ఆలీ షాజహాన్ సహాయమర్థించాడు. షాజహాన్ వెంటనే తన సైన్యాన్ని పంపగా, 1638లో ఆలీ కాందహారును మొగలులకు స్వాధీనం చేసి వారి సేవలో చేరిపోయాడు. కాని పర్షియా రాజు రెండో షా అబ్బాస్ క్రీ.శ. 1649లో కాందహారును ముట్టడించి స్వాధీనం చేసుకున్నాడు. షాజహాన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా కాందహారును తిరిగి పొందలేకపోయాడు.

**8.1.8.3. మధ్య ఆసియా: బాల్క్, బదక్షాన్**:

మధ్య ఆసియాలో ట్రాన్స్-ఆక్సియానా అనే ప్రాంతంలో చంగిజాఖాన్ వంశానికి ఇమాం కులీ రాజుగా ఉండేవాడు. ఇతడు సామర్కండును జయించాడు. ఇతను జహంగీరు కాలంలో తన రాయబారులను మొగల్ దర్బారుకు పంపాడు. పర్షియా పైకి దండెత్తడంలో మొగలులకు సాయపడడానికి ఇమాం అంగీకరించాడు. షాజహాన్ రాజ్యానికి వచ్చిన తరువాత ఇమాం స్వయంగా లాహోరు వరకు వచ్చి చక్రవర్తిని దర్శించాడు. ఇమాం కులీ తమ్ముడైన నాజర్ మహమ్మద్ అన్నను వ్యతిరేకించి మొగలులపై తిరగబడినాడు. మూడుసార్లు కాబూలుపై

దండెత్తివచ్చినాడు. 1641లో ఇమామ్ కు దృష్టి పోయినందువల్ల అన్నను తరిమి నాజర్ మహమ్మద్ రాజ్యాధిపతి అయినాడు. కాని ఇతని అమానుష చర్యల ఫలితంగా ప్రజలు ఇతనిపై తిరుగుబాటు లేవదీసారు. దానిని ఆసరా చేసుకుని షాజహాన్ మధ్య ఆసియా జయించాలనే కోర్కెతో ట్రాన్స్-ఆక్సియానాపై యుద్ధం ప్రకటించాడు.1646లోను, 1647లోను రెండుసార్లు షాజహాన్ ట్రాన్స్- ఆక్సియానా పైకి సేనలను పంపినాడు. బాల్క్, బదక్షాన్లను ఆక్రమించి ఆక్సియానా వరకు మొగల్ సేనలు దండెత్తినాయి. రెండోసారి ఔరంగజేబు నాయకత్వాన ఆక్సస్ నదీ తీరాన జరిగిన భయంకర సమరంలో మొగలులు విజయం సాధించారు. షాజహాన్ చేసిన విదేశ దండయాత్రలలో ఇది ఎంతో ముఖ్యమైనది.

అతి శీతల ప్రాంతం, దూరప్రాంతం కావడం వల్ల మొగల్ ఉద్యోగస్థులకు ఈ ప్రాంతంలో శ్రద్ధ కలగలేదు యుద్ధ భూమిలో విజయం చేకూరినా షాజహానుకు ఆర్థికంగా దీనివల్ల అనేక నష్టాలు కలిగినాయి

**8.1.8.4. ఈశాన్య సరిహద్దు - చిన్న టిబెట్**:

భారతదేశానికి ఈశాన్య సరిహద్దులో బల్కిస్థాన్ అనే ప్రాంతముంది దీనిసే చిన్న టిబెట్ అంటారు. ఇది కాశ్మీరుకు కూడా సరిహద్దులలో ఉంది మొగలులను వ్యతిరేకించడంలో కాశ్మీరు రాజుకు తరచుగా ఈ బల్కి ప్రజలు సహాయం చేసేవారు. దండయాత్రకు సరైన ప్రదేశం కాకపోవడం వల్ల మొగలులు విశ్వప్రయత్నం మీద వీరితో దౌత్య సంబంధాలు నెలకొల్పినారు. కాశ్మీరు మొగలులకు వశమయిన తర్వాత మొగల్ అధాకారాన్ని అంగీకరించి కప్పం కట్టడానికి అంగీకరించారు. షాజహాన్ కాలంలో అబ్దాలీ కప్పం కట్టనందువల్ల కాశ్మీరు గవర్నరుగా ఉన్న జఫరాఖాన్ బల్కిస్థాన్ పైకి దండెత్తినాడు. మొగల్ సేనలను చూసి అబ్దాలీ చివరకు లొంగి కప్పం చెల్లించినాడు.

**8.1.8.5. శిక్కులు**

లోడీ వంశస్థులు ఢిల్లీని పాలిస్తున్న కాలంలో బీజ రూపంలో ఉద్భవమయిన శిక్కుమతము తొలి మొగల్ చక్రవర్తుల మతసహన సిద్ధాంతములతో ప్రాణాలు పోసుకుని కడపటి మొగలుల అసహన మతసిద్ధాంతం కారణంగా మతసహిత రాజకీయ వ్యవస్థగా ఆవిర్భవించింది. తండ్రిపై తిరుగుబాటు చేసిన ఖుస్రూను ఆశీర్వదించినందుకు శిక్కుగురువు గురు అర్జున్ ను జహంగీర్ చంపించినాడు. దీంతో శిక్కు, మొగల్ ఘర్షణ ప్రారంభమయింది. షాజహాన్ పాలనాకాలంలో 1628లో అమృతసరు ప్రాంతంలో చక్రవర్తి వేటాడుతూ ఉండగా ఒక నీటికొంగ తప్పించుకుని శిక్కుల ప్రార్ధనామందిరం ప్రాంగణంలో వాలింది. దీనిని తనకు ఇవ్వవలసినదిగా చక్రవర్తి మనుషులను పంపితే మతాధికారులు అంగీకరించలేదు. ఈ కారణంగా షాజహాన్ మూడుసార్లు శిక్కులపైకి సేనలను పంపినాడు. మొగల్ సేనలను తరిమికొట్టినా శిక్కులు షాజహానును తీవ్రంగా ఎదుర్కొనలేకపోయారు. దీంతో కేవలం మతపరంగానే కాకుండా రాజకీయపరంగా కూడా శిక్కులకు మొగలులతో విరోధం ప్రారంభమయినది.

**8.1.8.6. పోర్చుగీసువారు (1629-30):**

క్రీ.శ. 15వ శతాబ్దాంతంలో పోర్చుగీసు దేశస్థుడైన వాస్కోడిగామా భారతదేశం పశ్చిమకోస్తాలో అడుగుపెట్టింది మొదలు ఐరోపా వారు భారతదేశం రావడం ఎక్కువయింది. వర్తక వాణిజ్యాల కోసం మొగలులు వీరితో సంబంధాలు పెంచుకొన్నారు. మొదట్లో వీరి వర్తక నౌకలు వర్తక సంఘాల అధిపతుల నాయకత్వంలో వ్యాపారం కోసం వచ్చినా క్రమంగా వారి వ్యాపారాభివృద్ధి కోసం స్థానిక ప్రతినిధులను రాయబారాలను పంపారు.

ఐరోపా వారితో మొగలుల సంబంధం అక్బరుతో ప్రారంభమయింది. ఇతడు సాంస్కృతిక మత పరమైన విషయాలలో పోర్చుగీసు వారిని చేరదీసి ప్రోత్సహించాడు. కాని రాజకీయ పరంగా వీరి పలుకుబడిని

తుదముట్టించవలెనని ప్రయత్నించాడు. 1561 నాటికి పోర్చుగీసు వారు గోవా, డయ్యూ, బేసిన్, సూరత్ రేవులను ఆక్రమించి, మక్కాకు పోయే యాత్రికులకు ఇబ్బందులు కల్పించారు. అక్బర్ దండయాత్రల సందర్భంలో అశీరఘడ్ వారికి పోర్చుగీసువారు సహాయం చేశారు. జహంగీరు కాలంలో బెంగాల్లో ని పోర్చుగీసు వారు మొగల్ సరిహద్దులను కొల్లగొట్టినారు. ఇంగ్లీషు వారి సహాయంతో గుజరాత్, బెంగాల్ గవర్నర్లు వీరిని ఓడించినారు.

షాజహాన్ అధికారానికి వచ్చేనాటికి పోర్చుగీసువారు దక్షిణాదిలో పశ్చిమ, తూర్పు కోస్తాలలో, గుజరాత్, బెంగాల్ రాష్ట్రాలలో బాగా స్థిరపడినారు గుజరాతులో సూరత్, బెంగాల్లో హుగ్లీ సాత్ గోవాన్ అనేచోట్ల వీరు తమ స్థావరాలను నెలకొల్పారు. ఉప్పు తయారు చేయడంలోనూ, అమ్మడంలోనూ వీరు గుత్తాధికారాన్ని సంపాదించారు. స్థానికులను క్రైస్తవులుగా మార్చి ముఖ్యంగా తూర్పు బెంగాల్లో వీరు తమ ప్రాభవాన్ని నెలకొల్పినారు చక్రవర్తితో ఏర్పడిన తగాదా చివరకు యుద్ధంగా పరిణమించింది. షాజహాన్ తాను తిరుగుబాటు చేసిన సందర్భంలో వారి సహాయాన్ని కోరాడు. షాజహానుకు సహాయం చేయ నిరాకరించారు. అయితే తరువాత జరిగిన వారసత్వ యుద్ధంలో పార్విజ్ రాకుమారునికి సహాయం చేశారు. అంతేకాక షాజహాన్ తిరుగుబాటు చేసినపుడు ముంతాజ్బేగం తన కుమార్తెలతో సమానంగా చూసుకుంటున్న ఇద్దరు బానిస బాలికలను పోర్చుగీసువారు ఎత్తుకుపోయి క్రైస్తవులుగా మార్చినారు అందుచేత భార్య కోర్కెపై వారిని శిక్షించవలెనని చక్రవర్తి తలచినాడు. ఇంకా షాజహాన్ రాజ్యానికి వచ్చిన సందర్భంలో వీరు బహుమతులు పంపలేదు. 1629లో డిగోడాసా అనే అతడు ఒక మొగల్ ఉద్యోగి భార్యను చెరబట్టినాడు.

అదునుకోసం వేచియున్న షాజహానుకు ఒక మంచి అవకాశం దొరికింది. హుగ్లీలో ఉన్న పోర్చుగీసువారికి, సాత్ గోవాలో ఉన్న పోర్చుగీసువారికి మధ్య పొత్తు ఎన్నడూ లేదు సాత్ గోవా లో ఉన్న అఫోన్ అనే పోర్చుగీసు వర్తకుడు హుగ్లీలో ఉన్న తన భూమిని స్వాధీనం చేసుకోవడానికి బెంగాల్లో మొగల్ గవర్నరుగా ఉన్న ఖాసింఖాన్ దగ్గరికి సహాయానికి వచ్చినాడు. పెద్ద సైన్యంతో, మర ఫిరంగులతో అఫోన్ ఏర్పాటుచేసిన పడవల బ్రిడ్జి సహాయంతో మొగలులు హుగ్లీని ముట్టడించారు. చక్రవర్తి సేనలు హుగ్లీనే గాక ఇతర నివాస స్థలాలను కూడా ధ్వంసం చేసినాయి. మూడువేలమంది పోర్చుగీసువారు కాందిశీకులై పారిపోయారు. మూడున్నర నెలలు జరిగిన ఈ పోరులో 10 వేలమంది ప్రజలు మరణించారు. నాలుగువేల మందిని ఖైదీలుగా చేసి మొగల్ సేనాని బహదూర్ ఖాన్ ఆగ్రా పంపినాడు. ఇస్లాం మతం స్వీకరించనందువల్ల షాజహాన్ వారందరినీ ఖైదు చేశాడు

**8.1.8.7. రాజ్యవిస్తీర్ణము**

షాజహాన్ చేసిన అనేక యుద్ధాలవల్ల మొగల్ సామ్రాజ్యం బాగా విస్తరించింది అహమ్మద్ నగర్ రాజ్యం నామరూపాలు లేకుండా పోయింది. బీజాపూర్ రాజ్యం శల్యావశిష్టదశలోకి వచ్చింది. గోల్కొండ రాజ్యం మొగల్ అధికారానికి లొంగిపోయింది. వాయవ్యదిశలో కాందహారును కోల్పోయినా మధ్య ఆసియాలో ఆక్సస్ నది వరకు షాజహాన్ తన ప్రాబల్యాన్ని స్థాపించాడు. దీనిని బట్టి చూస్తే దక్షిణాన బాలఘట్, కొంకణ తీరప్రాంతాలనుంచి ఉత్తరాన మధ్య ఆసియాలోని ఆక్సస్ నదీ తీరం వరకు, హిమాలయ పర్వత పాదమంతా తూర్పున హుగ్లీ వరకు షాజహాన్ రాజ్యం విస్తరించి ఉన్నదని తెలుస్తుంది

**8.1.9. అంతిమదశ**:

షాజహాన్ జీవితం చివరికాలంలో (1657-59) అంతర్యుద్ధంతో, చెరసాల జీవితంతో(1659-1666) నిండిపోయింది. 1657లో షాజహాన్ అస్వస్థుడయినాడు న్యాయంగా రాజ్యం పెద్దకుమారుడైన దారాకు

సంక్రమించవలె. దారా అన్ని విధాల అర్హత కలవాడు. అందరి అనుమతి అంగీకారం గలవాడు. అందుకే ఇతనిని రాజధానిలో ఉంచుకుని మిగిలిన కుమారులలో షాషుజాను బెంగాల్లో నూమురాద్ బక్ష్ ని గుజరాతులోనూ, ఔరంగజేబును దక్కనులోనూ చక్రవర్తి నియమించాడు. దారా అంటే ఔరంగజేబుకు బొత్తిగా పడదు. అందుచేత సింహాసనానికి ప్రయత్నించమని షాషుజా, మురాద్ లను ఉసికొల్పినాడు. వీరు ముగ్గురు కలసి సమూఘల్ అనేచోట దారాను ఓడించి దేశభ్రష్టుని చేశారు దారా పారిపోగానే షాషుజా, మురాద్ లను ఔరంగజేబు చంపివేసినాడు. దారాను వెంటాడి హతమార్చారు. ఢిల్లీని ఆక్రమించి, దారా పక్షపాతి కావటం చేత తండ్రిని బంధించి ఆగ్రాకోటలో ఖైదీగా ఉంచినాడు. పెద్దకుమార్తె జహనారా సేవతో విలపిస్తూ 1666లో షాజహాన్ మరణించాడు.

**2. షాజహాన్ కాలం విశిష్టత (మొగల్ స్వర్ణయుగం):**

**8.2.1. పరిచయం**:

షాజహాన్ పాలనాకాలంలో మొగల్ సామ్రాజ్యలక్ష్మి ప్రౌఢ వయస్కు అయి సుసంపన్నమయి సర్వాలంకార శోభితమయి పరాకాష్టనందుకొన్నది. అక్బర్ చేసిన పాలనా సంస్కరణలు షాజహాన్ పాలనాకాలంనాటికి బలంగా వేళ్ళు వేసుకున్నాయి. రాజ్యవిస్తీర్ణంలోనేగాక షాజహాన్ పరిపాలనా విషయంలోనూ, ప్రజోపయోగమైన కార్యక్రమాలలోను, సాహిత్యరంగంలోను, లలితకళల్లో ను ప్రత్యేక శ్రద్ధ వహించాడు చక్రవర్తి విధినిర్వహణ ఉద్యోగ విధినిర్వహణ అనేవి సామాన్య దినచర్యలుగా అలవడిపోయాయి. రాజు దైవాంశ సంభూతుడు అనే నమ్మకం ప్రతివారిలో గాఢంగా నిలిచిపోయింది. తరతరాలుగా కూడబెట్టిన సంపదను షాజహాన్ సామ్రాజ్యాభివృద్ధికి కళాపోషణకు, సాహిత్య పోషణకు ఖర్చు చేశాడు. తన ప్రియతమ భార్య ముంతాజ్ బేగంను చిరంజీవిని చేయడానికి తాజ్ మహలును నిర్మించిన అమరప్రేమికుడు షాజహాన్. ఆమెకన్నా మిన్న అయిన తన సామ్రాజ్యలక్ష్మిని అలంకరించడానికి అనేక అద్భుత భవనాలను కట్టించాడు న్యాయపాలనలో ప్రజల కష్టసుఖాలను విచారించడంలో షాజహాన్ ఎంతో సేవ చేశాడు. కానీ ప్రభుత్వాధికారులు స్వార్ధంవల్ల, అధిక సైనిక వ్యయం వల్ల, షాజహాన్ చేపట్టిన భవన నిర్మాణాల వల్ల ప్రభుత్వఖజానాపై భారం అధికమైనది. సామాన్యప్రజలు అధికమైన పన్నుల భారం మోయవలసివచ్చింది. రాష్ట్ర పాలకుల స్వార్ధ నియంతృత్వ విధానాలవల్ల సామాన్య ప్రజలు అనేక కష్టాలకు గురి అయ్యారు. అయినప్పటికీ ఈ కాలంలో జరిగిన భవన నిర్మాణములు, కళాపోషణ వివిధ రంగాలలో సాధించిన ప్రగతి, సామ్రాజ్య వైభవాన్ని పరాకాష్టకు చేర్చింది.

**8.2.2. పరిపాలన**:

షాజహాన్ సమర్ధుడైన పాలకుడు. దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడు. షాజహాన్ తిరుగుబాట్లను అణచివేసి సామ్రాజ్యంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంచేశాడు. పోర్చుగీసువారిని అణచివేశాడు. అహమ్మద్ నగర్ రాజ్యాన్ని ఆక్రమించి బీజాపూర్, గోల్కొండ పాలకుల నుంచి కప్పం వసూలు చేశాడు. రాజపుత్రులు విశ్వాసపాత్రులై మెలిగిరి. ఈ కాలంలో విదేశీ దాడుల బెడద లేదు. మన్సబ్ దార్ల జాత్-సవార్ల మధ్య ఉన్న అసమానత్వాన్ని తొలగించి ఈ పద్ధతిని కట్టుదిట్టం చేశాడు. ఉన్నతోద్యోగుల జీతాలు తగ్గించి ప్రభుత్వ ఖర్చు తగ్గించాడు న్యాయనిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాడు. 'ఇతడు రాజువలెగాక ప్రజలను తన కన్నబిడ్డలవలె భావించి పాలించాడు'. అని ఫ్రెంచి వర్తకుడు టావెర్నియర్ షాజహానును కొనియాడెను.

పై అంశాలన్నీ షాజహాన్ పాలనాకాలంలో కనబడే గొప్పతనాన్ని చాటుతున్నప్పటికీ అతని పాలనలో లోపాలు కూడా లేకపోలేదు. జాగీరులిచ్చే పద్ధతిని, భూమిశిస్తు వేలం వేసే పద్ధతిని షాజహాన్ ప్రవేశపెట్టినందువల్ల

రాష్ట్ర పాలకులు నియంతలై ప్రజలను పీడించేవారు.ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం పెచ్చు పెరిగి ప్రభుత్వం లోపభూయిష్టంగా తయారయింది. ఎ.ఎల్. శ్రీవాత్సవ పేర్కొన్నట్లు అక్బర్ కాలం నాటికంటే షాజహాన్ కాలంలో సైనికుల శక్తిసామర్థ్యాలు క్షీణించాయి కాందహారును తిరిగి జయించలేక పోవడం మొగల్ సైనిక దుర్బలత్వమునకు నిదర్శనము.

**8.2.3. ఆర్థికస్థితి**

షాజహాన్ పాలనా కాలంలో మొగల్ సామ్రాజ్యం సుభిక్షంగా ఉంది. వ్యవసాయదారుల సదుపాయానికి కాలువలు తవ్వించాడు. నీలిమందు వ్యాపారాన్ని ప్రభుత్వాధికారంలోకి తెచ్చినాడు. ప్రభుత్వాదాయం పెంచడానికి పన్నులను పెంచి, నజర్(బహుమతులు) పద్ధతిని ప్రవేశపెట్టినాడు 1630-31లో గుజరాత్, దక్కన్లలో క్షామం సంభవించినపుడు, క్షామ పరిస్థితిని ఎదుర్కోనడానికి షాజహాన్ అనేక పథకాలను ప్రవేశపెట్టా డు బుర్హాన్ పూర్, సూరత్, అహమ్మద్ నగర్ లో ఉచిత భోజనశాలలను తెరపించి షాజహాన్ క్షామపీడితులనుఆదుకొన్నాడు. శాశ్వతకరువు నివారణ పథకం కింద షాజహాన్ పంట కాలువల నిర్మాణం చేపట్టి అనేకమందికి పని కల్పించాడు 70 లక్షల రూపాయల శిస్తు ను మాఫీ చేయించాడు దేశంలో అనేక పరిశ్రమలు స్థాపించడం వల్ల ఉత్పత్తు లు పెరిగాయి. అగ్రాలో చాలా కార్ఖానాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో బంగారు పనివారు, రంగులుపేసేవారు, దర్జీలు, పాదరక్షలు తయారు చేసేవారు తమ తమ వృత్తు లలో నైపుణ్యం ప్రదర్శించారు దేశం మొత్తంలో బెంగాల్, గుజరాత్ లు అత్యంత సౌభాగ్యవంతమైనవి. వ్యాపారంలో పోర్చుగీసువారి ఆధిక్యాన్ని తగ్గించి ఇతర విదేశీయులతో వర్తక సంబంధాలు అభివృద్ధి చెందించాడు ఫలితంగా దేశానికి లాభం చేకూరింది. యూరప్, ఆసియా దేశాలతో వాణిజ్యంవల్ల రాజ్యానికి బాగా లాభం చేకూరింది. షాజహాన్ భవన నిర్మాణానికి ఎంతో వెచ్చించినా మొగల్ ఖజానాలో ఇంకా ఇరవై కోట్ల నిల్వ ఉందని ఫ్రెంచి యాత్రికుడు బెర్నియర్ రాశాడు.

చక్రవర్తి దర్బారు ఎంత కళకళలాడిన సామాన్య ప్రజల పరిస్థితి దుర్భరంగా ఉన్నదని విదేశీయాత్రికులు రాసారు. షాజహాన్ కళాభిమాన ఫలితంగా ప్రజలపై పన్నుల భారం ఎక్కువైంది. రైతులు, కార్మికులు నిర్విరామంగా కష్టపడి పనిచేసినా వారికి నిత్యావసర వస్తు వులు కూడా కరువయ్యేవని ఫ్రెంచి యాత్రికుడు బెర్నియర్ పేర్కొన్నాడు. షాజహాన్ ఆస్థానంలో ఉన్న అబ్దుల్ హమీద్ లాహోరీ కూడా ప్రజల దుస్థితిని గూర్చి రాశాడు ఈతని మాటల్లో "దారిద్ర్యము ఎంత ఉచ్చస్థితికి చేరుకొనినదనిన ఒకరికొకరు చంపుకుని తినుచుండిరి తల్లిదండ్రులు పుత్రవాత్సల్యమునకు బదులు అతని మాంసమును కోరుకొనేవారు". గుజరాత్, దక్కన్ లందు కరువు సంభవించినపుడు షాజహాన్ అనేక క్షామ నివారణోపాయాలు తీసుకున్నాడు. వేలకొలది ప్రజలు తిండి లేక మలమలమాడి చనిపోయారు. సామాన్యప్రజల దుర్భర స్థితిని గూర్చి మోర్లాండ్ పండితుడు రాస్తూ 'తమకు కట్టు గుడ్డలు లేని సాలీలు పరులకై బట్టలు నేసిరి రైతులు తమకు తిండిలేక బాధపడుతూ పట్టణ, నగర ప్రాంత ప్రజలకు పంటలు పండించిరి' అని తెలియజేశాడు.

**8.2.4 మత విధానము**:

షాజహాన్ సున్నీమతస్తు డు మతవిషయంలో ఇతడు అపుడపుడు కొంత పట్టుదలను చూపినాడు దక్కన్ సుల్తా నులు షియావారు కావడం చేత వారిని ద్వేషించాడు కాశీలో హిందూదేవాలయాలను నిర్మూలనం చేయించాడు. దేవాలయ నిర్మాణాన్ని నిషేధించాడు. పోర్చుగీసువారిపై ఉన్న ద్వేషంతో క్రైస్తవ మందిరాలను కూల్చివేశాడు. రాజకీయంగా తన అధికారానికి అడ్డు వచ్చినారని శిక్కులతో పోరాడినాడు స్వతస్సిద్ధంగా పరమత

ద్వేషి కాకపోయినా తరువాతి కాలంలో వచ్చిన పరమత ద్వేష సిద్ధాంతాలకు షాజహాన్ బీజం వేసినాడని చాలామంది అభిప్రాయం.

**8.2.5. సాహిత్య, సంగీత చిత్రలేఖనాలు**:

సాహితీరంగంలో షాజహాన్ పాలనను ఇంగ్లాండ్ కు చెందిన ఎలిజబెత్ యుగంతో పోలుస్తారు షాజహాన్ హిందూ, ముస్లిం కవులను సమానంగా ఆదరించాడు ఇతని ఆస్థానాన్ని పారశీక హిందీ, సంస్కృతాలలో ప్రసిద్ధులైన అనేకమంది కవులు పండితులు అలంకరించారు. సంస్కృత కవి జగన్నాధ పండితుడు ఇతని ఆస్థానకవి. ఇతడు తెలంగాణాకు చెందినవాడంటారు. 'రసగంగాధర' అనే అలంకార శాస్త్రగ్రంధం, గంగానదిని స్తుతిస్తూ రాసిన 'గంగాలహరి' ఇతడి మహాకావ్యాలు. హిందీ, సంస్కృత పండితుడైన ఆచార్య సరస్వతి, 'మహాకవి రాయ్' అనే బిరుదును సంపాదించుకున్న సుందర్ దాస్, ప్రముఖ హిందీ కవి చింతామణి సాహిత్య సౌరభాలను వెదజల్లారు. షాజహాన్ పెద్ద కుమారుడు దారాషికో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పండితుడు ఇతని ఆధ్వర్యంలో ఉపనిషత్తులు భగవద్గీత రామాయణం పారశీక భాషల్లో కి అనువదింపబడ్డాయి దారాషికో రాసిన 'మహ సముద్ర సంగమం' హిందూ, ముస్లిం సంస్కృతుల సంగమం అబ్దుల్ హమీద్ లహరి ఇనాయత్ ఖాన్లు షాజహాన్ ఆస్థాన చరిత్రకారులు. విద్యావ్యాప్తికై షాజహాన్ ఢిల్లీలో ఒక పెద్ద కళాశాలను తెరిపించాడు ఈ కాలం హిందూస్థానీ సంగీతము గాత్రంలో, వాద్యంలో కూడా ఉన్నత స్థాయినందుకొన్నది. జగన్నాధ్, జనార్ధన భట్టు షాజహాన్ ఆస్థాన గాయకులు. జహంగీరువలె కాకపోయినా షాజహాన్ కొంతవరకు చిత్రలేఖనం కూడా ఆదరించాడు.

**8.2.6. వాస్తు శిల్పకళ**

షాజహాన్ గొప్ప భవననిర్మాత. ఈ విషయంలో ఇతని పాలనాకాలాన్ని రోమన్ చక్రవర్తి అగస్టస్ కాలంతో పోల్చడం జరుగుతుంది. ఢిల్లీ, ఆగ్రా, కాబూల్ లో షాజహాన్ కాలానికి చెందిన, కట్టడాలు, సౌందర్యానికి, కళావైశిష్ట్యానికి నిదర్శనాలుగా నిలిచాయి. షాజహాన్నిర్మించిన నిర్మాణాలలో ముఖ్యమైనవి ఢిల్లీలోని ఎర్రకోట. ఆగ్రా నివాసయోగ్యంగా లేదని షాజహానాబాద్ అనే పేరుతో నూతన రాజధాని నగరాన్ని నిర్మింపజేశాడు. ఇదే ప్రస్తుత పాతఢిల్లీ. దీని నిర్మాణం 1639లో ప్రారంభమై 1648లో పూర్తి అయింది. షాజహాన్ నిర్మాణాలలో ఢిల్లీలోని ఎర్రకోట, అందులోని దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, జామామజ్జిద్, ఆగ్రాలోని తాజ్ మహల్ ప్రధానమైనవి. ఇంకా ఆగ్రాకోటలోని ముసల్మాన్ బుర్జు, మోతీమసీదు, జామే మసీదులు అత్యంత సుందర నిర్మాణాలు, అజ్మీర్లో కూడా షాజహాన్ ఎన్నో పాలరాతి భవనాలు నిర్మించాడు. షాజహాన్ కట్టిన నిర్మాణాల్లో పాలరాయి ఎర్రరాళ్లను విరివిగా వాడారు.

షాజహాన్ నిర్మించిన దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్ ప్రపంచంలోని అత్యుత్తమ నిర్మాణాలుగా పేర్కొనవచ్చు. గోడలపై అద్దాలు పొదిగిన పనితనం లోకప్పులోని చిత్రలేఖనం సౌందర్యాన్ని పరాకాష్టకు చేర్చాయి. దివాన్-ఇ-ఖాన్ లోని ఒక కుడ్యంపై కిందిప్రస్తుతి కన్పిస్తుంది

భూమిపై స్వర్గమనేది ఉంటే
ఇదే అది, ఇది, ఇదే అది.

షాజహాన్ నిర్మాణాలలో తలమానికమైంది ఆగ్రాలో యమునానది ఒడ్డున తన పట్టమహిషి ముంతాజ్ బేగం సంస్మరణార్థం నిర్మించిన తాజ్ మహల్. ఇది ప్రపంచ అద్భుత కట్టడాలలో ఒకటిగా భావిస్తారు దీన్ని నిర్మించడానికి షాజహాన్ పర్షియా, అరేబియా, టర్కీదేశాలనుంచి కళాకారులను పిలిపించాడు. ఉస్తాద్ ఇసా దీని నిర్మాణంలో ప్రధాన

భూమిక నిర్వహించిన వాస్తు శిల్పి దీని నిర్మాణానికి ఇరవైరెండు సంవత్సరాలు పట్టింది నాల్గు న్నర మిలియన్ పౌనులు ఖర్చయింది. తెల్లని పాలరాతితో సజీవ కళ ఉట్టిపడే చిత్రాలతో, విశిష్ట శిల్ప కళాసౌభాగ్యంతో చక్కటి పనితనంతో చక్రవర్తి ప్రేమానురాగ చిహ్నంగా నిలిచిపోయింది తాజ్ మహల్. దీన్ని పవిత్ర ప్రేమకు, చక్రవర్తి వైభవానికి నిలిచిన సజీవ శిల్పం అనవచ్చు.

షాజహాన్ కళాపిపాసకు మరోమచ్చుతునక మయూర సింహాసనం. దానిలోని కోహినూర్ వజ్రం ప్రపంచఖ్యాతి సంతరించుకున్నది. మయూర సింహాసనం పొడవు 2.96 మీటర్లు, వెడల్పు 2.28 మీటర్లు, ఎత్తు 5.56 మీటర్లు. బంగారంతో నిర్మించిన దీని పైభాగాన్ని రత్నాలతో పొదిగినారు. దీనిని ఎక్కడానికి మణిఖచితమయూరాలు వున్నాయి. 86 లక్షల ఖరీదు చేసే నవరత్నాలు, లక్షతులాల బంగారం దానికోసం ఖర్చుపెట్టినాడు. ఇది పూర్తి కావడానికి సరిగ్గా ఏడు సంవత్సరాలు పట్టింది

**8.2.7 ప్రశంస**:

అక్బర్ ప్రజల భయభక్తులను జహంగీర్ వారిప్రేమానురాగాలను పొందితే, షాజహాన్ వారి ప్రశంసలను పొందినాడు. అక్బరువలె సామ్రాజ్య విస్తీర్ణము సామ్రాజ్య శ్రేయస్సుకు, ప్రజారక్షణకు హేతువుగా భావించక కేవలం తన వ్యక్తిగత ఔన్నత్యానికే సూచనగా పరిగణించాడు. రాజ్యంకోసం రాజు అనికాక రాజుకోసం రాజ్యం అని భ్రమించాడు. అక్బర్ ఔదార్యము, మతరహిత తత్వము ఇతని కలవడలేదు. అందుకే ఇతని పాలనా పద్ధతులలో, రాజకీయ సంఘటనల్లో అభ్యుదయ భావాలు కనిపించినా సంకుచితత్వంకూడా కనిపిస్తుంది చెడు అలవాట్లకు లోనుగాక నిగ్రహాన్ని నిలబెట్టుకోగల మనఃకారిన్యం ఇతని చేతలలోను శిక్షాస్మృతిలోను ప్రకటితమవుతుంది. తన 34వ ఏట మొదటిసారిగా తండ్రి బలవంతం మీద మద్యం రుచిచూసాడు. ఇతని కాలంలో శిక్షలు కఠినంగా ఉన్నాయని విదేశీ యాత్రికులు వ్రాసారు. రాజ్యాంగ వ్యాసాంగం అంటే ఇతనికి చాలా ప్రీతి. ఇరుగుపొరుగు దేశాలతో దౌత్యసంబంధాలను నెలకొల్పినాడు. పర్షియా, మధ్య ఆసియా, దక్కన్ సుల్తానులతో రాయబారాలను ఇచ్చిపుచ్చుకొన్నాడు రాజపుత్రులతో మైత్రి నిలబెట్టుకొన్నాడు. పోర్చుగీసు వారి ప్రాబల్యాన్ని అణచివేసి ఐరోపావారినందరిని సమానస్థాయిలో నిలబెట్టినాడు సాదుల్లా ఖాన్ వంటి మేధావులను మహాబత్ ఖాన్ వంటి వీరులను గౌరవించాడు. మిత్రులకు సహాయం చేసినా శక్తి సామర్థ్యాల విలువను మరచిపోలేదు. మనిషిగా షాజహాన్ మేటి, మమతకు పుట్టినిల్లు భార్యా బిడ్డలను ఎంతో ప్రేమగా చూసినాడు. అన్ని విలాసాలు, అధికారాలు చేతిలో ఉన్నా తన ఏకపత్నీ వ్రతం నిలబెట్టుకున్న ధీరోదాత్తుడు భార్య వినియోగాన్ని భరించలేక, అద్భుత నిర్మాణాలలో ఒకటిగా గణుతికెక్కిన తాజ్ మహల్ ను సృష్టించిన కళాప్రియుడు. చక్రవర్తి, దర్బారు, రాజధాని ఇంతగా కళకళలాడినా ప్రజల జీవితాలు మాత్రం రాజదర్బారువలె ప్రకాశించలేదు. రాజాదాయాన్ని వృద్ధిచేయడానికి వేసిన పన్నులు, నజర్లు, క్షామాలు ప్రజలను పీల్చిపిప్పిచేసినాయని విదేశీయాత్రికులు వ్రాసినారు.

**8.3 నమూనా ప్రశ్నలు:**

1) షాజహాన్ తొలిజీవితంపై ఒక వ్యాసం వ్రాయుము

2) షాజహాన్ జరిపిన దండయాత్రలు వివరింపుము.

3) షాజహాన్ కాలం నాటిమొఘల్ సామ్రాజ్య వైభవమునువివరింపుము.

**8.4 చదువదగిన గ్రంథాలు:**


1. Sir Richard Burn(ed): The Cambridge History of India Vol.4, The Mughal period.
2. S.M. Edwards and H.Z.O. Garett: Mughal Rule in India.
3. Irfan Habib: Atlas of the Mughal Empire.
4. Sir Wolselay Haig: The Cambridge History of India. Vol 3.
5. William Irvine: The Army of the Indian Mughals
6. R.C. Majumdar: The Mughal Empire.
7. Majumdar, Ray Choudhary and Datta: An Advanced History of India.
8. W.H. Moreland: India at the Death of Akbar; From Akbar to Aurangzeb
9. I.H. Qureshi: Administration of the Mughal Empire.
10. Percy Brown: Indian architecture (Islamic period)
11. M. Roy Choudhary: The Din-i-ilahi
12. P. Saran: The Provincial Government of Mughal.
13. J.N. Sankar: Mughal Administration; Studies in Mughal India.
14. S.R.Sarma: Religious Policy of the Mughal Emperors.
15. N.A. Siddiqi: Land Revenue Administration under the Mughals.
16. V.A. Smith: Akbar; the Great Mughal
17. A.L.Srivastava: The Mughal Empire
18. A.L.Srivastava: Akbar, the Great Mughal
19. R.P.Tripathi: Some aspects of Muslim Administration; Rise and fall of the Mughal Empire.
20. G. Watt: Indian Art at Delhi.


**డా. వి.కె.మోహన్**

**పాఠం - 9**

# ఔరంగజేబు- దక్కన్ విధానము - రాజపుత్రవిధానము

**9.0. లక్ష్యం:**

షాజహాన్ కాలంలో జరిగిన వారసత్వ యుద్ధం, ఔరంగజేబ్ మతవిధానం, రాజపుత్ర విధానం, దక్కన్ విధానం, దండయాత్రలు మొదలగు వివరాలు గురించి తెలియజేయడమే ఈ పాఠం లక్ష్యం.

**విషయక్రమం:**


9.1. ఆధారాలు

9.2. పరిచయం

9.3. తొలి జీవితం

9.4. పరిపాలనానుభవం

9.5. వారసత్వయుద్ధం

9.5.1. దారాషికో

9.5.2. షాషుజా

9.5.3. ఔరంగజేబ్

9.5.4. మురాద్ బక్ష్

9.6. పట్టాభిషేకం

**9.7. మతవిధానము**

9.7.1. పరిచయం

9.7.2. పరిశుద్ధశాసనాలు

9.7.3. ఆర్ధిక, సాంఘిక ఆంక్షలు

9.7.4. ఫలితాలు

9.7.4.1. జాట్లు

9.7.4.2. సత్నామీలు

9.7.4.3. శిక్కులు

9.7.4.4. బుందేలులు

**9.7.5. రాజపుత్రవిధానం**

9.7.5.1. మార్వార్

9.7.5.2. మేవాడ్

9.7.5.3. అక్బర్ రాకుమారుని తిరుగుబాటు

9.7.5.4. ఫలితాలు

9.7.6. దక్కన్ విధానం

9.7.6.1. మహారాష్ట్రులు

9.7.6.2. దక్కన్ సుల్తానులు

9.7.6.2.1. బీజాపూర్ అక్రమణ

9.7.6.2.21 గోల్కొండ రాజ్యపతనము

9.7.6.2.3. దక్కన్ దండయాత్ర ఫలితాలు

9.8. దండయాత్రలు

9.8.1. అస్సాం అక్రమణ

9.3.2. చిటగాంగ్ ఆక్రమణ

9.8.3. వాయవ్య సరిహద్దు ప్రాంతం

9.8.4. ఆంగ్లేయులు

9.9. దౌత్యసంబంధాలు

9.10. రాజ్యవిస్తీర్ణము

9.11. పరిపాలనా పరిస్థితులు

9.12. ఘనత

9.13. నమూనా ప్రశ్నలు

9.14. చదువదగిన గ్రంథాలు

**9.1. ఆధారాలు**:

ఔరంగజేబ్ చరిత్రను తెలియజేసే ఆధారాలలో ప్రసిద్ధమైనది మీర్జా మహమ్మద్ కాజిమ్ రచించిన 'అలంగీర్-నామా' మహమ్మద్ సౌకీ ముస్థయిద్ రాసిన 'మ-ఆసిక్-ఇ-ఆలంగీరీ', అఖిల్ ఖాన్ రాజీరచన 'జఫర్-నామా-ఇ-ఆలంగీరీ', హకీరీ వ్రాసిన 'ఔరంగజేబ్ నామా', ఖాఫీఖాన్ 'ముస్తఖాబ్ ఉల్ బటాబ్', భీమసేనుని 'నుస్థ-ఇ-దిల్కూషా', ఈశ్వరదాసు రచన 'ఫతూహాత్-ఇ-అలంగీరీ', టాడ్ రచన 'రాజస్థాన్కాలక్రమ చరిత్ర, అవశేషాలు' మొదలగునవి.

**9.2. పరిచయము:**

ఘనతమహించిన మొగల్ చక్రవర్తులలో ఆఖరివాడైన ఔరంగజేబు భారతదేశాన్ని సంపూర్ణంగా మొగల్ సార్వభౌమాధికారం కిందికి తెచ్చాడు. ఇతని చరిత్ర భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమయిన ఘట్టమని, ఔరంగజేబ్ చరిత్ర అంటే ఆ కాలపు భారతదేశ చరిత్రేనని ఇతని జీవిత చరిత్ర వ్రాసిన జె.ఎన్. సర్కార్ వర్ణించాడు. ఇతడు భారతదేశాన్ని ఇస్లాం దేశంగా మార్చడానికి నిశ్చయించాడు ఫలితంగా అనేక తిరుగుబాట్లు జరిగి మొగల్ రాజ్యపునాదులను కుదిపివేసింది. ఇతడు అనుసరించిన దక్కన్ విధానం వల్ల ధననష్టం, ప్రాణనష్టం, జరిగింది. రాజపుత్రులతో వైరము ఇతని రాజకీయ అవజ్ఞతకు నిదర్శనము.

**9.3. తొలిజీవితము**:

మొహిఉద్దీన్ మహమ్మద్ ఔరంగజేబ్ క్రీ.శ.1618 లో తనతండ్రి షాజహాన్ తిరుగుబాటు సందర్భంలో ఉజ్జయినికి దగ్గరలో ఉన్న దోహర్ అనేచోట జన్మించాడు. జహంగీర్ తో అంగీకారానికి వచ్చిన షాజహాన్ తన పిల్లనందరినీ తన ప్రవర్తనకు రుజువుగా నూర్జహాన్ సంరక్షణలో ఉంచవలసి వచ్చింది. అందువల్ల పసితనంలో తల్లితండ్రుల ప్రేమను, శ్రద్ధా సక్తులను ఔరంగజేబు పొందలేకపోయాడు సరి అయిన విధ్యాభ్యాసం కూడా చేయలేక పోయినాడు. నూర్జహాన్ బంధంనుంచి విముక్తి కలిగిన తరువాత సైనిక శిక్షణలో నైపుణ్యాన్ని పొందాడు. ఖురాను

కంఠస్థం చేసాడు. అరబ్బీ, పారశీక, తుర్కీ, హిందీ భాషలను నేర్చుకొన్నా అరబ్బీకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చినాడు. చిత్రలేఖనమున్నా, ఇతర లలితకళలన్నా తిరస్కారభావం కనబరచినాడు.

**9.4. పరిపాలనానుభవం**:

షాజహాన్ కాలంలోనే ఔరంగజేబ్ అనేక ఉన్నతపదవులను అలంకరించి చాలా సమర్థుడని పేరుపొందినాడు. సుధాకర్, సూరత్ సుందర్ అనేపేర్లు గల ఏనుగులలో జరిగి పోటీలలో ఇతడు ప్రదర్శించిన ధైర్యానికి బహదూర్ అనే బిరుదు పొందాడు. 1634 లో తొలిసారిగా 10వేల జాత్, 4వేల సవార్ కల మనసబ్ దారీని పొందాడు. 1636-1644 మధ్యకాలంలో ఒకసారి, 1652-1658 మధ్యకాలంలో రెండోసారి దక్కనులో గవర్నరుగా పనిచేసినాడు. 1645 మొదలు 1647 వరకు గుజరాతులో, 1648 నుంచి 1652 వరకు ముల్తానులో గవర్నర్ పదవి నిర్వహించాడు. తండ్రి కాలంలో జరిగిన దక్కన్, కాందహార్, మధ్యఆసియా యుద్ధాలలో ఇతడు సేనాధిపత్యం నెరపినాడు.

**9.5. వారసత్వయుద్ధం**:

మొగల్ వంశంలో జరిగిన వారసత్వయుద్ధాలన్నింటిలో షాజహాన్ కాలంలో జరిగిన వారసత్వయుద్ధం అతి భయంకరమైనది, ఎంతో ముఖ్యమైనది. అంతకుముందు మొదటిసారిగా జహంగీర్ మరణానంతరం షహ్రియార్ షాజహాన్ల మధ్య మొగల్ సింహాసనం కొరకు వారసత్వయుద్ధం జరిగింది. షాజహాన్ కాలంలో జరిగిన వారసత్వ యుద్ధం వల్ల ఆర్థిక పరిస్థితులు బాగా దెబ్బతిన్నాయి దేశంలో కల్లోలిత పరిస్థితులేర్పడ్డాయివర్తక వ్యాపారాలు, పరిశ్రమలు, ఉత్పత్తులు క్షీణించాయి యుద్ధకాలంలో రైతుల పంటలను సైనికులు నాశనం చేశారు. అందువల్ల ఈ వారసత్వ యుద్ధ వివరాల గురించి ఇక్కడ తెలుసుకోవడం అవసరం.

షాజహాన్, ముంతాజ్ బేగంలకు గలిగిన 14మంది సంతానం లో జీవించినవారు ధారాషికో, షాషుజా, ఔరంగజేబ్, మురాద్ బక్ష్ అనే నలుగురు కుమారులు, జహనారా, రోషనారా, గౌహర్అరా అనే ముగ్గురు కుమార్తెలు కుమారులలో పెద్దవాడు దారా. అందరిలో పెద్దది జహనారా. షాజహాన్ తన రాజ్యాన్ని నలుగురు కుమారులకు పంచి, దారాకు యువరాజాధికారాన్ని ఇచ్చినాడు. అయినప్పటికీ చక్రవర్తి షాజహాన్ 1657 లో మంచం పట్టగానే ద్వేషాసూయలతో నిండిన ఈ ఏకో సోదరులు శత్రువుల వలె ప్రవర్తించారు. సింహాసనం కోసం వీరు కలహించారు. అందుచేత వీరి జీవిత విశేషాలను తెలుసుకోవడం అవసరం.

**9.5.1 దారాషికో**:

దారాషికో 1614 లో అజ్మీర్ లో జన్మించాడు. సంభాషణలో నమ్రత, చాతుర్యాలు కలవాడు. ఉదారస్వభావుడు, మతసహనశీలుడు. పుట్టుకచే ముస్లిం అయినా క్రైస్తవులలో క్రైస్తవుడుగా హిందువులలో హిందువుగా వ్యవహరించేవాడు. చదువు సంస్కారాలను పుణికి పుట్టించుకొని పాండిత్యాన్ని పండితులను పోషించాడు. షాజహాన్ హిందువుల పట్ల సమరసభావం చూపించలేకపోయినా దారా మాత్రం హిందూపండితులను గౌరవించి అనేక సంస్కృత గ్రంథాలను పారశీకంలోనికి, అరబ్బీలోనికి తర్జుమా చేయించాడు. కాబుల్, ముల్తాన్ ప్రాంతాలను కేటాయించినా ఇతడు రాజధానిలోనే ఉండి, తండ్రి పక్కన మరొక సింహాసనం పై కూర్చొని పరిపాలన చేసినాడని బెర్నియర్ రాసాడు. కాందహార్, దక్కన్ యుద్ధాలలో ఇతడు సేనాధిపత్యం వహించాడు.

తండ్రి షాజహాన్ అస్వస్థతలో ఉన్నాడని తెలియగానే స్వాతంత్ర్యం ప్రకటించి రాజధానిపై దండెత్తి వస్తున్న సోదరులను అడ్డగించడానికి దారా పెద్ద ప్రయత్నం చేసాడు. దక్కన్, గుజరాతుల నుంచి వస్తున్న ఔరంగజేబ్

మురాద్ లను ఎదిరించడానికి మహారాజా జస్వంత్ సింగ్, ఖాసింఖాన్ లను బెంగాల్ నుంచి వస్తు న్న షుజాను ఎదుర్కొనడానికి తన పెద్ద కుమారుడయిన సిలేమాన్ షికోను పంపాడు. ధర్మాత్ అనేచోట 1658లో జరిగిన యుద్ధంలో జస్వంత్ సింగ్ పరాజయం పొందాడు. ఔరంగజేబ్ సేనలు త్వరత్వరగా సమూఘర్ అనే ప్రదేశంలో చేరినాయి. దారా 50,000 మంది సైనికులతో ఔరంగజేబు ను ఎదిరించి పరాజయం చెంది ఆగ్రా దారి పట్టినాడు దారా ఆగ్రాకు తరువాత అచటనుండి ఢిల్లీ చేరి తన కుటుంబంతో సహా లాహోర్ పారిపోయాడు. కాని లాహోర్ గవర్నర్ సహకరించనందువల్ల గుజరాత్ కు అక్కడినుంచి అజ్మీర్ దాకా వెళ్ళి మళ్ళీ తిరిగి వచ్చి ఆఫ్ఘనిస్థాన్ వైపు మళ్లినాడు. దాదర్ అనేచోట బెలూచీ నాయకుడు మాలిక్ వన్ వద్ద విశ్రాంతి కోసం నిలచినాడు. ఇక్కడే అతని భార్య నాదీరా మరణించినది. భార్యావియోగంతో కుమిలిపోతున్న దారాను మాలిక్ వన్ 1659 లో ఔరంగజేబ్ సైనికులకు అప్పగించాడు. ఔరంగజేబ్ దారాను ఒక మురికి ఏనుగు పై ఎక్కించి పుర వీధులపై ఊరేగించి, ఇస్లాం మతాధికారులు న్యాయాధిపతుల సమక్షంలో విచారణ చేయించి ఖురాన్ సూత్రాలకు వ్యతిరేకంగా వ్యవహరించాడనే నేరంపై మరణదండన విధించాడు. దారా మరణదండన వేళ "వేలాది ప్రజలు, స్త్రీలు పురుషులు, వృద్ధులు బాలురు గుమిగూడినారని అందులో వెక్కి వెక్కి ఏడ్వనివారు లేరని" బెర్నియర్ రాసాడు. కుమారుడయిన సులేమాన్ షికోను కూడా బంధించి తెచ్చి గ్వాలియర్ కోటలో ఉంచి క్రమక్రమంగా అతని ప్రాణాలు తీయించాడు.

**9.5.2 షాషుజా**:

షాజహాన్ రెండో కుమారుడైన షాషుజా క్రీ.శ.1616 లో అజ్మీర్ లో జన్మించాడు. చాలా తెలివైనవాడు. ధైర్యానికి లోపం లేనివాడు. అవసరమయితే కార్యదీక్ష, పట్టుదల చూపగలవాడు కానీ భోగలాలసుడు. దర్బారులో చాలామంది పర్షియన్ వారు కావడం చేత పారశీకభాషను ఆదరించి, షియా మతాన్ని సహించి చాలామంది ఉద్యోగుల మద్దతును సంపాదించుకొన్నాడు. బెంగాలుకు వెళ్ళిన తరువాత వ్యసనాలకు బాగా గురై పరిపాలన త్యజించాడు.

తండ్రి షాజహాన్ అస్వస్థుడయినాడని తెలియగానే షాషుజా రాజమహల్ లో తనను చక్రవర్తిగా ప్రకటించుకొని రాజధాని వైపు సాగినాడు. కాని బహదూర్పూర్ దగ్గర సులేమాన్ చేతిలో ఓడినాడు. అయితే ధర్మాత్ యుద్ధ ఫలితం తెలియగానే మళ్ళీ ఢిల్లీకి పయనమయినాడు. ఔరంగజేబు మాటలు విశ్వసించి అతనితో కలిపినాడు. కానీ ఢిల్లీని ఆక్రమించుకోగానే ఔరంగజేబ్ ఇతనిని అడ్డగించడానికి సేనలను పంపాడు. వీరి చేతిలో 1659 లో ఉత్తరప్రదేశ్ లోని ఖజూహ్ అనే గ్రామం దగ్గర షాషుజా ఓడి పారిపోయినాడు. ఔరంగజేబు సేనలు వెంబడిస్తే బర్మాలోని అరకాన్ వరకు పారిపోయినాడు. ఇచటనే పాత శత్రువుల చేతిలో చిక్కి షాషుజామరణించినాడు.

**9.5.3ఔరంగజేబ్**:

షాజహాన్ మూడవ కుమారుడయిన ఔరంగజేబ్ సవతి నాయనమ్మ కఠినమైన చూపులలో పెరిగినాడు. ఇతనికి రోష్నారా పట్లతప్ప ఇతర సోదరీసోదరుల పట్ల ఎటువంటి ప్రేమ లేదు. ఖురాన్ ను కంఠస్థం చేసి అందులోని సూత్రాలను తు.చ. తప్పక అనుసరించి ఇతను క్రమంగా ఇస్లాం మత వ్యాప్తి కి ప్రేరితుడయినాడు ఈ కారణం చేత కళాప్రియుడయిన తండ్రి అన్నా, మతసహనశీలి, విశాలహృదయుడు అయిన దారా అన్నా, ఔరంగజేబుకు సదభిప్రాయం లేదు. చెప్పుకోదగ్గ బల పరాక్రమాలు లేనివారు కావడం చేత షుజా, మురాద్ లను ఇతడు ఈసడించినాడు.

తండ్రి షాజహాన్ అనారోగ్యంగా ఉన్నాడని వినగానే ఔరంగజేబు ఎటువంటి మనోభావాలను వ్యక్తం చేయలేదు. హిందూ మతాభిమాని కాబట్టి రాచరికానికి అనర్హుడని తనకు ఇహలోక సుఖాలపై ఇచ్ఛలేదని, మురాద్ తగిన వాడని మురాదు, షుజా తగినవాడని షుజాకి ఒకరికి తెలియకుండా ఒకరికి ఉత్తరాలు రాసినాడు తాను సైన్యంతో వచ్చి వారికి సహాయం చేస్తానని మురాదు గుజరాతు నుంచి షుజాను బెంగాలు నుంచి రమ్మని వ్రాసినాడు. తీరా వారు తనని చేరవచ్చేసరికి వారిని ఓడించి వారి సైన్యాన్ని తన సైన్యంలో కలుపుకొని అధికారాన్ని తన హస్తగతం చేసుకొన్నాడు. ధర్మాత్ యుద్ధవిజయం సైనికుడుగా ఇతని ప్రతిష్ఠను మరింత హెచ్చు చేసింది. తన విజయానికి చిహ్నంగా ధర్మాత్ వద్ద ఫతేబాద్ అనే నగరాన్ని నిర్మించాడు. తరువాత జరిగిన సమూఘర్ యుద్ధంలో కూడా ఔరంగజేబ్ విజయం సాధించాడు. దారా కంటే యుద్ధతంత్రంలో ఔరంగజేబ్ గొప్ప నేర్పరి, వీరుడు. దారా సేనలకంటే ఔరంగజేబ్ సేనలు సుశిక్షితమైనవి. సింహాసనాన్ని ఆశించిన దారా తగిన సన్నాహాలు చేయలేదు. తనకెటువంటి ఆశలేదని చెబుతూనే ఔరంగజేబు మొదటినుంచి సన్నాహాలను చేకూర్చినాడు. ఎప్పటికప్పుడు రోష్ నారా వల్ల రాజధాని వార్తలను తెలుసుకుంటూ ఉండేవాడు. ధర్మాత్, సమూఘర్ యుద్ధ ఫలితాలు ముఖ్యమయినవి.

**9.5.4మురాద్ బక్ష్**:

షాజహాన్ కుమారులలో మురాద్ ఆఖరివాడు. ఇతను 1624లో రోహటాసఘర్ లో జన్మించాడు. తెలివితేటలలో, ధైర్యంలో లోపం లేకపోయినా వివేకం, వివేచనం, ఇంగితజ్ఞానం ఇతనికి తక్కువ ఇతను విషయలోలుడు, అసమర్థుడు, రాజకీయాలంటే సరిపడవు. తండ్రి అస్వస్థతను గురించి వినగానే స్వాతంత్ర్యం ప్రకటించాడు. అతనిలో ఏ రహస్యం దాగదు. ధర్మాత్ యుద్ధంలో గొప్ప సాహసాన్ని ప్రదర్శించాడు. ఔరంగజేబ్ చేసిన పని గ్రహించి సొంత సైన్యం కూర్చుకొని స్వాతంత్ర్యం ప్రకటించాలని తలచినా మధురలో అన్న ఇచ్చిన విందారగించి తాగి మత్తులో ఉండగా ఇతనిని ఔరంగజేబ్ సైనికులు బంధించారు 1661 లో ఔరంగజేబ్ ఇతనిని చంపించినాడు.

**9.6. పట్టాభిషేకం**

ధర్మాత్, సమూఘర్ యుద్ధాలలో విజయం సాధించిన ఔరంగజేబ్ ఆగ్రా వెళ్లి తండ్రి షాజహానును బంధించి అక్కడినుంచి ఢిల్లీ చేరాడు. లాంఛనప్రాయంగా అధికార స్వీకారచిహ్నంగా 1658లో ఔరంగజేబ్ తన మొదటి పట్టాభిషేకం చేసుకున్నాడు శత్రువులను పూర్తిగా నిర్మూలించిన తరువాత ధర్మబద్ధంగా 1659లో నెమలి సింహాసనంపై ఆసీనుడై ప్రపంచంలో ఎవరూ కనీవినీ ఎరుగనంత గొప్పగా రాజ్యాభిషేకం చేయించుకున్నాడు. తన పేరుకు ముందు 'అబుల్ ముజఫర్' అను బిరుదును చివర బహదూర్, ఆలంగీర్పాదుషా 'ఘాజీ' అనే బిరుదులను ధరించాడు.

**9.7. మతవిధానం**:

**9.7.1 పరిచయం**:

సంప్రదాయ వ్యతిరేకులకు, నాస్తికులకు వ్యతిరేకంగా స్వచ్ఛమైన ఇస్లాం సమర్థకుడుగా ఔరంగజేబ్ క్రీ.శ.1658 లో మొగల్ సింహాసనాన్ని అధిష్ఠించాడు ఇతడు గొప్ప దైవారాధకుడు. మతంపట్ల ఇతనికి అనుబంధం ఎక్కువ. ఈ అనుబంధమే మతాన్ని, రాజరికాన్ని సమ్మిశ్రం చేసింది. పూర్వపు రాజులలో మతానికి, రాజరికానికి ముడి పెట్టకూడదని భావించేవారు. ఐతే ఔరంగజేబ్ మాత్రం ఈ విషయంలో స్థిరమైన నిర్ణయం తీసుకున్నాడు కాఫిర్ల దేశమయిన (దార్-ఉల్-హర్బ్) భారతదేశాన్ని ఇస్లాం రాజ్యంగా (దార్-ఉల్-ఇస్లాం) మార్చడమే తన విధి

విధాయకమని ఔరంగజేబ్ ప్రకటించాడు. ఈ మతవిశ్వాసం కోసం ఔరంగజేబ్ తన సింహాసనాన్ని సైతం బలిపెట్టడానికి సిద్ధమయ్యాడు. తన మతం పట్ల అతనికి గల అచంచల విశ్వాసం అతని ఆచరణల్లో ప్రస్ఫుటమవుతుంది. అక్బర్ దూరదృష్టితో అనుసరించిన వివేకవంతమైన పరమతసహనవిధానానికి పూర్తిగా స్వస్తిపలికి ప్రధానంగా విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లింరాజ్యంగా మార్చడమే తన కార్యక్రమంగా ఔరంగజేబ్ పెట్టుకున్నాడు. సింహాసనమధిష్టించిన తొలిరోజులలో హిందువులపట్ల కొద్దిపాటి సహనం ప్రదర్శించిన మాట వాస్తవమే గాని రాజకీయపరమైన కారణాలవలన త్వరలోనే పరిపాలనలో ఖురాన్ శాసనాలను కఠినంగా అమలుపరచడాకే ఔరంగజేబ్ నడుం బిగించాడు. దూరదృష్టి లోపించిన ఈ విధానం వలన రాజ్యంలో సంక్షోభం ఏర్పడినది. ఈ విధానంపల్ల మొగల్ సామ్రాజ్య పునాదులు కదిలి పోయాయి. ఔరంగజేబ్ కనుక తన పూర్వీకులు అనుసరించిన ఉదారధృక్పథాన్ని అనుసరించి ఉన్నట్లయితే సామ్రాజ్యపునాదులు బలహీనపడడానికి బదులు మరింత పటిష్టమై ఉండేవి. "ఇస్లాం రాజరిక ధర్మమందు, ఇస్లాం సార్వభౌమాధికారమందు ఔరంగజేబ్ కు ప్రగాఢ విశ్వాసం కలదు. విశ్వాసంలోనే ఖురాన్ శాసనాల ననుసరించి ముస్లిమేతరులను ముస్లింలుగా మార్చుటకు దీక్ష వహించిన పాలన సాగించాడు" అని ఏ.ఎల్ శ్రీవాత్సవ పేర్కొన్నాడు.

**9.7.2 పరిశుద్ధ శాసనాలు**:

పాలితుల జీవనరీతులను సహితం ఇస్లాం మతసాంప్రదాయాల కనుగుణంగా మార్చివేయడానికి ఔరంగజేబ్ తీవ్రకృషి చేశాడు. సింహాసనం అధిష్టించిన తొలిరోజులలో కొద్దికాలానికే"పరిశుద్ధ శాసనాలు" అనే వాటిని ఔరంగజేబ్ అమలు పరచాడు. అవి:

1. హిందువుల చేతుల్లో పడి అపవిత్రమవుతుందనే భావంతో నాణాలపై "ఖలీమా" ను ముద్రించడం ఆపివేయించాడు.

2. ఖురాన్ బోధనలకు వ్యతిరేకమని సంగీత నృత్యాలను తన సామ్రాజ్యములో నిషేధించాడు.

3. "ఝురోకోదర్శనము" ఆపివేయడం జరిగినది. అందువలన పాలకునకు తమ ఇబ్బందులను తెలియపరుచుకొనే అవకాశంపాలితులకు లేకుండా పోయింది.

4. పాదుషా పోషణ కింద ఉన్న ఖగోళ శాస్త్రజ్ఞులు బర్తరఫ్ అయ్యారు.

5. మత్తు పదార్థాల వాడకం నిషేధించాడు

6. ఆడంబరత్వంతో కూడుకొన్న వస్త్రధారణను నిషేధించాడు.

7. పారశీక ఉత్సవాలైన నౌరోజ్, పారశీక నూతనసంవత్సరాన్ని రద్దు చేసాడు

8. హిందూ జ్యోతిష్కులను ఆస్థానం నుండి తొలగించాడు.

9. రాజుకు అభివాదమొనర్చుటలో హిందూ పద్ధతిని నిషేధించి సలాం అలేఖం అనాలని శాసించాడు.

ఈ పరిశుద్ధ శాసనాలు కఠినంగా అమలుకు వచ్చాయి. దీనిని పర్యవేక్షించుటకు గాను విస్తృతాధికారాలతో ఉద్యోగులనునియోగించడం జరిగింది.

**9.7.3 ఆర్థిక, సాంఘిక ఆంక్షలు**:

ఔరంగజేబ్ ముస్లిమేతరులపై ఆర్థికసాంఘిక ఆంక్షలు ఎన్నో విధించి అమలు జరిపాడు.

1. అక్బర్ రద్దు పరిచిన తీర్థయాత్రికుల పన్నును ఔరంగజేబ్ తిరిగి విధించాడు.

2. తమ పండుగలను బహిరంగంగా జరుపుకోగూడదని హిందువులను ప్రభుత్వం శాసించింది.

3. 1659లో వాలయాలను బాగు చేయించరాదని ఆజ్ఞాపించాడు.

5. 1665లో హిందువుల మీద మాత్రమే 5% దిగుమతి సుంకాన్ని విధించాడు.

6. 1669లో ఒక ఆర్డినెన్స్ ద్వారా హిందూ దేవాలయాలను, పాఠశాలలను పగులకొట్టించాలని రాష్ట్ర గవర్నర్లకు ఉత్తర్వులు ఇచ్చాడు. ప్రతి గవర్నర్ తన రాష్ట్రంలో విధ్వంసక చర్యలను విపులీకరిస్తూ చక్రవర్తికి నివేదికను సమర్పించవలెనని, ఆ నివేదిక మీద స్థానికుడయిన ఖాజాదైనా, షేక్ దైనా సంతకం ఉండి తీరవలెనని చెప్పాడు. గవర్నర్లపై పర్యవేక్షణ చేయడానికి ముహీతాసీబ్ అనే కొత్త ఉద్యోగస్తులను నియమించాడు

7. కాశీ విశ్వేశ్వరుని, గుజరాత్ సోమనాథుని, మధురై కేశవదేవుని దేవాలయాలను పగులకొట్టించాడు జయపూర్ లో 66 దేవాలయాలను, రాజస్థాన్ లో239 దేవాలయాలను కూల్చివేసాడు.

8. 1671 లో ఖాల్సా భూములనుంచి హిందువులను తొలగించాడు.

9. ఇస్లాంమతం స్వీకరించిన వారికి అన్ని సౌకర్యాలు చేస్తానని అభయమిచ్చాడు

10. హిందూ సంతలను నిషేధించడం జరిగింది.

11. ఉద్యోగాలనుండి హిందువులను తొలగించడం జరిగింది.

12. 1679లో హిందువులపై జిజియా పన్నును విధించాడు. దీనినుంచి బ్రాహ్మణులకు సహితం మినహాయింపు దొరకలేదు. హిందూ సైనికులు కూడా జిజియా పన్ను చెల్లించాల్సిందే. హిందువులపై ఔరంగజేబ్ జరిపిన దాడిలో ఇది అతి అవమానకరమయినది.

13. 1694లో మహారాష్ట్రులు రాజపుత్రులు మినహా మిగిలిన హిందువులెవ్వరూ గుర్రాలెక్కరాదని, పల్లకీలలో స్వారీ చేయరాదని, ఆయుధాలు ధరించరాదని ఔరంగజేబ్ శాసించాడు.

"విగ్రహాల విధ్వంసం, పరమత దూషణ, ఆర్థిక వత్తిడి, లంచమిచ్చుట, బలవంతపు మతమార్పిడి, ఆరాధనలో నిబంధనలు అను పద్ధతులు ఔరంగజేబ్ అనుసరించాడు." అని సర్ వూల్ స్లీ హేయిగ్ పేర్కొన్నాడు.

**9.7.4 ఫలితాలు**:

ఔరంగజేబ్ అనుసరించిన హిందూ వ్యతిరేకవైఖరి మతపరమైనదిగా పైకి కన్పించినా అది రాజకీయమయినదని సర్వత్రా గ్రహించారు. అందువల్ల మొగల్ సామ్రాజ్యం అతలాకుతలమయి విపత్కర పరిస్థితుల్లో పడినది మొగల్ సామ్రాజ్యంలో అనేకఅలజడులు, అనేకఆందోళనలు తిరుగుబాట్లు జరిగి చివరకు సామ్రాజ్యపతనానికి ఔరంగజేబ్ మతవిధానం దారితీసింది. తనమత విధానం ద్వారా చక్రవర్తి ఒక్క హిందువుల అభిమానాన్నే గాక షియా ముస్లింల అభిమానాన్ని కూడా కోల్పోయినాడు అప్పటిదాకా మొగల్ అధికారం కోసం తమ ప్రాణాలనుసైతం అర్పించిన రాజపుత్రులు వీరికి గొడ్డలి పెట్టువలె తయారయ్యారు. హిందూ మతోద్ధరణకు దక్షిణాన శివాజి అనే మహారాష్ట్ర నాయకుడు కొత్తరాజ్యాన్ని స్థాపించాడు. జాట్లు, శిక్కులు, సత్నామీలు తిరుగుబాట్లు లేవదీసినారు. మతం వ్యక్తిగతమయినదిగా ఎంచక సామ్రాజ్యపరంగా విస్తరించవలెనని ప్రయత్నించడం ఔరంగజేబ్ చేసిన పెద్దపొరపాటు. ఈ ఫలితాల ప్రభావం ఔరంగజేబ్ పరిపాలనలోనే గాక తరువాత వారి కాలంలో కూడా బాగా కన్పిస్తుంది మొగల్ సామ్రాజ్య పతనానికి ఇది ముఖ్యకారణమయినది. రాజుకు, ప్రజలకు శాంతి సౌభాగ్యాలు లేకుండా పోయినాయి.

మేవట్, మాళ్వ, ఖాందేష్ ప్రాంతాలలో చక్రవర్తికి వ్యతిరేక ప్రదర్శనలు జరిగినాయి. దేవాలయాలను పడగొట్టి వాటిపై నిర్మించిన మసీదులను కూలదోసినారు. నమాజుకు ముందుగా మోగించే చాటింపును ఆపివేసినారు.

జిజియా వసూలు చేసే ఉద్యోగులను తరిమి కొట్టినారు చక్రవర్తిని తీవ్రంగా ఎదుర్కొని పోరాడినవారిలో (1) జాట్లు (2) సత్నామీలు (3) శిక్కులు (4) రాజపుత్రులు (5) దక్కనులోని మరాఠా, షియా రాజ్యాల పాలకులు ముఖ్యులు.

**9.7.4.1 జాట్లు (1668-1689):**

జాట్లు మధుర ప్రాంతంలో నివసించేవారు వీరిలో అధిక సంఖ్యాకులు వ్యవసాయ పనులు చేసుకొనేవారు. ప్రశాంతంగా జీవనం గడిపేవారు. 1669 లో మధుర సుబాలో ఉన్న సాదాబాద్ పరగణాలో అబ్దుల్ నబి అనే అతడు దేవాలయాలను పడగొట్టి అనేకమంది హిందూ స్త్రీలను చెరబట్టినాడు మధుర ప్రాంతంలోని జాట్లు గోకులదాసు నాయకత్వంలో ఇతనిని ఎదిరించి చంపివేసినారు. చక్రవర్తి సైన్యాలు నిల్ పత్ అనే చోట జాట్లను ఓడించి గోకులదాసును బందీగా చేశాయి. ప్రభుత్వం గోకుల్ కుటుంబీకులను బలవంతంగా ఇస్లాం మతంలోకి మార్చారు. గోకుల్ ను వధించారు. అయినప్పటికీ జాట్ల తిరుగుబాటు ఆగలేదు. క్రమక్రమంగా జాట్లు మట్టికోటలను నిర్మించుకొని యుద్ధోన్మాదులుగా తయారయినారు తరుచుగా మొగల్ రాష్ట్రంపై దండెత్తసాగారు. 1686లో వీరు ఆగ్రా కోట ముఖద్వారం వరకు పురోగమించినారు. సికింద్రాలోని అక్బర్ సమాధిని కొల్లగొట్టి ధ్వంసం చేసినారు 1688లో చక్రవర్తి వీరిపైకి తన మనమడైన బీదర్ భక్త్ ను, అంబర్ రాజు బిషన్ సింగ్ ను పంపినాడు. సిన్ సాని అనే చోట జరిగిన యుద్ధంలో 1500 జాట్లు మరణించారు తాత్కాలికంగా జాట్లు తలవంచినా ఔరంగజేబ్ మరణం వరకు వీరు చురమాన్ నాయకత్వంలో మొగలాయిలతో సంఘర్షణలు సాగిస్తూనే వచ్చారు జాట్ల తిరుబాటు వల్ల మొగల్ రాజ్యానికి విపరీతమైన ధననష్టం సైన్యనష్టం జరిగింది.

**9.7.4.2 సత్నామీలు (1672):**

సత్నామీలంటే మంచిపేరు గలవారని అర్థము. వీరు నార్నౌల్, మేవాట్ ప్రాంతాల్లో అధికసంఖ్యలో ఉండేవారు. నెత్తిమీద జుత్తును తీసివేయడం చేత వీరికి ముండియాలు అని మరొక పేరు కూడా ఉంది వ్యవసాయము వీరికి ముఖ్యజీవనోపాధి. నిరుపేదలు కావడంవల్ల, ఆధ్యాత్మిక చింతన కలవారు కావడం చేత వీరు సన్యాసులవలె వేషం వేసుకొనేవారు. స్వాతంత్ర్య రక్షణ కోసం ఎల్లప్పుడూ ఆయుధ పాణులై ఉండేవారు. 1672 లో ఒక సత్నామీకి ఒక సైనికునికి పొలంలో తగాదా వచ్చింది. సైనికుడు సత్నామీని తలమీద కొడితే మొత్తం సత్నామీలంతా సైనికుని చావబాదినారు. పరగణా అధికారి వీరిని భయపెట్టగా నార్నౌల్లోని పౌజ్ దారీని ముట్టడించారు. రడందాజ్ఖాన్ అనే సేనాని అధ్వర్యంలో మొగలులు వీరిని ఓడించి అదుపులోకి తెచ్చినారు.

**9.7.4.3 శిక్కులు (1670-1707):**

శిక్కులు కూడా ఔరంగజేబ్ మతవిధానం వల్ల అనేక బాధలకు గురి అయ్యారు. శిక్కుల తొమ్మిదో గురువు తేజ్ బహదూర్ ఆనందపూరును తన కేంద్రం చేసుకొన్నాడు. ఇతడు ఔరంగజేబ్ హిందూవ్యతిరేక విధానాన్ని ఖండించాడు. ఇది ఔరంగజేబుకు అమితమైన ఆగ్రహం కలిగించింది. తేజ్ బహదూరును ఢిల్లీకి పిలిపించి అతడిని ఇస్లాం మతాన్ని స్వీకరించమని ఔరంగజేబ్ వత్తిడి చేశాడు. దానికి అంగీకరించని తేజ్ బహదూరును అనేక హింసలకు గురిచేసి 1675 లో మరణశిక్షకు గురిచేశాడు. గురుతేజ్ బహదూర్ మరణానంతరం అతని కుమారుడు గోవిందసింగ్ శిక్కుల పదోగురువయ్యాడు. ఇతడు తన తండ్రిని చంపినారనే ద్వేషంతో మొగలులతో అవిరామంగా పోరాడినాడు. ఇతడు శిక్కులను గొప్ప సైనికజాతిగా రూపొందించాడు. మొగలులతో జరిగిన యుద్ధంలో ఇతడు తన నివాసం అనందపూరును, కుమారులను పోగొట్టుకొని పంజాబ్లో ఉండటం కష్టమని తలచి దక్కనుకు పారిపోయాడు. 1708లో ఇతడు నాందేడులో ఒక ఆఫ్ఘన్ చేతిలో చనిపోయాడు. ఇతని మరణానంతరం సిక్కుల గురువైన బందా

బహదూర్ మొగలులకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాడు. సిక్కుల వ్యతిరేకత కూడా మొగల్ సామ్రాజ్యపతనానికి ప్రధాన కారణాల్లో ఒకటైంది

**9.7.4. బుందేలులు (1671):**

బుందేల్ ఖండ్ ప్రాంతం అరణ్యాలు, పర్వతాలతో చుట్టబడి యుండేది. ఔరంగజేబ్ పాలనా కాలంలో బుందేలులు, ఛత్రపాల్ నాయకత్వంలో తిరుగుబాటు చేసినారు. ఇతడు మొగలులు కుత్సిత విధానాన్ని, ఔరంగజేబ్ హిందూమత వ్యతిరేకతను నిరసించాడు. హిందూమత ధర్మరక్షణకై శివాజీ ఆదర్శాలను, మార్గదర్శక సూత్రాలను, ఎన్నుకొని మొగలులకు వ్యతిరేకంగా, సాయుధ సంఘర్షణ ప్రారంభించి, అనేకయుద్ధాలలో విజయాలను సాధించాడు. చివరకు ఇతడు తూర్పు మాళవలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించగలిగాడు బుందేల్ ఖండ్ లోని మాళవ ప్రజలు ఇతడిని హిందూమత ధర్మసంరక్షకుడిగా, క్షత్రియ ధర్మపాలకుడుగా గౌరవించారు. ఇతడు 1731లో మరణించాడు. అప్పటివరకు బుందేల్ ఖండ్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందగలిగింది.

**9.7.5 రాజపుత్ర విధానము (1678-1707):**

ఔరంగజేబ్ అవలంబించిన మతవిధాన ఫలితంగా, కనబరిచిన అనాదరణ కారణంగా మొగల్ సామ్రాజ్య విస్తరణ, రక్షణలకోసం అంతవరకు వెన్నుదన్నుగా నిలిచిన రాజపుత్రులు ఇప్పుడు యమభటులవలె తయారయినారు. వారు ఔరంగజేబును వ్యతిరేకించడమే కాక ఇతరులకు కూడా చేయూతనిచ్చారు. అంతేగాక అక్బర్ రాజకుమారుడినే తండ్రిపై ఉసి కొల్పినారు. జిజియా విధింపును తీవ్రంగా విమర్శించారు. రాజపుత్ర రాజ్యాలను అంతంచేయాలని ఔరంగజేబ్ కృతనిశ్చయుడయినాడు. వీటిలో ప్రధాన పాత్ర వహించిన మార్వార్, మేవార్ రాజ్యాలను కూలదోయవలెనని యత్నించాడు. మహారాష్ట్రులకు వీరి మద్దతు ఉందనే నమ్మకంతో వీరిపై కక్షవహించాడు. ఫలితంగా మొగల్ సామ్రాజ్యానికి విపరీతమైన ధన, ప్రాణనష్టాలు సంభవించాయి. ఈవిధంగా ఔరంగజేబ్ రాజపుత్ర విధానం మొగల్సామ్రాజ్య పతనానికి ఒక ప్రధాన కారణమైనది.

**9.7.5.1మార్వార్:**

ఔరంగజేబ్ మొదట తన దృష్టిని మార్వార్పై ప్రసరించాడు. మార్వార్ రాజైన జస్వంత్సింగ్ తన సేనానులలో ఒకడైనా దీనిని కబళించాలని ఔరంగజేబ్ భావించాడు. ఇదే సమయంలో 1678 లో జస్వంతసింగ్ హఠాత్తుగా మరణించాడు వాయవ్య సరిహద్దు రక్షణ కోసం జస్వంత్ తన కుటుంబంతో సహ్ ఉత్తర పంజాబులో ఉన్న జమ్రుద్ అనేచోట ఉండేవాడు. చనిపోయేనాటికి ఇతనికి పిల్లలు లేరు. అందువల్ల జస్వంతు కుటుంబాన్ని ఢిల్లీకి చేర్చవలసిందని కబురు పెట్టి మరొకవైపు మార్వారును స్వాధీనం చేసుకోవడానికి ఉద్యోగులను, సేనలను పంపాడు. రాజును కోల్పోయిన ప్రజలు చైతన్య రహితులయినారు. జస్వంతు మేనల్లుని కుమారుడైన ఇంద్రసింగ్ రాథోర్ అనేవానినుంచి వారసత్వం పన్నుగా 36 లక్షల రూపాయలు తీసుకొని జోధ్ పూర్ రాజుగా నియమించి అధికారాన్ని మాత్రం ఔరంగజేబ్ తన ఉద్యోగుల స్వాధీనం చేసినాడు.

వాయవ్య సరిహద్దు ప్రాంతంనుంచి తిరిగి వస్తున్న జస్వంత్ భార్యలు ఇద్దరూ లాహోర్ చేరేటప్పటికీ ప్రసవించి కుమారులను కన్నారు. అందులో ఒకడు మరణించగా అజిత్ సింగ్ అనేవాడు మాత్రం బ్రతికినాడు. ఈ పసికందును జస్వంత్ వారసునిగా గుర్తించి. తమరాజ్యం తమకిమ్మని రాజపుత్రులు ఔరంగజేబుకు విన్నవించుకొన్నారు. అయితే ఢిల్లీ చేరగానే జస్వంత్ కుమారుని భార్యలను ఔరంగజేబ్ అంతఃపురములో

బందీలుగా చేసినాడు. 'ఇస్లాం స్వీకరిస్తే వారి రాజ్యం వారికిస్తానని కొంతసేపు అజిత్ సింగ్ పెరిగి పెద్దవాడైన తరువాత ఇస్తానని మరికొంతసేపు రకరకాలుగా చక్రవర్తి మాట్లాడినాడు

చక్రవర్తి మాటలకు, చేతలకు రాజపుత్రులంతా రోషావేశ పూరితులయినారు. అజిత్ సింగు, రాణులను ఎట్లాగైనా తప్పించ వలెనని పట్టుబట్టి రాజపుత్రులు దుర్గాదాస్ నాయకత్వంలో ఒకటిగా నిలిచారుజస్వంత్ మంత్రి అస్కకరన్ కుమారుడైన దుర్గాదాస్ మహా మేధావి వీరుడు. ఇతడు సుమారు 25 సంవత్సరాలు రాఠోర్ వీరులకు నాయకత్వం వహించి మొగలులతో నిర్విరామంగా పోరాడి జోధ్ పూర్ స్వాతంత్ర్యాన్ని నిలిపి అజిత్ సింగ్ కు వారసత్వం హక్కును ఇప్పించిన దుర్గాదాస్ ధీరోదాత్తుడు

ఢిల్లీ అంతఃపురంలో బందీలుగా ఉన్న జస్వంత్ భార్యలను, కుమారుడైన అజిత్ సింగ్ ను నూరర్ అనేచోట ఉన్న రాజబంధన గృహానికి పంపవలసినదిగా చక్రవర్తి ఆజ్ఞాపించాడు. మొగల్ బందీనుంచి వీరిని తప్పించడానికి ఇదే సరి అయిన అదును అని భావించి దుర్గాదాస్ జాగ్రత్తగా ఒక పన్నాగం పన్నినాడు. మొగల్ ఉద్యోగులను వెన్నంటి పోకుండా వారిని ముందువైపునుంచి దెబ్బకొట్టవలెనని రఘునాధ్ భట్ అనే అతని నాయకత్వంలో కొంతసైన్యాన్ని దారిమధ్యలో ఉంచినాడు. తానుమాత్రం కొద్దిమందితో ఇతరులకు కానరాకుండా రహస్యంగా వెంబడించాడు. రాత్రిపూట రాణులను కలుసుకొని వారికి మగదుస్తులు వేసి అజిత్ సింగ్ తో సహా బయటపడి జోధ్ పూర్ చేరినారు. బందీలు చేజారి పోవడంతో ఆగ్రహించిన చక్రవర్తి దుర్గాదాస్ విడిపించింది నిజమైన రాణులు రాకుమారుడు కాదని వారు తన వద్దనే ఉన్నారని పుకారు వేయించాడు. మార్వార్ ను జయించడానికి తన కుమారుల నాయకత్వంలో పెద్దసేనను పంపి పర్యవేక్షణ కోసం తాను అజ్మీరులో మకాం వేసినాడు. 1679లో పుష్కర్ అనేచోట జరిగిన యుద్ధంలో రాజపుత్రులు. పరాజయం చెందారు. మార్వార్ రాజ్యాన్ని ఆక్రమించుకొని రాష్ట్రాలుగా విభజించి మొగల్ ఉద్యోగులను నియమించి అక్బర్ రాజకుమారుని తన ప్రతినిధిగా నిలిపి చక్రవర్తి వెళ్ళిపోయినాడు. యుద్ధంలో ఓడిన రాజపుత్రులు ధైర్యం విడవక గెరిల్లా పద్ధతిలో ఔరంగజేబ్ పాలనాంతం వరకు పోరుసాగిస్తూనే వచ్చినారు

**9.7.5.2 మేవార్**:

మార్వార్ రాజకుమారుడైన అజిత్ సింగ్ తల్లి మేవార్ రాజకుమార్తె. సిసోడియా రాజయిన రాజ్ సింగ్ కు మేనకోడలు. తనకుమారుని రక్షణకోసం ఆమె మేనమామ సహాయం కోరింది. రక్తసంబంధం కారణంగాను, ఇతర కారణాల చేతనూ మార్వార్ పతనాన్ని మేవార్ పతనంగా భావించి సిసోడియా వారు వారికి సహాయపడినారు. ఢిల్లీకి వెళ్ళిన తరువాత ఔరంగజేబ్ జిజియా పన్ను కట్టవలసిందిగా మేవార్ రాజుకు కబురు పెట్టినాడు రాజాజ్ఞలను తిరస్కరించిన రాజ్ సింగ్ యుద్ధానికి సన్నాహాలు చేసినాడు ఔరంగజేబు కూడా పెద్ద సైన్యాని కూర్చుకొని మేవార్ చేరినాడు. 1680 లో ఉదయపూర్ వద్ద జరిగిన యుద్ధంలో సిసోడియాలు ఓడిపోయినారు. మొగలాయిలు చితోడ్, ఉదయపూర్ లను నేలమట్టం చేసినారు. దేవాలయాలన్నింటిని ధ్వంసం చేసినారు. దీనిని కూడా అక్బర్ రాజకుమారునికి అప్పచెప్పి చక్రవర్తి అజ్మీర్ చేరి అక్కడ ఆగినాడు. చక్రవర్తి నిలిపిన రక్షకసైన్యం రాజపుత్రుల మెరుపు దాడులను తట్టుకోలేకపోయినవి మేవార్, మార్వార్ ల మధ్య ఉన్న ఆరావళి పర్వతచరియలలో కాపున్న అజిత్ సింగ్ దళాలు మొగల్ సేనలకు నిద్రలేకుండా చేశాయి. స్వగృహాలకు దూరంగా ఉండి కొండచరియలలో నివసిస్తూ శత్రువు నెదర్కొనడానికి మొగల్ సైనికులు నిరాకరించారు 1680లో అక్బర్ రాకుమారుని గుడారాన్ని ముట్టడించాయి. అజ్మీర్, చితోడ్ మధ్య రాకపోకలను నిలిపివేసినాయి. రాణాకుమారుడు భీమ్ సింగ్ మాళ్వావైపు

కాపుండి ఆహారపదార్థాలను నిలుపు చేసినాడు. విసిగి చక్రవర్తి అక్బర్ ను తొలగించి అజం మౌజం రాజకుమారులను తన ప్రతినిధులుగా నియమించాడు.

**9.7.5.3 అక్బర్ రాకుమారుని తిరుగుబాటు (1681):**

మార్వార్, మేవార్ యుద్ధాలలో సేనాధిపత్యం వహించిన అక్బర్ రాకుమారుడు రాజపుత్రుల ధైర్యసాహసాలకు ఆశ్చర్యపడి వారితో స్నేహమే సరిఅయినదని తలచినాడు. తనను తొలగించి తన తమ్ముళ్లను అధికారులుగా నియమించడం అవమానంగా తలచి తండ్రిని ఎదురించవలెనని తలచి అందుకు తగిన సహాయం ఇవ్వగలవారు ఒక్కరాజపుత్రులేనని గ్రహించి వారి సహాయాన్ని కోరినాడు. తహవూర్ ఖాన్ అనే వాని మధ్యవర్తిత్వంతో వారి అండను పొందినాడు. 1681 లో తనను చక్రవర్తిగా ప్రకటించుకొన్నాడు. ఔరంగజేబ్ మతవిధానం సామ్రాజ్యసుస్థిరతకు భంగం చేకూర్చేది కాబట్టి సహృదయుడైన అక్బర్ రాకుమారుడే తగినవాడని రాజపుత్రులు పలికినారు. అజ్మీర్ లోనే ఉన్న తండ్రిని మోసం చేసి చేజిక్కించుకోవలెనని అక్బర్ తండ్రికి ఒక పత్రాన్ని పంపినాడు. రాజపుత్రులు సంధికోరుకున్నారని, అందుకు చక్రవర్తిని సందర్శించడం కోసం సిద్ధంగా ఉన్నారని, తాను వారితో బయలుదేరి వస్తు న్నానని ఆ పత్రంలో వ్రాసినాడు

అక్బర్ రాకుమారుని పన్నాగాలను గ్రహించిన చక్రవర్తి పెద్దసైన్యం కూర్చుకొని దొరాహ్ అనేచోట కుమారుని కలుసుకోవడానికి ఔరంగజేబ్ విడిది చేసినాడు. రాజపుత్రులకు కుమారునికి బంధం తెంపవలెనని తాను కుమారునికి ఒకపత్రం రాసి దానిని దుర్గా దాసకు అందేటట్లు గా చేసినాడు 'తన ఆజ్ఞలను తూ.చా. తప్పకుండా అనుసరించి, రాజపుత్రులలో మైత్రి నటించినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని' చక్రవర్తి ఆ పత్రంలో రాసాడు. ఈ ఉత్తరం ఒక రోజు రాత్రి దుర్గా దాస్కు దొరికినది విషయనిరూపణకోసం తహవూర్ ఖాన్ను అడుగదామని పోతే అతడు శిబిరంలో లేడు. దాంతో అక్బర్ తమతో నాటకమాడినాడని నమ్మి అతని శిబిరాన్ని కొల్లగొట్టి పారిపోయినారు. అక్బర్ తెల్లవారి లేచి చూసేసరికి 350మంది సైనికులు మాత్రమే మిగిలి ఉన్నారు. అతని భార్య, ముగ్గు రు కుమార్తెలు చక్రవర్తికి చిక్కినారు దుర్గా దాసు తెల్లవారేసరికి నిజం తెలిసి అక్బరుకు అభయహస్తమిచ్చినాడు. ఎంతో జాగ్రత్తగా అతనిని మహారాష్ట్ర పాలకుడయిన శంభాజీ దగ్గరికి పంపినాడు అక్బర్ ను కాపాడటానికి శంభాజీ తన ప్రాణాలను త్యాగం చేసినాడు. అక్కడ తగిన ప్రోత్సాహం లభించనందువల్ల చివరకు పర్షియా పారిపోయి అక్కడే 1704లో మరణించాడు.

**9.7.5.4 ఫలితాలు:**

అక్బర్ రాకుమారుని వెంబడించటానికి చక్రవర్తి ఔరంగజేబ్ తన సేనలో పెద్దభాగాన్ని దక్కను తరలించి తన మకాం కూడా దక్కనులోనే ఏర్పరచుకొన్నాడు. ఫలితంగా చక్రవర్తి దృష్టినుంచి రాజపుత్రులు శాశ్వతంగా తప్పించుకొన్నారు. 1681లో రెండు పక్షాలవారు సంధి కుదుర్చుకొన్నారు. దీని ప్రకారం జిజియాకు బదులుగా మాడల్పూర్, బిడ్నూర్ ప్రాంతాలను రాజపుత్రులు మొగలుల కిచ్చినారు. ఔరంగజేబ్ మేవార్ నుంచి పూర్తిగా వైదొలగగా రాజ్ సింగ్ కుమారుడైన జయసింగ్ ను రాణాగా గుర్తించి మొగల్ మనసబ్ దారుగా నియమించాడు. అయితే రాథోర్ నాయకుడు దుర్గా దాస్ అజిత్ రాకుమారుడు మాత్రం మార్వార్ స్వాతంత్ర్య సమరం తీవ్రంగా సాగించారు. హర, బికానీర్, మోటా రాజపుత్రులు కూడా మొగల్ అధికారాన్ని ధిక్కరించారు. మాళ్వ, గుజరాత్, గోండ్వానాలలోహిందువులు తిరుగుబాటు లేవదీసినారు. జాట్లు, సత్నామీలు, శిక్కులు బలపడినారు. శివాజీ, రాజపుత్రుల అండదండలతో బుందేల్ ఖండ్ లో చంపల్ రాయ్ కుమారుడు ఛత్రపాల్ స్వాతంత్ర్యం ప్రకటించి మొగల్

సుబాలను కొల్లగొట్టసాగినాడు. ఒక్కమాటలో చెప్పాలంటే చక్రవర్తి దక్షిణాదిలో ఉండిపోవడం చేత ఉత్తరదేశంలో అరాచకత్వం మరీ విజృంభించింది. రాజస్థాన్ ఎడారి ప్రాంతం కావడం చేత రాజపుత్ర యుద్ధాలకు వెచ్చించిన డబ్బు బూడిదలో పోసిన పన్నీరయి రాజ్యక్షయానికి ముఖ్యకారణమయింది. రాజపుత్రులతో వైరం చక్రవర్తి రాజకీయ అవజ్ఞతకు నిదర్శనమని చాలామంది అభిప్రాయం.

ఔరంగజేబ్ రాజపుత్ర విధానం వల్ల మొగలులు రాజపుత్రుల విధేయతను కోల్పోయారు. వారినుంచి ఏ విధమైన మద్దతునూ ఆశించే అవకాశం లేకుండా పోయింది. ఔరంగజేబ్ కనుక రాజపుత్రులతో మంచి సంబంధాలను కొనసాగించి ఉంటే అతని దక్కన్ విధానం విజయవంతమై ఉండేది. అతని వాయవ్య విధానం కూడా సమస్యలెదుర్కొంటున్న సమయం ఇదే. ఈ ఆఫ్ఘన్ తెగలను అణచడానికి ఔరంగజేబ్ రాజపుత్రులతో సంధికుదుర్చుకొని ఉంటే అది గొప్ప విజయమై ఉండేది.

**9.7.6 దక్కన్ విధానం**:

ఔరంగజేబ్ దక్కన్ విధానం అతని మతవిధానంతో ముడిపడి ఉంది. షియా రాజ్యాలైన బీజాపూర్, గోల్కొండలను ఆక్రమించడం, హిందూరాజ్య పునర్నిర్మాణానికి నడుంబిగించిన మహారాష్ట్రులను అణచడం ఔరంగజేబ్ దక్కన్ విధానంలోని మౌలికాంశాలు. అఖిల భారత సామ్రాజ్య స్థాపన ఔరంగజేబ్ ఆశయం. అందువల్ల దక్షిణాపథంలో కూడా మొగల్ సామ్రాజ్యాన్ని విస్తరింపదలచాడు. ఈ ఆశయసాధన కోసం ఔరంగజేబ్ దక్షిణదేశంపై రెండు దశల్లో యుద్ధాన్ని నిర్వహించాడు మొదటి దశలో (1660-1665) కేవలం ఔరంగజేబ్ సేనాధిపతులే యుద్ధాన్ని నిర్వహించారు రెండో దశలో (1681-1707) సుమారు 26 సంవత్సరాల వరకు జరిగిన యుద్ధాల్లో ఔరంగజేబు స్వయంగా దక్కనులో ఉండిపోయాడు. నిర్విరామంగా కృషి చేసి, ఎంతో వ్యయప్రయాసల కోర్చిన ఔరంగజేబుకు పతనావస్థలో వున్న బీజాపూర్, గోల్కొండ రాజ్యాలు తప్ప మరేమీ లభించలేదు. మహారాష్ట్రులతోటి యుద్ధంవల్ల సామ్రాజ్యానికి అపారనష్టం సంభవించింది. ఈ యుద్ధాలవల్ల మహారాష్ట్రులు అణచివేయబడలేదు సరికదా మొగలులతో వారు ఎదురించి నిలిచినందువల్ల వారికి విపరీతమైన జాతీయ ప్రతిష్ఠ లభించింది. ఈ అనుచితమైన దక్కన్ విధానం వల్ల ఒక్క ఔరంగజేబ్ శరీరానికేగాక అతడి పరువు ప్రతిష్ఠలకు కూడా దక్కన్ సమాధి అయిందని స్మిత్ పండితుడు అభిప్రాయపడ్డాడు

**9.7.6.1 మహారాష్ట్రులు**

ఔరంగజేబ్ హిందువుల పట్ల కనబరచిన ద్వేషం చాలామందిని ఉద్రిక్తులుగా చేసింది అటువంటి వారిలో యోధుడు, రాజకీయవేత్త అయిన శివాజీ ఒకడు. అల్లా ఉద్దీన్ చేతిలో యాదవులు అంతమొందిన తరువాత ఈ మహారాష్ట్రులు తిరిగి తొలిసారిగా ఔరంగజేబు కాలంలో తలెత్తినారు. వీరి నాయకుడు శివాజి. ఔరంగజేబ్ సింహాసనానికి రావటం, శివాజీ స్వాతంత్ర్య సమరం సాగించటం ఇంచుమించు ఒకేసారి జరిగాయి. నైసర్గిక పరిస్థితులచే ప్రభావితులైభక్తి ఉద్యమ ప్రభావం చేత ఉత్తేజితులై హిందూ మతధర్మ సంస్కృతులను రక్షించడానికి శివాజీ మహారాష్ట్ర రాజ్యస్థాపన చేసాడు. పశ్చిమ తీరంలోని సూరత్ నుంచి కొంకణ వరకు, దక్షిణాన తుంగభద్ర వరకు, తూర్పుకోస్తా తీరంలోని జింజీ తంజాపూర్, తెలంగాణాలోని అధిక భాగాలను ఆక్రమించి మొగలాయిలను ఎదిరించాడు. శివాజీ ప్రారంభించిన స్వరాజ్యం అనే చిన్న ప్రాంతం సువిశాలమైన మొగల్ సామ్రాజ్యాన్ని ఢీకొని ఆ సామ్రాజ్యానికి అనేక చిక్కులను కల్గించింది. శివాజీ నాటిన జాతీయతా బీజాలు మహారాష్ట్రలో పెరిగి పెద్దదై

మహారణ్యంగా రూపొంది, మొగల్ సామ్రాజ్య కాంతి విస్తరణ పుంజాలను కప్పివేశాయి. ఔరంగజేబ్ మహారాష్ట్రులతో చేసిన యుద్ధాలను మూడు దశలలో వర్ణించవచ్చు

మొదటిదశలో (1660-1665) శివాజీతో జరిగిన యుద్ధాలలో ఔరంగజేబ్ ఏవిధమైన ఘనవిజయాన్ని పొందలేకపోయాడు.శివాజీని అణచుటకు మొదట ఔరంగజేబ్ తన పినతండ్రి అయిన షయిస్తఖాన్ ను పంపాడు. కాని శివాజీ ధాటికి తాళలేక షయిస్తఖాన్ ప్రాణము దక్కించుకొని వెనుదిరిగాడు. ఔరంగజేబ్ తరువాత జయసింగ్ ను పంపాడు. ఇతడు శివాజీని ఓడించి పురందర్ సంధికి ఒప్పించాడు. జయసింగ్ ప్రోద్బలంవల్ల శివాజీ మొగల్ కొలువు దర్శించి నిర్బంధించబడెను. కాని తప్పించుకొని పూనా చేరి తాను పోగొట్టుకొన్న దుర్గాలను తిరిగి సంపాదించి 1674లో ఛత్రపతి బిరుదుతో రాయఘడ్ లో పట్టాభిషిక్తుడయ్యాడు గత్యంతరంలేక ఔరంగజేబు శివాజీని రాజు గా గుర్తించినాడు.

రెండోదశలో (1681-1689) ఔరంగజేబ్ శివాజీ కుమారుడైన శంభాజీతో యుద్ధాలు చేశాడు ఈ దశలో జరిగిన యుద్ధంలో ఔరంగజేబ్ ఘనవిజయాన్ని సాధించాడు. తనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన అక్బర్ రాకుమారునకు ఆశ్రయం కల్పించాడనే కోపంతో శంభాజీని అతిదారుణంగా చంపించాడు.

మూడోదశలో (1689-1707) జరిగిన మహారాష్ట్ర యుద్ధంలో ఔరంగజేబ్ విచిత్రమైన పరిస్థితులను ఎదుర్కొనాల్సి వచ్చింది. శంభాజీ మరణం తరువాత పతనం కాగలరనే ఊహలతో ముందుకు సాగిన ఔరంగజేబును, శంభాజీ కుమారుడైన రాజారాం, ఆ తరువాత అతని భార్య తారాబాయి తదితర మహారాష్ట్రయోధులు ఎదుర్కొన్నారు. మహారాష్ట్ర యుద్ధం జాతీయ సమరంగా మారింది. శివాజీ పునాదులు వేసిన మహారాష్ట్ర జాతీయ పోరాటం మొగలాయిలకు ఆశ్చర్యం కలిగించినది. కనీ వినీ ఎరుగని రీతిలో విజృభించిన మహారాష్ట్రులను ఎదుర్కోలేక మొగలాయిలు అనేక ఇబ్బందులకు లోనయ్యారు. మహారాష్ట్రులతో వైరం మొగలాయిలను దక్షిణ దేశపుకొనకు ఈడ్చుకొనిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా, మహారాష్ట్రులను నాశనం చేయడం కష్ట సాధ్యమైంది రాజారాంను పట్టుకోవడానికి మొఘల్ సేనాని జుల్ఫివర్ ఖాన్ తంజావూరును రెండు సంవత్సరాల పాటు ముట్టడించి విఫలుడయ్యాడు. అతి కష్టంగా సాధించిన మొగలాయిల విజయాలను మెరుపుదాడులు నిర్వహించి మహారాష్ట్రులు వాటిని వమ్ముచేశారు. ఈ విధంగా తన చివరిదశలో యుద్ధశిబిరాల్లో నివసిస్తూ మహారాష్ట్రు మెరుపుదాడుల భయంతో, నిరంతరం క్షోభిస్తూ సరయిన సరఫరాలు లేక ఎన్నో ఇబ్బందులకు గరిఅయి నిరాశ నిస్పృహలకు లోనై ఔరంగజేబ్ 1707లో మరణించాడు.

**9.7.6.2 దక్కన్ సుల్తాన్ లు**

ఔరంగజేబ్ మతపరంగా హిందువులను ద్వేషించిన దానికంటే ఎన్నోరెట్లు షియా శాఖకు చెందిన ముస్లింలను ద్వేషించాడు దక్కన్ లోని బీజాపూర్, గోల్కొండ రాజ్యాలను షియా మతస్థులు పాలించేవారు మతపరంగా వీరు ఔరంగజేబుకు పరమ శత్రువులు. బీజాపూర్, గోల్కొండ రాజ్యాలు మహారాష్ట్రులకు సహాయపడుతున్నాయనే అనుమానం కొద్దీ వాటిని నాశనం చేయాలని నిశ్చయించుకొన్నాడు. గోల్కొండ, బీజాపూర్ రాజ్యాలు మహారాష్ట్రులకు రాజకీయ సైనిక సహాయంతోబాటు ఆర్థికసహాయాన్ని కూడా అందిస్తున్నారనే అనుమానం చక్రవర్తికి ఏర్పడింది. రెండు రాజ్యాలను అంతమొందిస్తే మహారాష్ట్రులను నాశనం చేయడం సులభమని భావించాడు.

కాని కొందరు చరిత్రకారులు ఔరంగజేబ్ ఈ రెండు రాజ్యాలను నాశనం చేయడం పెద్దపొరబాటని అభిప్రాయపడ్డారు ఈ రెండు రాజ్యాలవారిని స్వతంత్రులుగా ఉండనిచ్చి వీరికి తగిన మద్దతు కల్పిస్తే వీరి సహాయంతో మహారాష్ట్రలను ఓడించడం సులభమయ్యేదని వాదించారు.

కాని జె.ఎన్.సర్కార్ ఇందుకు భిన్నంగా అభిప్రాయం వ్యక్తం చేశాడు. చారిత్రకంగా ఎలాంటి సంబంధంలేని షియారాజ్యాలు మొగలులకు తోడ్పడటం గాని లేక అవసానదశలో ఉన్న బీజాపూర్, గోల్కొండలు శివాజీ ఆధ్వర్యంలోని మహారాష్ట్రులను ఓడించడం అసాధ్యమని అభిప్రాయపడ్డాడు.

లేన్ పూల్ పండితుని అభిప్రాయాన్ని పరిశీలిస్తే పతనావస్థలో ఉన్నప్పటికీ ఏదో ఒకరకమైన సాంఘిక వ్యవస్థను పోషిస్తూ, మహారాష్ట్రులను గెలవలేకపోయినప్పటికీ వారిని అదుపులో పెట్టగలిగిన బీజపూర్ గోల్కొండ సుల్తానుల పతనంతో, సామాజిక వ్యవహారస్థితి పతనమై రద్దైపోయిన ఈ రెండురాజ్యాల సైనికులు మహారాష్ట్రులతో చేరివారి సైనిక శక్తిని పెంచడంతోబాటు మొగలాయిల విజయావకాశాలను మృగ్యం చేసిందని రాశాడు.

**9.7.6.2.1 బీజాపూర్ ఆక్రమణ (1686):**

1672లో ఆలీ ఆదిల్షా మరణానంతరం బీజపూర్ రాజ్యం వక్రగతిలో పడింది ఆలీ తరువాత రాజప్రతినిధిగా రాజ్యానికి వచ్చిన సికిందర్ ఆదిల్షా చిన్నవాడు కావడంవల్ల వరసగా చాలామంది మంత్రులు రాజప్రతినిధులుగా వ్యవహరించారు. వీరందరు స్వార్ధపరులు, అవినీతిపరులు కావడంవల్ల ఉద్యోగులు అసమర్థులు లంచగొండులుగా తయారయ్యారు. వ్యవసాయం పరిశ్రమలు అంతరించాయి. దేశం పరిపాలనా పటిష్టతను కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో అజం రాజకుమారుని నాయకత్వంలో ఒక మొగల్ సైన్యం బీజాపూరుపై దాడి చేసింది. కాని ఆజం బీజాపూర్ ఆక్రమణలో విఫలుడయ్యాడు. ఆ తర్వాత రెండు సంవత్సరాలకాలంరాజపుత్రలలో యుద్ధంలో మునిగి ఉండి రాకుమారుడైన అక్బర్ తిరుగబాటు అణచుటలో నిమగ్నుడయ్యాడు. ఈ కాలంలో బీజాపూర్ సుల్తాన్ సమర్థుడైన షరాజాఖాన్ ఆధ్వర్యంలో సైన్యాన్ని సంస్కరించి బలపరిచాడు ఈ విషయాన్ని తెలుసుకొన్న ఔరంగజేబ్ షరాజాఖానును తొలగించమని ఆదేశించాడు. అందుకు అంగీకరించని బీజాపూర్ రాజ్యంపై 1686లో దండయాత్ర పారంభించాడు. చక్రవర్తి సేనలు విజయం సాధించాయి. సికందర్ ను నిర్బందించి ఒక లక్షరూపాయల వార్షిక భృతిని ఏర్పాటుచేసి దౌలతాబాద్ కోటకు బందీగా పంపాడు. బీజాపూర్ రాజ్యం మొగల్ సామ్రాజ్యంలో చేరిపోయింది.

**9.7.6.2.2 గోల్కొండ రాజ్యపతనం (1685-87):**

కుతుబ్ షాహీ వంశపు చివరి రాజు అబుల్ హసన్ తానీషా. ఇతడు అసమర్ధుడు. ఇతడు హిందువులైన అక్కన్న మాదన్నలను మంత్రులుగా నియమించుకొన్నాడు. ఔరంగజేబ్ హిందువులను ద్వేషిస్తు న్న కాలంలో అతని విధానాలకు వ్యతిరేకంగా హిందువులను ఆదరించడం అతని కోపాన్ని మరింత రెచ్చగొట్టింది 1685లో మొగలులు బీజాపూరుపై దాడిచేసినపుడు గోల్కొండ సుల్తాన్ బీజపూరుకు తోడ్పడ్డాడు ఇదికాక గోల్కొండ సుల్తాన్ మొగల్ చక్రవర్తికి పరమశత్రువైన శివాజీతో మైత్రి చేసుకోవడమే గాకుండా, అతని కర్ణాటక దండయాత్రలకు తోడ్పడటం, అతని రక్షణ కోరటం ఔరంగజేబ్ క్రోధాన్ని రెట్టింపుచేశాయి బీజపూర్ ముట్టడి సందర్భంలో వారికి గోల్కొండవారి సహాయం లభించకుండా చేయడానికి ఔరంగజేబ్ హైదరాబాదును ఆక్రమించాడు. మంత్రుల మాటలను పెడచెవిని బెట్టి వరంగల్లుకు పారిపోకుండా తానీషా గోల్కొండ చేరినాడు గోల్కొండ కోటలో అరాచకం, కుట్రలు విస్తరించాయి. సుల్తాన్ అనుయాయులు అక్కన్న, మాదన్నలను రాజధాని వీధులలో పట్టపగలు చంపినారు. మొగల్ సైన్యాలు గోల్కొండను ముట్టడించాయి. తానీషా కూడా ధైర్యంగా శత్రువును ప్రతిఘటించినాడు.

కోటను పట్టుకొనడం మొగలులకు అసాధ్యమయినది. చివరకు అబ్దుల్లా పానీ అనే గోల్కొండ ఉద్యోగి అవిశ్వాసచర్యతో కోట తలుపులు తెరుచుకొన్నాయి. అబ్దుల్లా రజాక్ లారీ అనే కుతుబ్ షాహి సేనాని అత్యంత ధైర్యసాహసాలతో శత్రువుల నెదుర్కొన్నాడు. నఖశిఖ పర్యంతం గాయాలు తగిలినా ఇతడు నేల కూలేటంతవరకూ పోరాడినాడు. ఒక్కముఖం మీదనే 70 గాయాలు తగిలినాయి.ఇతని కృతజ్ఞతను నిస్వార్థబుద్ధిని చక్రవర్తి మెచ్చి ఇతని చికిత్సకోసం ఇద్దరు వైద్యులను నియమించి తరువాత తన మనసబ్ దారుగా నియమించినాడు. తానీషాను మాత్రం ఔరంగజేబ్ దౌలతాబాద్ కోటలో బందీగా ఉంచి సాలుకు 50 వేలరూపాయల భరణం నిర్ణయించాడు. గోల్కొండ రాజ్యం మొగల్ రాజ్యంలో చేరిపోయింది.

**9.7.6.2.3 దక్కన్ దండయాత్ర ఫలితాలు**:

ఔరంగజేబ్ 26 ఏండ్లు (1681-1707) దక్కనులో గడిపినందువల్ల పతనావస్థలో ఉన్న బీజపూర్, గోల్కొండ రాజ్యాలను ఆక్రమించుకొనటం తప్ప చెప్పతగ్గ ఘనవిజయమేది సంపాదించలేదు. మహారాష్ట్రులతో హోరాహోరీగా పోరాడినాడు. వారు వెన్ను విరుగ గొట్టవలెనని చూసినా చివరకు తన వెన్నుపూసనే విరగగొట్టుకొన్నాడు మహారాష్ట్రులు కొనసాగించిన గెరిల్లా యుద్ధం జాతీయ సమరంగా మారిమొగలులకు తీవ్రమైన కష్టాన్ని కల్గించింది. మొగల్ సైనిక ప్రతిష్ఠ దిగజారిపోవడమే గాకుండా, విశేషమైన సైనిక నష్టం, ధననష్టం సంభవించాయి. సుమారు 26 సంవత్సరాలు దక్కనులోనే ఉండడం వల్ల ఉత్తర భారతదేశంలో పరిపాలన అస్తవ్యస్తమైపోయింది. మార్వారులో అజిత్ సింగ్ స్వాతంత్ర్య సమరం సాగించాడు. మోటా, బీకనీర్, హర రాజపుత్రులు మొగల్ అధికారాన్ని ధిక్కరించారు. మాళ్వ, గుజరాత్, గోండ్వానాలలో హిందువులు తిరుగుబాట్లు లేవదీసినారు సత్నామీలు, శిక్కులు బలపడ్డారు చక్రవర్తి రాజధానికి దూరంగా ఉండుటచే మొగల్ దర్బారులో క్రమశిక్షణ లోపించి, నైతికంగా దిగజారి, ముఠాలు ఏర్పడి, కలతలు చెలరేగి, అధికారం కొరకు సంఘర్షించుకోసాగారి. తమకు రావలసిన బకాయీలు పేరుకుపోవడంతో సైనికులు మొగల్ అధికారాన్ని ధిక్కరించసాగిరి. నిరంతర యుద్ధాలవల్ల వర్తకం ఆగిపోయింది ఫలితంగా సరుకుల ధరలు 10 రెట్లకు పెరిగిపోయాయి. సుమారు 26 సంవత్సరాల పాటు ఔరంగజేబ్ దక్కనులో ఉండటాన్ని నెపోలియన్ 'స్పానిష్ అల్సర్' కు సమాంతరమైన 'దక్కన్ అల్సర్'గా అభివర్ణించడమైనది.

**9.8. దండయాత్రలు**:

అలంగీర్ (ప్రపంచ విజేత) అనే బిరుదు స్వీకరించిన ఔరంగజేబ్ పధకాలేమిటో తెలిపే ఆధారాలు లేవు. ఇతను రాజ్యానికివచ్చేటప్పటికి మొగల్ అధికారం బాల్క్, బదక్షాన్ నుంచి దక్కన్లో బీజపూర్, గోల్కొండల వరకు, గుజరాత్ నుంచి బెంగాలు వరకు వ్యాపించి ఉంది. ఔరంగజేబ్ అనుసరించిన మతవిధానం, ఫలితంగా ఏర్పడిన తగాదాలు లేకుండా ఉంటే ఔరంగజేబ్ దండయాత్రలు ఏవిధంగా నడిచేవో చెప్పలేము. ఈ తగాదాల వల్ల కనీసం మక్కాను దర్శించడానికి వీలు లేకుండా స్వదేశ యుద్ధాలలోనే చిక్కుకొనిపోయాడు.

**9.8.1 అస్సాం ఆక్రమణః**

చక్రవర్తి కాగానే ఔరంగజేబ్ ప్రధమంగా అస్సాంతో యుద్ధం చేశాడు. అస్సాంలో నివసించే ప్రజలను 'అహోం'లు అంటారు. వీరు మొదట్లో ఎగువ బర్మాలో ఉన్న మంగోలాయిడ్ జాతికి చెందినవారు అక్కడినుంచి క్రమంగా అస్సాం ప్రాంతంచేరి హిందువులై పోయినారు. 17వ శతాబ్దం చివరికి వీరి అధికారం వాయవ్యంగా బార్ నది వరకు, ఆగ్నేయాన కలాంగ్ నదివరకు, వ్యాపించింది. 1639లో ఒకసారి వీరికి బెంగాల్ గవర్నరుకు తగాదా వచ్చింది. వారసత్వ యుద్ధాన్ని పురస్కరించుకొని వీరు 1658 లో గౌహతిని ముట్టడించి 140 ఏనుగులను, 40 పెద్ద

ఫిరంగులను, కొంత డబ్బును ఎత్తుకొని పోయినారు. వీరిని శిక్షించడానికి 1661 లో మీరుజుమ్లా ను చక్రవర్తి పంపాడు. చక్రవర్తి ఇచ్చిన సైనికబలాలతో ఎన్నో ఇక్కట్లు పడి కూచ్బీహార్ అస్సాంలను ఆక్రమించాడు. అహోమ్ ల రాజధాని అయిన గౌర్హా గోవాదీని 1662లో ముట్టడించి స్వాధీనం చేసుకొన్నాడు. 1666లో మరొకసారి అహోమ్ లు మొగల్ సరిహద్దులను ముట్టడించగా బెంగాల్ గవర్నర్ సయిస్తఖాన్ వారిని అదుపులోకి తెచ్చాడు అయినా వారు తరచుగా అలజడులు లేపుతూ ఉండేవారు.

**9.8.2 చిటగాంగ్ ఆక్రమణ**:

ఔరంగజేబ్ కాలంలో బెంగాల్ రాష్ట్రానికి ఒకవైపు పోర్చుగీస్ వారు, మరొకవైపు సరిహద్దులలో ఉన్న మాఘూ అనే బర్మావారు రకరకాల అవస్థలను సృష్టించేవారు. అందుచేత పోర్చుగీస్, అరకాన్ సముద్ర దొంగలను అణచడానికి, అరకాన్ పారిపోయిన షాఘుజా భార్యాబిడ్డలను తీసుకొని రావడానికి ఔరంగజేబ్ నిశ్చయించినాడు. షయిస్తఖాన్ గవర్నర్ కాగానే నౌకాదళాన్ని నిర్మించాడు. డచ్చివారి సహాయం కోసం హాలండ్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపినాడు. 1665 లో సొందీప్ అనే దీవిని పట్టుకొని 1666 లో పోర్చుగీస్ వారిని ఓడించి చిటగాంగ్ పట్టుకొన్నాడు. చిటగాంగ్ పేరును ఇస్లామాబాద్ మార్చి దానిని తన పరిపాలనా కేంద్రంగా చేసుకున్నాడు

**9.8.3 వాయవ్య సరిహద్దు ప్రాంతం**:

వాయవ్య సరిహద్దు ప్రాంతంలో నివసించే ఆఫ్ఘన్ జాతీయులు స్వాతంత్ర్య ప్రియులు స్వేచ్ఛా జీవితాన్ని గడుపుతూ, తరుచుగా రాజరికాధికారాన్ని ధిక్కరిస్తూ ఉండేవారు ఈ ప్రాంతం వ్యవసాయానికి అనుకూలంగా ఉండేది కాదు. అందువల్ల వీరు, దారిదోపిడి, దొంగతనాలు, హింసావిధానాలు అవలంబిస్తూ ప్రభుత్వాధికారాన్ని లక్ష్య పెట్టేవారు కాదు. బలప్రయోగంతో వీరిని లొంగదీసుకోవడం సాధ్యం కాదని గ్రహించిన మొగల్ చక్రవర్తులు వీరికి తరుచూ డబ్బిచ్చి శాంతియుతంగా ఉంచడంకోసం యత్నించేవారు. ఔరంగజేబ్ వీరికి సంవత్సరానికి 6 లక్షలు లంచంగా ఇచ్చి వారిని తృప్తి పరచడానికైప్రయత్నించాడు.

1667లో పెషావరుకు ఉత్తరాన ఉన్న స్వాల్, బజోరా ప్రాంతాలలో నివసించే యూసఫ్ జాహీ తెగవారు తాము తీసుకొన్న డబ్బుతో తృప్తిపడక 'భగో' అనేవాని నాయకత్వంలో సింధునదిని దాటివచ్చి మొగల్ ప్రాంతాలను కొల్లగొట్టినారు. కాని మొగల్ సేనానాయకులు వారి దాడులను తిప్పికొట్టి తరిమివేశారు..

కాని అంతలోనే ఆఫ్రిడి తెగలవారు అజ్మల్ ఖాన్ నాయకత్వంలో ఎదురు తిరిగి స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నారు. తాను అందరికి నాయకుడనని అజ్మల్ ఖాన్ ప్రకటించుకొని పఠాన్ల స్వాతంత్ర్యం కోసం మొగలులతో యుద్ధం ప్రారంభించాడు. అజ్మల్ ను ఎగిరించడానికి వచ్చిన మొగల్ సేనాధిపతి మహమ్మద్ అమీనాఖాన్ ఓడిపోయాడు. ఈలోగా ఖుష్ హాల్ ఖాన్ తన ఉద్రేకపూరితమైన కవిత మొత్తం పఠాన్ జాతిని ఉద్వేగపూరితులను చేసింది. ఈ విధంగా అటాక్ నుంచి కాందహార్' వరకుగల ప్రాంతంలో సాయుధతిగుబాటు బయలుదేరింది.

పరిస్థితిని గమనించిన ఔరంగజేబ్1674లో తాను స్వయంగా ఒక పెద్ద సైన్యంతో హసన్ అబ్దాలీ ప్రాంతానికి చేరుకొన్నాడు.బలప్రయోగం ద్వారా సాధ్యపడని ఈ కార్యాన్ని దౌత్యపద్ధతులను, దాన, దండోపాయాలను ప్రయోగించి పరిష్కరించగలిగాడు. చాలామంది పఠాన్ నాయకులకు సాయుధ బలప్రయోగంతో బాటు లంచాలు, పదవులు, జాగీర్లు ఇచ్చి వశపరుచుకొన్నాడు కొన్ని సందర్భాలలో వారి నాయకుల మధ్య విభేదాలను కూడా కల్పించి వారిని లొంగదీసుకొన్నాడు. మొగల్ గవర్నర్ అమీనాఖాన్ కూడా ఇదే విధానాన్ని పాటించాడు. కొన్ని

సందర్భాలలో ఒక తెగను మరొక తెగకు వ్యతిరేకంగా ఉసికొల్పి బలహీనపరిచాడు. ఈ పద్ధతుల వల్ల ఈ ప్రాంతంలో అలజడి సద్దుమణిగింది ఖుష్ హాల్ ఖాన్ మాత్రం తన జీవితాంతం వరకు సంఘర్షణ సాగించాడు. చివరకు ఇతని కుమారుడే విద్రోహియై తండ్రిని బంధించి మొగలులకు అప్పగించాడు. అజ్మల్ ఖాన్ కూడా మరణించాడు. దీంతో ఆఫ్ఘనులు తిరుగుబాటు అంతరించింది.

అఫ్ఘనుల తిరుగుబాటువల్ల మొగలాయిలు చాలా నష్టపోయారు. మొగల్ సైన్యానికి వెన్నెముకలాగా నిలిచిన అఫ్ఘన్లు మొగల్ సైన్యంలో చేరడం ఆగిపోయింది రాజపుత్రులను ఎదిరించి విజయం సాధించగల ఆఫ్ఘన్ సైనికులు లేకపోవడంతో మొగల్ సైన్యం బలహీనపడింది. దక్కన్లో ఉన్న బలమైన సైన్యాన్ని ఆఫ్ఘనిస్థాన్లో నియోగించడం వల్ల దక్కన్లో లో శివాజీని ఎదిరించడానికి బలమైన సైన్యం, సేనాధిపతులు కొరవడ్డారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనిన శివాజీ మహారాష్ట్రంలో రాజ్యస్థాపనతో బాటు గోల్కొండ నుంచి మైసూరు వరకు, బీజపూర్ నుంచి రాయఘుడ్ వరకు వీరవిహారాన్ని సాగించి అద్భుత విజయాలను పొందగలిగాడు. ఆఫ్రిడి, యూసఫ్ జాహీ తెగల తిరుగుబాటు శివాజీ విజయాలకు తోడ్పడింది అని జె.ఎన్. సర్కార్ అభిప్రాయపడ్డారు

**9.8. ఆంగ్లేయులు:**

జహంగీర్ కాలంలో వర్తకానికి అనుమతి పొందిన ఆంగ్లేయులు షాజహాన్, ఔరంగజేబ్ పాలనలో బాగా అభివృద్ధి పొందారు. శివాజీ సూరతును ముట్టడించినపుడు వారి ప్రతిఘటనకు ప్రశంసాపూర్వకంగా చక్రవర్తి వీరు కోరిన వసతుల నిచ్చినాడు. కాని 1684-85లో వీరికి మొగలులకు తగాదాలు ఏర్పడినాయి. నిరంతరం జరుగుతున్న యుద్ధాల కారణంగా, దేశంలో చెలరేగుతున్న అరాచకత్వం కారణంగా ఆంగ్లేయులు ఆత్మరక్షణ కోసం తమ ఫ్యాక్టరీలున్న చోట్ల కోటలు కట్టసాగినారు. మొగల్ అధికారులతో కయ్యానికి కాలుదువ్వసాగినారు. సూరతులో ఉన్న ఆంగ్లేయాధికారి సర్ జాన్ చైల్డ్ పశ్చిమ తీరంలో మొగల్ నౌకలను పట్టుకొన్నాడు దానికి తగిన శాస్తిగా చక్రవర్తి ఆంగ్లేయుల ఫ్యాక్టరీలనన్నింటినీ పట్టుకోవలసిందిగా ఆజ్ఞలను పంపినాడు బెంగాల్లో కూడా షయిస్తఖాన్ ఆదాయాభివృద్ధి కోసం దిగుమతి సుంకం విధిస్తే అది షాజహాన్ అనుమతికి విరుద్ధమని తాము చెల్లించమని ఆంగ్లేయులు పట్టుబట్టినారు దానితో పూర్తిగా వీరి ఫ్యాక్టరీలనన్నిటినీ ముట్టడించటమే కాక వీరితో వ్యాపారాన్ని చక్రవర్తి బహిష్కరించాడు. వర్తకం కోసం ఆంగ్లేయులు, ఆదాయంకోసం చక్రవర్తి సంధికి సన్నద్ధులయినారు మొగలులకు నష్టపరిహారంగా ఆంగ్లేయులు లక్షాయాభైవేల రూపాయలను ఇస్తే చక్రవర్తి వారికి కలకత్తా లో ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతి నిచ్చినాడు. ఆంగ్లేయాధికార స్థాపన కిది మొదటిమెట్టని చరిత్రకారుల అభిప్రాయం

**9.9. దౌత్యసంబంధాలు**:

ఔరంగజేబ్ రాజ్యానికి రాగానే అనేక దేశాలనుంచి రాయబారులు వచ్చి అభినందలకు తెలిపినారు. మక్కా నుంచి షరీఫ్ ప్రతినిధి, పర్షియా, బాల్క్, బదక్షాన్, బుఖారా, కాషర్, ఉస్గంజ్, బస్రా, హద్రామత్, యమన్, అబిసీనియా మొదలగు దేశాల నుంచి రాయబారులు చాలా విలువగల బహుమతులతో వచ్చినారు. అంతేగాక క్రైస్తవ మతానికి చెందిన ఆఫ్రికాలోని ఇథియోపియా రాజునుండి, కాన్ స్టాంటినోపుల్నుంచి కూడా రాయబారులు వచ్చినారు. ఐరోపా వారిలో డచ్చి ప్రభుత్వం ప్రత్యేక రాయబారిని పంపింది.

**9.10. రాజ్యవిస్తీర్ణము:**

ఔరంగజేబ్ సామ్రాజ్యం ఉత్తరాన కాశ్మీర్ నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు, పడమర కాబూలునుంచి తూర్పున చిటగాంగ్ వరకు వ్యాపించింది.

**9.11. పరిపాలనా పరిస్థితులు:**

నిరంతర యుద్ధాలలో మునిగి ఉండటం వల్ల పరిపాలనా విధానాలను పరిశీలించడానికి ఔరంగజేబుకు ఏమాత్రం తీరికలభించలేదు. ఎట్లాంటి సంస్కరణలు కూడా చేయడానికి వీలుపడలేదు పైగా ప్రతి విషయంలో తాను వ్యక్తిగతంగా వ్యవహరించడం పరిపాలనను కుంటుపర్చింది. అధికారులలో శ్రద్ధాసక్తులు సామర్ధ్యం క్షీణదశకు చేరుకొన్నాయి.

16వ శతాబ్దంలో స్పెయిన్ రాజు రెండో ఫిలిప్ వలె, 17వ శతాబ్దంలో ఫ్రెంచిరాజు 14వ లూయీవలె ఔరంగజేబ్ క్కూడా సామాన్యమైన పరిపాలనా విషయంలో జోక్యం కలగచేసుకోవడం వల్ల పాలనాయంత్రాంగం పనిచేయటం ఆగిపోయింది. రాజ్య విస్తీర్ణంలో సుబాల సంఖ్య 21కి పెరిగింది. దీనితో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇస్లాం మతేతరులను ఉద్యోగాలనుంచి తొలగించడం చేత పాలనలో దక్షత తగ్గిపోయింది సహజమైన వారసులు లేకపోతే జాగీర్దార్లను స్వతంత్ర రాజ్యాలను ఆక్రమించుకోవటానికి ఖేతుల్-మల్ అనే కొత్త కార్యాలయాన్ని స్థాపించాడు. దీనివల్ల చక్రవర్తి ఆదాయం పెరిగినా దేశంలో అసంతృప్తి అప్రమత్తత పెరిగినాయి. జాగీరుదార్లు వ్యవసాయదారుని గురించి, వ్యవసాయాన్ని గురించి పట్టించుకొనలేదు ప్రజాక్షేమకార్యాలు అడుగంటినాయి. రహదార్లు యుద్ధాలవల్ల పాడయి స్వదేశ వ్యాపారానికి, రాకపోకలకు అంతరాయాలు కలిగినాయి. కరువుకాటకాల వల్ల దోపిడి, దొంగతనాలు పెరిగినాయి. ప్రజలు భూమిపట్టాలను సైతం అమ్మసాగినారు జిజియా, దిగుమతి సుంకాలవల్ల డబ్బు వచ్చినా ముస్లింల మీద రహదారి వృత్తి, వ్యాపారం మొదలైన వాటిమీద పన్నులు తీసివేయటం వల్ల, దుర్భేద్యమైన స్థావరాలను ఆక్రమించుకోవడంతో తరుచుగా శత్రువులకు లంచాలు ఇచ్చినందువల్ల, వచ్చిన ఆదాయం చాలకుండా పోయింది. జీతాలు సరిగా ఇవ్వలేక పోయినందువల్ల సైన్యంలో ఎన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా క్రమశిక్షణ సన్నగిల్లింది మొగల్ ప్రభుత్వం అవినీతికి, మొగల్ సైన్యం క్రమశిక్షణ లేమికి ఆలవాలమయినాయి.

**9.12 ఘనత:**

ఘనతవహించిన మొగల్ చక్రవర్తులలో ఔరంగజేబ్ చివరివాడు. ఇతడు ఆజానుబాహువు. స్ఫురద్రూపి, ఆదర్శజీవి, సాధారణ జీవితానికి అలవాటు పడినవాడు. సమకాలీన పాలకులలో ఉండే దుర్వ్యసనాలేవి ఇతనిలో లేవు. ఇస్లాంమత సూత్రాలను సంపూర్ణంగా పాటించినవాడు అరబ్బీ భాష నభ్యసించి, ఖురాన్ ను కంఠస్తం చేసినాడు, ఇస్లాం మత సూత్రాలను అనుసరించి జీవితం గడుపుతూ నలుగురు కన్నా మించి భార్యలను వివాహం చేసుకొనలేదు. మధ్యపానం, విలాస జీవితాలను విసర్జించాడు. ఇతనికి జ్ఞాపకశక్తి ఎక్కువ దౌత్యవ్యవహారాలలో నిపుణుడు. కుటిలరాజనీతిలో అందెవేసినచేయి. మితాహారి, మితభాషి, న్యాయశాస్త్ర వేత్త, ఫత్వే అలంగీర అను న్యాయశాస్త్రాన్ని రచించాడు.

ఔరంగజేబ్ దస్తూరి చక్కగా ఉంటుంది ఖురాన్ ప్రతులను రాసి, టోపీలను కుట్టి అమ్మి వాటి వల్ల వచ్చే ఆదాయాన్ని తన వ్యక్తిగత ఖర్చులకు వాడుకునేవాడు. ప్రభుత్వ ఖజానా నుంచి తన సొంత ఖర్చులకై డబ్బువాడేవాడు కాదు. ఇతని దస్తూరి ముత్యాల కోవలాగా ఉండేది ఈ రకమైన రాతను నస్తాలిక్ షికిస్త్ అనేవారు. ఔరంగజేబ్ పవిత్ర జీవితాన్ని గుర్తించిన ముస్లింలు ఇతనిని'అలంఘీర్ జిందాపీర్' అనేవారు. దారా, షాషుజాలను తనమార్గం నుంచి తొలగించినా వారి కుటుంబ సంక్షేమం కోసం అనేక సౌకర్యాలు కల్పించాడు.

ఔరంగజేబ్లో సుగుణాలతోబాటు కొన్ని దుర్గుణాలు కూడా ఉండేవి ఇతడు పరమతద్వేషి, ముక్కోపి, సంకుచితతత్వం గలవాడు. ఇతనికి ఇతరులపై నమ్మకం ఉండేదికాదు. అనుమానం ఎక్కువ. దాంతోబాటు అవజ్ఞత, అసూయ కూడా ఇతని యందలి ముఖ్యమైన లోపాలు. ఔరంగజేబ్ తన కుమారులను సైతం అనుమానించాడు. విశాల హృదయం, ఉదారభావాలు, రాజకీయ విజ్ఞత, వ్యక్తిగత అవగాహన గొప్ప చక్రవర్తులకు ఉండాల్సిన లక్షణాలు ఔరంగజేబ్లో లేకపోవడం వల్ల చక్రవర్తిగా రాణించలేకపోయాడుసేనానిగా, యోధునిగా ఇతడు గొప్ప విజేత అయినా పాలకుడుగా మాత్రం పరాజితుడయ్యాడు.

మతసహిత సంస్కరణలు ప్రవేశపెట్టి ముస్లిమేతరులను హింసించివారిపై మతపరమైన అనేక పన్నులను విధించిన ఔరంగజేబ్ ఒక సువిశాల సామ్రాజ్యానికి చక్రవర్తిగా రాణించలేకపోయాడు అక్బర్ తన విశాల దృక్పథంతో, మత సహన భావంతో, సర్వమతాదరణతో, విజ్ఞత ప్రజాను రంజిత పాలనతో పటిష్ట పరచిన మొగల్ సామ్రాజ్య లక్ష్మి, ఔరంగజేబ్ అవలంబించిన మతసహిత విధానం, సంకుచిత బుద్ధి, ద్వేషం అసూయా అపనమ్మకాలపై ఆధారాపడిన ఔరంగజేబ్ పాలన ఎవ్వరిని తృప్తి పరచలేక పోయింది

ప్రధమంగా మొగల్ సింహాసనంపై ఒక మతావేశపరుడైన చక్రవర్తి అధిష్ఠించాడని మతావేశానికి బలిగా సింహాసనాన్ని సైతం పణంపెట్టి హిందు, ప్రజలను, పర్షియన్ అధికారులను, షియా సామంతులను దర్బారులోని వైభవాలను బలిచేసి తన మతతృష్ణను తీర్చుకోవడానికి ప్రయత్నించాడని లేన్ పూల్ అంటారు

స్మిత్ పండితుని మాటల్లో ఔరంగజేబ్ ఎవరిని నమ్మలేదు. అందువల్ల ఇతనికి సరియైన సహాయం సేవలు లభించలేదు. ఇతరులపై ఆదరంగాని, ఇతరుల ఆదరాభిమానాలుగాని పొందలేకపోయాడు. సేనాధిపతిగా, యోధుడిగా కూడా ఇతని ప్రతిభ రాణించలేదు. కుటిల తంత్రంతో విజయాన్ని సాధించడమే ఇతడు ఎన్నుకొన్న మార్గం, సాహిత్యం, కళలకు కూడా ఏవిధమైన సేవచేయలేదు. ఈ రెండింటిని కూడా ఇతను ద్వేషించాడు.

ఫనిక్కర్ పండితుని మాటల్లో 'చిన్నప్పటి నుంచి స్వయం శక్తిపై ఆధారపడినవాడు కావడం వల్ల ప్రతిచిన్న విషయాన్ని కూడా తానే స్వయంగా పరిశీలించే అలవాటు వల్ల ఇతని కింద ఉద్యోగులు తమ ప్రతిభను వ్యక్తపరచడం మానివేశారు. కాలక్రమంగా ఇతనిలో ఇతరుల సలహాలు వినే సహనం కూడా అంతరించింది. అందువల్ల ఇతని మంత్రులు సలహాదార్లు తమ సలహాలను ఇవ్వడం మానుకొని కేవలం అతని చర్యలను పొగడడం మాత్రమే తమ ధ్యేయంగా భావించారు. ఫలితంగా చక్కటి సలహాలు పొంది పరిపాలనను సక్రమంగా నిర్వహించేస్థితి అంతరించింది. మంత్రులు రాజాజ్ఞలు అమలుపరిచే రాత గాండ్రుగా మారారు. ఇట్లాంటి గుణగణాల ప్రభావం వల్ల మొగల్ ఫామ్రాజ్య వైభవం నానాటికీ కృంగి క్షీణదశకు చేరుకొనసాగింది. సామ్రాజ్యం ఈ దశకు చేరుకోవడంలో ఔరంగజేబ్ బాధ్యత విస్మరించరానిది.

**9.13 నమూనా ప్రశ్నలు:**

1) ఔరంగజేబు మత విధానంపై ఒక వ్యాసం వ్రాయుము.

2) ఔరంగజేబు దక్కను విధానంపై సమగ్రంగా వ్యాసం వ్రాయుము.

3) మొఘల్ సామ్రాజ్య పతనానికి ఔరంగజేబు పాత్రను వివరింపుము.

4) ఔరంగజేబు రాజపుత్ర విధానంపై ఒక వ్యాసం వ్రాయుము.

**9.14 చదువదగిన గ్రంథాలు:**


1. Sir Richard Burn(ed): The Cambridge History of India Vol.4, The Mughal period
2. S.M. Edwards and H.Z.O. Garett: Mughal Rule in India.
3. Irfan Habib: Atlas of the Mughal Empire.
4. Sir Wolselay Haig: The Cambridge History of India. Vol 3.
5. William Irvine: The Army of the Indian Mughals
6. R. C. Majumdar: The Mughal Empire.
7. Majumdar, Ray Choudhary and Datta: An Advanced History of India.
8. W.H. Moreland: India at the Death of Akbar; From Akbar to Aurangzeb
9. I.H. Qureshi: Administration of the Mughal Empire.
10. Percy Brown: Indian architecture (Islamic period)
11. M. Roy Choudhary: The Din-i-ilahi
12. P. Saran: The Provincial Government of Mughal.
13. J.N. Sankar: Mughal Administration; Studies in Mughal India.
14. S.R.Sarma: Religious Policy of the Mughal Emperors.
15. N.A. Siddiqi: Land Revenue Administration under the Mughals.
16. V.A. Smith: Akbar; the Great Mughal
17. A.I.Srivastava: The Mughal Empire
18. A.L. Srivastava: Akbar, the Great Mughal
19. R.P.Tripathi: Some aspects of Muslim Administration; Rise and fall of the Mughal Empire.
20. G. Watt: Indian Art at Delhi.


**డా. వి.కె.మోహన్**

**పాఠం – 10**

# మరాఠా రాజ్యస్థాపన-జాతీయ చైతన్యం

**10.0. లక్ష్యం:**

17వ శతాబ్దంలో పశ్చిమ భారతదేశములో మహారాష్ట్రులలో జాతీయ చైతన్యం ఏర్పడుటకు దోహదం చేసిన పరిస్థితులు షాజీభాన్స్లే అహమద్ నగర్, బీజాపూర్ రాజ్య రాజకీయాలలో నిర్వహించిన పాత్ర వివరించబడింది. ఈ పాఠం మహారాష్ట్రులు ఏ కారణాలవలన దక్కన్ లో బలమైన రాజకీయశక్తిగా రూపొందారో సవివరంగా వివరిస్తుంది

**విషయ సూచిక**:


10.1 ఉపోద్ఘాతం

10.1.1 భౌగోళిక పరిస్థితులు

10.1.2 సామాజిక మత పునరుజ్జీవనం

10.1.3 రాజకీయ పరిస్థితులు

10.1.4 భాష - సారస్వతాలు

10.1.5 దక్కన్ సుల్తానుల బలహీనత

10.1.6 మొగలుల మతవిధానం.

10.1. శివాజీ అవతరణ

10.2. షాజీవంశం

10.2.1 అహమ్మద్ నగర్ ఆస్థానంలో షాజీ

10.2.2 భటవాడి యుద్ధం

10.2.3 షాజహాన్ దండయాత్ర

10.2.4 మొగల్ మన్సబ్ దారుగా షాజీఖాన్

10.2.5 అహమద్ నగర్ పతనం - బీజాపూర్ ఆస్థానంలో షాజీ

10.2.6 కర్ణాటక దండయాత్రలు

10.2.7 ఆదిల్ షా ఖైదులో షాజీ

10.2.8 షాజీ విడుదల

10.2.9 కర్ణాటకలో షాజీ

10.2.10 మహారాష్ట్రలో షాజీ

10.2.11 షాజీ మరణం

10.3 సారాంశము

10.4 నమూనా ప్రశ్నలు

10.5 చదువవదగిన గ్రంథాలు

## మహారాష్ట్రులలో జాతీయ చైతన్యం ఏర్పడుటకు దోహదం చేసిన పరిస్థితులు

**10.1ఉపోద్ఘాతం:**

క్రీ.శ.17వ శతాబ్దంలో మహారాష్ట్రులు విజృంభించి ఒక బలీయమైన రాజకీయ శక్తిగా దక్కనులో ఆవిర్భవించారు. అప్పటివరకు అనామకులుగా ఉన్న మహారాష్ట్రులు భారతదేశరాజకీయాలలో 17, 18 శతాబ్దాలలో ప్రముఖమైన పాత్రను నిర్వహించారు. మహారాష్ట్రుల రాజకీయ విజృంభణకు వారు నివసించిన ప్రాంత భౌగోళిక పరిస్థితులు, మరాఠా భక్తి ఉద్యమ ప్రబోధకులబోధనలు, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు, దక్కను సుల్తానుల బలహీనత, శివాజీ అవతరణ మొదలగు కారణాలు దోహదపడ్డాయి.

**10.1.1 భౌగోళిక పరిస్థితులు:**

మహారాష్ట్రుల రాజకీయ విజృంభణకు సమైక్య మహారాష్ట్ర జాతీయతాభివృద్ధికి వారు నివసించిన ప్రాంతపు భౌగోళిక పరిస్థితులు ఎంతో ఉపయోగపడ్డాయి. దక్కన్ పీఠభూమి పశ్చిమ ప్రాంతంలోని నర్మదా, కృష్ణా నదుల మధ్య ప్రాంతంలో మహారాష్ట్రులు విస్తరించి ఉన్నారు. ఈ ప్రాంతానికి రెండువైపులా రెండు పర్వత పంక్తులు వ్యాపించి సహజమైన రక్షణను కలిగించాయి. పడమటి కనుమలలోని సహ్యాద్రి పర్వతాలు ఉత్తరం నుండి దక్షిణ దిక్కుకు వ్యాపించి ఉండగా, వింధ్య, సాత్పురా పర్వతాలు తూర్పు నుండి పడమరలకు విస్తరించి ఉన్నాయి. ఈ పర్వతాలు చాలా ఎత్తయినవి కావడము వలన ఈ ప్రాంత వాతావరణము శీతలంగా ఉంటుంది. దీనికి తోడు ఈ ప్రాంతమంతా అడవులతోను, రాతినేలతోను కూడినందున, అత్యల్ప వర్షపాత కారణంగాను ఇక్కడ జనసాంద్రత తక్కువే కాకుండా వ్యవసాయం ఆశించినంత లాభదాయకంగా ఉండేదికాదు. గోధుమ, బార్లీ పంటలు చాలా తక్కువగా పండేవి. జొన్న, రాగి, సజ్జ మొదలగు పంటలను ఎక్కువ భూములలో సాగు చేస్తుండేవారు. వర్షాభావ పరిస్థితుల వలన ఈ ప్రాంతం తరచుగా కరువుకు గురవుతుండేది. ఈ ప్రాంతం వ్యవసాయానికి అనువైనది కానందున ఇక్కడి ప్రజలు జీవనోపాధి కోసం కష్టించి పనిచేయాల్సి వచ్చేది అందువలన ఇక్కడి ప్రజలు సహజంగానే ధృడకాయులుగా ఉండేవారు. మహారాష్ట్రులలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదీక్ష, సత్యభాషణ, ముక్కుకు సూటిగా పోయే స్వభావం మొదలగు సహజగుణాలు ఏర్పడటానికి మహారాష్ట్ర భౌగోళిక పరిస్థితులే కారణమయ్యాయి. పడమటి కనుమలలోని పర్వతాలు సమతలంగా ఉండి, నీటి వనరులతో వున్నందున అక్కడ కోటలు నిర్మించి స్వాతంత్ర్యాభిలాషులైన మహారాష్ట్రులు తమకంటే అధికులైన మొగలులను, బీజాపూర్ సుల్తానులను గెరిల్లా యుద్ధతంత్రంతో దీర్ఘకాలం ప్రతిఘటించటానికి, విజయం సాధించుటానికి అవకాశాన్ని కలిగించాయి.

**10.1.2 సామాజిక మత పునరుజ్జీవనం:**

మతవ్యవస్థలో అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్న బ్రాహ్మణుల ఆధిక్యానికి మహారాష్ట్రలో 15,16 శతాబ్దాలలో భక్తి ఉద్యమం కారణంగా ఆటంకం ఏర్పడింది. సమాజంలో బ్రాహ్మణులదే అగ్రస్థానమైనా మహారాష్ట్ర ప్రాంతంలో ఆవిర్భవించిన మతోద్యమాల పుట్టుక ద్వారా వచ్చే జన్మతః వచ్చిన ఆధిక్యత కంటే సద్గుణాలను పాటించడం ద్వారా వచ్చే ఆధిక్యత ఎక్కువని చాటిచెప్పారు. ఐరోపా ఖండంలో 16వ శతాబ్దంలో వచ్చిన ప్రొటెస్టెంట్ సంస్కరణోద్యమంవలే భారతదేశంలోకూడా ముఖ్యంగా దక్కనులో15,16 శతాబ్దాలలో సాంఘిక మత పునరుజ్జీవనోద్యమం ద్వారా సమాజంలో పేరుకుపోయిన సాంఘిక దురాచారాలను, వర్ణవ్యవస్థను ఖండిస్తూ భక్తి ఉద్యమ ప్రబోధకులు మహారాష్ట్రులలో నూతన చైతన్యాన్ని, ఉత్తేజాన్ని కలిగించారు. ప్రజాదరణ పొందిన ఈ భక్తి

ఉద్యమానికి కేంద్రం మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రమయిన పండరీపురం. ఈ ఉద్యమం అగ్రవర్ణాల నుండి కాక శూద్రవర్ణాల నుండి ఆవిర్భవించింది. దర్జీ, వడ్రంగి, కమ్మరి, మంగలి, తోటమాలి, మహర్లు వంటి వృత్తులను అనుసరించే సామాన్య వర్గం నుండి వచ్చిన సాధువులు, కవులు, తాత్వికులు మహారాష్ట్రులలో నూతన ధోరణలకు కారకులైనారు. అటువంటి వారిలో ఏకనాథ్, తుకారాం, రామదాసు, వామన్ పండిట్ మొదలగువారు ముఖ్యులు. వీరు ప్రజలలో భగవంతునిపై భక్తిని, సర్వమానవ సమానత్వాన్ని, వర్ణభేద రాహిత్యాన్ని ప్రచారం చేశారు. ఈ మతభోదకులు మరాఠీ భాషలో తమ సిద్ధాంతాలను ప్రచారం చేసి భాషాపరంగా కూడా మరాఠీ భాషాభివృద్ధికి తోడ్పడినారు. సమర్ధ రామదాసు 'దేశబోధ' అనే గ్రంథం ద్వారా మరాఠీ భాషను, మతాన్ని, జాతిని పునరుజ్జీవింపచేశాడు. 'మహరాష్ట్ర ధర్మము' అనే కొత్త సూత్రము ద్వారా మహరాష్ట్రులలో రాజకీయ ఐక్యాన్ని సాధించాలని శిష్యులకు బోధించాడు. వామదేవ్ మహమ్మదీయుల పాలనలో మహారాష్ట్రులు అనుభవిస్తున్న కష్టాలను వర్ణించి ఆ బాధల నుండి ప్రజలను విముక్తం చేయాలని ప్రభోదించాడు. భక్తి ఉద్యమ ప్రచారానికి తోడు పుణ్యక్షేత్రాలలో జరిగే ఉత్సవాలు మరాఠా ప్రజలలో ఐక్యతను పెంపొందించాయి. మహారాష్ట్రులలో సాధించిన సాంస్కృతిక పునరుజ్జీవనం వారి రాజకీయ విజృంభణకు అవకాశం కల్పించిందని ప్రముఖ చరిత్రకారుడు జాదూనాధ్ సర్కార్ అభిప్రాయం.

**10.1.3 రాజకీయ పరిస్థితులు:**

దేవగిరిని పాలించిన యాదవ వంశ పాలనాకాలంలో జరిగిన అల్లా ఉద్దీన్ ఖిల్జీ, మహమ్మద్ బీన్ తుగ్లక్ ల దండయాత్రల వలన దేవగిరి రాజ్యం ఢిల్లీ సుల్తానత్ లో భాగమయ్యింది. ఫలితంగా తరువాతకాలంలో మూడున్నర శతాబ్దాల పాటు మహమ్మదీయ పాలనకు ఈ ప్రాంతం గురైనది మహమ్మదీయ పాలకులు మహారాష్ట్ర పశ్చిమ తీరప్రాంతంలోను, ఇతర ప్రాంతాలలోను కొద్దిమందిమహారాష్ట్రులను దేశముఖ్ లుగా నియమించారు వీరు స్వతంత్రులుగా వ్యవహరించినా వీరికి రాజకీయముగా ఎటువంటి పలుకుబడి లేదు. అయితే 15వ శతాబ్దము నుండి దేశముఖ్ ల పలుకుబడి పెరగసాగింది. బహమనీ రాజ్యము పతనమయిన తరువాత దక్కన్ లో మహమ్మదీయుల ఆధిక్యత తగ్గడం ప్రారంభమయింది. బహమనీ రాజ్యము బీజాపూర్, అహమద్ నగర్, గోల్కొండ, బీదర్, బీరార్ రాజ్యాలుగా విడిపోయి వారిలో ఐకమత్యము, సహకారము లేని కారణంగా ఈ రాజ్యాలలో స్థానికులైన మహారాష్ట్రులకు రాజకీయాలలో స్థానం లభించింది ఈ కారణంగా మహారాష్ట్ర వంశాలు కొన్ని దాదాపు మూడు శతాబ్దాలకాలం మహమ్మదీయ రాజ్యాలయిన అహమద్ నగర్ బీజాపూర్, గోల్కొండ రాజ్యాలలో ఉద్యోగాలు చేసి సైనిక, పాలనా సంబంధమయిన రంగాలలో అనుభవాన్ని సంపాదించారు. ఈ రాజ్యాలలో కొంతమంది మరాఠా నాయకులు ఉన్నత పదవులు కూడా నిర్వహించారు. గోల్కొండ రాజ్యంలో మురారిరావు మంత్రిగాను, మదన్ పండిట్ దివాన్ పదవులను నిర్వహించారు. అదేవిధంగా నర్సోకల, యేసు పండిట్లు బీజాపూర్ రాజ్యంలో ముఖ్యమైన ఉద్యోగాలలో ఉన్నారు. అహమద్ నగర్ రాజ్యంలో దౌత్యపరమైన వ్యవహారాలన్నీ మరాఠా బ్రాహ్మణులే నిర్వహించేవారు. మొత్తంమీద 17వ శతాబ్దములో దక్కనులోని మహమ్మదీయ రాజ్యాలలో పౌర, సైనిక విభాగాలలో మహారాష్ట్రుల ప్రభావం మహమ్మదీయరాజ్యాలలో ఎక్కువగా ఉండేది ఈ రాజ్యాలలో వీరు పొందిన అనుభవం తరువాత కాలంలో మహమ్మదీయులను ఎదుర్కొన్నప్పుడు బాగా ఉపయోగపడింది. మరాఠానాయకులు ఈ రాజ్యాలలో 10000 నుండి 20000వరకు అశ్వికదళ అధిపతులుగా ఉంటూ ప్రతిఫలంగా జాగీర్లను పొందారు. శివాజీకి పూర్వమే దాదాపు ఎనిమిదిమంది మరాఠా జాగీరుదార్లు పశ్చిమ కనుమలలోని దుర్గాలతోపాటు ఆ ప్రాంతాలనంతా

తమ అదుపులో ఉంచుకున్నారు. ఈ జాగీర్దార్లపై అహమద్ నగర్, బీజాపూర్ సుల్తానుల సార్వభౌమాధికారం నామమాత్రంగానే సాగింది.

మాలిక్ అంబర్ వజీరుగా ఉన్న కాలంలో అహమద్ నగర్ రాజ్యంలో ఎంతోమంది మహారాష్ట్రులు ఉన్నతోద్యోగాలను పొందారు. వేలాది మరాఠా ప్రజలు సైనికులుగా చేరారు. మొగలులతో జరిగే యుద్ధాలలో పోరాడుటకు మహమ్మదీయులకంటే మహారాష్ట్రులే తగినవారని మాలిక్ అంబర్ గుర్తించి వారిని సైన్యములో చేరటానికి ప్రోత్సహించాడు. అంతేకాక వారికి గెరిల్లా యుద్ధ తంత్రంలో శిక్షణ ఇప్పించాడు ఫలితంగా మహారాష్ట్రులు గొప్ప గెరిల్లా యుద్ధవీరులుగా ప్రసిద్ధికెక్కారు షాజహాన్ పాలనాకాలంలో బీజాపూర్, గోల్కొండ, అహమద్ నగర్ రాజ్యాల ఉనికికి మొగల్ దండయాత్రల వలన ప్రమాదమేర్పడినపుడు మరాఠా జాగీరుదారులు తమ జాగీర్లను అభివృద్ధి చేసుకొనుటకు ప్రయత్నిస్తుండేవారు అందువలన గ్రాంట్స్ భావించినట్లు మహారాష్ట్రుల విజృంభణ హఠాత్తుగా 17వ శతాబ్దంలో సంభవించింది కాదు. మహారాష్ట్రులు బలమైన రాజకీయశక్తిగా ఆవిర్భవించడానికి దాదాపు 200 సంవత్సరాల కాలం పట్టింది. మరాఠా ప్రజలు మత, సాంఘిక, రాజకీయ రంగాలలో సాధించిన అభివృద్ధి, శక్తియుక్తుల కారణంగా వారికొక నూతనజీవితం ఉత్తేజము లభించాయి

**10.1.4 భాష - సారస్వతాలు:**

మహారాష్ట్రుల ఐక్యత విజృంభణకు మరాఠీభాష సాహిత్యం కూడా కొంతవరకు దోహదం చేశాయి. మరాఠీ సాహిత్యం ప్రాచీన హిందూ సంప్రదాయానికి చెందిన పురాణేతిహాసాల ఇతివృత్తాలతో రూపొందించబడింది వివిధ మతబోధకులు మహారాష్ట్రులలోని అన్ని వర్గాల ప్రజలకు అర్ధమయ్యేటట్లు మరాఠీభాషలో తమ సాహిత్యాన్ని రచించారు. తుకారామ్, రామదాసు, వామన పండిట్, మోరేపంత్ లు వ్రాసిన భక్తిగీతాలు, నీతిగీతాలు, అభంగాలు మరాఠీభాష తెలిసిన ప్రతివారు భక్తి శ్రద్ధలతో గానం చేస్తుండేవారు వీరు తమ రచనలద్వారా మహారాష్ట్ర సాంస్కృతిక పునరుజ్జీవనం సాధించి మరాఠా ప్రజల సమైక్యతకు తోడ్పడినారు. మరాఠీభాష, సాహిత్యాలవలన శివాజీకి పూర్వమే మహారాష్ట్రులలో జాతీయభావము సాంఘిక సమానత్వ భావాలు కలిగాయి.

**10.1.5 దక్కన్ సుల్తానుల బలహీనత**

అల్లా ఉద్దీన్ బహమన్ షా1347లో స్థాపించిన బహమనీ రాజ్యం 15వ శతాబ్దాంతానికి ఐదు రాజ్యాలుగా విడిపోయింది. ఈ ఐదు రాజ్యాలలో బీజాపూర్, అహమద్ నగర్, గోల్కొండ రాజ్యాలు బీదర్, బీరార్ రాజ్యాలను జయించి బలమైన రాజ్యాలుగా దక్కనులో అవతరించాయి. ఆదిల్ షాహి, కుతుబ్ షాహి వంశాల పాలనలో ఈ మూడు రాజ్యాలు తమలోతాము కలహించుకొంటూ విజయనగర రాజ్యంతోను, మొగలులతోను నిరంతరం చేసిన యుద్ధాల వలన నానాటికి బలహీనపడుతూ వచ్చాయి ఈ రాజ్యాలలో మహారాష్ట్రులు దేశముఖులుగా, దివానులుగా, మంత్రులుగా, జాగీర్దారులుగా, సైనికులుగా వివిధ హోదాలలో ఉద్యోగాలను నిర్వహించారు. అందువలన మహారాష్ట్రులకు దక్కను సుల్తానుల సైనికబలం బలహీనతలపట్ల సరి అయిన అవగాహన ఉన్నది. షాజహాన్, ఔరంగజేబు కాలంలో జరిగిన దక్కను దండయాత్రలవలన అహమద్ నగర్ రాజ్యము మొగల్ సామ్రాజ్యంలో కలిసిపోగా బీజాపూర్, గోల్కొండ రాజ్యాలు నామమాత్రంగా మిగిలాయి. ఈ రాజకీయ పరిస్థితుల కారణంగా బలహీనులయిన బీజాపూర్, గోల్కొండ సుల్తానులు విజృంభిస్తున్న మహారాష్ట్రులను అదుపు చేయటంలో విఫలమయినారు. దక్కన్ సుల్తానుల బలహీనతలను అవకాశంగా తీసుకొని మహారాష్ట్రులు విజృంభించి శివాజీ నాయకత్వంలో మహారాష్ట్రలో స్వరాజ్యాన్ని స్థాపించుకున్నారు

**10.1.6 మొగలుల మతవిధానం:**

ఔరంగజేబు, అతని వారసులు అనుసరించిన హిందూమతద్వేష సిద్ధాంతాలు మహారాష్ట్రులలో స్వధర్మరక్షణ భావాన్ని చైతన్యవంతం చేశాయి. అంతకుపూర్వమే మహారాష్ట్రులు తుకారాం రామదాసు మొదలగు వారి బోధనలవలన ఉత్తేజితులై మహారాష్ట్ర ధర్మాన్ని నిలబెట్టాలని నిర్ణయించుకొన్నారు ఇటువంటి స్థితిలో ఔరంగజేబు ప్రవేశపెట్టిన హిందూ మత విద్వేష చర్యలు మహారాష్ట్రులలో మరింత పట్టుదలను పెంచాయి హిందూమతాన్ని రక్షించుకోవటం కోసం అవసరమైతే మొగలులను హతమార్చాలని కూడా వీరు నిశ్చయించుకున్నారు.

**10.1.7 శివాజీ అవతరణ:**

మహారాష్ట్రులలో మొగలుల పట్ల విద్వేషభావాలు పెరుగుతున్న సమయంలో శివాజీ జన్మించాడు అహమద్ నగర్ రాజ్యము పతనమయిన తరువాత భక్తిమార్గ ప్రభోదకుల వలన సమర్ధుడయిన రాజకీయ నాయకుడు లేక రాజకీయ సంక్షోభానికి గురైనారు. అహమద్ నగర్ రాజ్యానికి వజీరు అయిన మాలిక్ అంబర్ ప్రోత్సాహం వలన మహారాష్ట్రులు రాజకీయ సైనిక రంగాలలో సుశిక్షితులైనారు. ఫలితంగా వీరిలో స్వాతంత్ర్య కాంక్ష నానాటికి అభివృద్ధి చెందసాగింది మహారాష్ట్రుల విజృంభణకు అన్నివిధాల అనుకూల పరిస్థితులు ఏర్పడిన సమయంలో శివాజీ జన్మించడం మహారాష్ట్రుల అదృష్టము మహారాష్ట్రులలో చెలరేగుతున్న భావాలను అవగాహన చేసుకుని వారిని మహమ్మదీయ దాస్యశృంఖలాల నుండి విముక్తి చేసి స్వేచ్ఛా జీవులుగా చేయుటకు శివాజీ చారిత్రాత్మకమైన కృషి చేశాడు. శివాజీ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు మహారాష్ట్ర జాతి పిత మహారాష్ట్ర సామ్రాజ్య నిర్మాత. 17వ శతాబ్దంలో మహారాష్ట్రుల విజృంభణకు శివాజీ పాత్ర ఎంతవరకుఅనే అంశంపై చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. ఇటువంటి వివిధ అభిప్రాయాలను సమన్వయపరచి ప్రముఖ చరిత్రకారుడు జాదూనాధ్ సర్కార్ 'మహారాష్ట్రులలో సాంస్కృతిక సాంఘిక ఐక్యాన్ని భక్తిమార్గబోధకులు సంస్కర్తలు సాధిస్తే మిగిలిన రాజకీయ ఐక్యాన్ని శివాజీ సాధించాడు'అని అభిప్రాయపడినారు.

**10.2.0 షాజీ వంశం:**

16వ శతాబ్దాంతానికి మహారాష్ట్రులలో జాదవ్ లఖూచి, భాన్ స్లే వంశాలు రాజకీయంగా ఉన్నత స్థితికి చేరుకొని ప్రసిద్ధికెక్కారు భాన్ స్లే వంశానికి చెందిన బాబాజీ భాన్ స్లే16వ శతాబ్దం మధ్యకాలంలో అహమద్ నగర్ రాజ్యంలోని హింగానిబెరడి, దివాల్ గావ్ గ్రామాలకు పాటిల్ గా పనిచేశాడు. అతని కుమారులైన మాలోజి భాన్ స్లే విఠోజి భాన్ స్లేలుదౌలతాబాద్ పర్వతాల సమీపంలోని వేరుల్ (ఎల్లోరా) గ్రామానికి వలసవెళ్ళి అక్కడ వ్యవసాయం చేసుకుంటుండేవారు. కాని వ్యవసాయం ఆశించినంత ఫలితాలనివ్వనందున జీవనోపాధికోసం సింధఖేడ్ జాగీరుదారు లఖూచి జాదవరావు వద్ద కాపలాదారులుగా చేరారు. కాని జాదవరావుతో ఏర్పడిన విభేదాల వలన మరల వేరుల్ గ్రామానికి వచ్చి వ్యవసాయం చేసుకోవటం ప్రారంభించారు. ఆ తరువాత మాలోజికి దొరికిన నిధిని ఉపయోగించి సైన్యసమీకరణ చేసి అహమద్ నగర్ రాజ్యంలో సైనికాధికారులయి క్రమేణా అహమద్ నగర్ రాజకీయాలలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. మాలోజీ భాన్ స్లే కుమారుడు షాజీభాన్ స్లే. షాజీ 1594 మార్చి 15వ తేదిన జన్మించాడు.

**10.2.1 అహమద్ నగర్ ఆస్థానంలో షాజీ:**

మొగలుల దండయాత్రల సమయంలో అహమదనగర్ రాజ్యానికి మాలోజీ చేసిన సేవలకు మెచ్చుకొని సుల్తాన్ అతనికి పూనా, సూపా జిల్లాల ప్రాంతాన్ని జాగీరుగా ఇచ్చాడు ఫలితముగా మాలోజి హోదా పెరిగి జాదవరావుతో సమానమైనాడు. జాదవరావు తన కుమార్తె జిజియాబాయిని షాజీభాన్స్లే కిచ్చి సింధఖేడ్ లో1605నవంబర్ 5న వివాహం చేశాడు. ఈ వివాహము జరిగిన కొద్ది కాలనికే జహంగీర్ దక్కన్ దండయాత్రలను ప్రారంభించాడు. ఈ దండయాత్రల సమయంలో లఖూచి జాదవరావు నిజాంషాహి ఆస్థానమునుండి వైదొలిగి మొగల్ కొలువులో చేరాడు. మాలోజి మాత్రం మాలిక్ అంబరుకు విశ్వాసపాత్రుడిగా కొనసాగాడు. 1620లో మాలోజి మరణించిన తరువాత జాగీరుతోపాటు అతడి పదవీ భాద్యతలను షాజీ భాన్స్లే స్వీకరించి అనతికాలంలోనే మాలిక్ అంబరుకు ముఖ్య అనుచరుడయినాడు. షాజీభాన్స్లేసోదరుడు షరీఫ్ జివిరోజి భాన్స్లే ఎనిమిదిమంది కుమారులు షాజీని అనుసరించి ఉండేవారు. యువకులు, ధైర్యసాహసాలు, పరాక్రమవంతులైన వీరి తోడ్పాటుతోనే మాలిక్ అంబర్ మరణించిన తరువాత మొగలుల దండయాత్రలనుండి నిజాంషాహి సుల్తాన్ రక్షణ బాధ్యతను షాజీ చేపట్టగలిగాడు.

జాదవరావు అహమద్ నగర్ శత్రువులైన మొగలుల పక్షం చేరటంతో భాన్స్లే లఖూచి కుటుంబాలమధ్య ఏర్పడిన వైరం షాజీ, జిజియాబాయిలమధ్య అనురాగం లోపించటానికి కారణమయ్యింది. షాజీ సూపాకు చెందిన మోహితె వంశములోని తుకాబాయిని వివాహము చేసుకున్నాడు.

**10.2.2 భటవాడి యుద్ధం:**

జహంగీరుపై తిరుగుబాటు చేసిన షాజహాన్ దక్కనుకు వచ్చి మాలిక్ అంబరుతో కలిశాడు. ఈ తిరుగుబాటును అణచుటకు జహంగీరు పంపిన పార్విజ్ 1624లో భటవాడి వద్ద అహమద్ నగర్ తో జరిగిన యుద్ధంలో మాలిక్ అంబరు వ్యూహంవలన విజయం సాధించలేకపోయాడు. ఈ యుద్ధంలో షాజిభాన్స్లే ప్రముఖపాత్ర వహించాడు. భట్వాడియుద్ధం తరువాత షాజీ పేరుప్రతిష్టలు నానాటికి ఇనుమడించడం అహమద్ నగర్ రాజ్యంలోని ఉద్యోగులలో అసూయను కలిగించింది. అందువలన 1625 నాటికి షాజీ అహమద్ నగర్ రాజ్యాన్ని విడిచి బీజాపూర్ రాజ్యంలో చేరాడు.

**10.2.3 షాజహాన్ దండయాత్ర:**

1625లో మాలిక్ అంబర్ మరణించిన తరువాత అహమద్ నగర్ రాజ్యం త్వరితగతిన పతనం చెందడం ప్రారంభమయింది. జహంగీరు తరువాత రాజ్యాధికారం చేపట్టిన మొగల్ చక్రవర్తి షాజహాన్ అహమద్ నగర్ రాజ్య ఆక్రమణకు సిద్ధమైనాడు. బాలాఘాట్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవటంలో విఫలుడైన ఖాన్ జహాన్ లోడి తిరుగుబాటు చేసి ముర్తాజా నిజాంషాహితో చేరాడు. 1629లో షాజహాన్ తిరుగుబాటు చేసిన ఖాన్ జహాన్ లోడీని శిక్షించుటకు అహమద్ నగర్ రాజ్యాన్ని జయించుటకు స్వయముగా దండెత్తి వచ్చాడు. పరిస్థితులు ప్రతికూలంగా మారటంతో అహమద్ నగర్ సుల్తాన్ సమర్థుడు, విశ్వాసపాత్రుడు అయిన షాజీని తిరిగి తన ఆస్థానానికి ఆహ్వానించాడు.

**10.2.4 మొఘల్ మన్సబ్ దారుగా షాజీఖాన్:**

అహమద్ నగర్ రాజ్యాన్ని జయించటం అనుకున్నంత సులభం కాకపోవటంతో షాజహాన్ దౌత్యనీతి ద్వారా నిజాంషాహి సుల్తానును లొంగదీయుటకు ప్రయత్నించాడు అందుకోసం పూర్వం నిజాంషాహి కొలువులో పనిచేసి

మొగలులపక్షం చేరిన జాదవరావు లఖూచీని ఉపయోగించాడు. 1629 జులై 25న నిజాంషా సంప్రదింపులు జరుపుటకు మొగల్ ఉద్యోగి అయిన జాదవరావును అతని దళాధిపతులతో సహా దౌలతాబాద్ కోటకు పిలిపించి వారందరిని హత్య చేయించాడు. ఈ హత్యాకాండ నిజాంషా ఆస్థానంలోని మరాఠా ఉద్యోగులలో భయాందోళనలు కలిగించింది. వారికి నిజాంషాపై నమ్మకం నశించి తమ రక్షణ గురించి ఆదుర్దా పడసాగారు. షాజీభాన్ స్లే కూడా తనకు రక్షణ లేదని భావించాడు. ఇటువంటి పరిస్థితులలో నిజాం షాను బలహీనుడిని చేయడానికి షాజీని నిజాంషాహీ దగ్గర ఉద్యోగాన్ని వదలి మొగల్ సైన్యంలో మన్సబ్ దారుగా చేరమని షాజహాన్ ఆహ్వానించాడు. పరిస్థితులు తనకు అనుకూలంగా లేవని భావించిన షాజీ షాజహాన్ ఆహ్వానాన్ని మన్నించి మొఘల్ మన్సబ్ దారుగా 1630 నవంబరు నుండి 1632 మార్చి వరకు పనిచేశాడు.

షాజీ భాన్ స్లే అహమద్ నగర్ ను విడిచిపెట్టడంతో గత్యంతరం లేక పరిస్థితులను చక్కదిద్దుటకు సుల్తాన్ ముర్తజా ఫతేఖాన్ ను తిరిగి వజీరుగా నియమించాడు. ఫతేఖాన్ వజీరు అయిన తరువాత రాజ్యరక్షణకు సుల్తాన్ ముర్తాజాను ఖైదుచేసి అతని కుమారుడైనహుస్సేన్ షాను సింహాసనమెక్కించి మొఘల్ చక్రవర్తితో సంధికి సిద్ధమయ్యాడు. కాని ఆ సమయానికి ముంతాజ్ మహల్ మరణించినందున షాజహాన్ అహమద్ నగర్ ఆక్రమణ భాధ్యతను సేనాధిపతి మహబత్ ఖానుకు అప్పగించి ఆగ్రాకు తిరిగి వెళ్ళాడు.

### 10.2.5 అహమద్ నగర్ పతనం - బీజాపూర్ ఆస్థానంలో షాజీ:

షాజహాన్ 1632లో ఆగ్రాకు తిరిగి వెళ్ళిన తరువాత షాజీ భాన్స్లే మొఘల్ ఆస్థానం నుండి వైదొలిగి మరల నిజాంషాహి పక్షం చేరాడు. మహబత్ ఖాన్ 1633 జూన్ 17నాటికి దౌలతాబాద్ కోటను జయించి ఫతేఖాన్ ను, హుస్సేన్ షాని జామ్ షాలను బంధించాడు. దౌలతాబాద్ పతనమైనా అహమద్ నగర్ రాజ్యం మొఘలులకు వశం కాలేదు. షాజీ అహమద్ నగర్ రాజ్య రక్షణకు సిద్ధమైనాడు. దౌలతాబాద్ పతనమైన మూడునెలలలోపే దుర్భేద్యమైన బీమ్ ఘడ్ కోటను నిజాంషాహి రాజ్యానికి నూతన రాజధానిగా చేసి ముర్తజా నిజామాషాహి III ను సుల్తానుగా ప్రకటించి అతని తరపున పాలనావ్యవహారాలను యధావిధిగా కొనసాగేటట్లు చేశాడు అంతేకాక రాజనీతిని ప్రదర్శించి బీజాపూర్ సహాయాన్ని కూడా పొంది సైన్యసమీకరణ చేసి మొగలులతో పోరాటానికి సిద్ధమయ్యాడు. షాజీ చేసిన ప్రయాత్నాల వలన మహబత్ ఖాన్ అహమద్ నగర్ రాజ్యాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోలేకపోయాడు. ఫలితంగా 1636 నాటికి షాజహాన్ దౌలతాబాద్ చేరుకుని షాజీని ఏకాకిని చేయుటకు బీజాపూర్, గోల్కొండ రాజ్యాలను సర్వనాశనం చేస్తామని బెదిరించి వారితో సంధి చేసుకొని వారి సహాయం షాజీకి అందకుండా చేసి అన్నివైపులనుండి అహమద్ నగర్ రాజ్యాన్ని ముట్టడించాడు. అయినా ధైర్యం కోల్పోని షాజీ 12000 సైన్యంతోనే నిజాంషాను మహోలి కోటలో ఉంచి రక్షించాడు. చివరకు మొఘల్, బీజాపూర్ సైన్యాలు మహోలికోటను ముట్టడించినందున విధిలేని పరిస్థితులలో కోటను, నిజాంషాహి సుల్తానును మొగలులకు అప్పగించి బీజాపూర్ సేనాధిపతి రణదుల్లా ఖాన్ సహాయంతో బీజాపూర్ ఆస్థానంలో ఉద్యోగంలో చేరటానికి అంగీకరించాడు. అతని సేవలకు ప్రతిఫలంగా ఒక జాగీరును ఇవ్వటానికి బీజాపూర్ సుల్తాన్ ఒప్పుకునాడు షాజహాన్ కూడా షాజీపట్ల వ్యక్తిగత శతృత్వం లేనందువలన, బీజాపూర్ సుల్తాన్ షాజీ ప్రవర్తన గురించి హామీ ఇచ్చినందువలన ఈ ప్రతిపాదనలకు అంగీకరించాడు. పరిస్థితులు తనకు వ్యతిరేకంగా ఉన్నప్పటికి షాజీ అధైర్యపడక తన పూర్వ వైభవాన్ని, జాగీరును కాపాడుకొనుటలో విజ్ఞతతో వ్యవహరించాడు. పూనా జగీరును, భార్య

జిజియాబాయిని, శివాజీని దాదాకొండదేవ్ రక్షణలో ఉంచి బీజాపూర్ సుల్తాన్ ఆదేశాల మేరకు 1635లో కర్ణాటక దండయాత్రల నిర్వహణలో నిమగ్నమైనాడు.

**10.2.6 కర్ణాటక దండయాత్రలు:**

బీజాపూర్, గోల్కొండ రాజ్యాలు మొగలుల దండయాత్ర కారణంగా తాము కోల్పోయిన తమ రాజ్యభాగాలకు ప్రతిగా దక్షిణ భారతదేశంపై దండయాత్రలు చేసి తమ రాజ్యాలకు జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలని భావించాయి. ఈ లక్ష్యంతో గోల్కొండ, బీజాపూర్ రాజ్యాలు కలసి దక్షిణ భారతంలో తాము జయించిన ప్రాంతాలలో తూర్పుభాగం గోల్కొండ రాజ్యానికి పడమటిభాగం బీజాపూర్ రాజ్యానికి చెందాలని ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటక ప్రాంతాన్ని జయించుటకు బీజాపూర్ సుల్తాన్ మహమ్మద్ ఆదిల్ షా రణదుల్లా ఖాన్ ను సైన్యాధిపతిగాను, అతనికి సహాయకుడిగా షాజీ భాన్ స్లేను పంపాడు. 1637-1640 మధ్యకాలంలో షాజీ మూడుసార్లు దండెత్తి పశ్చిమ కర్నాటక ప్రాంతాన్ని జయించాడు. ఈ దండయాత్రలలో ఇక్కలి, బెంగుళూరుప్రాంతాలను ఆక్రమించాడు. కర్నాటకలో కొత్తగా జయించిన ప్రాంతాలపాలనానిర్వహణకు బెంగుళూరు కేంద్రముగా షాజీని బీజాపూర్ ప్రతినిధిగా ఆదిల్ షా అనుమతితో రణదుల్లా ఖాన్ నియమించాడు

**10.2.7 ఆదిల్ షా ఖైదులో షాజీ:**

1643లో షాజీ మిత్రుడు శ్రేయోభిలాషి అయిన రణదుల్లా ఖాన్ మరణించుటతో బీజాపూర్ ఆస్థానంలో షాజీని సమర్థించేవారు లేకపోయారు. ఆ సంవత్సరమే షాజీ కుటుంబంతో సహా బీజాపూరుకు వచ్చాడు. బెంగుళూరులో షాజీ లేని సమయంచూసి మూడవ శ్రీరంగరాయలు తాను కోల్పోయిన భూభాగాలను తిరిగి ఆక్రమించుటకు ప్రయత్నాలు ప్రారంభించి వెల్లూరును స్వాధీనం చేసుకున్నాడు ఈ వార్త విన్న బీజాపూర్ సుల్తాన్ ఆగ్రహించాడు. బీజాపూర్ ఆస్థానంలోని షాజీ వ్యతిరేకులు అగ్నికి ఆజ్యం పోసినట్లు శ్రీరంగరాయలు షాజీల మధ్య సంప్రదింపులు జరిగి షాజీ శ్రీరంగరాయలను సమర్థిస్తున్నట్లు చెప్పారు ఈ సమయంలోనే శివాజీ సింహఘడ్ ను ఆక్రమించి స్వాతంత్ర్యం ప్రకటించాడు. శివాజీ స్వతంత్రంగా వ్యవహరించటానికి వెనుక షాజీ పాత్ర ఉన్నదని బీజాపూర్ సుల్తాన్అనుమానించాడు కాని శక్తిమంతుడైన షాజీని అదుపులోకి తీసుకురావటం అంత సులభమైన విషయం కాదని గ్రహించి 1648 జులైలో జింజీలో జరుగుతున్న తిరుగుబాటును అణచుటకు వెళ్ళిన షాజీని వేకువజామున గాఢనిద్రలో ఉన్న సమయంలో బంధించి బీజాపూరుకు రప్పించాడు.

**10.2.8 షాజీ విడుదల:**

షాజీ బీజాపూర్ చేరగానే బెంగళూర్, సింహఘడ్, పురంధర్ లను స్వాధీనం చేసుకోవటానికి నియమించబడిన బీజాపూర్ సైన్యాలు రెండుచోట్ల విజయం సాధించలేకపోయాయి. శివాజీ తన తండ్రిని విడిపించుకొనుటకు దక్కనులో రాజప్రతినిధిగా ఉన్న మురాద్ బక్ష్ సహాయాన్ని అర్థించాడు. ఈలోగా సుల్తాన్ తరుపున ఖాన్ అహమ్మద్ షాజీతో సంప్రదింపులు జరిపాడు. సింహఘడ్, బెంగుళూరులను సుల్తానుకు అప్పగించి అంతకు పూర్వంవలె సుల్తాన్ సేవలో షాజీ కొనసాగాలని ప్రతిపాదించాడు షాజీ ఈ ప్రతిపాదనలకు అంగీకరించి తాను కాని తన కుమారులు కాని బీజాపూర్ సుల్తాన్ కెన్నడూ విరోధులం కాదని చెప్పి సింహఘడ్ బెంగుళూరులను బీజాపూర్ అధికారులకు స్వాధీనం చేయవలసిందిగా తన కుమారులకు వర్తమానం పంపాడు. ఫలితంగా 1649 మే 16న షాజీని విడుదల చేసి తంజాపూర్ మొదలగు ప్రాంతాల ఆక్రమణను పూర్తి చేయవలసిందిగా ఆదిల్ షా కోరాడు.

**10.2.9 కర్ణాటకలో షాజీ:**

కర్ణాటకకు తిరిగి వచ్చిన షాజీ రాయచూర్ అంతర్వేదిలోని కనకగిరిని ముఖ్యకేంద్రంగా చేసుకొన్నాడు. రెండవభార్య కుమారుడు వెంకోజీ బెంగుళూరులో ఉండగా శంభాజి కనకగిరిలో తండ్రికి సహాయకారిగా ఉన్నాడు. కనకగిరి పాలెగార్ అయిన అప్పాఖాన్ 1654లో తిరుగుబాటు చేసినపుడు జరిగిన యుద్ధంలో శంభాజీ మరణించాడు.

**10.2.10 మహారాష్ట్రలో షాజీ:**

శివాజీ మహారాష్ట్రలో విస్తరింపజేస్తు న్న స్వతంత్రరాజ్యంపట్ల శివాజీ ప్రణాళికల గురించి షాజీ సహకారం పూర్తిగా ఉన్నప్పటికి తాను ఆ కార్యక్రమంలో ప్రత్యక్ష్యంగా పాల్గొ నకుండా చివరి వరకు షాజీ బీజాపూర్ సుల్తా నులకు విశ్వాసపాత్రుడైన సేవకునిగానే ఉన్నాడు. 1659లో శివాజీ అఫజల్ ఖాన్ ను వధించిన తరువాత ఆలీ ఆదిల్ షాషాజీను శివాజీతో సంధి సంప్రదింపులకు పంపాడు. బీజాపూర్ సుల్తానులు తమకు ఉపాధి కల్పించినవారని, అందువలన బీజీపూర్ రాజ్యంపై ఇక పై దండయాత్రలు జరుపవద్దని షాజీ కోరగా శివాజీ అంగీకరించాడు. తన మాట ప్రకారం షాజీ బ్రతికి ఉన్నంతవరకు శివాజీ బీజాపూర్ రాజ్యంపై దండయాత్ర చేయలేదు. శివాజీతో కలసి షాజీ మహారాష్ట్రలోని త్రయంబక్, నాసిక్, బెల్గా ం ప్రాంతాలను పరిశీలించి మహద్ సమీపంలోని రైరీ ప్రాంతాన్ని సురక్షితమైనదిగా భావించి దానిని మరాఠా రాజ్య రాజధానిగా ఎన్ని క చేశాడు. తరువాత శివాజీ రైరీలో రాయగడ్ కోటను నిర్మించి రాజధానిగా చేసుకున్నాడు.

**10.2.11 షాజీ మరణం:**

1663లో బెంగుళూరుకు షాజీ చేరుకున్నాడు. 1664లో బెదనూరు నాయకరాజు తిరుగుబాటు చేయగా ఆ తిరుగుబాటును అణచుటకు షాజీ బెదనూరు వెళ్ళాడు. తిరుగుబాటును అణచి బెంగుళూరుకు తిరిగి వచ్చే మార్గమధ్యంలో బసవపట్టణంలో మజిలీ చేసిన షాజీ బసవపట్టణం అడవులలో వేటాడుతూ గుర్రంపైనుండి పడి 1664 జనవరి 23న షాజీ మరణించాడు.

ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన షాజీ తన స్వశక్తితో అహమద్ నగర్, బీజాపూర్ రాజ్యాల రాజకీయాలలో కీలకమైన పాత్రను నిర్వహించాడు.

**10.3సమీక్ష:**

క్రీ.శ. 17వ శతాబ్దంలో దక్కనులో మహారాష్ట్రు లు ఒక బలీయమైన రాజకీయశక్తిగా ఆవిర్భవించారు ఈ రాజకీయ విజృంభణకు వారు నివసించిన ప్రాంతంలోని భూగోళ పరిస్థి తులు, మతభోధనలు, రాజకీయ, సాంఘిక సాంస్కృతిక పరిస్థితులు ముఖ్య కారణాలు కాగా, దక్కను సుల్తా నుల బలహీనత, శివాజీ ఏర్పరచిన బలమైన రాజ్యస్థాపన మరికొన్ని కారణాలుగా పేర్కొనవచ్చును. హిందూమత పునరుజ్జీవము,ఇస్లాం మతీకరణతో మొదలైనది. దానిని ఎదిరించిన వంశాలు షాజీ వంశముతో ప్రారంభమైనవి. షాజీ భాన్స్లే తనదౌత్యనీతితో, యుద్ధతంత్రంతో మరాఠా రాజ్యానికి ప్రాణంపోసి దాని ఉన్న తస్థితికి కారకుడయ్యాడు

**10.4 నమూనా ప్రశ్నలు:**

1. మహారాష్ట్రు లలో రాజకీయ చైతన్యము ఆవిర్భవించుటకు కారణాలను వివరింపుము.
2. షాజీ భాన్ స్లే అహమద్ నగర్,బీజాపూర్ రాజ్య రాజకీయాలలో నిర్వహించిన పాత్రను విశ్లేషించండి
3. షాజీ భాన్ స్లే మరాఠారాజ్యస్థాపనకు చేసిన సేవను వివరింపుము.

**10.5 చదువదగిన గ్రంథాలు:**

1. Banerjee., A.C:A New History of Medieval India,New Delhi, 1986.
2. Duff. James Grant: History of the Marathas (3 Vol.) Calcutta, 1918.
3. Ranade. M.G.:Rise of the Maratha Power. Delhi, 1961.
4. Sardesai. G.S.:New History of the Marathas (3 Vol.) Bombay, 1957.
5. Sarkar. J.N.:Shivaji and His Times. London, 1920.
6. Sarkar. J.N.: House of Shivaji, New Delhi, 1978
7. Shervani. H.K. (ed):History of the Medieval Deccan, Hyderabad, 1973.
8. Srivatsava. A.L.: History of India. Agra, 1977.

**డా. కొండా శ్రీనివాసులు**

**పాఠం - 11**

# శివాజీ – రాజ్యస్థాపన-పరిపాలన

**11. లక్ష్యం**:

ఈ పాఠంలో శివాజీ జీవితం, స్వరాజ్యస్థాపనకు చేసిన ప్రయత్నాలు, శివాజీ ప్రవేశపెట్టిన పాలనా సంస్కరణలు వివరించబడ్డాయి

**విషయ సూచిక:**


11.1 ఉపోద్ఘాతము

11.1.1 జననము - విద్యాభ్యాసం

11.1.2 తొలి రాజకీయ జీవితం

11.1.3 కొంకణ్ - జావలీల ఆక్రమణ

11.1.4 జంజీర సిద్దీలు

11.1.5 బీజాపూర్ సుల్తానుతో యుద్ధాలు

11.1.6 మొగలులతో యుద్ధాలు

11.1.7 సూరత్ ముట్టడి

11.1.8 పురందర్ సంధి

11.1.9 మొగల్ దర్బారులో శివాజీ

11.1.10 స్వరాజ్య పునరాక్రమణ

11.1.11 కర్ణాటక దండయాత్రలు

11.1.12 పట్టాభిషేకం

11.1.13 రాజ్యవిస్తీర్ణము

11.2 ఉపోద్ఘాతము

11.2.1 శివాజీ ప్రభుత్వ స్వరూపం

11.2.2 అష్ట సూత్రాలు

11.2.3 కేంద్రప్రభుత్వం

11.2.4 రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు

11.2.5 భూమిశిస్తు విధానము

11.2.6 చౌత్

11.2.7 సర్దేశిముఖి

11.2.8 సైనిక సంస్కరణలు

11.2.9 రక్షణ దుర్గాలు- పాలనా విధానము

11.2.10 యుద్ధ విధానము - నిబంధనలు

11.2.11 ఘనత

11.3 సారాంశము

11.4 నమూనా ప్రశ్నలు

11.5 చదువదగిన గ్రంథాలు

**శివాజీ జీవితం -స్వరాజ్యస్థాపన**

**11.1 ఉపోద్ఘాతం:**

శివాజీకి మహారాష్ట్రచరిత్రలోనేగాక భారతదేశచరిత్రలో కూడా సముచితమైన స్థానమున్నది ఒక జాగీరుదారు కుమారుడిగా జీవితాన్ని ప్రారంభించి మహారాష్ట్రులలో స్వాతంత్రాభిలాషను కలిగించి హిందూ ధర్మరక్షణకు శివాజీ చారిత్రాత్మకమైనపాత్రను నిర్వహించాడు. భారతదేశచరిత్రలో బాబర్ వలె వంశస్థాపకుడిగా అక్బరువలె సామ్రాజ్యస్థాపకుడిగాకాక స్వాతంత్ర్యవీరుడిగా, జాతిపితగా మహారాష్ట్ర దాస్యవిమోచకునిగా శివాజీ ప్రసిద్ధికెక్కాడు ఇతడు మహారాష్ట్రలో స్వశక్తితో స్థాపించిన రాజ్యం చిన్నదే అయినా ఆ రాజ్యం పునాదులపైనే మహారాష్ట్రుల అధికారం అతని తరువాత కాలంలో భారతదేశమంతటా వ్యాపించింది. మొగల్ చక్రవర్తులనే ఎదిరించి చరిత్రలో మహారాష్ట్రులకు ప్రముఖస్థానాన్ని సంపాదించి పెట్టాడు ఈ కారణం వలననే భారతదేశ చరిత్రలో 1558 - 1571మధ్యకాలాన్ని మొఘుల్ - మరాఠా యుగంగా చరిత్రకారులు పరిగణిస్తున్నారు

**11.1.1 జననము - విద్యాభ్యాసము:**

శివాజీ జన్మదినాన్ని గురించి చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. కొంతమంది చరిత్రకారులు ఏప్రిల్ 6, 1627 అని భావిస్తుండగా మరికొంతమంది ఫిబ్రవరి 19, 1630 అని అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర - మొగల్ చరిత్ర రచనలో ప్రముఖుడైన జాదూనాథ్ సర్కార్ అభిప్రాయంలో శివాజీ జన్మించినది ఏప్రిల్ 10, 1627. శివాజీ జున్నారుకు సమీపంలోని శివనేర్ దుర్గంలో షాజీ భాన్స్లే జిజియాబాయిలకు జన్మించాడు. శివాజీ తండ్రి షాజీ భాన్స్లేఅహమద్ నగర్ రాజ్యంలో జాగీరుదారు. షాజీభాన్స్లే జాగీరు పునా జిల్లా లోని చకన్ నుండి ఇందపూర్ వరకు, సుపా, సిర్వాల్, వై,ప్రాంతాలున్న ప్రదేశము. ఈ జాగీరుకు పశ్చిమాన పడమటి కనుమలు తూర్పున భీమానది, ఉత్తరాన ఘోడ్ నది దక్షిణాన నీరానదులు సరిహద్దులు. షాజీ వంశమైన భాన్స్లే వంశానికి జిజియాబాయి వంశమైన లఖూచి వంశానికి మధ్య గల వైరం కారణంగాను, షాజీభాన్స్లే తుకాబాయి మొహితేను వివాహం చేసుకున్నందు వలన, అస్థిరమైన రాజకీయ కారణాలవలన శివాజీ తండ్రికి దూరంగా పెరగవలసి వచ్చింది. ఈ కారణాలవలన శివాజీ బాల్యం నుండి తల్లి పర్యవేక్షణలో శిక్షితుడయినాడు.

అహమ్మద్ నగర్ పతనం తరువాత షాజీ పూనా జాగీరును జిజియాబాయి, శివాజీలకిచ్చి బీజాపూర్ వెళ్ళాడు. తన జాగీర్,. భార్యాబిడ్డల సంరక్షకునిగా దాదాజీ కొండదేవ్ ని నియమించాడు. దాదాజీ కొండదేవ్ క్రీ.శ. 1636 నుండి 1647 వరకు ఎంతో విశ్వాసముతో జాగీరును సంరక్షించాడు. ఇతని పర్యవేక్షణలో శివాజీ సాధారణ విద్యలతోబాటు ఆయుధవిద్య, గుర్రపుస్వారీ నేర్చుకున్నాడు. కుస్తీ కత్తియుద్ధంలోను, బరిసెలు విసరటంలోను, ఈతలోను, మారువేషాలు వేయడంలోను, పక్షుల, జంతువుల ధ్వనులను అనుకరించటంలోను శివాజీ గొప్పనేర్పును సంపాదించాడు.

జిజియాబాయి, సమర్ధ రామదాసు, దాదాజీ కొండదేవులు శివాజీని బాగా ప్రభావితం చేశారు. జిజియాబాయి శివాజీకి బాల్యంనుండి రామాయణ, మహాభారతాలలోని వీరోచిత గాథలను, రాజపుత్రుల ధైర్యసాహసాలను, యాదవ రామచంద్ర వంశరాజుల వైభవాన్ని వర్ణిస్తూ ఎన్నో కథలను చెబుతుండేది హేమాద్రి,

జ్ఞానేశ్వర్ మొదలగు భక్తి మార్గ ప్రబోధకుల జీవిత కథలను, మహమ్మదీయుల దండయాత్రల వలన మహారాష్ట్రులు అనుభవించిన కష్ట నష్టాలు, బాధలను గురించి తరచు చెబుతుండేది. ఫలితంగా శివాజీలో మహారాష్ట్రులను మహమ్మదీయులనుండి రక్షించాలనే ధృడ సంకల్పం కలిగింది.

**11.1.2 తొలి రాజకీయజీవితం:**

శివాజీ క్రీ.శ. 1642 నాటికి శిక్షణను పూర్తిచేసి షాజీఖాన్ స్లే ఆహ్వానం మేరకు తల్లితో, భార్య సాయిబాయిలతో బెంగుళూరు జాగీరును దర్శించాడు. బెంగుళూరు జాగీర్లో రెండు సంవత్సరాలు ఉండి ఆ ప్రాంతమంతా తిరిగి పరిస్థితులను అవగాహన చేసుకున్నాడు తండ్రితో తన భవిషత్కార్యక్రమాలు చర్చించి అతని అనుమతితో ధన, సైన్య సహాయముతో క్రీ.శ. 1644 నాటికి పూనా చేరుకున్నాడు. బీజాపూర్, మొగల్ సరిహద్దులపై దాడి చేయటానికి ముందు మహారాష్ట్ర పశ్చిమ తీరప్రాంతములో ఉన్న స్వతంత్ర మహారాష్ట్ర దేశముఖులను, పూనా జాగీరుకు సరిహద్దులలోని ప్రాంతాలను ఆక్రమించుటకు నిర్ణయించుకొన్నాడు తన సంరక్షకుడైన దాదాజీ కొండదేవ్ సహకారముతో సైనిక విద్యలలో ప్రసిద్ధులైన పన్నెండు మావలి వంశాలవారిని తన సైన్యములో చేర్చుకున్నాడు గోమాజీనాయక్, పానసంచాల్, లిసాజీకంక్, తానాజీమాలుస్రె, బాజీ పానల్ వర్, బాజీరామ్ జిద్దెల మొదలగు మావలినాయకులుశివాజీకి సహాయపడినవారిలో ముఖ్యులు, ఈవిధంగా సమకూర్చుకొన్న సైనికులతో శివాజీ 1644 - 45లో రైరి కొండలలో ఉన్న రాయిరేశ్వర్ ఆలయంలో స్వధర్మ రక్షణకు తన శాయశక్తులా కృషి చేస్తానని ప్రమాణం చేసి దండయాత్రలు ప్రారంభించాడు.

ఈ దండయాత్రలో భాగంగా శివాజీ మొదట 1646లో బీజాపూర్ ఆధీనంలో ఉన్న తోరణగిరి దుర్గాన్ని ఆక్రమించాడు. ఆ దుర్గంలో లభించిన రెండు లక్షల హన్నులను ఉపయోగించి తోరణకు తూర్పున ఐదుమైళ్ళ దూరంలో రాయగడ్ అనే దుర్గాన్ని నిర్మియటయే కాక సైన్యాన్ని వృద్ధి చేసుకొన్నాడు తోరణ దుర్గాన్ని ఆక్రమించినా ఆంతరంగిక సమస్యల కారణంగా కొంతకాలం వరకు బీజాపూర్ ప్రభుత్వము శివాజీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. శివాజీ ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని 1648నాటికి చకన్, కొండన, పురందర్, సూపా, బారామతి ప్రాంతాలను ఆక్రమించి భీమా, నీరా నదుల మధ్యన తన జాగీరు సరిహద్దుల రక్షణను పటిష్టం చేశాడు. శివాజీని అదుపు చేయుటకు బీజాపూర్ సుల్తాన్1648లో శివాజీ తండ్రి షాజీని ఖైదు చేశాడు. శివాజీ తన తండ్రిని విడిపించుకొనుటకు బీజాపూర్ శతృవులైన మొఘల్ సహాయాన్ని పొందుటకు ప్రయత్నించాడు. కాని షాజహాన్ ఈ విషయంలో జోక్యం కలిగించుకోవటానికి నిరాకరించాడు. శివాజీ, వెంకోజీలు బెంగుళూరు, కొండాన కోటలను బీజాపూర్ సుల్తానుకు స్వాధీనం చేసిన తరువాత 1649 మే నెలలో షాజీ భాన్ స్లే విడుదల చేయబడినాడు. 1652 - 53 నాటికి సింహఘడ్ ను ఆక్రమించటంతో శివాజీ తొలి దండయాత్రలు పూర్తయినవి. తన భవిష్యత్ దండయాత్రలకు సింహగడ్ ఆక్రమణ విజయ చిహ్నంగా భావించి శివాజీ దానికి విజయదుర్గమని పేరుపెట్టి తన విజయాలకు సూచనగా విజయశకమనే నూతన శకాన్ని 1653 నుండి ప్రారంభించాడు. తరువాత తన సైన్యాన్ని ఆధునికీకరించుటకు రాజాపూర్లో ఉన్న ఆంగ్లేయులతోనూ వింగ్రోలాలో ఉన్న డచ్చివారితోను, చౌనుల్ లో ఉన్న పోర్చుగీసువారితోను శివాజీ స్నేహ సంబంధాలు ఏర్పరచుకొన్నాడు.

**11.1.3 కొంకణ్ - జావలీల ఆక్రమణ:**

చకన్, కొండాన ఆక్రమణల తరువాత బీజాపూర్ సుల్తాన్ షాజీని బంధించినందున తన తండ్రిని విడిపించుటకు కొండానే దుర్గాన్ని ఇవ్వడమేకాక బీజాపూర్ సరిహద్దులపై దండయాత్రలనే ఆపవలసి వచ్చింది. ఈ

కారణాలవలన 1649 నుండి 1657 వరకు శివాజీ ఇతర ప్రాంతాలపైన తన దృష్టి మరలించాడు. మొదట జావలిని ఆ తరువాత కొంకణను ఆక్రమించాడు. దక్షిణ నైఋతి దిశలలో తన రాజ్యాన్ని విస్తరింపచేయుటకు జావలి ఆటంకంగా ఉన్నదని గ్రహించిన శివాజీ జావలిని ఆక్రమించి దక్షిణదిశలో తన రాజ్యాన్ని వ్యాపింపచేయుటకు. ఒక పథకం వేశాడు. జావలి స్వతంత్ర పాలన సాగిస్తున్న మహారాష్ట్ర దేశముఖులలో ఒకరైన మోరే వంశం వారి ఆధీనంలో ఉన్నది. మొదటినుండి భాన్ స్లే వంశానికి మోరే వంశానికి సంబంధాలు లేవు. అంతేకాక శివాజీ తలపెట్టినస్వరాజ్య స్థాపనలో పాల్గొ నడానికి వీరు అంగీకరించకపోగా ఆదిల్ షాకు సహకరించటానికి సిద్ధమయ్యారు. 1648లో వృద్ధుడైన జావలిరాజు దౌలతరావ్ మోరే మరణించాడు. అతని తరువాత అధికారం చేపట్టిన యశ్వంతరాయ్ మోరే (చంద్రరావు మోరే)తో శివాజీ మరొకసారి సంప్రదింపులు జరిపినా ప్రయోజనం లేకపోయింది. గత్యంతరం లేక శివాజీ దండోపాయానికి దిగినాడు. యశ్వంతరావు మోరేను రఘునాధ్ బల్లా ల్ కోర్దేతో హత్యచేయించి వెంటనే 1656 జనవరి 25న జావలికోటను ముట్టడించాడు. యశ్వంతరావు ఇద్దరు కుమారులు జావలిని వదలి రైరికి పారిపోయారు. యశ్వంతరావు దివాను, బంధువూ అయిన హనుమంతరావు మోరేను సంప్రదింపులకు పిలిచి మోసంతో హత్య చేయించాడు. ఆ తరువాత ఆరువారాలు జావలిలో ఉండి తాను జయించిన ప్రాంతాల రక్షణకు తగిన కట్టుదిట్టాలు చేసి రైరీలో తలదాచుకొన్న యశ్వంతరావు మోరే కుమారులైన కృష్ణాజీమోరే బాజీలను ముట్టడించి వారిని బంధించాడు. కృష్ణాజీని పూనా కారాగారానికి తరలించి ఆదిల్ షా సుల్తానుతో రహస్యంగా సంప్రదింపులు జరుపుతున్నాడనే నెపంతో అతనికి శిరచ్ఛేదం చేయించాడు. బాజీ కారాగారం నుండి తప్పించుకొని 1665లో జైసింగుతో కలిసి శివాజీపై దండయాత్రలో పాల్గొన్నాడు జావలిని ఆక్రమించుటకు శివాజీ జరిపిన హత్యాకాండ అతనికి మాయని మచ్చని మిగిలించింది అని జాదూనాద్ సర్కార్ అభిప్రాయం. అయితే రాజకీయ కారణాలవలన శివాజీ ఈ హత్యాకాండ జరుపవలసివచ్చిందని, జావలి ఆక్రమణ శివాజీ స్వరాజ్యవిస్తరణలో ముఖ్యఘట్టమని చరిత్రకారులందరు అంగీకరించారు

జావలిని ఆక్రమించుట వలన శివాజీకి దక్షిణ దిశలో తన రాజ్యాన్ని విస్తరింపచేయుటకు అవకాశం కలిగింది. బావలిని జయించటం వలన ఆ ప్రాంతంలోని మావల్ జాతివారు వేలకొద్ది శివాజీ సైన్యములో చేరారు మోరే వంశం తరతరాలుగా కూడబెట్టినధనసంపద శివాజీ చేజిక్కింది 1656 ఏప్రిల్ నాటికి శివాజీ దుర్భేధ్యమైన రాయగడ్ దుర్గాన్ని మోరేలనుండి స్వాధీనపరచుకొని తన కార్యకలాపాలకు కేంద్రంగా చేసుకొన్నాడు. ఆ తరువాత అక్టోబర్ నాటికి సూపా జిల్లా ను ఆక్రమించాడు

పడమటి కనుమలకు తీరప్రాంతానికి మధ్యనున్న ప్రాంతమే కొంకణం. ఈ ప్రాంతంలో కొంతభాగం ఆదిల్ షా అధికారంలోను, మరికొంత భాగం జంజీరను పాలించే సిద్దీల అధికారంలోను ఉన్నది శివాజీ జావలి దండయాత్రలో ఉన్న సమయంలో ఆదిల్ షా కొంకణంలోని కల్యాణ్ దుర్గాధిపతి అయిన ముల్లా అహమ్మద్ ను డబ్బు వసూలు చేసి పంపవలసిందని ఆజ్ఞాపించాడు కల్యాణ్ నుండి డబ్బు బీజాపూరుకు రావటానికి సిద్ధంగా ఉందని విని శివాజీ కొంకణంపై 1657 ఆగష్టులో దాడి జరిపించాడు శ్యామరాజ్, నీలకంఠ్, దాదాజీ బాపూజీ అనే సేనాధిపతులు చాలా సులభంగా కల్యాణ్, మాహులి, భివాండి దుర్గాలను ఆక్రమించి మహద్ ప్రాంతం వరకు పురోగమించారు క్రీ.శ.1660 నాటికి కొల్హాపూర్ వరకు దండెత్తి ఆ ప్రాంతమంతా జయించారు ఫలితంగా థాణా, కొలాబా జిల్లాలు పూర్తిగా శివాజీకి స్వాధీనమయ్యాయి. కల్యాణిని శివాజీ నౌకా కేంద్రముగా చేసుకున్నాడు. పొరుగునే ఉన్న పోర్చుగీసు వారి

వర్తకస్థావరమైన డామన్ పై దండెత్తగా పోర్చుగీసువారు ప్రతి సంవత్సరం కప్పం చెల్లించుటకు అంగీకరించారు. కొంకణ ఆక్రమణలో శివాజీ ఎంతో ధనాన్ని సంపాదించాడు.

**11.1.4 జంజీర సిద్దీలు:**

కొంకణ ప్రాంతాన్ని ఆక్రమించుకొన్న తరువాత ఆ సమీపంలోని జంజీర సిద్దీలతో కూడా శివాజీ పోరాడవలసి వచ్చింది. జంజీరద్వీపము బొంబాయికి దక్షిణం 162కి.మీ. దూరంలో ఉన్నది. సిద్దీలు అబిసీనియా దేశానికి చెందినవారు. వర్తకం వారి ప్రధాన జీవనోపాధి. వీరు జంజీర ద్వీపాన్ని నిజాంషాహి పాలనాకాలంలో సుల్తాన్ అనుమతితో దత్తం చేసుకున్నారు. అహమ్మద్ నగర్ రాజ్యం పతనమైన తరువాత వీరు కొంతవరకు బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా అధికారాన్ని అంగీకరించారు. సముద్రయానంలో జరిగే వ్యాపారమంతా వీరి ఆధీనంలో జరుగుతుండేది. మహారాష్ట్ర పశ్చిమ తీరప్రాంతమంతా తన ఆధీనంలోకి తీసుకొని రావాలని శివాజీ నిశ్చయించుకొన్నాడు. క్రీ.శ. 1657 సం॥లో ఉత్తరకొంకణంలోని భివాండిని ముఖ్యనౌకా కేంద్రముగా మార్చి సిద్దీలను జయించాలని ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది. సముద్రంపై జంజీర సిద్దీల ప్రాబల్యాన్ని తగ్గించుకొనుటకు ఐరోపా దేశాలవారితో శివాజీ సంప్రదింపులు ఎంతో కాలం జరిపాడు. క్రీ.శ. 1675నాటికి 700 నౌకలను జంజీర ఆక్రమణకోసమే ప్రత్యేకంగా నిర్మించాడు. నౌకాదాడులు జరిపి, జంజీరకు సమీపంలో ఉన్న పోండ, కార్వార్, సోంధ ప్రాంతాలను జయించి ఆక్రమించాడు. కాని ఎన్ని ప్రయత్నాలు చేసినా శివాజీ జంజీర సిద్దీలను ఓడించి జంజీర ద్వీపాన్ని మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాడు.

**11.1.5 బీజాపూర్ సుల్తాన్ తో యుద్ధాలు:**

శివాజీ 1646లో తోరన, కొండాన దుర్గాలను ఆక్రమించిన తరువాత 1659 వరకు బీజాపూర్ రాజ్యంపై దండయాత్రలు జరుపలేదు. అయితే ఈ మధ్య కాలంలో శివాజీ ఇతర ప్రాంతాలలో అనేక కోటలను ఆక్రమించి తన అధికారాన్ని పటిష్టం చేసుకొన్నాడు. కొంకణ దండయాత్ర సమయంలో ఐరోపా వారి వర్తకస్థావరాలను ముట్టడించి ఎంతో ధనాన్ని వసూలు చేశాడు. షాజహాన్ అనారోగ్యం పాలు కాగా అతని కుమారులు వారసత్వయుద్ధంలో నిమగ్నులై ఉండటంతోపాటు, బీజాపూర్లో సమర్థుడైన సేనాని లేకపోవడంతో శివాజీ బీజాపూర్ రాజ్యంపై యుద్ధానికి సిద్ధపడినాడు. బీజాపూర్ సుల్తాన్ రెండవ అలీ ఆదిల్ షా కూడా వారసత్వయుద్ధంలో విజయం సాధించి అధికారం చేపట్టిన ఔరంగజేబు ఉత్తర భారతదేశంలో తన అధికారాన్ని పటిష్టం చేసుకోవాలనే ప్రయత్నంలో ఉన్నందువలన శివాజీని అదుపులోకి తేవటానికి అదే మంచి సమయమని తలంచాడు. శివాజీ ఆక్రమించిన బీజాపూర్ కోటలనే తిరిగి స్వాధీనం చేసుకొనుటకు 1659లో రెండవ అలీ ఆదిల్ షా అఫజల్ ఖాన్ అనే సేనానిని పెద్ద సైన్యంతో పంపాడు. "శివాజీని అతని గుర్రం దిగకుండానే సంకెళ్లతో బంధించి తీసుకువస్తానని' అఫజల్ ఖాన్ బీజాపూర్ దర్బారులో ప్రగల్భాలు పలికాడు. 1659 సెప్టెంబరులో శివాజీ స్వరాజ్యంలో ప్రవేశించిన అఫజల్ ఖాన్ అనేక అకృత్యాలు చేశాడు. పురందర్ లోని విఠలాలయాన్ని ధ్వంసం చేశాడు. బాలాజీ నాయక్ నింబాల్కరును, శివాజీతో పూర్వ శతృత్వమున్న జావలి మోరేలను ప్రలోభపెట్టి తనవైపు తిప్పుకోవాలని ప్రయత్నించాడు పూనాపై దండెత్తి శివాజీని బంధించాలని ఎత్తులు వేశాడు కాని శివాజీ ప్రతాపఘడ్ కోటలో ఉన్నందువలన అఫజల్ ఖాన్ ప్రయత్నాలు ఫలించలేదు. 'వై' నదీ తీరంలో బీజాపూర్ సేనలు పెద్ద ఎత్తున సిద్ధమైనా శివాజీ కోటనుండి బయటకు రానందువలన, ప్రతాపఘడ్కోటను జయించటం కష్టమైనందువలన అఫజల్ ఖాన్ మోసంతో శివాజీని చంపుటకు కృష్ణాజీ భాస్కర్ ను రాయబారం పంపాడు. అఫజల్ ఖాన్ కుటిల రాజనీతిని మొదటి నుండి తెలిసిన శివాజీ

సమావేశ స్థలం ఇరుపక్షాల సైన్యాలకు సమాన దూరంగా ఉండాలని కోరాడు. సమావేశ సమయంలో శివాజీని కౌగిలించుకుని చంపాలని అఫజల్ ఖాన్ ఆలోచించాడు. అఫజల్ ఖాన్ ఆలోచనను పసిగట్టిన శివాజీ ఇనుప కవచం ధరించి చేతికి ఇనుప పులిగోళ్ళను తగిలించుకుని తగిన రక్షణతో వెళ్ళాడు. 1659 నవంబరు 2న జరిగిన సమావేశంలో అఫజల్ ఖాన్ శివాజీని చంపుటకు ప్రయత్నించగానే శివాజీ పులిగోళ్ళతో అఫజల్ ను డొక్కలో పొడిచి చంపాడు. అదను కోసం సమీపంలో దాగి వున్న మరాఠా సైనికులు బీజాపూర్ సైన్యంపై దాడి చేసి 300లకుపైగా సైనికులను చంపారు. మిగిలినవారు పారిపోగా అఫజల్ ఖాన్ కు చెందిన ఆయుధ సంపద, ధనం శివాజీ వశమైనవి.

అఫజల్ ఖాన్ పై విజయం సాధించిన వెంటనే శివాజీ దక్షిణ కొంకణం, కొల్హాపూర్ జిల్లా పైకి దాడులు జరిపాడు. 1672లో పన్హాలాకోటను ముట్టడించి రుస్తుం జామన్ ఫజల్ ఖాన్ అనే బీజాపూర్ సేనానులను ఓడించాడు. ఈ దండయాత్రలో పన్హాలా కోటతోపాటు వసంతఘర్, ఖేల్నా మొదలయిన కోటలను కూడా శివాజీ ఆక్రమించాడు.

### 11.1.6 మొగలులతో యుద్ధాలు

ప్రారంభంలో శివాజీకి మొగలులతో ఎటువంటి వైరం లేదు. మొగలుల సహకారంతో బీజాపూర్ రాజ్యాన్ని ఆక్రమించాలని శివాజీ ఆలోచించాడు. అందువల్లనే తన తండ్రిని విడిపించుటకు మొగలుల సహాయాన్ని అర్థించాడు. ఔరంగజేబు 1656-57లో బీజాపూర్ పై దండెత్తినపుడు శివాజీ తనను స్వతంత్రరాజుగా గుర్తిస్తే ఔరంగజేబుకు సహాయపడుటకు సిద్ధమైనాడు. కాని ఔరంగజేబు సమాధానం సంతృప్తికరంగా లేనందువలన శివాజీ మొగలు ప్రాంతాలను కూడా కొల్లగొట్టుటకు నిర్ణయించుకున్నాడు. అందుచేతనే 1657లో జున్నారు మొదలగు ప్రాంతాలను కొల్లగొట్టి అహమ్మద్ నగర్ వరకు పురోగమించి తిరిగివెళ్లాడు రెండవసారి క్రీ.శ. 1660-63 నాటికి ఉత్తరభారతదేశంలో పరిస్థితులను చక్కదిద్ది తన దృష్టి దక్కనుపై కేంద్రీకరించాడు. 1659లో శివాజీ బీజాపూర్ సైన్యాన్ని ఓడించిన విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబుకు శివాజీ శక్తి సామర్థ్యాలు అర్థమయ్యాయి శివాజీని ఉపేక్షిస్తే చివరికతడు మొగల్ సామ్రాజ్యానికి కూడా ప్రమాదమని గ్రహించి శివాజీని అరికట్టుటకు నిర్ణయించుకొన్నాడు.

అస్సాంలో అహోంలను, బెంగాల్లో పోర్చుగీసువారిని అణచి మొగల్ సైనిక ప్రతిష్టను పెంచిన షయిస్తఖాన్ ను శివాజీ పైకి యుద్ధానికి పంపాడు షయిస్తఖాన్ 1660 మార్చి నెలలో అహమ్మద్ నగర్ నుండి పూనాపై దండెత్తి అహమ్మద్ నగర్ పూనాల మధ్య ఉన్న కోటలను ఆక్రమించుకుని 1660 మే 19 నాటికి పూనాను ముట్టడించి స్వాధీనం చేసుకొన్నాడు. మొగల్ సేనలను ముఖాముఖి ఎదుర్కొని జయించటం అసాధ్యమని తలచిన శివాజీ దక్షిణ కొంకణ్ వెళ్ళి పూనాలో ఉన్న షయిస్తఖాన్ను మోసంతో జయించాలని ఎత్తు వేశాడు 1663 ఏప్రియల్ 15 రాత్రి 100 మంది సైనికులతో శివాజీ పూనా చేరి కాపలాసైనికులను మోసగించి నగరంలో ప్రవేశించాడు. అర్ధరాత్రి సమయంలో శివాజీ షయిస్తఖాన్ బసచేసిన ఇంటిని ముట్టడించి తాను స్వయముగా షయిస్తఖాన్ తో తలపడినాడు. హఠాత్తుగా జరిగిన ఈ దాడిలో ఖాన్ తన కుడిచేతి బొటనవ్రేలిని పోగొట్టుకొని ప్రాణాలతో బయటపడినాడు. కాని అతని కుమారుడు, జనానాలోని ఎంతోమంది స్త్రీలు, 40 మంది సైనికులు ప్రాణాలు పోగొట్టుకున్నారు ఈ విజయంతో శివాజీ కీర్తిప్రతిష్టలు నలుదిశలా వ్యాపించాయి ఓటమితో షయిస్తఖాన్ పూనాను మహారాష్ట్రులకు స్వాధీనం చేసి వెనుదిరిగివెళ్ళాడు.

**11.1.7 సూరత్ ముట్టడి 1664:**

పూనాను తిరిగి ఆక్రమించుకొన్న తరువాత శివాజీ సూరత్ ను ముట్టడించాలని నిశ్చయించుకొన్నాడు. సామ్రాజ్య విస్తరణ లక్ష్యంతో కాక కేవలం ధనాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో శివాజీ సూరతుపై దాడి జరిపాడు. సాధ్యమైనంతవరకు ఎవరిదృష్టిలో పడకుండా ముఖాముఖి యుద్ధానికి దిగకుండా మెరుపుదాడి చేసి సూరతును కొల్లగొట్టాలని శివాజీ ఆలోచన. అందుచేతనే అందరికి దక్షిణ కొంకణ్ వెళ్తున్నట్టు చెప్పి అమితవేగంతో సూరతునగరం చేరి నగరాన్ని ముట్టడించి ప్రజలను భయభ్రాంతులను చేశాడు. మరాఠా సైనికుల దాడిని ఎదుర్కొనలేక సూరత్ గవర్నర్ అయిన ఇనాయత్ ఉల్లా ఖాన్ పట్టణం విడిచి పారిపోయాడు నాలుగు రోజులపాటు శివాజీ సేనలు నానా భీభత్సం చేసి కోటిరూపాయల విలువగల బంగారు, వెండి, రత్నాలు దోచుకుని వెళ్ళాయి.

సూరత్ ముట్టడి గురించి తెలుసుకున్న ఔరంగజేబు సూరతును రక్షించి మహారాష్ట్రులను ఓడించుటకు రాజా జస్వంత్ సింగ్నాయకత్వంలో పెద్ద సేనను పంపాడు. కాని మొగలుసైన్యము సూరత్ చేరు సమయానికి మహారాష్ట్ర సేనలు వెనుదిరిగి వెళ్ళిపోవడం వలన వారిని వెంబడిస్తూ జస్వంత్సింగ్ పూనా వరకు వచ్చాడు. కొండన దుర్గాన్ని వశపరచుకొనుటకు విఫలప్రయత్నం చేశాడు ఎన్ని ప్రయత్నాలు చేసినా శివాజీని జయించటం జస్వంత్ సింగ్ కు సాధ్యం కాలేదు. అందువలన విసిగివేసారిన జస్వంత్ సింగ్ ముట్టడిమాని వెనుతిరిగి వెళ్లాడు

**11.1.8 పురందర్ సంధి 1665:**

షయిస్తఖాన్, జస్వంత్ సింగ్ ఓటమి, వైఫల్యాలకు ఆగ్రహించిన ఔరంగజేబు శివాజీని బంధించి తెచ్చుటకు 1665 రాజా జయసింగ్ ను పెద్ద సైన్యముతో పంపాడు. శివాజీని బంధించుటకు రాజా జయసింగ్ ఎన్నో రాజకీయ దౌత్యపరమైన ప్రయత్నాలు చేశాడు. మహారాష్ట్రులకు బీజాపూర్ సుల్తాన్ సహాయం అందకుండా చేశాడు గోవాలోని పోర్చుగీసువారితో, జంజీరసిద్ధీలతో, కర్ణాటక రాజులతో శివాజీకి వ్యతిరేకంగా ఉండేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నాడు. తన సైన్యాన్ని అనేక భాగాలుగా చేసి అన్నివైపుల నుండి శివాజీ రాజ్యాన్ని ముట్టడించాడు. తాను స్వయంగా పురందర్ పై దండెత్తాడు దాదాపు రెండు నెలలు నిర్విరామంగా మొగల్ మరఫిరంగులను ఉపయోగించి క్రమంగా కోటగోడలను ధ్వంసం చేశాడు. ఈ దాడిలో మురారిబాజి అనే మరాఠా సేనాని 300మంది ప్రముఖ యోధులతో మరణించాడు. ఓటమి తప్పదని గ్రహించిన శివాజీ 1665 జూనులో రాజా జయసింగ్ తో పురందర్ సంధికిఅంగీకరించాడు.

ఈ సంధి ప్రకారం

1. సంవత్సరానికి 4లక్షల హన్నుల ఆదాయం వచ్చే ప్రాంతాన్ని, 23 కోటలను శివాజీ మొగలులకు స్వాధీనం చేయాలి.

2. రాయగడ్ తో సహ మిగిలిన 12కోటలు, ఒక లక్ష హన్నుల ఆదాయం వచ్చే ప్రాంతం శివాజీ ఆధీనంలో ఉంటుంది.

3. శివాజీ, అతని కుమారుడు మొగల్ మన్సబ్ దారులుగా ఉండాలి.

4. బీజాపూర్ దండయాత్రలలో మొగలులకు శివాజీ సహాయం చేయాలి.

5. దీనికి ప్రతిఫలంగా బిజాపూర్ రాజ్యంలో చౌత్, సర్దేశముఖి వసూలు చేసుకొనే హక్కుశివాజీకి ఇవ్వటానికి ఔరంగజేబుఅంగీకరించాడు.

**11.1.9 మొగల్ దర్బారులో శివాజీ 1666:**

క్రీ.శ. 1666లో పురందర్ సంధికి అంగీకరించిన శివాజీ ఆ తరువాత, మొగల్ దర్బారును సందర్శించవలసి వచ్చింది. శివాజీని మహారాష్ట్రలో ఉండనివ్వకుండా మొగల్ దర్బారులో ఉండేటట్లు చేయాలని అలా చేస్తే శివాజీ స్వరాష్ట్రం నుండి దూరంగా ఉండటమేకాక స్వజాతి వారిలో అప్రతిష్టకు గురౌతాడని జయసింగ్ ఆలోచించి అందుకు శివాజీని ఒప్పించే ప్రయత్నాలు చేశాడు. శివాజీకి మొగల్ దర్బారులో ఎటువంటి అగౌరవం జరగదని, దక్కనుకురాజప్రతినిధిగా నియమించే ఏర్పాటు చేస్తానని రాజ జయసింగ్ అనేక రకాలుగా శివాజీకి నచ్చచెప్పాడు మొగల్ దర్బారును, చక్రవర్తిని, వారి వైభవాలను, బలాబలాలను స్వయంగా చూడవచ్చని శివాజీ జయసింగ్ వాగ్దానానికి అంగీకరించి అనుచరుల సమ్మతితో కుమారుడైన శంభాజీతో, ఐదుగురు ముఖ్య అనుచరులు, 350 మంది సైనికులతో ఆగ్రాకు వెళ్ళాడు. 1666 మే నెల 12న మొగల్ దర్బారును దర్శించాడు. రాజా జయసింగ్ చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా శివాజీకి అగౌరవం జరిగింది. శివాజీకి ప్రత్యేక స్థానము ఏర్పాటు చేయక 5000 మన్సబ్ దారులు కూర్చుండే మూడవ వరుసలో కూర్చుండబెట్టారు. అంతేకాకుండా జస్వంత్ సింగ్, షయిస్తఖాన్ మొదలగువారు ముందు వరసలో ఉండటమేకాక వారికి గౌరవ సూచక వస్త్రాలను బహుకరించిన ఔరంగజేబు శివాజీకి ఆ వస్త్రాలను బహుకరించలేదు. కనీసం శివాజీతో మాట్లాడలేదు తనకు. తీరని అవమానం జరిగిందని ఆగ్రహించిన శివాజీ తనను మోసగించారని ఔరంగజేబునే నిందించి దర్బారునుండి వెళ్ళిపోయాడు. ఆగ్రహించిన ఔరంగజేబు శివాజీని, అతని కుమారుడిని గృహనిర్బంధంలో ఉంచాడు. అంతేకాకుండా ఆఫ్ఘనిస్తాన్ లో మొగలుల అధికారంపై తిరుగుబాటు చేసిన యూసుఫ్ జై, ఆఫ్రీడీ తెగలను అణచుటకు రాదాందజ్ ఖాన్ కు సహాయకునిగా శివాజీని వెళ్ళమని ఆజ్ఞాపించాడు. ఆ దండయాత్ర నెపంతో శివాజీని చంపించి అదోక ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా చిత్రించుటకు వీలుగా ఔరంగజేబు ఇటువంటి ఉత్తర్వులిచ్చాడు. ఈలోగా శివాజీ మొగల్ వజీరుకు లంచం ఇచ్చి అతడిని తినవైపుకు తిప్పుకున్నాడు. వజీరుద్వారా తనను క్షమించి విడిచిపెట్టవలసిందిగా శివాజీ కోరాడు. ఔరంగజేబు శివాజీని విడుదల చేయలేదు కాని ఆఫ్ఘనిస్తానుకు వెళ్ళమనే ఉత్తర్వును రద్దు చేశాడు. రాజా జయసింగ్ అభ్యర్ధనను మన్నించి ఔరంగజేబు కొన్ని కట్టుబాట్లను సడలించాడు. శివాజీ మొగలుల నిర్బంధము నుండి తప్పించుకొనుటకు ఒక పథకం వేశాడు. దాని ప్రకారం తాను అస్వస్థత నుండి కోలుకున్నందుకు కృతజ్ఞతాపూర్వకంగా దేవునికి కానుకలు సమర్పించుకోవాలని బ్రాహ్మణులకు, సాధువులకు, పేదలకు పండ్లను, మిఠాయిలను ప్రతిరోజు పంచాలని అలా చేయుటకు అనుమతి ఇవ్వాలని ఔరంగజేబుకు చెప్పించి అతని అనుమతిని పొందాడు. ఇలా కొద్దిరోజులు ఎవరికీ అనుమానం రాకుండా పండ్లు మిఠాయిలు పంచుతూ ఒకనాడు శివాజీ శంభాజీలిద్దరు ఖాళీ గంపలలో కూర్చుని నిర్బందం నుండి బయటపడినారు. ఆగ్రా నుండి మధురకు చేరి అక్కడ ఒక మహారాష్ట్రుని ఇంటిలో శంభాజీని ఉంచి శివాజీ సన్యాసి వేషంలో అలహాబాద్, బుందేల్ ఖండ్, గోండ్వానా, గోల్కొండల మీదుగా 1666 సెప్టెంబరు 22 నాటికి రాయగడ్ చేరుకున్నాడు. గత్యంతరం లేక ఔరంగజేబు శివాజీని స్వతంత్రునిగా గుర్తించి రాజా బిరుదు ఇచ్చి బీరార్ ప్రాంతములో చిన్న జాగీర్ ఇచ్చాడు. పరిస్థితులు తనకు అనుకూలంగా లేవని గ్రహించిన శివాజీ మూడు సంవత్సరాల వరకు మొగలులతో యుద్ధానికి దిగలేదు

**11.1.10 స్వరాజ్య పునరాక్రమణ 1670 - 74:**

ఆగ్రా నుండి పారిపోయి వచ్చిన తరువాత శివాజీ పురందర్ సంధి షరతులను అనుసరించి మొగలులకు స్వాధీనం చేసిన ప్రాంతాలన్నింటిని తిరిగి ఆక్రమించాలని ఆలోచన ప్రారంభించాడు. 1667 నుండి 1669 వరకు

శివాజీ తన రాజ్యంలో పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ట పరచుకొన్నాడు. అదను కోసం వేచి ఉన్న శివాజీకి చక్కని అవకాశం లభించింది. దక్కనులో మొగల్ రాజప్రతినిధిగా ఉన్న షాఅలం రాకుమారునికి సేనాధిపతి దిలావర్ ఖానుకు మధ్య ఏర్పడిన విభేదాలను అవకాశంగా తీసుకుని 1670లో శివాజీ మొగలులపై యుద్ధం ప్రకటించి మొదట తీర ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాడు. సూరతును మరొకసారి ముట్టడించి మూడురోజులపాటు నగరాన్ని దోచుకున్నాడు. ఈ దాడిలో 66 లక్షల రూపాయలు శివాజీకి లభించాయి. 1672లో సూరతులో చౌత్ వసూలు చేశాడు. మొగల్ సేనానులను యుద్ధభూమిలో ఎదుర్కొని వారిని ఓడించాడు. ఇదే సమయంలో మొగల్ సామ్రాజ్యంలోని వాయవ్య సరిహద్దులో తిరుగుబాట్లు జరిగాయి వీటిని అణచడంలో నిమగ్నమైన ఔరంగజేబు శివాజీని అదుపు చేయలేకపోయాడు. మొగల్ చక్రవర్తి పరిస్థితిని అవకాశంగా తీసుకుని శివాజీ తానుపోగొట్టుకున్న ప్రాంతాలన్నింటిని 1674 నాటికి సంపాదించాడు.

**17.1.11 కర్ణాటక దండయాత్రలు 1677-78:**

1677 జనవరిలో శివాజీ కర్ణాటకపై దండయాత్రకు సిద్ధమైనాడు. కర్ణాటకలో తన తండ్రి జయించిన భూభాగాలను తన అదుపులోకి తీసుకున్నాడు. ఆ ప్రాంతంలో అధిపతిగా ఉన్న తన సవతి సోదరుడైన వెంకోజీని తన అధికారాన్ని గుర్తించమని కోరాడు. కాని వెంకోజీ శివాజీ కోర్కెను తిరస్కరించటమే కాకుండా, స్వతంత్రంగా వ్యవహరించి మిగిలిన నాయకరాజులతో యుద్ధానికి సిద్ధమైనాడు. 1675లో వెంకోజీ తంజావూరును ముట్టడించాడు. తంజావూరు రాజు తనకు రక్షణ కల్పించమని శివాజీని వేడుకొన్నాడు. ఈ కారణాలవలన మొత్తం కర్ణాటకాన్ని జయించాలని తలచి అందుకు గోల్కొండ సుల్తాన్ సహాయమవసరమని శివాజీ స్వయంగా హైదరాబాదుకు వచ్చి వారితో సంధి చేసుకొన్నాడు. 1677 జనవరిలో శివాజీ, గోల్కొండ సుల్తాన్ మహమ్మద్ కులీల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం:

1. యుద్ధ వ్యయం క్రింద గోల్కొండ సుల్తాన్ నెలకు నాలుగున్నర లక్షల రూపాయలను శివాజీకి ఇవ్వాలి
2. గోల్కొండ సుల్తాన్ 5000 మంది సైనికులను మీర్జా మహమ్మద్ అమీన్ నాయకత్వంలో కర్ణాటక దండయాత్రలో శివాజీకి సహాయంగా పంపాలి.
3. ఈ దండయాత్ర జయించిన భూభాగాలను గోల్కొండ సుల్తాన్ శివాజీలు సమానముగా పంచుకోవాలి.
4. మొగలులు ఈ రెండు రాజ్యాలలో ఎవరిపై దాడి చేసినా ఆ దాడి ఉభయులు కలసి ఎదుర్కోవాలి.
5. శివాజీ తన తరపున ఒక రాయబారిని హైదరాబాదులో శాశ్వతంగా నియమించుటకు అంగీకరించాడు.
6. శివాజీ గోల్కొండ సుల్తానుకు సంవత్సరానికి ఒక లక్ష హన్నులు కప్పంగా ఇవ్వటానికి ఒప్పుకున్నాడు.

గోల్కొండ సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్ షాతో, అతని అనుచరులు అక్కన్న, మాదన్నలతో సంధి చేసుకొన్న వెంటనేశివాజీ శ్రీశైలం, తిరుపతి, కాళహస్తి మొదలయిన పుణ్యక్షేత్రాలను దర్శించి కర్నూలు, నెల్లూరు, జింజి ప్రాంతాలను స్వాధీనం చేసుకొన్నాడు. పాండుచేరి వద్దనున్న ఫ్రెంచివారితో స్నేహ సంబంధాలు ఏర్పరచుకుని కర్ణాటకంలో అధిపతిగా ఉన్న షేర్ ఖాన్ లోడిని ఓడించి తూర్పు కోస్తా ప్రాంతమంతా ఆక్రమించాడు. మధురై నాయక రాజుల నుండి ఆరు లక్షల హన్నులను కప్పంగా స్వీకరించాడు. తుంగభద్ర - కావేరి నదులమధ్య ప్రాంతాన్నంతా శివాజీ ఆక్రమించాడు. అప్పటివరకు శివాజీని ఎదిరించుటకు ఎంతో ధైర్యంతో ఉన్న వెంకోజీ శివాజీ విజయాలను చూసి అశక్తుడై శివాజీతో సంధి చేసుకున్నాడు. ఈ సంధి ప్రకారం తంజావూరును శివాజీ సామంతుడిగా

పరిపాలించుటకు వెంకోజి అంగీకరించాడు. ఆ తరువాత శివాజీ కర్ణాటక ప్రాంతమంతా జయించి బ్రోచ్ వరకు దండయాత్రలు చేసి విజయం సాధించాడు.

**17.1.12పట్టా భిషేకం**

1674లో శివాజీ తాను కోల్పోయిన ప్రాంతాలను మొగలుల నుండి తిరిగి స్వాధీనము చేసుకొన్న తరువాత జూన్ 16వ తేదీన రాయఘడ్ లో ఛత్రపతి అనే బిరుదుతో ఎంతో వైభవంగా పట్టా భిషేకం చేసుకున్నాడు గృహదేవత అయిన తుల్జా భవానీదేవీ పూజతో ఆరంభమై 8 మంది పురోహితులు ఆశీర్వచనం చదువుతుండగా ఎంతోమంది స్థానిక, ఐరోపా అతిధుల సమక్షంలో శివాజీ పట్టా భిషేకం జరిగింది శివాజీ తన పట్టా భిషేక సమయంలో ఛత్రపతి బిరుదుతో పాటు క్షత్రియకులవసంత, సింహాసనాధీశ్వర, మహారాజ, శకకర్త అనే బిరుదులను స్వీకరించాడు. రాజశకమనే నూతన శకాన్ని ప్రారంభించాడు.

**11.1.13రాజ్యవిస్తీర్ణము**

కర్ణాటక దండయాత్రలు 1678 లో ముగిసిన తరువాత శివాజీ మరల యుద్ధాలు చేయలేదు మహారాష్ట్రలో దక్షిణ తీర ప్రాంతంలో ఉన్న తన రాజ్యానికి స్వరాజ్యమని శివాజీ పేరు పెట్టాడు ఉత్తరాన రామనగర్ నుండి దక్షిణాన కార్వార్ దక్షిణ తీరప్రాంతమంతా, తూర్పున బగ్లాన్, నాసిర్, సతారా, కొల్హాపూర్ ప్రాంతాలు తూర్పు కోస్తా ప్రాంతములో జింజి, వెల్లూరు తంజావూర్ ప్రాంతాలు, పడమటి కర్ణాటకంలో బళ్ళారి, బీరార్ ప్రాంతాలలో కొన్ని భాగాలు కలసినదే శివాజీ స్వరాజ్యము. తూర్పు కర్ణాటకం, కోస్తాలో, పడమటి తీరప్రాంతములో ఉన్న ఐరోపావారి నుండి దక్కనులోని కొన్ని మొగల్ ప్రాంతాల నుండి శివాజీ చౌత్ వసూలు చేసి తన అధికారం స్థాపించాడు.

## శివాజీ పరిపాలనా విధానము

**11.2 ఉపోద్ఘాతం.**

శివాజీ తన స్వరాజ్యములో నెలకొల్పిన పరిపాలనా వ్యవస్థ స్వరూప స్వభావాల గురించి నిర్దిష్టంగా ఇంతవరకు చరిత్ర కారులెవ్వరూ వివరించలేదు. శివాజీ మరణించిన తరువాత అతని పాలనా పద్ధతులు శాశ్వతంగా కొనసాగక పోవటమే ప్రధాన కారణం. అయితే శివాజీ నెలకొల్పిన పాలనా సంస్కరణలు తరువాత వారి కాలంలో కూడా అనుసరించబడినవి. అందువల్ల శివాజీ పాలనా విధానానికి ఎంతో ప్రాధాన్యత వచ్చింది.

**11.2.1 శివాజీ ప్రభుత్వ స్వరూపము:**

శివాజీ ప్రభుత్వ స్వరూపాన్ని గురించి భిన్న అభిప్రాయాలున్నాయి. గ్రామపంచాయితీల అధికారాన్ని నిలబెట్టి వాటివిషయంలో జోక్యం కల్గించుకోనందువలన ప్రజాభిప్రాయము ప్రజాక్షేమమే పరమావధిగా భావించినందువల్ల శివాజీ ప్రభుత్వాన్ని ప్రాజ్ఞ నిరంకుశ 'ప్రభుత్వమనవలెను. భూస్వామ్యాన్ని రద్దు చేసి ఒకేపాలన అమలు జరిపి భూమిని రైతులకు నోటి మాటలద్వారా పంచి ఇచ్చినందువలన శివాజీ ప్రభుత్వాన్ని కేంద్రీకృత ప్రభుత్వము అని భావించవచ్చు. మొగల్ మన్సబ్ దారీ విధానాన్ని దృష్టిలో ఉంచుకొని రాజ్యంలో శాంతి భద్రతలకు సైనికబలం అవసరమని స్వరాజ్యమును రెవిన్యూపరంగా కాక సైనికపరంగా పాలనా విభాగాలుగా చేసినందువలన శివాజీ ప్రభుత్వాన్ని సైనిక ప్రభుత్వంగా కూడా అనవచ్చును.

మనదేశంలో మొట్టమొదటి జాతీయప్రభుత్వం నెలకొల్పినవాడు శివాజీ. తన పరిపాలనావ్యవహార నిర్వహణకు శివాజీ హిందూ ధర్మసూత్రాలు, న్యాయశాస్త్రాలను ప్రాతిపదికగా చేసుకొని వాటితోబాటు ఆనాటికి దేశంలో ఎక్కువవ్యాప్తిలో ఉన్న మహమ్మదీయసూత్రాలను స్వీకరించాడు వీటిని జాతీయం చేయటంకోసం సరి అయిన సంస్కృత పదజాలం తయారుచేయడంకోసం రఘునాథ్ పంత్, హనుమంత్, దుండి రాజ లక్ష్మణ్ వ్యాస్ మొదలగు పండితులను నియమించి 'రాజ్యవ్యవహారకోశము'అనే గ్రంథాన్ని తయారు చేయించాడు. శివాజీ స్వమత రక్షణకోసం సామ్రాజ్యం స్థాపించినా ప్రభుత్వాన్ని మతసహితం చేయలేదు. రాజు నిరంకుశుడేఅయినప్పటికి పాలనలో అతనికి సలహాలు ఇచ్చుటకు అష్ట ప్రధానులనే మంత్రులున్నారు.

**11.2.2 అష్ట సూత్రాలు:**

పరిపాలనా యంత్రాంగ పటిష్టతకు ప్రజాశ్రేయస్సు కోసం పాలకులు అనుసరించాల్సిన విధానాలను గురించి శివాజీకి నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. ఆ విధానాలు అమలు జరుపుటకు, సమర్ధవంతమైన పరిపాలనకు శివాజీ ఎనిమిది సూత్రాలను రూపొందించాడు. వాటినే అష్ట సూత్రాలంటారు. అవి:

1. సుశిక్షితులు, యుద్ధనైపుణ్యము ఉన్న సైనికులతో నిండిన కోటలతో రాజ్యాన్ని శత్రువులనుండి రక్షించాలి.
2. ఉద్యోగులు చేసిన సేవలకు ప్రతిఫలంగా వారికి జాగీర్లకు బదులు నెల జీతాలు ఇవ్వాలి.
3. ఉద్యోగాలను వంశపారంపర్యంగా కాక వ్యక్తి సమర్ధత, నైపుణ్యాన్ని బట్టి ఇవ్వాలి
4. జమిందార్లు, ఇతర మధ్యవర్తుల ద్వారా కాక ప్రభుత్వమే ప్రజలనుండి పన్నులు వసూలు చెయ్యాలి.
5. భూమిని పంచి పెట్టడం, భూమి శిస్తులను వేలం వేయడం వంటి పద్ధతులను అనుసరించకూడదు.
6. ప్రభుత్వవ్యవహారాలను సక్రమముగా నిర్వహించుటకు ప్రతి విభాగానికి ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి.
7. వర్ణభేదాలను పాటించరాదు.
8. ప్రభుత్వ ఆదాయ వ్యయపట్టికను మిగులు ఉండేటట్లు రూపొందించాలి

ఇటువంటి విధానాలను అనుసరించటం ద్వారా పాలనాయంత్రాంగమును పటిష్టముగా రూపొందటమే కాక ప్రజాసంక్షేమము కూడా సాధించవచ్చని శివాజీ భావించాడు.

**11.2.3 కేంద్ర ప్రభుత్వము:**

అన్ని రాజరికాలలో వలే శివాజీ రాజ్యములో కూడా చక్రవర్తి సర్వాధికారి అన్ని విషయాలలో తుది నిర్ణయం చక్రవర్తిదే చక్రవర్తికి పరిపాలనా వ్యవహారాలలో సలహాలు ఇచ్చి సహాయపడుటకు అష్టప్రధానులనే మంత్రులున్నారు.

**11.2.3.0 అష్ట ప్రధానులు:**

శివాజీ జాగీరుకు దాదాజీ కొండదేవ్ సంరక్షకునిగా ఉన్న కాలంలో జాగీరు పాలనా వ్యవహారాల కొరకు పీష్వా, మజుందార్, దబీర్, సబ్నీస్ అనే నలుగురు అధికారులతో కూడిన పాలకమండలి ఉండేది. శివాజీ స్వరాజ్యస్థాపన తరువాత అష్టప్రధానులనే పేరుతో ఎనిమిది మంత్రులతో మంత్రిమండలిని ఏర్పాటు చేశాడు. చక్రవర్తి తరువాత కేంద్ర ప్రభుత్వములో అష్టప్రధానులు ముఖ్యమైనవారు. చక్రవర్తి సర్వాధికారి అనేది వాస్తవమైనా సాధారణంగా పరిపాలనా భారమంతా అష్టప్రధానులే నిర్వహించేవారు. హిందూ ధర్మశాస్త్రాలను అనుసరించి శివాజీ వీరిని నియమించాడు.

**11.2.3.1 అష్ట ప్రధానులు, వారి బాధ్యతలు, విధులు:**

1) పీష్వా (ముఖ్య ప్రధాన్): ఇతడు ప్రధాన మంత్రి. మిగిలిన మంత్రులందరిపైనా ఇతనికి అధికారం ఉన్నది. రాజకీయ, పాలనా వ్యవహారాలను రాజుతో పాటు ఇతడు నిర్వహిస్తాడు

2) అమాత్య (మజుందార్) ఇతడు ఆర్థికమంత్రి. రాజ్య ఆదాయ వ్యయ పట్టికను తయారుచేయటం జమా ఖర్చు లెక్కలను తనిఖీ చేయడం ఇతని ముఖ్యవిధులు.

3) మంత్రి (వఖియానవిస్): ఇతడు స్వదేశ వ్యవహారాల మంత్రి. రాజు కార్యక్రమాలు, ఆస్థానంలో జరిగే వ్యవహారాలు. విధివిధానాలను లిఖితపూర్వకంగా భద్రపరచడం ఇతని విధి.

4) సచివ (షురునవీస్): ఇతడు ఆంతరంగిక వ్యవహారాల మంత్రి. మహల్, పరగణా అను పాలనా విభాగాల జమా ఖర్చు లెక్కలను తనిఖీ చేయటం, రాజు తరుపున ఉత్తర ప్రత్యుత్తరాలను వ్రాయడం, రాజముద్రికను వేయడం ఇతని విధులు.

5) సుమంత్ (దబీర్): ఇతడు విదేశీ వ్యవహారాల మంత్రి. విదేశ వ్యవహారాలలో రాజుకు తగిన సలహాలు ఇవ్వడం, విదేశ వ్యవహారాలను పరిశీలించటం, రాయబారాలు, సంప్రదింపులు జరిపి పొరుగు రాజ్యాలతో సత్సంబంధాలు నెలకొల్పడం ఇతని విధులు.

6) సేనాపతి (సర్-ఇ-నౌబత్): ఇతడు సైనిక వ్యవహారాల మంత్రి. సైన్యాన్ని సమీకరించడం, చిన్న తరగతి సేనానులను పర్యవేక్షించటం, యుద్ధసమయాలలో సైన్య గమనాన్ని నిర్దేశించడం, యుద్ధవ్యూహాలు నిర్ణయించడం ఇతని విధులు.

7) పండితరావు దానాధ్యక్షుడు (సదర్, ముహతా సిబ్): ఇతడు దానధర్మాలు, విద్యాపోషణ మొదలగు వ్యవహారాల మంత్రి. మతసంస్థల రక్షణ, గోబ్రాహ్మణ రక్షణ; మత సూత్రాల ఆచరణను అమలు జరపడం, నీతి నియమాలను కాపాడటం ఇతని విధులు.

8) న్యాయాధీశ్ (ఖాజీ-ఉల్-ఖాజత్): ఇతడు న్యాయశాఖామంత్రి. రాజు తరువాత ఇతడే ఉన్నత న్యాయధికారి.

మంత్రులు ఎనిమిది మందే అయినా శివాజీ పాలనా వ్యవహారాలను మొదటి 18 శాఖలుగాను తరువాత 30 శాఖలుగాను విభజించి వాటిని అష్టప్రధానులకు పంచాడు. పండితరావు, న్యాయాధీశులు తప్ప మిగిలిన ఆరుగురు మంత్రులు సైన్యాధిపతులుగా కూడా నియమితులై సైన్య సమీకరణ చేసేవారు. అష్టప్రధానుల పదవీకాలం రాజు ఇష్టా అయిష్టాలపై ఆధారపడి ఉండేది. వీరి సేవలకు ప్రతిఫలంగా భూములకు బదులు నెలజీతాలు ఇచ్చాడు.

**11.2.4 రాష్ట్ర స్థానికప్రభుత్వాలు:**

పరిపాలనా సౌలభ్యం కోసం శివాజీ తన స్వరాజ్యాన్ని నిర్దిష్టమైన పాలనా విభాగాలుగా విభజించాడు. శివాజీ తన స్వరాజ్యమును మూడు లేదా నాలుగు ఉపరాజ్యాలుగా విభజించాడు. మరల ప్రతి ఉపరాజ్యాన్ని ప్రాంత్ లుగా, ప్రాంత్ లను పరగణాలుగా టర్ఫులుగా, టర్ఫులను మోజాలుగాను విభజించాడు. వీటిపైన సుబేదార్, హవాల్దార్ అనే ఉద్యోగులు అధికారులు. గ్రామము పాలనా యంత్రాంగంలో చివరి విభాగము.

**11.2.4.0ఉపరాజ్యము:**

ప్రతి ఉపరాజ్యముపై అధికారి రాజప్రతినిధి లేదా వైస్రాయి. ఇతడు నేరుగా ఛత్రపతి అధికారానికి లోబడి వ్యవహరిస్తాడు. ఇతడు తన అధీనం లోని ఉపరాజ్యములో పాలనా నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షిస్తాడు.

**11.2.4.1ప్రాంత్:**

ప్రాంత్ ను రాష్ట్రము అని మజుందార్, జిల్లా అని ఈశ్వరీప్రసాద్ అభిప్రాయపడ్డారు శివాజీ పాలనా యంత్రాంగంలో ప్రాంత్ ప్రభుత్వం చాలా ప్రధానమయింది. దీనిపైన అధికారిలో ముఖ్యదేశాధికారి. ప్రాంత్ ల పాలనా నిర్వహణలో ముఖ్యదేశాధికారికి కేంద్రంలో చక్రవర్తికివలె సహాయపడుటకు అష్టప్రధానులనే పేరుతో ఎనిమిదిమంది మంత్రులుండేవారు. ప్రాంత్ లను పరగణాలుగాను, టర్ఫులుగాను విభజించారు. వీటిపైన సుబేదారు, హవాల్దార్ అనే ఉద్యోగులు అధికారులు.

**11.2.4.2గ్రామము:**

పాలనా యంత్రాంగంలో చివరిదైన గ్రామ పాలనకు 'పటేలు'అనే అధికారిని నియమించాడు. ఇతడు గ్రామంలో భూమిశిస్తు ను వసూలు చేసేవాడు ఇతనికి సహాయకుడిగా కులకర్ణి అనే ఉద్యోగి ఉండేవాడు. కులకర్ణి గ్రామ సంబంధమయిన లెక్కలు తయారు. చేసేవాడు. అనాదిగా గ్రామంలో ఉంటూవచ్చిన గ్రామపంచాయతీలు గ్రామపాలన, న్యాయ, గ్రామ సంక్షేమం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తు ండేవి

**11.2.5 భూమిశిస్తు విధానము**

శివాజీ స్వరాజ్యము వైశాల్యములో చిన్నది. రాజ్యమంతా సహజంగా పర్వతమయము కావడం వలన ప్రభుత్వ ఆదాయవనరులు చాలా తక్కువ. స్థానిక ప్రభుత్వాలకు వచ్చే చిన్న రకాల పన్నులు మినహాయిస్తే కేంద్ర ప్రభుత్వాదాయం చాలా స్వల్పంగా ఉండేది. అందువలన ఆదాయాన్ని పెంపొందంచటానికి శివాజీ కొన్ని భూసంస్కరణలు, ఆర్ధిక సంస్కరణలు ప్రవేశపెట్టాడు జాగీరుదారువిధానాన్ని రద్దు చేశాడు. రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టాడు కథి అనే కొలత బద్దతో రాజ్యంలోని భూమినంతా కొలిపించాడు. కథి అనేది ఐదుమూరలపొడవున్న కొలతబద్ద. ఒక చదరపు కథి ఒక బీఘా. ఈవిధంగా కొలిచిన భూమిని పట్టాల ద్వారా రైతులకు పంచి ఇచ్చాడు

భూమిశిస్తు ను వేలంవేసే పద్దతిని రద్దు చేశాడు. వ్యవసాయ భూములలో పండే పంటలో మొదటి 30% పంటను శిస్తు గా వసూలు చేశాడు తరువాత ఈ శిస్తు ను 40%కు పెంచాడు. ఈ పద్ధతి వలన రైతు ప్రభుత్వానికి ఎంత శిస్తు చెల్లించాలో నిర్ణయమైనది పన్నుల వసూలులో అంతకు పూర్వము మధ్యవర్తులుగా ఉన్న జమిందార్లు దేశముఖులు, దేశాయిల దుర్మార్గాలనుండి రైతులకు విముక్తి లభించింది శిస్తు ను ధనరూపంలోకాని ధాన్యరూపంలోకాని చెల్లించవచ్చును. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ అభివృద్ధికోసం వ్యవసాయ పరికరాలు, విత్తనాలు కొనడానికి రైతులకు ప్రభుత్వఖజానా నుండి అప్పులు ఇప్పించి సులభ వాయిదాలపై తీర్చే ఏర్పాటు చేశారు.అతివృష్టి, అనావృష్టి సంభవించినపుడు రైతులను ఆదుకునేందుకు శివాజీ తగిన ఏర్పాట్లు చేశాడు ఫ్రేయర్ అనే యాత్రికుడు "ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించటం వలన రైతులు ఎన్నో కష్టాలకు గురైనారని శివాజీ రాజ్యంలో కంటే బీజాపూర్ రాజ్యంలో రైతులస్థితి కొంత మెరుగుగా ఉన్నదని" శివాజీ కాలంనాటి రైతుల పరిస్థితిని వర్ణించాడు అయితే ఈ అభిప్రాయాన్ని ఎంతోమంది ఆధునిక ఆంగ్ల చరిత్రకారులు, మహారాష్ట్ర చరిత్రకారులు వ్యతిరేకిస్తున్నారు ప్రింగల్ కెన్నడీ 'శివాజీ పాలనలో భూమిశిస్తు లెక్కలు ఎంతో జాగ్రత్తగా నిర్ణయించి వసూలు చేశారని, రైతులకు ఎటువంటి నష్టము వాటిల్లలేదని' వ్రాశాడు. గ్రాంట్ డఫ్ అనే మరో చరిత్రకారుడు శివాజీ పాలన ప్రజాసంక్షేమం కోసం సమర్థవంతంగా నడిచిందని ప్రజల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని పేర్కొన్నాడు

శివాజీ స్వరాజ్య ఆదాయ అభివృద్ధికోసం మధ్యవర్తుల అమానుషత్వం నుండి రైతులకు విముక్తి కల్గించటానికి, ప్రజాసంక్షేమం కోసం శివాజీ జాగీరుదారీ విధానాన్ని రద్దు చేసి రైత్వారీ ప్రవేశపెట్టాడు ఆదాయం కోసం భూమిశిస్తు విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టడమేకాక చౌత్ సర్దేశముఖ్ అనే పన్నులను గూడ శివాజీ వసూలు చేశాడు.

**11.2.6చౌత్:**

ఈ పన్ను స్వరూపంపైన, పుట్టుపూర్వోత్తరాలపైన చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి ఈ పన్నును మొదట రామనగర్ రాజు చౌతియాడామన్ లోని పోర్చుగీసువారిపై విధించాడు. అందువలన దీనికి చౌత్ అనే పేరు వచ్చింది. 1/4వ వంతు అంటే 'చౌసా'ను పన్నుగా విధించారు కాబట్టి చౌత్ అనే పేరు వచ్చిందనే అభిప్రాయము కూడా ఉన్నది. ఈ పన్ను క్రీ.శ. 1579 నుండి అమలులో ఉన్నట్లు తెలుస్తున్నది డామన్ లో ఉన్న పోర్చుగీసువారు దొమ్మి, దోపిడీలనుండి తమను విముక్తులను చేసి రక్షణ కల్పించినందుకు చౌతియారాజుకు ఈ పన్నును చెల్లించారు. ప్రారంభంలో ఈ పన్ను వస్తురూపంలో చెల్లించినా క్రీశ. 1604 నుంచి ధనరూపంలోనే రాజు ఈ పన్నును వసూలుచేశాడు. క్రీ.శ. 1664 నుండి శివాజీ సూరత్ ప్రజలనుండి చౌతును వసూలు చేశాడు. క్రీ.శ. 1677లో డామన్ ప్రజల నుండే కాక, బేసిన్ లోని పోర్చుగీసువారినుండి కూడా నిర్బందంగా ఈ పన్నును వసూలు చేశాడు.

రానడే అభిప్రాయంలో చౌత్ అనేది కేవలం సైనిక అవసరాలకోసం ఇచ్చే చందాకాదు. ఈపన్ను ఇచ్చేవారికి స్వీకరించేవారికి మధ్య నైతిక, న్యాయ సంబంధం ఉన్నది. లార్డ్ వెలల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార ఒడంబడికలో వలె ఇక్కడ కూడ చౌత్ వసూలు చేసే ప్రతి ప్రాంతంలోని ప్రజలను విదేశీ దాడుల నుండి కాపాడే బాధ్యత శివాజీపైన పడింది. అయితే ఈ అభిప్రాయానికి విరుద్ధంగా సురేంద్రనాధ్ సేన్ చౌత్ అనేది ఒక సేనాని వసూలు చేసిన చట్టబద్ధమైన పన్ను. తమ రాజు నుండి రక్షణ లేక తమ ఆస్తులను ప్రాణాలను దక్కించుకొనుటకు మహారాష్ట్ర సేనలకు శత్రురాజ్యంలోని ప్రజలు చెల్లించేదే చౌత్. తన శక్తి సామర్థ్యాలు వెల్లడి చేసే అధికారానికి గుర్తుగా శివాజీ చౌత్ ను వసూలు చేశాడు. మొగలులు చౌత్ ను ఇచ్చి శాంతిని కొన్నారని, చౌత్ ను వసూలు చేయటం కేవలం మొఘల్ సార్వభౌమాధికారాన్ని ధిక్కరించటానికి మాత్రమే ఉపకరించిన సాధనమని వాఖ్యానించాడు.

మహారాష్ట్ర సేనల అవాంఛనీయ దోపిడి బారినుండి రక్షించుకోవటానికి ప్రజలు చౌత్ ను చెల్లించారని, దానికి ప్రతిఫలంగా ఆంతరంగిక కల్లోలాల నుండి లేదా విదేశీదాడుల నుండి వారిని రక్షించవలసిన బాధ్యత శివాజీ ఎన్నడూ స్వీకరించలేదని, మహారాష్ట్రులు కేవలం తమ రాజ్య ఆదాయం పెంచుకోవటానికి మాత్రమే చౌత్ ను వసూలు చేశారని జాదూనాద్ సర్కార్ భావించాడు.

జి.యస్. సర్దేశాయి ఉద్దేశంలో చౌత్ అనేది యుద్ధంలో విజేత పరాజితులనుండి స్వీకరించే కప్పం వంటిది

చౌత్ ను శివాజీ నుండి చివరి పీష్వాల వరకు మహారాష్ట్రులంతా వసూలు చేశారు శివాజీ పాలనలో వసూలు చేసిన చౌత్ మొత్తం చక్రవర్తికి అందేది. కాని షాహుకాలంలో ఈ పద్ధతిలో కొంత మార్పు వచ్చింది. రాజబలి అను పేరుతో చౌత్ లో1/4వ వంతును రాజుకు ఇచ్చి మిలిగిన దానిని పీష్వా, ఇతరమంత్రులు, సేనానులు పంచుకొనేవారు. శివాజీ కాలంలో స్థానికోద్యోగులు చౌత్ నువసూలు చేసి మహారాష్ట్రలకు ఇచ్చేవారు. కాని తరువాతకాలంలో ముఖ్యంగా బాలాజీ విశ్వనాధ్ హుస్సేన్ ఆలీల మధ్య సంధి జరిగిన తరువాత మహారాష్ట్ర

ఉద్యోగులే చౌత్ ను వసూలు చేశారు. మొత్తం మీద చౌత్ ను వసూలు చేయటం ద్వారా శివాజీ రాజ్య ఆదాయాన్ని చాలా వరకు పెంచాడు.

**11.2.7సర్దేశముఖి:**

సర్దేశముఖి అనగా దేశాయ్, దేశస్వామి, దేశముఖ్ మొదలగు ప్రాంతీయ నాయకులకు పెద్ద. వంశపారంపర్యంగా వస్తు న్న ఈ హక్కును గుర్తించి సర్దేరముఖీకు చెల్లించే పన్ను అయినందున దీనికి సర్దేశముఖీ అనే పేరు వచ్చింది. ప్రతి వ్యక్తి ఆదాయంలో 1/10వ వంతును సర్దేశముఖీ క్రింద శివాజీ వసూలు చేశాడు ప్రజాసంక్షేమానికి కృషి చేసినందుకు న్యాయంగా, చట్టబద్దంగా తనకు చెందవలసిందని శివాజీ ఈపన్నును ఖచ్చితంగా వసూలు చేశాడు. చౌత్, సర్దేశముఖీల వలన శివాజీ తన అధికారాన్ని త్వరగా విస్తరింపచేసుకొన్నాడు. ఈ పన్నులకు తోడు 'ఘాస్ దాన్' అనే పేరుతో పశుగ్రాసం పన్నును కూడా మహారాష్ట్రులు వసూలు చేశారు.

**11.2.8.0 సైనిక సంస్కరణలు:**

మహారాష్ట్ర సైనిక వ్యవస్థలో శివాజీ స్వతంత్రంగా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టాడు ఇతడు ప్రవేశపెట్టిన సైనిక సంస్కరణలు సైనికరంగంలో అతని మేధాసంపత్తిని ఋజువు చేస్తు న్నాయి దేవగిరి రాజ్యపాలకుల కాలంలో మహారాష్ట్రులకు స్థిరసైన్యం లేదు. మాలిక్ అంబర్ వజీరుగా ఉన్న సమయంలో అహమద్ నగర్ రాజ్యంలో సైనికులుగా చేరిన మహారాష్ట్రులు వృత్తిపరంగా శాశ్వత సైనికులుగా కాక యుద్ధసమయంలో తాత్కాలికంగా సైనికులుగా పని చేసి తరువాత యధాప్రకారం వ్యవసాయం చేసుకునేవారు. వీరు అశ్వికదళం లోనే శిక్షణ పొందారు. వీరికి తుపాకులు, ఫిరంగులు ఉపయోగించటం తెలియదు. ఈ పద్ధతులను మార్చి మహారాష్ట్రులలో స్థిరసైన్యాన్ని నెలకొల్పినవాడు శివాజీ సైనికత్వమే వృత్తిగా అంగీకరించి మరొక వృత్తి లేకుండా సైనిక వ్యాసంగమే ప్రధానంగా స్వీకరించిన వారిని సైనికులుగా నెలజీతాలపై శివాజీ నియమించాడు.

**11.2.8.1 సైనికబలం:**

శివాజీ సైన్యములో 40000 అశ్వికదళం, లక్ష కాల్బలం, 1260 గజదళము, 3000 ఒంటెలదళము ఉన్నాయి. ఈ సైన్యముకాక ఫ్రెంచి వారినుండి తుపాకులను, 80 పెద్ద ఫిరంగులను కొని ఫిరంగి దళాన్ని కూడా తయారుచేశాడు. నౌకాయానంలోను, విదేశీ వర్తకంలోను అనుభవం ఉన్న స్థానికులను చేరదీసి పోర్చుగీసు వారి సహాయంతో 400 నౌకలతో నౌకాదళాన్ని కూడా నిర్మించాడు.

**11.2.8.2 సైనిక పాలనా యంత్రాంగం:**

సైన్యంలోని అన్ని విభాగాలు సేనాధిపతి ఆధీనంలో ఉన్నా ఒక్కొక్క దళాన్ని వేరువేరుగా అనేక విభాగాలుగా విభజించి సైన్యాన్ని నిర్మాణాత్మకంగా వ్యవస్థీకరించాడు ముఖ్యంగా అశ్వికదళంపై ఎక్కువ శ్రద్ధ వహించిన శివాజీ అశ్వికదళాన్ని బార్గిర్ లు, సిలాహిదార్ లు అని రెండువర్గాలుగా రూపొందించాడు బార్గిర్ ల దళంలో ప్రతి అశ్వికునికి గుర్రాన్ని, ఆయుధాలను ప్రభుత్వమే సమకూర్చుతుంది. సిలాహిదార్ వర్గంలో అశ్వికులే తమ గుర్రాలను, ఆయుధాలను సమకూర్చుకోవాలి. యుద్ధసమయంలో మాత్రమే వీరి ఖర్చులను ప్రభుత్వం భరిస్తు ంది

**11.2.8.3 అశ్వికదళం - సైనిక పదవులు:**

శివాజీ సైన్యంలో అతి ప్రధానమైనది పాగా లేదా అశ్వికదళం. శివాజీ తన అశ్వికదళాన్ని ఐదు విభాగాలు చేసి ప్రతి విభాగాన్ని వేరువేరుగా నాలుగు తరగతులుగా విభజించాడు. 25మంది అశ్వికులతో (బార్గిర్ లు) ఒక

దళాన్ని ఏర్పాటుచేసి దానిని ఒక హవల్దార్ ఆధీనంలో ఉంచాడు ఐదుగురు హవల్దార్లపై ఒక జుమ్లా దార్పదిమంది జుమ్లా దార్లపై ఒక హజారీ ఐదుగురు హజారీలపై ఒక పాంచ్ హజారీ ఉన్నారుపాంచ్ హజారీపై సర్ నాబత్ అధికారి. మొత్తం అశ్వికదళానికి సర్నాబత్ అధిపతి.

**11.2.8.4 కాల్బలము - పాలనా విభాగాలు:**

కాల్బలన్ని కూడా శివాజీ అనేక భాగాలుగా విభజించి ఒక్కొక్క దానిని వేరువేరు తరగతులుగా నిర్మించాడు. తొమ్మిదిమంది సైనికులకు ఒక నాయక్ ను అధిపతిగా ప్రధాన ప్రామాణిక తరగతిని ఏర్పరచాడు. ఐదుగురు నాయక్ లపై ఒక హవల్దారునునియమించాడు. ఇద్దరు (కొన్ని సందర్భాలలో ముగ్గురు) హవల్దార్లపై ఒక జుమ్లా దార్ పదిమంది జుమ్లా దార్లపై ఒక హజారీ అధిపతి ఏడుగురు హజారీలపై సర్నబత్ ను అధికారిగా నియమించాడు.

**11.2.8.5నౌకాదళము:**

కల్యాణి, భివాండీల ఆక్రమణ తరువాత శివాజీ నౌకాదళాన్ని ఏర్పరచాడు. శివాజీ నౌకాదళ నిర్మాణానికి కొన్ని కారణాలున్నాయి. పశ్చిమ తీరప్రాంతంలో ఎంతోకాలంనుండి విదేశీయులు నౌకాదళ దాడులు జరిపి తీరప్రాంత పట్టణాలను తగులబెట్టి దోచుకొంటుండేవారు క్రమేణా సముద్రం ద్వారా జరిగే వ్యాపారమంతా పోర్చుగీసు, ఇంగ్లీష్ అరబ్, అబ్సీనియా మొదలగువారి హస్తగతమైనది. అందువలన సముద్రవ్యాపారంలో వచ్చే లాభమంతా వారికే దక్కుతూ వచ్చింది. ఈ పరిస్థిని గమనించిన శివాజీ విదేశీదాడులనుండి తీరప్రాంతాన్ని రక్షించటానికి సముద్రవ్యాపారం ద్వారా రాజ్య ఆదాయాన్ని పెంచటానికి నౌకాదళ ఆవశ్యకతను గుర్తించాడు. దీనికి తోడు ఆనాటి స్థానిక చట్టాలు సంప్రదాయం ప్రకారం సముద్రంలో నౌకలు ధ్వంసమైనపుడు ఆ నౌకలలోని సరుకు అంతా ఆ తీరప్రాంతపు రాజుకు చెందుతుంది. ఈ హక్కును అమలు జరపాలన్నా స్వంత నౌకాదళము అవసరమని శివాజీ గ్రహించాడు. 1659 నాటికి శివాజీ నిర్మాణం ప్రారంభించి పదిలక్షల రూపాయల ఖర్చుతో 400 నౌకలను నిర్మించాడు. కొలాబా, రాణపూర్, ఔతాపూర్, మల్ రాక, సువర్ణదుర్గము, కల్యాణ్ మొదలయిన ఎన్నో రేవు పట్టణాలను శివాజీ పటిష్టపరచాడు. ఘురాబ్, గలివాట్, తరంబ, షిబార్, పగార్, మంచువా మొదలగు పేర్లతో ఎన్నో యుద్ధనౌకలు తయారుచేసి వాటిలో బలమైన ఫిరంగులు అమర్చి నిపుణులయిన ఫిరంగి సైనికులను నియమించాడు. శివాజీ తన నౌకాదళమును రెండు భాగాలుగా విభజించాడు. ఒక దళము మహమ్మదీయుడైన దరియా సరంగు అధీనంలోను రెండవదళం హిందువైన నాయక్ అధీనంలో ఉండేది. నౌకాదళంలో వారసత్వంగా సముద్రయానములో ప్రావీణ్యతను పొందిన మలబారు తీర ప్రాంతవాసులయిన కోళి, సంఘుర, వాహెత, బండరి, మరాఠా అంగ్రియా మొదలగు తక్కువ కులస్తులను కూడా చేర్చుకున్నాడు

**11.2.9 రక్షణ దుర్గాలు- పాలనా విధానము:**

శివాజీ తాను రూపొందించిన అష్ట సూత్రాలలోని మొదటి సూత్రాన్ని అనుసరించి దేశరక్షణకు, సైనికపాలనకు అనుకూలంగా ఉండేటట్లు తన రాజ్యంలో 280 కోటలను నిర్మించి వాటిలో శిక్షితులైన సైనికులను ఉంచాడు. ప్రతి కోటలో ఒక హవల్దారును ఒక సబ్నీసును, ఒక సర్ నాబత్ ను అధికారులుగా నియమించాడు. సబ్నీస్ అనేది సైనికుల హాజర్లు పట్టీని వ్రాసి వారి జీతాలు ఇచ్చే ఉద్యోగి పేరు వీరిలో హవల్దార్ సర్ నాబత్ లు మరాఠా కులాలనుండి, సబ్నీస్ ను బ్రాహ్మణ కులంనుండి ఎన్నిక చేసేవారు. ఈవిధంగా చేయటం వలన ముగ్గురూకలసి కుట్ర పన్ని శత్రువులకు కోటను అప్పగించుటకు వీలుండదని శివాజీ భావించాడు

**11.2.10 యుద్ధ విధానము - నిబంధనలు:**

సాధారణంగా శివాజీయే యుద్ధసమయాలలో సైన్యాధిపత్యం వహించేవాడు. సైనికులకు ప్రతిదినము శిక్షణ ఇప్పించేవాడు. మొదట యుద్ధాలలో గెరిల్లా పద్ధతినే అనేసరించాడు. గుడారాలు, సైనిక శిబిరాలను నిర్మించడాన్ని నిషేధించాడు. సైన్యాన్ని సంఖ్యాపరంగా పెద్దదిగా కాక చిన్నదిగా సమకూర్చి అమితవేగంగా నడిపించాడు. యుద్ధసమయంలో వృద్ధులను స్త్రీలను పిల్లలను హింసించకూడదని నీతినియమాలను ఖచ్చితంగా పాటించాలని సైనికులను శాసించాడు. మహమ్మదీయ స్త్రీలను చెరచరాదని ఆవులను పట్టుకొనరాదని ఆదేశించాడు. ఖురాన్ ను భగవద్గీతతో సమానంగా చూశాడు. దోపిడీ సొమ్ములో వెండి,బంగారాలు ప్రభుత్వానికి, సామాన్యమైనవి సైనికులకు చెందుతాయని ప్రకటించాడు. మతసహనం ప్రదర్శించి తన సైన్యంలో హిందువులతో బాటు సమర్థులైన మహమ్మదీయులను కూడా చేర్చుకున్నాడు.

**11.2.11ఘనత:**

శివాజీ భారతదేశ చరిత్రలో సముచితమైన స్థానాన్ని పొందాడు. జాగీరుదారు కుమారుడిగా జీవితాన్ని ప్రారంభించి స్వశక్తితో స్వరాజ్యాన్ని స్థాపించిన మోధుడు తల్లి దండ్రులు, బ్రాహ్మణులు, పెద్దలు, కవిపండితులు అంటే భక్తి శ్రద్ధలు కలవాడు. పండితుడు కాకపోయినా స్వయంసిద్ధమైన జ్ఞానం వలన మతశాస్త్రాల సారాంశాన్ని గ్రహించాడు. అద్వితీయ యోధుడు, మేధాసంపన్నుడు, రాజనీతిజ్ఞుడు, నిష్టాగరిష్టుడు స్వమాతాభిమాని కాని పరమతద్వేషి కాడు. స్వమత రక్షణకోసం స్వరాజ్యాన్ని స్థాపించినా మతకారణంగాఎవ్వరినీ హింసించలేదు. ముఖాముఖి యుద్ధాలకు దిగి శక్తిని వృధా చేసుకోక ప్రజాశ్రేయస్సు కోసమే వినియోగించాడు రాజ్యరక్షణకు అవసరమైతే కుటిల రాజనీతికి వెనుదీయనివాడు. సంఖ్యాబలంలో తన సైన్యం కంటే అపరిమితమైన మొఘల్ సైన్యాన్ని జయించాడు. హిందూ ధర్మరక్షణకు పూనుకుని మహారాష్ట్రులను చైతన్యవంతులను చేశాడు. వారిలో జాతీయభావాలను రగుల్కొల్పాడు. వ్యక్తిగత జీవితంలో కూడా శివాజీ నైష్టికత్వాన్ని నిరూపియుకొన్నాడు. ఎక్కువమంది భార్యలున్నా భోగలాలసుడు కాదు. ప్రేమ, వాత్సల్యం ఉన్నా కుమారుడైన శంభాజీని తప్పుచేశాడని 1678-79లో బంధించాడు.

"మహారాష్ట్రులకు శివాజీ ఆశాకిరణమని, దైన్యంలో ఉన్న వారి జీవితాలలో అతడు అశాజ్యోతిని వెలిగించాడని, అతడు స్థాపించిన స్వరాజ్యము, పాలనా యంత్రాంగము అశాశ్వతమైనా అతడు ప్రేరేపించిన జాతీయ చైతన్యశక్తి చాలాగొప్పదని ఆశక్తే మొఘులులను ఎదుర్కొన్నదని" గ్రాంట్స్ శివాజీని కీర్తించాడు.

బాల్యం నుండి విరామము, విశ్రాంతి లేకుండా మహారాష్ట్ర ప్రజల శ్రేయస్సుకు కష్టించి పనిచేసిన శివాజీ క్రీ.శ. 1680 ఏప్రిల్ 3వ తేదీన అస్వస్థతతో మరణించాడు.

**11.3సారాంశం:**

శివాజీ ఒక జాగీదారుని కుమారునిగా జీవితాన్ని ప్రారంభించినా తాను ఏర్పరిచిన ఉన్నతమైన విలువలు వల్లను, మహమ్మదీయ సామ్రాజ్యాధికారాన్ని ఎదిరించి హిందూ మతఔన్నతికి పాల్పడిన విధానము వల్లను మహరాష్ట్ర చరిత్రలోనే గాక యావత్ భారత చరిత్రలో సముచిత స్థానాన్ని సంపాదించుకొన్నాడు. స్వాతంత్ర్య పిపాసిగా హిందూ ధర్మ సంస్థాపకుడిగా శివాజీ చారిత్రత్మక పాత్రను నిర్వహించాడు తాను చేసిన యుద్ధాలవల్ల, తన ధైర్యసాహసములు ప్రదర్శించిన తీరు వల్ల భారతదేశ ప్రతిష్టను ఎంతగానో యినుమడింప చేసాడు. పరిపాలనా

విధానంలో అతి ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టి మంచి పరిపాలనా దక్షునిగా పేరు గడించాడు స్వమతాభిమైనా, పరమత ద్వేషము చూపక ప్రజలకు ఆదర్శప్రాయుడైన రాజుగా కీర్తి ప్రతిష్టలు పొందాడు.

**11.4 నమూనా ప్రశ్నలు:**

1. శివాజీ తొలిజీవితమును వర్ణించి మరాఠా సామ్రాజ్య విస్తరణకు చేసిన ప్రయత్నాలను వివరింపుము.

2. శివాజీ వ్యక్తిత్వాన్ని వివరించి అతను చేసిన యుద్ధములను వివరింపుము.

3. శివాజీ కాలంలో పరిపాలనా పద్ధతులపై ఒక వ్యాసము వ్రాయుము.

**11.5 చదువదగిన గ్రంథాలు**


1. Banerjee A.C:A New History of Medieval India. New Delhi, 1986
2. Duff. James Grant.:History of the Marathas (3 Vol.) Calcutta, 1918.
3. Ranade. M.G.: Rise of the Maratha Power. Delhi, 1961.
4. Sardesai. G.S.: New History of the Marathas (3 Vol.) Bombay - 1957.
5. Sarkar. J.N.:Shivaji and His Times. Calcutta, 1952.
6. Sarkar. J.N.: House if Shivaji, New Delhi, 1978.
7. Sherwani. H.K. (ed):History of the Medieval Deccan, (2 Vol.) Hyderabad, 1973.
8. Srivatsava. A. L.:History of India, Agra 1977.


**డా. కొండా శ్రీనివాసులు**

**పాఠం - 12**

# శివాజీ - వారసత్వం, రాజకీయ పరిణామం

**12.0 లక్ష్యం:**

శివాజీ మరణానంతరము మహారాష్ట్రలో జరిగిన పరిణామాలు వారసత్వ యుద్ధా లు శంభాజీ తారాభాయి, సాహుల వ్యక్తిత్వాలను తెలుపుటయే ఈ పాఠ్యం లక్ష్యం.

విషయ సూచిక:


12.1 ఉపోద్ఘా తం

12.1.1తొలిజీవితం

12.1.2 వారసత్వ పోటి - శంభాజీ పట్టా భిషేకం

12.1.3ఆంతరంగిక సమస్యలు - కవి కళాస్

12.1.4అక్బరుకు ఆశ్రయం కల్పించుట

12.1.5 ఔరంగజేబు దండయాత్రలు

12.1.6 పోర్చుగీసు పోర్చుగీసు - జంజీరలపై దండయాత్ర

12.1.7 శంభాజీ ఓటమి

12.1.8శంభాజీ దుర్మరణం

12.1.9 శంభాజీ వ్యక్తిత్వం

12.2బాల్యం

12.2.1రాయఘడ్ పతనం

12.2.2రామచంద్ర పంత్ నాయకత్వం

12.2.3 జింజిలో రాజారాం పాలన

12.2.4జింజి ముట్టడి

12.2.5 మహారాష్ట్రుల లక్ష్యాలు

12.2.6 ఔరంగజేబు ఆక్రమణలు

12.2.7 స్వరాజ్యంలో రాజారాం

12.2.8 రాజారాం మరణం -వ్యక్తిత్వం

12.3 తారాబాయ్

12.4 మొఘులుల కారాగారంలో సాహు

12.4.1 సాహు విడుదల

12.4.2 ఖేడ్ యుద్ధం

12.4.3సాహు పట్టా భిషేకం

12.4.4 పీష్యాగా బాలజీ విశ్వనాధ్ నియామకం

12.4.5సాహు – బహదూర్ షా

12.4.6 సాహు - తారాబాయ్

12.4.7 సాహు, మరణం

12.5 సారాంశము

12.6నమూనా ప్రశ్నలు

12.7 చదువదగిన గ్రంథాలు

**శంభాజీ 1680 -1689**

**12.1.0 ఉపోద్ఘాతం:**

శివాజీ తరువాత అతని పెద్ద కుమారుడు శంభాజీ రాజయినాడు. ఇతడు 1680 నుండి 1689 వరకు తొమ్మిది సంవత్సరాలు పరిపాలించాడు. తన తొమ్మిది సంవత్సరాల పాలనలో శంభాజీ ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాడు. మహారాష్ట్ర వైభవాన్ని నిలబెట్టుటకు విఫలప్రయత్నం చేశాడు. విషయలోలుడైన కారణంగా తాను అనుకొన్నది సాధించలేకపోయాడు.

**12.1.1 తొలిజీవితం:**

శివాజీ పెద్ద కుమారుడు శంభాజీ. ఇతడు శివాజి పట్టపురాణి మొదటి భార్య అయిన సాయిబాయి నింబాల్కరుకు1657 మే నెల 14వ తేదీన జన్మించాడు. శంభాజీ రెండు సంవత్సరాల వయస్సులోనే తల్లి మరణించింది. శివాజీతో పాటు ఇతడు కూడా 1666 మొఘల్ దర్బారును దర్శించాడు. బాల్యం నుండి సైనిక విద్యలలో శిక్షణ పొందాడు. ధైర్య సాహసాలు, సైనిక విద్యలలో నైపుణ్యం వున్నప్పటికి శంభాజి భోగలాలసుడయ్యాడు. పరిస్థితిని గమనించి శంభాజీలో మార్పు తీసుకొనిరావటం కోసం శృంగార్ పూర్ ఉంచి సమర్ధరామదాసు వద్ద ఉంచి అతని బోధనలు విని ప్రవర్తనను మార్చుకోమని సలహాఇచ్చాడు. కాని శంభాజీలో ఎటువంటి మార్పులేనందున 1678లో పన్హాలా కోటలో బంధించాడు. శంభాజీ పన్హాలా కోటలో బందీగా ఉన్నప్పుడు మొఘల్ సేనాధిపతి దిలావర్ ఖాన్ గూఢచారులు అతడ్ని కలసి మొఘల్ పక్షంలో చేరమని అనేక రకాలుగా ప్రలోభపెట్టారు 1678 డిసెంబరు 23వ తేది రాత్రి శంభాజీ పన్హాలా కోటనుండి తప్పించుకొని దిలావర్ ఖాన్ తో చేరాడు. ఆ తరువాత ఇద్దరూ కలసి బీజాపూర్, భూపాల్ గడ్ ను ముట్టడించాలని పథకం వేశారు. 1679 ఏప్రిల్ 12న దిలావర్ ఖాన్ భూపాల్ గడ్ కోటను ముట్టడించి కోటలోని వారిని ఎంతో మందిని చంపాడు. తరువాత బీజాపూరును ముట్టడించగా బీజాపూర్ రాజప్రతినిధి సిద్ధిమసూద్ శివాజీ సహాయమర్ధించాడు శివాజీ బీజాపూర్ కు అహారం, అయుధ సామాగ్రి సరఫరా చేసినందున నవంబర్ 14న దిలావర్ ఖాన్ ముట్టడి మాని వెనుదిరిగి పన్హాలా కోటను ముట్టడించుటకు ప్రయత్నించాడు. దారిలో టికోటా వద్ద ఎంతో మంది హిందువులను దారుణంగా హింసించాడు. ఈ దారుణ కృత్యాలను వ్యతిరేకించిన శంభాజీని ఔరంగజేబు ఆజ్ఞానుసారం దిలావర్ శంభాజీని బంధించి ఢిల్లీకి తీసుకొని వెళ్ళుటకు సిద్ధమైనాడు. దిలావర్ ఖాన్ తో కలసి ఉండటం తనకు క్షేమంకాదని తెలుసుకున్న శంభాజి 1679 నవంబరు 30న భార్యతో సహా మారువేషాలతో పది మంది విశ్వాసపాత్రులైన అనుచరులతో అర్ధ్రిలోని దిలావర్ ఖాన్ శిబిరము నుండి పారిపోయి బీజాపూర్ సిద్ధిమసూద్ ను ఆశ్రయించాడు. దిలావర్ ఖాన్ తన అనుచరులను సిద్ధిమసూద్ వద్దకు పంపి పెద్ద మొత్తంలో డబ్బును లంచంగా ఆశ చూపి శంభాజీని అప్పగించవలసిందిగా కోరాడు. గత్యంతరం లేక సిద్ధిమసూద్ సలహా మేరకు శంభాజీ బీజాపూరును విడిచి పన్హాలా చేరుకొన్నాడు సంవత్సరం తరువాత కుమారుడు తిరిగి వచ్చిన వార్త విని శివాజీ సంతోషించి తన కర్తవ్యం పట్ల బాధ్యతాయుతంగా మెలగమని బోధించాడు. కాని శంభాజీ తన గత ప్రవర్తన పట్ల పశ్చాత్తాపం వ్యక్తం

చేయకపోగా యధావిధిగా తన దురలవాట్లను కొనసాగించాడు. శంభాజీ ప్రవర్తనలో మార్పు లేనందున శివాజీ అతడ్ని పన్హాలా కోటలో ఖైదుచేశాడు ఆ తరువాత కొద్దికాలానికే కుమారుని ప్రవర్తనతో దిగులు చెందిన శివాజీ అనారోగ్యంతో తన వారసుని ప్రకటించకుండా మరణించాడు.

**12.1.2 వారసత్వ పోటీ - శంభాజీ పట్టా భిషేకం**

శివాజీ తన వారసుడిని ప్రకటించకుండా మరణించుటతో వారసులు మధ్య సింహాసనం కోసం పోటీ వచ్చింది. పెద్ద కుమారుడు 22 సంవత్సరాల వయస్సున్న శంభాజీ ధైర్య సాహసాలున్న వాడే కాని దుష్ప్రవర్తన కారణంగా శివాజీ ఆగ్రహానికి గురై పన్హాలా కోటలో బందీ అయినాడు రెండవ కుమారుడు సోర్యాబాయికి జన్మించిన రాజారాం పది సంవత్సరాల బాలుడు. అయినా సోర్యాబాయి తన కుమారుడ్ని రాజుగా చేయాలని ప్రయత్నించింది. 1680 ఏప్రిల్ లో రాయగడ్ లో రాజారాం కు పట్టాభిషేకం చేయించింది సోర్యాబాయికు శివాజీ ఆంతరంగిక సలహాదారుడు, విశ్వాసపాత్రుడు అయిన బాలాజీ ఆవజీ సహాయం లభించింది. బాలాజి పన్హాలాకోట కిల్లేదారుకు రాజారాం పట్టాభిషేకం విషయం తెలిపి శంభాజీని జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలనిఅతని కార్యక్రమాలపై గట్టి నిఘా ఉంచాలనిఆదేశించాడు. కాని శివాజి మరణవార్తకు తెలుసుకొన్న శంభాజీ పన్హాలా కోట కిల్లేదారును చంపికోటను స్వాధీనం చేసుకొన్నాడు. ఆ తరువాత రాయఘడ్ పై దాడికి ప్రయత్నాలు ప్రారంభించాడు. అ సమయంలో పన్హాలాకోట సమీపంలోని కర్హాద్ వద్ద ఉన్న మరాఠా సేనాధిపతి హంబీరరావు మోహితె సోర్యాబాయి నుండి ఎటువంటి వివరాలు అందక పోవటంతో పన్హాలా కోటలో ఉన్న శంభాజీ వద్దకు వెళ్ళాడు. ఈ లోపల శివాజీ అష్టప్రధానులలో ప్రముఖులైన మోరోపంత్ పింగ్లె, అన్నాజీ దత్తోలు సార్యాబాయిని సమర్ధించి ఆమె ఆదేశం మేరకు శంభాజీని అదుపుచేయుటకు పన్హాలా కోటకు వెళ్ళారు కాని శంభాజీ వీరిద్దరి ఓడించి పన్హాలాలో బంధించాడు. సోర్యాబాయిను, ఆమె మద్దతుదారులను అణచుటకు నిర్ణయించుకొన్న శంభాజీ ఇరవైవేల సైన్యంతో రాయగడ్ ను ముట్టడించాడు. ఎటువంటి ప్రతిఘటన లేక జూన్ 18వ తేది రాయగడ్ శంభాజీకి స్వాధీనమయ్యింది. రాయగడ్ ను స్వాధీనం చేసుకొన్న తరువాత రాజారాంను, సోర్యాబాయిను బంధించి 1680 జులై 20న శంభాజీ సింహాసనమధిష్టించాడు సోర్యాబాయిను సమర్ధించిన అన్నాజి దత్తో, బాలాజీ అవాజీలకు మరణ శిక్ష విధించాడు. ఎటువంటి ప్రయాస లేకుండా సులభంగా రాజ్యాధికారం దక్కినందుకు తమ గృహదేవత అయిన భవానీదేవికి కృతజ్ఞతతో పదివేల బంగారు హోన్నులను కానుకగా సమర్పించాడు. అక్టోబరులో పీష్వా మోరోపంత్ మరణించగా అతని కుమారుడయిన నీలో పంతును పీష్వాగా నియమించాడు. పరిస్థితులను తన కనుకూలముగా చేసుకొన్న తరువాత 1681 జనవరి 10న శంభాజీ పట్టాభిషేక మహోత్సవాన్ని జరుపుకొన్నాడు

**12.1.3 ఆంతరంగిక సమస్యలు - కవికలాష్:**

మహారాష్ట్రంలో పరిస్థితులు కుదుటబడి ప్రశాంతత ఏర్పడుతున్న సమయంలో శంభాజీని విషప్రయోగంతో చంపుటకు చేసినకుట్ర విఫలం అయ్యింది. ఈ కుట్రకు కారకులనే అనుమానంతో శంభాజీ మరాఠా ప్రముఖులైన మానాజిమోరె, గంగాధర్ పంత్, వాసుదేవపంత్, రావూజీ సోమనాధ్, ప్రహ్లాద్ నిరాజి మొదలగు వారిని కఠిన శిక్షలకు గురిచేశాడు. సోర్యాబాయిని, ఆమె పుట్టింటివారయిన షిర్కేలను ఎంతో మందిని 1681 ఆగష్టు - అక్టోబరు నెలల మధ్య నిర్ధాక్షిణ్యంగా హతమార్చాడు. ఇటువంటి పరిస్థితుల వలన తన తండ్రి కాలంనాటి విశ్వాసపాత్రులయిన ఉద్యోగులపై అవిశ్వాసము ఎక్కువైయింది. అందువలన పాతవారినందరిని తొలగించి తనకు విశ్వాసపాత్రులయిన వారిని ఆ పదవుల్లో నియమించాడు అంతేకాకుండా కనోజుకు చెందిన కవికలాష్ అనే బ్రాహ్మణుడిని తనకు

ముఖ్యసలహాదారునిగా నియమించాడు. పాలనా వ్యవహారాలలో కవికలాష్ కు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాడు. పీష్వాతో బాటు మిగిలిన మంత్రులందరు అతని అజమాయిషీలో ఉండాలని అదేశించాడు. కవికలాష్'చందోగామాత్య'పేరుతో మంత్రులందరిపైన పర్యవేక్షకునిగా శంభాజీ నియమించాడు. వస్తుతః విలాసపురుషుడయిన శంభాజీ రాజ్యాధికారం చేపట్టిన తరువాత కవికలాష్ దుష్టసహవాసంతో మరింత అధోగతి పాలయినాడు. కవికలాష్ తో పాటు విలాసాలలో మునిగి రాజ్యపాలనా వ్యవహారాలను మంత్రులకు వదిలిపేశాడు. కవికలాష్ కు పాలానావ్యవహారాలలో ప్రాముఖ్యతను ఇవ్వడంతోను, శంభాజీ ప్రవర్తన వలన మరాఠా నాయకులలో అసంతృప్తి కలగటమేకాక శంభాజీ పట్ల భక్తి శ్రద్ధలు తగ్గినవి ఫలితంగా పాలనావ్యవహారాలు సక్రమంగా జరుగక మరాఠా రాజ్య కీర్తిప్రతిష్టలు దెబ్బతిన్నవి.

**12.1.4 అక్బరుకు ఆశ్రయం కల్పించుట:**

పాలనా వ్యవహారాల అశ్రద్ధతో పాటు సైనికరంగాన్ని కూడా శంభాజీ నిర్లక్ష్యం చేశాడు. మొఘలులు ఆక్రమించిన కోటలను తిరిగి స్వాధీనం చేసుకోవటానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. మొఘలులతో పోరాటానికి సిద్ధం కాలేదు. బీజాపూర్, గోల్కొండ రాజ్యాల ఆక్రమణ తరువాత ఔరంగజేబు తన రాజ్యంపై దాడి చేస్తాడనే ఆలోచన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. తాను ఉద్దేశపూర్వకంగా మొఘలతో యుద్ధానికి దిగకపోయినా ఔరంగజేబుపై తిరుగుబాటు చేసిన అక్బరు ఆశ్రయమిచ్చినందున ఔరంగజేబు ఆగ్రహానికి శంభాజీ గురికావలసి వచ్చింది. ఔరంగజేబు నాల్గవ కుమారుడైన అక్బరు తిరుగుబాటు చేసిన రాథోడ్ రాజపుత్రులను అణచుటకు నియమించబడినాడు. దుర్గా దాసు నాయకత్వంలో రాజపుత్రరాజ్యాలు ఏకమై అక్బరు నాయకత్వంలోని మొఘల్ సైన్యాలను ఎదిరించాయి. 1679 నుండి ఒక సంవత్సరంపాటు అక్బరు రాజపుత్రులను అణచే ప్రయత్నంలో రాజస్థానులో ఎన్నో కష్టాలు పడినాడు. విసిగి పోయిన రాజపుత్రులు కూడా సంధికి సిద్ధమైనారు. రాజపుత్రులతో శాంతియుతంగా మెలుగుటకు అక్బర్ సిద్ధమై వారితో సంధి చేసుకొని యుద్ధాన్ని ఆపివేయాలని ఔరంగజేబుకు సూచించాడు. కాని ఔరంగజేబు ఈ సూచనకు వ్యతిరేకత తెల్పినందున అక్బరుతిరుగుబాటు చేసి తనను మొఘల్ చక్రవర్తిగా ప్రకటించుకొని రాజపుత్రులతో కలసిపోయాడు. అంతేకాకుండా దుర్గాదాస్ తో కలసి అజ్మీర్లో ఉన్న ఔరంగజేబుపై దండెత్తాడు కాని ఔరంగజేబు మోసంతో రాజపుత్రులకు అక్బరుకు మధ్య విభేదాలు సృష్టించినందున అక్బర్ దుర్గాదాసులు ముట్టడిమాని మహారాష్ట్రకు పారిపోయారు. నర్మదానదిని దాటి 1781 మే 10న అక్బర్ ఔరంగజేబును ఎదిరించుటలో మహారాష్ట్రుల సహాయం కోసం వస్తున్నట్లు శంభాజీకి వర్తమానం పంపాడు అక్బర్ ఖాండేష్, నాసిక్, త్రయంబక్ ల మీదుగా ఉత్తర కొంకణలో ప్రవేశించి రాయఘడ్ కు ఉత్తరాన 40 కి.మీ. దూరంలో ఉన్న పాలి వద్దకు 1681 జూన్ 11న చేరుకొన్నాడు. పాలివద్ద అక్బర్ ఉండటానికి ఏర్పాట్లు చేసి నేతాజీపాల్కరును అక్బరుకు తగిన సదుపాయాల నిర్వహణకు నియమించాడు.

ప్రారంభంలో శంభాజీ అక్బరును విశ్వసించలేదు. అప్పుడప్పుడే శంభాజీ తన అధికారాన్ని సుస్థిరపరచుకొనే ప్రయత్నంలో అంతరంగిక సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నాడు తన అధికారం పటిష్ట పరచుకొనుట ముందే మరాఠా రాజ్యాన్ని ఆక్రమించుకొనుటకు ఔరంగజేబు కుట్ర పన్ని అక్బరు పంపించి ఉండవచ్చని శంభాజీ అనుమానించాడు. ఈ విధంగా నాలుగు నెలలు సంధిగ్ధంలో గడిపిన శంభాజీ 1681 నవంబరు 13న అక్బరుతో సమావేశమయ్యాడు. ఇరువురూ కలసి ఔరంగజేబును ఎదిరించుటకు నిర్ణయించుకొన్నారు. ఈ

ప్రయత్నాలలో భాగంగా అక్బరు 1681 జూన్ నుండి 1687 ఫిబ్రవరి వరకు ఆరు సంవత్సరాలు మహారాష్ట్రలో గడిపాడు.

**12.1.5 ఔరంగజేబు దండయాత్ర:**

తనపై తిరుగుబాటు చేసిన అక్బరు మహారాష్ట్ర చేరి శంభాజీ ఆశ్రయంలో ఉన్నాడని తెలుసుకొన్న ఔరంగజేబు వారిని జయించుటకు 1682 మార్చి నాటికి ఔరంగాబాద్ చేరుకొన్నాడు. పాలివద్ద అక్బరును, దుర్గా దాస్‌లను కలసిన హిరోజి పర్జాండ్ మొదలగు మరాఠానాయకులు మహారాష్ట్రులు కోల్పోయిన భూభాగాలను తిరిగి ఆక్రమించుకోవటానికి, శివాజీ లక్ష్యాన్ని సాధించటానికి మంచి అవకాశం వచ్చిందని ఆశించారు. కాని శంభాజీలో ఈ మహత్కార్యాన్ని సాధించుటకు అవసరమైన నాయకత్వ లక్షణాలు, ధీరత్వం లోపించినవి. శివాజీ దొరికిన ప్రతి అవకాశాన్ని వదలిపెట్టక దానిని తనకనుకూలముగా మార్చుకొనే తెలివిని ప్రదర్శించాడు. కాని ఆగుణం శంభాజీలో లోపించింది. ఈ పరిస్థితిని ఔరంగజేబు తనకనుకూలంగా మలచుకొని తన గూఢచారుల ద్వారా శంభాజీ, అక్బర్ అనుచరులకు ఎన్నో ప్రలోభాలు ఆశచూపి వారిని తనకనుకూలంగా మార్చుకొన్నాడు. షహాబుద్దీన్ ఖానును మహారాష్ట్ర పైకి దండయాత్రకు పంపాడు. షహాబుద్దీన్ నాసిక్ పరిసరాలలోని కొన్ని ముఖ్యమైన కోటలను ముట్టడించి వశపరచుకొన్నాడు. ఆ తరువాత రామ్ సెజ్ కోటను ముట్టిడించాడు. కాని అదనపు మరాఠా సైనికబలం వచ్చినందున ముట్టడిమాని తిరోగమించాడు. పరిస్థితిని గమనించిన అక్బర్ ఔరంగజేబు పై దండెత్తు టకు ఇదే మంచి సమయమని తలచి తామిరువురు సంయుక్తంగా ఔరంగజేబును ముట్టడించటం లేదా గుజరాత్ ద్వారా రాజస్థానుపై దాడి చేయడం వలన తమకు విజయం లభిస్తుందని శంభాజీకి సలహా ఇచ్చాడు కాని ఈ పథకానికి శంభాజీ అంగీకరించలేదు. ఈ అనిశ్చిత పరిస్థితిని సదవకాశంగా భావించి ఔరంగజేబు నిశ్చింతగా బీజాపూర్, గోల్కొండ రాజ్యాలపై దండెత్తి ఆ రాజ్యాలను ఆక్రమించుకొన్నాడు.

బీజాపూర్, గోల్కొండ రాజ్యాల ఆక్రమణ తరువాత ఔరంగజేబు తన దృష్టిని పూర్తిగా మహారాష్ట్రంపై కేంద్రీకరించాడు. ఆరు సంవత్సరాల కాలం మహారాష్ట్రలో ఉన్నా శంభాజీ వలన తన ఆశయం నేరవేరదని అక్బరు గ్రహించాడు. అందువలన దండెత్తి వస్తు న్న ఔరంగజేబు నుండి తప్పించుకొనుటకు1687 ఫిబ్రవరిలో రాజాపూర్ చేరి ఆంగ్లేయుల సరుకుల నౌకలో ఇరానుకు పారిపోయి అక్కడే 1704 నవంబరులోమరణించాడు.

**12.1.6 పోర్చుగీసు - జింజీరలపై దండయాత్ర (1681 - 1683):**

ఔరంగజేబు దక్కను దండయాత్రలను ప్రారంభించిన సమయంలో శంభాజీ జంజీర సిద్దీలపై దండెత్తాడు జింజీర సిద్దీలు ఔరంగజేబు ఆజ్ఞల వలన మహారాష్ట్రరాజ్యంపై దాడిచేశారు 1681లో సిద్దీలు మరాఠా రాజ్యంలో ప్రవేశించి రాయగడ్ వరకు దండెత్తి వచ్చారు. అందువలన శంభాజీ వారిపై ఎదురుదాడికి దిగి మొత్తం 150 యుద్ధ నౌకలతో 5000 సైనికులతో జంజీరను సముద్ర, భూమార్గాల ద్వారా ముట్టడించాడు శంభాజీ సేనాధిపతి రఘునాధ్ ప్రభు 1682లో వీరోచితంగా పోరాడి సిద్దీలలో తీవ్ర భయాందోళన కలిగించాడు జంజీరను కాపాడుకొనుటకు సిద్దీల నాయకుడు సిద్దికాశం ఎంతో కష్టుడవలసివచ్చింది. కాని ఆ సమయంలోనే దక్కనులో మొఘుల్ దండయాత్రలు ప్రారంభమైనందున ముట్టడి పూర్తికాకుండా మరాఠా సేనలు వెనుదిరగవలసి వచ్చింది

పోర్చుగీసువారు శంభాజీ రాజ్యాధికారం చేపట్టిన తరువాత శంభాజీతో శాంతియుత సంబంధాలను కాంక్షించారు. కాని శంభాజీ కార్వార్ సమీపంలోని అంజదీవిని రక్షణ స్థావరంగా మార్చుటకు ప్రయత్నిస్తున్నాడని ఆ దీవి మరాఠా రక్షణ దుర్గంగా మారితే పోర్చుగీసువారి గోవారాజ్య సమగ్రతకు భంగం వాటిల్లుతుందని పోర్చుగీసు

గవర్నర్ తవోరా భావించాడు. అందువలన శంభాజీ అంజదీవిని స్వాధీనం చేసుకొనుటకు ముందే తాము ఆ దీవిని స్వాధీనం చేసుకోవాలని పోర్చుగీసువారు తలచి అంజదీవిని ఆక్రమించారు. ఫలితంగా పోర్చుగీసు వారిపై శంభాజీ దాడి చేయ వలసివచ్చింది. 1683లో శంభాజీ పోర్చుగీసు స్థావరాలైన చౌల్ గోవాలపై దాడిచేశాడు. ఈ దాడిని ఎదుర్కొనుటకు పోర్చుగీసు గవర్నర్ మొఘల్ చక్రవర్తితో రహస్య సమాలోచనలు జరిపి వారి సైన్యాలను పోర్చుగీసు భూభాగంద్వారా ప్రయాణించుటకు అనుమతి ఇచ్చాడు. మరాఠా సైన్యము పోర్చుగీసు ప్రాంతాలైన రేవాడండ, చౌల్, పోండా మొదలగు వర్తక స్థావరాలపై దాడి చేశాయి. కాని కొంకణంలోని సామంతులు, దేశాయిలు పోర్చుగీసువారితో కలసి మరాఠా సైన్యంపై దాడిచేశారు. దీనితోడు దురదృష్టవశాత్తు 1783 నవంబర్ లో షా ఆలం నాయకత్వంలో మొఘల్ సైన్యం కొంకణంలో ప్రవేశించాయి. అన్ని వైపుల నుండి శతృవుల ముట్టడి జరిగినందు వలన శంభాజీ తిరోగమించక తప్పలేదు. 1784 జనవరిలో శంభాజీ పోర్చుగీసు వారిపై దండయాత్రను ఆపివేసి రాయగడకు చేరాడు. పోర్చుగీసువారితో సంధి సంప్రదింపులు బాధ్యతను అక్బరు, కవికలాష్ లకు అప్పగించాడు. 1684లో జరిగిన సంధి ప్రకారం శంభాజీ ఆక్రమించిన పోర్చుగీసువారి భూములు, కోటలను తిరిగి పోర్చుగీసువారికి ఇవ్వాలి. యుద్ధంలో పట్టుబడిన పోర్చుగీసు యుద్ధ ఖైదీలను విడిచిపెట్టాలి దీనికి ప్రతిఫలంగా పోర్చుగీసు వారు యుద్ధ సమయంలో బంధించిన మరాఠా సైనికులను వదలిపేస్తారు. దామన్, బేసీన్ లలో చౌత్ ను శంభాజీ వసూలు చేసుకొనుటకు పోర్చుగీసువారు అంగీకరించారు.

**12.1.7 శంభాజీ ఓటమి 1689:**

1684 నుండి శంభాజీ ఆత్మరక్షణ ప్రయత్నంలో ఉండగా ఔరంగజేబు మరాఠా రాజ్య ఆక్రమణకు సేనలను పంపాడు.షహబుద్దీన్ ఫిరోజ్ జంగ్ అతని కుమారుడు చిన్ ఖిలీచ్ ఖానులను ఉత్తర కొంకణం, బగ్లానులను ఆక్రమించుటకు ఔరంగజేబు నియమించాడు. ఈ దాడులలో జరిగిన యుద్ధాలలో మరాఠా సైనికులు విజయం సాధించి మొఘల్ సైన్యాలను బుర్హానుపూరు వరకు తరిమి వేశారు. అయితే ఔరంగజేబు బీజాపూర్, గోల్కొండ రాజ్యాలను జయించిన తరువాత దక్కన్ రాజకీయాలలో మార్పులు వచ్చాయి. బీజాపూర్, గోల్కొండ రాజ్యాల సహాయం మహారాష్ట్రులకు ఆగిపోవటమే కాక అన్ని వైపులనుండి మరాఠా రాజ్యాన్ని ముట్టడించుటకు ఔరంగజేబుకు అవకాశం కలిగింది. ఈ ప్రతికూల పరిస్థితిని గమనించిన శంభాజీ మొఘులులను ఎదుర్కొనుటకు 1685లో మహారాష్ట్రలోని దేశముఖులు, వటందారులందరు సమైక్యంగా తనకు సహాయము చేయాలని విజ్ఞప్తి చేశాడు. మహరాష్ట్రులందరు ఏకమైతే మొఘులులను జయించవచ్చని ధృడవిశ్వాసాన్ని శంభాజీ ప్రకటించాడు. దురదృష్టవశాత్తు శంభాజీ మహారాష్ట్రులను ఏకం చేసి దక్కన్ సుల్తానులలో పోరాడుతున్నప్పుడే ఔరంగజేబుపై దాడి చేయలేకపోయాడు. అంతేగాక రానున్న ప్రమాదాన్ని విస్మరించి సంగమేశ్వర్ లో కవికలాష్ తో కలసి విలాసాలలో మునిగి పోయాడు.

**12.1.8 శంభాజీ దుర్మరణం:**

బీజాపూర్, గోల్కొండ ఆక్రమణ తరువాత ఔరంగజేబు కర్ణాటకపైకి సైన్యాన్ని పంపి మరాఠా ఆధీనంలో ఉన్న పూనమల్లిని స్వాధీన పరచుకొన్నాడు. తరువాత ఔరంగజేబు సర్జాఖాన్ నాయకత్వంలో మొఘుల్ సేనను సతారాను ముట్టడించుటకు పంపాడు. శంభాజీ ఎంతోమంది అనుచరలను పోగొట్టుకొని పన్హాళా రాయగడ్ కోటలలో తలదాచుకొన్నాడు. సోర్యాబాయి వంశస్తులైన షిర్కేలు మొఘులుల వైపు చేరి 1688 నవంబర్లో కవికలాష్ ను ఓడించారు. ఓటమితో కవికలాష్ విశాల్ ఘర్ కు పారిపోయాడు. శంభాజీ షిర్కేలను ఓడించి విశాల్ ఘర్ చేరి

కవికలాష్ ను కలుసుకొన్నాడు. అక్కడ నుండి ఇద్దరూ సంగమేశ్వరుకు పారిపోయారు. 1689లో షిర్కేల ద్వారా శంభాజీ ఉనికిని తెలుసుకొన్న మొఘుల్ సైన్యాధికారి ముఖర్రాబ్ ఖాన్ సంగమేశ్వరును ముట్టడించాడు. 1689 ఫిబ్రవరిలో సంగమేశ్వర్ వద్ద స్వల్పప్రతిఘటన తరువాత శంభాజీ, కవికలాష్ లు బందీలుగా చిక్కారు.

శంభాజీ, కవికలాష్ లను బవదూర్ గడ్ లో విడిదిచేసివున్న ఔరంగజేబు వద్దకు విదూషకుల దుస్తులు వేసి తీసుకొనివచ్చారు. శంభాజీని ప్రాణాలతో విడిచిపెట్టుటకు ఔరంగజేబు మూడు షరతులను విధించాడు. అవి 1) శంభాజీ అన్ని కోటలను ఔరంగజేబుకుఇచ్చివేయాలి. 2) దాచి ఉంచిన నిధి రహస్యాలను వెల్లడించాలి. 3) శంభాజీకి సహాయ పడుతున్న మొఘుల్ అధికారులు వివరాలను తెలియజేయాలి. ఈ షరతులను తిరస్కరించటమేకాక ఔరంగజేబును, ప్రవక్తను దూషించి, ఇరువురి మధ్య స్నేహసంబంధాలు ఏర్పడుటకు ఔరంగజేబు కుమార్తెలతో ఒకరితో తనకు వివాహము జరిపించాల్సి ఉంటుందని నిర్భయంగా చెప్పాడు. శంభాజీ అభిప్రాయాన్ని రుహుల్లా ఖాన్ అనే మొఘుల్ అధికారి ఔరంగజేబుకు తెలియజేయగా ఆగ్రహించిన ఔరంగజేబు చిత్రహింసలతో కూడిన మరణశిక్షను శంభాజీ, కవికలాష్ లకు విధించాడు. ఆ రోజు రాత్రే శంభాజీ కళ్ళు పీకించారు. తరువాత రోజు కవికలాష్ నాలుక కోయించారు. ఆ తరువాత పదిహేను రోజుల పాటు వారిద్దరిని దారుణంగా హింసించి తరువాత మోరెగావ్ కు తీసుకొని వెళ్ళారు. మోరెగావ్ లో1689 మార్చి 21న శంభాజీ, కవికలాష్లను అతి కూ్రరంగా వధించారు. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికి కుక్కలకు ఆహారంగా వేశారు. వారి తలలను ఈటెలకు గుచ్చి దక్కనులోని ప్రధాననగరాలలో ప్రదర్శించారు.

**12.1.9 శంభాజీ వ్యక్తిత్వం:**

తొమ్మిదిసంవత్సరాల పాలన తరువాత శంభాజీ దారుణమరణానికి గురైనాడు. శంభాజీ సాహసికుడైనసేనానే కాని సమర్థుడైన పాలకుడు కాదు. శివాజీవలె మేధావి కాదు. సమయస్ఫూర్తి, మహారాష్ట్రులను సంఘటితపరచి నడిపించే నాయకత్వలక్షణం ఇతనిలో లోపించాయి అంతేకాకుండా ప్రతిభకలవారిని గుర్తించి వారిసేవలను ఉపయోగించుకోవటంలో కూడా ఇతడు విఫలమయ్యాడు వచ్చిన అవకాశాలను తనకు అనుకూలంగా మార్చుకునే రాజనీతిని ప్రదర్శించలేకపోయాడు. శివాజీకాలం నుండి విశ్వాసపాత్రులుగా ఉన్నవారిని తొలగించి మరాఠీకాని కవికలాష్ కు అధిక ప్రాధాన్యతను ఇచ్చి మరాఠా నాయకుల అభిమానాన్ని కోల్పోయాడు. దుర్వసనాలకు లోనై పరిపాలనను నిర్లక్ష్యం చేశాడు. ఔరంగజేబు దక్కన్ రాజ్యాలయిన బీజాపూర్, గోల్కొండలపై దాడి చేసినపుడు అక్బరుతో కలిసి జేరంగజేబుపై దండెత్తినట్లయితే విజయం లభించి ఉండేది. అక్బర్ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోలేక పోయాడు. ఎంతో ధైర్యసాహసాలున్నా అన్ని విధాలా శంభాజీ వైఫల్యం చెందాడు. అయితే శంభాజీ ఖైదు, మరణం అతని అన్ని లోపాలను మరుగున పడవేసినవి. ఔరంగజేబు ఎన్ని విధాలుగా చిత్రహింసలు పెట్టినా ధైర్యం కోల్పోక మొఘులులకు లొంగక మహారాష్ట్ర జాతి గౌరవాన్ని నిలబెట్టాడు శంభాజీ తాను జీవించి ఉండగా సాధించలేనిది మరణించి సాధించాడు. శంభాజీ వీరోచిత మరణం మహారాష్ట్రులలో ఐక్యతను కలిగించింది మొఘులులను సర్వశక్తులు ఒడ్డి ఎదిరించి మహారాష్ట్ర గత వైభవాన్ని పునరుద్ధరించాలని ముక్తకంఠంతో మహారాష్ట్రులు నిర్ణయించుకొన్నారు

## రాజారాం (1689-1700)

**12.2బాల్యం:**

రాజారాం1679 ఫిబ్రవరి 24న శివాజీ సోర్యాబాయిలకు జన్మించాడు. పెద్దకుమారుడు శంభాజీ భోగలాలసుడైనందున తన కుమారుడైన రాజారాం ను వారసునిగా ప్రకటించాలని సోర్యాబాయి శివాజీని కోరింది. శివాజీ ఎవరినీ వారసునిగా ప్రకటించకుండా మరణించినందున శంభాజీ పన్హాలా కోటలో బందీగా ఉండటాన్ని అవకాశంగా తీసుకొని సోర్యాబాయి1680 ఏప్రియల్ లో రాజారాం కు రాయగడ్ లో పట్టాభిషేకం చేసింది కాని శంభాజీ ఆమె ప్రయత్నాలను విఫలంచేసి సింహాసనమధిష్టించి సోర్యాబాయిను, రాజారాం ను నిర్బందించాడు. అప్పటికి రాజారాం కు పదిసంవత్సరాల వయస్సు. కారాగారములో ఉన్నందువలన విధ్యాభాసానికిగాని పాలనా సంబంధమైన విషయాలలో శిక్షణకు గాని రాజారాం కు అవకాశం లేకపోయింది.

**12.2.1 రాయఘడ్ పతనం:**

శంభాజీని సంగమేశ్వర్లో బంధించారనే వార్త రాయగడ్ కు చేరగానే శంభాజీ భార్య యేసూబాయి కోర్కె ప్రకారం బందీగా ఉన్న రాజారాం ను విడుదల చేశారు. ఆమె సలహామేరకు రాజారాం ను ఛత్రపతిగా ప్రకటించారు. శంభాజీ అన్యాయంగా జైలు శిక్ష విధించిన ప్రహ్లాద్ నిరాజి, మానాజిమోరె మొదలగు వారందరిని రాజారాం విడుదల చేయించి వారి ఉద్యోగాలలో వారిని నియమించాడు.

ఈ సమయానికి రాయఘడ్ ను స్వాధీనం చేసుకోవటానికి ఔరంగజేబు జుల్ఫికర్ ఖానును పంపాడు. పరిస్థితులను అర్థం చేసుకొన్న యేసూబాయి తన కుమారుడు సాహుతో సహా రాయఘడ్ రక్షణ భాధ్యతను స్వీకరించి రాజారాం ను, అతని కుటుంబాన్ని రాజవంశ స్త్రీలను పిల్లలను సురక్షిత ప్రాంతానికి వెళ్ళమని ఆదేశించింది. తాను మాత్రం రాయఘడ్ దుర్గం రక్షణలో ఉంటానని రాజు చనిపోయినంత మాత్రాన మరాఠా ప్రతిఘటనాశక్తి నశించలేదనే విషయాన్ని మొఘల్ సైనికులకు తేటతెల్లం చేయాలని మారాఠా నాయకులకు ఉద్బోధించింది.

యేసూబాయి అభిప్రాయాలు ప్రతి మహారాష్ట్రుని మనస్సును కదిలించాయి మహారాష్ట్రనాయకులు మహారాష్ట్ర విముక్తి జరిగేవరకు పోరాటం కొనసాగించాలని శపధం చేశారు. యేసూబాయి ఆదేశాల మేరకు 1689 ఏప్రిల్ 5న రాజారాం రాయఘడ్ ను వదలి ప్రతాపగడ్ ఆ తరువాత విశాల్ గడకు చేరుకొన్నాడు. రామచంద్ర పంత్ అమాత్య, ప్రహ్లాద్ నీరాజి, శంకరజీ మల్హార్, సచివ మొదలగువారు రాయఘడ్ ను వదలి వివిధ ప్రదేశాలలో ఉన్న గూఢచారుల ద్వారా శతృవుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ మొఘులులపై మెరుపుదాడులు జరిపి వారికి నష్టాన్ని కలిగించారు.

జుల్ఫికర్ ఖాన్ రాయఘడ్ ముట్టడిలో ఉన్నప్పుడు త్రయంబక్, తోర్న, మహులి, రాజగడ్, రోహిదా మొదలగు దుర్గాలను ఔరంగజేబు ఆక్రమించాడు. రాజారాం సహాయకులైన శాంతాజి ఘోర్పాడే, ధనాజీ జాదవ్, విఠోజిచవాన్ మొదలయినవారు హఠాత్తుగా కోరిగాంలోని ఔరంగజేబు యుద్ధశిబిరముపై దాడిచేసి శిబిరాన్ని తగులబెట్టి చాలా మందిని చంపి విలువైన వస్తువులను దోచుకొన్నారు ఈ సంఘటన ఔరంగజేబుకు అందోళన కలిగించింది. జుల్ఫికర్ ఖాన్ ఎంత ప్రయత్నంచినా రాయఘడ్ కోట మొఘులులకు స్వాధీనం కాలేదు. ఎనిమిదినెలల ముట్టడి తరువాత సూర్యాజి ఫిసాల్ అనే రాయఘడ్ కోటలోని ముఖ్య ఉద్యోగికి వాయి దేశముఖి వతన్ కుఆశచూపి అతనిచే కోటతలుపులు తెరిపించి జుల్ఫికర్ ఖాన్ రాయఘడ్ కోటలో ప్రవేశించాడు. రాయఘడ్

1689 నవంబర్ 3న స్వాధీనంచేసుకొన్న తరువాత యేసూబాయిని సాహును, ఇతరకుటుంబ సభ్యులను జుల్ఫికర్ ఖాన్ బంధించి ఔరంగజేబు వద్దకు చేర్చాడు. ఆ తరువాత ఎన్నో మరాఠా కోటలను మొఘలులు ఆక్రమించారు. అయితే మొఘలుల ఈ విజయం తాత్కాలికమే అయినది. ఔరంగజేబు చేతిలో శంభాజీ పొందిన దుర్మరణము, రాయఘడ్ రక్షణకు యేసూబాయి చూపిన ధైర్యము, ఆమె ఇచ్చిన సందేశము మహారాష్ట్రులలో నూతనోత్తేజము కలిగించినవి. మహారాష్ట్రజాతి అంతా ఒక్కటై మొఘలులకు వ్యతిరేకంగా పోరాటం సాగించినందున ఆ పోరాటం ప్రజాపోరాటంగా మారింది. వీరికి నాయకత్వం వహించిన రాజారాం కు శివాజీకున్న సామర్ధ్యము తెలివితేటలు లేకపోయినా అతనికున్న గొప్ప సుగుణం తన సహాయకుల సలహాలు పాటించడం, రాజ్యరక్షణలో వారికి పూర్తి స్వేచ్ఛను ఇవ్వడమే.

**12.2.2 రామచంద్రపంత్ నాయకత్వం:**

రాజారాం సమర్థులైన వారిని తనకు సలహాదారులుగా నియమించుకొని వారి ప్రణాళికలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపించాడు. అతని ముఖ్యసలహాదారుడు ప్రహ్లాద్ నిరాజి సమకాలీక మరాఠీ నాయకులలో అమిత బుద్ధిశాలిగా పేరు పొందాడు అయితే చిన్నాభిన్నమయిన మరాఠీ నాయకులను మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుకు వ్యతిరేకంగా సమైక్యపరచిన ఘనత రాజారాంకు మరొక సలహాదారుడైన రామచంద్ర నీలకంఠకు దక్కుతుంది. రామచంద్రరావు నీలకంఠ శివాజీవద్ద శిక్షణపొందిన వ్యక్తి. అయితే శంభాజీపాలనలో ఇతడు పూర్తిగా విస్మరించబడినాడు. ఇతనిలో విశిష్టగుణం ఎదుటివానిలోని ప్రతిభను గుర్తించి అతని ప్రతిభకు తగిన పనికి వినియోగించుకోవటమే. ఇతడు ఎప్పుడూ యుద్ధాలలో పాల్గొనలేదు కాని విశాలఘడ్ లో ఉంటూ ఉత్తరాన బుర్హనుపూర్ నుండి దక్షిణ జింజివరకున్న మరాఠా రాజ్యంలో జరుగుతున్న యుద్ధాలలో మరాఠా నాయకులను ఎవరిని ఎక్కడ ఉపయోగించాలో నిర్ణయించడం, వారికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు పంపుతుండేవాడు. ఇతని ఆజ్ఞలను నెరవేర్చుటకు ఎంతోమంది యువనాయకులు సర్వదాసిద్ధమై ఉండేవారు. అటువంటి వారిలో పరుశురామ్ త్రయంబక్ ప్రతినిధి, శంకరాజి నారాయణసచివ్, శాంతాజి ఘోర్పాడె, ధనాజి జాదవ్ ముఖ్యులు.

**12.2.3 జింజిలో రాజారామాలన:**

రాయఘడ్ పతనం తరువాత విశాల్ ఘడ్ లో ఉండటం క్షేమం కాదని తలచి రాజారాం మొదట బెంగుళూరు వెళ్ళి ఆతరువాత జింజికి చేరుకున్నాడు. జింజిదుర్గంలో 1690 నుండి 1698 వరకు ఉన్నాడు. ఈ ఎనిమిది సంవత్సరాల కాలం జింజి మరాఠా రాజ్యానికి ముఖ్యకేంద్రమయ్యింది. క్రమముగా మహారాష్ట్ర నాయకులు జింజికి చేరారు. జింజిలోనే రాజారాం దర్బారును నడిపాడు. మరాఠా రాజ్యక్షేమానికి ప్రహ్లాద్ నిరాజి చేస్తున్న అసాధారణ సేవను గుర్తించి రాజారాం అష్టప్రధానులతో పాటు ప్రతినిధి అనే పేరుతో తొమ్మిదవ మంత్రి పదవిని అతని కొరకు ఏర్పరచాడు. మహారాష్ట్రంలోని దేశముఖ్ లకు, మరాఠా సర్దారులకు తమ విభేదాలను విస్మరించి అందరూ సమైక్యంగా మహారాష్ట్ర రాజ్య అభివృద్ధికి మహారాష్ట్ర ధర్మరక్షణకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తిచేశాడు. మరాఠా సర్దారులు చేసిన సైనిక సేవలకు ప్రతిఫలంగా జాగీరులు ఇవ్వకూడదని శివాజీ నిర్ణయించాడు కాని రాజారాం ఆ పద్ధతికి స్వస్తి చెప్పి భూములను ఇవ్వటం ప్రారంభించాడు మహస్వాద్ మానేలు ఔరంగాబాద్, నాందేడ్, వర్ధ్లను ముట్టడించి ఆ ప్రాంతాలలో ఖాస్ దానీ వసూలు చేసుకోవటానికి రాజారాం అనుమతించాడు. మహారాష్ట్రంలోని వతందారులందరికి అమాత్యుడు మొఘలులు ఆక్రమించిన కోటలను తిరిగి స్వాధీనం చేసుకొని మరాఠా రాజ్యానికి విధేయులుగా ఉండాలని లేఖలు పంపాడు. రాజారాం అనుసరించిన విధానాల వలన కొంకణ, కర్ణాటక పాంత్రాలలోని

అనేక మంది దేశాయిలు మొఘలులను వదలి రాజారాం పక్షము చేరారు. కర్ణాటక ప్రాంతంలోని నాయకులు రాజారాంను అసాధారణ నాయకునిగా గుర్తించి అతని సమస్యను తమ సమస్యగా భావించారు. వారంతా రాజారాంకు ధనాన్ని, సరకులను సమకూర్చటమేకాక మొఘలులపై ప్రతీకారం తీర్చుకొనుటకు అన్నివిధాలా సహకరించుటకు తమ సంసిద్ధతను తెలియజేశారు.

**12.2.4 జింజి ముట్టడి:**

రాజారాం జింజిలో తలదాచుకోవడం వలన ఔరంగజేబు జుల్ఫికర్ ఖాన్ నాయకత్వంలో పెద్ద సైన్యాన్ని జింజి ఆక్రమణకు పంపాడు. జుల్ఫికర్ ఖాన్ 1690 జూన్ నాటికి జింజిచేరి వెంటనే కోటను ముట్టడించాడు. ఎన్నో కారణాల వలన మొఘలులు జింజిని స్వాధీనం చేసుకోవటానికి ఎనిమిది సంవత్సరాలు పట్టింది ఇరుపక్షాలలోను ఆంతరంగిక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. జింజిని స్వాధీనం చేసుకోవటానికి జరుగుతున్న కాలయాపనను గమనించిన ఔరంగజేబు తన చిన్న కుమారుడయిన కాంబక్షను సైన్యాధికారిగా జింజికి పంపాడు. జుల్ఫికర్ ఖానును కాంబక్షుకు సహాయకుడిగా ఉండమని ఔరంగజేబు ఆదేశించాడు. మరాఠా సైనిక నాయకులలో ప్రముఖుడైన సంతాజి కర్ణాటకప్రాంతంలో మొఘలులతో జరిగిన ఎన్నోయుద్ధాలలో సాధించిన విజయాలకు తనకు తగిన ప్రతిఫలం యివ్వాలని రాజారాంను కోరాడు. రాజారాం తిరస్కరించగా సంతాజీ విజయగర్వంతో రాజారాంను దూషించినందున అతనిని సేనాపతి పదవి నుండి తొలగించి ధనాజీని ఆపదవిలో నియమించాడు. దీనితో ఆగ్రహించిన సంతాజి రాజారాం కు వ్యతిరేకంగా వ్యవహరించసాగాడు. ఫలితంగా మరాఠాసైనికుల చేతిలో దుర్మరణం పాలయినాడు. కాంబక్ష్, జుల్ఫికర్ ఖాన్ల మధ్య ఉన్న విభేదాలను అవకాశంగా తీసుకొని రాజారాం కాంబక్ష్ తో రహస్యంగా సంప్రదింపులు ప్రారంభించాడు. ఈ సంప్రదింపులు బహిర్గతం కావటంతో కాంబక్షను మొఘలుల కోట అయిన వందవాష్కు పరిమితముచేసి జింజి ఆక్రమణ త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా జుల్ఫికర్ ఖానును అతని తండ్రి అసదాద్ ఖానులను ఔరంగజేబు ఆజ్ఞాపించాడు జింజి పట్టణంలోకి ఆహారపదార్థాలు వెళ్ళకుండా చేసి జింజిని స్వాధీనపరచుకోవాలని జుల్ఫికర్ ఖాన్ ప్రయత్నాలు ప్రారంభించాడు. పరిస్థితి మరింత విషమించకముందే రాజారాం జింజినుండి తప్పించుకొని 1697 డిసెంబరు నాటికి సింహగడ్ చేరుకొన్నాడు. ఆ తరువాత కొన్ని రోజులకు 1698 ఫిబ్రవరిలో జుల్ఫికర్ ఖాన్ జింజీని స్వాధీనం చేసుకొన్నాడు.

**12.2.5 మహారాష్ట్ర లలక్ష్యాలు:**

ఔరంగజేబు దాడులు తీవ్రంగా జరుగుతున్న ఈసమయంలో మరాఠాప్రభుత్వం సాధించదలచిన లక్ష్యాల వివరాలు పాలకులు అధికారులకు తరచుగా ఇచ్చిన ఆదేశాలు, ఆజ్ఞలవలన తెలుస్తున్నాయి.1691 జూన్ 4న హనుమంతరావు ఘోర్పాడెకు అతని బంధువు కృష్ణాజికి ఇచ్చిన ఉత్తర్వు ఈ విధంగా ఉన్నది. "మొఘలుల ఉద్యోగం మాని మహారాష్ట్ర ధర్మరక్షణ కోసం తిరిగి మీరు ఛత్రపతి పక్షం చేరుతున్న సమాచారం తెలిసింది. మీకు, మీ సేనలకు అవసరమైన ఖర్చులకోసం సంవత్సరానికి 6 లక్షల హన్నులు ఇవ్వబడుతుంది. ఇందులో మొదటి సగం 3 లక్షలు హన్నులు మీరు రాయఘడ్, బీజాపూర్, బాగానగర్, ఔరంగబాద్ జిల్లాలనుమీరు ఎప్పుడు స్వాధీనపరచుకొంటారో అప్పుడు మీకు ఇవ్వబడుతుంది. మిగిలిన సగం మీరు ఢిల్లీని ఆక్రమించినపుడు మీకు ఇస్తాము. మీరు ప్రభుత్వానికి విధేయులుగా ఉన్నంతకాలం ప్రభుత్వ సహాయసహకారాలు మీకు ఉంటాయి". ఇటువంటి లేఖలు మహారాష్ట్రలోని నాయకులకు చాలా మందికి వెళ్ళాయి.

శంభాజీని క్రూరంగా వధించడం, చివరికి అతనికి మృతసంస్కారాలు జరుపుటకు కూడా అనుమతించకపోవడం యేసూబాయిని, సాహును బందీలుగా తీసుకొని పోవటం ఇవన్నీ తమ మతవినాశనానికి ఔరంగజేబు చేపట్టిన చర్యలుగా మహారాష్ట్రులు భావించారు వారిలో ఆగ్రహావేశాలు పెల్లుబికి తమ మతరక్షణ కోసం ఢిల్లీని కూడా జయించాలని భావించారు. భారత ఉపఖండంలో హిందూ మత రక్షణ కోసం మహారాష్ట్రులందరూ సిద్ధం కావాలని ఇకపై దేవాలయాలను, విగ్రహాలను ధ్వంసం చేయటాన్ని సహించకూడదని నిశ్చయించుకున్నారు. ఔరంగజేబు మరాఠా నాయకులను ఏవిధంగా భూములు, పదవులు, బిరుదులు బహుమతులు ఆశచూపి మొఘల్ ఆస్థానంలో చేరమని ప్రలోభపెట్టాడో రాజారాం కూడా అటువంటి విధానమే అవలంబించి మరాఠా నాయకులను తన వైపుకు తిప్పుకున్నాడు. రాజారాం ఆదేశాల మేరకు మొఘల్ పక్షంలో వున్న ఎంతోమంది మరాఠా నాయకులు తిరిగి రాజారాం పక్షం చేరారు. తమ మత సంస్కృతుల రక్షణ కోసం ఉద్యమించిన మరాఠా సైన్యాలు ఖాండేష్, గుజరాత్, బగ్లాన్ గోండ్వానా, కర్ణాటక ప్రాంతాలలోని మొఘల్ స్థావరాలను ధ్వంసంచేసి మొఘల్ సైన్యాలను నాశనం చేసి వారి ఖజానాను దోచుకొన్నారు. మరాఠా సైనికులు అనుసరించిన గెరిల్లా వ్యూహాన్ని ఎదుర్కొనుట ఔరంగజేబుకు సాధ్యం కాలేదు. విజృంభించి మరాఠాసేనలు చివరకు తాము కోల్పోయిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకొవటమే కాక స్వరాజ్యయం వెలుపల మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలలో చౌత్, సర్దేశిముఖిలను వసూలు చేశాయి

**12.2.6 ఔరంగజేబు ఆక్రమణలు:**

మరాఠా నాయకులు అనుసరిస్తున్న ఉపాయాలు ఔరంగజేబు పథకాలను విఫలం చేశాయి. మహారాష్ట్ర నుండి మరాఠా దర్బారు సుదూర ప్రాంతంలోని జింజికి మార్చడం ఔరంగజేబుకు మరింత సమస్య అయినది. జింజిలో జరుగుతున్న కార్యక్రమాలను గమనించడం, నానాటికి ప్రబలమౌతున్న మరాఠా శక్తిని అణచడం ఔరంగజేబుకు ముఖ్యకర్తవ్యమయ్యింది. అప్పటివరకు కొరెగాంలో (బహదూర్ గఢ్) ఉన్న ఔరంగజేబు 1689 డిసెంబరు 18న బీజాపూరుకు వెళ్ళి అక్కడ కొన్ని నెలలు ఉన్న తరువాత కృష్ణానదీ తీరంలోని గల్గలె వద్దకు శిబిరాన్ని మార్చాడు. ఇక్కడ ఔరంగజేబు దాదాపు 3 సంవత్సరాలు గడిపాడు. ఈ మూడు సంవత్సరాల కాలంలో మహారాష్ట్రులు మరింత విజృంభించారు 1695 లో ఔరంగజేబు పండరీపురం సమీపంలోని బ్రహ్మపురికి తన శిబిరాన్ని మార్చాడు. అక్కడ 1699 వరకు ఉన్నాడు. ఈ సమయానికి రాజారాం జింజినుండి మహారాష్ట్రకు వచ్చాడు.

మొఘల్ సైనికాధికారులు, సైనికులు దక్కన్ దండయాత్రలకు వచ్చి అప్పటికి 17 సంవత్సరాలు అయింది. అందువలన వారంతా మహారాష్ట్రులతో ఏదో విధంగా సంధి చేసుకొని ఢిల్లీ తిరిగి వెళ్ళాలని ఔరంగజేబును కోరారు. కాని ఔరంగజేబు అందుకు అంగీకరించక స్వయంగా దాడుల్లో పాల్గొని సతారా తదితర కోటలను ముట్టడించాడు

ఔరంగజేబు మహారాష్ట్ర సైనిక శక్తిని తక్కువగా అంచనావేశాడు మహారాష్ట్రలో స్థానికుడైన మరాఠా సైనికుడు, మైదానంలో జరిగే యుద్ధాలలో సమర్థుడైన మొఘల్ సైనికుని కంటె శక్తివంతుడు అందువలన మహారాష్ట్ర భౌగోళిక పరిస్థితులు మరాఠా సైనికులకు ఉపకరించాయి పర్వతమయ ప్రాంతాలు, లోయలు మొఘలు సైనికుల సరుకుల రవాణాలకు ప్రతికూలంగా ఉన్నాయి. వీటిని మించి మరాఠా సైనికులు అవలంబించిన గెరిల్లా యుద్ధతంత్రం మొఘల్ సైనికులను ఎన్నో కష్టాలకు గురిచేసింది. మొఘలులు ఎంతో కష్టంతో స్వాధీనం చేసుకొన్న కోటలను అతి స్వల్పకాలంలో మరాఠా సైనికులు తిరిగి ఆక్రమించుకొన్నారు.

**12.2.7 స్వరాజ్యంలో రాజారాం:**

జింజినుండి రాజారాం1698 ఫిబ్రవరిలో మహారాష్ట్రలోని విశాల్ ఘడ్ కు చేరుకున్నాడు. విశాల్ ఘడ్ చేరుకున్న తరువాత ఔరంగజేబుతో సంధి చేసుకోవాలని రాజారాం ప్రయత్నాలు చేశాడు. కాని ఔరంగజేబు అంగీకరించక యుద్ధాన్ని కొనసాగించాడు. మహారాష్ట్రలో రాజారాం ప్రవేశించగానే రాజధాని సమస్య వచ్చింది. అంతకు ముందున్న రాజధానులు రాయఘడ్, జింజీలు రెండుమొఘులుల ఆక్రమణలో ఉన్నాయి. విశాల్ ఘడ్ పరిపాలనా సంబంధమైన సమాచారాలు త్వరగా చేరటానికి అనుకూలమైన ప్రదేశంలో లేదు. అందువలన అన్నిటికి అనుకూలంగా ఉన్న సతారాను రాజధానిగా నిర్ణయించి 1698 దసరా నాటికి సతారాలో దర్బారును ఏర్పాటు చేశారు.

రాజారాం1698, 1699 సంవత్సరాలలో స్వరాజ్యమంతటా పర్యటించాడు. ఈ పర్యటనలో రాజారాం స్థానిక అధికారులతోను, దుర్గాధిపతులతో సన్నిహిత సంబంధాలను పెంచుకొన్నాడు తాను ప్రత్యక్షంగా కనిపించి సైనికులను ఉత్సాహపరిచాడు. ఈ సమయంలోనే మొఘల్ సార్వభౌమాధికార పతనదశను రాజారాం గమనించాడు. అప్పటికే మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు బాగా వృద్ధుడైనాడు. విస్తృతమైన మొఘల్ ప్రభుత్వ యంత్రాంగం ఆంతరంగిక సమస్యలు, అంతఃకలహాల వలన చక్రవర్తి అదుపు తప్పుతున్నదని అర్థంచేసుకొన్నాడు. మొఘల్ సైనికులు తమకు ఇష్టం లేకపోయినా చక్రవర్తి అభీష్టం ప్రకారం దీర్ఘకాలం దక్కన్ యుద్ధాలలో పాల్గొని అలసిపోయి ఉన్నారని గమనించాడు. చక్రవర్తి కుమారులు, అధికారులు మహారాష్ట్రులతో జరుగుతున్న యుద్ధాల గురించి కాని, వాటి పరిణామాల గురించి కాని ఆలోచించకుండా వృద్ధుడైన చక్రవర్తి మరణం తరువాత తమకు ఒనగూరే వ్యక్తిగత ప్రయోజనాలపై ఆసక్తి వహించి ఉన్నారు ఈ పరిస్థితులకు తోడు దేవగడ్ పాలకుడు గోండ్ రాజా బులంద్ బక్త్ మొఘులులపై సంయుక్తంగా దాడి చేయటానికి రాయబారిని పంపాడు. దీనిని అవకాశం తీసుకొని రాజారాం నెమాజి సింధియా ఇతరనాయకులను ఖాండేష్, బీరార్ ప్రాంతాలపై దాడులకు పంపి, ఆ జిల్లాలో చౌత్ వసూలు చేయమని ఆదేశించాడు. 1699 లో నేమాజి ధలనేర్ లో మొఘుల్ గవర్నర్ హుస్సేన్ ఆలీఖాన్ ను బంధించి అతని వద్ద 2 లక్షల రూపాయలను వసూలు చేశాడు.

రాజారాం1699 అక్టోబరులో మరాఠా యువనాయకులైన ఖండేరావు దాభాడె పర్సోజి భానెస్లే హైబతరావు నింబాల్కర్ తో ధనాజి జాదవ్ సైన్యాధిపత్యంలో సూరత్ పై దాడికి వెళ్ళాడు. ఈ విషయం తెలుసుకొన్న ఔరంగజేబు బలమైన సైన్యాన్ని బీదర్ బక్త్ నాయకత్వంలో పంపాడు. పరెండా వద్ద అతి కష్టముపై బీదర్ బక్త్ మహారాష్ట్రులను నిలువరించగలిగాడు. తరువాత జరిగిన కొన్ని యుద్ధాలలో మొఘులులపై విజయాలు సాధించినా చివరకు జుల్ఫికర్ ఖాన్ డిసెంబర్లో మహారాష్ట్రులను ఓడించినందున మరాఠా సైన్యము తిరోగమించవలసి వచ్చింది తరువాత మహారాష్ట్ర సైన్యము బ్రహ్మపురిలోని మొఘుల్ శిబిరంపై దాడిచేసి సాహును విడిపించాలని ప్రయత్నించి విఫలమైయ్యింది. ఈ సమయంలోనే ఔరంగజేబు సతారను ముట్టడించాడు.

**12.2.8 రాజారాం మరణం - వ్యక్తిత్వము:**

బ్రహ్మపురి దాడి తరువాత మహారాష్ట్ర జాతికి అనూహ్యమైన నష్టం వాటిల్లింది. అప్పటికే ఊపిరితిత్తుల జబ్బుతో ఉన్న రాజారాం ఆరోగ్యం మరింత క్షీణించింది. సతారాను మొఘులులు ముట్టడించినందున రాజారాంను పల్లకీలో సింహగడ్ కు తీసుకొనివచ్చారు. సింహగడ్ చేరిన వెంటనే 1700 మార్చి 2వ తేదీన 30 సంవత్సరాల వయస్సులో రాజారాం మరణించాడు. రాజారాం అకాలమరణం స్వాతంత్ర్య పోరాటం కొనసాగిస్తు న్న మహారాష్ట్రులకు

తీరని నష్టాన్ని కలిగించింది. మరణశయ్య వద్ద ఉన్న రామచంద్ర నీలకంఠకు సాహూను విడుదల చేయించమని, మాతృభూమి మహారాష్ట్రను మొఘలుల నుండి విముక్తి కలిగించాలని తన చివరి కోర్కెను రాజారాం ప్రకటించాడు. రాజారాం ముగ్గురు భార్యలలో ఒకరైన అంబికాబాయి భర్తతో పాటు సతీసహగమనం చేసింది. మిగిలిన ఇద్దరు తారాబాయి, రాజాస్ బాయి తరువాత మహారాష్ట్ర రాజకీయాలలో పాల్గొన్నారు

రాజారాం ధైర్యవంతుడు, బలశాలి కాదు, స్వతహాగా బలహీనుడు. అంతేకాక నల్లమందుకు అలవాటు పడినాడు. పదిసంవత్సరాల వయసులో శంభాజీచే కారాగారంలో ఉంచబడి విద్యాభాసానికి, పాలనా వ్యవహారాలలో శిక్షణ పొందలేక పోయాడు. శంభాజీ మరణం తరువాత సాహు మొఘలులకు బందీ కావటం వలన అదృష్టవశాత్తు ఛత్రపతి అయినాడు. రామచంద్రపంత్, ప్రహ్లాద్ నిరాజీ వంటి మేధావులు సలహాల వలన ఔరంగజేబుతో స్వాతంత్ర్య పోరాటం కొనసాగించగలిగాడు. ఇతనిలో గొప్ప సుగుణం మంత్రులకు, అధికారులకు తగిన స్వేచ్ఛను ఇవ్వడమేకాక వారి పథకాలలో అనవసరంగా జోక్యం కలిగించు కోకపోవడం. అందువల్లనే రాజారాం మహారాష్ట్రుల స్వాతంత్ర్యాన్ని కాపాడగలిగాడు.

**12.3తారాబాయి:**

శివాజీ సేనాధిపతి హంసజీ మోహితె (మంబీర్ రావు) కుమార్తె తారాబాయి. 1684లో తారాబాయి రాజారాం ల వివాహముశంభాజి జరిపించాడు. సోర్యాబాయి రాజారాం ను చత్రపతిగా పట్టాభిషేకం చేసినందున శంభాజీ రాయఘడ్ వశపరచుకొన్న తరువాత రాజారాం ను పన్హాలా కోటలో నిర్బంధంలో ఉంచాడు. అందువలన తారాబాయి కూడా శంభాజి మరణించేవరకు పన్హాలాకోటలో భర్త రాజారాంతో పాటు నిర్బంధంలో ఉన్నది. శంభాజీ మరణించిన తరువాత యేసూబాయి ఆదేశాల మేరకు తారాబాయి జింజి వెళ్ళింది. జింజిపతనం తరువాత రాజారాంతో పాటు విశాల్ ఘడ్ కు వచ్చింది.

రాజారాంకు ముగ్గురు భార్యలు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు మూడవ శివాజి తారాబాయికు జన్మించాడు. రెండవ కుమారుడగు రాజాబాయికు జన్మించిన రెండవ శంభాజీ. మూడవ భార్య అంబికాబాయి రాజారాం మరణంతో సతీసహగమనం చేసింది. రాజారాం మరణించిన తరువాత తారాబాయి తన నాలుగు సంవత్సరాల కుమారుడు మూడవ శివాజిని చత్రపతిగా పట్టాభిషేకం చేసింది అతని తరుపున తానే పరిపాలనా వ్యవహారాలు నడిపింది. రాజారాం మరణం ఔరంగజేబులో ఆశలు రేకెత్తించింది. 1700 లో సింహగడ్ కోటను ఆక్రమించాడు. మహారాష్ట్రకు వారసత్వ సమస్య ఏర్పడింది. శంభాజీ కుమారుడు సాహు, రాజారాం - తారాబాయిల కుమారుడు మూడవ శివాజి, రాజారాం - రాజాస్ బాయి కుమారుడు రెండవ శంభాజీల తరుపున మరాఠా నాయకులలో మూడువర్గాలు ఏర్పడ్డాయి ఈఅంతఃకలహాలను అవకాశంగాతీసుకొని ఔరంగజేబుపూర్తిగా మహారాష్ట్రులను అణచివేయాలని ప్రయత్నించాడు తమలోతాము కలహించుకొంటున్నా, మొఘల్ దాడులను ఎదుర్కొనుటకు తారాబాయి నాయకత్వంలో మహారాష్ట్రులంతా ఏకమై మొఘలులను ఎదిరించారు.

ఔరంగజేబు పర్లి ఆక్రమించి విశాల్ ఘడ్ కోట ముట్టడికి సైన్యాన్ని పంపాడు. ఆ సమయంలో తారాబాయి అక్కడలేదు. కోట సంరక్షకునిగా ఉన్న పరుశురాం త్రయంబక్ మొఘలులను ప్రతిఘటించలేక కోటనువదలి పారిపోయాడు. 1702 జూన్ 4న విశాల్ ఘడ్ మొఘలుల వశమయ్యింది. 1703 ఏప్రిల్ లో సింహగడ్, 1704 ఫిబ్రవరిలో రాజగడ్, 1704 మార్చిలో తోర్న దుర్గాలు మొఘలులకు స్వాధీనమయ్యాయి. అయినా మహారాష్ట్రుల ప్రతిఘటనా శక్తి నశించలేదు. తారాబాయి సాధారణ సైనికుని వలె ఎండకు తిరుగుతూ, కటికనేలపై నిద్రిస్తూ

మహారాష్ట్రులలో స్వాతంత్ర పోరాట కాంక్షను ఉద్దీపింపజేసింది తారాబాయి ప్రభావముతో మరింత ఉత్సాహముతో మరాఠా సైనికులు మొఘులులతో పోరాటం కొనసాగించారు. తారాబాయి ప్రణాళికలను అనుసరించి మరాఠా సైన్యం మొఘులుల అధీనంలోని మధ్య భారత్, పశ్చిమ భారత్ ప్రాంతాలపై మెరుపుదాడులు చేశారు. మరాఠా సైన్యాలు నర్మదానదిని దాటి మధ్య భారతంలోని సిరోంజి వరకు పురోగమించారు. అలాగే గుజారాతులోని అహ్మదాబాద్ వరకు దాడులు జరిపి మొఘల్ సైన్యానికి విపరీతమైన నష్టాన్ని కలిగించాయి.

సుదీర్ఘకాలం జరుగుతున్న మరాఠా స్వాతంత్ర్య పోరాటాన్ని మొఘుల్ సైన్యం అదుపు చేయలేకపోయారు. పర్లి, పన్హాలా, సతారాలను అనతికాలంలో మరాఠా సైనికులు తిరిగి స్వాధీనం చేసుకోగలిగారు. సింహగడ్, రాయఘడ్, తోర్న దుర్గాలను 1704 - 1705 సంవత్సరాలలో మహారాష్ట్రులు స్వాధీనం చేసుకొన్నారు. విసిగిపోయిన ఔరంగజేబు సంధి ప్రయత్నాలు జరుపుటకు కాంటక్షను వినియోగించాడు. మహారాష్ట్రుల తరుపున ధనాజి జాదవ్ సాహును విడుదల చేసి, దక్కన్ సుబాలలో చేత్, సర్దేశిముఖిలను వసూలు చేసుకోసే హక్కు ఇచ్చినట్లయితే సంధికి తాము సిద్ధమేనని తెలిపాడు. సుదీర్ఘ సంప్రదింపులు జరిగిన కూడ సంధి కుదరలేదు.

తారాబాయి పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని మొఘుల్ సుబాలను కొల్లగొట్టుటకు పంపింది. అంతకు ముందువలె చిన్నచిన్న సైనికదళాలతో గెరిల్లా యుద్ధపద్ధతులలో పెద్దపెద్దసైన్యాలతో మొఘులులవలె బహిరంగముగా మొఘల్ సైన్యాలను ఎదిరించే స్థితికి తారాబాయి మరాఠాసైన్యాన్ని రూపొందించింది. తారాబాయి నాయకత్వంలో మహారాష్ట్రుల పోరాటం ప్రజాయుద్ధంగా మారింది. ఔరంగజేబుకు వారిని అణచడం సాధ్యం కాలేదు. ఈ స్వాతంత్ర్య పోరాటంలో తారాబాయికు పరుశురాంత్రయంబక్, ధనాజీజాదవ్, శంకర్ నారాయణ వంటి సమర్థులైన సేనానాయకులు తోడ్పడినారు. రాజారాం మరణం తరువాత సులభంగా మహారాష్ట్ర వశమౌతుందనుకున్న ఔరంగజేబు ఆశలు విఫలమైనవి. దాదాపు 25 సంవత్సరాలు రాజధానికి దూరమై దక్కనులో కేవలం అతిచిన్నదయిన మరాఠా రాజ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని ఔరంగజేబు వృధాగా కాలం గడిపాడు. 1707 ఫిబ్రవరి 20న ఔరంగజేబు అహమద్ నగర్ లో మరణించాడు. ఔరంగజేబు మరణం తరువాత మొఘుల్ చక్రవర్తి అయిన అజమ్ షా సాహును విడుదల చేయటంతో మహరాష్ట్ర రాజకీయాలలో ముఖ్యమైన మార్పులు వచ్చాయి.

## సాహు (1707 - 1748)

### 12.4.0 మొఘులుల కారాగారంలో సాహు:

జుల్ఫికర్ ఖాన్ 1689 నవంబరు3న రాయఘడ్ ను వశపరచుకొని శంభాజీ కుమారుడు సాహును, రాణి యేసూబాయిని, రాజవంశానికి చెందిన బంధువులు, సేవకులు 200 మందిని బందీలుగా ఔరంగజేబు శిబిరానికి తీసుకొని వెళ్ళాడు. బందిగా సాహు ఔరంగజేబు శిబిరంలో 14 సంవత్సరాలు గడిపాడు. 7 సంవత్సరాల వయస్సున్న సాహును చూసి ముచ్చటపడిన ఔరంగజేబు కుమార్తె జన్నతున్నీసా బేగం సాహు సంరక్షణ భాధ్యతను స్వీకరించి కన్నకుమారుని వలె పెంచింది. సైనిక శిబిరంలో ఉన్నందువలన విద్యాభ్యాసం సక్రమంగా సాగలేదు. గుర్రపు స్వారీ, వేట, యుద్ధవిద్యలు నేర్చుకున్నాడు. మోడి లిపి నేర్చుకొన్నాడు. సంస్కృతం తెలియదు. స్వమతాన్ని గురించి తెలుసుకోవటానికిగాని, హిందూపురాణాలు, సంప్రదాయాలను నేర్చుకోవటానికిగాని సాహుకు అవకాశం లేకపోయింది. స్వమతం కన్నా సాహుకు ఇస్లాం మతం గురించి ఎక్కువగా తెలుసు 1703 నవంబర్ లో

ఔరంగజేబు ఆధ్వర్యం సాహు వివాహము సింధఖేడ్ కు చెందిన మానాజి రుస్తుంరావు జాదన్కుమార్తెకనెర్ ఖేడ్ కు చెందిన షిండే కుమార్తెతోనుజరిగింది.

ఔరంగజేబు 1703 నవంబర్ 27న మహారాష్ట్రులలో భేదాలు కల్పించుటకు సాహును విడుదల చేయాలనే ఉద్దేశంలో ధనాజి జాదవ్ తో సంప్రదింపులకు కాంబక్షను ఆదేశించాడు. ఈ సంప్రదింపులలో ధనాజి, దక్కనులోని ఆరుసుబాలలో చౌత్, సర్దేశిముఖి వసూలు చేసే హక్కు ఛత్రపతికి ఇవ్వాలని, దీనికి ప్రతిఫలంగా మారాఠాసైన్యం దక్కన్ సుబాలను రక్షిస్తాయని తెలిపాడు. అంతేకాక సాహును శివాజీ స్వరాజ్యానికి ఛత్రపతిగా చేసి చక్రవర్తికి సామంతుడిగా ఉండేటట్లు అంగీకరించాడు ఈ షరతులకు అంగీకరించిన ఇరుపక్షాలు యుద్ధవిరమణకు నిర్ణయించారు. సాహు విడుదల వార్తతో మరాఠా నాయకులందరికి ఆహ్వానాలు వెళ్ళాయి. వెంటనే మరాఠానాయకులంతా తమ సైన్యాలతో ఔరంగజేబు శిబిరానికి దగ్గరలో వున్న ధనాజి శిబిరం వద్దకు చేరుకున్నారు. ఈ విధంగా చేరిన మరాఠా సైన్యాన్ని గమనించిన ఔరంగజేబుకు తనను బంధించడానికి మరాఠా నాయకులు కుట్రపన్నుతున్నారనే అనుమానంతో సంధికి వ్యతిరేకించాడు.

**12.4.1 సాహు విడుదల:**

1707 ఫిబ్రవరి 20న ఔరంగజేబు మరణించిన తరువాత జుల్ఫికర్ ఖాన్ సలహాపై ఆజమ్ షా కొన్ని షరతులతో సాహును విడుదల చేశాడు. ఈ షరతుల ప్రకారం సాహు ఆజమ్ షాకు సామంతుడిగా పాలన చేయాలి. తన ప్రవర్తన హామీగా భార్యలను, తల్లిని మొఘల్ శిబిరములో ఉంచాలి. దీని ప్రతిఫలంగా దక్కనులోని ఆరుసుబాలలో, గోండ్వానా, గుజరాత్, తంజావూర్లలో సాహు చౌత్, సర్దేశిముఖిలను వసూలు చేసుకోవచ్చును. ఈ షరతులకు అంగీకరించిన సాహు విడుదల చేయబడినాడు.

సాహు 50 లేదా 60 మంది అనుచరులతో మహారాష్ట్రకు ప్రయాణమయ్యాడు. వీరిలో గదాధర్ ప్రహ్లాద్ అనే పురోహితుడు, మహాదాజి కృష్ణజోషి అనే వర్తకుడు ముఖ్యులు. వారి సలహా మేరకు సాహు మరాఠా నాయకులకు తన రాకను గురించి లేఖలు వ్రాస్తూ వారంతా తనను ఛత్రపతిగా గుర్తించి తనకు సహాయపడి తన ఆజ్ఞలను స్వీకరించాలని ఆదేశించాడు. సాహు సుల్తానుపూర్ చేరగానే అమృతరావు కదంబానే, సుజనసింగరావత్, బొకిలి, పురందరు మొదలగువారు అతని పక్షము చేరారు. ఈ విధంగా ఎంతోమంది మరాఠా నాయకులు ఇంతకాలం తాము ఎవరికోసం మొఘులులను ఎదిరించి స్వాతంత్ర పోరాటం చేస్తున్నామో ఆ సాహుకు స్వాగతం పలికారు తరువాత పర్సోజి భాన్, నెమాజి సింధియా, హైబతరావు నింబాల్కర్, రుస్తుంరావు జాదవ్ చిమ్నాజి దామోదర్ మొదలగు వారంత సాహు ఆజ్ఞలను నిర్వర్తించటానికి ముందుకు వచ్చారు. ఖాండేష్ లో రెండు నెలలు గడిపి సాహు సైన్యసమీకరణ చేశాడు.

12.4.2 ఖేద్యుద్ధం:

సాహురాకతో మరాఠానాయకులలో విభేదాలు కలిగి రెండువర్గాలుగా చీలిపోయారు కొంతమంది నాయకులు సతారాకేంద్రంగా సాహును సమర్ధించగా మరికొందరు కోల్హాపూరు కేంద్రంగా తారాబాయిని శివాజీని బలపరిచారు. తారాబాయి సాహూను మోసగాడని మరాఠా సింహాసనాన్ని అధిష్టించుటకు అతనికి అర్హత లేదని పూర్వము శంభాజీ పాలించిన రాజ్యము అతని ఓటమితోనే అంతరించిందని, ప్రస్తుతమున్న రాజ్యం ఆమె భర్త రాజారాం సాధించుకొన్నది కాబట్టి తన కుమారుడు శివాజీయే అర్హుడని వాదించింది అందువలన సాహు సతారాకు వెళ్ళకుండా అహమద్ నగరులో ఉండి తారాబాయిను ఎదుర్కొనుటకు తగిన సన్నాహాలు చేసుకొన్నాడు. 1707

అక్టోబరులో తారాబాయి తనను ఎదిరించుటకు సైన్యముతో వస్తున్నదని తెలుసుకొన్న సాహు అహమద్ నగర్ నుండి పూనా చేరి భీమానదీ తీరములోని ఖేడ్ వద్ద తన సైన్యాన్ని ఉంచాడు.

సాహు వద్ద ఉన్న సైనికులు యుద్ధవిద్యలలో నేర్పరులు కాదు. అంతేకాకుండా ఆసైన్యాన్ని నడిపే సమర్ధుడైన సేనాధిపతి లేడు. భీమానదికి అవతలివైపు తారాబాయి సైన్యానికి ఎన్నో యుద్ధాలలో విజయం సాధించి యుద్ధ వ్యూహంలో అనుభవం ఉన్న ధనాజి జాదవ్ సైన్యాధిపతి. అతనితో పరుశురామ పంత్ ప్రతినిధి కూడా ఉన్నాడు. త్వరపడి యుద్ధానికి దిగితే ఓటమి తప్పదని గ్రహించిన సాహు తన అనుచరులు ధనాజికి పూర్వం సహాయకులుగా ఉన్న ఖండో బల్లాళ్ బాలాజి విశ్వనాద్, నరోరామ్ మొదలగు వారి సహాయంతో దౌత్యనీతి ద్వారా ధనాజీతో రహస్యంగా సమవేశమేర్పాటు చేయగలిగాడు. ధనాజీ అదను చూసి సాహు పక్షంలో చేరుటకు అంగీకరించాడు. ఆ మరుసటి రోజే ఖేడ్ వద్ద జరిగిన యుద్ధంలో పరుశురాం ప్రతినిధి వీరోచితంగా పోరాడాడు. కాని సేనాధిపతి అయిన ధనాజి అవకాశం చూసి సాహువైపు తన అనుచరులతో చేరటంతో యుద్ధంలో తారాబాయి ఓడిపోయింది. ఈ విధంగా ఖేడ్ యుద్ధంలో విజయం సాధించిన తరువాత ధనాజిని తన సైన్యాధిపతిగా సాహు నియమించాడు. దినదినానికి సాహును సమర్ధించే నాయకులు ఎక్కువైనారు. దీనితో తారాబాయి పరిస్థితి మరింత దిగజారింది.

**12.4.3 సాహు పట్టాభిషేకం**

ఖేడ్ వద్ద సాధించిన విజయం తరువాత సాహు సతారాకు వెళ్తూ దారిలో సిరివాల్ వద్ద బసచేశాడు సిరివాల్ సమీపంలోనే తారాబాయ్ విశ్వాసపాత్రుడైన శంకరాజీ నారయణ్ సచివ్ అధికార నివాసం రోహిద కోట ఉన్నది. శంకరాజి నారాయణ్ ను వెంటనే వచ్చి తనకు లొంగిపోవలసిందని రానట్లయితే తీవ్రపరిణామాలు ఎదురవుతాయని సాహూ అతనికి ఆజ్ఞాపత్రం పంపాడు. స్వామిద్రోహాన్ని ఇష్టపడని శంకరాజి నారాయణ్ విషము తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. శంకరాజీ రానందున సాహు స్వయంగా రోహిదాకు వెళ్ళాడు. శంకరాజి తన కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకొని అతని ఒక సంవత్సరం వయసున్న కుమారుడికి సచివ పదవి ఇస్తున్నట్లు ప్రకటించాడు సాహు సానుభూతితో తీసుకున్న నిర్ణయం వలన మావలి తెగవారంతా అతనికి విశ్వాసపాత్రులుగా మారారు. నవంబర్ నెలలో సాహు సతారా చేరుకొన్నాడు. అప్పటికే తారాబాయి సతారా రక్షణ భాధ్యతను పరుశురాం ప్రతనిధికి అప్పగించి పన్హాలా కోటలో తలదాచుకొన్నది ప్రతినిధిని లొంగిపోవల్సిందని సాహు కోరగా ప్రతినిధి తిరస్కరించి యుద్ధానికి సిద్ధమైనాడు కోటలో సైనిక భాగానికి నాయకుడైన షేక్ మీరా సాహు నుండి అభయం పొంది ప్రతినిధిని బంధించి కోట తలుపులు తెరిచాడు. విధిలేని పరిస్థితులలో పరుశురాం పంత్ ప్రతినిధి సాహును ఛత్రపతిగా అంగీకరించి అతని పక్షం చేరాడు. కోటలో ప్రవేశించిన సాహు 1708 జనవరి 12 వ పట్టాభిషేకం చేసుకొన్నాడు తరువాత కొత్త మంత్రి వర్గాన్ని అధికారులను నియమించాడు.

పట్టాభిషేకం చేసుకొన్న తరువాత సాహు ఆంతరంగిక కలహాలకు స్వస్తి చెప్పాలనే ఉద్దేశంతో తారాబాయితో సంధికి ప్రయత్నించాడు. కాని తారాబాయి సంధికి ఒప్పుకొనక యుద్ధానికి సిద్ధమైనది అందువలన మార్చి నెలలో సాహు పన్హాలాపై దండెత్తాడు సాహు రాకను తెలుసుకొని తారాబాయి పన్హాలాకు 60 మైళ్ళ దూరంలో ఉన్న రంగణా దుర్గానికి చేరుకొన్నది తారాబాయికి సహాయకుడిగా, రామచంద్ర పంత్ మాత్రమే మిగిలాడు. సాహు పన్హాలా నుండి రంగణాకు వెళ్ళగా తారాబాయి పశ్చిమ తీర ప్రాంతంలో ఉన్న మలదాన్ కు పారిపోయింది. వర్షాకాలం వచ్చినందున సాహు తిరిగి పన్హాలాకు చేరుకున్నాడు

**12.4.4 పీష్వాగా బాలాజి విశ్వనాధ్ నియామకం:**

సాహుకు మొదటి నుండి బాలాజీ విశ్వనాధ్ ఎంతో సహాయకారిగా ఉన్నాడు. అతని తెలివితేటలను గమనించిన సాహు 1714లో బాలాజీ విశ్వనాధ్ ను పీష్వాగా నియమించాడు. బాలజీ విశ్వనాధ్ సమర్ధవంతంగా తన విధిని నిర్వహించి పీష్వా పదవికే ఎంతోగౌరవాన్ని తెచ్చిపెట్టాడు సాహు బాల్యం నుండి మొఘలుల సంరక్షణలో పెరిగినందున మరాఠా రాజకీయ పాలనా వ్యవహారాలలో, హిందూ మత సంప్రదాయాలలో, మాతృభాషలో ఏ మాత్రం ప్రవేశంలేదు. ఈ కారణాల వల్ల రాజ్య వ్యవహారాలను మంత్రులకు వదలి వారికి అన్ని హక్కులు ఇచ్చాడు. పీష్వా పదవిని వంశపారంపర్య హక్కులతో బాలాజి విశ్వనాధ్ కు ఇచ్చాడు. అప్పటి నుండి మహారాష్ట్ర చరిత్రలో పీష్వాల యుగం ప్రారంభమయింది. ఛత్రపతి అతని వారసులు అలంకారప్రాయంగా పేరుకు మాత్రమే రాజులయినా అధికారం అంతా పీష్వాల హస్తగతమయ్యింది. రాజవంశం సతారా నుండి ఏలితే పీష్వాలు పూనా నుండి పాలించారు.

**12.4.5 సాహు –బహదూర్ షా:**

వారసత్వ యుద్ధంలో విజయం సాధించి మొఘల్ చక్రవర్తి అయిన బహదూర్ షా దక్కనులో పాలనా సంబంధమైన వ్యవహారాలను పరిష్కరించి అహమద్ నగర్ చేరుకొన్నాడు. సాహు బహదూర్ షా వద్దకు గదాధర్ ప్రహ్లాద్,రాయ్ భాజి భోన్ స్లేలను పంపి దక్కనులోని ఆరు సుబాలలో చౌత్, సర్దేశముఖిలను వసూలు చేసుకోనే హక్కును సాహుకు ఇస్తున్నట్లు 'సనద్'జారీచేయమని కోరాడు. అదే సమయంలో తారాబాయి కూడా దక్కనులో చౌత్, సర్దేశిముఖీ వసూలు చేసే హక్కును తన కుమారునికి ఇమ్మని తన ప్రతినిధులను బహదూర్షా వద్దకు పంపింది. అందువలన బహదూర్ షా ముందుగా ఎవరు మరాఠా రాజ్యానికి ఛత్రపతి అనే విషయాన్ని వారినే తేల్చుకొమ్మని పంపాడు.

**12.4.6 సాహు - తారాబాయి:**

1708 జులైలో సేనాధిపతి ధనాజి మరణించుటతో అతనికి కుమారుడైన చంద్రసేన్ జాదవ్ ను సాహు సేనాధిపతిగా నియమించాడు. కాని క్రమేణ పీష్వా బాలాజీ విశ్వనాధ్ కు, చంద్రసేన్ కు విభేదాలు ఎక్కువైనందున చంద్రసేన్ తారాబాయి పక్షము చేరాడు. దీనితో తారాబాయి పరిస్థితి మెరగయ్యింది. చంద్రసేన్ సాహును ఎదిరించుటకు సైన్యసమీకరణ చేస్తుండటంతో పరుశురాం ప్రతినిధిని తారాబాయితో సంధి కోసం పంపగా పరుశురాం కూడా తారాబాయి వైపు చేరిపోయాడు. కాని తారాబాయి కూటమిలో వచ్చిన విబేధాల వలన తారాబాయి సమస్య సాహుకు తీరిపోయింది. 1714లో రాజాస్ బాయి కుట్రపన్ని తారాబాయిని ఆమె కుమారుడు శివాజీని చెరసాలలో బంధించి తన కుమారుడైన రెండవ శంభాజీని ఛత్రపతిగా సింహాసనంపై అధిష్టింపచేసింది సాహు వార్నా వద్ద 1731లో రెండవ శంభాజీతో సంధి చేసుకొని రెండవ శంభాజీ కోల్హాపూర్ రాజ్యాన్ని స్వతంత్రంగా పరిపాలించటానికి అంగీకరించాడు.

**12.4.7 సాహు మరణం:**

సాహుకు సంతానం కలుగలేదు. అందువలన తారాబాయి మనుమడు మూడవ శివాజి కుమారుడు అయిన రామరాజును తన వారసునిగా ప్రకటించాడు. 1748లో సాహు మరణించాడు.

**12.5 సారాంశము:**

శివాజీ వారసులు శివాజీ అంతటి ఉన్నత విలువలు కలిగినవారు కారు. శంభాజీ తొమ్మిది సంవత్సరములు, ఆ తర్వాతి వారసుడు రాజారాం 11 సంవత్సరములు రాజ్యం చేసినా వారి కాలంలో సంబంధించిన వారసత్వ యుద్ధాలు రాజ్యాన్ని బలహీన పరచాయి మొఘలుల యుద్ధ నైపుణ్యంలో మరాఠా సామ్రాజ్యం ఆటుపోట్లకు లోనైంది. మరాఠా సామాజ్యం పీష్వాల ఆధిపత్యంలోకి క్రమంగా మారిపోయింది.

**12.6 నమునా ప్రశ్నలు:**

1. శంభాజీ వ్యక్తిత్వాన్ని అతను చేసిన యుద్ధములపై వ్యాసము వ్రాయుము.

2. రాజారాం మరాఠా రాజ్యానికి చేసిన సేవలను వివరింపుము.

3. సాహు జీవితాన్ని అతను చేసిన యుద్ధములను వివరింపుము.

**12.7 చదువదగిన గ్రంథాలు:**

1. Banerjee A.C: A New History of Medieval India. New Delhi, 1986.
2. Brij Kishore: Tarabai and Her Times, Bombay 1963.
3. Duff James Grant: History of the Marathas (3 Vol.) Calcutta 1918.
4. Sardesai. G.S: New History of the Maratha (3 Vol.) Bombay - 1957.
5. Sarkar. J.N.: House of Shivaji, New Delhi,1978.
6. Sherwani. H.K.(ed): History of the Medieval Deccan, Hyderabad,1973.
7. Srivatsava. A.L.: History of India, Agra 1977.

**డా.కొండా శ్రీనివాసులు**

పాఠం - 13

# పీష్వాల యుగం (1714-1772) - బాలాజీ విశ్వనాథ్

**13.0 లక్ష్యం:**

పీష్వాల యుగం, వారు అధికారంలోకి వచ్చుట, మొదటి పీష్వా అయిన బాలాజీ విశ్వనాథ్ గురించి తెలుసుకొనుటయే ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయక్రమం:**

13.1 పరిచయం

13.2 సాహూ 1707 - 1748

13.3 బాలాజీ విశ్వనాథ్ వంశం

13.4 ఖేడ్ యుద్ధం

13.5 కన్హోజి ఆంగ్రే

13.6 బాలాజీ విశ్వనాథ కు పీష్వాపదవి లభించుట 27, నవంబర్ 1713 - కన్హోజి ఆంగ్రేతో ఒడంబడిక

13.7 సాహూ - మొగల్ చక్రవర్తుల మధ్య సంధి –1719

13.8 మహారాష్ట్రుల కూటమి

13.9 బాలాజీ విశ్వనాథ్ రాజ్యసుస్థిరతకు చేసిన సేవ

13.10 బాలాజీ విశ్వనాథ్ మరణం

13.11 సమీక్ష

13.12 నమూనా ప్రశ్నలు

13.13 చదువదగిన గ్రంథాలు

**13.1 పరిచయం:**

మొగలుసామ్రాజ్యక్షీణత ఔరంగజేబుతో ప్రారంభమయ్యింది. ఔరంగజేబు పాలనాకాలంలోనే శివాజీ మహారాష్ట్రలో స్వరాజ్యాన్ని స్థాపించటం మొగలులతోటి యుద్ధం, ఆతర్వాత ఔరంగజేబు కన్నా ముందే శివాజీ మరణించాడు. శివాజీ తరువాత మరాఠీ రాజ్యంలో వచ్చిన వారసత్వ సమస్యను బాలాజీ విశ్వనాథ్ పరిష్కరించాడు. ఫలితంగా బాలాజీ విశ్వనాథ్ పీష్వాగా నియమించబడ్డాడు అప్పటినుండి పీష్వా పదవి వంశపారంపర్యంగా అతని వారసులకు సంక్రమిచడంతో మహారాష్ట్రలో పీష్వా యుగం ప్రారంభమైంది.

**13.2 సాహూ (1707-1748):**

శివాజీమరణం తరువాత అతని పెద్దకుమారుడు శంభాజీ రాజ్యాధికారం చేపట్టాడు. రాజైన తర్వాత శంభాజీ కవికలాష్ అనే కనోజ్ బ్రాహ్మణుని తనకు ముఖ్యసలహాదారునిగా నియమించి పాలనా వ్యవహారాలలో కవికలాష్ కు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాడు. పీష్వాతో బాటు మిగిలిన మంత్రులందరు అతని అజమాయిషీలో ఉండాలని అదేశించాడు. కవికలాష్ 'చందోగామాత్య'పేరుతో మంత్రులందరిపైన పర్యవేక్షకునిగా శంభాజీ నియమించాడు. వస్తుతః విలాసపురుషుడయిన శంభాజీ రాజ్యాధికారం చేపట్టిన తరువాత కవికలాష్ దుష్టసహవాసంతో మరింత అధోగతి పాలయినాడు. కవికలాష్ తో పాటు విలాసాలలో మునిగి రాజ్యపాలనా వ్యవహారాలను మంత్రులకు

వదిలివేశాడు. ఔరంగజేబుకు ఎదురు తిరిగినఅక్బరుకు శంభాజి ఆశ్రయమిచ్చి చక్రవర్తి క్రోధానికి గురయ్యాడు మొదటినుండిమహారాష్ట్రులను ద్వేషించిన ఔరంగజేబుకు మహారాష్ట్రులపై దాడిచేయడానికి ఇది అవకాశాన్ని కల్గించింది. 1689లోఔరంగజేబు దాడిచేసి, సంగమేశ్వర్ వద్ద శంభాజీని బంధించి చిత్రహింసలకు గురిచేసిచంపివేశాడు. శంభాజీ భార్య ఏసూబాయి తన కుమారుడు సాహుతో రాయఘడ్ రక్షణకు పూనుకొన్నది. రాజబంధువులు, మరిది రాజారాంను కోట నుంచి పంపించివేసింది. 1689 మార్చి 25న మొగలులు రాయఘడ్ కోటపై దండెత్తి ఏసూబాయి సాహులను బందీలుగా తీసుకొని వెళ్ళారు. శంభాజీ దుర్మరణము,ఏసూబాయి ధైర్య సాహసాలు మహారాష్ట్రుల్లో నూతన ఉద్రేకాన్ని కల్గించాయి ఎలాగైనా మొగలులను ఓడించి తీరాలనే కాంక్ష మహారాష్ట్రులలో తీవ్రమయ్యింది సాహును బంధించినప్పటి నుంచి మహారాష్ట్రులలో విభేదాలు తీసుకురావాలని ఔరంగజేబు సంకల్పం. కాని అతని సంకల్పం ఫలించలేదు. ఔరంగజేబు 1707లో మరణించిన తరువాత అతని కుమారుడు బహదూర్ షా, జుల్ఫికర్ ఖాన్ సలహాపై సాహును విడుదల చేశాడు. సాహు విడుదలతో మహారాష్ట్రులలో అలజడి మొదలైంది రాజ్యాధికారం కోసం వారసత్వ పోరాటం ప్రారంభమయ్యింది. చాలా మంది మరాఠాప్రముఖులు సాహును సమర్ధించినా, రాజరాం భార్య తారాబాయి వ్యతిరేకించింది. ఫలితంగా మహారాష్ట్రలో అంతర్యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో ఓడిపోయిన తారాబాయి తన కుమారుడు మూడవ శివాజీతో బాటు కొల్హాపూర్ చేరుకొని అచట తన స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించింది ఈ అంతర్యుద్ధంలో సాహూ విజయానికి కృషిచేసిన వారిలోబాలాజీ విశ్వనాథ్, చంద్రసేన్ జాదవ్ లు ముఖ్యులు. చత్రపతి సాహు తాను రాజుకావడానికి సహాయపడిన బాలాజీ విశ్వనాథ్ ను పీష్వా పదవి వంశపారంపర్య హక్కుతో నియమించాడు. నాటినుండి పీష్వా పదవి బాలాజీ విశ్వనాథ్ వంశానికి పారంపర్య హక్కైనది. శివాజీ వారసులు నామమాత్రపు రాజులై అధికారం పీష్వాల హస్తగతమైంది. ఛత్రపతులు సతారా నుంచి పరిపాలన సాగించగా పీష్వాలు పూనాను తమ అధికార కేంద్రంగా చేసుకొన్నారు.

**13.3 బాలాజీ విశ్వనాథ్ వంశం:**

బాలాజీ విశ్వనాథ్ చిత్పవన బ్రాహ్మణుడు. అతని పూర్వీకులు కొంకణ్‌లోని మహల్ దండా రాజ్‌పురి మరియు శ్రీవర్ధన్‌ల కు వంశపారంపర్య దేశ్‌ముఖ్‌లు. బాలాజీకి వేటాడడం, మరాఠా ఖడ్గం మరియు ఢల్‌ని ఎలా ప్రయోగించాలో లేదా గుర్రపు స్వారీ చేయడం ఎలాగో తెలియదు. బాలాజీ చిప్లున్‌లో సిక్కీ ఆఫ్ జంజీరాచే నిర్వహించబడే ఉప్పుగనిలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరాడు.తనస్నేహితుడైన కన్హోజీఆంగ్రే 1688లో సువర్ణదుర్గం ముట్టడించినపుడు బాలాజీ విశ్వనాథ్ సిద్ది సైన్యాల కదలికల గురించి అతనికి సమాచారం పంపాడు. చిప్లున్ సమీపంలోని కొండలలో అజ్ఞాతంలో ఉన్న వీరి ఆధ్యాత్మిక గురువు బ్రహ్మేంద్రస్వామి కన్హోజీ ఆంగ్రే ప్రణాళికకు తన ఆశీస్సులను పంపాడు. చిప్లూన్‌లోని ఉప్పుగనిలో గుమాస్తా బాలాజీ విశ్వనాథ్ మరాఠా గూఢచారి అని, అతను కన్హోజీ ఆంగ్రేతో క్రమం తప్పకుండా సంభాషించేవాడని సిద్ది నౌకాదళం మరియు దళాల ప్రతి కదలిక గురించి అతనికి సమాచారం పంపేవాడని కనుగొన్న సిద్ది కస్సం యాకూత్ ఖాన్ బాలాజీ విశ్వనాథ్ ను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించాడు. స్నేహితుడికి సమాచారం అందించిన బాలాజీ పారిపోయాడు.తన ఆధ్యాత్మిక గురువు బ్రహ్మేంద్ర స్వామి సలహా తో బాలాజీ పూనాకు వెళ్ళాడు.చదవడం, వ్రాయడం, ఖాతాలను నిర్వహణలో అనుభవం గల బాలాజీ 1689లో, పూనాలోని మరాఠా సుబేదార్ రెవెన్యూ కార్యాలయంలో గుమాస్తా అయ్యాడు. 1695 నాటికి రాజారాం కాలంలోఅతను అసిస్టెంట్ సుబేదార్ స్థానానికి చేరుకున్నాడు పూనా చుట్టూ విడిది చేసిన సైన్యాలకు

కావాల్సిన పశుగ్రాసం మరియు దుకాణాలను ఏర్పాటు చేయడం అతని ప్రధాన విధి అతను మరాఠా అధికారి అయినప్పటికీ, మొఘలులు పూనాలో విడిది చేసినప్పుడల్లా ఔరంగజేబు యొక్క సైన్యాలకు సామాగ్రిని నిర్వహించడంలో అతను అంతే సమర్ధవంతంగా వ్యవహరించాడు. ఫలితంగా మొఘల్-మరాఠా శిబిరాల్లో ని ప్రముఖ వ్యక్తులతో సుపరిచితుడయ్యాడు.

### 13.4 ఖేడ్ యుద్ధం:

సాహురాకతో మరాఠానాయకులలో విభేదాలు కలిగి రెండువర్గాలుగా చీలిపోయారు. కొంతమంది నాయకులు సతారా కేంద్రంగా సాహును సమర్ధించగా మరికొందరు కోల్హాపూరు కేంద్రంగా తారాబాయిని శివాజీని బలపరిచారు. తారాబాయి సాహూను మోసగాడని మరాఠా సింహాసనాన్ని అధిష్టించుటకు అతనికి అర్హత లేదని పూర్వము శంభాజీ పాలించిన రాజ్యము అతని ఓటమితోనే అంతరించిందని, ప్రస్తుతమున్న రాజ్యం ఆమె భర్త రాజారాం సాధించుకొన్నది కాబట్టి తన కుమారుడు శివాజీయే అర్హుడని వాదించింది అందువలన సాహు సతారాకు వెళ్ళకుండా అహమద్ నగరులో ఉండి తారాబాయిను ఎదుర్కొనుటకు తగిన సన్నాహాలు చేసుకొన్నాడు. 1707 అక్టోబరులో తారాబాయి తనను ఎదిరించుటకు సైన్యముతో వస్తున్నదని తెలుసుకొన్న సాహు అహమద్ నగర్ నుండి పూనా చేరి భీమానదీ తీరములోని ఖేడ్ వద్ద తన సైన్యాన్ని ఉంచాడు.

సాహు వద్ద ఉన్న సైనికులు యుద్ధవిద్యలలో నేర్పరులు కాదు. అంతేకాకుండా ఆసైన్యాన్ని నడిపే సమర్ధుడైన సేనాధిపతి లేడు. భీమానదికి అవతలివైపు తారాబాయి సైన్యానికి ఎన్నో యుద్ధాలలో విజయం సాధించి యుద్ధ వ్యూహంలో అనుభవం ఉన్న ధనాజి జాదవ్ సైన్యాధిపతి. అతనితో పరుశురామ పంత్ ప్రతినిధి కూడా ఉన్నాడు. త్వరపడి యుద్ధానికి దిగితే ఓటమి తప్పదని గ్రహించిన బాలాజి విశ్వనాద్ దౌత్యనీతి ద్వారా ధనాజీతో రహస్యంగా సమవేశమేర్పాటు చేయగలిగాడు. ధనాజీ అదను చూసి సాహు పక్షంలో చేరుటకు అంగీకరించాడు. ఆ మరుసటి రోజే ఖేడ్ వద్ద జరిగిన యుద్ధంలో పరుశురామ్ ప్రతినిధి వీరోచితంగా పోరాడాడు. కాని సేనాధిపతి అయిన ధనాజి అవకాశం చూసి సాహువైపు తన అనుచరులతో చేరటంతో యుద్ధంలో తారాబాయి ఓడిపోయింది. ఈ విధంగా ఖేడ్ యుద్ధంలో విజయం సాధించిన తరువాత ధనాజిని తన సైన్యాధిపతిగా సాహు నియమించాడు.

### 13.5 కన్హోజి ఆంగ్రే

కన్హోజి ఆంగ్రే 1667 లో తుకోజి – అంబాబాయిలకు సువర్ణదుర్గంకోటలో జన్మించాడు. తుకోజి మరాఠా యోధుల వంశానికి చెందిన వాడు. 1685లో సువర్ణదుర్గంకోటను కన్హోజి స్వాధీనం చేసుకొన్నతరువాత శంభాజీ అతనిని ఆకోటకు కిల్లేదారుగా నియమించాడు 1695లో, శంభాజీ మరణానికి ముందు సంవత్సరం మొఘల్‌లు స్వాధీనం చేసుకున్న సాగర్-ఘడ్ కోటపై కన్హోజీ ఆంగ్రే దాడి చేసి కోటను స్వాధీనం చేసుకున్నాడు అదే సంవత్సరంలో, అతను తన ప్రధానకార్యాలయాన్ని సువర్ణదుర్గం నుండి కొలాబాకు మార్చాడు. రాజారాం పాలనాకాలంలో ఉపనౌకాదళాధిపతిగా నియమింపబడ్డాడు రాజారాం జింజీ నుండి స్వదేశానికి తిరిగి రావడానికి కొన్ని నెలల ముందు, అతని నౌకాదళాధిపతి సిద్దోజీ గుజార్ మరణించాడు రాజారాం తన ఉప నౌకాదళాధిపతులిద్దరినీ వారి స్వంత రంగాలలో ఉత్తరాన కన్హోజీ ఆగ్రే మరియు దక్షిణాన భవాంజీ మోహితే స్వతంత్ర నౌకాదళాధిపతి నియమించాడు. అప్పటికే కొంకణం లోని అధికభాగం కన్హోజీ ఆంగ్రేకు స్వాధీనమయ్యింది

రాజారాం మరణం తరువాత అధికారాన్ని చేపట్టిన తారాబాయి పన్హా లాలో కన్హోజీ ఆంగ్రేని నౌకాదళాధిపతిగాకొంకణ్ వైస్రాయ్ గా కూడా పదోన్నతి కల్పించినట్లు ప్రకటించింది

1707 సంవత్సరంలో ఔరంగజేబు మరణించిన తరువాత మరాఠాసింహాసనానికి వారసుడైన సాహూను మొఘలులు విడుదల చేయడం మరాఠాల మధ్య చీలికకు కారణమయ్యింది. షాహూమహారాష్ట్రలోని ప్రముఖ సైనికనాయకులందరికి దూతలను పంపివారి మద్దతును అభ్యర్థించాడు. 1707వ సంవత్సరంలో, బ్రహ్మేంద్రస్వామి ఒక ప్రత్యేక దూతను సాహూ వద్దకు పంపితన ఆశీర్వాదాలను తెలియజేసారు. బ్రహ్మేంద్రస్వామి ప్రకటన కన్హోజీ ఆంగ్రేలో ఒక సంకటస్థితిని కలిగించింది కానీ చివరికి, అతను తారాబాయికి విధేయుడిగా ఉండటానికే నిర్ణయించుకొన్నాడు. 1711లోకన్హోజీ ఆంగ్రేని తన పక్షాన ఉంచుకోవడానికి తారాబాయి రాజమాచి కోటను అతని ఆధీనంలో ఉంచినట్లు ప్రకటించింది మొఘుల్‌లు తారాబాయికి వ్యతిరేకంగా షాహూకు తమ మద్దతును బహిరంగంగా ప్రకటించారు.

రాజారాంమరణించిన తరువాత తారాబాయి తనకుమారుడు శివాజీని రాజుగా ప్రకటించి, రాజారాం రెండవభార్య రాజసబాయిని, ఆమెకుమారుడు శంభాజీని నిర్బంధించింది. నిర్బంధంలోఉన్న రాజసబాయి కొంతమంది విశ్వసనీయ అనుచరులతోతిరుగుబాటుచేసి తారాబాయిని, శివాజీని జైలులో పెట్టింది రాజసబాయి కుమారుడు శంభాజీ రాజుగా ప్రకటించబడ్డాడు తారాబాయి కుమారుడుశివాజీ మరాఠా రాజు నుండి జీవిత ఖైదీగా మారాడని తెలియకుండానే మరణించాడు. ఈ తరుణంలోకన్హోజీ ఆంగ్రే ఇప్పటికీ తారాబాయికి విధేయుడిగా ఉన్నారా లేదా ఆమెను బందించిన కొల్హాపూర్‌కు చెందిన శంభాజీని రాజుగా అంగీకరించాడా అనేది చెప్పడం సాధ్యం కాదు. కన్హోజీ ఆంగ్రే తన కోటలను బలోపేతం చేశాడు బాంటే నుండి గోవా వరకు దాదాపు మొత్తం తీరప్రాంతం అతని ఆధినంలోకి వచ్చింది. 1713 లోదక్కనులోని కొత్త మొఘుల్ వైస్రాయ్ మరాఠా సింహాసనానికి కొత్త పోటీదారు అయిన శంభాజీకి అనుకూలంగా ఉన్నట్లు బహిరంగంగా ప్రకటించాడు

సాహు పీష్వా బహిరోపంత్ పింగళేను కన్హోజీ ఆంగ్రే అణచికొంకణ్ మొత్తాన్ని తన పాలనలోకి తీసుకురావడానికి పంపాడు. కన్హోజీ పీష్వా దళాన్ని ఓడించి పీష్వా బహిరోపంత్ పింగళే ను బందీగా పట్టుకొన్నాడు కన్హోజీ రాజమాచి లోహ-ఘుడ్ కోటలను స్వాధీనం చేసుకొన్నాడు. లోహ-ఘుడ్ నుండికన్హోజీ ఆంగ్రే సాహూకి రాజధాని సతారాపై దండెత్తుతున్నట్లు స్వయంగా కబురు పంపాడుసతారాలో భయాందోళనలు నెలకొన్నాయి.

**13.6 బాలాజీ విశ్వనాథు పీష్వాపదవి లభించుట 27, నవంబరు 1713 - కన్హోజి ఆంగ్రేతొ ఒడంబడిక**

సాహూ బాలాజీ విశ్వనాథ్‌ని పీష్వాగా నియమించి కన్హోజీ ఆంగ్రేని ఎదుర్కోవడానికి పంపాడు బాలాజీ తమబాల్యస్నేహాన్ని పురస్కరించుకొని చత్రపతి సార్వభౌమాధికారం పట్ల అతని విధులు - బాధ్యతలను గుర్తు చేస్తూ కన్హోజీ ఆంగ్రేకి ఒకలేఖను పంపాడు "మీరు మరాఠా రాజు సేవలో ప్రధాన నౌకాదళాధిపతిగా ఉన్నారు; మీ తండ్రితుకోజీ, శివాజీకి ఆదర్శప్రాయమైన విధేయతతో సేవ చేసారు. మహారాజా సాహూ నిజమైన వారసుడని మీకు తెలుసు. సింహాసనం యొక్క నిజమైన వారసుడుతన రాజ్యాన్ని పరిపాలించడానికి తిరిగి వచ్చినప్పుడుమీరు అతని పట్ల శత్రుత్వం కలిగి ఉన్నారు. తారాబాయితో అనుకూలంగా వ్యవహరించారు. రాజ్యంలోని కోటలను స్వాధీనం చేసుకున్నారు. చత్రపతిగారి పూర్వపీష్వాను ఖైదుచేశారు". పీష్వా హోదాలో బాలాజీ ఈ లేఖపై సంతకం

చేయడం, మధ్యవర్తుల ద్వారా పంపబడిన ఈ లేఖకుకాన్హోజీ ఆంగ్రే "మీరు మీ సైన్యాన్ని విడిచిపెట్టి మీ అంగరక్షకుడితో మాత్రమే లోహ్-ఘడ్‌కు రండి, మనము సమావేశమై విషయాలను చర్చించగలము ... " అని కన్హోజీ సమాధానమిచ్చాడు వీరిద్దరిమధ్య లోనావాలా సమీపంలోని వాల్వాన్‌లో చారిత్రాత్మక సమావేశం జరిగింది. ఈసమావేశంలో బాలాజీ విశ్వనాథ్ కన్హోజి ఆంగ్రేలు పరస్పరం ఒక అంగీకారానికొచ్చారు

సాహూ ఆధిక్యతను కన్హోజీ అంగీకరించినందుకు ప్రతిఫలంగా బాలాజీ విశ్వనాథ్ కన్హోజీకి వాగ్దానం చేసిన వాటన్నింటికీ సాహూ తన ఆమోదం తెలిపాడు. కొలాబాలో ఈఒప్పందం 8 ఫిబ్రవరి 1714న అధికారికంగా ఆమోదించబడింది. ఈ ఒప్పందం ప్రకారం, సాహూ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి కన్హోజీ ఆంగ్రే అంగీకరించాడు కొంకణ్‌తో కూడిన మూడు జిల్లాలపై అధికారిగా సాహు అతడ్ని నియమించాడు తీరాన్ని కాపాడే బాధ్యత కన్హోజీకి అప్పగించబడింది. కన్హోజీ ఆంగ్రే స్వాధీనం చేసుకున్న తొమ్మిది కోటలలో లోహ్-ఘడ్ తో సహా ఐదుకోటలను సాహూకి తిరిగి ఇవ్వవలసి ఉంది రాజ్‌మాచితో సహా మరో నాలుగుకోటలను వాటి చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కన్హోజీ ఆంగ్రే తన వద్ద ఉంచుకోవలసి ఉంది కొలాబా ఒప్పందం ఫలితంగా, కన్హోజీ ఆంగ్రే పది సముద్రతీర కోటలు మరియు పదహారు భూ కోటలపై నియంత్రణను పొందాడు. అతని అధికారంలో ఉన్న ప్రాంతం నుండి అతని వార్షిక ఆదాయం ముప్పై ఆరు లక్షల రూపాయలు. అతను వంశపారంపర్యంగా శాశ్వతంగా సుర్ఖైల్ మరియు వజారత్ మా-ఆబ్‌గా నిర్ధారించబడ్డాడు ఇప్పటి నుండి, అతను "సాహూ కార్య ధురందర్ తుకోయీ తనుజన్మనః కన్హోజీ సుర్ఖైలస్య ముద్రికేయం విరాజతే" అని తన ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిపై సంతకం చేసాడు. కొలాబా ఒప్పందం బాలాజీ విశ్వనాథ్‌కు వ్యక్తిగత విజయం. శత్రువుగాఉన్న కన్హోజీను శక్తివంతమైన మిత్రునిగా మార్చాడు

**13.7 సాహూ - మొగల్ చక్రవర్తుల మధ్య సంధి 1719:**

సయ్యద్ సోదరుల సహాయంతో ఫరూఖ్ సియర్ చక్రవర్తి అయిన తరువాత తనకు వారితో వచ్చిన విభేదాల కారణంగా వారిని తొలగించాలని ప్రయత్నించాడు. సయ్యద్ సోదరులలో చిన్నవాడైన సయ్యద్ హుస్సేన్ ఆలి (మీర్ బక్ష) ని దక్షిణ సుభాకు గవర్నరుగా నియమించి దక్కనుకు వెళ్ళేందుకు చక్రవర్తి ఫరూఖ్ సియర్ సదుపాయాలు కల్గించాడు. ఇంతలోనే తన పెద్దఅన్న వజీర్ అబ్దుల్లా ఖాన్ పై తిరుగుబాటు ప్రయత్నం జరిగిందని తెలుసుకున్న సయ్యద్ హుస్సేన్, చక్రవర్తి ఫరూఖ్ సియర్ గుణపాఠం నేర్పాలని సాహు సహాయాన్ని అర్థించాడు చర్చల తర్వాత సాహూ సయ్యద్ సోదరులమధ్య ఒక సంధి కుదిరింది. ఆ సంధి ప్రకారం:

1.మొఘులుల ఆక్రమణలో ఉన్న శివాజీ సంపాదించిన అన్ని ప్రాంతాలను కోటలతో సహా సాహూకు స్వాధీనం చెయ్యాలి.

2.ఈ ఒప్పందం ప్రకారము మహారాష్ట్రులు అప్పుడే గెలుచుకున్న ఖాందేష్ గోండ్వాన్, బీరార్, హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాలపై సాహూకు అధికారాన్ని గుర్తించాలి.

3.సాహూ అధికారాన్ని గుర్తిచి దక్కనులోని ఆరు సుబాల్లో, చౌత్, సర్దేశ్ ముఖిలను సాహు వసూలు చేసుకొనుటను సయ్యద్ సోదరులు అంగీకరించారు.

4.ప్రతిఫలంగాసంవత్సరానికి 10 లక్షలు కప్పం చెల్లించడానికి, దక్కనులో శాంతి భద్రతలు కాపాడుటకు సాహు అంగీకరించాడు.

5.ఈసంధిప్రకారము మొగలులకు యుద్ధ సమయంలో 15 వేల అశ్వికదళంతో తోడ్పడటానికి సాహు అంగీకరించారు.

6. ఈ సంధి వలన సాహు సైనికసహాయంతో సయ్యద్ సోదరుల ద్వారా రఫీ-ఉద్-దరాజిత్ చక్రవర్తి అయ్యాడు.

7.కోల్హా పూర్ లోని శంభాజీసాహూ ఎటువంటి హాని కలుగజేయకూడదు

8.మొగల్ చక్రవర్తివద్ద నిర్బంధంలో ఉన్న సాహు తల్లి ఏసూబాయిని సాహూభార్యను, సాహు సోదరుడ్ని, ఇతర మరాఠీ రాజకుటుంబీకులను విడుదల చేయాలి.

ఈ సంధి తర్వాత మహారాష్ట్రులు అనేకమైన అపవాదాలకు గురైనారు ఈ సంధివల్ల మహారాష్ట్రులు తమ స్వాతంత్ర ప్రతిపత్తిని కోల్పోయారని కొంతమంది చరిత్రకారులు విమర్శకులు భావించారు. కాని మహారాష్ట్రులకు చౌత్, సర్దేశముఖి వంటి పన్నులు వసూలు చేసుకొనే అధికారాన్ని కల్పిస్తూ, మొగలులు వారిని తమ అధికారంలో భాగస్వాములుగా చేసుకొన్నారని మరికొందరు చరిత్రకారుల అభిప్రాయం. 1719లో ఫరూఖ్ సియరును పదభ్రష్టు నిగావించి తమ ప్రతిపక్షాలను అణచివేయటంలో సయ్యద్ సోదరులకు బాలాజీ విశ్వనాథ్ సమర్ధవంతంగా సహాయపడ్డా డు ఈ చర్యల వలన దారిదోపిడీదారులనే అప్రతిష్టనుండి మహారాష్ట్రులు యోధులుగా స్నేహితులుగా, రాజ్యస్రష్టలకు మద్దతుదారులుగా పరిణమించారు. 1719లో సయ్యద్ సోదరులు చక్రవర్తిఫరూఖ్ సియరును గద్దె దించడానికి ప్రయత్నించినప్పుడు, మరాఠీసైన్యం ఢిల్లీ చేరుకొని చక్రవర్తికి సహాయం చేయడం ద్వారా మహారాష్ట్రులురాజ్యాధినేతలను నిర్ణయించే పాత్రను కూడా నిర్వహించారు అంతర్గతంగా సాహు అధికారాన్ని సుస్థిరం చేయడానికీ బాలాజీ విశ్వనాథ్ కొంతమంది తిరుగుబాటు నాయకులను తన వైపుకు తిప్పుకోడానికి కూడా ప్రయత్నించాడు. ఈ విధంగా బాలాజీ విశ్వనాథ్ దక్కనులో సాహూ స్థానాన్ని సుస్థిరం చేశాడు మహారాష్ట్రుల కీర్తి ప్రతిష్టలు ఇనుమడించాయి రాజకీయంగా వీరి ప్రాముఖ్యం. అభివృద్ధి చెందింది మహారాష్ట్రుల సైనికశక్తి, వీరు వ్యవహరించిన తీరును గమనించిన ప్రజలు అవసరమైతే మహారాష్ట్రులు రాజ్యరక్షకులే కాదు రాజ్య స్రష్టులు కూడా కాగలరనే విశ్వాసం కలిగింది. 1719 సంవత్సరం నాటికి సాహు, మహారాష్ట్రుల ఆధిపత్యం ప్రతిష్ట ఆకాశానికెగిసింది.

**13.8 మహారాష్ట్రుల కూటమి:**

బాలాజీ విశ్వనాథ్ కృషి ఫలితంగా మహారాష్ట్రులు ఒక కూటమిగా ఏర్పడ్డారు రాజారాం కాలం నుండి జగీర్దారీ విధానం పాలనా వ్యవస్థలోఅమలులోకివచ్చింది. పరిస్థితులు అనుకూలంగా లేనందున ఛత్రపతి జాగీర్దార్లకు, ఇతర స్థానికోద్యోగులకు సర్వాధికారాలను ఇవ్వాల్సి వచ్చింది. వారు వివిధ సందర్భాల్లో స్వతంత్రులుగా వ్యవహరించారు. విచ్ఛిన్నమౌతున్న మొగల్ సామ్రాజ్యాన్ని మహారాష్ట్రులు తమ ఆధీనంలోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నాలలో రాజారాం ఏర్పాటు చేసిన జాగీర్లతో బాటుబాలాజీ విశ్వనాథ్ మరికొన్ని జాగీర్లను సృష్టించాడు. మొగల్ చక్రవర్తితో సంధి చేసుకొన్న తర్వాతమొగల్ సుబాలలో చౌత్ సర్దేశముఖిని వసూలుచేసే అధికారం మహారాష్ట్రులకు లభించింది అందువలన వ్యయప్రయాసలతో కూడిన పాలనాయంత్రాంగాన్ని సృష్టించటానికి బదులుజాగీర్దార్లను నియమించటం సులభం అందుకు చేసిన ఏర్పాట్లే కాలక్రమంగా మహారాష్ట్ర కూటమి స్థాపనకు దోహదం చేశాయి. ఈ నూతన విధుల నిర్వహణకు ఖాందేష్, బాలాఘాట్ తనకు కేటాయించుకొన్నాడు. గొండ్వానా, పైన్ ఘట్, బీరారులు, సేనాసాహెబ్, కానోజీ భాంస్లేకు అప్పగించాడు గంగానది, ఔరంగాబాదులు అసర్ లష్కరుకు, కర్ణాటక ఫతేసింగ్ భాంస్లేకు హైద్రాబాద్ బీదరులోని ప్రాంతాలునీరావర్మకు,

మధ్య ప్రాంతాలు ప్రతినిధి పరుశరాం పంతుకు, బాల్ గావ్, గుజరాతులు సేనాపతికి కేటాయించాడు. ఈ జాగీర్దార్ విభాగాలు కాలక్రమంగా స్వతంత్ర రాజ్యాలయ్యాయి.

బాలజీ విశ్వనాథ్ రాజ్యపాలనలో తనవంతు ప్రతిభను చూపగల్గా డు జాగీర్దారీ విధానం వల్ల ఛత్రపతి కేంద్రాధికారం క్షీణించింది. సాహుకు ఆదాయంలో సర్దేశముఖి, బౌల్ లో 1/4వ వంతు చెల్లించి రాజ్యానికయ్యే ఖర్చులు, వివిధ ఉద్యోగులు చెల్లించేటట్లు ఏర్పాటు చేశాడు రాజభవనాల ఖర్చు పీష్వా, రాజు పశువులు, జంతుశాలల ఖర్చు సచివ్, రాజు కార్ఖానాలు, గ్రాసం, కోటల ఖర్చు ప్రతినిధి, ఇతర రాజ్యపాలనా నిర్వహణ ఖర్చులను భాన్స్లే, ఆంగ్లేయులు చెల్లించేటట్లు ఏర్పాటుచేశాడు ఈ లెక్కలను పర్యవేక్షించడానికి "రాజాజ్ఞ" అనే కొత్త ఉద్యోగిని నియమించాడు.

### 13.9 బాలాజీ విశ్వనాథ్ రాజ్య సుస్థిరతకు చేసిన సేవ

బాలాజీ విశ్వనాథ్ పీష్వా పదవి స్వీకారం చేసిన వెంటనే తారాబాయిని అదుపులోకి తేవడంతో బాటు, కన్హోజీ అంగ్రేను పీష్వాకు అనుకూలంగా మార్చాడు. మొగలులతో సంధి చేసుకొని యుద్ధం లేకుండానే స్వరాజ్యంలో శాంతిని స్థాపించాడు. పీష్వాకు అత్యంత విశ్వసనీయుడుగా వ్యవహరించి ప్రజలవిశ్వాసానికి, ఛత్రపతి నమ్మకానికి అనుగుణంగా వ్యవహరించి సాహూకు విశ్వాస పాత్రుడయ్యాడు. ఇతని సేవలకు, సామర్థ్యానికి మెచ్చి సాహూ ఇతణ్ణి "అతుల పరాక్రమసేవక" అని అభినందించాడు. రిచర్డ్ టెంపుల్ ఇతణ్ణి ప్రశంసిస్తూ యుక్తి గల బ్రాహ్మణుడని, శాంత స్వభావుడని, క్రూరుడైన శత్రువును ధార్మిక శక్తితో జయించగల సమర్థుడని ప్రశంసించాడు బాలాజీ విశ్వనాథ్ చేసిన ఏర్పాట్ల వల్ల తాత్కాలికంగా శాంతి భద్రతలు ఏర్పడినప్పటికీ, ఇవి భవిష్యత్తు లోమరాఠా రాజీకీయ అనైక్యతకు పునాది వేశాయని చాలామంది భావించారు. బాలాజీ విశ్వనాథ్. సయ్యద్ సోదరుల అభ్యర్ధనపై ఢిల్లీ వెళ్ళినప్పుడు కొల్హాపూర్ రాజు శంభాజీ సాహూపై దండెత్తా డు వారా నది ఒడ్డు న వాడ్గా ంవ్ అనే చోట జరిగిన యుద్ధంలో సాహూ శంభాజీని ఓడించి తరిమివేశాడు. ఈ యుద్ధవార్త తెలిసిన బాలాజీ హుటాహుటిన బయలుదేరి మహారాష్ట్ర చేరుకొన్నాడు.

### 13.10 బాలాజీ విశ్వనాథ్ మరణం:

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన తరువాత కొంతకాలానికేబాలాజీ విశ్వనాథ్ 2 ఏప్రిల్ 1720న మరణించాడు. అతని మరణం సాహూకు తీరని లోటు. సాహూ రాజు కావడానికి బాలాజీ చేసిన సేవ అతనిపై అమితమైన ప్రేమాభిమానాన్ని కల్గించాయి. అందువల్ల బాలాజీ విశ్వనాథ్ అభ్యర్ధనపై సాహూ పీష్వా పదవిని చిత్పావనవంశం వారికి వంశపారంపర్యహక్కుతో ఇచ్చాడు. అతని పెద్ద కుమారుడు బాజీరావును సాహూ పీష్వాగా నియమించాడు.అప్పుడు బాజీరావు వయస్సు కేవలం పంతొమ్మిది సంవత్సరాల వయస్సు మాత్రమే. ఈ నియామకాన్ని పలువురు మంత్రులు తీవ్రంగా వ్యతిరేకించారు. కానీ బాలాజీ విశ్వనాథ్‌కు రాజ్యం చాలా రుణపడి ఉందని సాహూ వారికి గుర్తు చేసాడు. ఈ నేపథ్యంలోబ్రహ్మేంద్రస్వామి కూడా సాహూ బాజీరావును పీష్వాగా నియమించడాన్ని సమర్థించాడు. అప్పటినుండి పీష్వా పదవి కూడా రాజపదవివలె వారసత్వపు అధికారంగా రూపుదిద్దు కొన్నది.బాలాజీ విశ్వనాథ్ దేశభక్తిని, రాజనీతిని గుర్తించి ఛత్రపతి సాహూ అతనికనేక బిరుదులిచ్చి గౌరవించాడు. మరాఠా సామ్రాజ్యానికి పునాదులు కల్పించానని, తన కుటుంబంలోని వారే ఆ సామ్రాజ్యనాయకత్వము వహించగలరని తృప్తితో కన్ను మూసిన బాలాజీ విశ్వనాథ్"రెండవ మహారాష్ట్ర సామ్రాజ్య నిర్మాత" అనే గౌరవానికి అన్ని విధాలా తగినవాడు.

**13.11 సమీక్ష:**

పీష్వాల యుగ ప్రారంభకర్త బాలాజీ విశ్వనాథ్ గురించి, అతను మరాఠీ సామ్రాజ్య స్థిరత్వానికి చేసిన సేవ భారతదేశంలో సామ్రాజ్యవాద స్థాపన గురించి సమీక్షించడం జరిగింది

**13.12 నమూనా ప్రశ్నలు:**

1.సాహూ కాలంలో బాలాజీ విశ్వనాథ్ మహారాష్ట్ర సుస్థిరతకు చేసిన సేవను వివరింపుము

**13.13 చదువదగిన గ్రంథాలు:**


1. S.R.Sarma: The Mughal Empire in India.
2. A.L.Srivastava: Mughal Empire.
3. Edwards &Garrat: The Mughal Rule in India.
4. Eswari Prasad: Medieval India.
5. S.R.Sharma: Mughal Administration.
6. J.N.Sarkar: Mughal Administration.
7. G.S.Sardesai: New History of Marathas.
8. S.N. Sen: The Military System of the Marathas.
9. S.N. Sen: The Administrative System of Marathas.
10. R.V.Nadkarni: The Rise and Fall of the Maratha Power.
11. S.R. Sharma: The Crescent in India.


**డా.కొండా శ్రీనివాసులు**

**పాఠం - 14**

# బాజీరావు (1720 - 1740), బాలాజీరావు (1740 - 1761)

**14.0 లక్ష్యం:**

పీష్వా బాజీరావు 1720 - 1740, పీష్వా బాలాజీరావు 1740 - 1761, వీరిరువురు మహారాష్ట్ర రాజ్యసుస్థిరతకు ఐక్యతకు, చేసిన కృషి, వారి పరిపాలనా విశేషాలను తెలుపుటయే ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయ సూచిక:**


14.1 పరిచయం

14.1.1 మొదటి బాజీరావు కుటుంబం

14.1.2 బాజీరావును పీష్వాగా నియమించుట - 27, ఏప్రిల్ 1720.

14.1.3 పీష్వా బాజీరావు ఆశయాలు

14.1.4 మాళవా, గుజరాత్ లపై దండయాత్రలు

14.1.5 పీష్వా బాజీరావు నిజాం 1721-28

14.1.6 కర్ణాటక దండయాత్రలు

14.1.7 వారా సంధి

14.1.8 భోపాల్ యుద్ధం 1738

14.1.9 చిట్టచివరి మాళవ ఆక్రమణ

14.1.10 పీష్వా బాజీరావు ఢిల్లీపై దాడి 1737

14.1.11 జింజీరా సిద్దీలు

14.1.12 పోర్చుగీస్ - చిమ్నాజీ

14.1.13 సాహూ - ఆంగ్లేయులు 1750

14.1.14 మస్తానీ ఉదంతం

14.1.15 బాజీరావు గురించి అంచన

14.2 బాలాజీరావు పీష్వాగా నియమించుట

14.2.1 కర్ణాటక పై దండయాత్ర 1740 - 1743

14.2.2 బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో మహారాష్ట్రుల ఆధిపత్యం

14.2.3 పీష్వా - భోంస్లల ఆక్రమణలు

14.2.4 మాళ్వా పై పీషాఅధికారం

14.2.5 అహమ్మద్ - షా - అబ్దాలీ తొలి దండయాత్ర

14.2.6 భారత దేశంలో ప్రముఖ నాయకుల మరణాలు

14.2.7 పీష్వా బాలాజీ మరణం - 23, జూన్ 1761

14.3 సమీక్ష.

14.4 వ్యాసరూప ప్రశ్నలు.

**14.1 పరిచయం:**

పీష్వాబాలాజీ విశ్వనాధ్ మరణం తరువాత వంశపారంపర్యంగా లభించిన పీష్వాపదవిని బాజీరావు 1720 నుండి 1740 వరకు అతిసమర్ధవంతంగా నిర్వహించాడు. మహారాష్ట్రులను ఐక్యపరచి మొగలులకు ఇతర ముస్లిం నాయకులకు వ్యతిరేకంగా పోరాడాడు. అతని తర్వాత పీష్వా అయిన బాలాజీ 1740-1761 వరకు మహారాష్ట్రులను పాలించి ఐక్యమత్యాన్ని నెలకొల్పి, చివరకు దురదృష్టవశాత్తూ మూడవ పానిపట్టు యుద్ధంలో మరాఠా సైన్యాల ఓటమిని తట్టుకోలేక విషాదంతో 23 జూన్ 1761 లో మరణించాడు. ఈ ఇద్దరు పీష్వాలు1720 నుండి 1761వరకు అనగా షుమారు 40 సంవత్సరాలు మహరాష్ట్రులకు భారతదేశంలో హిందూమత రక్షకులుగా, అతి బలిష్టమైన హిందూరాజ్యంగాకీర్తిప్రతిష్టలను సంపాదించిభారతదేశచరిత్రలో ప్రత్యేకస్థానాన్ని పొందారు.

**14.1.1 మొదటి బాజీరావు కుటుంబం:**

బాజీరావు, తల్లి రాధాబాయి, తండ్రి బాలాజీ విశ్వనాధ్. బాజీరావు వీరి పెద్ద కుమారుడు. ఇతనికి చిమాజీ అప్ప అను తమ్ముడు, మరిద్దరు చెల్లెళ్లున్నారు. బాలాజీ విశ్వనాధ్ మరణించే నాటికి బాజీరావు వయస్సు 19 సంవత్సరాలు. ఛత్రపతి సాహు బాలాజీ విశ్వనాథ్ కోరినట్లు గాబాజీరావును పీష్వాగా నియమించాడు.

**14.1.2 బాజీరావును పీష్వాగా నియమించుట -ఏప్రిల్ 27, 1720:**

బాజీరావు స్ఫూరద్రూపి, అజానుబాహుడు, బలిష్టుడు సునిశిత మేధావి. గొప్ప అశ్వికుడు, యుద్ధ తంత్ర నిర్వహణ నిపుణుడు. మహారాష్ట్ర చరిత్రలో శివాజీ తర్వాత చెప్పుకోదగ్గ యోధుడు. ఇతడు ఉన్నతాశయాలు గలవాడు. తన ఆశయాల సాధనకు అవసరమైన ఆలోచన చేయగల తెలివి తేటలు, వాటిని అమలు పరచగల శక్తి సామర్ధ్యాలున్నవాడు. మరాఠానాయకులెందరో వ్యతిరేకించినా, ఇతని తెలివితేటలలో, శక్తిసామర్థ్యాలలో నమ్మకమున్న సాహూ బాజీరావును 27, ఏప్రిల్ 1720 లో పీష్వాగా నియమించాడు.

**14.1.3 పీష్వాగా బాజీరావు ఆశయాలు:**

పీష్వాపదవిని చేపట్టేనాటికిబాజీరావు వయస్సు 19 సంవత్సరాలు. వయసుచిన్నదైనా అతని ఆశయాలు మాత్రం చాలా పెద్దవి. పీష్వా పదవి స్వీకరించిన తర్వాత బాజీరావు ఎన్నో క్లిష్ట సమస్యలను ఎదుర్కొని వాటిని విజయవంతంగా పరిష్కరించాడు. తన 20 సంవత్సరాల పదవీ కాలంలోఅంతరంగిక శత్రువులను అణచి, ఉత్తర పశ్చిమ భారతదేశంలోనే గాక కర్ణాటక ప్రాంతంలో కూడా అనేకవిజయాలను సాధించిమహారాష్ట్ర కీర్తిప్రతిష్టలను యావద్భారత దేశంలో వ్యాపింపజేశాడు. ఇతని కాలంలో మొగలుల అధికార ప్రభావాలు బాగా క్షీణించాయి. అసమర్ధులైన చక్రవర్తుల పాలనలో పతనావస్థలో ఉన్న మొగల్ సామ్రాజ్య భూభాగాలను జయించాలని బాజీరావు సంకల్పించాడు. ఇతని సంకల్పాన్ని మరాఠా నాయకుడైన శ్రీపతిరావు ప్రతినిధి వ్యతిరేకిచి కొల్హాపూర్ కర్ణాటక ప్రాంతాలను ఆక్రమించమని సలహా ఇచ్చాడు. కాని పీష్వా తన విధానాన్ని సమర్ధిస్తూ మొగల్ సామ్రాజ్యం ఎండిపోయిన చెట్టు వంటిదని, దాన్ని పడగొట్టడానికి ముందుగా కొమ్మలను నరకవలసినపనిలేదని, మొదలు పడగొడితే కొమ్మలు తమంతట తామే పడిపోతాయనీ, తన లక్ష్యం"హిందూపద్ పద్ షాహీని" స్థాపించడమేననీ ప్రకటించిఉత్తర దిగ్విజయాలకు సాహూ అనుమతిని పొందాడు. "హిందూపద్ పద్ షాహీ" అనగా హిందూసామ్రాజ్య నిర్మాణంఅనే ఆశయాన్ని రూపొందించి దాని సాధనకు పూనుకొన్నాడు. "విదేశ పాలకులను హిందూస్థాన్ నుండి తరమివేసి శాశ్వతమైన కీర్తినార్జించే సమయము వచ్చింది అందువల్ల మన కృషి యావత్తూ హిందూస్థాన్ పైకి మరలిస్తే అట్టక్ నుంచి కృష్ణానది వరకూ మహారాష్ట్ర పతాకము ఎగురుతుంది అని ధైర్యంగా చాటి చెప్పినాడు. తన

ఆశయాలతో ఏకీభవించిన యువమరాఠానాయకులను, సేనాధిపతులుగా నియమించి దండయాత్రలకు సిద్ధమయ్యాడు. అందుకోసం సంప్రదాయ విధానాలనుసరించిరాజపుత్రులతోనుబుందేల్ ఖండ్ రాజులతోనుస్నేహసంబంధాలను ఏర్పరచుకొన్నాడు. తన ఆశయాలను సాధించుటకు మహరాష్ట్ర రాజ్యసరిహద్దులను విస్తరింపజేయాలని సంకల్పించాడు. తన ఆశయసాధనకు కర్ణాటకలోని స్వతంత్ర రాజులతోను, దక్కను పాలకుడైన ఆసిఫ్ జాహీతోను,మొగల్ సేనానులతో, జింజీరా సిద్ధిలతోను, పోర్చుగీస్ వారితో అనేక యుద్ధాలు చేసివిజయాలు సాధించి మరాఠారాజ్యవిస్తరణకు కృషిచేశాడు.

**14.1.4 మాళ్వా, గుజరాతులపై దండ యాత్రలు:**

ప్రారంభంలో మహరాష్ట్రులు 1699 నవంబరులో మాళ్వాపై దాడి చేసినప్పుడు ఆదాడి కేవలం ధనార్జనకే పరిమితమైంది. 1724లో మాళ్వాను ఆక్రమించడానికి పరిస్థితులు బాగా అనుకూలించాయి. మహరాష్ట్ర రాజ్యవిస్తరణ లక్ష్యాన్ని సాధించడానికిబాజీరావు 1724లో నర్మదానదిని దాటి మాళ్వాపై దండెత్తాడు రాజపుత్రులు ముఖ్యంగా జైపూర్ రాజుజైసింగ్ వంటివారు, మాళ్వాలోఅంబాజీరావు హిందువుల పాలనను కోరి మహరాష్ట్రులతో మిత్రభావం వహించారు. అందుచేత మాళ్వా ఆక్రమణ సులభమయ్యింది. పీష్వా బాజీరావుమాళ్వాప్రాంతాన్ని జయించి తన సేనాపతులైన ఉదాజీపవార్, మల్హర్ రావ్ హోల్కర్, రాణోజీ సింధియాలను, కప్పం వసూలు చేయడానికి నియోగించి తాను పూనా వెళ్ళిపోయాడు. ఈ సేనాపతుల వంశం వారే భవిష్యత్తులో ఆ ప్రాంతానికి పాలకులై, ధార్, ఇండోర్, గ్వాలియర్ రాజవంశ స్థాపకులయ్యారు. ఈ కాలంలోనే మహారాష్ట్రులు గుజరాతులో కూడా తమ ఆధిపత్యాన్ని నెలకొల్పారు. గుజరాతురాష్ట్రంలో పన్నులు వసూలు చేయడానికిఖండేరావ్ దాభాడేను పీష్వాబాజీరావు నియమించాడు. అతని ఉద్యోగి దామాజీ గాయక్వాడ్ కాలక్రమంగా తన అధికారాన్నిపటిష్టపరచుకొనిబరోడా సంస్థానాధిపతుల వంశానికి మూలపురుషుడయ్యాడు. దామాజీ అన్న కుమారుడు పిలాజీ గాయక్వాడ్గుజరాతును ఆక్రమించి సూరతుకు50 మైళ్ళ తూర్పునసోనాఘర్ కోటను నిర్మించాడు.

**14.1.5 పీష్వా బాజీరావు - నిజాం 1721-28:**

నిజాముల్-ఉల్-ముల్క్ అసఫ్ జహీ దక్కనులోని ఆరు సుబాలకు మొగల్ చక్రవర్తుల ప్రతినిధిగా ఉండేవాడు. ఇతడు దక్కనులోమహారాష్ట్రులకు అనేక జటిలసమస్యలు కల్పించాడు. నిజాముల్-ఉల్-ముల్క్ఢిల్లీలో సయ్యద్ సోదరుల పతనం తర్వాత మొగల్ సామ్రాజ్యంలో అతిశక్తివంతుడైన సుబేదారుగా అవతరించాడు. తన స్వతంత్ర పాలనకు మహరాష్ట్రులు ముఖ్యశత్రువులని గ్రహించి వారిని జయించడానికి నిశ్చయించుకొన్నాడు.1719లో మహరాష్ట్రులతో చేసుకొన్న సంధిని తోసిపుచ్చి వారికి చెల్లించాల్సిన చౌత్ సర్దేశముఖిలను నిరాకరించాడు. మహరాష్ట్రుల మధ్య విభేదాలు కల్పించి వారిని బలహీనపరుచుటకుఛత్రపతి సాహూకు వ్యతిరేకి అయిన కొల్హాపూర్ రాజు శంభాజీని చేరదీశాడు సాహూ, శంభాజీలలోఎవరు మహారాష్ట్ర అధిపతో నిర్ణయమైతే తప్ప తాను, చౌత్, సర్దేశముఖీలను చెల్లించనని ప్రకటించాడు. ఈ విధంగా సాహూ, శంభాజీల మధ్య విబేధాలు కల్పించి యుద్ధవాతావరణాన్ని సృష్టించాడు కానీ సాహూ సామరస్యధోరణినవలంభించి, నిజాంతో సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పీష్వాకు సూచించాడు. అందుచేత బాజీరావు నిజాంతో 14, జనవరి 1721 లో చికహల్తా న్వద్ద, 23 ఫిబ్రవరి 1723, బోలాషా వద్ద, 28, మే 1724సలాఖా వద్ద సంప్రదింపులు జరిపాడు. 1719 నాటి సంధిని అమలు పరచాలని పీష్వా తంజావూరు రాజ్యంతో పాటు పూర్వం మహరాష్ట్రకు

చెందిన, శివనేరు, చకాన్, మహోలి, కర్ణాలా పాలీ, మీరాజ్ కోటలను వాటికి సంబంధిత జాగీర్లను, సాహుకు అందజేయాలని కోరాడు. కానీ నిజాం అందుకంగీకరించలేదు. దౌత్య చర్చలు ఫలించలేదు. 1722-23 వరకు నిజాంఢిల్లీలో వజీరుగా ఉన్నాడు. ఈ కాలంలో దక్కనుకు అతని ప్రతినిధిగా ముబారిజ్ ఖాన్ పాలనావ్యవహారాలు నిర్వహిస్తుండేవాడు. కానీ, నిజాం దక్కనుకు తిరిగి వచ్చిన తర్వాతముబారిజ్ తిరుగుబాటు చేసినందువల్ల నిజాం అతనితో యుద్ధం చేయవల్సివచ్చింది. 1724లో సఖర్ ఖేడా వద్ద జరిగిన యుద్ధంలో ముబారిజ్ మరణించాడు. నిజాం దక్కనులో అధికారాన్ని పునః ప్రతిష్టించుకొన్నాడు. ఈయుద్ధకాలంలో తటస్థంగాఉన్న పీష్వా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనిబుర్హాన్ పూర్ జిల్లా ను ఆక్రమించాడు

**14.1.6 కర్ణాటక దండయాత్రలు:**

హిందూస్థాన్ పై దృష్టిని కేంద్రీకరించినప్పటికీ దక్షిణ దేశాన్ని బాజీరావు నిర్లక్ష్యము చేయలేదు సఖర్ ఖేడా యుద్ధా నంతరం కర్ణాటక ప్రాంతాన్ని సంయుక్తంగా ఆక్రమించాలని పీష్వా నిజాంకు సూచించాడు కానీ నిజాం ఇందుకు అంగీకరించక పోవడమే గాక, ఒక శక్తివంతమైన సైన్యాన్ని ఐవజ్ ఖాన్ నాయకత్వంలో కర్ణాటకకు పంపించాడు. మహరాష్ట్రులు కర్ణాటకపై దండెత్తి చితల్ దుర్గాన్ని ఆక్రమించి కప్పం వసూలు చేశారు. ఈలోగా నిజాం కర్ణాటక తన ఆధీనంలో గల ప్రాంతమని దక్కనులో గల మొగల్ ప్రాంతాలన్ని తన సుబేదారికి చెందినవని, కర్ణాటక దండయాత్ర తన రాజ్యంపై దురాక్రమణగా ప్రకటించి యుద్ధానికి సిద్ధుమయ్యాడు. పీష్వా బాజీరావు కర్ణాటక యుద్ధాల్లో నిమగ్నుడైఉన్న సమయంలోసాహూకు వ్యతిరేకంగా కొల్హాపూర్ రాజు శంభాజీని చేరదీసి అతని సేనాధిపతి నీలకంఠ త్ర్యంబక్ తో కలిసి 1726లో సాహూ రాజ్యంపై దాడిచేసి పూనాను కూడా ఆక్రమించాడు. ఈ క్లిష్ట పరిస్థితులలో సాహూ నిజాంతో, చౌత్, సర్దేశముఖి నగదు రూపంలో తీసుకోడానికి, దక్కను సుబాలోగల మహరాష్ట్ర ఉద్యోగులను ఉపసంహరించు కోడానికి అంగీకరిస్తూ సంధి చేసుకోడానికి సిద్ధపడ్డాడు కానీ ఇంతలో బాజీరావు కర్ణాటక నుండి తిరిగి వచ్చాడు. అయితే నిజాం నగదు చెల్లించడానికి కూడా నిరాకరించాడు. అందువల్ల యుద్ధం తప్పలేదు, 1728లో పీష్వా బాజీరావు, నిజాముల్-ముల్క్ ను పాల్ఖేడ్ వద్ద ఓడించి ఘోర పరాజయానికి గురి చేశాడు. పాల్ఖేడ్ యుద్ధంలోఓడిపోయిన నిజాం సాహూతో 1728లో ముంగీషేవ్ గాంవ్ సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం శంభాజీ తరపున ఎప్పుడూ యుద్ధం చేయనని, మహరాష్ట్రుల హక్కుల నన్నింటినీ మన్నిస్తానని నిజాం అంగీకరించాడు. బకాయిపడిన చౌత్, సర్దేశముఖిలను చెల్లించడానికి కూడా అంగీకరించాడు. ఈ విజయం వల్ల బాజీరావు ప్రతిభ మరింత పెరిగింది. మొగల్ సామ్రాజ్యపు ఉన్నత మన్సబ్ దారుగా, మహాయోధుడుగా పేరుగాంచిన నిజాంను ఓడించడం వల్ల మహారాష్ట్రుల ప్రతిభ మిన్నంటింది.

1728లో పాల్ఖేడ్ వద్ద నిజాంపై విజయం సాధించిన తరువాతపీష్వా బాజీరావు ఉత్తరదేశ దందయాత్రలను ప్రారంభించాడు. మహారాష్ట్ర సేనానులైన మల్హార్ రావుహోల్కారును,రాణోజీ సింధియాను ముందు పంపి చిమాజీ అప్పాను పడమటి నుంచి రమ్మని, తాను తూర్పునుంచి బయలుదేరాడు. చిమాజీఅప్పానాయకత్వంలో గల మహరాష్ట్ర సైన్యాలు మాళ్వాసుబేదార్గిరిధర్ బహదూరునుఓడించిచంపిమాండును ఆక్రమించి ఉజ్జయినిని ముట్టడించి స్వాధీనం చేసుకొనిగుజరాతు చేరుకొన్నాయి. అదే సమయంలో అలహాబాద్ మొగల్ గవర్నరుమహమ్మద్ ఖాన్ బంగాష్, బుందేల్ ఖండ్ రాజు ఛత్రసాలునుజైత్పూర్వద్ద ఓడించి బంధించాడు. ఈ విషయాన్ని తెలుసుకొన్న బాజీరావు తాను స్వయంగా ఛత్రసాల్ ను రక్షించడానికి సైన్యంతో బయలుదేరి మహోబా చేరుకొన్నాడు. మహమ్మద్ ఖాన్ బంగాష్చెర నుండి తప్పించుకొన్న ఛత్రసాల్మహోబావద్ద పీష్వాను కలిసాడు. వీరి

సంయుక్త సైన్యాలు మొదట జైత్పూర్ వద్ద మహమ్మద్బంగాష్కుమారుడు ఖాసీం ఖాన్ ను, ఆ తర్వాత మహమ్మద్ ఖాన్ బంగాషానుఓడించాయి. మహమ్మద్ ఖాన్ బంగాష్మరెప్పుడూ కూడా బుందేల్ ఖండ్ పై యుద్ధం చేయనని అంగీకరించాడు. ఈ యుద్ధానంతరం ఛత్రసాల్ మహరాష్ట్రులకు కల్పి,సాగర్, ఝాన్సీ, సిరోంజ్ మొదలగు ప్రాంతాలనిచ్చాడు. అ సమయంలోనే బహుశా అద్భుత సౌందర్య రాశియగు మస్తానీనిఛత్రసాల్ పీష్వాకు సమర్పించి ఉండవచ్చునని చారిత్రకుల అభిప్రాయం.

### 14.1.7 వార్నా సంధి 1731:

పూర్వపు శత్రుత్వాన్ని మరువని నిజాం మహరాష్ట్ర సేనాపతి త్రియంబకరావును పీష్వాపైకి రెచ్చగొట్టాడు ముంగిషేవ్ గాంవ్ సంధిని ఉల్లంఘించి నిజాం 1731లో, మహమ్మద్ ఖాన్ బంగాష్, త్రయంబకరావు ధాబాలతో కలిసి, గుజరాతుముట్టడిలో ఉన్న పీష్వాపైకి సైన్యాన్ని పంపాడు. అయితే బాజీరావు నిజాం సైన్యాలు రాకముందే గుజరాతులో విజయాన్ని సాధించి, సూరతు వద్ద నిజాం సైన్యాలను ఓడించాడు. త్రియంబకరావు యుద్ధంలో మరణించాడు. గత్యంతరంలేక నిజాం 1731లో పీష్వాతో వార్నా సంధి చేసుకొన్నాడు. ఈసంధి ప్రకారము దక్షిణహిదూస్థానంలో నిజాం, ఉత్తర హిందూస్థానంలో మహరాష్ట్రులకు తమ తమ ప్రాబల్యాలను నెలకొల్పుటకు పరస్పర అంగీకారము కుదిరింది. ఆతరువాత నిజాం మరొక సంధిని 1732లో పీష్వాతో కుదుర్చుకొన్నాడు. దీనినే రోహేరామేశ్వర్సంధి అంటారు. ఈ సంధి ప్రకారంపరస్పర దండయాత్రల విజయాలను రద్దుచేయుటకు,పీష్వా చేయబోయే ఉత్తర భారత దండయాత్రలకు తన అంగీకారాన్ని తెలియజేశాడు.

### 14.1.8 భోపాల్ యుద్ధం 1738:

మొగలుల సైనిక బలహీనతను తెలుసుకున్న పీష్వా బాజీరావు 1733-1735 సంవత్సరాలమధ్యకాలంలో వరుసగా మొగల్ సామ్రాజ్యంపై దండయాత్రలు చేశాడు. ఈ దాడులను మొగల్ చక్రవర్తి ఎదుర్కోలేకపోయాడు. మహరాష్ట్రుల దండయాత్రలను ఎదుర్కొనే సామర్ధ్యం ఒక్క నిజాంకే ఉన్నదనిగ్రహించిన మొగల్ చక్రవర్తిమహమ్మద్ షానిజాంను ఢిల్లీకి పిలిపించి, అతనికి 'ఆసఫ్ జా'అనే బిరుదుతో సత్కరించి తగిన ఆర్ధిక, సైనికసహాయంచేసి మహరాష్ట్రదాడులను ఎదుర్కోమని ఆదేశించాడు. నిజాం 1738లో సకల సన్నాహాలతో మహరాష్ట్రులనుఎదిరించుటకు దక్కను వైపు పురోగమించాడు.మొదటి నుండినిజాం కుటిలస్వభావంతెలిసిన బాజీరావు ఒక పెద్దసైన్యాన్నిచిమాజీ అప్ప అధ్వర్యంలో కాపుంచి తాను స్వయంగా నిజాంను భోపాల్ వద్ద ఎదుర్కొన్నాడు. భోపాల్ యుద్ధంలో నిజాం చిత్తుగా ఓడి17 జనవరి 1738లోదోరాహా సరాయి సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం మాళ్వా రాష్ట్రంతో పాటు, నర్మదా, చంబల్ నదుల మధ్యగల ప్రాంతంపై మహరాష్ట్రుల ఆధిపత్యాన్ని ఒప్పుకోవడమేకాక యుద్ధ ఖర్చుల కింద ఐదు లక్షలు ఇవ్వడానికి నిజాం అంగీకరించాడు. భోపాల్ విజయంతో పీష్వా కీర్తి ప్రతిష్టలు మిన్నంటాయి. వాస్తవంగా మాళ్వా అంతకు ముందే మహరాష్ట్రుల అధికారంలో ఉండేది ఈ సంధితో మాళ్వాపై మహారాష్ట్రుల అధికారాన్ని నిజాం గుర్తించినట్లైనది

### 14.1.10 పీష్వా బాజీరావు ఢిల్లీపై దాడి 1737:

ఎప్పటి నుండో ఢిల్లీపై కన్ను వేసిన పీష్వా బాజీరావు 1737లో ఢిల్లీపై దాడి జరిపాడు. బాజీరావు సైన్యాలు యమునా నాదిని దాటి దోఆబ్ ప్రాంతాలను కొల్లగొట్టాయి. మల్హర్ రావ్హోల్కర్ నాయకత్వంలో గల ఒక మరాఠా సైనిక దళాన్ని అయోధ్య గవర్నర్ సాదత్ ఖాన్ ఓడించాడు. తన ఈ సామాన్య విజయాన్ని ఘన విజయంగా ఢిల్లీకి

తెల్పాడు.ఈ పరిస్థితుల్లో మహారాష్ట్రుల ప్రతిష్టను పునరుద్ధరించడానికిపీష్వా హుటాహుటిన బయలుదేరి ఢిల్లీ నగరాన్ని కొల్లగొట్టి తిరుగుమార్గంలో తనను అడ్డగించిన మొగల్ సైన్యాన్ని ఓడించి గ్వాలియర్ చేరుకొన్నాడు మొగలులను ఓడించుట వలన పీష్వా కీర్తి ప్రతిష్టలు పెరిగాయి

**14.1.11 జింజీరా సిద్దీలు**

ఛత్రపతి శివాజీని వ్యతిరేకించినందుకు ఔరంగజేబు జింజీరాసిద్దీలకు అంజన్ వెల్, గోవల్ కోటలనేగాక 1639లో రాయఘుడ్ ను కూడా ఇచ్చాడు. 1727లో వీరు చిప్లు న్ కొండ మీద బ్రహ్మేంద్రస్వామి స్థాపించిన పరశురామ ఆలయాన్ని ధ్వంసం చేశారు. బ్రహ్మేంద్రస్వామి సాహూకు గురువు.అందువల్ల సిద్దీలను శిక్షించుటకుబాజీరావు వారిపై దండెత్తి రాయఘుడ్డదితర ప్రాంతాలను ఆక్రమించుకొన్నాడు. మహారాష్ట్ర సేనాధిపతి చిమాజీఅప్పాసిద్దీల నాయకుడైన సిద్దీసత్ ను ఓడించి 1736లో చంపాడు. చివరకు 1745 లో తులాజీ అంగ్రియా సిద్దీలనుపూర్తిగా అణచివేసాడు.

**14.1.12 పోర్చుగీస్ - చిమ్నాజీ:**

పోర్చుగీసు వారు, జింజీరా ద్వీపాన్ని పాలించే సిద్దీలు కలిసి హిందువులను అనేకవిధాలుగా హింసించేవారు. అంతేకాకుండా పోర్చుగీసువారు అనేక దౌర్జన్యాలు, మతపరమైన అత్యాచారాలు చేసేవారు. 1739లో చిమాజీ పోర్చుగీస్ వారి స్థావరమైన ఠాణాను ఆక్రమించాడు. భోపాల్ యుద్ధం తర్వాత మరొకసారి చిమాజీపోర్చుగీస్ వారిని, మావామ్, తారాపూరుల వద్ద ఓడించి వారి స్థావరమైన బేసీను ను ముట్టడించి దానిని ఆక్రమించాడు. గత్యంతరంలేక పోర్చుగీస్ వారు మహారాష్ట్రులతో సంధి చేసుకొన్నారు

**14.1.13 సాహూ - ఆంగ్లేయులు 1750:**

చిమాజీ పోర్చుగీస్ వారితో యుద్ధం చేస్తున్న సమయంలో ఆంగ్లేయులు సాహూను దర్శించి వర్తకం కోసం ఒక ఒప్పందం కుదుర్చుకొన్నారు. పోర్చుగీసులు, ఆంగ్లేయులతో కుదిరిన ఒప్పందాలవల్లచౌల్ మహారాష్ట్రుల వశమైంది.

**14.1.14 మస్తానీ ఉదంతం:**

మస్తానీని ఛత్రసాల్ బాజీరావుకు బహుకరించాడు. మస్తానీ ఒక మహమ్మదీయ స్త్రీ ఆమె బాజీరావుకు అత్యంత ప్రీతిపాత్రమైంది. మస్తానీ సౌందర్యరాశిఆమె తండ్రి హిందువు. తల్లి మహమ్మదీయ స్త్రీ. ఆమెకు సౌందర్యంతో బాటు, సంగీతం, నాట్యరంగాల్లో కూడా ప్రావీణ్యతఉండేది. ఆమెకు గుర్రపు స్వారీ, వేటలో పాల్గొ నడం ఓర్పు, సహనం వంటి సద్గుణాలు ఉండేవి జనవరి 21, 1730 నబాజీరావు కుమారుడు, బాలాజీ ఉపనయన సందర్భంలోపురోహితులు, మస్తానీను పీష్వా అధికారభవనం నుంచి తొలగించేవరకు తాము ఆ ఉత్సవంలో పాల్గొ నబోమని ప్రకటించారు బాజీరావు మద్యమాంసాలకు అలవాటుపడటానికి కూడా మస్తానీకారణమని భావించడం జరిగింది. బాజీరావు దండయాత్రలలోఉన్నప్పుడు అతని కుమారుడు బాలాజీరావు, చిమాజీ అప్పా ఆమెను నిర్బంధంలో ఉంచారు. బాజీరావుకు తన ప్రియురాలి నిర్బంధాన్ని గురించిన వార్త తెలిసినప్పటికీ, ప్రజాభిప్రాయానికి తలొగ్గి ఏమిచేయలేక పోయాడు. ఈ విధంగా మనోక్షోభానికి గురైన పీష్వా బాజీరావు తన నలభై సంవత్సరపు వయస్సులో, 28 ఏప్రిల్ 1740 ఆకస్మిక మరణానికి గురైయ్యాడు. ఈ వార్త తెలిసిన మస్తానీ కూడాపీష్వా అధికార నివాసభవనం, శనివార ప్రాసాదంలో మరణించింది.

**14.1.15 బాజీరావు గురించి అంచనా:**

తన తండ్రి ద్వారా వంశపారంపర్యంగా లభించిన పీష్వా పదవిని బాజీరావు అతిసమర్థవంతంగా నిర్వహించాడు. 20 సంవత్సరాలవయసులోనే పీష్వా అయి అనేక సైనిక విజయాలు సాధించడంతోమహరాష్ట్ర చరిత్రలో బాజీరావును శివాజీ తర్వాత అంతటివాడుగా చారిత్రకులు పేర్కొన్నారు. పీష్వా పదవి చేపట్టి మహరాష్ట్ర ఆధిపత్యాన్నిఅన్ని వైపులా విస్తరింప చేశాడు. ఇతని శక్తి సామర్థ్యాల వల్ల మహరాష్ట్రుల రాజకీయ ప్రాబల్యం పూనానుండి ఢిల్లీ వరకువిస్తరించింది. బాజీరావు గొప్ప యోధుడు.యుద్ధతంత్ర విశారదుడు. ఇతడు గొప్ప వక్త, స్నేహశీలి, వ్యక్తులలోని ప్రతిభను గ్రహించి దాని కనుగుణంగా వారితో పనిచేయించడం ఇతని ప్రత్యేకత.సర్ రిచర్డ్ టెంపుల్ 'బాజీరావు అన్నిసమయాలలో తన అనుచరులతో కష్టసుఖాలు పంచుకొనేవాడని, యుద్ధరంగంలో తాను స్వయంగా పాల్గొనడమేకాక యుద్ధకాలమందుశిబిరాలలో సైనికులతో బాటు ఉండి వారి కష్ట సుఖాల్లో పంచుకునేవాడని అతని దేశభక్తిహిందూ స్వరాజ్య భావనలు అత్యున్నతమైనవని' అభిప్రాయపడ్డాడు

## బాలాజీరావు

**14.2 బాలాజీరావు పీష్వాగా నియమించుట:**

మొదటి బాజీరావు మరణానంతరం అతని పెద్ద కుమారుడు బాలాజీరావు (నానాసాహెబ్) ను ఛత్రపతి సాహూ1740 జులై 14వ తేదీన పీష్వాగా నియమించాడు. అప్పటికి అతని వయస్సు 18 సంవత్సరాల 6నెలలు. పీష్వా బాలాజీరావు తండ్రి వంటి యోధుడు కాకపోయినా, సమర్థుడైన పరిపాలకుడు.మహరాష్ట్ర సామ్రాజ్యాన్ని విస్తృతంగా వ్యాపింపజేయాలని నిశ్చయించాడు. సాహూకు అత్యంత విశ్వాసపాత్రుడై పీష్వా పదవి చేపట్టి మహరాష్ట్రుల ప్రభావాన్ని అత్యున్నత దశకు చేర్చాడు దురదృష్టవశాత్తు ఇతని కాలంలో మహారాష్ట్ర జాతికి వినాశకరమైన మూడో పానిపట్టు యుద్ధం జరిగింది

**14.2.1 కర్ణాటక పై దండయాత్ర 1740-1743:**

1739 లో సాహూకర్ణాటకలో మహరాష్ట్రుల పరిపాలనను సుప్రతిష్టం చేయాలని బకాయి పడిన కప్పములు వసూలుచేయాలని, రఘోజీ, ఫతేసింగ్ భోంస్లేలను నియమించాడు. కర్ణాటక మొగల్ గవర్నర్ దోస్తు ఆలీఖానుతో నిజాంకు గాని, మహరాష్ట్రులకుగాని సత్సంబంధాలు లేవు అతని అల్లుడుచందా సాహెబ్ తంజావూర్ మహారాష్ట్ర పాలకుణ్ణి ఎన్నో ఇబ్బందులకు గురిచేశాడు పాండిచ్చేరిలో గల ఫ్రెంచి వారితో కలిసి, కుట్రపన్ని తిరుచునాపల్లిని ఆక్రమించాడు. పీష్వా సేనాధిపతి రఘోజీ1740లో తిరుచునాపల్లి కోటను ఆక్రమించి చందాసాహెబ్ ను,అతని కుమారుణ్ణి బందీలుగా సతారాకు పంపించినాడు. యుద్ధఖర్చుల క్రింది నష్టపరిహారము వసూలు చేశాడు. 1743లో నిజాం, దక్కనులో తన ఆధిపత్యాన్ని పునఃప్రతిష్టించుకోడానికి ఆర్కాటును ఆక్రమించి, అన్వరుద్దీన్ ఖాన్ ను గవర్నరుగా నియమించాడు. తిరుచునాపల్లిని కూడా మహారాష్ట్రుల నుంచి స్వాధీనం చేసుకొన్నాడు. 1745-46 లో దీన్ని తిరిగి ఆక్రమించుకోటానికి మహరాష్ట్రుల ప్రయత్నాలు ఫలించలేదు అయినప్పటికీ పశ్చిమ కర్ణాటక, మైసూరులు మహరాష్ట్రుల ఆధిపత్యంలోనే ఉండినాయి

**14.2.2 బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో మహరాష్ట్రుల ఆధిపత్యం:**

ఛత్రపతి సాహూ, 1730లో, లక్నో, ముర్షిదాబాద్, బుందేల్ ఖండ్, అలహాబాద్, పాట్నా, ఢాకా, బీహార్ లను రఘోజీ భోంస్లే అధికార పరిధిలోకి తెస్తూ అధికార పత్రాన్ని జారీ చేశాడుతూర్పు ప్రాంతమైన, బెంగాల్లో కూడా

తనకు కొంత భాగం కావాలని పీష్వా కోరినాడు. అందుచేత బుందేల్ ఖండ్ లో తన ప్రతినిధిని నియమించాడు. ఈ చర్యను రఘోజీ భోంస్లే ఇష్టపడలేదు బెంగాల్లో ఆలీవర్దీఖానుకు ఒక వ్యతిరేక పక్షం ఏర్పడింది. మహరాష్ట్రులు ఆ వ్యతిరేక పక్షంతో చేరి హుగ్లీ కోటను ఆక్రమించి కలకత్తాను స్వాధీన పరచుకొని ఒరిస్సాను ఆక్రమించారు. ఈ సమయంలోనే రఘోజీ భోంస్లే దాడులకు భయపడ్డ బ్రిటీష్ వారు తమ స్థావరాల చుట్టూ"మహరాష్ట్ర కందకాలు" తవ్వించుకొని తమ వ్యాపారాన్ని రక్షించుకొన్నారు. ఈ తరుణంలో ఆలీవర్దీఖాన్, మొగల్ చక్రవర్తి, పీష్వాల సహాయాన్ని అభ్యర్థించాడు. ప్లాసీ గ్రామం వద్ద పీష్వాతో ఒక సంధి చేసుకొన్నాడు పీష్వాకు 22 లక్షలు ఖర్చుల కింద చెల్లించి, బెంగాలునుండిరఘోజీ భోంస్లేను తరిమివేయడానికి అంగీకరించాడు ఈ సంధిని గూర్చి తెలుసుకొన్న రఘోజీ1743లో తనకు తానుగా బెంగాల్ నుండి వైదొలిగాడు.

**14.2.3 పీష్వా - భోంస్లేల ఆక్రమణలు**

పీష్వా, రఘోజీ భోంస్లేల మధ్య సాహూ కృషి చేసి సామరస్యం కుదిర్చాడు. బీరార్ నుంచి మొదలుకొని కలకత్తా వరకుబెంగాల్ లక్నోలు రఘోజీ అధికార పరిధిలో చేర్చడం జరిగింది. పీష్వా ఈ ప్రాంతాల్లో జోక్యం చేసుకోనని హామీ ఇచ్చాడు. ఈ విధంగా మహారాష్ట్రుల ప్రాబల్యం పెరిగింది కాని తరగలేదు ఈ పరిస్థితులను గమనించి ఆలీవర్దీఖాన్ కుట్ర పన్ని విందుకై ఆహ్వానించగా వచ్చిన 21 మంది మహారాష్ట్ర అధికారులను హత్య చేశాడు. ఈ మోసానికి కోపగించి రఘోజీ1745లో ఒరిస్సాను ఆక్రమించి బెంగాల్ పై దాడిచేశాడు. ఆలీవర్దీఖానుతో యుద్ధం చాలాకాలం జరిగింది. చివరకు మహారాష్ట్రులదే పైచేయికాగా, ఆలీవర్దీఖాన్ 32 లక్షల బకాయి చెల్లించి సంవత్సరానికి 12 లక్షలు చౌతుగా చెల్లించేటట్లు అంగీకరించాడు ఒరిస్సాలో స్వర్ణరేఖానది వరకు గల ప్రాంతాన్ని భోంస్లే రాజ్యంగా గుర్తిస్తూ భోంస్లేను బలపరచిన మీర్ హబీబ్ న్ను ఒరిస్సాకు గవర్నరుగా అంగీకరించారు. ఈ విధంగా 1751లో జరిగిన ఒప్పందం ద్వారా రఘోజీ భోంస్లే లక్ష్యం సిద్ధించింది ఈ విజయం తర్వాత నాలుగు సంవత్సరాలకు రఘోజీ మరణించగా, 1756లో ఆలీవర్దీఖాన్ మరణించాడు. అలీవర్దీఖాన్ తర్వాత, అతని బలహీనమైన వారసుల కాలంలో ఒరిస్సాలో మహారాష్ట్రులు సంపూర్ణ ఆర్థిక రాజకీయ ప్రాబల్యాన్ని సంపాదించుకున్నారు.

**14.2.4 మాళ్వా పై పీష్వా అధికారం:**

1740 వరకు మాళ్వా బుందేలుఖండ్ లు బాలాజీరావు పినతండ్రియైన చిమాజీ ఆధీనంలో ఉండేవి. 1740లో చిమాజి మరణించాడు. చిమాజీ గొప్ప యోధుడు. బాజీరావు కాలంలో సాధించిన ఘనవిజయాలు ఇతని వల్లే సాధ్యమైనాయి చిమాజీ కుమారుడు సదాశివరావు కూడా సమర్థుడైన సేనాని. తండ్రివలెనే ఇతడు కూడా పీష్వా బాలాజీరావుకు కుడిభుజంగా నిలిచి అనేక విజయాలను సాధించాడు. బాజీరావు కాలంలో పీష్వాకు మాళ్వా సుబేదారి ఇవ్వడానికి అంగీకరించారు. ఆ పదవిని సాధించి ఢిల్లీలో మహారాష్ట్రుల ప్రభుత్వాన్ని స్థాపించే లక్ష్యంతో, పీష్వా నిజాంతో సంప్రదించాడు. కుటిలతంత్ర నిపుణుడైన నిజాం, తిరుగుబాటు చేసిన తన కుమారుడు నాసిర్ జంగ్ కు సాయపడకుండా పీష్వాను ఒప్పించాడు. ఆ తర్వాత మాళ్వా విషయాలలో తానేమి చేయలేనని తెలియజేశాడు. 1741 లోమాళ్వాపై దాడి చేయడానికి సిద్ధమయ్యాడు. మాళ్వాలో ఉన్న మొగల్ సేనాధిపతి జైసింగ్ పీష్వాకు అనుకూలుడు. మాళ్వాలో హిందువుల పాలన ఉండాలని కోరుకున్నాడు. అందుచేత మొగల్ చక్రవర్తిని ఒప్పించి పీష్వాకు, మాళ్వా నాయబ్ సుబేదారి స్థానాన్ని కల్పిస్తూ ఫర్మానాలు జారీ చేయించాడు ఇంతకు పూర్వమే

గుజరాతును మహారాష్ట్రులు తమ ఆధీనంలోకి తెచ్చుకొన్నారు ఈ విధంగా మాళ్వా, బుందేలుఖండులు కూడా మహారాష్ట్ర రాజ్యంలో చేరిపోయాయి.

మధ్య భారతదేశంలో హోల్కర్, సింధియా, పవార్ల మధ్య రగలుకున్న విభేదాలు, ద్వేషాలను పీష్వా అరికట్టి, 1745 లో రాణోజీ సింధియా మరణించిన తర్వాత అతని కుమారుడు జయప్పరావ్ సింధియాకు తండ్రి స్థానాన్ని యిచ్చి మహారాష్ట్రులకు నాయకుడిని చేశారు జైసింగ్ మరణానంతరం 1743లో, అతని కుమారుల మధ్య వారసత్వ యుద్ధంలో పీష్వా ఇరుపక్షాల వారిలో ఎవరికి సహాయంచేయలేదు.

**14.2.5 అహమ్మద్ షా అబ్దాలీ తొలిదండయాత్ర:**

అహమ్మద్ షా పర్షియా దేశస్తుడు ఇతడు అబ్దాలీ తెగకు చెందినవాడు పర్షియా రాజు నాదిర్ షా కొలువులో తన సమర్ధతచేత ఉన్నత పదవిని పొందాడు. క్రమంగా కాందహార్, కాబుల్ ను ఆక్రమించి, మొత్తం ఆఫ్ఘనిస్థాన్ లో తన అధికారాన్ని విస్తరించాడు. ఢిల్లీని ఆక్రమించుకోవడానికి, సర్ హింద్చేరిన అహమద్ షాను, మొగల్ సైన్యాలు రాజపుత్రుల సాయంతో తిప్పికొట్టాయి.

**14.2.6 భారతదేశంలో ప్రముఖ నాయకుల మరణాలు:**

1748ఏప్రిల్ 20 న ఢిల్లీ చక్రవర్తి మహమ్మద్ షా మరణించాడు. అతని కుమారుడు అహమ్మద్ షా చక్రవర్తి అయ్యాడు. ఇతని కాలంలో మొగల్ సామ్రాజ్యం బాగాక్షీణించింది. 1748 మే 21 న మొగల్ సామ్రాజ్యంలోని దక్షిణ సుబాకు నాయకుడైన నిజాం మరణించాడు. 15 డిసెంబరు 1749 డిసెంబరు 15 న ఛత్రపతి సాహు మరణించాడు. సాహుకు వారసులెవ్వరు లేరు. అందువల్ల తన వారసత్వం కోల్హాపూర్ వంశం వారికి చెందకూడదని పీష్వా బాలాజీ హిందూరాజ్ స్థాపనకు కృషి చేయాలని తన మరణ శాసనాన్ని రాశాడు. సాహూ మరణం తర్వాత తారాబాయి, రెండో శివాజీ కుమారుడు రాజారాం రాజ్యానికి వారసుడని ప్రకటించింది. 23 సంవత్సరాల వయస్సుగల రాజారాం, 1750జనవరి 4న ఛత్రపతిగా పట్టాభిషిక్తుడయ్యాడు ఈ విధంగా మహారాష్ట్ర ప్రాబల్యానికి పునాది వేసిన సాహూ గొప్పయోధుడు. గొప్ప పరిపాలకుడు కాకపోయినప్పటికీ, మానవ స్వభావాన్ని తెలుసుకునే తెలివితేటలు గలవాడు.

అతడి న్యాయవిధానం, సమరసభావం, మంచితనం, సర్వత్రులను ఆకర్షించేవి. ఇతడు అన్నిమతాలను ఆదరించేవాడు. ఇతని శాంతియుత స్వభావం, మైత్రి, మహారాష్ట్ర నాయకుల్లో ఐక్యత ఏర్పరచడానికి తోడ్పడింది సాహూ వ్యక్తిత్వం ప్రభావం మహారాష్ట్ర నాయకుల్లో స్ఫూర్తిస్పందన కలిగించి హిందూరాజ్ స్థాపనకై వారిని ఐక్యం చేయగల్గింది.

**14.2.7 పీష్వా బాలాజీ మరణం: జూన్ 23, 1761:**

పీష్వా కుటుంబ అంతః కలహాల వల్ల, అనారోగ్యం వల్ల బాధపడుతూ, పానిపట్ యుద్ధవార్తలు తెలియకపోవడం వల్ల, విచారానికి గుర్రై, 1761 జనవరి 24న పీష్వా భిల్సా చేరుకొన్నాడు. అక్కడ మరాఠా ఓటమిని తెలుసుకొన్న బాలాజీ అక్కడ నుండి సిరోంజ్ చేరుకొని అక్కడ పానిపట్టుయుద్ధ విశేషాలు, కుమారుడు విశ్వాసరావు, సేనాధిపతి సదాశివరావ్ భావేల మరణవార్త తెలుసుకొనివిషాదంతో పూనా చేరాడు. ఈ విషాదాన్ని భరించలేక పీష్వా బాలాజీ 1761 జూన్ 23 న మరణించాడు.

**14.3సమీక్ష:**

పీష్వా బాజీరావు యొక్క ఆశయాలు, అతని దండయాత్రలు, ముస్లింలపట్ల అతని వ్యతిరేకత తెల్పబడినది. అటులనే పీష్వా బాలాజీరావు యుద్ధాలు దండయాత్రలు, బెంగాల్, బీహార్, ఒరిస్సాలు ఈ పీష్వాకాలంలోనే మహారాష్ట్రుల ఆధిపత్యంలోకి వచ్చాయి.

**14.4 నమూనా ప్రశ్నలు:**

1.పీష్వా బాజీరావు పరిపాలనా పద్ధతి వివరింపుము.

2.మహారాష్ట్రుల పతనానికి పీష్వా బాలాజీ రావు ఎంతవరకు కారకుడు

**14.5 చదువదగిన గ్రంథాలు:**


1. S.R. Sharma:The Mughal Empire in India.
2. A.L. Srivastava:Mughal Empire.
3. Edwards & Garrat:The Mughal Rule in India.
4. Eswari Prasad:Medieval India.
5. S.R. Sharma:Mughal Administration.
6. J.N. Sarkar:Mughal Administration.
7. G.S. Sardesai:New History of Marathas.
8. S. N. Sen:The Military System of the Marathas.
9. S. N. Sen:The Administrative System of Marathas.
10. R.V. Nadkarni:The Rise and Fall of the Maratha Power.
11. S.R. Sharma:The Crescent in India.


**డా. కొండా శ్రీనివాసులు**

పాఠం 15

# మహారాష్ట్ర రాజ్య పతనం -మూడవపానిపట్టు యుద్ధం- మహారాష్ట్రు ల పరిపాలనా పద్ధతి

**15.0లక్ష్యం:**

మహారాష్ట్ర సామ్రాజ్యపతనానికి కారణాలు, మహారాష్ట్రులు పరిపాలనా పద్ధతి తెలుపుటయే ఈ పాఠం యొక్క లక్ష్యం

**విషయక్రమం:**

15.1 పరిచయం

15.2. తారాబాయి తిరుగుబాటు.

15.3 మహారాష్ట్రు ల ప్రగతికి ఆటంకాలు

15.4 ఆంగ్లేయులు - తులాజీ ఆంగ్రియా

15.5 ఢిల్లీ గద్దె నిర్ణయంలో మహారాష్ట్రు ల పాత్ర

15.6 అహమ్మదా అబ్దా లీ రెండో దండయాత్ర

15.7 తైమూర్ షాపై దాడి

15.8 తైమూర్ పై దాడికి అబ్దా లీ ప్రతిఘటన

15.9 మూడో పానిపట్టు యుద్ధం - 14, జనవరి, 1761

15.10 పానిపట్టు యుద్ధ ఫలితాలు

15.11 మహారాష్ట్రు ల పతనానికి కారణాలు

15.12 మహారాష్ట్రు ల పరిపాలనా పద్ధతి

15.13 అష్ట సూత్రాలు

15.14 కేంద్ర ప్రభుత్వం.

15.15 అష్ట ప్రధానులు - వారి విధులు

15.16 సమీక్ష

15.17 వ్యాసరూప ప్రశ్నలు.

15.18 చదువదగిన గ్రంథాలు

**15.1పరిచయం:**

శివాజీ తర్వాత మహారాష్ట్ర రాజ్యాన్ని పరిపాలించిన ఛత్రపతులు, శివాజీ అంత సమర్ధులు కాదు. సమర్థులు కాకపోయినా పీష్వాల సహాయంతో 1680 నుండి 1772 వరకు మరాఠాసామ్రాజ్యాన్ని పరిపాలించి, తమ అధికారాన్ని నలుదిశలా వ్యాప్తి చేశారు అయితే వారి నిరంకుశ ధోరణి, మహమ్మదీయరాజ్యాలే గాక, హిందూ రాజ్యాల పట్ల వారు చూపిన నిరంకుశధోరణి, సామ్రాజ్యకాంక్షల వలన చివరకు తమ పతనానికే కారకులైనారు. మూడవ పానిపట్టు యుద్ధంలో అతి ఘోరపరాజయాన్ని పొందిన తరువాత సుమారు మరో పది సంవత్సరాలు పరిపాలించి బ్రిటీష్ వారి అధికారం క్రిందకు రావలసి వచ్చింది. మహారాష్ట్రులు పరిపాలనా పద్ధతిని ఈ పాఠంలో వివరించడం జరిగింది. మహారాష్ట్రరాజ్యం పతనానికి అనేక కారణాలున్నాయి.

**15.2 తారాబాయి తిరుగుబాటు:**

1748సంవత్సరంలో ఢిల్లీ చక్రవర్తి, నిజాం, 1749లో సాహూ మరణించుటతో మరాఠా రాజ్యంలో అనిశ్చితస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో పీష్వా ఆధికార ప్రాబల్యం పెరిగింది పీష్వా, దుర్బలుడైన రామరాజును నామమాత్రపు రాజుగా నిలిపి సర్వాధికారాలను తానే నిర్వహించాలని నిశ్చయించాడు. ఇది తారాబాయి కోరికకు విరుద్ధమైంది. నామమాత్రపు రామరాజు పాలనలో,సర్వాధికారాలు తానే నిర్విహించాలనే తారాబాయి కాంక్షించింది. తన కోరిక నెరవేరనందున నిరాశకులోనైంది. రామరాజు రెండో శివాజీకి నిజమైన కుమారుడుకాదని ప్రకటించిసతారా కోటలో అతడిని నిర్బంధించింది. నాసర్ జంగ్, ముజఫర్ జంగ్ హత్యల తర్వాత దక్కనులో మహారాష్ట్రుల అధిక్యత స్థాపించాలన్న కోరికతో పీష్వా దక్కను వ్యవహారాల్లో నిమగ్నుడై ఉన్నప్పుడుతారాబాయి గుజరాత్ పాలకుడు దామాజీగాయక్వాడ్ సాయంతో పీష్వాకు వ్యతిరేకంగా 1752లో తిరుగుబాటు చేసింది. పీష్వా ఈ తిరుగుబాటును అణచివేశాడు. ఓడిపోయిన దామాజీగాయక్వాడ్, గుజరాత్ రాష్ట్రంలో దాదాపు సగభాగం పీష్వాకు అప్పగించి 15 లక్షల జరిమానా కూడా చెల్లించాడు. పీష్వాకు అవసరమైనపుడు 10 వేల సైన్యంతో సాయపడటానికి అంగీకరించిగుజరాతులో ఏకైక మహారాష్ట్ర ప్రతినిధిగా గుర్తింపు పొందాడు తారాబాయి కూడా పీష్వాతో సంధి చేసుకొని తన జీవితాంతం సతారాలో ఉండిపోయింది. 1761లో పానిపట్టుయుద్ధం జరిగిన 10 నెలల తర్వాత ఆమె సతారాలో మరణించింది.

**15.3 మహారాష్ట్రు ల ప్రగతికిఆటంకాలు:**

మొదటి మాధవరావు పీష్వా సహాయంతో రామరాజు 1763లో పట్టాభిషిక్తుడైనాడు 1777లో రామరాజు మరణించాడు. అతని పెంపుడు కుమారుడు రెండవ సాహూ 1810 వరకు నామామాత్ర పాలన నిర్వహించాడు. ఫ్రెంచి సేనాని బుస్సీ హైదరాబాదులో సలాబతుజంగును నవాబుగా ప్రతిష్టిఁచి శక్తివంతమైన సైన్యాన్ని సమకూర్చితన ఖర్చులకై దక్కనులోని ఉత్తర పశ్చిమ ప్రాంతాలను, జాగీర్ గా పొందాడు. ఫ్రెంచివారి ప్రాబల్యం అధికమైంది. ఈ విజయాల తర్వాత, గోదావరి నదిని దాటి బుస్సీ మహారాష్ట్ర ప్రాంతాలను కొల్లగొట్టాడు. పీష్వా గెరిల్లా యుద్ధ పద్ధతినిఅవలంబించి ఫ్రెంచివారిని ముప్పతిప్పలుపెట్టాడు 1752లో బుస్సీ, పీష్వాతో యథాతథస్థితికిఅంగీకరిస్తూ ఒక సంధి చేసుకొన్నాడు. ఆసఫ్ జాహీ పెద్ద కుమారుడైన, ఘియాజుద్దీన్ నువిషప్రయోగంతో చంపినందువల్ల ఆగ్రహించిన పీష్వా, బాల్కి వద్ద విడిసి ఉన్న సలాబతుజంగును ముట్టడించాడు. విధిలేక సలాబతుజంగు పీష్వాతో సంధి చేసుకొన్నాడు. ఈ సంధి వల్ల పశ్చిమ బీరార్ లోని సగభాగాం, గోదావరి-తపతి నదుల మధ్యప్రాంతాలు, మహారాష్ట్రులకు లభించాయి ఈ సంధి ద్వారా బుస్సీ పీష్వాతో స్నేహ సంబంధాలు ఆరంభించాడు. ఫ్రెంచి సైనికులు మహారాష్ట్ర సైన్యంతో చేరి వారికి పాశ్చాత్య పద్ధతులపై శిక్షణఇవ్వడమేగాక వారి తుపాకి దళాన్ని ఆధునీకరించడంలో తోడ్పడ్డారు కర్ణాటక, హైదరాబాద్, దక్షిణాన మహారాష్ట్రరాజ్యంలో మొత్తం కన్నడ ప్రాంతమే గాక మైసూర్ రాజ్యం కూడా చేరి ఉంది. మహారాష్ట్రులు పిరా, శివనీర్, కడప, కర్నూల్ నవాబులను ఓడించి కప్పం వసూలు చేశారు. ఆర్కాట్ నవాబు మాత్రం ఇంగ్లీషు వారి సహాయంతో మహారాష్ట్రులను ఎదిరించాడు. హైదరాబాద్ నవాబు సలాబతుజంగును ఓడించి 25 లక్షల విలువచేసే ప్రాంతంతో బాటు గుల్బర్గా కోటను కూడా స్వాధీనపర్చుకున్నాడు. 1758లో బుస్సీని హైదరాబాద్ నుంచి తిరిగి పిలిపించడం జరిగింది. హైదరాబాద్ నిజాంనిజామ్ అలీ, దౌలతాబాద్, బుర్హాన్ పూర్, బీజపూర్, అహమద్ నగర్ వంటి నగరాలపై పీష్వా ఆధిపత్యాన్ని నిరసించి యుద్ధానికి పూనుకున్నాడు పీష్వా బాలాజీ, నిజాంను ఓడించి తన ఆధిక్యతను

నిలబెట్టుకున్నాడు. ఈ యుద్ధంలో మహారాష్ట్ర సేనానాయకులైన సదాశివరావు, పీష్వా కుమారుడు విశ్వాసరావు, మహాయోధులుగా ప్రతిష్ట సంపాదించుకున్నారు. నాగపూరులో రఘోజీ భోంస్లే మరణానంతరం అతని కుమారులైన జానోజి, ముధోజీ మధ్య వారసత్వపుతగాదాలు మొదలైనాయి. ఈ తగాదాలను పీష్వా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించినప్పటికీ వీరి మధ్య శాంతి సామరస్యాలు కుదరలేదు. పైన పేర్కొన్న సంఘటనలన్నీ మహారాష్ట్ర రాజ్య ప్రగతికి విఘాతంగాకలిగించాయి.

**15.4 ఆంగ్లేయులు - తులాజీ అంగ్రియా:**

మహారాష్ట్రలో తారాబాయి తిరుగుబాటు చేసినప్పుడుమహారాష్ట్ర నౌకాదళాధిపతి అయిన తులాజీ అంగ్రియా ఆమెకు సహాయం చేశాడు. తులాజీ నౌకాదళాన్ని ఎదిరించేందుకు పీష్వా ఆంగ్లేయులతో అంగీకారం కుదుర్చుకొని వారికి సాయపడి 1756లో విజయదుర్గాన్ని ఆక్రమించాడు. వీరి సమిష్టి సైన్యాలు తులాజీపై దాడిచేశాయి. ఆపై తులాజీ పీష్వాతో సంధికై సంప్రదింపులు జరిపాడు. ఆంగ్లేయులు దీన్ని నమ్మకద్రోహంగా భావించారు. ఈలోగా ఆంగ్లేయుల నౌకాదాడికి గురైన అంగ్రియా నౌకాదళం పూర్తిగా నాశనమైంది కోటను వశపర్చుకొన్న ఆంగ్లేయులు పీష్వా రక్షణలో గల తులాజీను తమకు అప్పగించాలని పీష్వాను కోరారు. కాని పీష్వా దీనికి నిరాకరించాడు. చివరకు పీష్వాతో శత్రుత్వం పెట్టుకొనడానికి ఇష్టపడని ఆంగ్లేయులు కోటను వదులుకున్నారు. తులాజీకి వ్యతిరేకంగా ఆంగ్లేయుల సహాయాన్ని అభ్యర్థించిన పీష్వాకు మున్ముందు ఇది వినాశకర చర్యగా పరిగణించింది. ఇది ఆంగ్లేయుల ప్రాబల్యాన్ని పొందటానికి మంచి అవకాశాన్నిచ్చింది.

**15.5 ఢిల్లీ గద్దె నిర్ణయంలో మహారాష్ట్రుల పాత్ర**

1748 లో మొగల్ చక్రవర్తి మహమ్మద్ షా తర్వాత రాజైన అహమ్మద్ షా అసమర్థుడు, బలహీనుడు. స్వార్థపరులైనఇతని సామంతులు, ఉద్యోగులుమొగలు సామ్రాజ్యాన్ని అస్థిరపరచడంతోపాటుసామ్రాజ్యంలోని దూరప్రాంతాలలోస్వాతంత్ర్యం ప్రకటించడంపరిపాటి అయ్యింది. దేశభక్తి, సామ్రాజ్యసంక్షేమం పట్ల ఈసామంతులకు శ్రద్ధలేదు. ఈకారణంగానే రోహిల్లాలు పఠాన్లు అహమ్మద్ షా అబ్దాలీని ఢిల్లీ సామ్రాజ్యంపై దండెత్తిరమ్మని ఆహ్వానించారు. వీరి అభీష్టానుసారం అబ్దాలీ 1752లో పంజాబుపై దాడి చేసి లాహోర్, ముల్తాన్‌లను ఆక్రమించాడు. ఢిల్లీ వజీర్ సఫదర్ జంగ్, 1754అక్టోబరు 17 లో మరణించగా అతని కుమారుడుఘజాఉద్దౌలా వజీరై 20 సంవత్సరాల పాటు ఢిల్లీ రాజకీయ చరిత్రలో ప్రముఖపాత్రను నిర్వహించాడు. సఫదర్ జంగ్ అసమర్థత, స్వార్థపరత్వం అతని వినాశనానికి దారితీసింది. 1754జులై 2వ తేదీన ఢిల్లీచక్రవర్తి అహమ్మద్ షాను హత్యకావించబడ్డాడు జహందర్ షా కడపటి కుమారుడుఅజీజ్ ఉద్దీన్ రెండో అలంగీరుగాపట్టాభిషక్తుడైనాడు ఇందుకు కారకుడైన ఘాజీ ఉద్దీన్మహారాష్ట్రుల సహాయంతో ఈ కార్యాన్ని నిర్వహించాడు మహారాష్ట్రులకు ఎంతో ధనాన్ని చెల్లించుకొన్నాడు. 55 సంవత్సరాల వయస్సు గల రెండవఅలంగీర్ అసమర్థుడు బలహీనుడు. ఘాజీ ఉద్దీన్ కూడా రాజకీయ చతురత, దూరదృష్టిలేనివాడు కావడం వలన ఇతని పరిపాలన కాలంలో ఢిల్లీ సామ్రాజ్యం అధోగతి పాలైంది.

**15.6 అహమ్మద్ షా అబ్దాలీ రెండో దండయాత్ర**

పంజాబ్ గవర్నరుమీర్ మన్నూ మరణించిన తరువాత అతని భార్య మొగలానీబేగం కుమారునితరుపున పాలనాబాధ్యతలను చేపట్టింది మొగల్ చక్రవర్తి నుండి అబ్దాలీనుండి తనకుమారునికి ఆమె వారసత్వపుహక్కును తెచ్చుకొన్నది. అయితే మొగల్ వజీరుఘాజీఉద్దీన్ మరొకరిని పంజాబు గవర్నరుగా నియమించాడు. ఇది

అహమ్మద్ షా అబ్దాలీకి కోపకారణమైంది. అబ్దాలీ పంపిన రాయబారులకు సరైన సమాధానం లభించలేదు. అందువల్ల 1757 సంవత్సరంలో అబ్దాలీ సింధునదిని దాటి సర్ హింద్ చేరుకొన్నాడు. ఆతరువాత ఢిల్లీ నగరాన్ని ఆక్రమించాడు. 1757జనవరి 21వ తేదీనకుత్బా అతని పేరిట చదవటం జరిగింది. ఢిల్లీలోదారుణమైన హత్యాకాండ జరిగింది. అహమ్మద్ షా అబ్దాలీ మధుర, బృందావన్, గోకుల్ ప్రాంతాల్లోని హిందూ దేవాలయాలను ధ్వంసం చేశాడు. ఈ విధ్వంసం, హత్యాకాండల తరువాత ఆలంఘీర్, ఘాజీఉద్దీన్ లను పునఃప్రతిష్టించి 12 కోట్ల విలువైన ధనరాశులతో అహమ్మద్ షా అబ్దాలీ తిరుగుముఖం పట్టాడు. పంజాబులో తన కుమారుడైన తైమూర్ షాను గవర్నరుగా నియమించి, సర్దార్ జహాన్ ఖాన్ ను అతనికి వజీర్ గా, రక్షకునిగా నియమించి అహమ్మద్ షా అబ్దాలీ స్వదేశానికి వెళ్ళాడు.

**15.7 తైమూర్ షాపై దాడి:**

ఘాజీఉద్దీన్ పంజాబును తిరిగి ఆక్రమించాలని నిశ్చయించాడు. దీనికోసం మహారాష్ట్రుల సహాయాన్ని కోరాడు. మహారాష్ట్రుల సేనాని రఘునాధరావు వెంటనే సహాయానికై బయలుదేరి తైమూరును తరిమివేసి మొత్తం పంజాబును ఆక్రమించాడు. ఈ ప్రాంతమందలి శిక్కులు, ముస్లింలు మహారాష్ట్రులను దురాక్రమణదారులుగా భావించి వారికి సహాయపడలేదు. ఇటువంటి భావనే1761లో మూడువ పానిపట్టు యుద్ధ సమయంలో కొనసాగినందున మహారాష్ట్రులకు ఎవరూ సహాయపడలేదు ఫలితంగామహారాష్ట్రులఘోరపరాజయాన్ని పొందవలసివచ్చింది.

**15.8 తైమూరుపై దాడి - అబ్దాలీ ప్రతిఘటన**

1759, ఆగష్టులో అహమ్మద్ షా అబ్దాలీ సింధూనదిని దాటి లాహోరును ఆక్రమించాడు. సాబాజీ సింధియా ఢిల్లీకి తిరోగమించాడు. ఢిల్లీలో వజీర్ ఘాజీఉద్దీన్ రెండో అలంఘీరును హత్య చేయించి, కామ్ భక్ష్మనుమణ్ణి, మూడో షాజహాన్ బిరుదంతో సింహాసనంపై ప్రతిష్టించాడు. అహమ్మద్ షా అబ్దాలీని ఎదిరించటానికి వచ్చిన సింధియా, హోల్కారులు కూడా ఓడిపోయారు. మహరాష్ట్రులను వ్యతిరేకించిన వారందరు అహమ్మద్ షా అబ్దాలీతో చేరారు. ఉత్తర భారతంలో తను సైనిక అపజయాలను తెలుసుకొన్నపీష్వావారికి సహాయానికి, ఒక పెద్ద సైన్యాన్ని సదాశివరావు మరియు తన కుమారుడైన విశ్వాసరావు నాయకత్వంలో పంపాడు. ఈ సైన్యంలోచాలా మంది పిండారీలు ఇతరులు చేరారు. రాజపుత్రులు, జాట్లు యుద్ధంలో పాల్గొనలేదు అబ్దాలీ సైన్యాలు పానిపట్టు వద్ద మోహరించాయి. సదాశివరావు ఢిల్లీని ఆక్రమించాడు. గెరిల్లా యుద్ధపద్ధతిని అనుసరించాలన్న మల్హార్ రావు హోల్కార్ సూచనలు సదాశివరావుఅంగీకరించలేదు. ఢిల్లీ ఆక్రమణ ఒక గొప్పవిజయంగాభావించిన సదాశివరావుకు గర్వం పెరిగింది. ఢిల్లీ చక్రవర్తి అతని వజీర్ షుజా ఉద్దౌలా కూడా మహారాష్ట్రులను వ్యతిరేకించారు. స్వమతస్తుడైన అహమ్మద్ షా అబ్దాలీనివారు సమర్ధించారు. ఇరుపక్షాల వారు కూడా యుద్ధానికి త్వరపడలేదు. కాని ఇరుపక్షాలకు అధిక సంఖ్యలో సైన్య కలదు. ఆ సైన్యాలను పోషించడం ఇరుపక్షాలకు కష్టమైంది. సదాశివరావు ముస్లింలను అబ్దాలీ నుండి విడదీయటానికి ఢిల్లీలో బహిరంగంగా ఏర్పాటు చేసిన సభలో 1760అక్టోబరు 10 తేదీన రెండోషా ఆలంను చక్రవర్తిగాను, అబ్దాలీ పక్షం చేరుకొన్న షుజాఉద్దౌలాను వజీరుగాను ప్రకటించాడు. కాని షుజా ఉద్దౌలా, అబ్దాలీ పక్షం వదలలేదు. అహమ్మద్ తన సైన్యం, సాధనా సంపత్తితో, ఫిరంగులతో నదిని దాటి పానిపట్టూ చేరాడు. 1760 నవంబరు నాటికి, ఆఫ్ఘన్, మహారాష్ట్ర సైన్యాలు పానిపట్టు వద్దతారసిల్లాయి

**15.9 మూడో పానిపట్టు యుద్ధం14, జనవరి 1761:**

అహమ్మద్ షా అబ్దాలీ పానిపట్టులో తన సైన్యం మొత్తాన్ని ఏకం చేశాడుసైన్యం యుద్ధ భూమి చేరగానే విస్తృతమైన ఏర్పాట్లు చేశాడు తనసైన్యానికి కావలసిన ఆహార తదితరసరఫరాలు దోఆబ్ ప్రాంతం నుంచి వచ్చేటట్లు ఏర్పాట్లు చేశాడు పానిపట్టు మైదానానికి చేరుకొన్న మహారాష్ట్రుల సైనిక శిబిరం చుట్టు తన సైనిక దళాలను మోహరించి వారికి కావల్సిన ఆహారపదార్థాలు, సైన్యానికి అవసరమైన ఇతరవస్తువులు లభించకుండా చేశాడు దక్కన్ నుంచి రాకపోకలు స్తంభింపచేశాడు. రెండు నెలలు మహారాష్ట్రులు అనేక బాధలు అనుభవించారు సరఫరాలు, సౌకర్యాలు లేక ఆకలి దప్పులచే నరకయాతనల ననుభవించారు. అహమ్మద్ షా అబ్దాలీకి అతని సైన్యానికి ఇలాంటి అసౌకర్యాలు లేవు. దోఆబ్ నుండి సరఫరాలు రావడం వలన అతని సైనికులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగలేదు. పానిపట్టు మైదానమంతా ముస్లింల సమాధులు దర్గాలు కలిగి ముస్లిం నగరంగా కనిపించేది. మహారాష్ట్రనాయకులు ఒకరి తర్వాత ఒకరు మరణించడం వల్ల వారిలో నిరాశనిస్పృహలు ప్రారంభమైనాయి. సదాశివరావు సంధికొరకు చేసిన చివరి యత్నం ఫలించలేదు. చిట్ట చివరకు ఆకలి బాధలకు తాళలేక మహారాష్ట్రులే యుద్ధాన్ని ప్రారంభించారు. తెగువ, సాహసాలతో, ఓపికతో, గెలుపో, మరణమో నిర్ణయించుకోవాలన్న లక్ష్యంతో వారు పురోగమించసాగారు. తొలిదశలో మహారాష్ట్రులదే పైచేయిగా వుండింది కానీ క్రమక్రమంగా యుద్ధంలో అలసి, క్షతగాత్రులై, ఆకలిచే బలహీనులై ఉన్న మహారాష్ట్రుల సైన్యంపై అబ్దాలీ అదనపు సైనికదళం దాడి జరిపి భీకర మారణకాండ సృష్టించాడు జనవరి 14మధ్యాహ్నం నుండి నాలుగు గంటల వరకు జరిగిన ఈ దారుణ మారణహోమంలో వేలాదిమంది మహారాష్ట్ర సైనికులు మరణించారు. విశ్వాసరావు తీవ్రంగా గాయపడ్డాడు ఈ వార్త విన్న సదాశివరావు మరి రెండు గంటల పాటు యుద్ధం చేసి క్షతగాత్రుడై మరణించాడు. దీంతో మహారాష్ట్రుల ప్రతిఘటన అంతరించింది వేలాది మంది మహారాష్ట్రసైనికులు మరణించారు. “There was not a home in Maharashtra that had not to mourn the loss of a member, and several houses their very heads, and entire generation of leaders was cut off at one stroke”. (Fall of the Mughal Empire, Sarkar, Vol II, p.257) అహమ్మద్ షా అబ్దాలీ విజేతగా ఢిల్లీ ప్రవేశించి ఢిల్లీ చక్రవర్తి రెండోషా ఆలంని తిరిగి సింహాసనంపై ప్రతిష్టించాడు. విశ్వాసరావు మృతదేహాన్ని చూసి అతని సౌందర్యాన్ని ప్రతివారు మెచ్చుకున్నారన్న వదంతి కలదు. షుజా ఉద్దౌలా కోరికపై అతనికి హిందూ మతరీత్యా దహన సంస్కారాలు చేయడం జరిగింది. పీష్వా కుటుంబ అంతఃకలహాల వల్ల, అనారోగ్యం వల్ల బాధపడుతూ పానిపట్ వార్తలు తెలియకపోవడం వల్ల విచారానికి గురైభిల్సా చేరుకొన్నాడు. ఈ విషాదవార్త భిల్సా వద్ద తెలిసిన తర్వాత పూనా చేరుకొన్నాడు. ఈ విషాదాన్ని వినాశనాన్ని భరించలేక పునాలో మరణించాడు. సదాశివరావు సాహసాన్ని, శౌర్యాన్ని అతని వీరమరణాన్ని యావత్ మహారాష్ట్ర దేశం కీర్తించింది యుద్ధరంగం నుంచి విధివశాత్తూ తప్పించుకొని వచ్చిన మహాదాజీ సింధియా, నానాపడ్నవీస్ లు మహారాష్ట్ర చేరుకొన్నారు. ఈ యుద్ధంలో సుమారు లక్షమంది మహారాష్ట్రులు మరణించారని అంచనా.

**15.10 పానిపట్టు యుద్ధఫలితాలు:**

1.మహారాష్ట్ర రాజ్య విస్తరణ వెనుకంజ వేసింది. హిందూ సామ్రాజ్య విస్తరణ కుంటుపడింది.

2.మహారాష్ట్ర కూటమి విచ్ఛిన్నమై సింధియా, హోల్కారు, భోంస్లే, గాయక్వాడ్ లు స్వతంత్రులైనారు.

3.ప్రసిద్ధనాయకులుమరణించగారఘునాధరావువంటికుత్సితులకుఅవకాశములభించింది.

4.మొగలుల బలం కూడా క్షీణించింది.

5.ఆంగ్ల సార్వభౌమత్వ స్థాపనకు ఈ పరాజయం తోడ్పడింది. ఈ యుద్ధం ఆంగ్లేయుల సామ్రాజ్యాధికారం పాతుకొనుటకు తగినవ్యవధి నిచ్చింది.

6.పానిపట్టు యుద్ధం వల్ల మహారాష్ట్రు ల ప్రతిభ చాలావరకు క్షీణించింది వారి ప్రతిష్ట నాశనమైంది. పది సంవత్సరాల వరకు వారు ఎలాంటి యుద్ధాలు తలపెట్టకపోవడం, వారికి కలిగిన నష్టాన్ని గురించి తెలుపుతుంది.

7.పంజాబును ఆఫ్ఘన్లకు, జాట్లకు వదలి మహారాష్ట్రులు కేవలం రాజస్థాన్ బుందేల్ ఖండ్ ప్రాంతాల్లో నే తమ అధికారాన్ని నిలుపుకొన్నారు.

8.భారతదేశపు ఇతర రాజులకు మహారాష్ట్రు ల స్నేహం లాభకారికాదని తెలిసిపోయింది

9.జదూనాధ్ సర్కార్ వ్రాసినట్లు గా, పానిపట్టు యుద్ధంలో మరణించిన విశ్వాసరావు సదాశివభావే, ఆ విషాద సంఘటన భరించలేని పీష్వా బాలాజీ మరణం కన్న, దురాశాపరుడైన రఘునాధ్ రావు కుట్ర మహారాష్ట్రకు తీరని నష్టాన్ని కలిగించిందని, రఘునాధ్ రావు ద్రోహం, పానిపట్టు ప్రమాదం కన్నా ఘోరమైందని తెలుస్తు న్నది

10.విజేత అహమ్మద్ షా అబ్దా లీ ఢిల్లీ సామ్రాజ్యానికి చక్రవర్తి కాలేకపోయాడు జీతాలు బకాయపడిన సైనికుల తిరుగుబాటు స్థితి భారతదేశమందలి ఉష్ణపరిస్థితులు ఎంతో అసౌకర్యం కల్గించాయి. వారు స్వదేశానికి వెళ్ళటానికి తహతహలాడారు. తన స్వదేశం, ఆఫ్ఘనిస్థాన్ ను, తాను జయించిన భారతదేశాలను ఏకంగా ఒకేసారి పాలించడం కష్టమని అహమ్మద్ షా అబ్దా లీ తెలుసుకొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్ లో అతని పరిస్థితి అనుకూలంగాలేదు. ఢిల్లీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కూడా అతని అభీష్టం కాదు.

11.అబ్దా లీ పంజాబ్లో మహారాష్ట్రు లదాడులు జరుగకుండా ఉండాలనే కోరాడు అందువల్ల మహారాష్ట్రు లతో మంతనాలు ప్రారంభించి 1763లో బాలాజీ వారసుడైన పీష్వా మాధవరావుతో సంధి చేసుకొన్నా డు.

12.ఢిల్లీలో రోహిల్లా నాయకుడు, నజీబ్ ఉద్దౌలాను తనకు ప్రతినిధిగా నిలిపి స్వదేశం చేరుకొన్నాడు.

13.వేల సంఖ్యలో మహారాష్ట్రు ల మరణం తర్వాత శిక్కులు, రాజపుత్రులు వారు తీసుకొన్న నిర్ణయం తప్పని, చరిత్ర వారి తప్పునుతెలుసుకొనేలా చేసింది.

14.పానిపట్టు సంఘటన జరిగిన 10 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్రులు తిరిగి తమ ప్రాబల్యాన్ని సంపాదించారు

**15.11 మహారాష్ట్రు ల పతనానికి కారణాలు**

1.పీష్వా బాలాజీ హిందూ తెగలతో సహకార, సమైక్యతల పట్ల శ్రద్ధ వహించలేదు.

2.మహారాష్ట్రు లలో ఐకమత్యము, దూరదృష్టిలేకపోయింది.

3.మహారాష్ట్రనాయకులు స్వార్ధబుద్ధి తో వ్యవహరించారు

4.పీష్వా బాలాజీ సామ్రాజ్యవాదం వల్ల రాజపుత్రులలోను మహారాష్ట్రు ల పట్ల ద్వేషము ప్రబలింది

5.పానిపట్టు వద్ద రాజపుత్రులు, సిక్కులు మహారాష్ట్రు లకు సాయము చేయలేదు

6.మహారాష్ట్రు ల విజృంభణకు కారణమైన గెరిల్లా యుద్ధా న్ని సదాశివరావు అనుసరించకపోయినందున సూజ్ మల్, హోల్కారు మొదలైన వారు యుద్ధభూమిని విడిచిపెట్టి పోయారు

7.మహారాష్ట్ర సైన్యాలకు విజయోత్సాహాన్ని కలుగజేసేవారు కరువైనారు.

8.అహమ్మద్ షా అబ్దా లీ యుద్ధ నిర్వహణలో ఆరితేరినవాడు

9.ఆఫ్ఘన్లు ఉపయోగించిన అశ్వికదళం, ఫిరంగి దళం ఉన్నత సాంకేతిక విలువలతో కూడుకొన్నది.

10.అబ్దా లీ సైన్యము సాటిలేని అధిక ఆయుధ సామగ్రితో కూడుకున్నది.

11.పంజాబ్ వరకు సరిహద్దులు విస్తరించిన ప్రాంతమందు కీలకస్థావరాల్లో సుశిక్షిత సైన్యాన్ని నిలపకపోవడం సైనికంగా ఒక పెద్ద లోపంగా చెప్పవచ్చు. మహారాష్ట్రసేనాధిపతి హోల్కార్ యుక్తి యుక్తంగా వ్యవహరించిన నజీబ్ ఖాన్ ను తన వైపుకు చేర్చుకోలేకపోయాడు.

12.ఉత్తరభారతంలో పాలనావ్యవహారాలు పీష్వా తాను స్వయంగా చూడక, సేనానులకు వదలివేయడం వల్ల, మహారాష్ట్రులు దౌత్యనీతి బలహీనపడింది మహారాష్ట్రులు కూడా మొగలులవలే తమసైన్యంలో, స్త్రీలు పరివారంతో యుద్ధానికి రావడం వల్ల సైన్యంలో పోరాడే వారికంటే ఇతరుల సంఖ్యా బలం పెరిగి, సైన్యం యొక్క గమనవేగం తగ్గింది

13.పానిపట్టు మైదానం చేరగానే యుద్ధాన్ని ప్రారంభించకపోవడం వల్ల అబ్దాలీకి తన బలాన్ని పెంచుకొనే అవకాశం కలిగించింది.

14.పీష్వా సైన్యంలో చేసిన మార్పులు కూడా వారి పతనానికి తోడ్పడ్డాయి సైన్యం విషయంలో ఎటువంటి భేదం లేకుండా అందరిని చేర్చుకోవడం వల్ల దాని స్వరూపం మారింది. క్రమశిక్షణ తగ్గింది

15.హిందూ పద్ పాదుషాహీ లాంటి ఆదర్శాలను వదలి, హిందూ రాజ్యాలతో యుద్ధానికి దిగటం మహమ్మదీయులనే గాక హిందువులను కూడా కొల్లగొట్టడం వల్ల వీరి ప్రతిష్ట దిగజారిపోయి, పానిపట్టు యుద్ధంలో మహారాష్ట్రుల పతనానికి కారణాలైనాయి ఈ విధంగా పైన చెప్పబడిన అనేక కారణాలు మహారాష్ట్రుల రాజ్య పతనానికి దారితీశాయి.

**15.12 మహారాష్ట్రుల పరిపాలనా పద్ధతి**

మహారాష్ట్రులు నిర్మించిన పరిపాలనావ్యవస్థ స్వరూపస్వభావాలను నిర్దిష్టంగా చరిత్రకారులెవ్వరు వర్ణించలేకపోయారు. దీని బలహీనత, ఈ వ్యవస్థ నిలవకపోవడం వల్ల తెలుస్తుంది కానీ శివాజీ ప్రవేశపెట్టిన సంస్కరణలు కొద్ది మార్పులతో పీష్వాల కాలంలో నిలిచి ఉండటం మహారాష్ట్రుల పరిపాలనా విధాన ప్రాముఖ్యాన్ని తెలుపుతుంది. పరిపాలనలో మహారాష్ట్రుల పద్ధతులు హిందు ముస్లిం పద్ధతుల సమ్మేళనంగా ఉన్నాయి. మహారాష్ట్రులు స్థాపించింది జాతీయ ప్రభుత్వం అనవచ్చును హిందూ ధర్మ సూత్రాలు న్యాయశాస్త్రాలను ప్రధానంగా స్వీకరించి, అప్పటి బహుళ వ్యాప్తిలో ఉన్న మొఘుల్ పద్ధతులను వాటికి జోడించడం ద్వారా ఒక వినూత్న పద్ధతిని ప్రవేశపెట్టారు ముఖ్యంగా అరబిక్ పర్షియన్ పదాలను ప్రభుత్వ నిర్వహణ విధానంలో ప్రవేశపెట్టారు ఈ పదాలను జాతీయం చేయడానికి, సమాన సంస్కృత పదాలను తయారు చేయడానికి రఘునాధ పంత్, హనుమంత దుంచి, రాజలక్షన్ వ్యాస్ లనే సుప్రసిద్ధ పండితులను నియమించారు. వారి ద్వారా "రాజ్య వ్యవహారకోశం" అనే గ్రంథాన్ని తయారు చేశారు.మహారాష్ట్రుల ఆశయం హిందు ధర్మరక్షణే అయినప్పటికీ ప్రభుత్వాన్ని మత సహితం చేయలేదు. మహారాష్ట్రులది వంశపారంపర్య నిరంకుశ రాచరికమే అయినప్పటికీ ఛత్రపతికి సలహా ఇవ్వడానికి ఎనిమిది మంది మంత్రులను నియమించారు. వీరిని అష్ట ప్రధానులు అన్నారు. గ్రామ పరిపాలనా వ్యవహారాలు గ్రామపంచాయితీలకే అప్పగించారు. వారి పరిపాలనలో ప్రభుత్వపరంగా ఎటువంటి జోక్యం ఉండేదిగాదు. ప్రజాసంక్షేమమే తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యంగా భావించారు. అందువల్ల, మహారాష్ట్రులరాజ్యం వంశపారంపర్య నిరంకుశ రాజరికమే అయినప్పటికీ 'ప్రాజ్ఞ నిరంకుశత్వం'అని అనవచ్చును. కాని భూసామ్యాన్ని రద్దు చేసి ఏకరీతి పాలనను ప్రవేశపెట్టి రైతులకు నోటిమాట ద్వారా, భూములను కేటాయించడం వల్ల, మహారాష్ట్రులది కేంద్రీకృత ప్రభుత్వమనవచ్చును సమకాలీన మొగలుల మన్సబ్దారీ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతల స్థాపనకుసామ్రాజ్య రక్షణకు, సైనిక బలం

అవసరం అని భావించడం వల్ల ఆదాయాన్ని ఆధారంగా చేయక, సైనిక పరంగానే సామ్రాజ్యాన్ని పాలనావిభాగాలుగా ఏర్పాటు చేశారు. అందువల్ల మహారాష్ట్రుల ప్రభుత్వాన్ని సైనిక ప్రభుత్వమని కూడా అనవచ్చు

**15.13 అష్టసూత్రాలు:**

మహారాష్ట్రులు పాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయడం, ప్రజాశ్రేయస్సును సాధించడం ముఖ్యసూత్రాలుగా భావించారు. అందుకోసమే మహారాష్ట్రులు తమ పరిపాలనలో ఎనిమిది ముఖ్య సూత్రాలను పాటించారు. అవి:

1.సామ్రాజ్య సంరక్షణ కోసం నిపుణులైన సైనికులతో కూడిన బలమైన కోటలు ఉండాలి.

2.ఉద్యోగులకు భూములకు బదులు, నెలజీతాలు ఇవ్వాలి.

3.ఉద్యోగులకు వంశపారంపర్య హక్కులను బట్టి గాకుండ శక్తి సామర్ధ్యాలు నిపుణతను బట్టి ఇవ్వాలి.

4.జమీందార్లు, భూస్వాముల వంటి మధ్యవర్తులను తొలగించి ప్రభుత్వం తన ఉద్యోగుల ద్వారా, నేరుగా పన్నులు వసూలు చేయాలి.

5.భూమిశిస్తు వసూలు చేసే హక్కును వేలం వేసే పద్ధతి రద్దు చేయాలి

6.ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహించడానికి, వేర్వేరు విభాగాలను ఏర్పాటు చేయటం.

7.జాతి, మత భేదాలు పాటించకూడదు.

8.ఆదాయవ్యయాలను క్రమపరచాలి. ఆదాయానికి మించిన వ్యయం ఉండకుండా, ఆదాయ వ్యయపట్టికలను సవరించాలి.

**15.14 కేంద్ర ప్రభుత్వం:**

పరిపాలనా వ్యవస్థలో కేంద్రప్రభుత్వం మహోన్నతమైనది. చక్రవర్తి సర్వాధికారి. అతని ఆజ్ఞలకు తిరుగులేదు. తన అధికారాన్ని ప్రకటిస్తూ పట్టాభిషేక సమయంలో చక్రవర్తి అనేక బిరుదులు స్వీకరిస్తాడు ఈ బిరుదులు అతని ఔన్నత్యాన్ని తెలుపుతాయి. క్షత్రియ కుల వతంస, సింహాసనాధీశ్వర,మహారాజ, ఛత్రపతి, శకకర్త అనే బిరుదులనుమహారాష్ట్ర చక్రవర్తులు స్వీకరించారు. మహారాష్ట్రులు రాజశకమనే ఒక నూతన శకాన్ని ఆరంభించారు. మహారాష్ట్రులు వంశపారంపర్య నిరంకుశ రాచరికాన్ని, కేంద్రీకృత, సైనిక ప్రాముఖ్యమైన పాలనను ప్రవేశపెట్టనప్పటికీ, ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా భావించడం వల్ల వీరి పాలన ప్రాజ్ఞనిరంకుశత్వంగా సంతరించింది. మహారాష్ట్రుల ప్రభుత్వంలో ఎనిమిది మంది ప్రధానులుండేవారు సాధారణ పరిపాలనా వ్యవహారాలన్నీ వీరే నిర్వహించేవారు. అయినప్పటికీ తుది నిర్ణయాధికారం ఛత్రపతికే ఉండేది. వీరు ఛత్రపతికి సలహాదారులుగా వ్యవహరించేవారు. హిందూ ధర్మశాస్త్రాన్ననుసరించి ఈ అష్టప్రధానుల వ్యవస్థ ఏర్పరచడం జరిగింది. ఈ అష్ట ప్రధానులలో ముఖ్యబాధ్యత పీష్వాదే.

**15.15 అష్టప్రధానులు వారి విధులు:**

1.**పీష్వా:** ఇతను ప్రధానమంత్రి. మంత్రులందరిపై ఇతనికి పర్యవేక్షణాధికారం ఉంటుంది. రాజకీయ పరిపాలనా వ్యవహారాల్లో, ఛత్రపతితోబాటు పరిశీలన, నిర్వహణ మొదలైన పనులు నిర్వహించేవాడు. పీష్వా చక్రవర్తికి విశ్వాసపాత్రుడై ఉండేవాడు.

2.**అమాత్యుడు**: ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే మంత్రి అమాత్యుడు. ఆదాయ వ్యయాల పట్టికలను తయారు చేయడం, జమాఖర్చుల తనిఖీలు చేయటం ఈతని ముఖ్యవిధులు.

3.**మంత్రి**: మంత్రి స్వదేశీ వ్యవహారాల శాఖను నిర్వహిస్తాడు ప్రభుత్వ ఆజ్ఞలను, ఆదేశాలు, ఛత్రపతి కార్యక్రమాలను లిఖిత పూర్వంగా రాసి భద్రపర్చడం ఇతని ముఖ్యవిధులు.

4.**సచివుడు**: ఆంతరంగిక వ్యవహారాల మంత్రిసే సచివుడంటారు. ఛత్రపతి రాజ్యంలోని మహల్, పరగణా, అనే పాలనా విభాగాల జమా ఖర్చులు, వాటికి సంబంధించిన లెక్కలు తనిఖీ చేయడం, చక్రవర్తి తరపున జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు నడపడం, రాజముద్రిక వేయడం ఇతని ముఖ్యవిధులు.

5.**సుమంత్**: సుమంత్ విదేశీ వ్యవహారాల మంత్రి. విదేశీ సంబంధాలను నిర్వహించడం, సంప్రదింపులు, రాయబారాలు జరపడం, ఇతర దేశాలతో సంబంధ బాంధవ్యాలు నిర్వహించడం ఇతని ముఖ్యవిధులు.

6.**సేనాపతి**: మహారాష్ట్రుల మొత్తం సైన్యానికి ఇతను అధిపతి. ఇతను సైనిక వ్యవహారాలు నిర్వహించే మంత్రి, సేనలను సమీకరించటం, చిన్న తరగతి సేనానులను పర్యవేక్షించడం, యుద్ధసమయంలో సైనిక గమనాన్ని నిర్ణయించడం, సైనికులలో క్రమశిక్షణ నేర్పడం ఇతని విధులు.

7.**పండితరావు (దానాధ్యక్షుడు)**: మతపరమైన వ్యవహారాలు ఈతని ఆధీనంలో వుంటాయి. దాన ధర్మాలు, విద్యా పోషణ, ధార్మిక సంస్థల నిర్వహణలను పర్యవేక్షించేవాడు. దేవాలయాలకు ఇచ్చే దానధర్మాల పర్యవేక్షణ, గోబ్రాహ్మణ రక్షణ మత సూత్రాల ఆచరణ, రాజగృహాలలో జరిగే శుభకార్యక్రమాలు ముహూర్తాలు నిర్ణయించుట నీతి నియమాలు కాపాడటం ఇతని విధులు.

8.**న్యాయాధీశ్**: న్యాయశాఖను నిర్వహించే మంత్రి న్యాయాధీశ్. న్యాయపరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు ఇతను చూస్తాడు. చక్రవర్తి తర్వాత ఇతనికి ఉన్నత న్యాయాధికారాలు ఉండేవి.

**స్థానిక పాలన: .**

మహారాష్ట్రులు తమ రాజ్యాన్ని నాలుగు రాష్ట్రాలుగా విభజించారు. మహారాష్ట్ర మొత్తం మూడు రాష్ట్రాలుకాగా, నాలుగవ రాష్ట్రంకర్ణాటకం.అది వారి అధీనంలో ఉన్నన్ని రోజులు నాలుగవ రాష్ట్రంగా పాలించారు. ప్రతి రాష్ట్రంలోను రాజప్రతినిధి ఉండేవాడు. ఇతడు ఛత్రపతి నియమించిన ఉద్యోగి. ఈ పదవి వారసత్వాధికారము కాదు. ప్రతి రాష్ట్రాన్ని కొన్ని 'ప్రాంత్' లు గా విభజించినారు. ప్రాంత్ ను పరగణాలుగాను, పరగణాలు 'తరఫ్'లుగాను విభజించినారు. తరఫ్ అధికారి 'హవల్దారి: ప్రాంతంపై అధికారి 'ముఖ్యదేశాధికారి'; కొన్ని గ్రామాలు కలసి తరఫ్ గా ఏర్పడేది. పటేల్, కులకరిణి అనేవారు గ్రామాధికారులు. గ్రామాధికారులు మాత్రమేవంశపరంపరగా వచ్చే ఉద్యోగులు. ఈ విధంగా, వైవిధ్యంతో రాష్ట్రానికి మొదటి అధికారి వారసత్వము లేకుండా, క్రింది అధికారైన గ్రామధికారి వారసత్వంతో పరిపాలించారు.

**15.16సమీక్ష:**

మహారాష్ట్రుల పతనానికి కారణాలు మహారాష్ట్రుల పరిపాలనా పద్ధతిని ఈ పాఠంలో వివరించబడింది.

**15.17 నమూనా ప్రశ్నలు:**

1) మహారాష్ట్రుల రాజ్య పతనానికి కారణములు తెలుపుము

2) మహారాష్ట్రుల పరిపాలనా పద్ధతిని వివరింపుము.

**15.18 చదువదగిన గ్రంథాలు:**


1. S.R. Sharma:The Mughal Empire in India.
2. A.L. Srivastava:Mughal Empire.
3. Edwards &Garrat:The Mughal Rule in India.
4. Eswari Prasad:Medieval India.
5. S.R. Sharma:Mughal Administration.
6. J.N. Sarkar:Mughal Administration.
7. G.S. Sardesai:New History of Marathas.
8. S. N. Sen:The Military System of the Marathas.
9. S. N. Sen:The Administrative System of Marathas.
10. R.V. Nadkarni:The Rise and Fall of the Maratha Power.
11. S.R. Sharma:The Crescent in India.


**డా. కొండా శ్రీనివాసులు**

**పాఠం -16**

# మొగల్ పరిపాలనా వ్యవస్థ

**16.0 లక్ష్యం:**

మొగల్ పరిపాలన ముఖ్య లక్షణాలు, కేంద్ర ప్రభుత్వ పాలన, ప్రాంతీయ పాలన, రెవెన్యూ విధానం, మన్సబ్ దారి విధానం, న్యాయ వ్యవస్థ, మొదలగు విషయాల గురించి తెలియజేయడమే ఈపాఠం లక్ష్యం.

**విషయక్రమం:**

16.1 పరిచయం

16.2 ఆధారాలు

16.3 మొగల్ ప్రభుత్వ స్వరూపస్వభావాలు

16.4 కేంద్ర ప్రభుత్వము

16.4.1 చక్రవర్తి

16.4.2 మంత్రి సభ

16.4.3 ఉద్యోగల కార్యాలయం

16.4.4 కేంద్ర పాలనలో లోపాలు

16.5 రాష్ట్ర ప్రభుత్వము

16.6 సర్కార్

16.7 పరగణా

16.8 గ్రామపాలన

16.9 పట్టణ పాలన

16.10 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలు

16.11 రెవెన్యూ విధానం:

16.11.1 పరిచయం

16.11.2 అక్బర్ రాజ్యానికి వచ్చేనాటికి భూమిశిస్తు విధానం

16.11.3 అక్బర్ రాజ్యానికి వచ్చిన తరువాత భూమి శిస్తు విధానం

16.11.4 అక్బర్ భూమిశిస్తు విధాన ప్రధాన సూత్రాలు

16.11.5 జప్తి లేదా బందోబస్తు పద్ధతి

16.11.6 దహ్ సాలా పద్ధతి

16.11.6.1 భూమికొలత

16.11.6.2 భూమి వర్గీకరణ

16.11.6.3 శిస్తు నిర్ణయ పద్ధతి

16.11.6.4 దస్తూర్

16.11.6.5 సంవత్సర శిస్తు నిర్ణయం

16.11.6.6 పట్టా, కబూలియత్

16.11.6.7 దహ్ సాలా పద్ధతి అమలు

16.11.6.8 రెవెన్యూ ఉద్యోగుల విధులు

16.11.6.9 పన్నుల వసూలు నిబంధనలు

16.11.6.10 కోశాగారా ధాన్యాగారాలు

16.11.6.11 విశిష్టత

16.11.6.12 సారాంశం

16.12 మొగల్ సైనిక వ్యవస్థ-మన్సబ్ దారీ విధానం.

16.12.1 పరిచయం

16.12.2 మొగల్ సైనిక విధాన అవతరణ, పరిణామం

16.12.3 మొగల్ సైనిక విభాగాలు.

16.12.4 మనసబ్ దారీ వ్యవస్థ

16.12.4.1 పరిచయం

16.12.4.2 స్వరూప స్వభావలు

16.12.4.3 జాత్, సవారీ విధానం

16.12.4.4 సేనల సమీకరణ నిబంధనలు

16.12.4.5 దాగ్, చిరాహ్ పద్ధతి.

16.12.4.6 లాభనష్టాలు

16.12.4.7 సారాంశం

16.13 న్యాయ వ్యవస్థ

16.14 సారాంశం

16.15 నమూనా ప్రశ్నలు

16.16 చదువదగిన గ్రంథాలు

**16.1పరిచయం:**

మొగల్ చక్రవర్తులలో మూడవవాడైన అక్బర్ మొగల్ పరిపాలనా విధానాన్ని రూపొందించాడు మొగల్ రాజ్యస్థాపకుడైన బాబర్ తన కాలమంతా భారతదేశంలో యుద్ధాలలో గడిపాడు అందువల్ల అతనికి ఒక పాలనా విధానాన్ని ఏర్పరచే అవకాశం లేకపోయింది. బాబర్ తరువాత మొగల్ సింహాసనం అధిష్టించిన హుమాయూన్ తన పాలనా కాలంలో అనేక ఒడుదుడుకులెదుర్కొన్నాడు. అందుచేత తన తండ్రి ద్వారా పొందిన రాజ్యంలో ఒక పాలనా విధానాన్ని ఏర్పరచడానికి వీలుకాలేదు. హుమాయూన్ మరణానంతరం అధికారానికి వచ్చిన అక్బర్ సుధీర్ఘంగా, జయప్రదంగా సుస్థిరంగా పాలన సాగించాడు. అందువల్ల అతనికి మొగల్ సామ్రాజ్యానికి ఒక పరిపాలనా విధానాన్ని రూపొందించే అవకాశం లభించింది. అక్బర్ రూపొందించిన పాలనావిధానం "సంపూర్ణమయింది, జాతీయమయింది, విస్తృతమైన ఆధారం కలది, జనరంజకమైంది, ఆధునికమయింది". అక్బర్ పరిపాలనా విధానం

కొన్ని విదేశీ అంశాలతో కూడిందవడం వల్ల,దానిని "భారతీయ సమాజంలో ఏర్పరచుకొన్న పర్షియా, అరేబియా విధానం" అని జె.ఎన్.సర్కార్ వర్ణించాడు.

ఢిల్లీ సల్తనత్ (1206-1526) పరిపాలనా విధానం కంటే మొగల్ పరిపాలనా విధానం చాలా మెరుగైంది. మొగలుల కార్యకలాపాలు శాంతి భద్రతల రక్షణకు, పన్నువసూళ్లకు మాత్రమే పరిమితమైనవికావు. అక్బర్ నిర్మించిన "సంస్కృతీ రాజ్య" అవసరాలకు తగినట్లు మొగల్ పాలనావిధానం రూపొందించబడింది వ్యాపారం, పరిశ్రమలు, నాణేలు, రహదారులు, వైద్యశాలలు, కళలు, విద్యాసారస్వతాలు మొదలైన విషయాలతో దానికి సంబంధముండేది.

అక్బర్ తరువాత మొగల్ సింహాసనమధిష్టించిన చక్రవర్తులందరూ అక్బర్ రూపొందించిన పరిపాలనా విధానాన్నే కొనసాగించారు. జహంగీర్, షాజహానులు ఈ విధానాన్నే కొనసాగించారు. కాని పరిపాలనా సిబ్బందిలో కొద్దిమార్పులు చేశారు. ఔరంగజేబు కాలంలో కూడా పాలనా యంత్రాంగంలో పెద్ద మార్పులేమీలేవు.

అక్బర్ విశిష్టమైన పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టి దాన్ని స్థిరంగా నిలబెట్టాడు "మొగలుల కాలంలో ముస్లిం పాలనలో పరిపాలనా దక్షత తొలిసారిగా మహోన్నత స్థాయినందుకొన్నది" అని ఈశ్వరీప్రసాద్ వర్ణించాడు. లౌకిక, సైనిక, రెవెన్యూ విధానాలలో అక్బర్ చేసిన సంస్కరణలే అతని సామర్థ్యానికి సాక్ష్యం. కాని ఇక్కడ ఒక విషయం మరువకూడదు. ఈ సంస్కరణలన్నీ చాలావరకు అక్బర్ కంటే ముందే షేర్షా ప్రవేశపెట్టాడు అక్బరుకు పేరు తెచ్చిపెట్టిన అతని భూమిశిస్తు విధానం షేర్షా భూమిశిస్తు విధానానికి నకలు అలాగే అక్బర్ సైనిక పాలనా విధానం కూడా. ఎన్నో విషయాలలో షేర్షా విధానాన్ని అనుసరించి ప్రవేశపెట్టబడినవే. "తన రాజకీయ సంస్కరణల ద్వారా, మతసహన విధానం ద్వారా షేర్షా అసంకల్పితంగా అక్బర్ ఘనతకు పునాదులు వేశాడు" అని ఈశ్వరీ ప్రసాదు అంటాడు.

**16.2. ఆధారాలు:**

అబుల్ ఫజల్ వ్రాసిన అయినీ అక్బరీ, అబ్దుల్ హమీద్ లాహోరీ వ్రాసిన పాదుషానామా, నిజాముద్దీన్ వ్రాసిన తబాత్-ఏ-అక్బరీ, బదౌనీ వ్రాసిన ముంతఖబుల్ తవారిఖ్, ముతామీద్ ఖాన్ వ్రాసిన ఇక్బాల్ నామా జహంగీరీ, మొగల్ పాలకుల రాజాజ్ఞలు, అధికార పత్రాలు, ఆంగ్ల పాలకుల అధికార పత్రాలు, సర్ థామస్ రో, బెర్నియర్, హాకిన్స్, మనోచి, టెర్రి వంటి విదేశీయుల రచనలు మొగల్ పరిపాలన పద్ధతుల గూర్చి అనేక వివరాలు తెలియజేస్తున్నాయి

**16.3. మొగల్ ప్రభుత్వ స్వరూప స్వభావాలు:**

స్వరూపాన్ని బట్టి మొగల్ పాలనా పద్ధతిని దేశీయమని కొందరు, విదేశీయమని మరికొందరు పేర్కొన్నారు. మొగల్ పాలనా పద్ధతి భారతీయ, భారతీయేతర పద్ధతులు కలసిన సంకీర్ణపద్ధతని ఇంకా కొందరు వర్ణించారు. మొగల్ పాలనాపద్ధతి అనుకరణయేనని కొందరు, సృజనాత్మకమని మరికొందరు వ్రాసారు. స్వభావాన్ని బట్టి మొగల్ పాలనాధికారాన్ని అనేక రకాలుగా చెప్పవచ్చు (1) చక్రవర్తి సర్వాధికారి కాబట్టి కేంద్రీకృత నిరంకుశత్వమని (2) ప్రజాహితమే పరమావధిగా కలది కాబట్టి ప్రాజ్ఞ నిరంకుశత్వమని (3) నిర్దిష్టమయిన అధికారక్రమం కలది కాబట్టి ఉద్యోగస్వామ్యమని (4) అది కేవలం సైనిక ప్రభుత్వమని (5) పర్షియా-అరబ్బీ పద్ధతి అని రకరకాలుగా చరిత్రకారులు మొగల్ పాలనాధికారాన్ని గూర్చి వర్ణించారు

మొగల్ పాలనా పద్ధతిపై కూలంకషంగా పరిశోధన చేసిన ప్రముఖ మొగల్ చరిత్రకారుడుజె.ఎన్.సర్కార్ "మొగల్ పాలనాపద్ధతి భారతీయ వాతావరణంలో నాటుకొనిపోయిన పర్షియా-అరబ్బీ పద్ధతి" అని వివరించాడు. ఇస్లాం మతాన్ని నాలుగువైపులా వ్యాప్తిచేసిన ముస్లింలు గ్రీకువారితోపర్షియా వారితో సాంస్కృతికంగా కలిసిపోయారు. ఈ మిశ్రమంలో పర్షియా నాగరికత పాలు ఎక్కువ కావడం వల్ల దీనిని పర్షియా-అరబ్బీ పద్ధతి అన్నాడు.

సమకాలిక యుగంలో ఆచరణలో ప్రసిద్ధంగా ఉన్న పర్షియా-అరబ్బీ పద్ధతి ఒక్కటే గాక 16వ శతాబ్దంలో సార్వదేశికమయిన మార్పులలో హేతువాద యుగచ్ఛాయలు కూడా ఉన్నాయి. తత్ఫలితంగా ఏర్పడ్డ ప్రాజ్ఞనిరంకుశత్వం రాచరికంలో దైవాంశ సంభూత తత్వం మొదలయినవి కూడా మొగలులను ప్రభావితం చేశాయి. మొగల్ పాలనా పద్ధతి మూడు సిద్ధాంతాలపై స్థాపితమయి ఉన్నది అవి (1) ఆజ్ఞత్వము (2) భూస్వామ్యము (3) ఉద్యోగస్వామ్యము. వీటిలో చక్రవర్తి సర్వాధికారి అయినా మిగిలిన రెండు తరగతుల వారు కూడా ప్రముఖపాత్ర వహించారు. అంతేగాక చక్రవర్తుల తల్లులు భార్యలు, సోదరీమణులు పాలనా యంత్రాంగంపై తమదైన కొంత ప్రభావాన్ని చూపారు. అక్బర్ పాలనలో హమిదా, మహం అనగాసలీమాబేగం, జహంగీర్ పాలనలో నూర్జహాన్, షాజహాన్ పాలనలో జహనారా, ఔరంగజేబు పాలనలో జీనత్ ఉన్నిసా పాలనాపరమైన విషయాల్లో ఎక్కువగా జోక్యం చేసుకొనేవారు. రాజాస్థానానికి, రాజకుటుంబానికి స్నేహితులుగా ఉన్న కొంతమంది కూడా రాజ్యపాలనా విధానాలను బాగా ప్రభావితం చేశారు. వజీర్, వకీల్ వంటి పదవులు లేకున్నా అక్బర్ ఆస్థానంలో అబుల్ ఫజల్ రాజ్యవిధానాలను ప్రభావితం చేశాడు.

**16.4. కేంద్ర ప్రభుత్వము:**

కేంద్రప్రభుత్వ స్వరూప నిర్మాణంవిషయంలో అక్బర్ పాలనలో ప్రధానమైనమార్పులు అనేకం చోటుచేసుకొన్నాయి. అనేకరంగాల్లో అక్బరుకు షేర్షా మార్గదర్శకుడయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ నిర్మాణ విషయంలో షేర్షా నుంచి అక్బర్ గ్రహించింది స్వల్పమే ఢిల్లీ, టర్కీ, పర్షియా సుల్తానుల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భారత పరిస్థితులకు అనుగుణంగా అక్బర్ కేంద్రపాలనా వ్యవస్థను రూపొందించాడు

**16.4.1. చక్రవర్తి:**

మొగల్ చక్రవర్తిని దైవాంశ సంభూతుడిగా విశ్వసించేవారు అందుచేత అనేక ప్రత్యేకహక్కులను అనుభవించేవాడు. ఝరోఖా-ఇ-దర్శన్, చౌకి-తస్లీంచౌకీ, మొహర్ పంజా, బిరుదులు ప్రధానం, నఖరా, అవయవ ఖండనాధికారము, ఏనుగు పందేలు చూడడం, తులాపురుషదానం అనేవి ప్రత్యేక హక్కులు. ఝరోఖా-ఇ-దర్శన్ అంటే ఆగ్రా కోటలో తూర్పుదిశలో ఉన్న ఒక బాల్కనీ నుంచి ప్రజలకు దర్శనం ఇవ్వడం. ప్రజల విన్నపాలు స్వయంగా వినేవాడు. ప్రజలు రాజదర్శనాన్ని దైవదర్శనంగా భావించేవారు. చౌకి-తస్లీంచౌకీ ఆచారం ప్రకారం సామ్రాజ్యంలోని నవాబులు, ఉన్నతోద్యోగులు రాజభవనానికి రాత్రులందు కాపలా కాయాలి. ఈ ఆచారం రాజపదవికి ఔన్నత్యాన్ని కల్గించింది. మొహర్ పంజా అనే ఆచారం ప్రకారం చక్రవర్తి తన కుడిచేతి హస్తాన్ని పసుపు రంగుతో - అది కాగితంపై అచ్చువేసి శరణాగతులైన శత్రువులకు స్నేహచిహ్నంగా ప్రసాదించేవాడు. ఇది రాజపుత్రుల ఆచారం. ఈ పద్ధతిని అక్బర్ ప్రత్యేకాచారంగా ప్రకటించాడు. రాజురాకను తెలియజేయడానికి మోగించేది నఖరా.

రాజరికమంటే మల్లెల మంచం కాదని అది ముళ్ళపందిరి వంటిదని, చక్రవర్తి కఠోరనియమాలకు బద్ధుడయి ఉండవలెనని మొగలులు విశ్వసించారు. చక్రవర్తి ప్రతిరోజు తెల్లవారుజామునే లేచి ఝరోఖా-ఇ-దర్శన్ ఇచ్చి సైనిక

శిక్షణను పరిశీలించి న్యాయపాలన చేసి, దివాన్-ఇ-ఆమ్ చేరి వ్యవహారాలు సరిదిద్ది, దివాన్-ఇ-ఖాస్లో విదేశ రాయబారులను, ఉన్నతోద్యోగులను పరామర్శించేవాడు. మళ్ళీ మధ్యాహ్నం దివాన్-ఇ- ఆమ్ లో వ్యవహారాలు తనిఖీచేసి సాయంత్రం సంగీత సాహిత్య గోష్ఠులు జరిపేవారు రాత్రి భోజనానంతరంకూడా చక్రవర్తి ముఖ్యవిషయాలను గురించి మంత్రులతో ముచ్చటించేవాడు.

**16.4.2 మంత్రిసభః**

చక్రవర్తి సర్వాధికారి అయినా పాలనా సౌకర్యం కోసం, అతనికి సలహా ఇవ్వటం కోసం పాలనావిషయాలను అనేక భాగాలుగా చేసి వాటికి మంత్రులను నియమించినారు. ఇస్లాం మతసంప్రదాయం ప్రకారం వీరి సంఖ్య నలుగురికే పరిమితమయినా అక్బర్ కాలంలో తొమ్మిదివరకు పెరిగింది. చక్రవర్తి దక్షతకలవారిని మంత్రులుగా నియమించేవాడు. వీరిని తొలగించే అధికారం కూడా చక్రవర్తికి గలదు. మంత్రులందరిలో ముఖ్యుడు దివాన్. మంత్రిసభ చక్రవర్తికి ఉద్యోగస్థుల కార్యాలయానికి మధ్య వంతెన వంటిది.

**16.4.2.1 వకీల్:**

వకీల్ అంటే ప్రతినిధి అని అర్థం. ఇతడు రాజు పేరుమీద, రాజు తరుపున అన్ని అధికారాలు చెలాయించేవాడు. రాజ్యాంగపరంగా ఇతని స్థాయి ఇతరమంత్రులకన్నా ఎక్కువ. ఇతరమంత్రుల పనితీరును పర్యవేక్షించి వారిని తన అదుపులో ఉంచుకొనే అధికారం ఇతనికుండేది. అక్బర్ మొదటి వకీల్ అయిన బైరాంఖాన్ తిరుగులేని అధికారం చెలాయించాడు. మునిమా ఖాన్ ఈ పదవిలోకి వచ్చేనాటికి వకీల్ పదవికి పూర్వవైభవం సిద్ధాంత రీత్యా ఉంది కాని ఆచరణలో లేదు. ఆచరణలో వజీర్ లేదా దివాన్ వకీలుకు ప్రత్యర్థిగా నిలిచాడు.

**16.4.2.2 దివాన్:**

ఇతనిని వజీర్ అని కూడా పిలిచేవారు. ఇతడు భూమిశిస్తు, పన్నులు, ఆదాయవ్యయాలలో, ఇతర ఆర్థిక విధానాలలో చక్రవర్తికి కుడిభుజం వంటివాడు. చక్రవర్తి ధనాగార, ధాన్యాగారాలపై, రెవెన్యూఉద్యోగస్థుల నియామకంలో, రాష్ట్ర దివాన్లపై ఇతడు సర్వాధికారి. అబుల్ ఫజల్ వంటి నమ్మకస్థుడు మాన్ సింగ్ వంటి స్వామి భక్తుడు తోడర్ మల్ వంటి విషయ పరిజ్ఞానులు అక్బర్ కాలంలో దివాన్ లుగా పనిచేశారు

**16.4.2.3 మీర్ భక్షీ:**

ఇతడు వేతన చెల్లింపు అధికారి. సైనిక, పౌర ఉద్యోగులంతా మనసబ్ దారులు కావడం వల్ల రెండు తరగుతుల సిబ్బంది ఇతని ఆధీనంలో ఉండేవారు. ఇతని ప్రధాన విధులు సైనిక సంబంధమయినవి. రాజుసైన్యాలను, మన్సబ్ దార్ల సేనలను తనిఖీ చేయదం, సైన్యసమీకరణ, యుద్ధ సమయాలలో సేనలనడవడి, సైన్యవ్యూహాలు పన్నటం, సేనాధిపతుల నియామకం, సైనిక విన్యాస సమీక్ష మొదలయినవి ఇతని ముఖ్యవిధులు.

**16.4.2.4 ఖాస్-ఇ-సామస్:**

ఇతడు రాజ్యంలోని కార్ఖానాల, వర్క్ షాప్ ల అధిపతి. మొదట్లో ఈ పదవికి అంత ప్రాముఖ్యత ఉండేది కాదు. వజీర్ కింద అధికారిగా ఇతనిని పరిగణించేవారు. అయితే త్వరలోనే వ్యక్తిగత ప్రతిష్టను గడించిన ఖాస్-ఇ-సామన్ వజీర్ తరువాతి స్థాయిని సంపాదించుకొన్నాడు. అక్బర్ రాజ్యంలో సుమారు వందకు పైగా కార్ఖానాలుండేవి. రోడ్లు, వంతెనలు, భవనాల నిర్మాణం నుంచి రోజువారీ వినియోగించే వస్తువులను తయారుచేయడం వరకు ఈ కార్ఖానాల పనిగా ఉండేవి. రాజభవనంలో ఉండే విలాసవస్తువుల తయారీకూడా ఈకార్ఖానాలలో జరిగేవి. సైనికులు, అధికారులకు అవసరమయ్యే, ప్రత్యేకవస్తువులు కూడా వీటిలో తయారమ్యేవి ఖాస్-ఇ-సామన్ ఈ

కార్ఖానాలన్నింటికీ అధిపతి. ఈ కార్ఖానాలలో సిబ్బంది నియామకం, ముడిసరుకుల కొనుగోలు, ఉత్పత్తులను నిల్వ ఉంచడం, రాజ్య ప్రయోజనాలకు వాటికి సద్వినియోగ పరచడం ఇతని బాధ్యతలు.

**16.4.2.5 ఖాజీ-ఉల్-ఖుజాత్:**

మతాచార శాఖకు అనుబంధంగా గల న్యాయశాఖ అధిపతిని ఖాజీ-ఉల్-ఖుజాత్ అంటారు. మతాచార, న్యాయశాఖలురెండూ ఒకే వ్యక్తి ఆధీనంలో ఉన్నప్పటికీ పని స్వభావాన్ని బట్టి బిరుదులు మారుతాయి

**16.4.2.6 సదర్-ఇ-సుదూర్:**

రాజ్యంలోని మతాచార విభాగానికి ఇతడు అధిపతి. అక్బర్ కాలం వరకు రాజ్యం మొత్తా నికి ఒకే సాదర్ ఉండేవాడు. అక్బర్ ప్రతి రాష్ట్రానికి ఒక సాదర్ ను నియమించి, వీరందరిపై అధికారిగా సాదర్-ఉస్-సుదూర్ పదవిని సృష్టించాడు. ఇతడు మతవిధానాలను నియంత్రిస్తూ జిజియా జకత్లను విధించేవాడు. ప్రజాధర్మ సంస్థలకు, దేవాదాయ, ధర్మాదాయ శాఖలకు ఇన్చార్జిగా వ్యవహరించేవాడు. మత, విద్యా సంస్థలకు గ్రాంట్లు కేటాయిస్తాడు ఇతడు మసీదులకు సిబ్బందిని నియమించి వాటికి మార్గదర్శక సూత్రాలను కూడా రూపొందించేవాడు. మత, విద్యాసంస్థలకు గ్రాంట్లు కేటాయిస్తాడు ఇతడు మసీదులకు సిబ్బందిని నియమించి వాటికి మార్గదర్శిక సూత్రాలను కూడా రూపొందించేవాడు. అనాథలకు సహాయం, మేధావులకు, ఉపాధ్యాయులకు తగిన భృతి మంజూరు చేయడం, విద్యార్థులకు ఉపకార వేతనాలు, విద్యా సంస్థలకు, మసీదులకు ఆర్థిక సహాయం మొదలయినవి ఇతని చేతిలోనే ఉంటాయి.

**16.4.2.7 మహతాసిబ్:**

ఇతడు నీతి నిజాయితీలకు రక్షకుడు. ఇస్లాం సూత్రాలను ప్రవక్తను దూషించిన వారిని శిక్షించడం, రంజానును నడపటం ఇతనివిధులు. ఔరంగజేబ్ కాలంలో సారాదుకాణాలను నిర్మూలించడం, హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం ఇతని ప్రధాన కర్తవ్యాలయినాయి.

**16.4.2.8 డారోగా-ఇ-టాప్ కానా:**

ఇతనిని మీర్ అటీష్ అని కూడా పిలుస్తారు. తుపాకులను, మందుగుండు సామానును, మరఫిరంగులను తయారు చేయడం, ఫిరంగి దళాలను తనిఖీ చేయడం, రాజభవన కోటల రక్షణ, తుపాకీ సైనికుల శిక్షణ ఇతని ప్రధాన విధులు.

**16.4.3.9 డారోగా-ఇ-డాకీచౌకి:**

ఇతడు దేశ శ్రేయస్సుకు, చక్రవర్తి అధికారానికి చాలా అవసరమయినవాడు. తపాలాశాఖపై, గూఢచారి శాఖపై ఇతడు అధికారి. దేశం నలుమూలల నుంచి వార్తలు సేకరించి చక్రవర్తికి నివేదించేవాడు

**16.4.2.10 డారోగా:**

ఇతడు టంకశాలాధికారి. దేశంలో అన్నిటంకశాలలు ఇతని అధికారంలో నడిచేవి. ప్రతిటంకశాల నుంచి వెలువడే నాణేల ఆధారంగా చేసుకొని వానికోసం వినియోగింపడిన రాగి, వెండి, బంగారు లోహాల మొత్తం నివేదికను చక్రవర్తికి సమర్పించేవాడు.

**16.4.3 ఉద్యోగుల కార్యాలయం:**

మంత్రులకు సహాయం చేయటానికి ప్రత్యేకంగా 12 మంది ఉన్నతోద్యోగులు, వారికోసం కార్యాలయాలుండేవి.

**16.4.3.1 మీర్మాల్**: రాజముద్రికలపై సర్వాధికారి.

**16.4.3.2 ముస్తాఫీ** ప్రభుత్వంలోని అన్ని శాఖల జమాఖర్చుల పట్టికలపై తనిఖీ అధికారి

**16.4.3.3 నాజర్-ఇ-బుయుతాత్**: చక్రవర్తి కార్ఖానాలపై అధికారి

**16.4.3.4ముష్రీఫ్**: రెవెన్యూశాఖాధికారి

**16.4.3.5 మీర్ బహ్ రీ**: నౌకాధికారి

**16.4.3.6మీర్ బర్**: అటవీశాఖాధికారి

**16.4.3.7 మీక్వా-ఇ-నోవిస్**: వార్తా సమీకర్త

**16.4.3.8 మీర్ఆర్జ్**: చక్రవర్తి దగ్గరకు వచ్చే వినతి పత్రాలు చూసే అధికారి

**16.4.3.9 మీర్ మంజిల్**: సరుకుల ధరలు నిర్ణయించే అధికారి

**16.4.3.10 మీర్ తోజల్**: ఉత్సవాలపై అధికారి.

**16.4.3.11 మీర్బరీ**: చక్రవర్తి జంతుశాలలపై అధికారి

**16.4.3.12ఖానాసాలర్:** రాజ పాకశాలాధికారి.

మొగలుల కాలంలో ఉద్యోగుల కార్యాలయాలకు అనుబంధంగా 'రికార్డ్ ఆఫీస్' కూడా ఉండేవి. కార్యాలయం నుంచి రాష్ట్రాలకు పోయే ప్రతిరాజాజ్ఞకు నకలు, రాష్ట్రాలనుంచి కార్యాలయానికి వచ్చే సమాధానాలకు నకళ్ళు ఈ రికార్డు ఆఫీసులో పొందుపరిచేవారు. కేంద్రప్రభుత్వ ఆధీనంలో రాష్ట్రప్రభుత్వం ఉండేటట్లు చేయడానికి పాలనా సౌష్టవం పెరగడానికి, జాప్యం జరగకుండా ఉండడానికి పెద్ద ఉద్యోగబృందాన్ని అక్బర్ ప్రవేశపెట్టినాడు పై ఉద్యోగి నుంచి దిగువ ఉద్యోగి వరకు ప్రతి విషయమూ లిఖితపూర్వకంగానే నడిచింది. జాతి, కుల, మతాలను బట్టి రాజాదరణ దక్కిన వారికి మాత్రమే గాక అర్హత ప్రధానఅంశంగా ఉద్యోగులను చక్రవర్తి నియమించేవాడు. స్థానికులు, హిందువులు ఎక్కువగా ఉద్యోగులుగా నియమితులయ్యారు. ఉన్నత ఉద్యోగులందరినీ తరచూ బదిలీ చేసేవారు. వీరందరికి జీతాలు ప్రభుత్వ ఖజానా నుంచి ముట్టేవి.

**16.4.4 కేంద్ర పాలనలో లోపాలు:**

కేంద్రపాలనావ్యవస్థలో ప్రధానలోపం చక్రవర్తి అనే ఏకవ్యక్తి సామర్థ్యంపై ఈవ్యవస్థ జయాపజయాలు ఆధారపడి ఉండటం. అధికార కేంద్రీకరణ ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. చక్రవర్తులు సమర్థులు కానపుడు ఈ వ్యవస్థలో ఇబ్బందులూ తలెత్తేవి నియామకాల విషయంలో గతానుభవాలనూ ఎల్లప్పుడూ పరిగణనలోకి తీసుకోక పోవడం ఈ వ్యవస్థలో రెండో లోపం. కొన్ని సందర్భాలలో సమర్థులైన వ్యక్తులను సైతం ఎలాంటి కారణం చూపకుండానే ఇతర ప్రాంతాలకు బదిలీ చేసేవారు. మంత్రులను కొన్ని సందర్భాల్లో రాష్ట్రాల పాలనకు పంపటం మరో ప్రధానలోపం దీనివల్ల ఆ మంత్రులకు సంబంధించిన శాఖల సామర్థ్యం బాగా దెబ్బతినేది. మంత్రులు పెద్ద మొత్తంలో జీతాలు తీసుకుంటూ విలాసజీవితం గడిపేవారు. ప్రజలనైతిక ప్రమాణాలను దెబ్బతీసే ఈ వైఖరి మరో ప్రధాన లోపమని చెప్పవచ్చు. ఉన్నత పదవులలో ఉన్నవారు నైతిక నేరాలకు పాల్పడటం సామ్రాజ్య పతనానికి కూడా కారణమయింది.

**16.5 రాష్ట్ర ప్రభుత్వము:**

పరిపాలనా సౌకర్యం కోసం అక్బర్ సామ్రాజ్యాన్ని సుబాలుగా, సుబాలను సర్కారులుగా, సర్కార్లను పరగణాలుగా విభజించినాడు. పరగణాల కింద గ్రామాలుండేవి. ప్రతి పట్టణానికి ఒక అధికారిని నియమించాడు. ఈ

విభాగాలలో పరగణా, సర్కార్ అనేవి షేర్షా కాలంలోనే రూపొందినాయి. పట్టణపాలన, సుబావిభాగము, కేంద్ర ప్రభుత్వము అక్బర్ కాలంలో రూపొందినాయి. 1605 నాటికి అక్బర్ సామ్రాజ్యంలో 15 సుబాలుండేవి. అవి (1) కాబూల్ (2) లాహోర్ (3) ముల్తాన్ (4) ఢిల్లీ (5) ఆగ్రా (6) అజ్మీర్ (7) అలహాబాద్ (8) అయోధ్య (9) బీహార్ (10) బెంగాల్ (11) మాళ్వా (12) గుజరాత్ (13) ఖాండేష్ (14) బీరార్ (15) అహమ్మద్ నగర్.

**16.5.1 రాష్ట్ర ప్రభుత్వ స్వరూప స్వభావాలు:**

నిర్మాణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జె.ఎన్.సర్కార్ అభిప్రాయపడినట్లు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిబింబం వంటిది. దీని మీద ప్రధానకార్యనిర్వహణాధికారి సుబేదార్. కేంద్రప్రభుత్వంలో చక్రవర్తివలె ఇతడు రాష్ట్రానికి సంపూర్ణాధికారి. కొన్నిచోట్ల సుబాలపై ప్రజాప్రతినిధి అధిపతిగా ఉండేవాడు. ముఖ్యంగా దూరరాష్ట్రాలలో రాజకుమారులను మాత్రమే ఆ పదవికి నియమించేవారు. కేంద్రంలో ఎంతమంది మంత్రులున్నారో అంతమంది అవే పేర్లతో రాష్ట్రప్రభుత్వంలో కూడా ఉన్నారు. నిరోధ సమతౌల్యాల సూత్రాన్ని అనుసరించి రాష్ట్రప్రభుత్వాలను కొంతవరకు సేచ్ఛాయుతంగా, కొంతవరకు కేంద్రాధికారానికి విధేయంగా ఉండేటట్లు చేసినారు. సుబేదార్ ఇతర మంత్రులపై సర్వాధికారి అయినా రాష్ట్రంలోని మంత్రులంతా ఆయాశాఖలకు చెందిన కేంద్ర మంత్రుల చేత నియమితులయి, వారికి బాధ్యులుగా ఉండేటట్లు చేయటం చేత సుబేదారుకు ఇచ్చిన అధికారాలకు కొంత అవరోధం ఏర్పడింది. అట్లాగే రాష్ట్రమంత్రులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించకుండా చేయడం కోసం సుబేదారుకు వారిపై కేంద్రానికి ఫిర్యాదు చేసే హక్కు ఇచ్చినారు. రాష్ట్రప్రభుత్వాలను అదుపులో ఉంచడానికి ఇన్నికట్టుబాట్లు చేసినా సాధారణంగా దూరరాష్ట్రాలలోని ప్రభుత్వాలు చాలావరకు స్వతంత్రంగానే వ్యవహరించేవి.

**16.5.2 రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు - విధులు:**

**16.5.2.1 సుబేదార్:**

సుబాలోని ప్రధానోద్యోగి సుబేదార్. సుబాలో దర్బార్ ఏర్పాటు చేసి, ఉన్నత ఉద్యోగులైన మన్సబ్ దార్లను రావించి వారి సూచనలు తెలుసుకొనేవాడు. విదేశీవర్తకులు, రాయబారులుకూడా ఇతని దర్బారుకు హాజరయ్యేవారు. సుబాలో సైనిక పౌర పరిపాలన ఇతని నిర్వహణలో ఉండేది. వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం రైతుల సంక్షేమానికి కృషిచేయడం, షేక్ లు, ఖాజీలు వంటి మత పెద్దలను గౌరవించడం ఇతని విధులుగా ఉండేవి. సుబేదార్లను తరచూ బదిలీ చేస్తుండేవారు

సుబేదార్ సుబా పరిపాలనలో సర్వాధికారి. ఇతనికి పాలనలో దివాన్, బక్షి, సదర్, ఖాజీ అనే ఉద్యోగలు సహాయపడేవారు. వీరేగాక వాక్యానో విస్, భిటక్చి, పోతేదార్, ఫౌజ్ దార్, అమీర్, అనే ఉద్యోగలు ఇతనికి సహాయపడేవారు.

**16.5.2.2 దివాన్:**

ఇతడు రెవెన్యూ విభాగానికి అధికారిగా ఉంటూ రెవెన్యూ వసూళ్ళకు కలెక్టర్లను నియమించేవాడు. సివిల్ కేసులను పరిష్కరించేవాడు. దివానును వజీరు నియమించేవాడు. అందువల్ల దివాన్ నేరుగా వజీరుకు బాధ్యత వహించేవాడు. వ్యవసాయరంగ అభివృద్ధి, కోశాగారంపై నిఘా, రెవెన్యూ అధికారులను నియమించడం, రైతులకు రక్షణ కల్పించి వారికి రుణాలు మంజూరు చేయడం దివాన్ బాధ్యతలు.

**16. 5.2.3 భక్షీ:**

రాష్ట్రంలోని సైనిక దళాలపై భక్షీ అజమాయిషీ వహిస్తూ కేంద్రం ఆజ్ఞలను ఈ దళాలు పాటించే విధంగా చూస్తాడు. రాష్ట్రంలోని అధికారుల జీతభత్యాలకు సంబంధించిన ఖాతాలను నిర్వహిస్తాడు. యుద్ధసమయాల్లో, సంవత్సరానికొకసారి తనిఖీ సందర్భంగా ప్రతి మన్సబ్ దార్ తన దళాలను సమర్ధంగా హాజరుపరిచే విధంగా పర్యవేక్షిస్తాడు.

**16.5.2.4 సదర్**

ఇనాం భూములను, దేవాదాయ, మతసంస్థలకు సంబంధించిన భూములను, ఆస్తులను ఇతడు తనిఖీ చేసేవాడు. ఇతడు ధార్మిక వ్యవహారాలలో స్వతంత్రంగా కూడా వ్యవహరించి, కొన్ని సందర్భాల్లో స్వయంగా భూములను, విరాళాలను మత సంస్థలకు ఇచ్చేవాడు.

న్యాయశాఖ అధిపతిని ఖాజీ అంటారు. ఇతడు సదర్ ఆధ్వర్యంలో పనిచేసేవాడు.

**16.5.2.5 వాక్యానోవిస్:**

వివిధ ప్రాంతాల నుంచి వార్తలు సేకరించి ప్రభుత్వానికి అందజేసే ఉద్యోగులు వీరు. వీరిలో కొందరు కేంద్ర ప్రభుత్వానికి చెందినవారు. మరికొందరు రాష్ట్రప్రభుత్వంచేత నియమితులయ్యేవారు. రాష్ట్రప్రభుత్వంచే నియమించినవారు ప్రతి రోజు దర్బార్లో జరిగిన విషయాలను రాష్ట్రంలో జరిగే ఇతర విషయాలను కేంద్ర ప్రభుత్వంచే నియమితులయిన వారికివ్వాలి. వారు కేంద్ర ప్రభుత్వానికి విషయాలను అందజేసేవారు.

**16.5.2.6 భిటక్చి:**

ఇతడు రెవెన్యూ విషయాలపై అధికారి. కానుంగో లేఖలను తనిఖీ చేయడం, రైతుకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న లావాదేవీలను రికార్డు చేయడం, ప్రజల ఆచారవ్యవహారాలను ప్రభుత్వానికి అందచేయటం, బంజర్, సాగుబడి భూముల వివరాలను తయారు చేయటం ఇతని ముఖ్యవిధులు.

**16.5.2.7 పోత్ దార్:**

పన్నుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని కోశాగారంలో జమకట్టి కోశాగారాన్ని భద్రపరచటం, రాష్ట్రప్రభుత్వం కొసం వెచ్చించిన డబ్బును బిల్లులను రసీదులను తయారుచేయడం, చిట్టా పుస్తకాన్ని తయారు చేయటం ఇతని విధులు.

**16.5.2.8 ఫౌజ్ దార్:**

రాష్ట్రంలో దొమ్మీలు, తగాదాలు జరగకుండా చూడడానికి చిన్నచిన్న సేనలను తయారు చేసి వాటిని అదుపులో ఉంచటం, సర్కార్లలో ఉండే ఫౌజ్ దార్ల పై అజమాయిషీ చేయటం, రెవెన్యూ ఉద్యోగులకు అవసరమయిన సైనిక సహాయం చేయటం ఇతని పనులు.

**16.5.2.9అమీర్:**

ఇతడు రాష్ట్రంలోని ప్రధాన రెవెన్యూ ఉద్యోగి, సారవంతమైన భూమిని సాగుచేయించటం, బంజర్ భూమిని సారవంతం చేయించడం, సర్వే, పన్ను వసూలు చేసే ఉద్యోగులను అదుపులో ఉంచడం ఇతని విధులు.

**16.6.సర్కార్:**

పాలనా సౌలభ్యం కొరకు ప్రతి సుబా తిరిగి సర్కారులుగా విభజింపబడెను. సర్కారును నేటి జిల్లా తో పోల్చవచ్చు. సర్కారును పాలించుటకు ఈ క్రింది అధికార్లు ఉంటారు.

**16.6.1ఫౌజ్ దార్:**

ఇతడు సర్కార్ కు అధిపతి, సైనికాధికారి. తిరుగుబాట్లను అణచివేసి రెవెన్యూ అధికారులకు సహాయం చేయడం ఇతనిముఖ్య విధులు.

**16.6.2 అమల్ గుజార్:**

ఇతడు రెవెన్యూ శాఖాధిపతి. భూమి శిస్తు ను వసూలు చేయడం రుణాలను మంజూరు చేయటం ఇతని విధులు.

**16.6.3 ఖజానాదార్:**

ఇతను కోశాధికారి. వసూలైన భూమి శిస్తు ను ఖజానాలో భద్రపరచి కేంద్రానికి జాగ్రత్తగా పంపడం ఇతని విధి.

**16.6.4 బితిక్చి:**

ఇతడు భూములకు, భూమిశిస్తు కు సంబంధించిన వివరాలను తయారు చేస్తా డు

**16.7 పరగణా:**

ప్రతి సర్కార్ తిరిగి పాలనా సౌలభ్యం కోసం పరగణాలుగా విభజింపబడ్డా యి

**16.7.1 షిక్ దార్:**

ఇతడు పరగణా యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి. ఇతడు కూడా సైనిక అధికారియే. పరగణా యొక్క శాంతి భద్రతలనుపర్యవేక్షిస్తా డు.

**16.7.2 అమీన్:**

ఇతడు రెవెన్యూ ఉద్యోగి, భూమిశిస్తు విషయాలను నిర్వహిస్తాడు

**16.7.3 కానుంగో:**

ఇతడు భూములకు సంబంధించిన వివరాలను తయారు చేస్తాడు. ఇతడు పట్వారీలపై అధికారి.

**16.7.4 పోద్దా ర్**

ఇతడు పరగణా యొక్క కోశాధికారి.

**16.8 గ్రామపాలన:**

పరగణాలు గ్రామాలుగా విభజింపబడ్డా యి పరిపాలనావ్యవస్థలో చివరి పాలనావిభాగం గ్రామము. గ్రామపాలనను అనాదిగా వస్తు న్న గ్రామపంచాయితీలే నిర్వహించాయి ఈ గ్రామపంచాయితీలకు సహాయంగా ముఖద్దం, పట్వారీ అనే ఉద్యోగులు కలరు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పాలనా విషయాలలో జోక్యం చేసుకొనేది కాదు.

**16.8.1 ముఖద్దం:**

ఇతడు గ్రామంలో శాంతిని పర్యవేక్షిస్తాడు.

**16.8.2పట్వారీ:**

ఇతడు గ్రామంలో భూమిశిస్తు వివరాలను తయారు చేస్తా డు

**16.9 పట్టణ పాలన:**

పట్టణ పాలన కోసం మొగల్ చక్రవర్తులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు ప్రతి పట్టణంలో కొత్వాల్ సర్వాధికారి. ఇతడు పోలీసువిధులతో బాటు న్యాయపాలనకూడా చేసేవాడు. పట్టణంలో శాంతిభద్రతలను

నెలకొల్పడం, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా గస్తీదళాలను ఏర్పాటు చేసి రాత్రుల్లో గస్తీతిగే దళాలను నియమించేవాడు. ఇతని ఆధీనంలో పెద్ద సైన్యం కూడా ఉండేది. నగరంలోని జనాభా వివరాలు సేకరించడం, వృత్తిపరంగా వివరాలు తయారుచేయడం, వారసులు లేకుండా మరణించిన వారి ఆస్తుల పట్టికలు తయారు చేయించి ప్రభుత్వాధీనం చేయడం, మార్కెట్లను తనిఖీచేసి తప్పుడు తూకాలను, కొలతలను అరికట్టడం, సతీసహగమనాన్ని ఆపడం, అన్ని తరగతుల ప్రజల ఆదాయవ్యయాలను, జీవనోపాధి పట్టికలను తయారుచేయడం, అందుకోసం గూఢచారులను నియమించడం ఇతని ముఖ్య విధులు.

పాలనాసౌకర్యం కోసం పట్టణాన్ని కొన్ని వార్డులుగా విభజించి, ఒక్కొక్క దాన్ని ఒక్కొక్క అధికారి అజమాయిషీలో ఉంచినారు. వార్డు అధికారి ప్రతిపౌరుని కులగోత్రాలను గుణగణాలను వర్ణిస్తూ పట్టికలను తయారుచేయవలెను. నగరంలో ప్రవేశించిన అగంతకులు, నూతన వ్యక్తులు, నగరం వదలివెళ్ళిన పౌరుల సమాచారం కూడా సేకరించేవారు. పట్టణంలో ఉన్న వివిధ వృత్తి పరిశ్రమ సంఘాలను పర్యవేక్షిస్తూ, ఆ సంఘాలపై గూఢచారులు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని అమ్మకం, కొనుగోలులపై నిఘావేసి. ఉండేవారు. ఉద్యోగులు ఎక్కువ పన్నులు వసూలు చేయకుండా బంగారు, వెండి విలువలు పడిపోకుండా చూసేవారు.

భవననిర్మాణం, నీటిపారుదల వసతులు కల్పించడం కోసం నిజాయితీపరులైన వారిని నియమించి, ప్రజాసంక్షేమానికి ఉపకరించేవాడు. మురికినీటిని దూరంగా ఉండేటట్లు నగరానికి దూరంగా గోతిని తవ్వించి నగర పారిశుద్ధ్యం కోసం తోడ్పడేవాడు. వీధులు శుభ్రపరచడం, వీధిదీపాలు పెట్టడం; మంచినీరు అందించడం, వైద్యశాలలు, విద్యాలయాల ఏర్పాటు, అబ్కారి, ఉప్పుపన్ను వసూలు చేయడం కొత్వాలు విధులు. వీరి అధికారాలను, వీరు నిర్వహించే పనులతో పోలిస్తే ట్యూడర్ల కాలం నాటి బ్రిటన్ లోని శాంతిస్థాపన న్యాయమూర్తుల లాగానే, మొగలుల కాలంనాటి నగర కొత్వాలులు వ్యవహరించారు.

**16.10 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలు:**

మొగల్ ప్రభుత్వ విధానంలో సిద్ధాంతరీత్యా కేంద్రానికి సర్వాధికారాలుండేవి. అధికార దుర్వినియోగం జరగకుండా ఉండటానికిరాష్ట్ర గవర్నర్లకు వేతనాలు చెల్లిస్తూ, తరచుగా, ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి బదిలీలు చేసేవారు. వారిపై నియంత్రణ చేయడానికి ప్రభుత్వయంత్రాంగం ఏర్పడి ఉండేది. సుబాలలో ఉన్న మంత్రులు, దివానులు నేరుగా చక్రవర్తిచే నియమితులై, రాష్ట్రగవర్నర్ల నిరంకుశత్వానికి నిరోధకులుగా వ్యవహరించేవారు. వాక్యానోవిస్, ఉద్యోగులు, డాక్ చౌకీల పద్ధతి ద్వారా, గూఢచారుల ద్వారా, రాష్ట్రాల సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు తెలుస్తూ ఉండేది చక్రవర్తి తరచుగా పర్యటనలు జరుపుతూ రాష్ట్రాల పరిపాలనా తీరులను పర్యవేక్షించేవాడు.

ఆచరణరీత్యా కేంద్ర ప్రభుత్వ అధికారం మాత్రం రాష్ట్రాలపై నామ మాత్రంగా ఉండేది కేంద్రానికి చాలా దూరంలో ఉన్న రాష్ట్రాల్లో సుబేదార్లు కేంద్ర ఆదేశాలను పూర్తిగా పాటించేవారు కాదు అనేక సందర్భాల్లో స్వతంత్రంగానే వ్యవహరించేవారు. సుదూర రాష్ట్రాలైన కాబూల్, బెంగాల్, దక్కను గవర్నర్లు కేంద్రం అదేశాలను తమ ఇష్టా ఇష్టాలకు అనుగుణంగా అన్వయించేవారు ఇది కాక వాక్యానోలిస్ వంటి వారలతో కలసి కుట్రపన్ని కేంద్రానికి తమ తప్పులను తెలియనిచ్చేవారు కాదు. పైగా శక్తిమంతులైన గవర్నర్ల పట్ల చక్రవర్తులు కూడా మెతకగా వ్యవహరించేవారు. ఈ విధంగా కేంద్ర ఉన్నతాధికారం పరిమిత రూపంలో అమల్లో ఉండేది

సమైక్య పరిపాలను సుసంఘటితంగా నిర్వహించడానికి అక్బర్ మన్సబ్ దార్లను నియమించి, వారికి వేతనాలిచ్చి, రాష్ట్రాలలో చక్రవర్తిని నేరుగా బాధ్యత వహించే దివాన్ వంటి ఉద్యోగులను నియమించి, గూఢచార వ్యవస్థను బలపరచి, తాను స్వయంగా పర్యటనలు జరిపి, విద్రోహులపై కఠిన చర్యలు తీసుకొని కేంద్రాధికారాన్ని సుప్రతిష్ఠితం చేశాడు

**16.11 రెవెన్యూ విధానం:**

**16.11.1 పరిచయం:**

మధ్యయుగ భారత ఆర్థికవ్యవస్థలో భూమి వెన్నుముక లాంటిది. ఈ భూమిశిస్తు ద్వారానే చక్రవర్తులు తమ ఆదాయంలో అత్యధిక భాగాన్ని శిస్తు రూపంలో వసూలు చేసుకొనేవారు ఈ భూమిశిస్తు నిర్వహణ మీదనే ప్రజలలో చక్రవర్తులకు గల పలుకుబడి ఆధారపడి ఉండేది. అందువల్లనే ప్రముఖ చక్రవర్తులందరూ స్పష్టమైన పునాది మీద భూమిశిస్తు పాలనావ్యవస్థలను నిలపాలని ప్రయత్నించారు ఈ విషయంపై ప్రత్యేకశ్రద్ధ చూపిన చక్రవర్తులలో ప్రధముడు మొగల్ చక్రవర్తులలో మూడవవాడైన అక్బర్. ఈ విషయానికి సంబంధించిన అక్బర్ చేసిన ఏర్పాట్లు ఆంగ్లపాలన వచ్చేవరకూ భారత రెవెన్యూ వ్యవస్థను ప్రభావితం చేస్తూ నే వచ్చాయి రైతు సంక్షేమాన్ని, ప్రభుత్వ ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని అక్బర్ భూమిశిస్తు విషయంలో ఖచ్చితమయిన నిర్ణయాలు తీసుకొన్నాడు. అయినప్పటికి భూమిశిస్తుకు సంబంధించిన అన్ని సమస్యలనూ ఒక్కసారిగా పరిష్కరించలేక పోయాడు. ఈ విషయంలో అక్బర్ కొన్ని పొరబాట్లు కూడా చేశాడు అయితే సమస్యలు తన దృష్టికి వచ్చినపుడు ఆలోచించి పరిష్కారమార్గాలు చూపాడు అందువల్లనే అక్బర్ ప్రవేశ పెట్టిన సంస్కరణలు దీర్ఘకాలం కొనసాగాయి అంతేగాక ఈ సంస్కరణల వల్ల అతని పలుకుబడి ప్రజల్లో ఇనుమడించింది

**16.11.2 అక్బర్ రాజ్యానికి వచ్చే నాటికి భూమిశిస్తు విధానము**

మొగల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్, అతని తరువాత రాజ్యానికి వచ్చిన అతని కుమారుడు హుమయూన్ భూమిశిస్తును ఏప్రాంతంలో ఉన్న ఆచారాన్ని బట్టి ఆ ప్రాంతంలో వసూలు చేయడం తప్ప ఎట్లాంటి సంస్కరణలను ప్రవేశపెట్టలేదు. కానీ షేర్షా సూర్ తాను పాలించిన ఐదు సంవత్సరాల కాలంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి భూమిశిస్తు విధానాన్ని సంస్కరించాడు కాని అతనిమరణంతో ఈ విధానం అంతరించింది. అక్బర్ రాజ్యానికి వచ్చేనాటికి భూమిశిస్తు విధానము మొదటికి వచ్చింది పూర్వంలాగానే ప్రాంతీయఆచారం ప్రకారం పన్నుల వసూళ్ళు జరిగేవి. అక్బర్ కాలం నాటికి భూమి అంతా యాజమాన్యపరంగా ఖల్సా, జాగీర్, సయూర్ ఘల్ అని మూడురకాలుగా విభక్తమయి ఉన్నది.

**16.11.2.1 ఖాల్సా భూమి:**

ఖాల్సా భూములన్నీ చక్రవర్తి స్వంతానికి చెందినవి దీనిమీద చక్రవర్తి అధికారి. అతని ఇష్టప్రకారమే ఈ భూములను రైతులకు వ్యవసాయం చేయడానికి ఇస్తారు వీటి మీద ఆదాయాన్ని వీరిద్దరూ పంచుకొంటారు.

**16.11.2.2 జాగీర్ భూమి:**

ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక జాగీర్దార్ అనే ఉద్యోగిని వంశపారంపర్యపు హక్కులతో నియమించటాన్ని జాగీర్దారీ పద్ధతి అంటారు. ఈ ప్రాంతంలో జాగీర్దార్ సర్వాధికారి. చక్రవర్తికి కొంతసొమ్మునిచ్చి భూములను తనకు ఇష్టం వచ్చినట్లు రైతులకు కౌలుకు ఇవ్వగల హక్కు గలవాడు

**16.11.2.3 సయూర్ ఘల్ భూమి:**

ముస్లిం మతాచార్యులకు పండితులకు, పాఠశాలలకు ఇచ్చిన భూమిని సయూర్ ఘల్ భూమి అంటారు. దీనిమీద గ్రహీతలకు వంశపారంపర్యపు హక్కులున్నాయి. భూమిలో చాలా భాగం ఈ రూపంలో పంపిణీ అయి ఉంది. దీనిమీద చక్రవర్తికి పన్ను విధించేఅధికారం లేదు

**16.11.3 అక్బర్ రాజ్యానికి వచ్చిన తరువాత భూమిశిస్తు విధానము**

అక్బర్ 1556లో సింహాసనానికి వచ్చిన తరువాత భూమిశిస్తు, పన్ను విధానంలో, భూమి పంపిణీ విధానంలో అనేక మార్పులు చేశాడు. జాగీర్దారీలను రద్దు చేసి జాగీర్దార్లను పాలకులుగా జీతాలపై ఉంచినాడు మొత్తం దేశాన్ని ఒకేరకంగా పాలనా కేంద్రాలుగా విభజించినాడు. సయూర్ ఘల్ భూముల విషయంలో ప్రత్యేక పరిశీలన జరపడానికి సదర్ శాఖను నిర్మించి ఆ భూముల పరిమితిని తగ్గించాడు 1575లో ఫరీద్ ఖుఖాలీ అనే అతనిని సయూర్ ఘల్ భూమి పంపకం విషయంలో సంస్కరణలను ప్రవేశపెట్టడానికి నియమించాడు. 500 బిగాలు, అంతకంటే ఎక్కువ భూమిని పొందిన గ్రహీతలను చక్రవర్తి స్వయంగా పరీక్షించి అనుమతించాడు సయూర్ ఘల్ భూములను న్యాయబద్ధం చేయడం కొసం ప్రతి సుబాలో ఒక సదర్ ఉద్యోగిని నియమించాడు. ఇస్లాం మత నిరోధమే ప్రధాన ఉద్దేశంగా వీటిని అక్బర్ కావించినాడని సమకాలికుడు కొందరు చరిత్రకారులు అభిప్రాయపడినా చాలా మంది ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. జాగీర్, ఖాల్సా భూముల విషయంలో కూడా అక్బర్ చాలా మార్పులు చేసి భూమిశిస్తు విధానాలను సంస్కరించాడు

మొగలుల భూమిశిస్తు విధానానికి రూపకల్పన చేసినవాడు అక్బర్ షేర్షా ప్రారంభించిన సంస్కరణలను కాలనుగుణంగా, అవసరమైన మార్పులతో వాటిని ప్రవేశపెట్టి మొగల్ చరిత్రలో ప్రముఖస్థానాన్ని పొందాడు మొగలుల కాలంలో భూమిశిస్తు విధానం నాలుగు రకాలుగా ఉండేవి అవి ఘల్లా బక్షా సస్కీ, జప్తు, రైత్వారీ పద్ధతి.

**16.11.3.1 ఘల్లా బక్షా(బతాయ్):**

బతాయ్ అంటే పంచుకోవడం అని అర్థం. ఈ పద్ధతిలో రైతుకు, భూయజమానికీ సమాన హక్కు ఉంది. రెండు పక్షాల వారు తమకునచ్చిన విధంగా వచ్చిన నిష్పత్తిలో పంట విభజన జరిగేది.

**16.11.3.2 సష్కి:**

ఈ విధానంలో భూమి పరిమితితో కాని, భూసారంతో కాని, పంటతో కాని సంబంధం లేకుండా రైతుకు, జమీందారు మధ్య వాటాల కేటాయింపు జరిగేది. దీనివల్ల తరచుగా రైతుకే నష్టం వాటిల్లు తూ ఉండేది

**16.11.3.3 జప్తు:**

దీనిప్రకారం ఏయేటికాయేడు వేసిన పంటను బట్టి ఒక్కొక్క రకం పంటకు ఒక్కొక రకంగా ముందుగానే శిస్తు నిర్ణయించిదాని ప్రకారం పంట పంపిణీ జరుగుతుంది దీనివల్ల అధికారికి రాబోయే ఆదాయం ముందుగా తెలిసి ఉంటుంది. పంట ఎక్కువ అయినా ఒకటికంటే ఎక్కువ పంటలు వేసినా పంట తక్కువ అయినా లాభనష్టాలన్నీ రైతుకు సంబంధించినవి సాధారణంగా రైతులకు కూడా దీనివల్ల లాభం ఉండేది.

**16.11.3.4 రైత్వారీ పద్ధతి:**

ఇది షేర్షా కాలంలో అమలులోకి వచ్చింది కాని అతని మరణానంతరం అంతరించింది కాని అక్బర్ దీనిని సంస్కరించి జప్త్ పద్ధతిని, దీనికి కలిపి కొన్ని నూతన సూత్రాలను ప్రవేశ పెట్టి డూ సాలా అనేపేరుతో రాజ్యంలో అమలు పరిచినాడు.

**16.11.4 అక్బర్ భూమిశిస్తు విధాన ప్రధాన సూత్రాలు**

ప్రజాక్షేమాన్ని, ప్రభుత్వ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని అక్బర్ భూమిశిస్తు విధానాన్ని రూపొందించాడు భూమిశిస్తు నిర్ణయించడంలో, పన్నులు వసూలు చేయడంలో ఈ క్రింది వాటిని ప్రధాన సూత్రాలుగా స్వీకరించాడు.

1) విస్తరణకూ, అభివృద్ధికి తగిన అవకాశంతో ప్రభుత్వ ఆదాయాన్ని ఖచ్చితంగానూ, శాశ్వతంగానూ నిర్ణయించడం.

2) రైతు సంతోషంగానూ, సంతృప్తితోనూ సామ్రాజ్యానికి విధేయుడుగాఉండేటట్లు చేయడం

3) ఉద్యోగులు రైతులపట్ల నిరంకుశంగా ప్రవర్తించకుండేటట్లు చేయటం

4) ఆచరణలో ఆదనపు ఖర్చులు లేకుండా శిస్తు ను శాశ్వతంగా నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టడం

5) రైతుల హక్కులను రక్షించటం.

6) సందేహానికి తావులేకుండా లెక్కలను తయారు చేయడం.

7) సాధ్యమైనంత వరకు ప్రభుత్వానికి, రైతుకు మధ్య మధ్యవర్తులు లేకుండా చేయడం.

**16.11.5 జబ్తిలేదా బందోబస్తు పద్ధతి**

వృద్ధి చెందుతున్న తన సామ్రాజ్యాన్ని సమర్ధంగా నిర్వహించడానికి అక్బర్ తన 24వ పాలనా సంవత్సరం వరకూ రెవెన్యూ ఎషయాల్లో ఎన్నో రకాల ప్రయోగాలు చేశాడు ఈ ప్రయోగాలన్నింటినీ కలిపి 'జబ్తి' లేదా 'బందోబస్తు' పద్ధతిగా పేర్కొనడం జరిగింది.

1) బైరాంఖాన్ అధికారంలో ఏయేటికాయేడు పరీక్షించి అప్పుడున్న ధరలను బట్టి శిస్తు నిర్ణయించాడుదీనిని జప్తి-హాసాల అంటారు.

2) 1563లో ఇతీమద్ ఖాన్ ఖాల్సా భూములకు దివాన్ గా నియమితుడై వాటిని అనేక భాగాలుగా విభజించి ఒక్కొక్క దానినుంచిరావలసిన మొత్తా న్ని నిర్ణయించాడు శిస్తు ను నిర్ణయించటంలోను పంటను అంచనా వేయటంలో, షేర్షా ను అనుసరించి శిస్తు ను వసూలు చేయడంలో చక్రవర్తి తయారు చేయించిన ధరల పట్టీల ప్రకారం డబ్బు నిర్ణయించాడు. చక్రవర్తి విధించిన ధరలు దేశమంతటా ఒకటిగా ఉన్నా ఆచరణలో వస్తు వుల ధరలు వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరుగా ఉండటం చేత ఈ పద్ధతి వల్ల రైతులకు కష్టా లు వాటిల్లినాయి

3) 1566లో ముజఫర్ ఖాన్, తోడరమల్ సహకారంతో మరో ప్రయోగం చేశాడు. ఈ కాలంలో ఒక షెడ్యూల్ స్థానంలో అనేకమైన స్థా నిక షెడ్యూళ్ళు ఏర్పడ్డా యి కానీ భూమిని కొలవడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు.

4) 1569లో షియాబుద్దీన్ అహమ్మద్ ఖాన్ నస్క్ పద్ధతిని ప్రవేశ పెట్టా డు దీని ప్రకారం ముందుగానే జమీందార్లతో వారు ఇవ్వవలసిన మొత్తా న్ని గురించి అంగీకారం కుదుర్చుకొని ఆప్రకారం శిస్తు వసూలు చేయాలి దీనివల్ల చక్రవర్తికి వచ్చే డబ్బు నిలకడగా ఉన్నా రైతుకు క్షేమం లేదు.

5) 1570లో అక్బర్ జాగీర్లను రద్దు చేసి మొత్తం భూమిని ఖాల్సా భూమిగా ప్రకటించాడు తోడరమల్, ముజఫర్ ఖాన్, షామర్ సూర్ అనే వారిని కలిపి ఆర్థికశాస్త్రవేత్తల కమిటిగా నియమించాడు. వారి సలహాపై రెవెన్యూ పాలనకు రాజ్యాన్నంతా 182 కరోరీలుగా విభజించాడు. కరోరి అంటే ఒక కోటి దామ్ ల ఆదాయాన్ని ఇచ్చేది అని అర్థం. వీటిపై కరోరీ అనే ఉద్యోగస్థులను నియమించాడు ప్రతి ఉద్యోగి తన భూభాగాన్నంతా సర్వే చేయించవలె. మొత్తం భూమినంతా చిన్నచిన్న కమతగాళ్ళకు పట్టా ల ద్వారా పంచిఇచ్చినాడు. ధరల షెడ్యూల్ ఆధారంగా ధాన్యపు డిమాండ్ ను నగదులోకి మార్చడం జరిగేది. అయితే ఈ ధరల షెడ్యూలును ప్రతి సంవత్సరమూ కేంద్రం

ఆమోదించవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో చక్రవర్తి ఆమోదం పొందడం జాప్యమయి చిక్కులు ఎదురయ్యేది.దాదాపు 10 సంవత్సారాల పాటు అమల్లో ఉన్న తరువాత ఈ పద్ధతిని సవరించవలసి వచ్చింది

6) 1580 లో తోడరమల్ వజీర్ అయినాడు. అప్పటి వరకు గడించిన అనుభవంతో, చక్రవర్తి సలహాపై రెవెన్యూ సంస్కరణలను విపులీకరించి విస్తరించాడు. భూమిశిస్తు నిర్ణయించడంలో 'దస్-సాలా' అనే విధానాన్ని ప్రవేశ పెట్టినాడు ఈ పద్దతిని మొదట ఖాల్సా భూములలో (1580) ఆ తరువాత జాగీర్ భూములలో (1581-82) ప్రవేశ పెట్టబడింది.

**16.11.6 దహ్-సాలా పద్ధతి:**

ప్రభుత్వానికి, రైతుకు మధ్య నియమిత నిబంధనల ప్రకారం కుదిరిన అంగీకారం వల్ల ఏర్పడిన పద్ధతి ఇది. పది సంవత్సరాల సరాసరి పంటను, పది సంవత్సరాల సరాసరి ధరలను ప్రమాణంగా తీసుకొని ధనధాన్య రూపాలలో పన్నును నిర్ణయం చేసినారు. కాబట్టి దీన్ని డహ్-సాలా పద్ధతి అన్నారు. ఈ పద్ధతిని తోడరమల్ ప్రవేశపెట్టాడు ఈ పద్ధతిలో భూమిని కొలవడం, వేర్వేరు తరగతులలో దాన్ని కొలవడం, వస్తువుల ధరలను నిర్ణయించి దాని ప్రకారం శిస్తు ను నిర్ణయించడం అనేవి ప్రధాన సూత్రాలు.

**16.11.6.1 భూమి కొలత:**

భూమిని కొలవడం ద్వారా భూమిశిస్తు ను అంచనావేసే పద్ధతిని అక్బర్ ప్రతిపాదించాడు దీనిని అమలు చేయడానికి తగిన యంత్రాంగాన్ని ఆయన రూపొందించవలసి వచ్చింది. అక్బర్ కంటే ముందు భూములను జనపనార తాడుతో కొలిచేవారు. వాతావరణ పరిస్థితుల కనుగుణంగా ఈ తాడు సంకోచ వ్యాకోచాలకు లోనయ్యేది. ఫలితంగా రైతులలో అసంతృప్తి చోటుచేసుకొంది అందువల్ల 'జరబ్' అనే ఇనుపరింగులతో అతికించిన వెదురు కర్రలను వాడమని అక్బర్ ఆదేశించాడు. దీనివల్ల పొడవుస్థిరంగా ఉంటుంది అదే విధంగా గజం బద్దలో కూడా అక్బర్ మార్పుతీసుకొచ్చాడు. ఆ రోజుల్లో 'సికందరీ ఘజ్' బాగా వాడుకలో ఉండేది. దీనికి 42 అంకెలు ఉండేవి. అయితే బట్టను కొలవడానికి మాత్రం 46 అంకెలున్న 'అక్బర్-షామీఘజ్' ను వాడేవారు. అందువల్ల దేశం మొత్తం మీద కొలమానంలో ఏకరూపత తీసుకురావడానికి అక్బర్ 1586లో 41 అంకెలున్న 'ఇలాహి ఘజ్' ను ప్రవేశపెట్టి మిగిలిన వాటినన్నిటినీ రద్దు చేశాడు భూముల విషయంలో 'బిఘా'ను ఒక యూనిట్ గా చేయడమైంది. ఇది 3600 చదరపు గజాలకు సమానం.

అక్బరుకు పూర్వం 'హిజ్రా' శకం ఆధారంగా భూమి శిస్తు ను విధించేవారు ఈ 'హిజ్రాశకం'లోని 31 సంవత్సరాలు 30 సౌరమాన సంవత్సరాలకు సమానం. అందువల్ల వ్యవసాయదారులకు ఈ పద్ధతి చాలా నష్టదాయకమయ్యేది. అందువల్ల 1584లో వ్యవసాయదారులకు అనుకూలంగా 'ఇలాహిశకం' అనే కొత్త సౌరమాన శకాన్ని అక్బర్ ప్రవేశపెట్టాడు. అంతేకాకుండా, సౌరమాన సంవత్సరం ప్రకారం, పంటకోతలయిన తరవాత ఆయా ఋతువుల వారీగా శిస్తు వసూలు చేయాలని కూడా అక్బర్ ఆదేశించాడు

**16.11.6.2 భూమి వర్గీ కరణ**

సాగుబడిని బట్టి, ఫలసారాన్ని బట్టి భూమిని నాలుగు తరగతులుగా విభజించి అందుకు తగ్గట్టు కౌలును నిర్ణయించారు. ఆ నాలుగు రకాలు పోలజ్, పరౌటి, ఛఛర్, బంజర్.

**1. పోలజ్**

వ్యవసాయ యోగ్యమై ప్రతి సంవత్సరమూ పంటలు పండే భూమిని పోలజ్ అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి వార్షిక రాబడి ఉంటుంది.

**2. పరౌటి:**

ఏదో ఒక కారణంవల్ల ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాలు బీడుగా వదిలిన భూమిని పరౌటి అన్నారు. సాగుచేసినప్పుడు మాత్రమే పన్ను చెల్లించాలనేది ఈ రకం భూమికి సంబంధించిన నియమం. దీనిపై విధించే పన్ను మాత్రం పోలజ్ రేటుతో సమానంగా ఉంటుంది.

**3. ఛఛర్:**

వరసగా మూడు నాలుగు సంవత్సరాలు బీడుగా పడిఉండి, వ్యవసాయ యోగ్యం చేసిన తరవాత కూడా అనేక సంవత్సరాల పాటు సాధారణ స్థాయి కంటే తక్కువ దిగుబడి నిచ్చే భూమిని ఛఛర్, అన్నారు. అయిదు సంవత్సరాల పాటు ఈ భూమిపై వచ్చేనిమ్నోన్నత ఆదాయాన్ని పరిశీలించిన తరువాతనే దీనిపై పోలజ్ రేటుతో సమానమైన పన్ను విధించాలనేది ఈ భూమికి సంబంధించిననియమం.

**4. బంజర్**

అయిదు సంవత్సరాలకు పైగా సాగులో లేని భూమిని బంజర్ అన్నారు. ఈ భూమిని వ్యవసాయయోగ్యం చేయడానికి ప్రత్యేక రేటు సమకూర్చడం జరిగింది. సాగుభూమి బీడు పడిపోకుండా నివారించడమే కౌలు రాయితీలు ఇవ్వడంలోని ప్రభుత్వ లక్ష్యం.

**16.11.6.3. శిస్తు నిర్ణయ పద్ధతి**

శిస్తు ను నిర్ణయించడం కోసం ఒక్కొక్క తరగతి భూమిని మళ్ళీ ఉత్తమ, మధ్యమ, అధమ రకాలుగా విభజించి మూడింటిపైన సరాసరి పంటలో 1/3వ వంతును శిస్తు గా నిర్ణయించినాడు ఈ క్రింది ఉదాహరణ పన్ను నిర్ధారణ గురించి తెలియజేస్తుంది బీఘాకు శిస్తు నిర్ణయించే పద్ధతి

| | పోలజ్ | పరౌటి | ఛచర్ |
|---|---|---|---|
| ఉత్తమము | 20 మణుగలు | 20 మణుగులు | 20 మణుగులు |
| మధ్యమము | 15 మణుగులు | 15 మణుగులు | 15 మణుగులు |
| అధమము | 10 మణుగులు | 10 మణుగులు | 10 మణుగులు |
| | 45 | 45 | 45 |

ప్రతి తరగతి సరాసరి 15 మణుగులు. అందులో 3వ వంతు 5 మణుగులు కాబట్టి ఒక భిఘా మీద శిస్తు5 మణుగులు. బంజర్ భూముల శిస్తు నిర్ణయం ఈ పద్ధతిలో కాకుండా క్రమక్రమంగా పన్ను హెచ్చించడం జరిగేది

శిస్తు నిర్ణయాన్ని గురించి చరిత్రకారులలో భేదాభిప్రాయాలున్నాయి ప్రతి భిఘాలో ఏ తరగతికి చెందిన భూమిలో వచ్చే పంటను ఆ తరగతికే చేర్చి దాని ఆధారంగా పది సంవత్సరాల పంటకు సరాసరి నిర్ణయించి అందులో మూడువ వంతు పన్నుగా నిర్ణయించారని కొందరి అభిప్రాయం. ప్రతి వర్గంలోని ఉత్తమ, మధ్యమ, అధమ తరగతుల సరాసరిలో మూడో వంతు పన్నుగా నిర్ణయించారని మరికొందరి అభిప్రాయం. భూమి శిస్తు ను మొదట ధాన్యరూపంలో మూడు తరగతుల సరాసరిలో మూడో వంతు ఏర్పాటు చేసి తర్వాత దాన్ని డబ్బు రూపంలో

నిర్ణయించడానికి దహ్-సాలా పద్ధతిని అనుసరించారు. దీని ప్రకారం వివిధ ప్రాంతాల్లో ప్రతిధాన్యానికి 10 సంవత్సరాల ధరలను తీసుకొని దానిని సరాసరి ప్రామాణిక ధరగా స్వీకరించి శిస్తు ను వసూలు చేశారు

**16.11.6.4 దస్తూ ర్**

దేశమంతటా వస్తు వుల ధరలు ఒకేరకంగా ఉండాలని అక్బర్ ధరల పట్టికలను తయారు చేయించి ప్రకటించాడు. కాని ఆచరణలో అది సాధ్యపడలేదు. అందువల్ల రాజ్యాన్ని దస్తూ ర్ విభాగాలుగా ఏర్పాటు చేసి ఒక్కొక్క దస్తూ ర్లో ఒక్కొక్క రకమైన ధరల పట్టికలను ప్రకటించారు

**16.11.6.5 సంవత్సర శిస్తు నిర్ణయం**

ప్రతి సంవత్సరం పంటలు వేయగానే రెవెన్యూ ఉద్యోగులు తమ ప్రాంతాల్లో పర్యటించి సాగు చేసిన భూములు, వాటిలో వేసిన పంటల లెక్కలు తయారు చేసేవారు. దాని ఆధారంగా పండించే పంట అంచనాను బట్టి, రైతులు చెల్లించవలసిన శిస్తు ను నిర్ణయించి రైతులకు తెలియజేసేవారు ఈ విధంగా వేసిన అంచనాల్లో రైతులకు నష్టం కలిగితే ప్రభుత్వం దాన్ని సరిదిద్దేది

**16.11.6.6 పట్టా, కబూలియత్:**

రైతుకు తాను సాగు చేసే భూమిపై హక్కును కలిగిస్తూ, ప్రభుత్వం ప్రతి రైతుకూ పట్టా ఇచ్చేది ఆ పట్టాలో భూమి వివరాలు విస్తీర్ణంతో బాటు రైతు హక్కులు చెల్లించాల్సిన శిస్తు రాసేవారు దీనికి అంగీకారం తెలుపుతూ ప్రతి రైతు కబూలియత్ అనే పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించేవాడు.

**16.11.6.7 దహ్ సాలా పద్ధతి అమలు చేసిన తీరు:**

ఈ పద్ధతిలో ప్రభుత్వానికి రైతు చెల్లించే పన్నులు - రైతులకు గల హక్కుల వివరాలు ఉండేది. అందువల్ల ఇది ప్రభుత్వానికి రైతులకు కూడా లాభదాయకమైంది. రెవెన్యూ ఉద్యోగులు రైతులను బాధించకుండా కాపాడింది. ఈ పద్ధతిని సామ్రాజ్యమంతటా అమలు చేయాలని అక్బర్ భావించాడు. అయితే అన్ని సందర్భాల్లో నూ ఇది సాధ్యం కాలేదు. కాబట్టి స్థానిక సాంప్రదాయాలను కదిలించకూడని కొన్ని సందర్భాల్లో అక్బర్ కొన్ని మినహాయింపులు చేశాడు. సామ్రాజ్యంలోని కేంద్రప్రాంతంలో అంటే లాహోర్, ముల్తా న్ ఢిల్లీ, ఆగ్రా, అలహాబాద్, అవధ్, బీహార్ ప్రాంతాల్లో నూ అజ్మీర్లో కొంత భాగంలోనూ ఈ పథకాన్ని అమలులో పెట్టా డు పర్వత ప్రాంతాల్లో నూ స్థానిక రాజుల, నాయకుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో నూ దీనిని అమలు చేయడం జరగలేదు పాలనాకాలం చివర జయించిన కాశ్మీర్, కాందహార్, సింధు, దక్కన్ ప్రాంతాలను ఈ పథకంనుంచి మినహాయించడం జరిగింది. గుజరాత్, అజ్మీర్, బెంగాల్, ఒరిస్సాలలోని చాలా ప్రాంతాలు స్థానిక జాగీర్దారుల అధిపత్యంలో ఉన్నాయి పైన పేర్కొన్న సంస్కరణలన్నీ ప్రధానంగా ఖాల్సా భూమికి మాత్రమే వర్తిస్తాయి.

**16.11.6.8 రెవెన్యూ ఉద్యోగుల విధులు:**

రెవెన్యూ శాఖను దివాని అంటారు. దీనిమీద దివాన్ అధికారి. కేంద్రంలోని దివాన్ నుంచి గ్రామంలోని పట్వారి వరకు పెద్ద ఉద్యోగుల క్రమముంది. కేంద్రంలో దివానుకు సహాయం కొసం (1) దివాన్-ఇ-ఖాల్సా (2) దివాన్-ఇ-ఆగీర్ (3) దివాన్-ఇ-బయూతత్ అని ముగ్గు రు ఉపదివాన్లు ఉన్నారు అంతేగాక ప్రతి రాష్ట్రంలో ఒక దివాన్, ప్రతి సర్కార్లో ఒక అమీల్ గుజార్ ప్రతి పరగణాలో అమీల్, ప్రతిగ్రామంలో పట్వారీ ఉన్నారు. భూమిశిస్తు, పన్ను వసూళ్ళకు పరగణా ప్రమాణ విభాగం. అందుచేత దీని అధిపతి అమీల్ భూమిశిస్తు శాఖలో ప్రధాన ఉద్యోగి. ఇతని కింద కర్ కూన్, కనుంగో, బిటక్చి, పోత్ దార్ అను నలుగురు ప్రధాన ఉద్యోగులున్నారు.

**1) కర్ కూస్**: ప్రతి ఋతువు సమయంలో పరగణా అంతా తిరిగి సాగు అయిన భూమిని వేసిన పంటను తనిఖీ చేయడం ఇతని కర్తవ్యం.

**2) కనుంగో**: కర్ కూన్లు ఇచ్చిన అంచనాలపై డబ్బు రూపంలో ప్రభుత్వానికి రావలసిన దానిని సేకరించడం ఇతని విధి.

**3) భిటక్చి:** కనుంగో తయారు చేసిన లెక్కలను తనిఖీ చేయడం ఇతని విధి.

**4) పోత్ దార్**: ఇతడు పరగణాకు కోశాధికారి. ధాన్యాగారాలకు కూడా ఇతడే అధిపతియై ఉండవచ్చు. రైతులనుంచి వచ్చిన డబ్బును భద్రపరచి అమీల్ ద్వారా అమీల్ గుజారుకు అందచేయడం ఇతని విధి. అమీల్ గుజార్ రాష్ట్ర దివాను, రాష్ట్రదివాన్ కేంద్రదివాన్కు అందజేసేవారు.

**16.11.6.9 పన్ను వసూలు నిబంధనలు:**

పన్నువసూలు చేసే ఉద్యోగులందరికి చక్రవర్తి తరచుగా ఉత్తర్వులను పంపేవాడు పన్నువసూలు చేసేటప్పుడు శ్రద్ధగా, జాగ్రత్తగా ఉండవలెనని, ఎప్పుడు పడితే అప్పుడువెళ్ళి దండోరా చేయరాదని, రైతును దయతో, న్యాయదృష్టితో చూడవలెనని, స్థానికమైన చిల్లర పన్నులను అవసరమయితే రద్దు చేయమని అక్బర్ ఖండిత మైన ఆజ్ఞలనిచ్చాడు.

**16.11.6.10 కోశాగార ధాన్యాగారాలు:**

పరగణ నుంచి కేంద్రం వరకు కోశాగారాలతో బాటు ధాన్యాగారాలు కూడా ఉన్నాయి. భూమి శిస్తు ను ధన రూపాలలో కూడా కట్టవచ్చు కాబట్టి వీటి రక్షణ చాలా ఆవశ్యకమైనది ముఖ్యంగా ధాన్యాగారాల సంఖ్య ఎక్కువగా ఉన్నది. ఎందుచేత నంటే విత్తనాల కోసం రైతుకు ధాన్యము అప్పు ఇవ్వటానికి, కరువు కాటకాల సమయంలో ప్రజల అన్నార్తినాపటానికి ప్రభుత్వము ఎప్పుడూ సిద్ధంగానే ఉండేది.

**16.11.6.11 దహ్ సాలా పద్దతి విశిష్టత:**

ఈ దహ్ సాలా పద్దతి అన్ని వర్గాల వారికి లాభదాయకమని రుజువైంది ఒక నిర్ణీతమైన పంటకు తానెంత చెల్లించ వలసిందీరైతుకు ముందుగానే తెలిసిపోయేది. అందువల్ల పంటవిత్తిన వెంటనే పన్ను వసూలు సమయంలో తాను ప్రభుత్వానికి ఎంత చెల్లించవలసి వస్తుందో రైతు స్వయంగా లెక్కవేసుకొనేవాడు అమీల్, కార్ కూన్ల పనికూడా తేలికయింది. విత్తడం అయిపోయిన వెంటనే వారు, తమ అధికార పరిధిలో ఉన్న గ్రామాలను పర్యటించి విత్తిన పంటను నమోదు చేసి, రైతు చెల్లించవలసిన శిస్తు లెక్కగట్టి దివానుకు పంపేవారు. అలాగే రైతులకు ఎంత చెల్లించాలో తెలియచేసేవారు. ఈ పద్ధతి వల్ల తనకెంత ఆదాయం వస్తుందో ప్రభుత్వం ముందుగానే తెలుసుకొగలిగేది అందుకనుగుణంగానే బట్వాడాలను, కొత్త పథకాలనూ ప్రణాళికా బద్ధం చేసుకొనేది. ఈ పద్ధతి వల్ల తక్కువ సిబ్బందితో సమర్ధంగా సులభంగా పన్నువసూలు చేయడం వీలయ్యేది. పంటలు దెబ్బతిన్న సందర్భాల్లో రైతులకు అక్బర్ కొన్ని రాయితీలు కల్పించాడు. అవినీతిని అరికట్టాడు వ్యవసాయ యోగ్యంగా తయారు చేసిన భూమి మీద నామమాత్రపు శిస్తు నే విధించాడు అవ్యవసాయదారుడికి, ప్రభుత్వానికి లాభదాయకంగా ఉండేటట్లు పంటలను సాగుచేయమని రైతులను ప్రోత్సహించాడు. అదనపు మొత్తాలను చెల్లించే బాధ్యతనుంచి రైతులకు విముక్తి కల్పించాడు. మధ్యవర్తుల దోపిడి నుండి రైతులను రక్షించాడు

"అక్బర్ పాలనా సంస్కరణలకంటే ప్రజాసంక్షేమమును పెంపొందించు సంస్కరణ అతని భూమిశిస్తు విధానము" అని లేన్ పూల్ పండితుడు కొనియాడినాడు.

రైతుల సంక్షేమం పట్ల, సంతృప్తి పట్ల శాంతి సౌభాగ్యాలపట్ల అక్బర్ ప్రదర్శించిన ఆసక్తి పైన పేర్కొన్న సంస్కరణల వల్ల స్పష్టమవుతుంది. కాని ఉద్యోగులు మాత్రం అక్బర్ ఆశించినంత ఉదారంగా ఉండలేక పోయారు. అందువల్ల రైతులకు తాను చేయాలనుకున్నంత సేవ అక్బర్ చేయలేక పోయాడు. కరోరీలు, అమిల్ లు, కర్ కూన్లకు వ్యతిరేకంగా ఫిర్యాదులు వచ్చాయి. నిష్క్రియాపరులయిన ఉద్యోగులను తోడరమల్ కఠినంగా శిక్షించాడు. వందల కొద్దీ అనర్హులయిన ఉద్యోగులను తొలగించాడు అయినప్పటికి కొన్ని అస్తవ్యస్థ పరిస్థితులు కొనసాగుతూనే వచ్చాయి.

ఎన్ని అవకతవక లేర్పడినా, వ్యక్తిగతంగా రైతులు ఎన్ని బాధలకు గురి అయినా, పరిపాలనలో ఎన్ని లోపాలు కన్పించినా, అక్బర్ ప్రవేశపెట్టిన భూమిశిస్తు ను స్మిత్ పండితుడు ఎంతగానో ప్రశంసించాడు పటిష్టమైన సూత్రాలతో ప్రజాక్షేమాన్ని ధ్యేయంగా భావించిన ఈ విధానం చాలా ముఖ్యమయిందని స్మిత్ భావించాడు. సిద్ధాంత రీత్యా గొప్పదైనప్పటికీ ఆచరణలో మాత్రం ఈ పద్దతి అమలు జరగడంలో సందేహాన్ని వెలిబుచ్చాడు. తోడరమల్ ప్రవేశ పెట్టిన పద్ధతి లక్ష్యం రైతుల సంక్షేమం కన్నా ప్రభుత్వాన్ని మోసపోకుండా కాపాడేదిగా ఉందనే అభియోగం స్మిత్ ఆపాదించాడు.

స్మిత్ అభిప్రాయాలను ఈశ్వరీ ప్రసాద్, మంజుదార్ మొదలగు చరిత్రకారులు నిశితంగా ఖండించారు. స్మిత్ అనుమానాన్ని వీరు ఖండించారు. ఆంగ్లేయులకంటే మెరుగైన పద్దతి అనలేక స్మిత్ ఈ విధంగా వ్రాసాడని అభిప్రాయపడ్డా రు అక్బర్ ప్రవేశ పెట్టిన పద్దతి ఆచరణలో కూడా సరిగా అమలుజరిగింది విదేశీయుడైన స్మిత్ ఒక భారతీయ చక్రవర్తిని ప్రశంసించలేక ఈ విధంగా వ్రాసి ఉండవచ్చునని వీరు అభిప్రాయపడ్డా రు మంజుందార్ ఈ పద్దతిని ప్రశంసిస్తూ అందలి సుగుణాలను వివరించాడు భూమి శిస్తు శాశ్వతంగా నిర్ణయమై ఉండేదని పన్ను చెల్లించిన రైతును భూమి నుంచి తొలగించే ఆచారం లేదని, రైతులు భూమిలో పంట పండిస్తే ఆ పంట ధాన్యాన్ని శిస్తు గా చెల్లించేవారు కాబట్టి వారిస్థితి ఇపుడు రైతుస్థితి కంటే మెరుగ్గా ఉండేదని మజుందార్ వ్రాస్తాడు

**16.11.6.12 సారాంశం:**

భూమిశిస్తు విధానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన పాలకుల్లో అక్బర్ ప్రథముడు ఇతడు రైతు సంక్షేమాన్ని, ప్రభుత్వాదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఖచ్చితమయిన నిర్ణయాలు తీసుకొన్నాడు ఈవిధానం విజయవంతమైంది. రైతుల స్థితిగతులు మెరుగుపడ్డా యి రైతుల నుంచి రెవెన్యూ ఉద్యోగులు ఎక్కువశిస్తు వసూలు చేసే అవకాశం లేకపోయింది. ప్రభుత్వానికి నికరమైన ఆదాయం లభించేది. రైతులకు కూడా ప్రభుత్వ సంరక్షణ లభించింది. వారిని భూములనుంచి తొలగించే అవకాశం లేకుండా పోయింది. వారికి అన్నివిధాల భద్రత కల్పించడమైంది. ఫలితంగా వ్యవసాయం అభివృద్ధి చెందింది ప్రజలకు నిత్యావసర వస్తు వుల ధరలు చాలావరకు తగ్గి అతి చౌకగా లభించాయి ప్రజాజీవనం సంతృప్తి కరంగా సాగింది

**16.12 మొగల్ సైనిక వ్యవస్థ – మన్సబ్ దారీ విధానం:**

**16.12.1 పరిచయం:**

సైనిక విధానంలో మొగల్ చక్రవర్తులు సంప్రదాయపద్ధతులను అనుసరిస్తూ నూతనసంస్కరణలను ప్రవేశపెట్టినారు సైన్యంలో ఏకరూపత స్థాపించి, జాతీయ సూత్రాలననుసరించి సైనిక వ్యవస్థను పునర్మించారు. యుద్ధనైపుణ్యం ఆధారంగా చేసుకొని మొగలులు తమ సైన్యంలో వివిధ జాతుల వారిని చేర్చుకొన్నారు. మంగోలులు, తైమూర్ వంశస్థు లు, టర్కీ దేశస్థు లు, టర్కీజాతి వారు, ఉజ్బెగ్లు, ఆఫ్ఘన్లు, పర్షియావారు, రాజపుత్రులు,

మహారాష్ట్రులు మొదలగు జాతుల వారితో కూడుకొన్న మిశ్రమ సైన్యం మొగల్ సైన్యం మొగల్ చక్రవర్తులు జాతి వివక్షతను చూపక అర్హులైన వారికేసైన్యంలో స్థానం కల్పించారు సైన్య సమీకరణలో శక్తిసామర్థ్యాలకు యుద్ధ నైపుణ్యానికి ప్రాధాన్యం, కల్పిస్తూ వివిధ జాతీయులతో కూడిన ఏకరూప వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా మొగల్ సైన్యాన్ని జాతీయ సైన్యంగా రూపొందించారు. మొగల్ సైన్యంలో ముఖ్యమైనది అశ్వికదళం. దీనిని సమకూర్చటానికి అక్బర్ 'మన్సబ్ దారీ' అనే కొత్తవిధానాన్ని ప్రవేశపెట్టినాడు

**16.12.2 మొగల్ సైనికవిధానం అవతరణ, పరిణామము:**

సైన్య విభజన విధానంలో మొదటి ఇద్దరు మొగల్ చక్రవర్తులకు తరువాత వారికి చాలా భేదము ఉంది. ఒక్కొక్క జాతివారికి ఒక్కొక్క రకమైన యుద్ధ చర్యలో ప్రత్యేకత ఉన్నందువల్ల ఆయా యుద్ధచర్యల కోసం ఆయాజాతుల వారిని సేకరించి ఎవరికి వారిని ప్రత్యేక విభాగంగా బాబర్ నిర్ణయించాడు. అట్లా కాకుండా హుమాయూన్ సైనికుని జన్మనక్షత్రాన్ని బట్టి ఏ గ్రహరాశికి చెందిన వాడో ఆ గ్రహరాశి పేరుగల విభాగంలో అతనిని నియమించే ఏర్పాటు చేయవలెనని సంకల్పించి సాధించలేక పోయాడు. చివరకు నిబంధనలతో నిమిత్తం లేకుండా సైన్యసమీకరణ విషయాన్ని జాగీర్దారులకు వదిలివేశాడు. బాబర్ విధానాన్ని అసాధ్యమయినదిగా, హుమయూన్ విధానాన్ని అయోగ్యమయినదిగా తలచి అక్బర్ పాత క్రొత్తల కలయికతో స్వంతంగా మన్సబ్ దారీ విధానాన్ని 1571లో ప్రవేశపెట్టినాడు. మీర్ బక్షి, షాబజ్ ఖాన్ల సహకారంతో అక్బర్ ఈ విధానాన్ని ఏర్పాటు చేశాడు.

**16.12.3 మొగల్ సైనిక విభాగాలు:**

మొగల్ సైన్యంలో చక్రవర్తి సైన్యం, మన్సబ్ దారీ సైన్యం అని రెండు ప్రధాన విభాగాలున్నాయి.

**16.12.3.1 చక్రవర్తి సైన్యం:**

చక్రవర్తి సైన్యం స్థిర సైన్యము. ఈ విభాగము చక్రవర్తి పర్యవేక్షణలో ఉంటుంది. సైన్యసమీకరణలో, పోషణలో చక్రవర్తి సర్వాధికారి. రాజధానిరక్షణ, సరిహద్దు రక్షణ తీరప్రాంతాలరక్షణ మొదలగు విధులను ఈ సైన్యం నిర్వహించేది. చక్రవర్తి తన స్వంతఖజానా నుంచి వారికి జీతాలను ఇచ్చేవాడు. ఈసేనలకు చక్రవర్తికి మధ్య ముఖాముఖీ సంబంధముంది.

మొగల్ సైన్యంలో కాల్బలం, నౌకాదళము, గజదళము, ఫిరంగిదళము, అశ్వికదళము అను అయిదు రకాలు ఉండేవి.

**1) కాల్బలము:**

ఈ విభాగంలో గల సైనికులు అనేక రకాల పనులు చేసేవారు. భూమి మీద నిలబడి యుద్ధం చేసేవారు, గుడారాలను వేసేవారు, సొరంగాలను తవ్వేవారు, గుర్రాలను మాలీస్ చేసేవారు, వంటవారు ఈ విభాగంలోనివారు. నేలమీద యుద్ధం చేసేవారిలో రెండు రకాలవారు ఉన్నారు. మొదటివారిని తుపాకి సైనికులంటారు. రెండో వారిలో సాముగరిడీల వారు, కుస్తీ పట్టేవారుధనుర్బాణాలు, ఈటే, బరిసెలను ఉపయంగించేవారున్నారు.

**2) నౌకాదళము:**

మొగలులు నౌకాదళం పట్ల ఎక్కువ శ్రద్ధను కనబరచలేదు. అయినప్పటికి యుద్ధ సమయంలోనూ, ఇతర సమయాలలో రాకపోకల కోసం, రవాణా సౌకర్యాలకోసం, బెంగాల్ రాష్ట్ర పాలన కోసం, వర్తకం కోసం, హజ్ యాత్రికుల కోసం చిన్నా పెద్ద నౌకలను నిర్మించి మీర్ బహ్రీ అనే ఉద్యోగి అధికారంలో ఉంచినారు. అక్బర్ కాలంలో వీరికి 768 ఫిరంగి నౌకలుండేవి.

**3) గజదళము:**

ఈ దళం మొదటిసారిగా అక్బర్ కాలంలో ఏర్పడింది. ఇతనికి ఏనుగుంటే చాలా ప్రీతి. యుద్ధంలో చక్రవర్తి పర్యవేక్షణ కోసం, శత్రువుల కోట తలుపులను పగలుగొట్టడానికి, బరువులు లాగటానికి, సామ్రాజ్య వైభవాన్ని చాటటానికి, వినోదానికి మొగలులు ఏనుగులను ఉపయోగించారు.

**4) ఫిరంగి దళము:**

మొగల్ సైన్యంలో విశిష్ట స్థానం గల విభాగమిది. సైనిక పరంగా బక్షీ అధికారంలో ఉన్నా ఫిరంగులను తయారు చేయటంకోసం, మందుగుండు సామానును తయారు చేయడం కోసం, ఫిరంగి సేనలకు శిక్షణ నిప్పించటం కోసం ప్రత్యేక అధికారి ఉన్నాడు. అక్బర్ కాలంలో అతని ఫిరంగి దళం ఆసియాలో రెండోదిగా పేరు గాంచింది

**5) అశ్విక దళము:**

మొగల్ సైన్యవిభాగాలలో అశ్విక దళము అతిప్రధానమైనది. చక్రవర్తి అధీనంలోని అశ్విక దళంలో రెండు రకాల వారున్నారు. వీరు గాక మొగల్ అశ్విక దళంలో సామంతరాజులు, జాగీర్దారులు, మన్సబ్ దారులు సమకూర్చే అశ్వికదళాలున్నాయి. వీటిలో మన్సబ్ దారు సైన్యం ఎంతో ప్రధానమయింది.

**16.12.3.2 మన్సబ్ దారీ సైన్యము:**

మన్సబ్ దార్ల అధ్వర్యంలో ఈ సైన్యం ఉండేది. ఈ సైన్యాన్ని పోషించడానికి మన్సబ్ దార్లకు ప్రభుత్వ ఖజానానుంచి చెల్లింపు జరిగేది. సైన్యసమీకరణ, పోషణ, నిర్వహణ బాధ్యతలు మన్సబ్ దార్లు నిర్వహించేవారు. చక్రవర్తితో ఈ సైన్యానికి నేరుగా సంబంధాలుండేవి కావు. నిర్ణీత సంఖ్య మన్సబ్ ను నిర్వహించే మన్సబ్ దార్ల సైనిక, పౌరఉద్యోగాలను చేస్తూ చక్రవర్తికి సహాయపడేవారు

**16.12.4 మన్సబ్ దారీ వ్యవస్థ:**

**16.12.4.1 పరిచయం:**

మొగల్ పరిపాలనా వ్యవస్థలో మన్సబ్ దారీ విధానానికి ఎంతో ప్రముఖ్యం ఉంది. సైనిక, పౌర పరిపాలనా విషయాలకు సంబంధించిన ఈ విధానాన్ని అక్బర్ ప్రవేశపెట్టాడు పర్షియన్ల సంప్రదాయాలననుసరించి ఏర్పాటు చేసిన ఈ విధానంలో వంశ పారంపర్యంగా లభించే భూమిహక్కులు లేవు. మొగల్ సైన్యంలో మూడోవంతు సైన్యాలు మన్సబ్ దారీ సైన్యాలే.

**16.12.4.2. స్వరూప స్వభావాలు:**

మన్సబ్ దారీ పద్దతి స్వరూప స్వభావాల గురించి, మన్సబ్ అనే పదానికి అర్థాన్ని గురించి చరిత్రకారులలో తీవ్రమైన వాదోపవాదాలు ఉన్నాయి.

'మన్ సబ్' అంటే సైనిక శ్రేణిలో ఒక తరగతి అని అర్థము. 'మన్సబ్ దారీ' అంటే సైనికశ్రేణిలో విధానమని అర్థము. 'మన్సబ్ దార్' అంటే మన్సబ్ శ్రేణికి అధికారి అని అర్థం. కేవలం ధైర్యము, సాహసము, యుద్ధ నైపుణ్యము ఉన్న వారికే కాక నాయకత్వం వహించి సేనలను నడపగల శక్తిమంతులకు మాత్రమే ఈ పదవి ఇవ్వడం జరిగింది

మన్సబ్ దారీ విధానాన్ని ప్రవేశపెట్టడంలో అక్బర్ 'రోమన్ బైజాంటిన్' పద్దతులను అనుసరించినా అబ్బాసిద్ వంశం వారిని అనుకరించి దశాంశ పద్దతిని ప్రవేశపెట్టాడు మన్సబ్ లను 66 తరగతులుగా విభజించినా 33 తరగతుల వరకే అమలులో పెట్టినారు. అక్బర్ కాలంలో మన్సబ్ సంఖ్య 10 నుంచి 12 వేలవరకు మాత్రమే

పరిమితమయి ఉండేది. సంఖ్యాబలాన్ని బట్టి వీరిని మన్సబ్ దార్, అమీర్-ఇ-ఆజం, ఖాన్-ఇ-జమాన్, ఖాన్-ఇ-ఖానన్ అనే బిరుదులతో పిలిచేవారు.

ప్రధానంగా మన్సబ్ దారులు సైనికోద్యోగులే అయినా, వీరిలో చాలామంది ఇతర విధులు కూడా నిర్వర్తించేవారు. ఇంతేగాక ప్రభుత్వంలో ఉన్నప్రతి ఉన్నత ఉద్యోగికి ఒక మన్సబ్ ఉండేది. కాబట్టే మన్సబ్ దారీ విధానాన్ని గురించి వ్రాస్తూ ' అది సైనిక, జమీందారీ, సివిల్ పద్ధతులు ఒకటిగా కలసిన సంకీర్ణ పద్ధతి' అని మజుందార్ పేర్కొన్నాడు. 'మన్సబ్ దార్ ప్రధానంగా సివిల్ ఉద్యోగిఅని, సైనికపరంగా కూడా ప్రభుత్వానికి సహాయం చేయవలసిన బాధ్యత కలవాడని, మన్సబ్ అంటే ఉద్యోగము' అని ఇర్విన్ పేర్కొన్నాడు.

మన్సబ్ దార్లపై సర్వాధికారి చక్రవర్తి. వీరిని నియమించటం, తొలగించడం, బదిలీ చేయటం అన్నీ చక్రవర్తి ఇష్టానుసారం జరిగేవి. కొద్దిమందికి భూములే ఇచ్చినా చక్రవర్తి చాలామందికి సేనల పోషణకు మన్సబ్ దారులకు జీతాలకు సరిపడిన డబ్బును ఇచ్చేవాడు. ఈ నిర్ణయం ప్రకారం ప్రభుత్వ ఖజానా నుంచి వారికి డబ్బు ముట్టేది మన్సబ్ దార్లను వంశపారంపర్యంగా గాక అర్హతను బట్టి మాత్రమే చక్రవర్తి ఇచ్చేవాడు

**16.12.4.3. జాత్, సవారీ విధానము:**

మన్సబ్ దారీ విధానం అమలులోకి వచ్చిన తరువాత క్రమంగా కొన్ని లోపాలు బహిర్గతమయినాయి. ముఖ్యంగా పెద్దశ్రేణికి చెందిన మన్సబ్ దారులు, అబుల్ ఫజల్, బీర్బల్ వంటి పలుకుబడి గల వ్యక్తులు అశ్వికదళంతో బాటు గజ, ఫిరంగి దళాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. కొందరు మన్సబ్ దారులు అశ్విక దళాల విషయంలో నిర్దిష్టసంఖ్యను సమకూర్చలేదు. ఈ అవినీతి పద్ధతులను రూపుమాపటం కోసం అక్బర్ (1596-97) జాత్-సవారీ పద్ధతి ప్రవేశపెట్టినాడు మన్సబ్ దారు వ్యక్తిగత వేతనాన్ని, అధికార క్రమశ్రేణిలో అతని స్థానాన్ని జాత్ నిర్ధారించగా, అతను పోషించవలసిన అశ్వికుల సంఖ్యనూ, ఆ అశ్వికుల పోషణకోసం ఇచ్చే జీతాన్నీ సవార్ నిర్ధారిస్తుంది

జాత్-సవారీ గురించి చరిత్రకారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినారు. "జాత్ అంటే మన్సబ్ కు నిర్దేసించిన సంఖ్య అని, సవారి అంటే సేకరించిన సంఖ్య" అని బ్లా క్ మన్ పేర్కొనగా "సవారి అనేది కేవలం హోదాను పెంచటం కోసం ప్రవేశపెట్టినారు" అని ఇర్విన్ అభిప్రాయపడినాడు. ఇర్విన్ అభిప్రాయంతో త్రిపాఠి, ఈశ్వరీ ప్రసాద్ లు కొంతవరకు ఏకీభవించారు. ఇతరులు వేరే అభిప్రాయం వ్యక్తపరచినారు. జాత్ అంటే మన్సబ్ దారు పోషించవలసిన, యుద్ధా నికి పనికిరాని గుర్రాలు ఏనుగులు, ఇతర జంతువులు అనీ, సవారీ అంటే యుద్ధా నికి తగిన అశ్వికదళమని శ్రీవాత్సవ, అబ్దు ల్ అజాబ్ అభిప్రాయపడినారు ఈ అభిప్రాయాన్నే చాలామంది. చరిత్రకారులు అంగీకరించారు. ఎందుచేతనంటే జాత్, సవారీల మధ్య ఉన్న తేడాను బట్టి మన్సబ్ దారీలోని ప్రతిశ్రేణిని మూడు తరగతులుగా విభజించి జీతాలు నిర్ణయించారు. ఉదాహరణకు ఇట్లా ఉంటుంది

| | | |
|---|---|---|
| 1వ తరగతి | 5000 జాత్ | 5000 సవారి |
| 2వ తరగతి | 5000 జాత్ | 2500 సవారి |
| 3వ తరగతి | 5000 జాత్ | 2000 సవారి |

వీరిలో 1 తరగతికి చెందిన మన్సబ్ దార్ల జీతం హోదా కూడా ఎక్కువగా ఉండేది.

**16.12.4.4 మన్సబ్ దారీ సేనల సమీకరణ నిబంధనలు:**

రాజాజ్ఞలను, నియమాలను అనుసరించి మన్సబ్ దారులు తమ సేనలను సమీకరించే వారు. సాధారణంగా సైనికోద్యోగం శాశ్వతంగా ఉండేది. సైనికుని శక్తి సామర్థ్యాలను బట్టి అతడు నడిపే గుర్రాన్ని బట్టి అతని జీతం నిర్ణీతమయ్యేది. ఉత్తమాశ్వము ఉన్నవారికి 30 రూపాయలు, మధ్యమజాతి అశ్వము ఉన్నవారికి 12 రూపాయలను ఇచ్చినారు. గుర్రము విషయంలో ఆయుధ విషయంలో బాధ్యత అంతా సైనికునిదే.

**16.12.4.5. డాగ్, చిరాహ్ పద్ధతి :**

డాగ్ అంటే గుర్రాలను ప్రత్యేక చిహ్నాలతో ముద్రించేపద్ధతి. ఏటేటా జరిగే సైనిక విన్యాస, పర్యవేక్షణ ప్రదర్శనల సందర్భాలలో ఇంతకు ముందే చెప్పినట్లు కొందరు మన్సబ్ దార్లు అవినీతికి పాల్పడినారు దానిని అరికట్టడం కోసం అక్బర్ ఈ పద్ధతిని (1573-74) ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి మన్సబ్ దారు అతని వద్ద ఉన్న గుర్రాలసంఖ్యను వివరాలతో సహ చక్రవర్తికి పంపగా చక్రవర్తి వాటివి పరిశీలించి ప్రతి గుర్రంపైన ఒక వైపు తన ముద్రను మరొక వైపు మన్సబ్ దార్ ముద్రను వేయించేవాడు. చిరాహ్ అంటే సైనిక చిట్టా. ప్రతి మన్సబ్ దార్ తన సైనికుల వివరాలను విపులంగా వ్రాసి చక్రవర్తికి పంపవలెను.

**16.12.4.6. లాభనష్టాలు:**

మన్సబ్ దారులు సైనికవిధులతో బాటు పౌరపరిపాలనావిధులను కూడా నిర్వహించేవారు. యుద్ధసమయాలలో సైనికులుగా, శాంతి కాలంలో పౌర ఉద్యోగులుగా వ్యవహరించారు. మన్సబ్ దార్లందరిపై చక్రవర్తి సర్వాధికారి. అందువల్ల మన సబ్ సైన్యాలపై కూడా చక్రవర్తి సర్వాధికారి అయ్యాడు.

1. అక్బర్ కాలంనుంచి మన్సబ్ దార్లు సరైన సంఖ్యలో సైన్యాన్ని సమాయత్తం చేసేవారు కాదు చక్రవర్తి అప్రమత్తంగా ఉండి పటిష్టమైన శాసనవ్యవస్థను ఏర్పాటు చేసినపుడు మాత్రమే వారు విధేయులుగా ఉండేవారు.

2. మన్సబ్ దారీ విధానంలో సామాన్య సైనికుని జీతభత్యాలు, అతని నియామకం మన్సబ్ దార్ ద్వారానే పొందేవాడు. అందువల్ల సైనికులు చక్రవర్తి పట్ల విశ్వాసం, విధేయతలతో ఉండేవారు కాదు. కడపటి మొగల్ కాలంలో ఈ తత్వం బాగా పెరిగింది.

3. యుద్ధంలో మన్సబ్ దారు చనిపోతే ఇతరుల ఆజ్ఞలు పాటించక అతని సైన్యం పోరునుండి విరమించుకొనేది.

4. గుర్రం పోషణ, ఆయుధాలను సమకూర్చుకోవడం సైనికుల బాధ్యతగా ఉండేది. అందువల్ల యుద్ధకాలంలో సైనికుడు తెగువతో పోరాడక విజయం సాధించడానికన్నా గుర్రాన్ని ఆయుధాలను రక్షించుకోవడంలో ఎక్కువ శ్రద్ధచూపేవాడు.

5. ఒక్కొక్క మన్సబ్ దార్ శిక్షణ ఒక్కొక్క తీరులో ఉండేది. అందువల్ల మన్సబ్ దారీ సైన్యాలలో ఒకరకమైన యుద్ధపాటవం ఉండేదికాదు.

6. మన్సబ్ దార్ల లో చాలామంది విధేయులు కానందువల్ల వీరిలో సేవాపరాయణత్వం దేశభక్తి లోపించాయి. వీరు యుద్ధాన్ని సాహసాన్ని ప్రకటించడానికి ఏర్పాటుచేసిన ఒక ప్రదర్శనలాగా భావించేవారు. వీరికి జయాపజయాలపైన దృష్టి ఉండేది కాదు. అందువల్ల వీరు సాహసం తెగువలతో యుద్ధాలు చేసి ఘన విజయాలరు సాధించలేకపోయారు.

మొత్తం మీద చెప్పవలెనంటే మన్సబ్ దారీ విధానం వల్ల మొగలులకు లాభము చేకూరింది.

1. సైనిక పౌరపాలనా విధులు ఒకరే నిర్వహించడం వల్ల ఆర్థికంగా ఖజానాపై భారం తగ్గింది

2. సైన్యసమీకరణ, పోషణ, శిక్షణ వంటి బాధ్యతలు మన్సబ్ దార్లపై ఉండటం వల్ల పౌరససైన్యంలో స్థానికులను చేర్చుకోవడం వల్ల చక్రవర్తికి కొంత పనిభారం తగ్గింది

3. శక్తిమంతులు యుద్ధప్రియులైన రాజపుత్రులకు, యుద్ధంలో ఓడి మైత్రిని కోరిన సామంతులకు మన్సబ్ లను ఇవ్వడంవల్ల చక్రవర్తి వారి మైత్రిని సంపాదించగల్గా డు

4. జాతిమత విచక్షణ లేకుంబా ధైర్యసాహసాలు, ఉత్సాహాలు ఉన్న వారికి మన్సబ్ దార్ గా స్థానం కల్పించడం వల్ల మొగల్ మన్సబ్ దారివిధానం జాతీయతా భావానికి దోహదం కలిగించింది. ఈ విధానాన్ని అవలంబించడం వల్ల మొగల్ చక్రవర్తులు తమ పరిపాలనలో కేవలం ముస్లింలను చేర్చుకొని తమ రాజ్యాన్ని మత ప్రాతిపదికగా కాకుండా జాతీయ పరిపాలనా పద్ధతులకు పునాదివేశారని చెప్పవచ్చు.

"ముస్లిం పరిపాలనలో పాలనాదక్షత ప్రధమంగా మహోన్నత స్థాయిని అందుకొన్నది మొగలుల కాలంలోనే" అని ఈశ్వరీ ప్రసాద్ అభిప్రాయపడినాడు.

"మొగలుల మన్సబ్ దారీ విధానం దేశంలోని పౌర, మిలటరీ పరిపాలనకు మూలం" అని బేనీ ప్రసాద్ అంటాడు.

**16.12.4.7. సారాంశం:**

మన్సబ్ దారీ విధానం ఒక సైనిక విధానము. ఈ విధానఛాయలు ఢిల్లీ సల్తనత్ యుగంలోనే కనిపిస్తాయి. అయితే ఈ విధానాన్ని క్రమబద్ధంచేసి శాస్త్రీయ పద్ధతిలో అక్బర్ నిర్వహించాడు మన్సబ్ దార్ మన్సబ్ అను హోదా పొందిన ఉద్యోగి. ఇతడు చక్రవర్తికి అవసరమగునపుడు సైనిక తదితర సహాయలు చేసేవాడు. అక్బర్ ఈ మన్సబ్ దారీ విధానం ద్వారా సైనిక శక్తిని పెంపొందించుకొని, తద్వారా అనేక సైనిక విజయాలు సాధించి మొగల్ సామ్రాజ్యాన్ని విస్తృత పరచి, సుస్థిరం చేశాడు మన్సబ్ దారులు యుద్ధసమయాలలో సైనికులుగా, శాంతిసమయాలలో సివిల్ ఉద్యోగులుగా ఉపకరించారు. ఈ విధంగా మన్సబ్ దారులు, ప్రతివిషయంలోనూ మొగల్ సామ్రాజ్యానికి చెందిన పాలక వర్గంగా రూపొందారు.

**16.13. న్యాయ పాలనా వ్యవస్థ :**

**16.13.1. పరిచయం:**

న్యాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి మొగల్ చక్రవర్తులు అనేక ప్రయత్నాలు చేశారు. న్యాయపాలన కోసం వీరు ఎన్నో కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టా రు ఇస్లాం మతరాజ్యాలలో వలె మొగల్ సామ్రాజ్యంలో కూడా ముస్లిం పద్ధతిని అనుసరించి న్యాయశాస్త్రం నడిచింది ఇస్లాం సంప్రదాయం ప్రకారం న్యాయశాస్త్రంలో షరాయ్, ఉర్ ఫే అని రెండు తరగతులు గలవు. షరాయ్ తరగతి ప్రకారం వివాహం, రాజ్యసంక్రమణ, వారసత్వం మొదలగు విషయాలలో ఖురాన్, హాడీస్, ఇజ్ మ, ఖయాస్ గ్రంథాల నాధారంగా తీర్పులిచ్చేవారు. ఉర్ ఫే ప్రకారం వర్తక వ్యాపారాలు, యుద్ధవిషయాలు మొదలగువాటిలో ముస్లిం రాజులిచ్చిన తీర్పుల ఆధారంగా న్యాయవిచారణ చేసేవారు. హిందువుల విషయంలో హిందూమత గ్రంథాలను, న్యాయశాస్త్ర గ్రంథాలను ఆధారంగా తీసుకొనేవారు. అన్నింటికంటే విశేషమయిన ఆధారం చక్రవర్తి శాసనం. న్యాయశాస్త్రానికి కూడా చక్రవర్తే సర్వాధికారి

**16.13.2. సంస్కరణలు:**

బాబర్, హుమాయూన్ల కాలంలో న్యాయశాస్త్రం ఇస్లాంమత ప్రకారం నడిచింది కాని అక్బర్ న్యాయశాస్త్రంలోని ఉర్ ఫే భాగాన్ని రద్దు చేసి వర్తక వాణిజ్యాలపై వేసే పన్నుల పద్ధతులలో మార్పులు

తెచ్చిపెట్టినాడు రాజ్యాన్ని మతరహితం చేసినాడు. అందువల్ల పూర్వంవలె న్యాయశాఖను సదర్ ఉద్యోగి కింద ఉంచకుండా వేరు చేసినాడు. కేవలం మతపరమైన విషయాలను మాత్రమే సదర్ అధీనంలో ఉంచి న్యాయ విషయాలను చూడడానికి ఖాజీ అనే ఉద్యోగిని నియమించాడు. న్యాయశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మంత్రిని నియమించాడు. ఒక్క కేంద్రంలోనే గాకుండా సుబా, సర్కార్, పరగణా, పట్టణ ప్రభుత్వాలన్నింటిలోను ఖాజీలను నియమించాడు. వీరికి పెద్ద పెద్ద జీతాలు ఇవ్వటమే కాకుండా భూములను కూడా కేటాయించాడు. దేశపర్యటన సందర్భంలో న్యాయస్థానాన్ని నెలకొల్పి సామ్రాజ్యంలోని ఉన్నత న్యాయస్థానాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చాడు. ఇతని కాలంలో సంచార న్యాయస్థానాలు కూడా ఉన్నాయి. దేశపర్యటన చేస్తూ విచారణ జరిపి తీర్పులు చెప్పటం కోసం అక్బర్ న్యాయాధికారులను నియమించాడు. జహంగీర్ న్యాయపాలన విషయంలో ప్రఖ్యాతుడు. ఇతడు ప్రకటించిన 12 శాసనాలు న్యాయశాస్త్రానికి మూలాధారాల వంటివి. ఔరంగజేబు కూడా న్యాయశాస్త్రంలో మార్పులు చేశాడు.

**16.13.3. న్యాయస్థానాలు-అధికారాలు:**

సామ్రాజ్యంలో ఉన్నత న్యాయస్థానం చక్రవర్తి దర్బార్ ప్రతిరోజు ఉదయం ఝరోఖా-ఇ-దర్శన్ సందర్భంలో రాజు తీర్పులు చెప్పేవాడు. ప్రతి బుధవారం న్యాయవిచారణ చేసేవారు. ఏదైనా తప్పుచేస్తే తనను తాను శిక్షించుకోవటానికి సిద్ధంగా ఉన్నానని. అక్బర్ ప్రకటించాడు. అన్యాయం జరగకుండా వేయికళ్ళతో, పట్టుదలతో చక్రవర్తి చూసేవాడని మాన్ సరాత్ వ్రాసినాడు. చక్రవర్తి దగ్గరకు వచ్చే తగాదాలను మీర్ అర్జీ అనే ఉద్యోగి ద్వారా పంపుకోవలె. చక్రవర్తి తరువాత కేంద్ర ప్రభుత్వంలోని ఖాజీ ప్రధాన న్యాయాధికారి. ఇతని అధికారంలో సుబా, సర్కార్, పరగణా, పట్టణ ఖాజీలు న్యాయాన్ని పాలించేవారు. గ్రామాలలో గ్రామ పంచాయితీలు, కుల పంచాయితీలు తీర్పులిచ్చేవి.

**16.13.4. న్యాయాధికారులు విధులు:**

ఆస్తి తగాదాలను దాయాదుల వారసత్వపు తగాదాలను పరిష్కరించడం ఖాజీ ముఖ్య కర్తవ్యము. ముస్లింల విషయంలో సదర్ ను కూడా సంప్రదించేవాడు. హిందువుల విషయంలో వారి ధర్మ, న్యాయశాస్త్రాలను ప్రాంతీయ సంప్రదాయాలను అనుసరించే తీర్పు చెప్పేవాడు. తగాదాలు రాగానే రెండు పక్షాల వాదాన్ని విని తీర్పు చెప్పేవాడు. ప్రధానంగా వీరి అధికారం సివిల్ తగాదాలకు మాత్రమే పరిమితమయినా కొన్నిసార్లు క్రిమినల్ తగాదాలను కూడా వీరు పరిష్కారం చేసేవారు.

**16.13.5. తీర్పు చెప్పేవిధానము:**

మఫ్తి, మిరాదల్ అనే ఉద్యోగులు తగాదాలను పరిష్కరించటంలో ఖాజీకి సహాయం చేసేవారు. ఇందులో మఫ్తి న్యాయశాస్త్రాన్ని అనుసరించి ధర్మం చెప్పేవాడు సాక్షులను పిలిపించి, రెండు పక్షాలవారి వాదనలు విని ఖాజీ తీర్పు చెప్పేవాడు. ఖాజీ నిర్ణయించినతీర్పును ఆధారంగా తీసుకొని తుది తీర్పును మిరాదల్ ప్రకటించేవాడు.

**16.13.6. రాజకీయ, మతరహిత, మతసహిత న్యాయస్థానాలు:**

న్యాయపాలన కోసం ఖాజీలు నియమితులయినా వారికి పరిమిత అధికారాలుండేవి. ముఖ్యంగా రాజకీయ, మతేతర, రెవెన్యూ తగాదాలను పరిష్కరించడంకోసం రెవెన్యూ కార్యనిర్వహణ అధికారులు న్యాయాధికారులుగా పనిచేసేవారు. అందుచేతనే ఆధునిక చరిత్రకారులు మొగల్ న్యాయస్థానాలను మత సహిత, మతరహిత, రాజకీయం అని మూడు రకాలుగా విభజించారు.

**16.13.6.1. మతసహిత న్యాయస్థానం:**

దేశంలోని ఖాజీల న్యాయస్థానాలు మతసహితమయినవి.

**16.13.6.2. మతరహిత న్యాయస్థానాలు:**

ఖురాన్ సూత్రాలతో సంబంధం లేకుండా ప్రాంతీయ ఆచారాలను, చక్రవర్తి శాసనాలను ఆధారంగా తీసుకుని అమల్ గుజార్, అమీల్, కొత్వాల్ అనే ఉద్యోగులు మతేతరమైన తగాదాలను పరిశీలించేవారు.

**16.13.6.3. రాజకీయ న్యాయస్థానము:**

రాజశాసనాలను అనుసరించి సుబేదార్, కొత్వాల్, ఫౌజ్ దార్ అనే ఉద్యోగులు తిరుగుబాటుదారులను, దేశద్రోహులను, దొమ్మీలు, దోపిడీలు చేసినవారిని శిక్షించేవారు.

**16.13.7. నేరాలు:**

ఇస్లాంమతం ప్రకారం శిక్షార్హమైన నేరాలను అక్బర్ రద్దు చేశాడు ఇస్లాం మత గ్రంథాలు ప్రతి నేరానికి శిక్షలు విధించినా మొగలులు చాలావాటిని పాటించలేదు. వ్యభిచారము, మధుపానం, దొంగతనం, దోపిడి, ఇస్లాంమతాన్ని త్యజించడం, తప్పుడు లెక్కలు వ్రాయటం, తప్పుడు తూకాలు తూచటం, తప్పుడు కొలతలు ఉపయోగించడం, దేశద్రోహకరమైన పనులు చేయటం మొదలయిన వానిని ప్రధానమైన నేరాలుగా పేర్కొన్నారు.

**16.13.8. శిక్షలు:**

వ్యభిచారులకు రాళ్ళదెబ్బలు, కొరడాదెబ్బలు, తాగుబోతులకు కొరడాదెబ్బలు, దొమ్మిదారులకు, దోపిడిదారులకు అవయవ ఖండన, ఖూనీ చేసినవారికి మరణశిక్ష, మతభ్రష్టులకు మరణదండన శిక్షలుగా విధించారు. మరణదండన విధించే హక్కు చక్రవర్తికి తప్ప ఇతరులకు లేదు. దేశద్రోహానికి పాల్పడినవారికి సజీవదహనం, జంతుచర్మాలలో పెట్టి కుట్టివేయడం, చిత్రహింస, దేశబహిష్కారం మొదలగు శిక్షలు విధించేవారు. అక్బర్ కాలంలో మాత్రం శిక్షలు ఇంత కఠినంగా లేవు. నేరాలు చేసినవారిని మక్కాకు పంపేవాడు. మరణదండనను రకరకాలుగా అమలు పరచేవాడు. వీటిలో వధ్యశిలపై తలనరకటం, విషప్రయోగం చేయటం, ఏనుగులతో తొక్కించడం, పాములతో కరిపించటం మొదలగునవి అమలులో ఉండేవి. బలిష్టమయిన రక్షణ దుర్గాలను కారాగారాలుగా ఉపయోగించేవారు.

**16.13.9. సమీక్ష:**

న్యాయరక్షణకు అక్బర్ ప్రతిరోజు కొంతకాలం, గురువారంనాడు రోజంతా వినియోగించేవాడు. అవయవఖండన వంటి కఠిన శిక్షలను నిషేధించాడు. న్యాయపాలనలో సదర్ ఉద్యోగులను తీసివేసి ఖాజీలను నియమించాడు. అన్యాయం జరగకుండా వేయికళ్ళతో, పట్టుదలతో చక్రవర్తి చూసేవాడని మాన్ సరాత్ వ్రాసినాడు.

"మొగల్ పాలనలో వివిధస్థాయిలలో న్యాయస్థానాలు కలవని కాని అవి క్రమమైనపద్ధతిలో నిర్వహించబడలేదు" అని ఎస్. ఆర్.శర్మ పేర్కొంటాడు.

"కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో క్రమబద్ధమైన న్యాయస్థానాలు లేవని, ప్రజలందరకు ఒకేవిధమైన న్యాయస్మృతి లేదని" శ్రీవాత్సవ అభిప్రాయపడ్డాడు

**16.14. నమూనా ప్రశ్నలు:**

1) మొఘులుల పరిపాలనలోని ముఖ్యలక్షణాలను తెలుపుము.

2) మొఘులుల రెవిన్యూ విధానం పై ఒక వ్యాసం వ్రాయుము.

3) మునిసబారి విధానం పై ఒక వ్యాసం వ్రాయుము.

**16.15. చదువదగిన గ్రంథాలు:**


1. Sir Richard Burn(ed): The Cambridge History of India Vol.4, The Mughal period
2. S.M. Edwards and H.Z.O. Garett: Mughal Rule in India.
3. Irfan Habib: Atlas of the Mughal Empire.
4. Sir Wolselay Haig: The Cambridge History of India. Vol 3.
5. William Irvine: The Army of the Indian Mughals
6. R.C. Majumdar: The Mughal Empire.
7. Majumdar, Ray Choudhary and Datta: An Advanced History of India.
8. W.H. Moreland: India at the Death of Akbar; From Akbar to Aurangzeb
9. I.H. Qureshi: Administration of the Mughal Empire.
10. Percy Brown: Indian architecture (Islamic period)
11. M. Roy Choudhary: The Din-i-ilahi
12. P. Saran: The Provincial Government of Mughal.
13. J.N. Sankar: Mughal Administration; Studies in Mughal India.
14. S.R.Sarma: Religious Policy of the Mughal Emperors.
15. N.A. Siddiqi: Land Revenue Administration under the Mughals.
16. V.A. Smith: Akbar; the Great Mughal
17. A.L.Srivastava: The Mughal Empire
18. A.L.Srivastava: Akbar, the Great Mughal
19. R.P.Tripathi: Some aspects of Muslim Administration; Rise and fall of the Mughal Empire.
20. G. Watt: Indian Art at Delhi.


**డా.వి.కె.మోహన్**

**పాఠము 17**

# మొగలు సామ్రాజ్య పతనం

17.0 విషయక్రమం

17.1 లక్ష్యం

17.2 ఉపోద్ఘాతము

17.3 మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలు

17.4 ఔరంగజేబు బాధ్యత

17.5 మతవిధానము

17.6 పరిశుద్ధ శాసనాలు

17.7 హిందువులపై ఆంక్షలు

17.8 జిజియా పన్ను

17.9 రాజపుత్ర విధానం

17.10 మహారాష్ట్రులు

17.11 తిరుగుబాట్లు

17.12 సత్నామీలు

17.13 బుందేలుఖండ్

17.14 శిక్కుల తిరుగుబాటు

17.15 ఔరంగజేబు అనుమాన స్వభావం

17.16 బలహీనులైన వారసులు

17.17 సైనిక బలహీనత

17.18 రాజ్యవిస్తీర్ణం

17.19 నౌకాదళ నిర్లక్ష్యం

17.20 ఆర్థిక కారణాలు

17.21 వారసత్వ యుద్ధాలు

17.22 మన్ సబ్ దారీ విధానం

17.23 అవినీతి, ముఠాకక్షలు

17.24 విదేశీదండయాత్రలు

17.25 నాదిర్షా దండయాత్ర

17.26 అహ్మద్ షా అబ్దాలీ దాడులు

17.27 సర్దార్ క్షీణత

17.28 ప్రాంతీయ శక్తుల విజృంభణ

17.29 స్వతంత్ర రాజ్యాల స్థాపన

17.30 ముగింపు

17.31 సారాంశము

17.32 ప్రశ్నలు

17.33 ఉపయుక్త గ్రంథాలు

**17.1 లక్ష్యం**

1526లో బాబర్ చే స్థాపించబడ్డ మొగల్ సామ్రాజ్యం అక్బర్, ఔరంగ జేబు పాలనా కాలాల నాటికి ఉచ్చదశకు చేరుకుంది. కానీ తర్వాత పతనం కావడం ప్రారంభమయ్యింది. అందుకు గల కారణాలను అధ్యయనం చేయడమే ఈ పాఠం ముఖ్య లక్ష్యం.

**17.2 ఉపోద్ఘాతము**

1526లో బాబర్ (1526-1530) చే స్థాపించబడ్డ మొగలు రాజ్యం హుమాయూన్ (1530-40 మరియు 1555-56) కాలంలో ఒడిదుడుకులు ఎదుర్కొని, అక్బరు (1556-1605) కాలం నాటికి సామ్రాజ్యంగా అవతరించింది. ఔరంగజేబు కాలానికి భూపరంగా ఉచ్ఛస్థితికి చేరుకుంది కానీ ఇదే కాలంలో మొగలు సామ్రాజ్య పతనానికి బీజాలు కూడా పడ్డాయి మొగలు సామ్రాజ్య పతనం అకస్మాత్తుగా కానీ అనుకోకుండా కానీ జరిగింది కాదు. ఏ సామ్రాజ్యమైనా భూపరంగా అపరిమితంగా పెరిగితే, దాని భారంగా అదే కూలుతుందనేది చారిత్రక సత్యం. దానికి మొగలు సామ్రాజ్యం అతీతమేమీ కాదు.

**17.3 మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలు**

మొగలు వ్యవస్థలో ఉన్న అనేక అంతర్గత వైరుధ్యాలు మొగలు సామ్రాజ్య పతనానికి, తద్వారా అది అంతరించడానికి కారణభూతం అయ్యాయని చెప్పక తప్పదు. మొగలు సామ్రాజ్య పతనానికి దోహదం చేసిన ముఖ్యమైన కారణాలను కింది విధంగా చర్చించవచ్చు.

**17.4 ఔరంగజేబు బాధ్యత**

దూరదృష్టి లోపించిన ఔరంగజేబు మత విధానం, రాజపుత్ర విధానం, దక్కన్ విధానాల వల్ల మొగలుల సామ్రాజ్యం కష్టాల్లో చిక్కుకుని అరాచకత్వంలో పడింది

**17.5 ఔరంగజేబు మత విధానం**

మొగలుసామ్రాజ్య పతనానికి ప్రధానకారణం ఔరంగజేబు అనుసరించిన మతవిధానం. ఇతడు హిందువులపట్ల చూపిన వివక్షత, వారి విషయంలో అతడు ప్రవేశపెట్టిన మతవిధానం మొగలు సామ్రాజ్య పతనానికి ప్రధాన కారణమైంది. అక్బరు దూరదృష్టితో అనుసరించిన పాతవిధానానికి పూర్తిగా స్వస్తి పలికి ప్రధానంగా విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా తీర్చిదిద్దడమే తన విధి విధాయకమని ఔరంగజేబు ప్రకటించాడు.

సింహాసనం అధిష్టించిన తొలిరోజుల్లో హిందువులపట్ల అతడు సహనం ప్రదర్శించడం జరిగింది కానీ, రాజకీయ పరమైన కారణాలవల్ల ఆ తరవాత కొరాన్ శాసనాలను కఠినంగా అమలు జరపడానికి ఔరంగజేబు నడుంబిగించాడు. హిందూ దేశమైన (దార్-ఉల్-హర్బ్) భారతదేశాన్ని ఇస్లాం రాజ్యంగా (దార్-ఉల్-ఇస్లాం) మార్చడమే తన ధ్యేయంగా పెట్టుకున్నాడు

**17.6 పరిశుద్ధ శాసనాలు**

సింహాసనం అధిష్టించిన కొద్దికాలానికే అతడు ముస్లిమ్ మతేతర సంప్రదాయాలను అరికట్టాలనే ఉద్దేశంతో 'పరిశుద్ధ శాసనాలను' అమలుపరిచాడు. హిందువుల చేతుల్లో పడి అపవిత్రమవుతుందనే భావంతో నాణేలపై 'ఖలీమా'ను ముద్రించడం ఆపివేశాడు. పర్షియన్ పద్ధతి ప్రకారం జరుపుకొనే 'నౌరోజ్' పండుగ, తులాపురుష దానాలు నిషేధానికి గురయ్యాయి. సంగీతం, నృత్యం, కొరాన్ బోధనలకు వ్యతిరేకమని తలంచి, వాటినతడు మొగలు సామ్రాజ్యంలో నిషేధించాడు. ఝరోకా-ఇ-దర్శన్ ఆచారాన్ని నిలిపి వేయించాడు. దీనివల్ల పాలకుడికి తమ ఇబ్బందులను తెలిపే అవకాశం పాలితులకు లేకుండా పోయింది. ఆస్థాన ఉద్యోగులలో మూఢవిశ్వాసాలను పోగొట్టడానికి, పాదుషా పోషణ కింద ఉన్న జాతక సాముద్రిక శాస్త్రవేత్తలను, ఖగోళ శాస్త్రవేత్తలను బర్తరఫ్ చేశాడు. భోగలాలసతకు కారకులని సంగీత విద్వాంసులను, నాట్యగత్తెలను ఆస్థానం నుంచి బహిష్కరించాడు. మత్తు పదార్థాల వాడకం, ఆడంబరత్వంతో కూడిన వస్త్రధారణ నేరాలయ్యాయి. ఈ పరిశుద్ధ శాసనాలను కఠినంగా అమలు పరిచి పర్యవేక్షించేందుకు ఔరంగజేబు విస్తృతాధికారాలతో ఉద్యోగులనువినియోగించాడు.

**17.7 హిందువులపై ఆంక్షలు**

అంతేకాకుండా ఔరంగజేబు హిందువులపై అనేక ఆర్థిక, సాంఘిక ఆంక్షలు ఎన్నిటినో విధించి, అమలు జరిపాడు. అక్బరు రద్దు చేసిన తీర్థయాత్రల పన్నును తిరిగి విధించాడు హిందువులు తమ పండుగలైన దీపావళి, హోళీలను జరుపుకోరాదని ప్రభుత్వం శాసించింది. 1688లో హిందూసంతలను, తిరునాళ్ళను నిషేధించడం జరిగింది. హిందువులపై అదనంగా 5% పన్నుభారం ఉండేది. ప్రభుత్వఉద్యోగాల నుంచి హిందువులను తొలగించడమైంది. అయితే హిందూమతాన్ని వదిలి పెట్టి, ఇస్లాంమతాన్ని స్వీకరించిన వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించింది.

**17.8 జిజియా పన్ను**

ఔరంగజేబు హిందువులపై 1679 ఏప్రిల్ లో జిజియాపన్నును విధించడం అతి అవమానకరమైంది. ఔరంగజేబు ప్రవేశపెట్టిన ఈ సంస్కరణలవల్ల అనేక అనర్థాలు జరిగాయి అతడు అవలంబించిన హిందూ వ్యతిరేక వైఖరి మతపరమైందిగా పైకి కనిపించినా అది రాజకీయ పరమైందని. సర్వత్రా గ్రహించడం జరిగింది. దీంతో మొగల్ సామ్రాజ్యం అతలాకుతలమై విపత్కర పరిస్థితుల్లోకి నెట్టమైంది. అందుకే విన్సెంట్ స్మిత్ అనే చరిత్రకారుడు "అక్బరు తెలివిగా హిందువుల అండతో మొగల్ సామ్రాజ్యాన్ని బలోపేతం చేస్తే, తెలివి తక్కువ పద్ధతులను అవలంబించి షాజహాన్ బలహీనపరిస్తే, అవధుల్లేని మూర్ఖత్వంతో ఔరంగజేబు మొగలు సామ్రాజ్య పతనానికి మార్గం సుగమం చేశాడనే" అభిప్రాయం వెలిబుచ్చాడు.

**17.9 రాజపుత్రవిధానం**

అక్బర్ కాలంలో మొగల్ సామ్రాజ్యాన్ని ఖడ్గం, కేడెం అయి కాపాడిన రాజపుత్రులు ఔరంగజేబు కాలం నాటికి, వారిపట్ల పూర్తి వ్యతిరేక విధానాన్ని కలిగి ఉన్నారు. 1675లో వీరు తిరుగుబాటు చేయడం జరిగింది.పంజాబ్ సైన్యాధ్యక్షుడుగా ఉన్న మార్వార్ మహారాజు జశ్వంత్ సింగ్, 1678లో పంజాబులోని జమ్రుద్ లో మరణించాడు. అతడు మరణించిన కొద్దికాలానికే అతడి భార్యలు ఇద్దరు కుమారులకు జన్మనిచ్చారు ఇరువురిలో ఒకరు మరణించగా రెండో కుమారుడైన అజిత్ సింగ్ ను అదుపులోకి తీసుకోమని ఔరంగజేబు ఆజ్ఞాపించాడు. అంతేకాకుండా అజిత్ సింగ్ ను ముస్లింగా పెంచాలని అతడు భావించాడు అదీ కాకుండా 1679లో జిజియా

పన్నును తిరిగి రాజపుత్రుల పై విధించడం జరిగింది. దీంతో రాజపుత్రులు, జశ్వంత్ సింగ్ మంత్రి కుమారుడైన దుర్గా దాస్ రాథోడ్ నాయకత్వంలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు దుర్గా దాస్ రాథోడ్ పరాక్రమ పుష్పమని' చరిత్రకారుల ప్రశంసలందుకున్నాడు. వీరికి ఉదయపూర్ రాణా సహాయం లభించింది. రాజపుత్రులను 1679లో పుష్కర్, ఉదయపూర్ యుద్ధాలలో ఓడించి వారి తిరుగుబాటును అణచివేసిన ఔరంగజేబు తన కుమారుడైన అక్బర్ రాకుమారుణ్ణి అక్కడ శాంతి భద్రతలను కాపాడటానికి నియమించాడు కానీ, రాజపుత్రులు గెరిల్లా యుద్ధా నికి దిగడంవల్ల అక్బర్ రాకుమారుడు ఏమీ సాధించలేకపోయాడు

**అక్బర్ రాకుమారుడి తిరుగుబాటు**

ఔరంగజేబు అనుసరించిన రాజపుత్ర విధానం అక్బరుకు సరిపడక అతడు రాజపుత్రులతో చేయి కలిపి ఔరంగజేబు స్థానంలో తాను చక్రవర్తి కావడానికి పథకం సిద్ధం చేసుకున్నాడు రాజపుత్రులు సహాయంతో అక్బర్ 1681లో ఔరంగజేబు పై యుద్ధా నికి కూడా దిగాడు

**ఔరంగజేబ్ దక్కన్ విధానం**

మొగల్ సామ్రాజ్య పతనానికి ఔరంగజేబు అనుసరించిన దక్కన్ విధానం మరొక ముఖ్యకారణంగా చెప్పవచ్చు. ఔరంగజేబు దక్కన్ విధానం అతడి మత విధానంతో ముడిపడి ఉంది. షియా రాజ్యాలైన గోల్కొండ, బీజపూర్ ను ఆక్రమించడం, హిందూధర్మ రక్షణ కోసం నడుంబిగించిన మహారాష్ట్రులను అణచివేయడం ఔరంగజేబు అనుసరించిన దక్కన్ విధానంలోని మౌలికాంశాలు. మరాఠీలకు బలాన్ని చేకూర్చే రాజ్యాలుగా బీజపూర్, గోల్కొండలను ఔరంగజేబు గుర్తించి ఆ రెండు రాజ్యాలను మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేసి మహారాష్ట్రుల బలాన్ని తగ్గించే ప్రయత్నం చేశాడు

## 17.10 మహారాష్ట్రులు

బీజపూరు ను 1686లో, గోల్కొండను 1687లో మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేసిన తరవాత ఔరంగజేబు మహారాష్ట్రులను అణచివేసే ప్రయత్నం చేశాడు. శివాజీ మరణానంతరం అతడి కుమారుడైన శంభూజీ పై యుద్ధం ప్రకటించాడు. యుద్ధంలో పట్టుబడ్డ శంభూజీని ఔరంగజేబు ఆజ్ఞల మేరకు వధించడమైంది. శంభూజీ కుమారుడైన సాహూని కూడా బంధించడం జరిగింది. 1707లో ఔరంగజేబు మరణించేవరకు సాహూ బందీగానే మొగలుల ఆధీనంలో ఉన్నాడు. మహారాష్ట్రులు ఔరంగజేబుకు వ్యతిరేకంగా మొదట రాజారాం నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. రాజారాం మరణానంతరం అతడి సతీమణి తారాబాయి నేతృత్వంలో తిరుగుబాటు కొనసాగించారు. విన్సెంట్ స్మిత్ అన్నట్లు 'ఔరంగజేబు దక్కన్ విధానం అతడి కీర్తి ప్రతిష్టలకే కాకుండా అతని శరీరానికి కూడా సమాధి అయింది'.

## 17.11 తిరుగబాట్లు

ఔరంగజేబు మతవిధానంవల్ల మధురలోని జాట్లు, ఛత్రసాల్ నాయకత్వం కింద బుందేలులు, నార్నల్ లో సత్నామీలు తిరుగుబాట్లు లేవదేశారు

**జాట్లు**

ఔరంగజేబు మత విధానాన్ని మొదట ప్రతిఘటించినవారు జాట్లు. మొగలులు సాగించిన దురాగతాన్ని సహించలేక గోకుల్ దాస్ అనే వ్యవసాయదారుని నాయకత్వంలో తిరుగుబాటు చేసి, మొగలు ఫౌజ్ దార్ అబ్దుల్ నబీని చంపివేయడం జరిగింది. దీని పర్యవసానంగా మొగల్ సైన్యానికి, జాట్లకు మధ్య పోరు ప్రారంభమైంది. ఈ

పోరులో గోకుల్ దాస్ మరణించాడు. అతని కుటుంబాన్ని బలవంతంగా ఇస్లామ్ మతంలోకి మార్చడమైంది కానీ గోకుల్ దాస్ మరణం జాట్లను నిర్వీర్యం చేయలేకపోయింది.

జాట్లకు ప్లాటో వంటివాడని చరిత్రకారులు ప్రశంశించిన సూరజ్ మల్ నాయకత్వంలో వీరు మొగలు ప్రాంతాలపై దాడిచేసి, జాట్ అధికారాన్ని నెలకొల్పారు. జాట్ తిరుగుబాట్లవల్ల మొగల్ సామ్రాజ్యానికి అపార ధన, ప్రాణ నష్టం జరిగి, దాన్ని బలహీనపరిచింది.

**17.12 సత్నామీలు**

సత్నామీలు హిందువులలో ఒక తెగకు చెందినవారు. 1672లో ఒక ప్రభుత్వ అధికారి ఒక రైతును అవమానించినందువల్ల వీరు తిరుగుబాటు చేయడం జరిగింది.

**17. 13 బుందేల్ ఖండ్**

బుందేల్ ఖండ్ పర్వతాలు, అరణ్యాలతో కూడిన ప్రాంతం. శివాజీ సాగించిన హిందూ మత ధర్మ రక్షణవల్ల ప్రేరేపితుడైన ఛత్రసాల్, బుందేల్ ఖండ్ లో స్వాతంత్ర్యం ప్రకటించి, ఔరంగజేబు పై సాయుధ సంఘర్షణ ప్రారంభించాడు.

**17.14 సిక్కుల తిరుగుబాటు**

ఔరంగజేబు మతవిధానం వల్ల సిక్కులు కూడా అనేక బాధలకు గురయ్యారు. సిక్కుల తొమ్మిదో గురువు తేజ్ బహదూర్ (1670-75) ఔరంగజేబు హిందూ వ్యతిరేక విధానాన్ని ఖండించి, ప్రజలందరిని తిరుగుబాటుకు ప్రోత్సహించాడు. తేజ్ బహదూరు ను ఢిల్లీకి పిలిపించి అతడిని ఇస్లాం మతాన్ని స్వీకరించమని ఔరంగజేబు ఒత్తిడి చేశాడు. అందుకు అంగీకరించని తేజ్ బహదూరును ఐదురోజులు కఠిన హింసలకు గురిచేసి, 1675 డిసెంబరులో మరణశిక్ష విధించాడు.

గురుతేజ్ బహదూర్ మరణానంతరం అతడి కుమారుడు గోవింద్ సింగ్ (1675-1708) సిక్కుల పదోగురువయ్యాడు. తన తండ్రి మరణానికి కారకుడైన ఔరంగజేబు పై కసి తీర్చుకోవడానికి అతడు నిర్ణయించాడు. మొగలు, సిక్కుల మధ్య బహిరంగ యుద్ధం ప్రారంభమైంది. వారిని అణచివేయడంలో ఔరంగజేబు విఫలమయ్యాడు. గోవింద్ సింగ్ ముక్తేశ్వర్ వద్ద మొగలులను ఓడించాడు. గోవింద్ సింగ్ అనంతరం అతని వారసుడైన బందానిని పట్టుకొని ఉరితీసినప్పటికీ సిక్కులు ఆత్మస్థైర్యం వీడలేదు కదా; అది రోజు రోజుకు బలోపేతమై, పంజాబు నుంచి మొగలు పాలకులను తరమే పరిస్థితికి చేరింది ఇదే మతపరమైన హింసాప్రవృత్తి కారణంగా శివాజీ నాయకత్వంలో మరాఠాలు మొగలులను ఎదిరించారు. హిందువులపట్ల మొగలులు ప్రదర్శించిన కఠిన వైఖరే మరాఠాలను మొగలులకు బద్ధశత్రువులుగా మార్చింది.

**17.15 ఔరంగజేబు అనుమాన స్వభావం**

ఔరంగజేబు అనుమాన స్వభావం గల వ్యక్తి. తన అమీర్లనుగానీ, సైన్యాధ్యకులనుగానీ, బంధువులను గానీ, చివరకు తన కుమారులను గానీ విశ్వసించేవాడు కాదు. పర్యవసానంగా పరిపాలనా విషయంలో, రాజనీతిని ప్రదర్శించే విషయంలో అతడి కుమారులు సముచిత రీతిన తర్ఫీదు పొందలేకపోయారు. ఔరంగజేబు జీవితకాలంలో పరిపాలనా నిర్వహణ అదుపుతప్పిన తీరు అతని మరణానంతరం కూడా కొనసాగి అనిశ్చితి, గందరగోళ పరిస్థితికి దారితీసింది.

**17.16 బలహీనులైన వారసులు**

మొగలు సామ్రాజ్య పతనానికి దారితీసిన కారణాలలో ఔరంగజేబు తరవాత సింహాసనాన్ని అధిష్టించిన వారసులు అసమర్ధులు కావడం ముఖ్యంగా చెప్పుకోవచ్చు. ఔరంగజేబు అనంతరం రాజ్యానికి వచ్చిన వారసులను 'కడపటి మొగలులు' అంటారు. వారు చాలా బలహీనులు. దురదృష్టవశాత్తు ఔరంగజేబు వారసులు వ్యసనాలకు బానిసలై విలాసాలలో మునిగి తేలుతూ సామ్రాజ్య పతనానికి కారణభూతులయ్యారు. మానసికంగా, శారీరకంగా, క్రమశిక్షణ, పట్టు దల ఆత్మవిశ్వాసం వీరిలో మచ్చుకైనా కన్పించకుండాపోయాయి.

**17.17 సైనిక బలహీనత**

మొగలుల సైనిక వ్యవస్థలోని లోపాలు మొగలు సామ్రాజ్య పతనానికి కారణాలయ్యాయి. అక్బర్ ప్రవేశపెట్టిన విధానం వల్ల పాదుషాకి సైనికులతో ప్రత్యక్ష సంబంధం చాలా వరకు తెగిపోయింది మునసబ్ దారులనే సైనికులు తమ యజమానులుగా భావించి, వారికే విశ్వాసాన్ని ప్రకటించడం జరిగింది. వారు చక్రవర్తిపట్ల ఎలాంటి విధేయత ప్రదర్శించలేదు. ఈ లోపం ఔరంగజేబు పాలనానంతరం మరీ కొట్టవచ్చినట్లు కనిపిస్తు ంది

మొగలు సైన్యం అనేక జాతుల సమ్మేళనం. అందువల్ల వారిలో ఐక్యత కొరవడింది. సైనికులు యుద్ధరంగానికి స్త్రీలతో పల్లకీలలో వెళ్ళేవారు. దీంతో సైనిక శిబిరాలు భోగలాలసపాలకు నిలయాలయ్యాయి. స్త్రీలు నాట్యగత్తెలతో నిండిన మొగలు సైనిక పటాలం యుద్ధ పాటవాన్ని, సైన్య గమనాన్ని మందగించేటట్లు చేసింది మొగలుల సైనిక పద్ధతులు, యుద్ధతంత్రం, సైనిక సామగ్రి మారిన కాలానికి తగినట్లు గాలేవు మధ్య ఆసియా యుద్ధాలలో ఇది బాగా తేలిపోయింది పర్షియన్ల నుంచి మొగలు సైన్యం కాందహారు జయించలేకపోవడంతో మొగలుల సైనిక బలహీనత ప్రపంచానికి చాటినట్లయింది.

మొగలు సైన్యం ఆయుధాలు ఉపయోగించే పద్ధతి కూడా పాతపడిపోయింది. వారు ఎక్కువగా కవచాలను ధరించి, గుర్రాల మీద, నేల మీద ఉండి యుద్ధం చేసే సైనికులని పోషించేవారు.

**17.18. రాజ్య విస్తీర్ణం**

ఔరంగజేబు కాలంలో మొగలు సామ్రాజ్యం సువిశాలంగా విస్తరించింది. బీజపూర్, గోల్కొండ రాజ్యాలను సామ్రాజ్యంలో విలీనం చేయడంతో సామ్రాజ్య పరిధి విస్తరించి, అదుపు చేయడం మరింత కష్టంగా పరిణమించింది. రాజధానికి దూరంగా ఉన్న సంస్థానాలలో కొంతమంది తిరుగుబాటు చేసిన తీరు మొగల్ చక్రవర్తుల అసమర్ధ పరిపాలన తీరుకు సాక్ష్యంగా పేర్కొనవచ్చు.

**17.19 నౌకాదళ నిర్లక్ష్యం**

మొగలు చక్రవర్తులు నౌకాదళం ప్రాధాన్యాన్ని గుర్తించక నిర్లక్ష్యం చేయడం జరిగింది మొగలులు నౌకాదళాన్ని నిర్మించుకోకపోవడం వారి పతనానికి కారణమైందని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.మొగలు సామ్రాజ్యానికి సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉన్నప్పటికీ నౌకాదళ ప్రాధాన్యతను గుర్తించి దాన్ని నిర్మించుకొనే ప్రయత్నం చేయలేదు.

**17.20 ఆర్థిక కారణాలు**

మొగలు సామ్రాజ్య పతనానికి మరో ముఖ్య కారణం ప్రభుత్వ ఆర్థిక దుస్థితి. అక్బర్ దేశంలో పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసి సామ్రాజ్య అభ్యున్నతికి పాటుపడ్డా డు కానీ, అతడి వారసులు అదే విధానాన్ని కొనసాగించడంలో విఫలమయ్యారు. సామ్రాజ్య ఆర్థిక పటిష్టం దెబ్బతినడానికి కారణభూతుడైన మొదటి వ్యక్తి

షాజహాన్. 'రాజులు డబ్బు రాళ్ళపాలు'అనే నానుడి షాజహాన్ పాలనా కాలంలో అక్షరాలా నిజమైంది. ఇతడి పరిపాలన కాలంలో అధిక వ్యయంతో కూడిన కట్టడాలను నిర్మించి అధిక మొత్తంలో ధనాన్ని ఖర్చుచేశాడు. మోతీ మసీదు, ఎర్రకోట, దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, నెమలి సింహాసనం, వాటన్నిటిని మించి తాజ్ మహల్ నిర్మాణాలవల్ల మొగలు ఖజానా వట్టిపోయింది అంతేకాకుండా షాజహాన్ భూమిశిస్తు ను పెంచాడు

### 17.21 వారసత్వ యుద్ధాలు

మొగలులకు రాజ్య సంక్రమణ విషయంలో ఒక నిర్దిష్ట వారసత్వ విధానమంటూ లేదు. పెద్ద కొడుకే తండ్రి తరువాత రాజ్యానికి వారసుడనే కట్టుబాటు హిందూ ధర్మశాస్త్రాలలో ఉన్నంత నిర్దిష్టంగా ఇస్లాం మతంలో కానరాదు. యుక్త వయస్కుడైన కుమారుణ్ణి యువరాజుగా ప్రకటించి సామ్రాజ్యాన్ని అప్పగించే ఆచారం కూడా లేకపోవడంవల్ల సామ్రాజ్యానికి ఎంతో అనర్థం జరిగింది. ఈ కారణంగా అన్ని ముస్లిం రాజ్యాలలో లాగానే మొగలు సామ్రాజ్యంలో కూడా అనేక వారసత్వ యుద్ధాలు జరిగాయి చక్రవర్తి మరణించిన ప్రతిసారీ వారసుల మధ్య యుద్ధాలు జరిగి అపార ధన, ప్రాణ నష్టం సంభవించేది.

### 17.22 మస్ సబ్ దారీవిధానం

మొగలు సామ్రాజ్య పతనానికి మరో ముఖ్యకారణం మన్ సబ్ దారీ విధానం. అక్బర్ లో ప్రారంభమైన మన్ సబ్ దారీ విధానమే రానురాను లోపభూయిష్టమైంది. ఇది ఔరంగజేబు పైనే కాకుండా అతడి వారసులపై కూడాప్రభావాన్ని చూపింది.

జాగీర్ కోసం అనేక మంది జాగీర్దారులు అనేక సంవత్సరాల ఎదురుచూడవలసిన అగత్యం దాపురించింది. జాగీర్లు చేతికి వచ్చినప్పటికీ, ఆభూముల నుంచి శిస్తు వసూలు చేయడం కష్టసాధ్యం అయ్యేది అందువల్ల సైన్యంపై ఆధారపడ్డ మొగల్ పాలన పతనానికి దారితీసింది.

### 17.23 అవినీతి, ముఠాకక్షలు

చివరి మొగలుల పాలనా కాలంలో లంచాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం నుంచి తమకు సానుకూలత లభించే విధంగా పరిస్థితి మారడంతో సామ్రాజ్యం పతనమైంది బ్రిటిష్ వారు మొగలు సామ్రాజ్యాధినేతలకు క్రమం తప్పకుండా లంచాలు చెల్లించారు. ఉన్నత పదవులలో ఉన్నవారు సైతం లంచాలను నజరానాలుగా స్వీకరించారు. ముఠాకక్షల నుంచి మొగలు సామ్రాజ్యధినేతలు తమనుతాము రక్షించుకోవడం కోసం అసమర్థుల పైన ఆధారపడవలసి రావడంతో పరిస్థితి మరింత దిగజారింది

### 17.24 విదేశీ దండయాత్రలు

విదేశీ దండయాత్రలు మొగలు సామ్రాజ్యాన్ని అనేక విధాలుగా కుంగదీశాయి.

### 17.25 నాదిర్షా దండయాత్ర

1739లో నాదిర్షా భారతదేశం పై దండెత్తి కోహినూర్ వజ్రం, మయూర సింహాసనంతోపాటు 15 కోట్ల రూపాయల ధనాన్ని, 300 ఏనుగులను, 10 వేల గుర్రాలను, అనేకమంది కవులను, ఎంతో విలువైన ధనరాశులను భారతదేశం నుంచి దోచుకుపోయాడు.

**17.26 అహ్మద్ షా అబ్దా లీ దాడులు**

నాదిర్షా తరువాత భారతదేశంపై అహ్మద్ షా అబ్దా లీ1748 నుంచి 1767 సంవత్సరాల మధ్య ఏడుసార్లు దాడిచేయడం జరిగింది. అతడు లాహోర్, పంజాబులను ఆక్రమించి ఢిల్లీని దోచుకున్నాడు. ఇతడు కూడా భారతదేశం నుంచి కోట్ల రూపాయల ధనాన్ని దోచుకున్నాడు.

**17.27 సర్దార్ ల క్షీణత**

సర్దార్లు మొగలు సామ్రాజ్యానికి మూలస్తంభాలు వీరు శక్తి సామర్ధ్యాలకు త్యాగానికి పేరు. వేరుపేరు జాతులకు చెందిన సర్దార్లు మొగలు సామ్రాజ్య పటిష్టతకు కృషి చేయడం జరిగింది అలాంటి వారిలో బైరంఖాన్, అసఫ్ ఖాన్, మహబ్బత్ ఖాన్, సాదత్ ఖాలను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. అలాంటి సర్దారులు అనంతర కాలంలో సామ్రాజ్యంలో కరువయ్యారు.

**17.28 ప్రాంతీయ శక్తుల విజృంభణ**

మొగలుల సామ్రాజ్య పతనానికి మరో ముఖ్యకారణం మరాఠాలు, పీష్వాల నాయకత్వంలో మరింతబలోపేతం అవ్వడమే. పశ్చిమ, ఉత్తర భారతదేశంలో హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పాలని వీరు చేసిన ప్రయత్నంప్రముఖంగా పేర్కొనవచ్చు.

**ఆంగ్లేయుల విజృంభణ**

భారతదేశంలో యూరోపియన్లు, ముఖ్యంగా ఆంగ్లేయులు బలపడటం మొగలు సామ్రాజ్య పతనానికి కారణమైంది. వాస్తవానికి వ్యాపార నిమిత్తమై ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో నెలకొల్పినప్పటికీ, క్రమేణా వారు రాజకీయంగా ఎదిగి, 17వ శతాబ్దం నాటికి పూర్తిగా భారతదేశంలో తమ పరిధిని విస్తరింపజేశారు 1757లో ప్లాసీ, 1764లో బక్సార్ యుద్ధాల్లో ఘనవిజయం సాధించడంతో బ్రిటీషువారికి ఎదురులేకుండాపోయింది

**17.29 స్వతంత్ర రాజ్యాల స్థాపన**

బలహీనమైన కడపటి మొగలు చక్రవర్తుల అసమర్ధతను ఆసరాగా తీసుకొని అనేక రాజ్యాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవడం జరిగింది. వాటిలో బెంగాల్, ఔద్, దక్కన్, రోహిల్ ఖండ్ రాజ్యాలు ముఖ్యమైనవి.

ఈ విధంగా మొగల్ సామ్రాజ్యం నుంచి ఒక రాష్ట్రం తరవాత మరొక రాష్ట్రం చేజారింది. మొగలు సామ్రాజ్యం ఢిల్లీ, ఆగ్రా, పంజాబ్, ఆఫ్ఘనిస్థాన్లకే పరిమితం అయింది. వీటికి తోడు మహారాష్ట్రలో పీష్వాలు, పంజాబ్లో సిక్కులు తమ ఆధిపత్యాన్ని పెంచుకోవాలనే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ పరిస్థితులలో మొగల్ పాలకుడు రెండో బహదూర్ షా 1757 లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్నాడనే కారణంగా అంగ్లేయులు అతడిని రంగూన్ జైలులో బంధించడం జరిగింది. 1762లో బహదూర్ షా మరణంతో మొగల్ సామ్రాజ్యంఅంతరించింది.

**17. 30 ముగింపు**

ఈ విధంగా మొగలు సామ్రాజ్య పతనానికి గల కారణాలు అనేక విధాలుగా చెప్పడం జరిగింది. ఔరంగజేబు మత విధానం, ఆర్థిక, రాజకీయ పరమైన కారణాలు సామ్రాజ్యాన్ని అంతర్గతంగా దెబ్బతీయగా, ప్రాంతీయ శక్తుల విజృంభణ, విదేశీ శక్తుల ప్రాబల్యం బహిర్గతంగా మొగలు సామ్రాజ్య వ్యవస్థను కుదిపివేసి దాని పతనానికి దోహదం చేశాయని చెప్పక తప్పదు. ఔరంగజేబు పాలనా కాలంలో ప్రారంభమైన పతనదశ కొనసాగుతూ, బహదూర్ షా జాఫర్ కాలానికి మొగలు వంశమే అంతరించింది.

**17. 31 సారాంశము**

1526లో జరిగిన మొదటి పానిపట్ యుద్ధంలో విజయం సాధించిన బాబర్ భారతదేశంలో మొగల్ రాజ్యాన్ని స్థాపించడం జరిగింది అది అక్బర్ కాలం నాటికి సామ్రాజ్యంగా అవతరించింది. ఔరంగజేబ్ పాలనా కాలానికి అత్యంత విశాల సామ్రాజ్యంగా ఎదిగిన మొగల్ సామ్రాజ్యం అనతి కాలంలోనే పతనం కావడం జరిగింది ఔరంగజేబ్ అనుసరించిన మత విధానం, దక్కన్ విధానం, రాజపుత్ర విధానం తో పాటు అనేక ఇతర కారణాలు వల్ల మొగల్ సామ్రాజ్యం అంతరించింది.

**17.32 ప్రశ్నలు**

1. మొగల్ సామ్రాజ్య పతనానికి ఔరంగాజేబు ఎంతవరకు బాధ్యుడు?

2. మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలను విశ్లేషించండి.?

**17.33 ఉపయుక్త గ్రంథాలు:**


1. Banarjee A.C:A New History of Medieval India.
2. Duff James Grant: History of the Marathas
3. Ranade M.G:Rise of the MarathaPower
4. Saradesai GS.:New History of the Marathas
5. Sarkar J.N:Sivaji and His times
6. Sherwani HK (Ed):History of the Medieval Deccan
7. Sriastsava A.L.: History of India.
8. Alam, Muzffar andSubrahmanyam, Sanjay (Ed): The Mughal State
9. Ali, M. Athar: The Mughal Nobility under Aurangzeeb
10. Chaudhuri,K.N: Trade and Civilization in the Indian Ocean: An EconomicHistory from the Rise of Islam to 1750
11. Gordon, Stewart: The Marathas, 1600 – 1818
12. Habib, Irfan: Agrarian System of Mughal India, 1526 -1707
13. Kulke, Hermann: The State in India (AD. 1000-1700)
14. Majumdar, R.C.,et al (Ed): History and Culture of Indian People
15. Moosvi, Shireen: Economy of the Mughal Empire: A Statistical Study
16. Moreland, W.H.: From Akbar to Aurangzeb: A study if Indian EconomicHistory
17. Mukhia, Harbans: Historians and historiography During the Reign of Akbar
18. Naqvi, H.K.: Urbanization and Urban Centres Under the Great Mughals
19. Sardesai, G.S.: New History of Maratha People
20. Satish Chandra: Historiography, Religion and State in Medieval India


**డా.డి. వెంకటేశ్వర రెడ్డి**

పాఠం - 18

# మొగల్ యుగ సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

**18.0. లక్ష్యం:**

మొగలుల కాలం నాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను వాస్తుకళకు చిత్రలేఖనమునకు, సంగీతమునకు మొగలులు చేసిన సేవ గురించి వివరించడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

**విషయక్రమం:**

18.1.1 ఆధారాలు

18.1.2 సాంఘిక పరిస్థితులు

18.1.2.1 నూతన సాంఘిక ప్రమాణాలు.

18.1.2.2 సాంఘికాచారాలు

18.1.2.3 మీనాబజార్లు, ఖుషీబజార్లు.

18.1.2.4 ఆటలు, వినోదాలు

18.1.2.5 స్త్రీ స్థానము

18.1.2.6 విద్య

18.1.2.7 గ్రంథాలయాలు

18.1.3 ఆర్థిక పరిస్థితులు

18.1.3.1 వ్యవసాయం

18.1.3.2 పరిశ్రమలు

18.1.3.3 వర్తక వాణిజ్యాలు

18.1.3.4 పట్టణ కేంద్రాల అభివృద్ధి

18.1.3.5 వృత్తి, వర్తకం పన్నులు

18.1.3.6 రహదార్లు, వర్తకమార్గాలు

18.1.3.7 తూకాలు, ధరలు

18.1.3.8 కరువు కాటకాల నివారణ.

**18.1.1 ఆధారాలు:**

మొగల్ యుగ సాంఘిక, ఆర్థిక పరిస్థితులను గురించి వివరంగా తెలిపే ఆధారాలు లేవు. ఆనాటి ముస్లిం రచయితల గ్రంథాల్లో కేవలం పాలకుల గురించి మాత్రమే వివరించడం జరిగింది నాటి ప్రజా జీవిత విధానాన్ని తెలియ జేసే గ్రంథాలులేవు.

అబుల్ ఫజల్, విదేశీ రాయబారులు, యాత్రికులు, వర్తకులు తెలియజేసిన సమాచారం సమగ్రమైందికాదు. రాజాస్థానాలలో ఉన్న రచయితలు కేవలం పాలకుల ఘనతను మాత్రమే వివరించారు

గాని ప్రజాజీవనాన్ని గురించి ప్రస్తావించలేదు ఉదాహరణకు అబుల్ ఫజల్ అక్బర్ కనిపెట్టిన రాగాలను గురించి వర్ణించాడేగాని, తాన్సేన్ కనిపెట్టిన రాగాల సంఖ్యను తెలియజేయలేదు. అంతేగాక నాటి రచయితలు కేవలం పట్టణాల్లోని, నగరాల్లోని వైభవాన్ని మాత్రమే వర్ణించారు. ఢిల్లీ, ఆగ్రా, లాహోర్ పట్టణాల్లో ఉండే జీవిత విధానాన్ని వర్ణించారేగాని సామాన్య పౌరుల జీవన విధానాన్ని గ్రామాలలో నివసించే ప్రజానీకాన్ని, వారిజీవిత విధానాన్ని గురించి ప్రస్తావించ లేదు. అందువల్ల వీరి రచనలు సంపూర్ణ చరిత్రను తెలియజేసే ఆధారాలు కాజాలవు. ఆ కాలంనాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి సాంప్రదాయక ఆచారాలు, సమకాలిక సారస్వతం, శిల్పం, చిత్రలేఖనం, నాణేలు మొదలగు వాటికి కూడా పరిశీలించి తెలుసుకోవలసి ఉంది.

**18.1.2. సాంఘిక పరిస్థితులు:**

మొగల్ యుగంలో భారతదేశంలో ఎంతోమంది ఇతరదేశస్థులు, ఎన్నోమతాల వారు ఉన్నారు. విదేశీయులలో ఇరానీ, తురానీ, ఆఫ్ఘన్, అరబ్బీ, అబిసీనియన్ జాతుల వారున్నారు. ముస్లింలలో స్వదేశీ విదేశీ అను రెండు వర్గాలు ఏర్పడ్డాయి అంతేగాక ముస్లింలలో సున్నీ, షియా శాఖలవారు గలరు. ముస్లింలు జీవనోపాధి కోసం వచ్చినప్పటికీ రాజకీయ ప్రాబల్యాన్ని సంపాదించి, ఆర్థిక స్తోమతను పెంచుకొని స్వదేశీయులను హీనంగా చూసేవారు. శిక్కుమతస్థులలో వర్గ విభేదాలు అంతరించినాయి. హిందువుల్లో సాంఘిక పరమైన కొత్త తెగలు ఆవిర్భవించాయి

**18.1.2.1. నూతన సాంఘిక ప్రమాణాలు:**

మొగల్ యుగ సమాజాన్ని ఆర్థిక స్తోమతను బట్టి ఉన్నత, మధ్యమ, అధమ అనే మూడు తరగతులుగా విభజించవచ్చు. చక్రవర్తి కుటుంబం, సర్దార్లు, సామంతులు, ఉన్నతోద్యోగులు ఉన్నత వర్గానికి చెందిన వారు. వర్తకులు, రైతులు, వృత్తిపనివారు, కళాకారులు మధ్యతరగతివారు. సేవకులు, శ్రమజీవులు అధమ తరగతికి చెందినవారు.

మొగల్ చక్రవర్తులు ఏర్పరచిన పెద్ద పెద్ద రహదార్లు వాటికి రెండు వైపులా వెలసిన పట్టణాలు సిరిసంపదలకు నెలవులయినాయి. ఢక్కా, జాన్ పూర్, ఆగ్రా, బెనారస్, లాహోర్, ముల్తాన్ అహమ్మదాబాద్, గ్వాలియర్, బుర్హాన్ పూర్, గోల్కొండ, మధుర వంటి పట్టణాలలోను, రేవు పట్టణాలలోనూ నానాజాతులు నాగరికతా సమ్మేళనం జరిగింది.

కొత్తరకాల కూరలు, పండ్లు, పూలజాతులు, పంటలు భారతదేశంలో పెంచటం ఆరంభమైంది. అబుల్ ఫజల్ తన రచనల్లో 29 రకాల పూలను గురించి రాశాడు. బాబర్ నుంచి షాజహాన్ వరకు చక్రవర్తులు ఉద్యానవనాల పెంపకంలో శ్రద్ధ వహించారు. నాటి ఉద్యానవనాల్లో లాహోరులోని షాలిమార్ ఉద్యానవనం ప్రసిద్ధమయింది.

మొగల్ చక్రవర్తుల వైభవం సామాన్యులలో కూడ రాజసాన్ని పెంచింది. ప్రపంచంలోని అన్ని నగరాలలో లాహోర్ చాలా పెద్దదనిమాన్ సరాత్ వ్రాశాడు. ఆగ్రా, ఫతేపూర్ సిక్రి నగరాలకు నడుమ 12 మైళ్ళ దూరం దుకాణాలతో నిండి ఉందని షఫీ వ్రాశాడు.

భాగ్యవంతులు తమ భవనాలను ఉద్యానవనాలతో, జలయంత్రాలతో, కల్పితజలపాతాలతో అలంకరించారు. ఇళ్ళను గోపురాలతో, సున్నితమైన స్తంభాలతో, పాలరాతి ఫలకాలలో, ఇంటిలోపలి భాగాలను కంబళ్ళతో, తెరలతో, ముత్యాల సరాలతో, అద్దాలతో, పింగాణి సామానుతో అలంకరించేవారు. చక్రవర్తి వంటశాలలో రోజుకు వంద రకాల భోజన పదార్థాలను, పానీయాలను, మాంసాహారాలను తయారు చేసేవారు.

మొగల్ చక్రవర్తుల కాలంలో అంతఃపుర స్త్రీల సంఖ్య అత్యధికము అక్బర్ జనానాలో 5 వేలమంది స్త్రీలు ఉండేవారట. ఉన్నతోద్యోగుల ఇళ్ళు సిరిసంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగుతూ ఉండేవని, స్త్రీలు పురుషులు మధుపానం చేసేవారని ఫ్రాంసిస్కో పాలిసార్టు వ్రాశాడు. మధ్యతరగతికి చెందిన వారు పట్టణాల్లో అధిక సంఖ్యలో ఉండేవారు వీరు వెండి, బంగారు నగలు ధరించేవారు. ఈ తరగతి వారిలో పురుషులు మాత్రమే మద్యాన్ని సేవించేవారు.

జనాభాలో అధిక సంఖ్యాకులు అధమ తరగతికి చెందిన వారు. వీరి నివాసాలు మట్టిగోడలతో, ఆకు కప్పులతో ఉండేవి. శరీరం మీద ఒకటే గుడ్డ, ఒక్కపూట భోజనం వీరి జీవిత విధానం. వెండి, పూసల నగలను వీరు ధరించేవారు. వీరు అధికారులఆజ్ఞలను పాటిస్తూ పనిచేస్తూ, వారు ఇచ్చిన స్వల్ప జీతంతో దుర్భరమైన జీవితం గడిపేవారు.

**18.1.2.2. సాంఘికాచారాలు:**

హిందువులకు, ముస్లింలకు జ్యోతిస్సాముద్రిక శాస్త్రాలలో నమ్మకం ఉండేది హిందువులలో సతీసహగమనం, బాల్యవివాహం, కన్యాశుల్కం, వరకట్నం మొదలయినవి ఆచారంగా ఉండేవి. ముస్లింల ననుసరించి వీరిలో కూడా బహు భార్యత్వం ప్రబలిపోయింది. కాని మహారాష్ట్రులు, జాటులు, శిక్కులు స్త్రీలకు పునర్వివాహానికి హక్కునిచ్చినారు.

హిందువులు, ముస్లింలు పండుగలను వేరు వేరు గాను కలసికట్టుగాను జరుపుకొనేవారు చక్రవర్తి పుట్టిన రోజు పండుగ తులాపురుషదానాలు, నౌరోజ్, ఈద్-ఇ-మిలాన్, షాబ్-ఇ-బరాత్, దసరా, హోలీ, వసంత పంచమి, రక్షాబంధం వంటి పండుగలను దర్బారులో ఎంతో వేడుకతో జరిపేవారు. హిందూ క్షేత్రాలలో సర్వసమయాలలో సంతలు జరిగేవి.

**18.1.2.3. మీనాబాజార్లు- ఖుషీబజార్లు:**

ఉన్నత తరగతులవారి కోసం ఏర్పడిన సంతలను మీనాబజారులు అంటారు. మొదట వీటిని హుమాయూన్ ప్రవేశపెట్టినాడు స్త్రీలకు అంతఃపురం లోపల పురుషులకు అంతఃపురం వెలుపల వేరుగా అంగళ్ళు ఉండేవి. ఈ దుకాణాలను ఉన్నత మన్సబ్ దారుల భార్యలు ఏర్పాటు చేసేవారు. అందంగా

అలంకృతమైన స్త్రీకి దుకాణానికి చక్రవర్తి రోజు తనమెడలోని ముత్యాలహారాన్ని బహుమానంగా ఇచ్చేవాడు. 33 రకాల సుగంధ ద్రవ్యాలు వాడుకలో ఉన్నట్లు అబుల్ ఫజల్ వ్రాశాడు

**18.1.2.4. ఆటలు వినోదాలు:**

మొగల్ యుగంలో అనేక విధాలైన ఆటలు వినోదాలు ఉండేవి. వీటిలో పందేలు, పరుగులు, క్రీడలు చాలా ముఖ్యమైనవి. పావురాలను ఎగరవేయడం, ఏనుగులు, పులులు, చిరుతపులులు పందేలు చాలా ముఖ్యమైనవి.

**18.1.2.5. స్త్రీ స్థానము**

మొగల్ యుగంలో స్త్రీ సమాజంలో సమానస్థానాన్ని కోల్పోయింది అంతేగాక స్త్రీకి ఇంటిలో అధికారం లేదు. విలాసవనితలుగా, నాట్యకత్తెలుగా, చక్రవర్తులఅంతఃపురాల్లో, ధనికులఇండ్లలో ఉంపుడుకత్తెలుగా ఎంతోమంది స్త్రీలు ఉండేవారు ముస్లింలలో బహుభార్యాత్వం సర్వసామాన్యమయింది కాని రాజపుత్రులలో, మొగల్ రాజవంశంలో స్త్రీలు గౌరవస్థానాన్ని పోగోట్టుకోలేదు

హిందూ, ముస్లిం స్త్రీలలో సాహిత్య సంగీత, కళావేత్తలుగా, వీరనారీమణులుగా ప్రసిద్ధిని పొందినవారు ఆనాడు కలరు. గుల్ బదన్ బేగం 'హుమాయూన్ నామా'ను, జహనారా 'షిబియా'ను, జు ఆన్ బేగం ఖురాన్ పై వ్యాఖ్యను రచించినారు. ఆ కాలంలో ప్రసిద్ధి చెందిన మీరాబాయ్, అకాబాయ్, కౌనాబాయ్, రామభద్రాంబ, మధురవాణి, తిరుమలాంబ, మోహనాంగి వంటి వారు మధుర కవితలు అల్లినారు. నూర్జహాన్, రాణీ దుర్గాంబ చాంద్ బీబీ, తారాబాయ్ వంటివారు రాజకీయంగా ప్రసిద్ధిని పొందినారు.

**18.1.2.6. విద్య:**

మొగల్ చక్రవర్తులు విద్య కోసం ఎంతో ధనం వెచ్చించారు. బాబర్, హుమాయూన్, అక్బర్ లు ఎన్నో పాఠశాలలను, గ్రంథాలయాలను నెలకొల్పారు. సాంఘిక, వైజ్ఞానిక శాస్త్రాలను చదవడం అక్బర్ ప్రోత్సహించాడు. షాజహాన్ కాలంలో దారా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నాడు.

మొగల్ యుగంలో విద్యావిధానం మతరహితం, మతసహితం అని రెండు రకాలుగా ఉండేది. ఒక వైపు మసీదులు, మరొక వైపు మఠాలు, దేవాలయాలు, మతవ్యాప్తి కోసం విద్యార్థులకు మతగ్రంథాలను మాత్రమే బోధించేవారు. ఇతర కేంద్రాలలో భాషా, వ్యాకరణం, ఖగోళ, జ్యోతిష, భూగోళ, గణిత, వృక్ష, వైద్య, రసాయనశాస్త్రాలను చరిత్రను బోధించేవారు. అక్బర్ గణిత, వైద్యశాస్త్రాలను ఎక్కువగా ప్రోత్సహించాడు

మొగల్ యుగంలో విద్యాలయాలు ముస్లిం విద్యాలయాలు హిందూవిద్యాలయాలు, మిశ్రమ విద్యాలయాలు అని మూడు రకాలుండేవి. మిశ్రమవిద్యాలయాల్లో అధ్యాపకులలో హిందూ ముస్లిం మతాలవారుండేవారు. హిందువుల పాఠశాలలు దేవాలయాలలో, ముస్లింలవి మసీదులో ఏర్పాటు చేయబడింది. మిశ్రమ పాఠశాలలు ప్రసిద్ధపండితుల ఇళ్ళలో లేదా ప్రసిద్ధ పట్టణాల్లో ఉండేవి

మొగల్ యుగంలో ప్రాథమిక విద్య సాధారణంగా గ్రామ, పరగణ, సర్కార్ లస్థాయిలో ఉన్నతవిద్య కొన్నిప్రాంతాలలోను అందుబాటులో ఉండేది. హిందువులకు కాశి, నాడియ, మిథిల, మథుర, తిర్హుత్, పైఠాన్, కర్హాద్, థట్టా, ముల్తా న్ సర్ హింద్ లు, ముస్లింలకు ఢిల్లీ ఆగ్రా, లాహోర్, జాన్ పూర్,గుజరాత్, కాశ్మీరులు నాటి ఉన్నత విద్యానిలయాలు. ఉన్నతవిద్య అర్హత ఉన్నవారికి మాత్రమేపరిమితమయి ఉండేది.

ఈ కాలంలో ముస్లింలకు బిస్మిల్లా అనేవేడుకతో హిందువులకు అక్షరాభ్యాసం అనేవేడుకతో విద్యారంభం జరిగేది. సుమారు 10 లేక 12 సంవత్సరాలలో విద్యాభ్యాసం పూర్తి అయ్యేది. హిందువుల విద్యా కేంద్రాలను పాఠశాలలని, ముస్లిం విద్యాకేంద్రాలను మక్ తబ్ లని పిలిచేవారు. విద్యాభ్యాసం పూర్తి కాగానే హిందువులలో 'ఛురికా బంధనము'అనే వేడుకచేసి గురువు శిష్యునికి తగిన బిరుదుతో యోగ్యతాపత్రాన్ని ఇచ్చేవాడు. అలాగే ముస్లిం గురువులు కూడా తమ శిష్యులకు యోగ్యతాపత్రాలను ఇచ్చేవారు. ప్రాథమిక విద్యలో హిందువులు సంస్కృతాన్ని, మాతృభాషలను, వ్యాకరణాన్ని, అమరకోశాన్ని నేర్చుకొనేవారు, ముస్లింలు అరబ్బీ పారశీకభాషలు, వ్యాకరణం, గులిస్థాన్ భూస్తాన్ గ్రంథాలను చదివేవారు. ఉన్నతవిద్యాపఠనం విద్యార్థిఅర్హత, ఆసక్తులపై ఆధారపడి ప్రత్యేక శాఖకు పరిమితమయ్యేది.

**18.12.7. గ్రంథాలయాలు:**

మొగల్ యుగంలో అన్ని దేశాలకంటే భారతదేశంలోనే పుస్తకాలు ఎక్కువ ఉన్నాయని, ప్రపంచంలో ఎక్కడా దొరకనిపుస్తకం భారతదేశంలోదొరికేదని అబుల్ ఫజల్ పేర్కొన్నాడు. దేవాలయాలలో, మఠాలలో, మదరసాలలో, ఢిల్లీ, ఆగ్రాలలో, ఉన్నతకుటుంబీకులఇండ్లలో, ప్రసిద్ధపండితులఇండ్లలో గ్రంథాలయాలుండేవి.

భారతదేశంలోని గ్రంథాలయాల గురించి బెర్నియర్, ఫ్రేయర్ మొదలైన వారు ఎంతో ప్రశంసించారు. ఆగ్రాలో పురానాఖిల్లా, గుజరాతు లో షామ్-ఇ-బురహాని, వా లిమదరసా, మదరసాహిదాయత్ లో శక్తీ మొదలగుచోట్ల, తంజావూరులో సరస్వతిమహల్, మైసూరులో ఒడయార్ల గ్రంథాలయం,మొగల్ చక్రవర్తుల గ్రంథాలయం నాటి ప్రసిద్ధగ్రంథాలయాలు. చక్రవర్తి గ్రథాలయంలో అరబ్బీ, పారశీక, తుర్కీ, సంస్కృతం, హిందీ, కాశ్మీర్, గ్రీక్ భాషల్లో ఎన్నో శాస్త్రాలపై గ్రంథాలున్నాయి. దీని రక్షణ కోసం ప్రత్యేకంగా ఒక దరోగా ఉండేవాడు. పుస్తకాలకు కాగితాన్ని, తాటి ఆకులను, చెట్లు బెరడును ఉపయోగించేవారు సియాలో కోట, ష్వజాదిపూర్ నాటి కాగితం పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన పట్టణాలు. నూలు, శిల్క్, మాన్ సింఘ్ అని మూడు రకాల కాగితాన్ని తయారు చేసేవారు.

సాంఘికంగా, వైజ్ఞానికంగా సమాజం ముందడుగు వేసినా నైతికంగా నీచస్థితిలో ఉండేదని చరిత్రకారుల అభిప్రాయం.

**18.1.3. ఆర్థిక పరిస్థితులు:**

మొగల్ యుగంలో భారతదేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి పొందింది అందుకు వ్యవసాయము, పరిశ్రమలు, వర్తక వాణిజ్యాలు ప్రధానకారణాలు. ప్రభుత్వానికి ప్రతి ఏటా కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది.

**18.1.3.1. వ్యవసాయం:**

మొగల్ యుగంలోని భారతదేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ప్రధానమైన గ్రామాల మీద ఆధారపడింది. దేశంలో ప్రజలనేకమంది వ్యవసాయం చేస్తూ గానీ తమ ప్రధాన ఆదాయాలను వ్యవసాయం నుంచి గ్రహిస్తూ గానీ ఉండేవారు ప్రజలలో ఎక్కువ మంది గ్రామాల్లో నివసించేవారు ఆనాటి హస్తకళలూ, కొన్ని పరిశ్రమలు కూడా వ్యవసాయాధారమైనవే. వ్యవసాయ వస్తువుల్లో కూడా పత్తి నీలి మొదలగు వాణిజ్య పంటలను అనేక గ్రామాల్లో పండిస్తున్నప్పటికీ ఆహారధాన్యాల వంటి వినియోగ పంటలే ప్రాబల్యం వహించాయి. అయితే యూరోపియన్ వ్యాపారం ప్రారంభమై, అభివృద్ధి చెందడంతో వాణిజ్యపంటలను పెద్ద ఎత్తున పండించడం ప్రారంభమైంది ఫలితంగా మొగలుల వ్యవసాయ, ఆర్థిక విధానాల వల్ల వృద్ధి చెందుతున్న ద్రవ్య ఆర్థిక వ్యవస్థ చాలా వరకు స్వావలంబనలో ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశించడం మొదలైంది.

మొగల్ యుగంలో ప్రజలు వరి, గోధుమ, బార్లీ, జొన్న, రాగి, సజ్జ, పప్పు, నూనె ధాన్యాలు, గసగసాలు, నీలిమందు, పొగాకు, నల్లమందు, పసుపు,పత్తి, చెరకు పండించారు. గసగసాలు, నీలిమందు, నల్లమందు, పసుపు, పత్తి, చెరకులతో విదేశీ వ్యాపారం ఎక్కువగా సాగింది. ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్ లలో చెరకు, ఉత్తర దక్షిణాలలో అక్కడక్కడా, గంగాయమునా సంగమప్రాంతమంతటా నీలిమందు, బెంగాల్, దక్కన్, గుజరాత్ ఇతర ప్రాంతాలలో పత్తి విరివిగా పండించబడింది. రాజస్థానులోని సంభార్ సరస్సు ప్రాంతాలలో, పంజాబులలోని పర్వత ప్రాంతాలలో ఉప్పు పండేది.

వ్యవసాయం ప్రజల ప్రధాన వృత్తి. ప్రజలకు ప్రభుత్వానికి ప్రధానమైన ఆదాయ వనరుగా వ్యవసాయం రూపొందింది. ప్రాచీన కాలంలో నిర్వహించిన మాదిరిగానే వ్యవసాయాన్ని నిర్వహించినప్పటికీ సాగుచేయడంలోనూ, వ్యవసాయ పరికరాల్లోనూ చిన్న చిన్న మార్పులు చోటు చేసుకున్నాయి. మొగల్ చక్రవర్తులు అనుసరించిన పాలనా విధానాల కారణంగా సాగులో ఉన్న భూమి విస్తీర్ణంలో క్రమమైన పెరుగుదల ఏర్పడుతూ వచ్చింది అంతేగాక యూరోపియన్ల రాకతో పత్తి, నీలి మొదలైన వాణిజ్య పంటలకు గిరాకీ పెరగడం కూడా భూవిస్తీర్ణం పెరగడానికి కారణమైంది పట్టణ కేంద్రాలు శీఘ్రంగా పెరిగిపోతూ ఉండడంతో వ్యవసాయ సరుకులకు విపరీతమైన గిరాకీ ఏర్పడటం మరోకారణమైంది.

సాగులో ఉన్న భూవిస్తీర్ణం పెరిగినప్పటికీ వ్యవసాయ ఉత్పత్తిలో పెరుగుదల మాత్రం మందకొడిగా ఉండేది. అనగా ప్రజల,ప్రభుత్వ అవసరాలను ఈ ఉత్పత్తి తీర్చలేకపోయింది. భూసారం తగ్గిపోతున్న కొద్దీ

ఉత్పత్తి క్షీణించే ధోరణిని అడ్డుకోవడానికి కొత్త వ్యవసాయ పద్ధతులు అందుబాటులో లేకపోవడం, భూమిశిస్తు సాపేక్షంగా ఎక్కువగా ఉండడం ఆనాటి గ్రామీణ సామాజిక వవ్యస్థ కారణాలుగా వ్యవసాయ ఉత్పత్తులు ఆశించినంతగా పెరగలేదు అయినప్పటికీ ఆర్థికంగా రైతుల జీవితం స్థిరత్వాన్ని పొందింది

**18.1.3.2. పరిశ్రమలు:**

మొగల్ యుగంలో భారతదేశంలో అనేక పరిశ్రమలు వృద్ధి చెందాయని విదేశీయాత్రికుల రచనలు తెలియజేస్తున్నాయి. ఈ కాలంలో అధిక సంఖ్యాకప్రజల ప్రధానవృత్తి వ్యవసాయమే అయినప్పటికీ, వ్యవసాయేతర వస్తువులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ఉత్పత్తి చేసేవారు భారతదేశం అనేకరకాల వస్తువుల విషయంలో స్వదేశీ విదేశీ అవసరాలు రెండింటినీ తీరుస్తూ ఉండేది

మొగల్ యుగంలో గ్రామీణ ప్రాంతాల్లో హస్తకళాకారుడి కుటుంబం ఉత్పత్తికి ప్రాధమిక స్థానంగా ఉండేది. చాలామంది హస్తకళాకారుల్లో వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉండేది. కాబట్టి వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉండేది. కాబట్టి వ్యవసాయానికి ఉత్పత్తికి మధ్య వాస్తవమైన సరిహద్దు లేనట్లు తోస్తుంది ఉదాహరణకు నేతపనిని కుటుంబాల్లోని స్త్రీలే నిర్వహించేవారు వడ్రంగం, నేత, అద్దకం, కమ్మరమొదలగునవి ప్రధానమైన గ్రామీణ వస్తూత్పత్తి వృత్తులుగా ఉండేవి ఈ వృత్తులను ఇంచుమించు దేశీయ అవసరాలను తీర్చడం కోసం చేపట్టేవారు. పత్తితో బాటు నీలిమందు, నూనె గింజలు ముఖ్యమైన గ్రామీణ ఉత్పత్తులుగా ఉండేవి గ్రామాల్లోని వ్యవసాయేతర ఉత్పత్తికి సంబంధించి కుమ్మరం తోలు వస్తువుల ఉత్పత్తి చాలా ముఖ్యమైనవి. దేశం మొత్తం మీద పాదరక్షల, తోలు సంచుల తయారీ బాగా వృద్ధి చెందింది గ్రామాలలో తయారు చేసే వస్తువులు యుద్ధపరికరాలు, వ్యవసాయ ఉపకరణాలు, గృహోపకరణాలు మొదలగునవి ముఖ్యమైనవి.

మొగల్ యుగంలో పట్టణ ప్రాంతాల్లో భారీతరహా పరిశ్రమలు వృద్ధి చెందాయి. ఈ పరిశ్రమలే ద్రవ్య ఆర్థిక వ్యవస్థను సృష్టించాయి. భారీతరహా పరిశ్రమల్లో చెప్పుకోదగ్గవి నూలు, పట్టు, వజ్రాలు, ఉన్ని పరిశ్రమలు. బెంగాల్, బీహార్, ఒరిస్సా, గుజరాత్, ఖాండేష్, బుర్హాన్ పూర్లో, దక్షిణాన అన్ని రాష్ట్రాలలోను నేత పరిశ్రమ ఉంది. లాహోర్, ముల్తాన్, కాశ్మీర్ లలో ఉన్ని పరిశ్రమ, బెంగాల్, బీహార్, ఆగ్రా, ఫతేపూర్ సిక్రిలలో పట్టు పరిశ్రమ ప్రసిద్ధి వహించాయి బెంగాల్ లోని పత్తి పంటను వర్ణిస్తూ 'ఒక్క మొగల్ చక్రవర్తికీ భారతదేశానికే కాక ప్రపంచ మంతకూ ఈదేశం పత్తిపంటలో నిధి వంటిది'. అని బెర్నియర్ పేర్కొన్నాడు. రంగులు వేయడంలో, అద్దకంలో బెంగాల్, బీహార్, ఆంధ్రప్రాంతాలు ప్రసిద్ధి కెక్కినాయి

విదేశీయాత్రికులు దాదాపు 160 రకాల వస్త్రాలను పేర్కొన్నారు. వీటిని యూరప్, ఆసియా దేశాల్లోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు కోరమాండల్, బెంగాల్లో ఉత్పత్తి అయ్యే లాంగ్ క్లాత్ మస్లిన్లకు ఆసియా మార్కెట్లలో విపరీతమైన గిరాకీ ఉండేది.

ఇత్తడి, రాగి, వజ్రాల పరిశ్రమలు ఆనాడు అత్యంత ముఖ్యమైన భారీ తరహా పరిశ్రమలుగా ఉండేవి. గోల్కొండలో అనుబంధమై ఉన్న వజ్రాల తవ్వకం ఆనాడు ప్రముఖ పరిశ్రమగా ఉండేది. సింగమ్, ఖేత్రి

గనుల్లో ఇనుము రాగి తవ్వకాలను చేపట్టడంజరిగింది. వస్తువుల ఉత్పత్తితో బాటు వాటి వ్యాపార కార్యకలాపాల్లో కూడా రాజులూ కులీనులూ ఆసక్తిచూపడం ఆనాటి ప్రముఖ లక్షణం.

మొగల్ చక్రవర్తులు కార్ఖానాల పట్ల ప్రత్యేక శ్రద్ధతీసు కొన్నారు. రాజధానిలోనే కాకుండా, ప్రాంతీయ కేంద్రాల్లో నూ ఇతర ముఖ్యమైన పారిశ్రామిక పట్టణాల్లో నూ ప్రభుత్వ యాజమాన్యంలో కార్ఖానాలు ఉండేటట్లు గా చూశారు ఆ రోజుల్లో మార్కెట్లలో సిద్ధంగా ఉన్న వస్తువులను కొనడం ద్వారా ప్రభుత్వ అవసరాలు తీరేవికావు. కాబట్టి తనకు కావలసిన వస్తువులను ప్రభుత్వమే స్వయంగా తయారు చేసుకోవలసి వచ్చేది. ఇక్కడ పనిచేసే వ్యక్తి కేవలం వేతనం పొందేవాడు. కులీనుల అభిరుచుల ప్రకారం వస్తువులు తయారయ్యేవి అందువల్లనే మొగలుల పతనంతో ఈ కార్ఖానాలు కూడా పతనమయ్యాయి. శాలువాలు, రాజుల, వారి పరివారాల దుస్తులు, ఆభరణాలు, ఆయుధాలు, తుపాకులు మొదలగు వస్తువులను ఈ కార్ఖానాలలో తయారు చేసేవారు

మొగల్ యుగంలో భారతదేశం పత్తి, పట్టు, చక్కెర, జనుము, అద్దకం వస్తువులు, ఖనిజాలు, ఔషధాలు, నూనెలు మొదలైనవాటిని భారీఎత్తున ఉత్పత్తి చేసేది వస్త్రాలను గుజరాత్, బెంగాల్, కోరమాండల్ నుంచి ఎగుమతిచేసేవారు. వెండి, బంగార నాణాలను, కొయ్య సామానులను ఎన్నోరకాలుగా తయారుచేసేవారు.

నిరంతర పోరాటాలు, మొగలుల పతనం, యూరోపియన్ల జోక్యం పెరగడం మొదలగు కారణాలవల్ల 18వశతాబ్ద చివరికి ఈ పరిశ్రమల పతనం ప్రారంభమైంది.

**18.1.3.3. వర్తక వాణిజ్యాలు:**

మొగల్ యుగ వర్తక, వాణిజ్యాలను స్వదేశీ విదేశీ అని రెండు రకాలుగా విభజించవచ్చు. స్వదేశీ వర్తకం దేశంలోపల ఒకప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య జరిగేది. రెండోది ఇతర దేశాలతో ముఖ్యంగా పశ్చిమ, ఆగ్నేయాసియా దేశాలతో జరిగే వర్తక కార్యకాలాపాలన సూచిస్తుంది ఆహారం దుస్తులతోబాటు ఇతర అవసరాలను తీర్చుకోవడానికి పట్టణప్రాంతాలు తమచుట్టూ ఉన్న గ్రామాలపై ఎక్కువ ఆధారపడేవి నదులపై, రోడ్లపై సరకులను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి తీసుకొనివెళ్ళేవారు. షేర్షాకాలంలో మంచి మంచిరోడ్లు వేయడం జరిగింది. ఈ రోడ్లు దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసాయి.ఉదాహరణకు బెంగాల్ నుంచి లాహోర్ వరకు వేసిన గ్రాండ్ ట్రంక్ రోడ్డు వ్యాపార కార్యకలాపాలకు కేంద్రమైన ఆగ్రా మీదుగా పోతుంది.

అంతకు ముందు కాలాంలో వలె మొగల్ యుగంలో భూ, సముద్ర మార్గాల ద్వారా జరిగే సుదూర వర్తకానికి భారతీయ పరిశ్రమ మంచి గుర్తింపు పొందింది. పశ్చిమాన సూరత్, గోవా, డయ్యూరేవుల ద్వారా, తూర్పున మచిలీపట్నం, కలకత్తా, హుగ్లీ రేవు ద్వారా విదేశీ వ్యాపారం సాగింది. బంగారం, వెండి, రాగి, సత్తు, నూలువస్త్రాలు, ముడిసిల్క్, గుర్రాలు, దంతాలు, పగడాలు, ముత్యాలు, జాతిరత్నాలు, పంచదార, నల్లమందు, మిరియాలు, మందులు ఎగుమతి చేసేవారు. వెల్వెట్, ఉన్నిగుడ్డలు, అత్తరులు, పింగాణి

సామాగ్రి, బానిసలు దిగుమతి సరుకులు. ఐరోపావారు, పర్షియా, ఈజిప్టు, అరేబియా, చైనా, జపాన్ వారు భారతదేశంతో వ్యాపారం చేసినారు. ఓడరేవుల్లో, రాజధాని నగరాల్లో రహదార్లకు రెండువైపులా వర్తకుల సంక్షేమం కోసం చక్రవర్తులు తగిన వసతుల కల్పించారు.

వర్తక వాణిజ్యాలలో కులీనవర్గం ప్రత్యక్షంగా పాలుపంచుకోవడం వల్ల అవి బాగా వృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడింది. అక్బర్ జహింగీరులు భారతదేశ సముద్రవవర్తకాన్ని వృద్ధి చేయడంపట్ల గొప్ప శ్రద్ధతీసుకొన్నారు. అదేవిధంగా మీరుజుమ్లా, షయిస్తఖాన్ వంటి కులీనులకు సొంతనౌకలుండేవి. పరపతి విధానం వల్ల కూడా వర్తకం మరింత వృద్ధి చెందింది కొత్త సముద్రమార్గాలు కనిపెట్టిన తర్వాత యూరోపియన్లు వర్తకవాణిజ్యాలలో పాలుపంచుకోవడంతో ఇండో-యూరోపియన్ వర్తక పరిమాణం బాగా పెరిగిపోయింది. ఈ కొత్త వర్తకం నూలు వస్త్రాలు, నీలిమందు మొదలైన వాటి ఉత్పత్తిని ప్రేరేపించింది.

**18.1.3.4. పట్టణ కేంద్రాల వృద్ధి:**

మొగల్ యుగములో వ్యవసాయేతర వస్తువుల ఉత్పత్తి పెరగడంవల్ల వర్తక వాణిజ్యాలు వృద్ది చెందడంవల్ల, శాంతియుత పరిస్థితులు నెలకొనడంవల్ల పట్టణ కేంద్రాలు వృద్ధిచెందాయి ఈ కాలపు పట్టణ కేంద్రాలను నాలుగు తరగతులుగా విభజించవచ్చు. అవి 1. ఆగ్రా, ఢిల్లీ, హైదరాబాద్ వంటి పరిపాలనా కేంద్రాలు 2. మధుర, వారణాశి, తంజావూరు వంటి యాత్రా కేంద్రాలు 3. సూరత్,మచిలీపట్నం, సోనార్ గావ్ వంటి వాణిజ్య కేంద్రాలు 4. బ్రోచ్, బయానా వంటి ఉత్పత్తి కేంద్రాలు. అక్బర్, జహంగీర్, షాజహాన్ ల పాలనా కాలాల్లో పట్టణ సంస్కృతి బాగా వికసించింది వాణిజ్యానికి అనుకూలమైన రాజకీయపరిస్థితులను ఏర్పాటు చేయడంవల్ల ఇది సాధ్యమైంది. ఇలా అభివృద్ధి చెందిన పట్టణాలు తిరిగివాణిజ్యం విస్తరించడానికి దోహదం చేశాయి. ఈ పట్టణ కేంద్రాలకుసంపద చేకూర్చి పెట్టిన నూలువస్త్రాల ఉత్పత్తిలో ఈవిషయం స్పష్టమౌతుంది. ఈ విధంగా పత్తి ఉత్పత్తికి,మార్కెటింగ్ స్థలాలకు సంబంధించిన ప్రధాన కేంద్రాలు దేశం మొత్తం మీద విస్తరించి ప్రధాన మహానగరాలుగా రూపొందాయి. బెంగాల్లో డక్కా ముషీరాబాద్, గుజరాతులో సూరత్, అహ్మదాబాద్, బ్రోచ్, మహారాష్ట్రంలో బర్హాంపూర్, ఉత్తర ప్రదేశ్ లో లక్నో, ఆగ్రా, పంజాబులో ముల్తాన్ కోరమాండల్ లో మచిలీపట్నం, శ్రీకాకుళం, మద్రాస్, కోయంబత్తూర్, మధురైలు ప్రముఖ జౌళిపరిశ్రమ కేంద్రాలుగా రూపొందాయి, యూరోపియన్ల జోక్యం వల్ల భారతదేశంలో ఓడరేవుల సంఖ్య పెరిగింది. మద్రాస్, కలకత్తా, బొంబాయి లాంటి కొత్త ఓడరేవులు ఉపయోగంలోకి వచ్చి తరవాత కాలంలో ప్రధాన నగరాలుగా వృద్ధి చెందాయి

**18.1.3.5. వృత్తి,వర్తకం పన్నులు:**

మొగల్ యుగంలో వృత్తుల మీద గ్రామ పంచాయితీలు, వర్తకం మీద కేంద్రప్రభుత్వం పన్నులు వసూలు చేసినాయి. విదేశీవ్యాపారస్తులపై రహదారి పన్ను తొలగించారు విదేశీ సరుకులపై దిగుమతిపన్ను, స్వదేశ వ్యాపారంలో కూడా ఒక ప్రాంతంనుంచి ఇంకొకప్రాంతం వెళ్ళినందుకు

పన్ను వసూలు చేసినారు. ప్రతి పట్నంలోను విక్రయ స్థలాలను ఏర్పాటు చేసినారు. వీటిపై ఉన్న ప్రత్యేక అధికారులు వస్తువులపై అమ్మకం పన్నును వసూలు చేసినారు.

**18.1.3.6. రహదార్లు, వర్తకమార్గాలు:**

మొగల్ యుగంలో ప్రసిద్ధిచెందిన రహదారులుండేవి తూర్పున ఢాకా నుంచి అగ్రా ద్వారాపశ్చిమాన కాబూలు వరకు, ఆగ్రానుంచి అశీర ఘడ్ వరకు, ఆగ్రా నుంచి అహమ్మదాబాద్ వరకు, లాహోరు నుంచి ముల్తాన్ వరకు రాజమార్గాలుండేవి ఆగ్రా వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా ఉండేది. ఇవేగాక ఎన్నో రహదార్లు ఉన్నాయి. సింధు, గంగా, యమున, గోగ్రా నదులలో వర్తక నౌకలు విరామం లేకుండా తిరిగేవి. ఈ రహదార్లు, వర్తకమార్గాలు వ్యాపారాభివృద్ధికి ఎంతగానో దోహదంచేశాయి.

**18.1.3.7. తూకాలు, ధరలు:**

క్రయవిక్రయాల కోసం వస్తువులను తూచినారు రట్టి, సుర్కి, మాష, తాల, సేరు, మణుగు అని బరువులను విభజించారు. మణుగుకు సేర్లు నలభై ప్రతి వస్తువు ధరనుదామ్'అనే రాగి నాణెం విలువతో నిర్ణయించినారు.

**18. 1.3.8. కరువు కాటకాల నివారణ:**

మొగల్ యుగంలో పలుచోట్ల కరువు కాటకాలు సంభవించాయి. 1556-57 లో ఆగ్రా, బియానాలలో, 1573-74 లో గుజరాత్ లో, 1630-31 లో మాళ్వా, గుజరాత్, దక్కన్ లో, 1641-46 లో కాశ్మీర్ లో1659, 1670, 1671, 1702-1704 సంవత్సరాలలో కరువు సంభవించింది. గుజరాత్ క్షామ నివారణకోసం అక్బర్ షేక్ ఫరీద్ అనే వ్యక్తిని నియోగించాడు. దక్కన్ క్షామ నివారణ కోసం షాజహాన్ లక్షా యాభైవేల రూపాయలు ఖర్చుపెట్టి వేలకొలది ప్రజలకు ప్రతిరోజు గంజి పోయించాడు తరచుగా పన్నులను రద్దు చేసేవారు. ప్లేగు, కలరా వంటి వ్యాధులు తరచుగా విజృంభించేవి. వీటిని అరికట్టడం మాత్రం ప్రభుత్వం వల్ల కాలేదు.

మొత్తం మీద మొగల్ యుగంలో ప్రజలకు ఎటువంటి కొరత లేకుండా నడిచింది. ఆహారధాన్యాల ధరలు తక్కువగా ఉండటంవల్ల, ఉత్పత్తి సమృద్ధిగా ఉండటం వల్ల సామాన్యులు కుడా సుఖజీవనం చేసినారు. మొగలులు బ్రిటీష్ వారివలె భారత సంపదను కొల్లగొట్టక దేశాభివృద్ధికి వెచ్చించారు. ఔరంగజేబు పాలనారంభం వరకు మొగలుల ఆర్థిక వ్యవస్థ పటిష్ఠమై, దేశం సకల సిరిసంపదలతో తులతూగుచున్నదని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడిరి.

**18.3 నమూనా ప్రశ్నలు:**

1) మొఘల్ కాలం నాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై ఒక వ్యాసము వ్రాయుము

**18.4 చదువదగిన గ్రంథాలు:**


1. Sir Richard Burn(ed): The Cambridge History of India Vol.4, The Mughal period
2. S.M. Edwards and H. Z.O. Garett: Mughal Rule in India.
3. Irfan Habib: Atlas of the Mughal Empire.
4. Sir Wolselay Haig: The Cambridge History of India. Vol 3.
5. William Irvine: The Army of the Indian Mughals
6. R. C. Majumdar: The Mughal Empire.
7. Majumdar, Ray Choudhary and Datta: An Advanced History of India.
8. W.H. More land: India at the Death of Akbar; From Akbar to Aurangzeb
9. I.H. Qureshi: Administration of the Mughal Empire.
10. Percy Brown: Indian architecture (Islamic period)
11. M. Roy Choudhary:The Din-i-ilahi
12. P. Saran: The Provincial Government of Mughal.
13. J.N. Sankar:Mughal Administration; Studies in Mughal India.
14. S.R.Sarma: Religious Policy of the Mughal Emperors.
15. N.A. Siddiqi: Land Revenue Administration under the Mughals.
16. V.A. Smith: Akbar; the Great Mughal
17. A.L. Srivastava: The Mughal Empire
18. A.L. Srivastava: Akbar, the Great Mughal
19. R.P. Tripathi: Some aspects of Muslim Administration;Rise and fall of the Mughal Empire.
20. G. Watt: Indian Art at Delhi.


**డా. వి.కె.మోహన్**

**పాఠం 19**

# మొగలులసాంస్కృతిక సేవ

19.0 లక్ష్యం
పరిచయం 19.1
సాహిత్యం 19.2
పారశీక భాష 19.2.1
హిందీ 19.2.2
సంస్కృతం 19.2.3
ఉర్దూ 19.2.4
లలిత కళలు 19.3
కళావికాసం 19.3.1
తాజ్ మహల్ 19.3.2
చిత్రలేఖనం 19.4
లేఖనం 19.4.1
సంగీతం 19.5
శిల్పం 19.6
19.7.సారాంశం
19.7.ప్రశ్నలు
19.7.ఉపయుక్త గ్రంధాలు

**19.0 లక్ష్యం**

మొగలుల కాలం నాటి సాంస్కృతిక వికాసాన్ని తెలియజేయటమే ఈ పాఠం యొక్క లక్ష్యం

**పరిచయం 19.1**

ఢిల్లీ సుల్తానత్ పాలకుల వలె మొగలు పాదుషాలు కూడా తమ కార్యక్రమాలను శాంతి భద్రతల రక్షణకు, శిస్తు వసూళ్ళకు మాత్రమే పరిమితం చేసుకోకుండా, సంస్కృతీ రాజ్యలక్షణాలైన అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందిఅందులో భాగంగా సాహిత్యాన్ని ., లలిత కళలను వారు పెంపొందించి ఆదరించారుమొగలుల కాలంలో . దీనికి అనేక పరిస్థితులు దోహదపడ్డ .సాంస్కృతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిందాయిసుదీర్ఘ పాలన ., అపార సంపద, శాంతియుత వాతావరణం నెలకొని ఉన్నందువల్ల మొగలుపాలకులు అనేక రంగాలను ప్రోత్సహించడానికి వీలైంది .అక్బర్ అనుసరించిన జాతీయ ధృక్పథంవల్ల కూడా అభివృద్ధి సాధ్యమైందని చెప్పవచ్చు వాటితో పాటుగా .

**సాహిత్యం 19.2**

మొగలు పాలనా కాలంలో సాహిత్య, సారస్వతరంగాలు ఎంతో అభివృద్ధి చెందడం జరిగిందిఅయితే ఈ . కాలంలో పారశీక, హిందీ సాహిత్యాలకు పెద్దపీట వేయడమైందిచక్రవర్తులే కాకుండా ., హుమాయూన్ తల్లి నుంచి ఔరంగజేబు కుమార్తె జేబున్నీసా వరకు రాజాంతఃపుర స్త్రీలందరూ సాహిత్యాన్ని పోషించారు

**పారశీక భాష 19.2.1**

పారశీక సాహిత్యంలో బాబర్ గొప్ప పండితుడుఇతడు పారశీక భాషతోపాటు అరబిక్ ., తుర్కీ భాషలలో కూడా మంచి ప్రావీణ్యం సంపాదించుకొన్నాడుదించిఇతరుల రచనలను ఆస్వా ., ఆదరించడమే కాకుండా, తాను కూడా రచనలు గావించాడుఇది సమకాలీన .బాబరీని తుర్కీ భాషలో రాసుకొన్నాడు-ఇ-తన ఆత్మకథ తుర్జుక్ . పరిస్థితులకు దర్పణం పడుతుందితన రచనల్లో ఎలాంటి భేషజాన్ని ప్రదర్శించక పోవడం బాబర్ ఔన్నత్యానికి . ఏర్పాటుచేసి ఆనందించడం పండితులతో సదస్సులను .ప్రతీకగా పేర్కొనవచ్చు, బాబర్ కి సాహిత్య రంగం పైన గల మక్కువను తెలియజేస్తు ందితన ఆత్మకథలో ఆసియా వాస్తవిక చరిత్రను అతడు వివ .రించాడు.

హుమాయూన్ కూడా సాహిత్యాభిమానేఇతడు సంగీత ., సాహిత్యాలలో మంచి ప్రజ్ఞకలిగినవాడు . హుమాయూన్ పారశీక, తుర్కీ, అరబిక్ భాషల్లో నూ చరిత్ర, ఖగోళ, గణిత శాస్త్రా ల్లో నూ అభిరుచి పాండిత్యం గలవాడుఇతడు ఎంతో మంది కవులను ., తత్వవేత్తలను, పండితులను ఆదరించి వారి సమక్షంలో సాహిత్యం మకరందాన్ని ఆస్వాదించాడుగొప్ప వ్యక్తులు రచించిన గ్రంథాల పైన మక్కువ కలిగిన హుమాయూన్ ., వాటిని గ్రంథాలయంగా రూపొందించి, ఎక్కడికి వెళ్ళినా తనవెంట తీసుకెళ్ళేవాడువాకియత్ గ్రంథరచయిత -ఉల్-తజికిరత్ . మధ్యయుగాల భారతదేశ చరిత్రలో అక్బ .జౌహర్ హుమాయూన్ సేవకుడురుకు సాంస్కృతికంగా గొప్ప పేరు ఉండేదిఅక్బరు .అతడి ఆస్థానంలోని అనేకమంది రచయితలు సాహితీ సౌరభాలను నలుదిశలూ వెదజల్లా రు. అతడి పాలనాకాలంలో పారశీకసాహిత్యాన్ని మహోన్నతంగా .చరిత్రకారుల అభిప్రాయం అక్షరాస్యత లేనివాడని మంది పారశీక కవులుం 59 అక్బరు ఆస్థానంలో .ఆదరించాడుదేవారని అబుల్ ఫజల్ ఐన్ .అక్బరీలో తెలిపాడు-ఇ-వారిలో అబుల్ ఫజల్, ఫైజీ ముఖ్యులుచారిత్రక ., సాహిత్య ప్రాధాన్యతలతో కూడిన అనేక గ్రంథాలు ఇతడి కాలంలో వెలువడ్డా యిఅల్ఫీ-ఇ-ముల్లా దావూద్ రచించిన తారిఖ్., అబుల్ ఫజల్ రచించిన ఐన్అక్బరీ-ఇ-, అక్బర్ నామా; అబ్దు ల్ బాకీ రచించిన మసీరహీమ్-ఇ-; నిజాం ఉత్అక్బరీ-ఇ-అహ్మద్ రచించిన తబకత్-దిన్-; బదౌనీ రచించిన ముంతకాబ్తారిఖ్-ఉల్-, ఫైజీ రచించిన అక్బర్ నామా వంటి గొప్ప గ్రంథాలు ఇతడికాలంలో చరిత్రపుటలకెక్కాయి . విమర్శనాత్మకమైన ధోరణితో కూడిన ఇతడి సాహిత్యప .పారశీక భాషలో అబులజల్ గొప్ప పండితుడు శైలి, అతడిని ఉన్నత స్థానంలో నిలిపిందిసాధారణమైన అంశాలను సైతం పాఠకుల మనస్సును హత్తు కునేలా రచనలు . సరళమైన పదజాలం .గావించడంతో అబుల్ ఫజల్ తనకు తానే సాటి, సొంపైనరీతిలో వాక్యనిర్మాణం చేయడంలో అబుల్జల్ మేటిజాదునాథ్ స .అతడిని అనుకరించడం చాలా సంక్లిష్టంగా ఉండేది .ర్కార్ మాటల్లో అబుల్"ఫజల్ నిజాలను అలంకారాల మాటున దాచి ఉంచి, తన భావవ్యక్తీకరణతో పాఠకులను ఆకర్షించేవాడుఅబుల్ ఫజల్ ." సరళమైన ఉపమానాలంకారాలు .పాశ్చాత్య రచయితలకి మింగుడుపడలేదు రచించిన గద్య రచనలు, సున్నితమైన రూపకాలంకారాలను సందర్భానుసారంగా చక్కగా ఉపయోగించేవాడు .అతడి రచనలు పాఠకులను సందిగ్ధావస్థలో పెట్టి తికమక పుట్టించేవిఅబ్దు ల్లా ఉజ్ బేగ్, అబుల్ ఫజల్ రచనలను గురించి పేర్కొంటూ, "తాను అక్బర్ కత్తిపేటుకి కూడా భయపడలేదని, అబుల్ ఫజల్ కలమంటే తనకు చాలా భయమని" ఉదహరించాడు.

బదౌనీ రచించిన ముంతకాబ్ తారిఖ్ పూర్తిగా అక్బర్-ఉల్-పై సంధించిన విమర్శనాస్త్రంగా పేర్కొనవచ్చు . ఇ-దిన్ రచించిన తబ్త్-ఉత్-అక్బరు కొలువులో ఉన్నతస్థాయిలో ఉన్న నిజాంఅక్బరీలో అక్బరు హయాంలో అతడు చేసిన దండయాత్రలు, సాధించిన విజయాలవంటి అంశాలను సవివరంగా పేర్కొనడం జరిగింది.

హిందూ, ముస్లిమ్ మిశ్రమ సంస్కృతిని అభివృద్ధి పరచడమే అక్బరు ధ్యేయమందువల్లనే తన . దీని ఆధ్వర్యంలోనే అనేక సంస్కృత గ్రంథాలను పారశీక .ఆస్థానంలో అనువాదశాఖను కూడా ప్రారంభించాడు, అరబీ భాషల్లో కి అనువదించడమైందివాల్మీకి రామాయణాన్ని ., బదౌనీ పారశీక భాషలోకి తర్జుమా చేయడం జరిగింది . అదే విధంగా మహాభారతంలోని కొంతభాగాన్ని కూడా అతడు పారశీకభాషలోకి అనువదించాడుఇబ్రహీం సర్ . హింది అధర్వణవేదాన్ని, అబుల్ ఫైజీ అంకగణితమైన లీలావతి గ్రంథాన్ని, పారశీకభాషలోకి అనువదించారుబాబర్ . .బాబరీని కూడా పారశీక భాషలోకి తర్జుమా చేయడమైంది-ఇ-ఆత్మకథ తుర్కుఘజాలి గొప్ప గద్య రచయిత . ఇతడు తన మాతృభూమి పర్షియాను విడచి పెట్టి అక్బరు కాలంలో మొగలు కొలువులో చేరాడుతనదైన శైలిలో . ఆస్థానకవిగా రాణించి, స్వతంత్ర భావాలు .లోకి మారాడుఇతడు సూఫీమతం .వరకు అలాగే కొనసాగాడు 1572 ముక్తాబ్-ఇ-ఇసాత్ .కలిగినవాడు, మిరాట్కైనత్-ఇ-, నాషీబాదిద్ గ్రంథాలను ఇతడు రచించాడు.

అబుల్ ఫజల్ సోదరుడైన, ఫైజీని అక్బర్ ఆస్థాన కవిగా నియమించడం జరిగిందిఇతడు మార్కిజి అద్వార్ ., సావతి ఇబ్రం-ఉల్ -, మస్నావి, నలోదమన్-ఓ-, మర్వారిద్సొంపైన శైలిలో .కలా గ్రంథాలను రచించాడు-ఉల్- ఉన్నత భావవ్యక్తీకరణతో అటు కవిగా, ఇటు రచయితగా రాణించాడుఅక్బరు పాలనా కాలంలోనే మహ్మద్ . హుస్సేన్ నాజం, గజలను, సయ్యద్ జమాలుద్దీన్ ఖ్వాసిదాసు రచించాడు

జహంగీరు కూడా రచయితే కాకుండా గొప్ప పండితుడు కూడాహంగీరీజ-ఇ-అతడు రచించిన తుర్కు ., సాహిత్యపు విలువలతో కూడిన, చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన ఆత్మకథఇది నిబద్ధత ., నిజాయితీ, స్వచ్ఛత గుణాలు కలగలిసిన స్వీయచరిత్రబాబరువల్ల తనలోని సద్గు ణాలను., బలహీనతలను సహేతుకంగా పేర్కొన్నాడు . ఇతడి పాలనా కాలంలో మీర్జాఘియాస్ బేగ్, నాకిచ్ ఖాన్, మత మద్ ఖాన్, నియామల్ ఉల్లా, గొప్ప రచయితలుగా పేరు తెచ్చుకున్నారుమసారీ జహంగీర్ ., ఇక్బల్ నామ్జహంగీరీ-ఇ-, జబుదత్ తారిక్ జహంగీర్ కాలంలోనే వెలువడ్డాయితాలిబ్ ని తన ఆస్థాన కవిగా నియమించి., అతడితో కలిసి తన అభిరుచికి తగిన విధంగా కవితలల్లిన ఘనత జహంగీరుకు చెందుతుంది.

సాహితీరంగంలో షాజహాన్ పాలనా కాలాన్ని ఇంగ్లాండ్ కు చెందిన ఎలిజబెత్ రాణి యుగంతో పోలుస్తారు. తన పూర్వీకులను అనుసరిస్తూ షాజహాన్ సైతం పారశీ, హిందీ, సంస్కృత కవులను, పండితులను పోషించాడు . ఇతడు హిందూ,ముస్లిమ్ కవులను సమానంగా ఆదరించాడుఅబ్దుల్ హమీద్ లహరి., అమీల్ ఖ్వాజ్విని, ఇనాయత్ ఖాన్, మహమ్మద్ సాలిఖ్ వంటి మేటి రచయితలను షాజహాన్ ఆదరించి పోషించాడుఅబ్దుల్ హమీద్ ., పాద్షా నామా రచించగా, మహ్మద్ హిల్, అమర్ సాహిళ్ రాశాడుషాజహాన్ .ఇనాయత్ ఖాన్ షాజహాన్ నామా రచించాడు . పెద్ద కుమారుడైన దారాషికో అరబ్బీ, పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పండితుడుఇతడు ఉపనిషత్తులు ., భగవద్గీత యోగవాశిష్ట గ్రంథాలను పారశీక భాషలోకి అనువదించాడు అతడు స్వయం ప్రతిభతో రాసిన గ్రంథం . 'మజంబ-ఉల్-హ్రీన్ఇతడు రాసిన మహాసముద్ర సంగమం హిందు ., ముస్లిమ్ సంస్కృతుల సంగమంఅబుతాలిబ్ . కలీమ్, మీర్జా సాహిబ్ వంటి గొప్ప రచయితలు ప్రభువుకు ప్రీతిపాత్రులు కావడం కోసం ఢిల్లీ చేరుకున్నారుఅబ్దుల్ . హమీహరి, ఇనాయత్ ఖాన్ షాజహాన్ ఆస్థాన చరిత్రకారులు

ఔరంగజేబు పారశీక, అరబ్బీ భాషల్లో పండితుడుతుర్కీ ., హిందీ భాషల్లో అతడికి పరిజ్ఞానం ఉందిఇతడు . ఇస్లామ్ మత వేదాంతంలో .కొరానను కంఠస్థం చేశాడు, ధర్మశాస్త్రంలో ఔరంగజేబు ప్రావీణ్యం కలవాడు-ఇ-ఫత్వా . తన పాలనా కాలంలో చారిత్రక ప్రాధాన్యం కలిగిన .ఆలంఘీరీ ఔరంగజేబు పాలనాకాలంలో రూపుదిద్దుకొంది

గ్ంథాల రచనలో ఔరంగజేబు ఆసక్తిని ప్రదర్శించలేదుఖాఫీఖాన్ ., ముంతఖాబ్‌లబాబ ను రహస్యంగా -ఉల్-ఆలంఘీర్ నామా .రచించాడు, మసీర్‌ఆలంఘీర్-ఇ-, ఖుకావత్‌ఆలంఘీరీ-ఇ-, ఖులాషత్‌తారిఖ్ వంటి గొప్ప -ఉల్-బాబరు కుమార్తె గుల్బదన్ బేగం .గ్రంథాలను ఔరంగజేబు కాలంలో రచించడమైంది, హుమాయూన్‌నామాను రచించిందిజేబున్నీసా అరబ్బీ .మఖాఫీ గ్రంథాన్ని రచించింది-ఇ-ఔరంగజేబు కుమార్తె జేబున్నీసా దివాన్ ., పారశీక భాషల్లో నిష్ణాతురాలు.'కాలిగ్రఫీ'(అందమైన చేతిరాత) లో మంచి ప్రావీణ్యం సంపాదించింది.

**హింది 19.2.2**

మొగలు పాలనాకాలంలో హిందీసాహిత్యానికి ఆదరణ లభించిందిఈ .కాలంలో అనేకమంది హిందీ కవులను, రచయితలను ఆదరించారుకబీర్ రచించిన దోహాలు ., సాకీలు ఈ కాలంలో బహుళ ప్రాచుర్యం చెంది నాటికీ, నేటికి వెలసిల్లాయిఇది మేవాడ్ రాణి .పద్మావతి గ్రంథాన్ని మాలిక్ మహమ్మద్ జమాసీ రచించాడు . అక్బరు కాలం హిందీ భాషకు స్వర్ణ .పద్మావతికి చెందిందియుగంఅక్బరు పరమత సహనం హిందీ సాహిత్య . హిందీ మహాకవులు తులసీదాస్ .వ్యాప్తికి దోహదపడింది సూరదాస్, అక్బరు కాలం నాటివారుబ్దుర్ మీర్జా అ . రహీమ్, భగవాన్ దాస్, మాన్ సింగ్, రస్ ఖాన్ వంటి ప్రఖ్యాత హిందీ కవులను అక్బరు ఆదరించాడుబీర్బల్ ను ., అక్బర్ కవిరాయ అనే బిరుదుతో సత్కరించాడు .అబ్దుర్ రహీమ్ కవి మాత్రమే కాకుండా కళాపోషకుడు కూడా. తరన్ .ఇతడు రహీంసత్ సాయి అనే కవితా సంపుటిని రచించాడు, నరహరిసహాయ్ ఇరువురూ అక్బర్ ఆస్థానంలో కవులుగా రాణించారుఇది హిందీ .రామచరితమానస్ అనే ఉత్తమోత్తమ గ్రంథరచయిత తులసీదాస్ . సాహితీప్రపంచంలో ఒక మహత్తర రచనఅక్బరుకు సమకాలీకుడైన తులసీదాస్ ., ఒక పేద బ్రాహ్మణుడి కుమారుడుతల్లిదండ్రుల నిరాదరణకు గురై ., విరాగిలామారాడువ ఏట ప్రారంభమై40 వితంఇతడి రచనా జీ ., నలభై సంవత్సరాలు సుదీర్ఘంగా కొనసాగింది .శ్రీరామచంద్రుడి జీవితాన్ని అతడు సుదీర్ఘమైన కావ్యంగా మలిచాడు . ఆధ్యాత్మిక చింతనతో ఆద్యంతం కొనసాగిన ఈ కావ్యం క్రైస్తవులకు బైబిల్ ఎంతటి పవిత్రమైందో, ఉత్తర భారతీయులకు అలాంటి పవిత్రమైందిలీలావినోదాలు వర్ణింపనలవి కానివని భగవంతుని ., భగవంతుడు ఈ చరాచర సృష్టికి మూలమనే ఆధ్యాత్మికపరమైన నిగూఢమైన భావాలను ఈ కావ్యంలో వ్యక్తీకరించడమైందిఉత్తర . భారతదేశంలోని ప్రతి ఇంటా'రామచరితమానస్'ను పదిలంగా భద్రపరచుకొంటారుఆనాటి కాలంలో . అందుకే స్మిత్ . కాదురామచరితమానసను చదవనివారు లేరంటే అతిశయోక్తి, తులసీదాస్ ఆయుగానికి చెందిన మహాపురుషుడని, అతడు అక్బరు కంటే గొప్పవాడని పేర్కొన్నాడుపదహారో శతాబ్దంలో అయోధ్యకు చెందినవారు . యూరప్ దేశస్థుడైన సర్ జార్జి గారిసన్ .రామచరితమానస్ కావ్యంలోని కీర్తనలను స్వరకల్పన గావించారు, తులసీదాస్ ని గొప్ప సంస్కర్తగానూ, కవిగానూ అభివర్ణించాడు .ఈ కాలానికి చెందిన మరో ప్రఖ్యాత కవి సూర్దాస్ . సూర్‌సాగర్ రచయిత సూరదాస్ రాధాకృష్ణుల రాసక్రీడలను వర్ణించి అతడు అమరకీర్తిని పొందడం జరిగింది. సూర్‌దాస్ ఆగ్రాకి చెందిన అంధకవి చిత్రీకరించిన అబుల్ ఫజల్ అక్బరు ఆస్థానంలోని గొప్ప సంగీత కోవిదులుగా . మందిలో సూర్ 36దాస్ ఒకడురసఖా .ఇతడు తన రచనలో భిన్న శైలిని అనుసరించాడు .న్ ముస్లిమ్ అయినా కృష్ణు భక్తుడు ఇతడు బృందావనంలోని శ్రీ కృష్ణుని లీలలను ఇతివృత్తంగా తీసుకొని .'ప్రేమవార్తికా'లో పద్యాలను రచించాడుఇదే కాలానికి చెందిన కవులలో నందదాస్ .పద్మావతి గ్రంథ రచయిత జాయసీ ఈ కాలంనాటి కవి . ఇతడు చారుసీవైష్ణవకీర్తన .ఒకడు, రసపంచాధ్యాయి గ్రంథాలు రచించాడుకంబన్ దాస్ కూడా ఈ కాలానికి .

ఒకసారి అక్బరు ఫతేపూర్ సిక్రీకి ఆహ్వానించగా ఇతడు తన వంటి సన్యాసులకి సిక్రీతో పనిలేదని .చెందినవాడే, హరినామం చాలని పేర్కొన్నాడు.

గ్వాలియర్ కు చెందిన సుందర, ఇతడిని కవిరాయ .లో సుందర శృంగారం అనే గ్రంథాన్ని రాశాడు1631, మహాకవిరాయ బిరుదులతో షాజహాన్ సత్కరించాడుశ్రీకృష్ణ భగవానుని ఆరాధకుడిగా ., కవిగా రాణించిన వ్యక్తులలో సేనాపతి ముఖ్యుడు.ఇతడు కవితారత్నాకరమనే గ్రంథాన్ని రచించాడు .

జహంగీర్, షాజహాన్ పాలనా కాలాల్లో కూడా హిందీ సాహిత్యానికి ఆదరణ లభించిందిహిందీ సాహిత్యం . ఔరంగజేబు కాలం నాటి నుంచి క్షీణించింది.గొప్పకవులు అంతరించారు .

గోల్కొండ, బీజపూర్ సంస్థానాల్లో ఉర్దూ సాహిత్యం కొద్దిగా ఉన్నతదశలో ఉంది17 .వ శతాబ్దంలో వారణాసి కేంద్రంగా ధర్మశాస్త్రాలను బోధించే పాఠశాల ఏర్పాటయింది.

భారతదేశంలోని నలుమూలల నుంచి ఉన్నత విద్యకోసం అనేక మంది వారణాసికి రావడం జరిగిందిఇది . కేవలం ధర్మశాస్త్రాల బోధనలకే పరిమితం కాకుండా, వేదాంతాలు, ఇతర లౌకిక శాస్త్రాల బోధన కూడా కొనసాగింది . 17వ శతాబ్దంలో భట్టదీపికను రచించిన ఖాండవదేవ, దధీతి, కమలాకరను రచించిన రఘునాథ శిరోమణి గొప్ప వ్యక్తులుగా రాణించారు.

**సంస్కృతం 19.2.3**

ఇదే కాలంలో సంస్కృతభాష కూడా అభివృద్ధి చెందిందిఅక్బరు ఆస్థానంలో అనేక మంది సంస్కృత . పండితులను సన్మానించి, ఆస్థాన విద్వాంసులుగా నియమించడమైంది షాజహాన్ ఆస్థాన కవి సంస్కృత రచయిత . షాజహాన్ జగన్నాథుడిని .అయిన జగన్నాథపండితుడు తెలంగాణ ప్రాంతానికి చెందినవాడని కొందరంటారు సన్మానించి, కవిరాయ్ అనే బిరుదునిచ్చాడుసంస్కృత భాషలో నాటికి ., నేటికి చెరగని ఖ్యాతిని పొందిన కాళిదాస్ శైలిని అనుసరిస్తూ రాసిన గంగాలహరి కావ్యం ఇతడికి ఆచార్య కవీంద్ర అనే ఖ్యాతిని తెచ్చి పెట్టిందిషాజహాన్ . కుమారుడైన దారా సంస్కృత, పారశీక భాషల్లో పండితుడుఇతడు సంస .్కృత భాషలోని అనేక కావ్యాలను, గ్రంథాలను పారశీక భాషలోకి అనువదించాడుగిరిధరాంత ., విదగ్ధ మాధవ వంటి సంస్కృత నాటకాలను రాసిన రూపాగోస్వామి చెప్పుకోదగిన నాటక కర్తలలో ఒకడురం సుభాషితావళి గ్రంథాన్ని రచించిన వల్లభదేవి అనంత . .కూడా ఈ కాలం వారే

**ఉర్దూ 19.2.4**

ఈ కాలంలో ఉర్దూ భాష, సాహిత్యాన్ని సైతం ఆదరించడమైందిపారశీక ., హిందీ భాషల మిశ్రమం . సైనిక శిబిరాల్లో కింది.ఓర్దూ అంటే శిబిరం అనే అర్థం ఉంది .ఉర్దూపదం ఓర్దూ అనే టర్కీ పదం నుంచి వచ్చింది క్రమంగా ఇది స .తరగతి వారు మాట్లాడే భాష అయినందువల్ల దీన్ని ఉర్దూ అని పిలవడం జరిగిందిసాహిత్యం స్థాయికి చేరుకుందిపర్షియా ., మధ్య ఆసియా నుంచి వ్యాపార నిమిత్తమై భారతదేశానికి వచ్చిన ముస్లిమ్ లు ఇక్కడి భాషను గుర్తించి దాన్ని ఉర్దూ భాషగా కనుగొన్నారుమొగలు కొలువులో రాచరిక వాస్తవానికి . ఉర్దూకి పెద్దగా ప్రాధాన్ .వ్యవహారాలన్నీ పారశీక భాషలోనే జరిగేవియం ఇవ్వలేదుఅయితే సూఫీ మతానికి . కడపటి .చెందిన ప్రవక్తలు సామాన్య ప్రజానీకంతో తమ మతపరమైన అంశాలను ఉర్దూభాషలో ప్రవచించారు ఈ విధంగా .ధాన్యం ఇచ్చినట్లు తెలుస్తుందిమొగలు చక్రవర్తులు పారశీక భాషకు బదులుగా ఉర్దూ భాషకు ప్రా

మొగలు చక్రవర్తులే కాకుండా, దక్కన్ రాజ్యాలైన గుజరాత్, గోల్కొండ, బీజపూలు కూడా ఉర్దూ భాషను, సాహిత్యాన్ని ఆదరించాయి.

మొగలు పాలనాకాలంలో అనేక ప్రాంతీయభాషలు సైతం అభివృద్ధికి నోచుకున్నాయికృష్ణదాస్ . చైతన్యచరితామృతం, బృందావనదాస్ చైతన్య భాగవతం, జనందుని చైతన్యమంగళం బెంగాల్ సాహిత్యంలో వెలువడిన ముఖ్యమైన గ్రంథాలుసూఫీకవి అయిన అలోవాల్ ., పద్మావతీ అనే గ్రంథాన్ని బెంగాల్ భాషలోకి తర్జుమా చేశాడుఈ కాలంలోనే మరాఠీ భాషలో ఏకనాథ్ ., తుకారామ్ పండితులు భక్తిరసపూరితమైన కవిత్వాన్ని అందించారుశంకరదేవుడు తన భక్తి ఉద్యమం ద్వారా అస్సామీ సాహిత్యంలో నూతన శకాన్ని ఆవిష్కరించడం . దక్క .జరిగిందినులో మళయాళీ భాష స్వతంత్ర భాషా స్థాయిని అందుకుందిఅలాగే విజయనగర చక్రవర్తులు . తెలుగు భాషా సాహిత్యాలను ఆదరించి, పోషించారుసాహిత్య చరిత్రలో శ్రీకృష్ణదేవరాయల పాలనా కాలాన్ని తెలుగు . .ఇతడి కాలంలోనే అష్టదిగ్గజాలనే కవులను ఆదరించారు .స్వర్ణయుగంగా పరిగణిస్తారుఅనంతరం పదహారు, పదిహేడో శతాబ్దాలలో తంజావూరు మధుర రాజులు తెలుగు సాహిత్యాన్ని ఆదరించారు.

**లలిత కళలు 19.3**

మొగలులు తమతో తీసుకువచ్చిన టర్కీ, ఇరానియన్ సంస్కృతికి, భారతదేశంలో అంతకుముందే ఉన్న సంస్కృతితో మేళవించారు స్థూలంగా చెప్పాలంటే అక్బరు కాలంలో రూపుదిద్దుకున్న .ఈ సంస్కృతి షాజహాన్ కాలానికి అత్యున్నత శిఖరాలను అధిరోహించింది .

**కళావికాసం 19.3.1**

మొగలు చక్రవర్తులు తమ పాలనా కాలంలో లలిత కళలలో ఒకటైన వాస్తుకళకి తమదైన రీతిలో ప్రాముఖ్యతనిచ్చి పోషించారు ఫెర్గూసన్ మొగలుల .వాస్తుకళకి విదేశీయత మూలమని పేర్కొనగా, హావెల్ వాస్తుకళని మొగలులు ఆదరించడానికి భారతీయ వాస్తుకళే ప్రేరణ అని పేర్కొన్నాడుమొగలులు అటు విదేశీ ., ఇటు స్వదేశీ రెండిటి మిశ్రమమైన మార్గాన్ని అవలంబించారు

మొగలుల పాలనా కాలంలో వారు తమ అభిరుచులకు అనుగుణంగా ఆడంబరంగా, నాజూకైన స్థితిలో వాస్తుకళను పోషించారు బాబరుకి భారతీయ .వాస్తుకళ మీద చాలా చిన్నచూపుండేదిఅతడు తన పాలనా . కాలంలో నిర్మించ తల పెట్టిన ఆల్బేనియన్ నిర్మాణాన్ని చేపట్టడానికి కాన్స్టాంట్ నోపిల్ నుంచి శిల్పులను అయితే .వించాడురప్పించాలని భా, ఆ తరవాత అతడు తన నిర్ణయాన్ని మార్చుకున్నాడుబాబర్ తన పాలనా . కాలంలో ఎన్నో నిర్మాణాలనుచేపట్టాడుఆగ్రా ., ఫతేపూర్ సిక్రీ, బయానా, ధోలాపూర్, గ్వాలియర్, కోయిల్ ప్రాంతాలలో వందలాది మందిని పనికి వినియోగించి అనేక భవనాలను నిర్మించాడుగదులను వాటి ఆవరణలలో ., బావులను, చెరువులను నిర్మించడం జరిగిందిపానిపట్ సమీపంలోని కాబూల్ భాగ్ ., సంభాల్ లోని మసీదులు చరిత్ర ప్రసిద్ధి చెందాయి.

బాబరు తనయుడైన హుమాయూన్ తన జీవితకాలంలో ఎక్కువభాగం సంక్లిష్టమైన పరిస్థితులలో గడిపినప్పటికీ కొంత సమయాన్ని కట్టడాల నిర్మాణం పై కేంద్రీకరించాడుహుమాయూన్ నిర్మించిన వాటిలో . ఈ మ .పంజాబ్ లో హిస్సార్ జిల్లాలోని ఫతేబాద్ మసీదు చెప్పుకోదగినదిసీదు పై పర్షియన్ శైలిలో చలువరాళ్ళను తాపడం చేయడమైందిఢిల్లీలోని పురాణాఖిల్లా .షేర్ షా గొప్ప భవన నిర్మాత ., ససరామ్ లోని ఇతని సమాధి, జీలం నది ఒడ్డున నిర్మించిన రహూటస్ దుర్గం అతని నిర్మాణాలలో చెప్పుకోదగినవిఅక్బరు అక్బరు గొప్ప భవన .

ఇతడు తన పాలనా కాలంలో .నిర్మాతవాస్తు కళ పై అత్యంత ఆసక్తి కనబరిచాడు అన్ని .వాస్తు శాస్త్రరీతులను ఆకలింపు చేసుకొని అక్బర్, ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, లాహోర్, అలహాబాద్ లో గొప్ప భవనాలను నిర్మింపజేశాడు . వాస్తు కళలో సైతం తన పరమత సహనాన్ని వ్యక్తమయ్యేలా నిర్మాణాలు చేపట్టాడు హిందూ ముస్లిమ్ .వాస్తు శాస్త్రరీతులు అక్బర్ కాలంలో సంగమించాయిఆగ్రా ., ఫతేపూర్ సిక్రీ కోటలను హిందూ వాస్తు కళా రీతులలో అతడు నిర్మించాడు1565 .లో తన తండ్రి హుమాయూన్ సమాధి నిర్మాణం పూర్తయిందిదీనిలో ప్రధాన భవనానికి . ఈ భవన నిర్మాణం .చేరుకోవడానికి నాలుగు వైపులా నాలుగు గోపురాలు నిర్మించాడులో చలువరాళ్ళను ఉపయోగించాడు .

అక్బరు చేపట్టిన నిర్మాణాలలో ఫతేపూర్ సిక్రీ ప్రత్యేకంగా పేర్కొనదగినది సిక్రీ అక్బరు .వాస్తు కళా సృష్టికి నిదర్శనం1569 .లో సలీమ్ చిష్తి గౌరవార్థం నూతన నగరాన్ని నిర్మింప తల పెట్టి పునాది వేసిఆ తరవాత 12 సంవత్సరాల కాలంలో అనేక నిర్మాణాలను అందులో నిర్మించడం జరిగిందివాటిలో జామిమసీదు ., బులంద్ దర్వాజా ముఖ్యంగా పేర్కొనదగినవి దీని ఎత్తు .బులంద్ దర్వాజ భారతదేశంలో ఎత్తైన సింహద్వారం కలిగి ఉంది. దక్క .దీన్ని ప్రపంచంలోని ఎత్తైన సింహద్వారాలలో ఒకటిగా ఎంచడమైంది .అడుగులు 176నులో సాధించిన విజయానికి చిహ్నంగా టర్కిష్ .లో నిర్మించడమైంది1571 జామి మసీదును .లో అక్బరు దీన్ని నిర్మించాడు1602 సుల్తానా సౌధముదివాన్‌ఖాస్-ఇ-, మోతీ మసీద్, బీర్బల్ నివాసం, షేక్ సలీం చిష్తి సమాధి స్తంభ సింహాసనం లాంటివి ఎన్నో అక్బరు నిర్మాణాలలో మచ్చుతునకలుగా పేర్కొనవచ్చు.

ఫతేపూర్ సిక్రీలో నిర్మించిన పంచమహల్ చాలా అద్భుతమైందిఢిల్లీలో నిర్మించిన హుమాయూన్ . సమాధి, అక్బర్ సవతి తల్లి హాజీ బేగం ఆధ్వర్యంలో నిర్మించడమైందిర్మితమైన పర్షియన్ పద్ధతిలో ని . హుమాయూన్ సమాధి, తైమూర్, సమర్ఖండ్లోని బీబీఖాన్ సమాధులతో సమీప పోలికలున్నట్లు స్పష్టంగా కన్పిస్తుందిఆగ్రా ., లాహోర్‌లో నిర్మించిన కోటలను స్వయంగా అక్బర్ పర్యవేక్షణలో నిర్మించడమైందిఆగ్రా కోటలో . దీనికి మొత్తం రెండు .మైళ్ళు14 దీని చుట్టుకొలత .అడుగుల ఎత్తు 75 నిర్మించిన కోట గోడలు సుమారు అందులో ఒకటి ఢిల్లీగేట్ లేదా ఎలిఫెంట్ గేట్ .సింహద్వారాలున్నాయి, రెండోది అమర్ సింగ్ గేట్ గా ప్రాచుర్యం పొందాయి .ఈ రెండు సింహ ద్వారాల ఆవరణలో అక్బరు అనేక కట్టడాలను ఎరుపురంగు రాయితో నిర్మించాడు . ఆగ్రాకోటను .మహల్ అక్బరు నిర్మాణాలలో అతి ముఖ్యమైన నిర్మాణం ఆగ్రా కోటలోని జహంగీర్, గ్వాలియర్ కోట నమూనాలో నిర్మించడమైంది.

వాస్తు కళలో జహంగీర్ తన తండ్రి మాదిరి ప్రత్యేక శ్రద్ధ వహించలేదుదీనికి కారణం జహంగీర్ కి .వాస్తు కళ పై కంటే చిత్రలేఖనం పై ఆసక్తి ఎక్కువ కావడమేదౌలా సమాధిని -ఉద్- జ్ఞాపకార్థం ఇత మద్‌నూర్జహాన్ తన తండ్రి . రంగురంగు .దీనిని చలువరాళ్ళతో సర్వాంగ సుందరంగా నిర్మించడమైంది .నిర్మించిందిల్లో లభ్యమైన రాళ్ళను అతి నాజూకుగా, సుందరంగా దీనిలో అమర్చారు ఈ నిర్మాణం .మధ్యయుగ భారతదేశ వాస్తు శిల్పకళకు అద్దంపట్టేలా ఉందిఉద్దౌలా నిర్మాణ విషయంలో మొగలులు అనుసరించిన విధానాలు-దీపెర్సీ బ్రౌన్ ఇత్ మ ., వారు వాస్తు శిల్పకళకి ఇచ్చిన ప్రాధాన్యం వారికి వాస్తు, శిల్పకళపై ఉన్న మక్కువ ఎలాంటిదో తెలిపే తార్కాణాలుగా పేర్కొన్నాడుజహంగీర్ సమాధిని కూడా నూర్జహాన్ ., లాహోర్ సమీపంలో నిర్మించింది.

మొగలు వాస్తు శాస్త్ర వైదుష్యం షాజహాన్ కాలంలో మిన్నంటింది .వాస్తు కళని అభిమానించి ఆరాధించి, పోషించిన మొగలు సామ్రాజ్యాధినేతలలో షాజహాన్ ముఖ్యుడిగా పేర్కొనవచ్చుషాజహాన్ కాలం మొగలు .

ఇతడి పాలనా కాలాన్ని రోమన్ చక్రవర్తి అగస్టతో పోల్చడం .సామ్రాజ్య చరిత్రలో స్వర్ణయుగంగా పేర్కొనడమైంది రాజధానిగా ఉండటానికి ఆగ్రాకు అర్హతలేదని షాజహాన్ .ద్దుక, షాజహానాబాద్ అనే నూతన రాజధానిని నిర్మింపజేశాడుదీని నిర్మ .ాణం లో మొదలై1639, ఈయన కాలంలో .అదే నేటి పాత ఢిల్లీ .లో పూర్తయింది1648 నిర్మించిన ఎర్రకోట, అందులోని దివాన్ఆమ్-ఇ-, దివాన్ఖాస్ భవనాలు-ఇ-, జామిమసీదు, మోతీమసీదు, తాజ్ మహల్ చరిత్ర పుటల్లో ఆ చంద్రతారార్కంగా నిలిచిపోయే నిర్మాణాలు .'దివాన్ఖాస్-ఇ-' భవనం గోడల మీద షాజహాన్ ఈ విధంగా రాయించాడుభువి పై స్వర్గమంటూ ఉంటే అది ఇదే "., అది ఇదే, అది ఇదేషాజహాన్ "! మసీదు స్వచ్ఛతకి మోతీ .కాలంలో నిర్మించిన మసీదులను రెండు రకాలుగా నిర్మించడమైంది, నిరాడంబరతకి తార్కాణమైతే, జామిమసీదు మొగలు చక్రవర్తుల ఆడంబరానికి ప్రతీకగా పేర్కొనవచ్చుప్రార్ .థనకి వెళ్ళిన వారికి మోతీ మసీదు ఎంతో ప్రశాంతతనిచ్చేది.

జామి మసీదు నిర్మాణానికి ఆరు సంవత్సరాల కాలం పట్టింది20 .లక్షల రూపాయల ఖర్చయింది దీనిలో . భారతదేశంలోని మసీదులన్నిటిలో ఇది పెద్దదిగా .వేల మంది ఒకేసారి నమాజ్ చేసేందుకు వీలుండేది 50 .చెప్పవచ్చు

ఆగ్రా, లాహోరు కోటలలో మట్టితో నిర్మించిన ఫలకాలను తొలగించి వాటి స్థానంలో చలువరాతి ఫలకాలను అమర్చి నిర్మాణం చేశారుకర్మాగారం నుంచి నిర్మాణాలకు రాజపుటానాలోని మక్ రానా ప్రాంతంలోని చలువరాతి . అవసరమైన చలువరాళ్ళు నిరంతరం తరలించి, నిర్మాణంలో ఉపయోగించడమైంది షాజహాన్ పాలనా కాలం . వాస్తుకళకి స్వర్ణయుగం అని పేర్కొనే విషయంలో ఎంతమాత్రం సందేహం లేదుఅక్బర్ ., జహంగీర్ ఇరువురూ వాస్తుకళతోపాటు సాహిత్యం, చిత్రలేఖనం వంటి కళలకు ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా, వాటిని అభ్యసించాలనే అభిలాష కలిగిన వారి కోసం పాఠశాలలను సైతం వారు ఏర్పాటుచేసి, కళలను పోషించారు .వారి వారసుడైన షాజహాన్ అదే మార్గంలో కళాభ్యుదయం కోసం శ్రమించాడుఅన్ని కళల్లో కి షాజహాన్., వాస్తుకళకి అధిక ప్రాధాన్యం ఇచ్చాడు .

**తాజ్ మహల్ 19.3.2**

షాజహాన్ నిర్మాణాలన్నిటిలో తలమానికమైంది, ఆగ్రాలో యమునానది ఒడ్డున తన పట్టమహిషి ముంతాజ్ జ్ఞాపకార్థం నిర్మించడమైంది తాజ్ మహల్ నిర్మాణానికి ఆనాడే అనేక దేశాల నుంచి .వాస్తుకళ నిపుణులను రప్పించారు ఎంతో మంది .వాస్తు కళా నిపుణులతో, ఎన్నో కోణాల నుంచి ఆలోచనలు చేసిన తరవాత, మొదట తాజ్ మహల్ నమూనాను కొయ్యతో తయారుచేయించి, ఆ తరవాత నిర్మాణం చేపట్టారునిర్మాణ . తాజ్ మహల్ .రూపాయల జీతాన్ని ఇవ్వడమైంది 1000 పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టిన ఉస్తాద్ శాకి నెలకు 1531 .సంవత్సరాలు పట్టింది 22 నిర్మాణానికిలో ప్రారంభమై కోట్ల 3 ర్మాణానికిదీని ని .లో పూర్తయింది1565 .రూపాయల ధనం ఖర్చయిందిహిందూ, ముస్లిమ్ సంస్కృతుల మేళవింపులతో నిర్మితమైన తాజ్ మహల్ పాలరాతిలో విలసిల్లిన సుందర స్వప్నమని కళా విమర్శకుల ప్రశంసలందుకొందిప్రపంచంలోని అద్భుతాలలో . .త్రికులను ముంచెత్తుతుందితాజ్ మహల్ నేటికీ తన సౌందర్యంతో విదేశీ యా .ఒకటిగా దీనిని భావిస్తారు

షాజహాన్ కళాపిపాసకు మరో మచ్చుతునక మయూర సింహాసనందీని నిర్మాణానికి ఏడు సంవత్సరాలు . దీని తయారీకి బంగారం .పట్టింది, వజ్రాలను వాడడంవల్ల .కోట్ల రూపాయలను ఖర్చుచేయడం జరిగింది 19 సింహాసనంలో పొదిగిన కోహినూర్ వజ్రం, మొగల్ ఆస్థాన శోభను ద్విగుణీకృతం చేసిందిషాజహాన్ అనంతరం .

కళాభ్యుదయం కనుమరుగైంది తరవాత సింహాసనం అధిష్ఠించిన ఔరంగజేబు.వాస్తు కళపై ఆసక్తి కనబరచలేదు. అయినా ఔరంగాబాద్ లోని బీబీకా మక్బరా, మరికొన్ని మసీదులు ప్రాచుర్యం పొందాయిలో 1660 ఆ తరవాత . లో లాహోరులో1674 అనంతరం .బెనారస్ లో మరొక మసీదును కట్టించాడు ఢిల్లీలోని జామి మసీదును అనుసరిస్తూ ఒక మసీదును కూడా నిర్మించాడుఔరంగజేబు మరణానంతరం సింహాసనం అధిష్టించిన . దీంతో మొగలు .చక్రవర్తులెవ్వరు కళలపట్ల ఆసక్తి కనబరచలేదువాస్తు శాస్త్ర ఘనత తెరమరుగై పోయిందని చెప్పవచ్చు .

**చిత్రలేఖనం 19.4**

మొగలుల పాలనా కాలంలో వాస్తు కళకి ఎంతటి ప్రాముఖ్యం లభించిందో, చిత్రలేఖనానికి కూడా అంతే ప్రాధాన్యం లభించిందికొరాన్ చిత్రలేఖనాన్ని నిషేధించినప్పటికీ ఔరంగజేబు తప్ప మొగలు చక్రవర్తులందరూ . సరించిహిందూ చిత్రకారులు వారి మత సంస్కృతిని అను .చిత్రలేఖనంపట్ల ఆసక్తిని ప్రదర్శించడం జరిగింది వైష్ణవ సాహిత్యంలోని వ్యక్తుల జీవితాలను ఆధారం చేసుకొని చిత్రాలను చిత్రించారు .

మొగలు సామ్రాజ్యాధినేతల నేతృత్వంలో చిత్రలేఖనం ఊపందుకుంది .బాబరు ప్రకృతి ఆరాధకుడు . అందుకోసం తన ఆస్థానంలో చిత్రకారులను .ఈయన ప్రకృతిలోని రమణీయదృశ్యాలను ఆస్వాదించాడు బాబర్ తనయుడైన హుమాయూన్ కూడ .న్నాడునియమించుకొచిత్రలేఖనం పై మక్కువ ప్రదర్శించడమే కాకుండా, దాని అభ్యుదయం కోసం కృషిచేశాడు .అక్బర్ కాలంలో చిత్రలేఖనం ఇతోధికంగా అభివృద్ధి చెందింది. భారతదేశం .ఖ్వాజా అబ్దుస్ మద్ నేతృత్వంలో అక్బరు ఒక ప్రత్యేకమైన చిత్రలేఖనా విభాగాన్ని ఏర్పాటు చేశాడు నుంచే కాకుండా, ఇతర ప్రాంతాల నుంచి కూడా చిత్రకారులను రప్పించాడువారంతా విభిన్న జాతులకు ., మతాలకు, కులాలకు చెందిన వారైనప్పటికీ, అందరూ ఒకేరకమైన సామాజిక దృక్పథంతో చిత్రకళకి జీవం పోశారు . నంపట్ల ఆసక్తిని అబుల్ ఫజల్అక్బరుకు చిత్రలేఖ .దీనిసే భారత జాతీయ చిత్రలేఖన పాఠశాలగా పిలవడమైంది 'ఐన్అక-ఇ-్బరీ'లో ఉదహరించాడు .విశ్వవిఖ్యాతి గాంచిన ఎన్నో చిత్రాలను అక్బరు కాలంలో చిత్రించడమైంది . వారిలో అనేకమంది హిందూ .మంది చిత్రలేఖకులుండేవారు 17 అక్బరు కొలువులో, ముస్లిమ్ లు ఉన్నారు . ఖ్వాజా అబ్ద సమద .క శాఖను తెరిపించాడుఅంతేకాకుండా అక్బరు చిత్రలేఖనానికి ఒక ప్రత్యే్ దానికి అధికారి . .ఇకలమ్ లేదా మధురలేఖిని అనే బిరుదును ఇవ్వడమైంది-అబ్దస్ సమద్ కి షిరాన్ .ఇతడు పర్షియాదేశస్థుడు అందులో కూడా చిత్రానికి తగిన రీతిలో రంగులు .చిత్రానికి వెనుక నేపథ్యాన్ని గీయడంలో బసవన్ సుప్రసిద్ధుడు దశవంత్ నిమ్నకులానికి చెంది .యన దిట్టఅద్దటంలో ఈన వాడైనా బాల్యం నుంచే చిత్రాలు గీయడంలో సిద్ధహస్తుడుఅక్బర్ దృష్టిని ఆకర్షించిన దశవంత్ ను ., అబ్దుస్ సమద్ ఆధ్వర్యంలో శిక్షణ కోసం నియమించడమైందిలేఖన జహంగీర్ చిత్ర .తన తండ్రి మాదిరి జహంగీర్ కూడా చిత్రలేఖనానికి ప్రాధాన్యం ఇచ్చాడు . ఆరాధకుడే కాకుండా, మంచి విమర్శకుడు కూడాజహంగీర్ కాలంలో ఫరూక్ బేగ్ ., మహ్మద్ నాదిర్, మహ్మద్ మురాద్ గొప్ప చిత్రకారులుగా పేరుగాంచారుచిత్రాలను గీయడానికి ఎక్కువ భవన నిర్మాణాలు ., పుష్పాలు, జంతువులు, పక్షులు, ప్రకృతి అంశాలు ముఖ్యంగా చిత్రాలలో చోటు చేసుకొన్నాయిఅక్బరు కాలంలో ప్రారంభమైన . చిత్రకళ, జహంగీర్ కాలంలో ఇతోధికంగా అభివృద్ధి చెందిందిఅక్బర్ ., రాజపుత్ర స్త్రీకి జన్మించినవాడు కావడంవల్ల జహంగీర్‌కు చిత్రలేఖనం పై అభిలాష, నేర్పరితనం రెండూ అలవడ్డాయిజహంగీర్ ఆజ్ఞ మేరకు ఆస్థాన చిత్రకారులు . పక్షుల, పుష్పాల చిత్రాలను విశ్వవిఖ్యాతిగాంచేలా చిత్రించారు.

స్త్రీలు చాలా అరుదుగా చిత్రాలలో చోటుచేసుకొనేవారుసామాన్య మానవుల జీవితాలకు సంబంధించిన . అంశాల నుంచి చిత్రకారులు స్ఫూర్తిని పొంది, చిత్రాలను కడురమ్యంగా చిత్రించారుఅయితే ఆనాటి చిత్రకారులు . లను చిత్రించడంలోమానవులలో కలిగే మనోవికారా, తమ కుంచెలను ఉపయోగించడంలో తగిన సమర్థతను ప్రదర్శించలేదు .అయితే గీసిన చిత్రాలలో చిత్రకారుడి అభిరుచిని ప్రదర్శించడానికి తగిన స్వేచ్ఛ మాత్రం ఉండేది . పెర్సీ బ్రౌన్ మాటల ప్రకారం చిత్రకళ జహంగీర్ కాలంలో ఎంతదేదీప్యమానంగా వెలిగిందో అతడు పోవడంతో దాని షాజహాన్ చిత్రకళపై .తేజస్సు కూడా వెళ్ళిపోయింది కంటే వాస్తు కళపై ఎక్కువ మక్కువ ప్రదర్శించాడుదీని . అసఫ్ ఖాన్ వంటి ఎవరో కొద్దిమంది .కారణంగా చిత్రకళ ఇతడి పాలనా కాలంలో అభివృద్ధికి నోచుకోలేకపోయింది చిత్రకారుల చిత్రాలతో లాహోర్ లోని షాజహాన్ సౌధవాన్ని .మేటి చిత్రకారులను మాత్రమే ఆదరించారు దారాషి .అలంకరించడమైందికో కూడా చిత్రకళను అభిమానించిన మరో ముఖ్యుడుఅయితే చిత్రకళను . ప్రోత్సహించాలనే అభిలాష ఉన్నప్పటికీ, పరిస్థితులు అనుకూలించక విఫలమయ్యాడుమీరా హాషీం ., అనూప్, చిత్రామణి, షాజహాన్ కాలంలో ప్రఖ్యాతి గాంచిన చిత్రకారులుజేబు కాలంలో చిత్రకళకు తగిన ప్రాధాన్యం ఔరంగ . లభించలేదు.

**లేఖనం 19.4.1**

మొగలుల కాలంలో చిత్రలేఖన కళతోపాటు, దానికి అనుబంధంగా అలంకార లేఖన కళ కూడా (కాలిగ్రఫీ) కొరాన్ ను ఎన్నిసార్లు .ఇస్లామ్ లో లేఖనానికి ఎంతో ప్రాధాన్యం ఉంది.అభివృద్ధి చెందింది ఎంత చక్కగా రాస్తే అంత పుణ్యం లభిస్తుందని అల్లా అనుగ్రహం దొరుకుతుందని మహ్మదీయుల నమ్మకం.

**సంగీతం 19.5**

సాంప్రదాయ సంగీతానికి మొగలు సామ్రాట్ల ఆదరణ లభించిందిబాబరు సాంప్రదాయక సంగీతం పైన ఒక . 1535 .ఆయన కుమారుడైన హుమాయూన్ సంగీతాభిలాష కలవాడు .విశిష్ట గ్రంథాన్ని రాశాడని అంటారులో హుమాయూన్, మాండును ఆక్రమించినప్పుడు బంధీలలో బచ్చూ అనే సంగీత విద్వాంసుడిని గుర్తించాడుఆ . అతడి .అక్బరు సంగీత పక్షపాతి .తరవాత అతడిని తన కొలువులో సంగీత విద్వాంసుడిగా నియమించుకున్నాడు కొలువులో హిందువులు, ఇరానీలు, తురానీలు, కాశ్మీరీలకు చెందిన స్త్రీ పురుష సంగీత కోవిదులుండేవారుఅబుల్ . ఫజల్, అక్బరుకు సంగీత పరిజ్ఞానం అమితమని, నఖర్ వాయిద్యంపైన తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించేవాడని పేర్కొన్నాడు-ఇ-హిందూ సాంప్రదాయ సంగీతంలో కూడా అక్బరు ప్రవేశాన్ని పొందాడని అబుల్ ఫజల్ తన ఐన్ . తాన్ సేన్ .అక్బరీలో తెలిపాడు, అక్బర్ కాలంలోని గాయక శిఖామణిచిన్నతనం నుంచే తాన్ సేన్ తన ప్రతిభ . చాటుకున్నాడు .

అక్బర్ దృష్టిని ఆకర్షించడంతో అక్బర్ తాన్ సేన్ ని అబుల్ .లో ఆగ్రాకు రప్పించాడు1563ఫజల్ తన గ్రంథంలో తాన్ సేన్ ని ఉద్దేశించి అక్బర్ చెప్పిన మాటలను ఉదహరించాడుగత వెయ్యి సంవత్సరాలలో ఇలాంటి . గాయకుడు పుట్టలేదని పేర్కొంటూ మహత్తరమైన, సంగీత కోవిదుల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని ప్రశంసించాడుమొత్తం మీద అక్బర్ కాలంలో సంగీతం !తాన్ సేన్ మేఘ మల్హార్ లో గానం చేస్తే వర్షాలు కురిసేవట అనేక కొత్త పుంతలు తొక్కి, నూతన మేళవింపులతో అలరారింది.

తన తండ్రి మాదిరి జహంగీర్ సంగీతం అంటే చెవికోసుకునేవాడుతన ఆస్థానంల .ో పెద్దసంఖ్యలో సంగీత కోవిదులను నియమించాడుమహ్మద్ .జహంగీర్ కొలువులో ఎక్కువ హిందీ సంగీత విద్వాంసులు ఉండేవారు . సలిహ్ సోదరులు, జగన్నాథ్, జనార్ధన్ భలు గొప్ప సంగీత విద్వాంసులుగా పేరుగాంచారు.

షాజహాన్ కూడా సంగీత ప్రియుడేఖాస్ భవనమందు ప్రతినిత్యం సంగీత వి-ఇ-దివాన్ .భావరి కార్యక్రమాలు జరిగేవిరామ్ దాస్ ., మహాపాత్ర వంటి గొప్ప సంగీత విద్వాంసులను షాజహాన్ పోషించాడుఒకసారి . జగన్నాథ్ అనే సంగీత విద్వాంసుడి సంగీతానికి ముగ్ధుడైన షాజహాన్ బంగారంతో తులాభారం వేయించి అతడిని .వించాడుగౌర

ఔరంగజేబు కూడా తన పాలనా కాలంలోని మొదట పది సంవత్సరాలు సంగీతాన్ని ఆస్వాదించాడుతన . తరవాత అతడు క్రమంగా సంగీతానికి దూరమై మొగలు దర్బార్ నుంచి .కొలువులో గాయకులను పోషించాడు .సంగీత విద్వాంసులను బహిష్కరించాడు

**శిల్పం 19.6**

ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో శిల్పకళను ఆదరించడమైందిఅయితే ఇస్లాం మతంలో విగ్రహాలకు . అందువల్ల మొగల్ పాలకులైన బాబర్ .తావులేదు, హుమాయూన్లు శిల్పకళను ఆదరించలేదుకానీ లౌకిక వాది . షాజహాన్ శిల్పకళను ఆదరించి పోషించాడనే .అయిన అక్బర్ కాలం నుంచి శిల్పకళకు ప్రోత్సాహం లభించింది మత ఛాందసంతో ఔరంగజేబు .దాఖలాలులేవుశిల్పకళకు ఎలాంటి ఆదరణ ఇవ్వలేదుకడపటి మొగలుల . .కాలంలో శిల్పకళకు ఎలాంటి ప్రోత్సాహం లభించలేదు

**19.7.సారాంశం**

రాజ్యం బలంగా ఉన్నంతకాలం ఈ .మొగలుల పాలనా కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది తదేశాభివృద్ధికిమొగల్ పాదుషాలు సాంస్కృతికంగా భార .అభివృద్ధి కొనసాగింది కృషిచేయడం జరిగిందిఅందువల్ల . మొగల్ పాలనా కాలం భారతదేశ చరిత్రలో కేవలం రాజకీయంగానే కాకుండా, సాంస్కృతికంగా కూడా గుర్తింపదగిన స్థానాన్ని కలిగి ఉంది.

**19.8.ప్రశ్నలు**

.1సాహిత్యానికి మొగలులు చేసిన సేవలను వివరించండి.

.2మొగలుల కాలంలో జరిగిన సాంస్కృతిక వికాసమును అంచనా వేయండి.

.3వస్తు కళకి మొగలులు చేసిన సేవలను వివరించండి.

**19.9. ఉపయుక్త గ్రంథాలు:**


1. Alam, Muzffar and Subrahmanyam, Sanjay (Ed): The Mughal State
2. Ali, M. Athar : The Mughal Nobility under Aurangzeb
3. Chaudhuri,K.N: Trade and Civilization in the Indian Ocean: An Economic History from the Rise of Islam to 1750
4. Gordon, Stewart: The Marathas, 1600 – 1818
5. Habib, Irfan: Agrarian System of Mughal India, 1526 –1707
6. Kulke, Herman: The State in India (AD. 1000-1700)
7. Majumdar, R.C.,et al (Ed): History and Culture of Indian People
8. Moosvi, Shireen: Economy of the Mughal Empire: A Statistical Study
9. Moreland, W.H.: From Akbar to Aurangzeb: A study if Indian Economic History
10. Mukhia, Harbans: Historians and historiography During the Reign of Akbar Delhi
11. Naqvi, H.K.: Urbanization and Urban Centres Under the Great Mughals
12. Sardesai, G.S.: New History of Maratha People
13. Satish Chandra: Historiography, Religion and State in Medieval India


డా॥వెంకటేశ్వరరెడ్డి .డి.

పాఠము –20

# భక్తి-సూఫీ ఉద్యమాలు

20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 భక్తి ఉద్యమ కారణాలు

20.3 భక్తి ఉద్యమ లక్షణాలు

20.4 భక్తి ఉద్యమ కారులు

20.4.1 రామానుజాచార్యుడు

20.4.2 నింబార్కుడు

20.4.3 మధ్వాచార్యుడు

20.4.4 వల్లభాచార్యుడు

20.4.5 నామదేవుడు

20.4.6 చైతన్యుడు

20.4.7 రామానందుడు

20.4.8 కబీర్

20.4.9 గురునానక్

20. 5 భక్తి ఉద్యమ ప్రాముఖ్యత

20.6 సంగ్రహంగా

20.7 పరీక్షనమూనా ప్రశ్నలు

20.8 ఉపయుక్త గ్రంథాలు

**20.0 లక్ష్యాలు:**

ఈ పాఠ్యాంశాన్ని చదవడం వలన, మీరు క్రింది విషయాలను తెలుసుకోగలగాలి.

1. మధ్యయుగ భక్తి ఉద్యమ కారణాలు, లక్షణాలు.

2. మధ్యయుగ ఉద్యమకారులు బోధనలు.

3. భక్తి ఉద్యమము యొక్క ప్రాముఖ్యత

4. సమకాలీన సమాజం పై బోధనల ప్రభావం

**20.1. పరిచయం:**

చాలా కాలం క్రితం, భగవంతునిపై ప్రేమ మరియు భక్తిని చూపుతూ ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడానికి ప్రయత్నం జరిగింది. మనుషుల యెడల ప్రేమ మరియు దేవుని పట్ల అచంచలమైన విశ్వాసం కలిగి వుండటమే భక్తి వుద్యమానికి పునాది భక్తి ఉద్యమానికి భగవద్గీత భాగవత పురాణములు, మహ్మదీయ మతం ముఖ్య ఆధారములుగా చెప్పవచ్చును. రామానుజాచార్యుడు, నింబార్కర్, మధ్వాచార్యుడు, రామానందుడు, వల్లభాచార్యుడు. చైతన్యుడు, నామదేవుడు, కబీర్, గురునానక్ లు భక్తి మార్గం ద్వారానే భగవంతుని చేరగలము అని ప్రభోదించారు. ఈ వుద్యమం ప్రజలను యేకాతాటి మీదకు తీసుకురావటానికి మరియు సమాజ

పునరుద్ధరణకు ఎంతగానో వుపయోగపడింది. సమాజం చైతన్యవంతం అవటానికి భక్తి మరియు సూఫీ వుద్యమాలు తోడ్పడినాయి. వీరి బోధనలు సులువుగా, ఆచరించడానికి ప్రయాస లేక పోవడం చేత అన్ని వర్గాల వారు భక్తిఉద్యమం వలన నైతికతను పెంపొందించుకొనుటకు ప్రయత్నం చేసారు.

**20.2 భక్తి ఉద్యమ కారణాలు**

మధ్య కాలంలో అనేక మంది భక్తి పూరిత సన్యాసులు సారూప్య లక్షణాలు కలిగి వుండేవారు. భక్తి వుద్యమానికి దారితీసిన పరిస్తితులు ప్రదానంగా ఇస్లామ్ మతం నుండి ప్రమాదం హిందూమతంలో మూడాచారాలు ఆడంబరమైన దూప దీప నైవేద్యాలు ఎక్కువై దాని పూర్వ ప్రాభవాన్ని కోల్పోయింది. ఆనాటి భారత రాజకీయాలలో ఇస్లాం మత ప్రభావం వల్ల హిందూ మత వునికికి ప్రమాదమేర్పడింది ముస్లింలు వారి అదికార ప్రభల్యంతో అనేక రకాలైన ప్రలోభాలతో హిందువులను ఇస్లాం మతంలోనికి మార్చారు ఇట్టి విషమ పరిస్తితులలో సంస్కర్తలు అకుఠితదీక్షతో తమకు తాము వుద్యమానికి అంకితమై హిందూ మత పునరుద్దరణకు పూనుకున్నారు. హిందూ సమాజం యందలి లోపాలను సరిదిద్ది నిర్జీవమైపోతున్న హిందూ మతంను ముస్లింల భారి నుండి సంరక్షించి దాని పూర్వపు వైభవమును తీసుకురావడమే భక్తి వుద్యమ లక్ష్యం.

**20.3. భక్తి ఉద్యమ ప్రధాన అంశాలు**

క్రీ.శ. 11వ శతాబ్దం నుండి 14 వ శతాబ్దం వరకు కొనసాగిన భక్తిఉద్యమం కొన్ని ప్రత్యేక లక్షణాలను సంతరించుకొన్నది. ఈ లక్షణాలు ప్రతి భక్తిఉద్యమకారుని ప్రబోధనలలో స్పష్టంగా గోచరిస్తాయి

1. బహు దేవతారాధనను ఖండించారు. యెకేశ్వరోపాసనను విశ్వసించారు.

2.భక్తి ఉద్యమ మతగురువులు అందరూ విగ్రహారాధనను, తీర్థయాత్రలను, మత కర్మకాండలను, ఆడంబరాలను ఖండించారు.

3. ప్రజలను చైతన్యం చేయడానికి వుద్యకారులు వారి వారి ప్రాంతీయ భాషల్లో ప్రచారం చేసారు

4. సమాజంలోని హిందూ, ముస్లింల ఐక్యత కోసం కృషి చేయడం భక్తి ఉద్యమం యొక్క ముఖ్య లక్షణం

5. మానవులందరూ సమానమే అని చాటి, సమాజంలోని అంతరాలను, తరతమ భేదాలను తొలగించారు.

6. మోక్ష సాధనం భక్తి మార్గమే అని ప్రజలను చైతన్యపరచారు.

**20.4 భక్తి ఉద్యమకారులు - భావనలు**

భక్తి ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ప్రచారం చేసిన మత గురువులను, తత్వవేత్తలను, సిద్ధాంతకర్తలను “భక్తి ఉద్యమకారులు” అని పేర్కొన్నారు. వెబర్, గ్రియర్సన్ వంటి పండితులు భక్తిని కైవల్యానికి మార్గమనీ, భారతీయులు ఏకేశ్వరోపాసన అనగా 'దేవుడు ఒక్కడే' అనే భావనను క్రైస్తవ మతం నుంచి గ్రహించారని భావించారు. కానీ ఈ భావన సరైనది కాదు. రామానందుడు, శంకరుడు మొదలగు వారు ఏ కేశ్వరోపాసన భావన ఇస్లాం ప్రభావం వలన వచ్చిందని భావించారు. ఈ భావన కూడా సరైనదికాదు. ఎందుకంటే భారతదేశంలో క్రీ.పూ.6 వ శతాబ్ధం నాటికి ముందే వచ్చిన భాగవత మతం, తైత్తిరేయ ఆరణ్యకంలలో నారాయణ, విష్ణు అనే భావనను ప్రతిపాదించడం జరిగింది. ప్రజలు తమ జీవితలను జీవించగలిగే నాలుగు విభిన్న మార్గాలలో, చాలా మంది ప్రజలు భక్తి అనే దానిని అనుసరించాలని ఎంచుకుంటారు.

రాముడు, కృష్ణుడు, శివుడు, అల్లా పేరేదైనా దివ్యత్వం, దైవం, దైవతత్వం ఒక్కటే. ఉపనిషద్వేదాంత సంప్రదాయానికి ఒక కర్మపరమైన గమ్యం భక్తి. దీనినే రామానుజాచార్యులు దక్షిణాదినీ, రామానందుడు ఉత్తరాదిన

స్వీకరించి ప్రచారం చేసారు. "దేహమే దేవాలయం, జీవుడే సనాతనుడు" అనే నమ్మకం ప్రబలి భక్తి అనేది రాళ్ళతో చేసిన గుడిలో కాకుండా మీ స్వంత శరీరంలోనే మీ ఇష్టమైన దేవుడిని వూహించుకోవడం ద్వారా మీకు దగ్గరగా వుండేలా చేసేదే భక్తి మార్గం. గురు శిష్య పరంపరగా కొనసాగిన భక్తి భావన సంవాదాలుగా, కీర్తనలుగా, కథనాలుగా, మూలతత్వాన్ని ప్రతిపాదించింది. కొంతమంది భక్తులు తమ నియమాల ద్వారా, స్వీయ కఠోర నియమాల ద్వారా, తమ జీవితాన్ని నియంత్రణలోకి తెచ్చుకొని, తమ ఇష్టదైవానికే కైంకర్యం చేసారు. వీరి స్ఫూర్తితో భక్తి భావనలు నలు దిశలా విస్తరించింది.

రామానుజాచార్యులు శూద్రులతో సహా అందరికీ వైష్ణవ దీక్ష ఇవ్వడం ద్వారా సగుణాత్మకుడైన భగవంతుడికి, భక్తుడికి భక్తి భావనే అనుసంధానంగా పేర్కొన్నారు. క్రీ.శ 12వ శతాబ్దానికి చెందిన నింబార్కుడు కృష్ణపారమ్యతను, కృష్ణభక్తిని ప్రతిపాదించాడు. క్రీ.శ 14వ శతాబ్దానికి చెందిన రామానందుడి నుంచి భక్తి ఉద్యమం కబీరు, నానక్, వల్లభాచార్యుడు, చైతన్యుడు, నామదేవుడు, వంటివారి కృషి ద్వారా విస్తరించింది. అలహాబాదుకు చెందిన రామానందుడు సీతారాముల భక్తిని హిందీ భాషలో, స్త్రీ పురుష కుల విచక్షణ లేకుండా బోధించాడు. రామానందుడికి గల 12 మంది గొప్ప శిష్యులలో అన్ని కులాలకు చెందిన ప్రముఖ భక్తి ప్రబోధకులు గలరు. ఉదాహరణకు మంగలివాడైన సైన్ దాస్,మాదిగ కులానికి చెందిన రైదాస్, నేత పనివారల కులానికి చెందిన కబీరు ప్రముఖులు.

**20.4.1 రామానుజాచార్యుడు**

రామానుజాచార్యులులను వైష్ణవులు రామానుజాచార్య మధ్యయుగంలో భక్తి మార్గాన్ని ప్రచారం చేసిన మొదటి సంస్కర్త, వేదాంతి మరియు మతగురువు. ఇతను క్రీ.శ.1017 సంవత్సరము లో తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణ సమీపాన గల శ్రీ పెరంబుదూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం తిరుమల ఆలయంలో నిర్వహిస్తున్న వైఖానస, ఆగమ పూజా విధానాలు రామానుజాచార్యులు రూపొందించినవే. రామానుజుడు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి విగ్రహాన్ని క్రీ.శ 1130 ఫిబ్రవరి 24 వ తేదీన ప్రతిష్టించినట్లు మనకు ఆధారాలు గలవు భగవంతుని నిర్గుణ రూపంలో కాకుండా, సగుణ రూపంలో పూజించడాన్ని ప్రోత్సహించాడు. భక్తి ఒక్కడే మోక్షానికి మార్గమని, ఏ కులం వారైనా మోక్షానికి అర్హులేనని రామానుజుడు బోధించాడు. నిప్పు నుండి నిప్పు రవ్వలు ఎలా వుద్భవించునో అలాగే పరమాత్మ నుండి ఆత్మ జనించును. ఇతని బోధనలు విశిష్టాద్వైత సిద్ధాంతంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి.

**20.4.2 నింబార్కుడు**

రామానుజాచార్యుల సమకాలీనుడైన నింబార్కుడు కూడా భక్తి మార్గాన్ని ప్రచారం చేసాడు ఇతని బోధనలు " ద్వైతాద్వైత" సిద్ధాంతంగా ప్రచారం పొందాయి. ఇతడు దక్షిణ భారతదేశం నుండి ఉత్తర భారత దేశం కు వెళ్ళి అక్కడ తన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాడు. నింబార్కుడు కృష్ణ భగవానుడి పరమ భక్తుడు. కృష్ణ భగవానుని పాద పద్మములను చేరుకోవడానికి సులువైన మార్గం భక్తి మార్గమేనని నింబార్కుడు బోధించాడు మానవులు కుల మత వర్గ విచక్షణ లేకుండా మోక్షానికి వెళ్లవచ్చు అని బోధించాడు.

**20.4.3 మధ్వాచార్యుడు**

మధ్వాచార్యుడి అసలుపేరు వాసుదేవుడు. ఆనందతీర్థుడు అనేపేరు కూడా కలదు. మధ్యయుగానికి చెందిన (క్రీ.శ. 1198 1275) మధ్వాచార్యుడు దక్షిణ కనరా జిల్లా లోని ఉడిపిలో జన్మించాడు భక్తిద్వారా జ్ఞానాన్ని

సాధించిన వారికి మోక్షప్రాప్తి కలుగుతుందని జీవాత్మ పరమాత్ముడు వేరని భోదించాడు. ఇతడు ద్వైత సిద్ధాంత భావనను ప్రకటించాడు. ఋగ్వేదంలోని తొలి భాగాలకు, దశోపనిషత్తులు భగవద్గీతకు భాష్యాలు లాంటి 35 గ్రంథాలను రచించాడు.

**20.4.4 వల్లభాచార్యుడు**

వల్లభాచార్యుడు వారణాశిలో క్రీ.శ.1479 లో ఒక తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతని తండ్రి లక్ష్మణ భట్టు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడు అయినప్పటికీ మీరు వారణాశి (కాశీ) లో స్థిరపడ్డారు వల్లభాచార్యుడు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. బాల్యంలోనే వేద వేదాంగాలను అభ్యసించి వేదాధ్యయనంలో ప్రవీణ్యత చెందాడు దక్షిణ భారత దేశంలోని శ్రీకృష్ణదేవరాయుల ఆస్థానంను సందర్శించి శైవ ప్రతిపాదనలను ఖండించాడు. ఇతను శుద్ధాద్వైతం అనే సిద్ధాంత భావనను ప్రచారం గావించాడు ఆత్మ పరమాత్మల భేదాన్ని అంగీకరించాడు. గృహాన్ని వదిలి పెట్ట లేకపోతే మానవుడు తనకు తానుగా భగవంతుని సేవకు అంకితం కావాలని తెలియజేసినాడు. శ్రీ కృష్ణ భక్తి తత్వాన్ని బహుళవ్యాప్తిలోకి తెచ్చారు శ్రీకృష్ణుని ఆరాధించే వారికి మోక్షం సులభసాధ్యం అని ప్రబోధించాడు.

వల్లభాచార్యుడు రచించిన మత గ్రంథాల్లో 'సంబోధిని', 'సిద్ధాంత రహస్యం' అనేవి బహుళ వ్యాప్తి లోనికి వచ్చాయి. వల్లభాచార్యుడు పరమపదించిన తర్వాత ఇతని భార్య మహాలక్ష్మి, కుమారుడైన విఠలనాథుడు కృష్ణ భక్తి తత్వాన్ని విశేషంగా ప్రచారం చేసారు. మొఘల్ చక్రవర్తి అయిన అక్బర్ విఠలనాథునికి రాజస్థాన్ లోని జైత్పూర్ గోక్లా జాగీరులిచ్చి గౌరవించాడు. వల్లభాచార్యుని కృష్ణ భక్తి తత్వం ఉత్తర భారతదేశమంతా, ప్రత్యేకించి గుజరాత్ లో విశేషంగా వ్యాప్తి చెందింది

**20.4.5 నామదేవుడు**

నామదేవుడు మహారాష్ట్ర కు చెంది భక్తి ఉద్యమ కారుడు. ఇతను క్రీ.శ 1426 లో జన్మించాడు. మహారాష్ట్రలో భక్తిఉద్యమాన్ని ప్రచారం చేసిన మతగురువులలో ఇతను మొదటివాడు. వర్ణవ్యవస్థ, విగ్రహారాధనను, మతాచారాలను, కర్మ కాండలను మరియు ఆడంబర పూజ విధానమును ఖండించాడు. ఇతని భావాలను సామాన్య ప్రజల హృదయాలకు హత్తుకునేటట్లు సులభ శైలిలో పద్యాల రూపంలో వ్యక్తంచేసాడు. దేవుని దృష్టిలో హిందూ, ముస్లిం బ్రాహ్మణ, చండాలురు అంతా సమానమే అని పేర్కొన్నాడు.

**20.4.6 చైతన్యుడు**

వల్లభాచార్యుని సమకాలీనుడు చైతన్యుడు. ఇతను బెంగాల్ దేశపు ప్రసిద్ది చెందిన వైష్ణవ మత సంస్కర్త పశ్చిమ బెంగాల్లోని 'నాడియాలో' క్రీ.శ.1485 వ సంవత్సరమున జన్మించాడు. ఈశ్వరి అనే గురువు వద్ద కృష్ణమంత్రాన్ని గ్రహించి, తన 25 వ ఏట సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, దేశంలోని అనేక ప్రాంతాల్లో పర్యటించాడు పరమాత్ముడైన కృష్ణ భగవానుని చేరుకోవడానికి భక్తి మార్గం తప్ప ఇంకొక మార్గం లేదని చైతన్యుడు ప్రకటించారు. సంకీర్తనల ద్వారా, భక్తి గేయాల ద్వారా, కృష్ణ భక్తిని ప్రచారం చేసాడు. కులవ్యవస్థను విమర్శిస్తూ, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రభోధించాడు. కర్మకాండలను కూడా చైతన్యుడు తీవ్రంగా విమర్శించాడు. విశ్వాన్నంతటిని నడిపిస్తున్న సూత్రం ప్రేమ అని చైతన్యుడు విశ్వసించాడు. ఆ విశ్వాసమే అతని బోధనలకు శక్తి నిచ్చింది. కుల తారతమ్యాలను పాటించకుండా, అంటరాని వారితో సహా ప్రజలందరికీ కృష్ణభక్తిని బోధించాలని చైతన్యుడు తన శిష్యులకు ఉపదేశించాడు. స్మరణ, మనన, సంకీర్తనలు విగ్రహారాధన కంటే గొప్పవి అని మనస్పూర్తిగా నమ్మాడు.

జయదేవుడు, చండీదాసు రచించిన భక్తి గేయాలు రాధాకృష్ణుల ప్రేమతత్వాన్ని చక్కగా వివరిస్తూ విరివిగా ప్రచారం చేసాడు.

**20.4.7 రామానందుడు**

భక్తి ఉద్యమకారుల్లో అగ్రగణ్యుడు రామానందుడు ఉత్తర భారత దేశంలో భక్తి ఉద్యమాన్ని విశేష వ్యాప్తిలోకి తెచ్చాడు. ఆర్.జి. భండార్కర్ అనే చరిత్ర కారుని మాటల్లో రామానందుడు క్రీశ 1299-1300 ప్రాంతంలో జన్మించి, క్రీ.శ 1411 వరకు జీవించాడని పేర్కొన్నాడు. ఇతని జీవిత కాలాన్ని గురించి చాలా వివాదముంది. అలహాబాదు (ప్రయాగ) రామానందుని జన్మస్థానం. రామానందుడు కుల, మత భేదాలు మానవుల సృష్టి అని అవి తాత్కాలికమని, వాటిని త్యజించనిదే సమాజ ప్రగతి సాధ్యపడదని బోధించాడు. సమాజంలో సమతా భావ వ్యాప్తికి గొప్ప కృషి చేసాడు. అన్ని కులాలకు చెందిన వారు రామానందుని శిష్యులుగా ఉండేవారు. స్త్రీలకు పురుషులతో సమానంగా స్థానాన్ని కల్పించి, విప్లవాత్మక సంస్కరణలను చేసాడు. రామానందుని శిష్యుల్లో అందరి కంటే గొప్పవాడు కబీర్.

**బోధనలు:**

1.భగవంతుడు ఒక్కడే.

2.వర్ణ వ్యవస్థను ఖండించి, మానవులంతా ఒకే పెద్ద కుటుంబానికి చెందిన సభ్యులు అని పేర్కొన్నాడు.

3.ప్రేమ, భక్తితో శ్రీ రాముల వారిని పుజించవలె.

**20.4.8 కబీర్**

రామానందుని శిష్యులలో ప్రముఖుడు, మధ్య యుగానికి చెందిన మత సంస్కర్తలలో అందరికంటే గొప్పవాడు కబీర్. కబీర్ పుట్టుకకు సంబంధించిన ఒక కథ బాగా ప్రచారంలో వున్నది. ఆ కథ ప్రకారం బెనారస్ కు చెందిన ఒక బ్రాహ్మణ విధవరాలు కు క్రీ.శ 1398 కబీర్ జన్మించాడు. సంఘ బహిష్కరణ నుండి తప్పించు కోవడానికి ఆమె తన శిశువును చెఱువులో వదిలి వేసిందని, ఆశిశువును “నీరు”, “నీమ" అనే నేత పని చేసే దంపతులు చేరదిసి పెంచుకొన్నారు. ఆ బాలునికి కబీర్ అని నామకరణం చేసారు. యుక్త వయస్సుకు వచ్చిన కబీర్ కు “లోయ్” అనే మహిళతో వివాహం అయింది. వివాహం తరువాత కబీర్ సంసారిక జీవితంలో సంతృప్తి చెందక అతని ఆలోచనలలో విప్లవాన్ని తెచ్చుకొన్నాడు.

ఆనాటి సాంఘిక, మత దురాచారాలను, మూఢాచారాలను, సమకాలీన నీతి బాహ్యమైన కార్యాలను తీవ్రంగా ఖండించాడు. భక్తి లేని మతం, అది మతం కాదని విశ్వసించాడు. భగవంతుని గురించి హృదయంలో చింతించవలెను, కానీ భాహిర్గతంగా కాదు అని తెలిపాడు.

మతం పేరుతో జరుగుతున్న అన్యాయాలను, హింసను అతడు ఖండించాడు. కబీర్ ముస్లీం మతానికి చెందిన వాడైనా తన గురువు రామానందుని నుండి అహింస, నైతిక విలువలు, భక్తి ప్రపత్తిని గ్రహించాడు. అలాగే సూఫీ సన్యాసుల మార్మిక భావాలను అర్థం చేసుకొన్నాడు. సొంత సాధన, ధ్యానం ద్వారా ఏర్పరుచుకొన్న ఆధ్యాత్మిక భావాలే కాక, ఇతరుల నుండి విన్న వాటిని కూడా కలుపుకొని సామాన్య ప్రజలకు అర్థం అయ్యే భాషలో తన బోధనలను కొనసాగించాడు.

కబీర్ బోధనలను 'రమణీస్' 'సబీస్' 'సబద్' లుగా విభజించి, వీటిని మొత్తాన్ని కలిపి “బిజక్" అనిఅంటారు.

కబీర్ బోధనలు ఆనాటి హిందూ మహమ్మదీయ భావ సమైక్యతను ప్రతిబింబిస్తాయి. "హిందువులు మహమ్మదీయులు ఒకే మట్టితో తయారైన కుండలు" అని కబీర్ వ్యాఖ్యానించాడు. విశ్వమానవ సౌభాతృత్వాన్ని బోధించే మతాన్ని కబీర్ బోధించాడు. రామ్, రహీమ్, అల్లా, ఖుదా, హరి, గోవింద్ అనే అనేక పేర్లతో పిలువబడుతున్నప్పటికీ దేవుడొక్కడే అని కబీర్ ప్రచారం చేసాడు. కబీర్ శిష్యులను 'కబీర్ పంథి' అని అంటారు.

కె. ఎస్. లాల్ అనే పండితుని అభిప్రాయంలో, కబీర్ "హిందూ మహమ్మదీయులందరూ భగవంతునికి ఒక్కటే, సమానమే", అనే సిద్ధాంతాన్ని నిస్సంశయంగా పదే పదే ప్రకటించిన బహుశా మొట్టమొదటి సంస్కర్త

**20.4.9 గురునానక్**

సిక్కు మత స్థాపకుడైన నానక్, కబీర్ వలె, గొప్ప సాంఘిక మత సంస్కర్త. (క్రీ.శ. 1469 వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ప్రస్తుత పాకిస్థానులోని లాహోరుకు సమీపంలోని తల్వండి( ప్రస్తుతం దీనిని నాన్ కానా సాహెబ్ అని అంటారు) లో జన్మించాడు.

ఆధ్యాత్మిక చింతన వలన చేస్తున్న ఉద్యోగాన్ని, సంసార కుటుంబాన్ని, వదిలి సన్యాసంను స్వీకరించాడు. పంజాబ్ లోని కర్తార్ పూర్ లో స్థిర నివాసమేర్పరుచుకొని అక్కడ తన భావాలను తన అనుచరులకు బోధించాడు.భారత ఉప ఖండంలోని అనేక ప్రాంతాలను సందర్శించి తన బోధనలతో హిందూ- మహమ్మదీయ సమైక్యతను పెంపొందించి, వీరి మధ్య గల విభేదాలను తగ్గించడానికి ప్రయత్నం చేసాడు. పేద ప్రజల కొరకు ఆశ్రమాలను ఏర్పాటు చేసి, పేదవారికి ఆహారాన్ని సమకూర్చారు. గురునానక్ బోధనలను 'ఆదిగ్రంథ్' గా సంకలనం చేసారు. కబీర్ వలె నానక్ కూడా కర్మకాండలను, తీర్థయాత్రలను, విగ్రహారాధనను ఖండించి, పరమాత్ముడిని చేరుకోవడానికి, భక్తి, ప్రేమ యే ఉపయోగపడుతాయని వక్కాణించాడు. నానక్ బోధనల ఆధారంగా ఆవిష్కరించిన మతాన్ని సిక్కు మతం అని అంటారు. నానక్ 'ఖల్సా వ్యవస్థ' ను స్థాపించి చాలా మంది వెనుకబడిన వర్గాలను సిక్కు మతంలో చేరమని ప్రభోదించాడు ఖల్సాలు అనగా పవిత్రమైన అని అర్థం. "ఆది గ్రంథ్" సిక్కుల పవిత్ర గ్రంథంగా ప్రకటించబడింది. పంజాబీభాషలో సిక్ అనగా శిష్యుడు అని అర్థం.

**20.5 భక్తి ఉద్యమ ప్రాముఖ్యత - ఫలితాలు**

భక్తి సిద్ధాంతాన్ని ప్రబోధించిన ఉద్యమకారులు అందరూ తమ భావాలను, బోధనలను ప్రజల భాషల్లో ప్రచారం చేసారు. దీనివలన స్థానిక భాషలు అభివృద్ధి చెందాయి హిందీ, మరాఠా, బెంగాలీ, ఒరియా, తెలుగు, కన్నడ మొదలగు భాషలలో అనేక భక్తి గీతాలు, రచనలు, భక్తి సాహిత్యం ప్రాచుర్యంలోకి వచ్చాయి. రామాయణ, భాగవతాది రచనలు అనేక భాషలలోకి తర్జుమా చేయబడ్డాయి

భక్తి ఉద్యమము విచక్షణను, మూఢ నమ్మకాలను ఖండించి మహమ్మదీయ పాలకుల విధానాల పట్ల మౌనమైన నిరసనను తెల్పింది. భక్తి ఉద్యమం వలన హిందూమత విధానాలు సంస్కరించడం, హిందూ మహమ్మదీయుల మధ్య సఖ్యతతో కూడిన సభ్యత పొందడం జరిగాయి.

స్వార్థ చింతనతో కూడిన పౌరోహితుల జోక్యం ఉన్న కులాలకు చెందినవారు, తక్కువ కులాలకు చెందిన వారు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రజలందురూ భగవంతున్ని ఆరాధించి మోక్షం పొందడానికి భక్తి ఉద్యమం ఉపయోగపడింది.

మత రంగంలో కంటే సాంఘిక రంగంలో ఆనాటి సంస్కర్తలు గొప్ప పరిణామాలను కొంతవరకు సాధించగలిగారు. సమానత్వం, ఐక్యత అనే భావాలతో భారతీయ సమాజాన్ని విప్లవాత్మకంగా మార్చగలిగారు. భక్తి

ఉద్యమ ఫలితంగా సమాజంలో బహుభార్యత్వం, సతి, శిశుబలి, మత్తు పానీయాల సేవనం మెదలగు దురలవాట్లు చాలా వరకు తగ్గిపోయాయి.

భక్తిఉద్యమం సాంప్రదాయబద్ధులైన ఉన్నతకులాలలోని ప్రజలను ప్రభావితం చేయలేకపోయింది సంస్కర్తలుకాలం చేయగానే అనతికాలంలోనే వారి భావాలను మరచి పోవడం వలన, తిరిగి పూర్వపు అసమానత్వం, హిందూ-మహమ్మదీయుల మధ్య సంఘర్షణలు. ప్రారంభమైనాయి.

**20.6 సంగ్రహంగా**

మధ్యయుగ కాలంలో జరిగిన మతోద్యమాలలో భక్తి ఉద్యమం ముఖ్యమైనది. భగవంతుని పట్ల గల అసమానమైన ప్రేమను భక్తి అంటారు. హైందవ మతంలోని కర్మకాండలకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభవించిన జైన, బౌద్ధ మతాలవలె, భక్తి ఉద్యమం కూడా ఒక సంస్కరణోద్యమం. భక్తి ఉద్యమ మత గురువులు అందరూ వారి బోధనలను ప్రాంతీయ భాషల్లో ప్రచారం చేసారు కర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్యాలనే నాలుగు మార్గాలలో భక్తి మార్గాన్ని ఎక్కువ మంది స్వీకరించారు. ఇస్లాం మతంతో సంపర్కం భారత దేశంలో గొప్ప సంస్కరణోద్య మాలకు దారి తీసింది ఇస్లాంలోని ఏకేశ్వరోపాసన, నిర్గుణోపాసన, నిరాడంబర పూజావిధానం, సాంఘిక సమతాభావం, హిందువులను ఆలోచనా పరులనుగావించింది. ఫలితంగా ఇస్లాంలోని మంచిని గ్రహించి హిందూ మత సమాజాలను భక్తి ద్వారా సంస్కరించుటకు ప్రయత్నాలు జరిగాయి.

రామానుజాచార్యుడు, నింబార్కుడు, మధ్వాచార్యుడు, రామానందుడు, వల్లభాచార్యుడు, నామదేవుడు, చైతన్యుడు మొదలగు వారి ప్రబోధనలు ఆదర్శప్రాయమైనవి. రామానందుడు వర్ణ వ్యత్యాసాలను ఖండించి, భగవతారాధనకు అందురూ అర్హులే అని చెప్పాడు. రామానందుడి శిష్యులతో కబీర్, భక్తి ఉద్యమ కారుల్లో అగ్రగణ్యుడు. కబీర్ ఆనాటి మధ్యయుగ సమాజంలో పాతుకుపోయిన వర్ణవ్యత్యాసాలను, అర్థ రహిత కర్మకాండలను ఘాటుగా విమర్శిస్తూ తన బోధనలతో భారతీయ సమాజాన్ని మేల్కొలిపాడు. పంజాబ్లో నానక్ నైతిక విలువలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. భక్తి ఉద్యమం చాలా మంది అట్టడుగు వర్గాల వారిని ప్రభావితం చేసింది. సామాజిక, మత, సాంస్కృతిక రంగాల్లో అద్వితీయమైన ప్రభావాన్నికనబరిచింది.

**20.7 పరీక్ష నమూనా ప్రశ్నలు**

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

1. భక్తి ఉద్యమానికి గల కారణాలు మరియు లక్షణాలను వివరించండి
2. భక్తి ఉద్యమకారుల బోధనలు గురించి వ్రాయండి.
3. కబీర్ జీవితమును, అతని బోధనలను వివరిస్తూ భక్తి ఉద్యమమునకు కబీర్‌చేసిన సేవను శ్లాఘించండి
4. భక్తి ఉద్యమ ఫలితాలను పేర్కొనండి

# 20.8

# సూఫీ ఉద్యమం

**20**.2.0. లక్ష్యాలు

**20**.2.1 పరిచయం

**20**.2.2 భారతదేశంలో సూఫీ మతం

**20**.2.3 సూఫీ మత శాఖలు

**20**.2.3.1 చిస్తీ శాఖ

**20**.2.3.2 సుహ్రావర్ది శాఖ

**20**.2.3.3 ఖాదిరీ శాఖ

**20**.2.3.4 నీక్షా బందీశాఖ

**20**.2.4 సూఫీ మత ప్రాముఖ్యత - ఫలితాలు

**20**.2.5 సారాంశము

**20**.2.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

**20**.2.7 ఉపయుక్త గ్రంధాలు

**20**.2.**0 లక్ష్యాలు**

ఈ పాఠ్యభాగాన్ని అధ్యయనం చేయడం వలన క్రింది విషయాలను గ్రహించగలరు.

(1) హిందూ ముస్లిం మతం మధ్య ఐక్యతను తీసుకురావడం కొరకు సూఫీ మతం చేసిన కృషి

(2) భారత దేశంలో ఇస్లాం మతవ్యాప్తి సూఫీశాఖలు.

(3) సూఫీ బోధకుల బోధనలు

**20**.2.**1 పరిచయం**

అరేబియాలో ప్రారంభమైన సూఫీ మతం భారతదేశానికి వ్యాప్తి చెందింది సూఫీమతాన్ని భారతదేశానికి తెచ్చిన ఘనత అరబ్బులకే దక్కుతుంది. క్రీ.శ.10 వ శతాబ్ధం కంటే పూర్వం సూఫీ మతం అరేబియా, పర్షియా ప్రజల సాంఘిక, మత జీవనాన్ని బాగా ప్రభావితం చేసింది. భగవంతుడిని ప్రేమతో ఆరాధించడమే భగవంతున్ని చేరే ప్రధాన మార్గమని సూఫీ గురువుల దృఢ నమ్మకం. సూఫీలు ప్రేమకు ప్రాధాన్యతను ఇవ్వడం వలన, ఇతర మతస్థుల పట్ల వారు సహనంతో వ్యవహరించారు.

మహమ్మదీయమతం లోని కొన్ని సంప్రదాయాలకు వ్యతిరేకంగా సూఫీమతం ప్రారంభమైంది. "ఉలేమాలు" అనబడే మహమ్మదీయ మత గురువులు ఖురాన్ ను వక్రీకరించి, వక్ర భాష్యం చెబుతున్నారని, ఖురాన్ బోధించిన మానవత్వపు విలువలకు వ్యతిరేకంగా ఉలేమాలు ప్రచారం చేస్తున్నారని కూడా సూఫీలు ఉలేమాలను విమర్శించారు.

సూఫీలు 'పీర్' లేక 'షేక్'ల నాయకత్వంలో వివిధ వర్గాలుగా ఏర్పడ్డారు ఈ సూఫీ వర్గాల్లో ని వ్యక్తులనుఫకీర్లు' లేక 'దర్వీష్'లు అనిపిలిచేవారు. సూఫీ అనే పదం 'తసావూఫ్' అనే ఇస్లాం గ్రంథంలో వుంది సఫా' అనే పదం నుంచి సూఫీ ఆవిర్భవించిందని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు. మరికొందరు 'సుఫా అనేపదం నుంచి ఆవిర్భవించిందని పేర్కొన్నారు. "సుఫా" అంటే మసీదు వెలుపల మహ్మద్ ఆయన శిష్యులు

కలసి మత సమావేశాలను నిర్వహించే అరుగు (వేదిక) అని అర్ధం. బస్రాకు చెందిన జహీజ్ మొదటిసారిగా 'సూఫీ ' అనే పదాన్ని ఉపయోగించాడు. సూఫీ బోధకులు హిందూ, జైన, బౌద్ధ, క్రైస్తవ, జొరాస్ట్రియన్ మతాల వల్ల ప్రభావితులైనారు.

**20.2.2 భారతదేశంలో సూఫీ మతం**

సాధు, సన్యాసులను, అనేకమతాలను విశ్వసించి, గౌరవించే భారతదేశం సూఫీ సిద్ధాంతాల అభివృద్ధికి బాగా అనుకూలించింది. సూఫీ మతస్తులు సిద్దాంత పరంగా మహమ్మదీయ మతానికంటే ఎంతో ముందు దశకు చెందిన వారు. కాలక్రమంలో సూఫీలు పలు శాఖలుగా, లేక సిల్ సిలాలుగా విడిపోయారు. భారత దేశ చరిత్రలో క్రీ.శ 1200-1500 మధ్య కాలాన్ని సూఫీ ఉద్యమ వికాసయుగం గా పేర్కొనవచ్చును.

మొగలుల కాలంనాటి భారతదేశంలో 14 సిల్ సిలాలు ఉన్నట్లు అబుల్ ఫజల్ తన 'ఐనీ అక్బరీ' అనే రచనలో పేర్కొన్నాడు.

**20.2.3. సూఫీ మత శాఖలు**

భారత దేశంలో ప్రధానమైన సూఫీశాఖలు నాలుగు. అవి 1) చిస్తీ శాఖ 2) సుహ్రావర్ది శాఖ 3) ఖాదిరి శాఖ 4) నక్షబందీ శాఖ

**20.2.3.1 చిస్తీ శాఖ**

పర్షియాలో చిస్తీ శాఖ స్థాపకుడు ఖ్వాజా అబ్దుల్ చిస్తీ క్రీ.శ 12 వ శతాబ్దంలో ఖ్వాజా మెయినుద్దీన్ చిస్తీ ఈశాఖను భారతదేశంలో ప్రవేశపెట్టాడు క్రీ.శ 1193 లో ఖ్వాజామొయినుద్దీన్ తన కేంద్ర స్థావరాన్ని లాహోరునుండి అజ్మీరుకు మార్చాడు. హిందూ సమాజంలోని తక్కువ కులాల వారికి ఇస్లాం మత సూత్రాలను ప్రబోధించాడు. ఖ్వాజా మొయినుద్దీన్ హిందూ సన్యాసుల వలె జీవితం గడిపేవాడు అతని నిస్వార్ధత, నిరాడంబరత, భగవంతుని పట్లగల విశ్వాసం, అనేక మందిని ప్రభావితం చేసాయి. ఇతని మరణానంతరం శిష్యులైన కుతుబుద్దీన్ భక్తియార్ కాకి, షేక్ హమీదుద్దీన్ లు చిస్తీ శాఖ బోధనలను కొనసాగించారు భక్తియార్ కాకి, రాజాదరణను నిరసించాడు. సంగీతమంటే భక్తియార్ కాకి కి అధిక ప్రేమ. మరొక శిష్యుడైన షేక్ హమీదుద్దీన్ ఒక సాధారణ భారతీయ గ్రామీణ రైతువలె జీవనాన్ని కొనసాగించాడు.

భక్తియార్ కాకి శిష్యుడైన షేక్ ఫరీద్ మరొక సూఫీబోధకుడు ఇతను కూడా వివాహ జీవనం నుండిడ విముక్తి పొంది, దైవ సేవకు సిద్దమయ్యాడు. సుల్తాన్ బాల్బన్ షేక్ ఫరీద్ భక్తుడు షేక్ ఫరీద్ శిష్యుల్లో హజ్రత్ నిజాముద్దీన్ సుప్రసిద్ధుడు ఇతడు దర్బార్ విలాసాలకు, రాజాదరణకు వ్యతిరేకి. తన బోధనలచే హిందూ- ముస్లిం వర్గాలలోని ఎందరో అనుచరుల్ని పొందాడు వీరిలో ముఖ్యంగా నసీరుద్దీన్ చిరాగ్ షేక్ సలీం చిస్తీలు ప్రధానమైనవారు. షేక్ సలీంచి అక్బర్ చక్రవర్తి ని విశేషంగా ప్రభావితం చేసాడు. భారతీయుల జీవన స్రవంతిలో చిస్తీ శాఖ కు చెందిన సూఫీ సన్యాసులు కీలక పాత్ర పోషించారు. వీరు అందరూ నిరాడంబరమైన, నిస్వార్ధపూరితమైనజీవితాన్ని గడిపారు. ఈశాఖ వారు హిందూ ముస్లిం వర్గాల నుండి అనేకమంది అనుచరులను పొందారు.

**20.2.3.2 సుహ్రావర్ది శాఖ**

భారతదేశంలో బహుళ ప్రజాదరణ పొందిన సూఫీ శాఖల్లో రెండవది సుహ్రావర్ది శాఖ దీనిస్థాపకుడు, బాగ్దాద్ వాస్తవ్యులైన షేక్ షహోబుద్దీన్ సుహ్రావర్ది ఇతని ముఖ్య శిష్యుల్లో ఒకడైన బహాబుద్దీన్ జకారియా సుహ్రావర్ది

భారతదేశంలో సుహ్రావర్దీ శాఖను స్థాపించాడు జకారియా సమకాలీన రాజకీయాల్లో సైతం ప్రత్యేక శ్రద్ధను చూపాడు. జకారియా సాధ్యమైనంతవరకు శ్రీమంతులతో, సర్దార్లతో సన్నిహిత సంబంధాలను ఏర్పరుచుకొన్నాడు. వారినుండి బహుమానాలు సైతం స్వీకరించాడు. విలాసవంతమైన జీవితాన్ని గడపడం సుల్తాన్ భగవంతునితో సమానమనే సిద్ధాంతాన్ని బలపరిచారు షేక్ బహావుద్దీన్ జకారియా మరణానంతరం సుహ్రావర్దీ శాఖ అనేక ఉపశాఖలుగా చీలిపోయింది. ఇతని కుమారుడైన బద్రుద్దీన్ అరీఫ్ ముల్తాన్ శాఖకు అధిపతి అయ్యాడు ఈశాఖకు చెందిన ఖాన్ఖాలు విశాలంగానూ, వసతులతోనూ, ఐశ్వర్యంతోనూ ఉండేవి.

### 20.2.3.3. ఖాదిరీశాఖ

ఖాదిరీశాఖను బాగ్దాద్ నివాసైన షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ స్థాపించాడు భారతదేశంలో ఖాదిరీశాఖను క్రీ.శ.15వ శతాబ్దంలో షానియామతుల్లా ముఖ్ దమ్ మహమ్మద్ జిలానీ స్థాపించాడు క్రీ.శ. 1482లో ఇతను భారతదేశానికి వచ్చి ఉచ్ లో ఖాదిరీశాఖ సిద్ధాంతాలను ప్రచారం చేసాడు ఇతని కుమారుడైన అబ్దుల్ ఖాదిరీ కూడా, ఈశాఖ అభివృద్ధికి కృషిచేసాడు ఖాదిరీ శాఖ కు చెందిన సన్యాసులు విలాసవంతమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడిపారు. సంగీతాన్ని ఆదరించలేదు. ప్రారంభదశలో ఉచ్, సింధ్ ప్రాంతాలకు పరిమితమైన ఈశాఖ తరువాత కాలంలో ఆగ్రా, ఆజ్మీర్ వంటి ప్రాంతాలకు వ్యాపించింది.

### 20.2.3.4 నక్షాబందీ శాఖ

భారతదేశంలో నక్షాబందీశాఖ అక్బర్ పరిపాలనా చివరిదశలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఖ్వాజా బిక్విబిల్లా, ఈశాఖ వ్యాప్తికి కారకుడు

ఈశాఖవారు పరమత సహనాన్ని వ్యతిరేకించారు. బిక్విబిల్లా శిష్యుడైన షేక్ అహ్మద్ సర్హింది నాయకత్వంలో నక్షాబందీ శాఖ అత్యున్నత దశకు చేరుకొంది. సూఫీ సన్యాసులు బోధనలను, షియా మతస్థులను, హిందువులను వ్యతిరేకించాడు. హిందూ - ముస్లీంల సయోధ్య అసంభవం అని భావించాడు నక్షాబందీ శాఖ సన్యాసుల బోధనలకు ఔరంగజేబు విశేషంగా ప్రభావితుడైనాడు.

### 20.2.4 సూఫీ మత ప్రాముఖ్యత - ఫలితాలు

సూఫీ మత గురువులను సూఫీ మార్మికవాదులు అని కూడా అంటారు. భారత దేశంలోని సామాన్య ప్రజలను ఇస్లాం సంస్కృతి వైపు ఆకర్షించడం సూఫీ మత సన్యాసులు అద్వితీయమైన పాత్ర పోషించారు. సూఫీ సన్యాసులు తమ బోధనల ద్వారా హిందూ-ముస్లిం మతాల మధ్య గల అగాధాన్ని, సంకుచిత భావాలనురూపుమాపడానికి కృషి చేసారు.

సూఫీ ఉద్యమం హిందూసంస్కృతికి విశేషమైన సేవ చేసింది. భారతదేశంలోని వివిధ మత సమూహాలతో కలిసి ఉండటానికి మరియు భారతదేశంలోని భాషలను మెరుగుపరచడంలో కూడా సహాయం చేసారు.సూఫీ మత గురువులు ఖానా క్వాలు స్థాపించి విద్యావ్యాప్తి కై కృషి చేసారు

### 20.2.5 సారాంశము

ఢిల్లీ సుల్తానుల అధికార స్థాపనకు ముందే సూఫీలు మన దేశంలో ప్రవేశించారు. ఈ మతం సాంఘిక, మత రంగాలలో ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసింది. సూఫీలు రసమయ, భక్తిమయ, ప్రేమ మయ జీవితానికి ప్రాముఖ్యత ఇచ్చారు.సూఫీ బోధకులు హిందూ, జైన, బౌద్ధ, క్రైస్తవ, జోరాష్ట్రియన్ మతాల వల్ల ప్రభావితులైనారు. భారతదేశంలో సూఫీ-శాఖలు నాలుగు కలవు. అని చిస్తీశాఖ సుహ్రావర్దిశాఖ, ఖాదిరి శాఖ, నక్ష బందీశాఖ. ఈ

శాఖలను “సిల్ సిలాలు" అని కూడా పిలిచేవారు. సూఫీ మత గురువుల వలన మొఘల్ పాలకులు విశేషంగా ప్రభావితమయ్యారు. ఖాన్ క్వాలు ఏర్పాటు చేసి సూఫీమత గురువులు సామాన్య ప్రజలకు విద్య, వసతిని కల్పించి, సమాజంలో సమానత్వంను తీసుకువచ్చారు.

20.2. **6. పరీక్ష నమూనా ప్రశ్నలు**

**I. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రాయుము.**

1. సూఫీమతాన్ని నిర్వచించి, భారతదేశంలోని శాఖలను గురించి వ్రాయుము.

2. భారతదేశంలో సూఫీమత ఆవిర్భావాన్ని, సూఫీమత ప్రాముఖ్యత, ఫలితాలు గురించి చర్చించండి.

**20.2. 7. ఉపయుక్త గ్రంథాలు**


1. Carpenter, J.E.: Theism in Medieval India
2. Iswari Prasad: History of Medieval India from 647 to 1526 A.D.
3. Yousuf Hussain: Glimpses of Indian Culture
4. Westcott: Kabir and the Kabir Panth
5. Tarachand: Influence of Islam on Indian culture
6. Sen, K.M.: Medieval Mysticism in India


**డా..డి .వెంకటేశ్వరరెడ్డి**

**301HI21**

# MODEL PAPER
## MA (History)
### Semester - III
## HISTORY OF INDIA UNDER MUGHALS AND MARATHAS (AD 1526 TO 1761)

Time:Three Hours | Maximum Marks : 70

Answer ALL Questions

All questions carry equal marks

1. (a). Examine the Political conditions of India during the invasion of Babur.

బాబర్ భారతదేశ దండయాత్ర కాలం నాటి రాజకీయ పరిస్థితులను రిశీలించండి

OR

(b). Give an account of Humayun.

హుమయూన్ గురించి తెలియచేయండి.

2. (a). Describe administrative reforms introduced by Sershah.

షేర్షా ప్రవేశపెట్టిన పాలనా సంస్కరణలు వివరించండి.

OR

(b). How did Sivaji establish Swaraj?

శివాజీ స్వరాజ్యను ఏ విధంగా స్థాపించాడు?

3. (a). Write a note on religious policy of Akbar.

అక్బర్ మత విధానం గురించి వ్రాయండి.

OR

(b). Briefly explain about Golden Age of Shahjahan.

షాజహాన్ స్వర్ణయుగంను గురించి సంక్షిప్తంగా వివరించండి.

4. (a). Enumerate the causes for the downfall of Mughal Empire.

మొఘల్ సామ్రాజ్య పతనానికి గల కారణాలను గణుతి చేయండి.

OR

(b). Discuss the cultural conditions under the Mughals.

మొఘలుల కాలంనాటి సాంస్కృతిక పరిస్తితులను చర్చించండి.

5. (a). Explain the greatness of Balaji Viswanath.

బాలాజీ విశ్వనాద్ గొప్పతనాన్ని వివరించండి.

OR

(b). Write an essay on Bhakthi Movement.

భక్తి ఉద్యమం పై వ్యాసం రాయండి.